1045

A TRIENNIAL CATALOGUE OF MANUSCRIPTS

COLLECTED DURING THE TRIENNIUM

1910-11 TO 1912-13

FOR THE

GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY, MADRAS.

BY

M. RANGACHARYA, [illegible], RAO BAHADUR,

PROFESSOR OF SANSKRIT AND [illegible] PHILOLOGY, PRESIDENCY COLLEGE, AND CURATOR, GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY, MADRAS

S. KUPPUSWAMI SASTRI, M.A.,

PRINCIPAL, SANSKRIT COLLEGE, TIRUVADI, AND FOR SOME TIME AG. PROFESSOR OF SANSKRIT AND COMPARATIVE PHILOLOGY, AND AG. CURATOR, GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY, MADRAS.

Prepared under the orders of the Government of

THE KUPPUSWAMI SASTRI
RESEARCH INSTITUTE,
MADRAS.

PART 3 —TELUGU.

MADRAS:

PRINTED BY THE SUPERINTENDENT, GOVERNMENT PRESS.

[Price, 1 *rupee 6 annas.*] 1913. [2 *shillings.*]

THE KUPPUSWAMI SASTRI
RESEARCH INSTITUTE,
MADRAS.

THE KUPPUSWAMI SASTRI RESEARCH INSTITUTE, MADRAS.

1045

A TRIENNIAL CATALOGUE OF MANUSCRIPTS

COLLECTED DURING THE TRIENNIUM

1910-11 TO 1912-13

FOR THE

GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY, MADRAS.

BY

M. RANGACHARYA, M.A., RAO BAHADUR,
PROFESSOR OF SANSKRIT AND COMPARATIVE PHILOLOGY, PRESIDENCY COLLEGE, AND CURATOR, GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY, MADRAS,

AND

S. KUPPUSWAMI SASTRI, M.A.,
PRINCIPAL, SANSKRIT COLLEGE, TIRUVADI, AND FOR SOME TIME AG. PROFESSOR OF SANSKRIT AND COMPARATIVE PHILOLOGY, AND AG. CURATOR, GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY, MADRAS.

Prepared under the orders of the Government of Madras

PART 3.—TELUGU.

MADRAS:
PRINTED BY THE SUPERINTENDENT, GOVERNMENT PRESS.

1918.

TABLE OF TRANSLITERATION.

	Consonants.	Semivowels Sibilants and Aspirate.	Vowels	Diphthongs.
Gutturals	k kh g gh ṅ	h ḥ	a ā	e ē ai
Palatals	c ch j jh ñ	y ś	i ī	
Linguals	ṭ th d dh n	r r l s	r rī	
Dentals	t th d dh n	l ḻ s	l lī	
Labials	p ph b bh m	v	u ū	o ō au

NUMBERS OF THE TELUGU WORKS DESCRIBED HEREIN GROUPED ACCORDING TO THE FORM OF THEIR LITERARY COMPOSITION.

Prabandha.—2, 4 to 7, 9 to 12, 14, 16 to 18, 20 to 23, 29, 32 to 40, 41 (*a*), (*b*). (*d*), 42 to 53, 55 to 58, 59 (*a*), 60 (*a*), (*b*), 61, 62 (*a*), (*b*), 63, 65 to 68, 69 (*a*), 70 to 75, 76 (*a*), 77 to 83, 84 (*a*), (*b*), 86, 87, 89 to 95, 97, 99, 100, 101, 103 to 105 (*a*), (*d*), 106, 109 (*a*), 110, 111, 113, 114, 116, 117, 119 (*a*), 121 to 123, 125, 126 (*a*), (*c*), 127, 128 (*m*), to (*p*), (*r*), 131, 133 (*b*), 134, 135, 137, 133 (*d*), (Skt pt)., 194 (*c*), Skt, pt., 393 (*b*) (Skt pt)

Śataka.—3, 8, 13, 26 to 28, 51 (*a*), (*b*), (*c*), 64, 105 (*b*), 107, 108 109 (*b*), 119, (*b*), 120, 128 (*a*), (*b*), (*d*), 133 (*a*).

Vacana —19, 30, 59 (*b*), 102, 115, 126 (*b*), 324 (*e*) Skt pt , 490 (*a*) (Skt. pt.)

Dvipada —31 (*a*), 96, 98, 132, 324 (*d*) (Skt pt.)

Yakṣagāna. -13, 129, 130

Vyākhyāna.—24, 25 (*a*), (*b*), 85, 112, 124 (*a*), (*b*), 136

Gēya.—1 31 (*b*), 324 (*a*).

Miscellaneous.—88, 105 (*c*), 118, 128 (*c*) (*e*) to (*l*), (*q*), (*s*), (*t*), (*u*), (*v*)

ALPHABETICAL SYNOPSIS OF SUBJECT HEADINGS

NOTE —Reference is given to pages of the subject index.

	Page		Page
Agriculture	IX	Medicine	IX
Architecture	„	Miscellaneous ..	X
Arts and sciences	„	Panegyric	VIII
Astrology ..	X	Poetics ..	V
Astronomy	„	Poetry, Erotic	VII
Dharmaśāstra	VIII	„ Ethical	„
Divination	X	„ Historical	VIII
Erotics	IX	Precious stones	IX
Farriery .	„	Purāna	VII
Grammar ...	V	Romance .	V
Lexicography	„	Stories	VIII
Mahātmya	VII	Vedanta Philosophy	IX
Mathematics	IX	Yakṣagāna ..	VIII

ERRATA.

పుట	బంతి	తప్పు.	ఒప్పు.
1	24	విశ్వామిత్ర	వ్యాస.
15	10	గ్రంథ	గ్రంధ.
17	13	విశ్వనాథ	విశ్వనాధ.
26	7	Bāganādu	Pākanāḍu.
27	20	నాచారమాంబ	నాంచారమాంబ.
37	9	Gandlikāma	Gundlakamma.
43	6	(సంబు?) వరాయుని	(సంబు') రాయుని.
,,	7	సబు రాయ	సంబురాయ.
45	23	కథలు	కథలు.
46	2	తాసాన	తాస్థాన.
78	16	Campakōtpala-mālikā	Campakamālikā and Utpala-mālikā
86	23	కంట్లునన్న	కంట్లుండునన్న.
88	7	ద్వేళాళాస	ద్వేళాళ్ల స.
,,	12	చరణొణు	చరణుణొ.
2	14	ఉవహరించు	ఉదాహరించు.
106	27	దీక్షితపుత్తుండును	దీక్షితపు.
107	11	Kōnapāḍu	Kūrapāḍu.
122	26	మల్లికార్జునకర్పం	మల్లికార్జుననకర్పం.
139	6	శ్రీ కేయూర్వ	శ్రీకల్లూర్వ.
142	4	ముషిపలి	ముష్టిపల్లి.
162	17	Kottalaṅka	Krottalaṅka
198	17	పారయమంత్రి	పేరయమంత్రి.
,,	21	తోయ్యటి	తొయ్యేటి.
201	7	పారయమంత్రి	పేరయమంత్రి.
,,	8	తోయ్యటి.	తొయ్యేటి.
232	10	శ్రీతిక్కనామాత్య శేఖరునకు.	శ్రీకేతనామాత్య శేఖరునకు.
235	1	ఖండనకారుండును	ఖండనగ్రంథకారుండును.
313	5	తిమ్మధనార్థుల	తిమ్మధనార్థుల.
317	10	(శ్రీ?) శ్రీతరకృష్ణుల	(శ్రీ?) శ్రీతవకృష్ణుల.
384	4	Peddayutpalamālika	Utpalamālika.

SUBJECT INDEX

OF THE

WORKS DESCRIBED IN THE TELUGU PART OF THE TRIENNIAL CATALOGUE OF MANUSCRIPTS.

[*Note.* The letters in column 2 are used in the following significance: L means that there were no copies of the work in the Library; P means that the MS. contains a portion which was not in the Library; T denotes that there were not more than three copies in the Library.]

		R. NUMBER
Grammar.		
Āndhrakaumudi	..	124 (*b*)
Āndhraśabdacintāmaṇipravṛtti with Sutras ..	T.	85
Harikārikāvali with commentary	L.	124 (*a*)
Poetics.		
Appakavīya	..	2
Kāvyālankārasangraha	...	101
Sarvalakṣaṇaśiromaṇi	P	134
Sulakṣaṇasāra	..	11
Lexicography.		
Āndhrabhāṣārṇava ...		100
Āndhranāmasangraha	..	1 (*a*), 194 (c) (Skt pt.)
Āndhranāmaśēṣa		4 (*b*)
Romance.		
Acalātmajāpariṇaya	L	41 (*a*)
Accatelugu-Rāmāyaṇa ..	P	62 (*a*)
Airāvatacaritra	T.	119
Bahuḷāśvacaritra	T.	83
Bhārata-Udyōga and Bhīṣma Parvas ...	..	21
Do. Aśvamēdhapañcaka		97
Do Strī and Mahāprasthānika Parvas ..		22
Bhāskara Rāmāyaṇa		23
Bhāskara Rāmāyaṇa Kiṣkindhā and Sundara Kāṇḍas		92
Do Yuddhakāṇḍa ..		93
Candrābhyudaya	T.	125 (*a*)
Daśaratharājanandanacaritra	L.	46 (b)
Dāśarathivilāsa	L.	99
Dhanābhirāma		128 (c)

		R. Number
Dharātmajāpariṇaya	L.	50 (b), 73, 74
Gādheyopākhyāna	T.	18
Govyāghracaritra	L.	44, 59 (b)
Haimavatīpariṇaya	L.	77
Haravilāsa	L.	101
Jaiminibhārata		12
Keyūrabāhucaritra	T.	15 (b)
Kṛṣṇalīlāvilāsa	L.	109 (a)
Kubjākṛṣṇavilāsa	L.	110
Laṅkāvijaya	T.	79 (a)
Madhuravāṇīvilāsa		41 (d)
Mahābhāratakulaṅkaṣa	L.	112
Mukundavilāsa	...	46 (a)
Mūrtitrayopākhyāna	L.	50 (a)
Nalarājacaritra	T.	56
Nīlāsundarīpariṇaya		62 (b)
Niraṅkuśopākhyāna		15 (a)
Odayanambivilāsa	L.	90
Pārvatīpariṇaya	L.	55
Patitapāvanacaritra	T.	116
Paṭṭābhirāmavilāsa	L.	16, 106
Prabodhacandrodaya	T.	50 (c)
Rājaśekharavilāsa		59 (a)
Rāmacandropākhyāna	L.	63
Rukmāṅgadacaritra	...	128 (a)
Rukmāṅgadacaritrapadya	...	128 (c)
Sakalavarṇanāpūrṇa-Rāmāyaṇa	T.	127
Śakuntalāpariṇaya by Nāgarāja	L.	67
Do by Kṛṣṇakavi	T.	76 (a)
Sāmbavilāsa	L.	123 (b)
Sarasahṛdayānurañjana	L.	38
Ṣaṭcakravarticaritra	L.	51, 52, 71, 72
Sītāvijaya	L.	70
Śṛṅgāranaiṣadha		69
Subhadrāpariṇaya	L.	57
Sunandāpariṇaya	...	78 (b)
Surābhāṇḍeśvara		10
Uttaraharivaṃśa	T.	122
Uttara-Rāmāyaṇa		137
Vacanabhārata	L.	115
Vallavipallavollāsa	L.	33, 61
Vanavihāravacana	...	126 (b)
Vasucaritra		34
Vasucaritra with commentary	...	136

		R Number
Veṅkaṭēśvaravilāsa .	L.	37, 133 (*b*)
Vighnēśvaracaritra ..	L	65
Vijayavilāsa ..	...	68,81
Vikacōtpalamāla	T	43
Yāminīpūrnatilakāvilāsa ..	L	58
Yathāvālmīki-Rāmāyaṇa .. .	T	131

Purāṇa

Adhyātmarāmāyaṇakīrtana ...	L	1
Bhāgavata Skandas 11-12		84 (*b*)
Do Sks 1—3		94,95
Do. Sks 1—6 .		20
Do. Sk 10 . .		75, 108
Bṛhannāradīya	T.	86
Dharmakhaṇḍa	T	42
Jñānavāsiṣṭha		60 (*b*)
Mārkaṇḍēyapurāṇa . .		45 (*c*), 132
Prabhulingalīla .. .		17, 87
Sētukhaṇḍa ..	T	41 (*b*)
Śivarahasyakhaṇḍa ..	L	80
Śrīrāmastavarāja .. .	T 5 (*a*)	32, 60 (*a*)
Vāsiṣṭharāmāyaṇa		35 82

Māhātmya

Kāśikhaṇḍa		47
Rāmēśvaramāhātmya	T	66
Śrīparvatapurāṇa		39
Śrīrangamāhātmya . .	L	40
Śrīśailamāhātmya . .		128 (*m*)
Tāṇḍavanadīmāhātmya . . .	L	105 (*d*)

Erotic poetry

Amarukāvya ...	I	117 (*a*)
Śṛṅgāracātupadya		128 (*u*)
Śṛṅgārāmaruśataka	L.	107
Śṛṅgārarāghava .	T	121
Śṛṅgārasīsapadyaśataka	T	120
Sundarīmaṇiśataka ...	T.	118 (*b*)

Ethical Poetry.

Sumatiśataka • .		15 (*a*) (*b*)

			R. Number
	Historical Poetry.		
Kṛṣṇarāyavijaya			7
Pedalgarivijaya		T.	126 (a)
Vāsavīmāhātmya			91
	Stories.		
Bhojarājīya			50 (d)
Pañcatantra			58, 84 (a)
Śukasaptati			89
	Yakṣagāna.		
Candratārāvilāsa		T	30
Cikadēvarāyavilāsa		T.	13
Pārijātaprabandha		T	129
	Panegyric.		
Cennakēśavaśataka		L.	128(d)
Daśaratharāmacandraśataka		L	105(b)
Janārdanāṣṭaka			128(k)
Kadapādhināyakāṣṭaka		T	128(i)
Kēśavaśataka		L	8
Konātirēyāṣṭaka		T.	128(j)
Kṛṣṇakarṇāmṛta			19
Kukkuṭēśvaraśataka		P.	108
Mādhavāṣṭaka		T	128(e)
Mahimastavaṭīka		L.	24,25(a)
Mātṛśataka			26
Navanītacōrakāṣṭaka		T.	128(l)
Rāghavāṣṭaka		T	128(h)
Raghurāmāṣṭaka		T	128(g)
Rāmaliṅgēśaśataka			64
Rasajñanarsiṁhapañcaviṁśati		L	68
Sarasvatītārāvali		T.	128(c)
Śēṣāryōdāharaṇa		T.	126(c)
Siṁhādrināthaśataka		P	128(a)
Śivabhaktidīpika		T.	123(a)
Śrīkākulāndhranāyakaśataka		P	3
Sūryavaṁśāgraṇīśataka		L.	109(b)
Veṅkaṭēśvarāṣṭaka		T	128(f)
Vihaṅgavāhanaśataka		T	128(b)
	Dharmaśāstra.		
Karmavipāka		L.	48
Śeṣadharma		P	78, 79(b)

		R. Number
Vēdānta Philosophy.		
Ātmaikyabōdha	T.	5(*b*)
Bhagavadgīta (prose)	T.	19
Bhaktibōdhaka magusuvvipāṭha	L.	324(*a*) (Skt pt.)
Dattātrēyaśataka		54(*b*)
Guruśiṣyasamvāda	T.	98
Jīvaikyabōdha	L.	324(*d*) (Skt pt.)
Mantrasārārthadīpika	L.	490(*a*) (Skt. pt.)
Māyācidānandamañjari	L	96
Pañcīkaraṇa	L	324(*e*) (Skt pt)
Paramānandaśataka		54(*a*)
Paratattvarasāyana	P	111
Praudhānubhūtivyākhya	L.	25(*b*)
Rājayōgāmṛtasāra	T	31(*a*)
Rājayōgaprakāśika	L.	80
Sampangimannaśataka		54(*c*)
Vēdāntakīrtana		31(*b*)
Yōgīndravaryaśataka	L.	27, 28, 133(*a*)
Arts and Sciences—Agriculture.		
Sasyānanda		125(*b*)
Architecture.		
Vāstusārasaṅgrahalakṣaṇa	L.	118
Vāstuśāstra		36
Farriery.		
Hayalakṣaṇavilāsa	T.	105(*a*)
Precious stones.		
Ratnaparīkṣa		133(*d*) (Skt. pt)
Ratnaśāstra		29, 128(*p*)
Erotics.		
Kokkōka		6
Medicine		
Āyurvēdārthasaṅgraha	L.	113
Mathematics.		
Bhinnaprakīrṇādigaṇita	T.	114
Gaṇita	L.	393(*b*) (Skt pt).
Gaṇitaśāstra	L.	9(*a*), 9(*b*)
Līlāvatīgaṇita	T.	135

		R. NUMBER
Astrology, Astronomy, Divination etc.		
Jyautiṣaphalagrantha	L.	14
Prabhavādivatsaramulu	L.	125(e)
Praśnaśāstra	L.	102
Miscellaneous.		
Aravalamidipadya	T.	128(t)
Kalagūragampa...	...	117(b)
Pāndavavayōvyāpāranirdhāraṇa	T.	128(s)
Pogākupadya	T.	128(q)
Tiṭṭudandaka	L.	105(c)
Vippukathalapadya	T.	128(v)

INTRODUCTION.

IT was the practice till recently to issue along with the annual report on the working of this Library a columnar list (as Appendix B) showing the names of the works collected in the year together with the author's name, the subject-matter, the extent thereof, condition of the manuscript, and other such details. This list, although prepared with great care and attention, was lacking in some of the necessary details that would be ordinarily looked for in a descriptive catalogue; and when printed, it was neither supplied freely to scholars nor sold to the public. Thus the new manuscript works, added from time to time to the library, have had to remain practically unknown to scholars interested in them, excepting to those few among them who happened to visit the Library in person In G.O. No [illegible]23, Educational, dated the 6th June 1910, the Government ordered the report on the working of this Library to be submitted once in three years, and this is the first triennial report of the kind ordered. This opportunity has been availed of, with the permission of the Director of Public Instruction, Madras, for issuing a descriptive catalogue of all the manuscripts acquired during the triennium. The acquired manuscripts are not, in this triennial catalogue, grouped according to subject-matter for the purpose of description; they are dealt with mostly in the order of the time of their acquisition. After the description of a manuscript is given, all the works contained therein are noted down and described irrespective of the subjects with which they deal. The manner and the time of the acquisition of the manuscript, and the person from whom it was obtained for the Library, are also mentioned in the description The date of transcription and the name of the scribe, whenever they may be gathered from the manuscripts, are also given as mentioned in them. The serial numbers given to the description of the manuscripts in this catalogue have the letter R prefixed to them in order to show that they belong to the report catalogue, and thus

distinguish them from the numbers given in the descriptive catalogues of the old collections of the Library, which are also being issued.

The present triennial catalogue consists of four parts, of which the third part alone relates to Telugu manuscripts. The manuscripts described in this part, are made up of acquisitions largely from the Gōdāvari and Vizagapatam districts and to a less extent from the Guntūr district, although a few manuscripts have been acquired from certain Tamil and Canarese districts also. A large number of the works acquired consists of Prabandha, which seems to be the most favourite form of literary composition adopted by Telugu authors. Among the contents of these manuscripts there are many well-known works already printed; and some of them are further represented in the Library by copies in the old collections. Many other works are, however, new acquisitions, which have neither been printed nor are represented by any already existing copies in the Library; a few of them contain such portions of certain works as are not found in the already existing copies of those works. Information regarding these details is given in the case of all the manuscripts in the subject-index.

A few of the more important and valuable works acquired are noticed below:—

Harikārikāvali.—12 (*a*). This grammatical work is attributed to Hari, the grammarian referred to in Atharvaṇakārikā, which is well known Sanskrit treatise on Telugu grammar. But many hold with good reason that it must have been written by Śiṣṭu Kṛṣṇamūrti Śāstri, the author of the Vṛtti found in this manuscript. This work has not been printed, although Cinnayasūri's grammar, which it very closely resembles, has been repeatedly printed Both these grammarians are known to have been contemporaries and lived about 60 years ago.

Sarvalakṣaṇaśirōmaṇi.—154. This appears to be a comprehensive treatise on grammar, poetics, prosody, lexicography, etc., in Telugu, and has been represented by a copy in the Library containing only the second chapter consisting of a lexicon, already printed. A copy of the 10th chapter has now been acquired;

and it is desirable to procure copies of the other chapters, as they become available. It may be mentioned here that the author Vēṅkaṭakavi, according to the colophon of the second chapter found in the Library manuscript, received titles and presents from princes and other noble personages belonging to Tundīra, Pāṇḍya and Karnāṭa kingdoms.

Airāvutacaritra.—119. This is a somewhat old work of some literary merit; but the author's name is not known.

Haravilāsa.—104 of Śrīnātha. The printed edition of this work is based solely on the Tanjore Palace Library Manuscript. This copy is therefore an acquisition of some value, although it is injured and incomplete

Of similar value is the manuscript copy of *Uttaraharivaṃśa* 122.

Mahābhāratakūlankaṣa.—112. It is a great pleasure to be able to announce the discovery of an old commentary on the Bhārata of Nannaya, Tikkana, and Errana The author of the commentary belongs to the Bhārata family, so called perhaps from the fact of its members having been devoted to the exposition of the Bhārata; and he seems to have been a native of the Gōdāvari district and to have also written a work called Śakatarēphanirṇaya.

Vacanabhārata.—115. It must be a pleasant surprise to those who hold that there was no prose literature in Telugu before the nineteenth century, to learn that this prose work was produced by its author Vīrarāju about the middle of the seventeenth century. The work is written in chaste language, and the style is good.

Vikarōtpalamāla.—43. This is a rare and unprinted work. It reproduces the story of the Rāmāyana in a particularly interesting manner.

Śṛngārāmaruka.—107. Two Telugu versions of the Sanskrit Amarukāvya are noticed in this catalogue. This one is by Tāllapāka Tiruvēngaḷadīkṣita, son of Vēnkaṭēśvaradīkṣita, who lived after the time of Kṛṣṇadēvarāya of Vijayanagar, and seems to have been related to the authors of Paramayōgivilāsa and Aṣṭamahiṣīkalyāna and of Nāmalingānuśāsanaṭīkā and Kāvyaprakāśikāṭīkā. The other version noticed as 117 (*a*) is inferior to this in literary merit.

Yathāvālmīkirāmāyaṇa—131 and *Sakalavarṇanāpurṇarāmāyaṇa* —27 are two big works yet unprinted, but their literary value does not seem to be of a high order.

Paratattvarasāyana—111 This Vedantic treatise may be looked upon as a classical work even from a literary point of view. There was in the Library before now a copy thereof containing only fifth the Āśvāsa; but the manuscript now acquired is complete. The author Phanibhatta lived after the time of Tikkana.

Hayalakṣanavilāsa.—105 (*a*). This is the oldest of all the new works acquired for the Library during the triennium. The author refers to a Chalukya or a Saluva. For this reason and on account of its style and the references to it in other works, it cannot be assigned to a period later than the 15th century.

Līlāvati.—135 The author Vallabhārya seems to have been a contemporary of Krsnadēvarāya of Vijayanagar. Mention has to be made in this connection of another Telugu version of Līlāvati—*vide* 9 (*b*). No 114 contains another mathematical treatise based on Pāvulūri Mallana's version of the Ganitasārasangraha of Mahāvīrācārya. These works indicate the interest taken by the Andhras of the period, in the study of Mathematics.

Āyurvedārthasaṅgraha.—113. This is a new discovery and is a medical treatise in verse

Vāstusārasangrahalakṣana.—118 This also is a new discovery It is a work regarding the construction of houses, etc., and is written in a style of some literary value.

This descriptive catalogue of Telugu manuscripts being the first of its kind, copious extracts containing historical and other interesting items of information are given especially from the introductions of the works noted and described. An author index and a general index are also added to facilitate reference and to help workers in the field of Telugu language and literature. Lastly it has to be mentioned with regret that some errors have crept in mainly on account of the shortness of the time within which the printing of this catalogue has had to be carried out.

1045

A TRIENNIAL CATALOGUE OF MANUSCRIPTS.

1910-11 TO 1912-13.

PART 3—TELUGU.

R. No. 1.

Palm-leaf. $11\frac{7}{8} \times 1\frac{1}{4}$ inches. Foll. 21 Lines, 5-6 in a page. Telugu. Slightly injured.

Presented in 1910-11 by Prayāga Sītārāma Śāstri of Guntur

అధ్యాత్మరామాయణకీర్తనములు.

ADHYĀTMARĀMĀYANAKĪRTANAMULU.

Foll. 1—19.

This is a translation in the form of songs of the Sanskrit work Adhyātmarāmāyana. The work has been printed. The translation was made by Subrahmanyakavi of Kālahasti. This MS. contains the Yuddhakānda incompletely.

Beginning:

శ్రీరాజరాజేశ్వరి । యీచరిత్రము నుతిపాత్రము.

End:

దనుజు లెమ్మెయిఁ బలిరాన నలిరేఁగి పొంకమా పురద్వార।
ములవెడలి యసితోమరాంకుశ శరాళిచే నగచరులఁగీలించి రంకె
లు వైవఁగఁ గనిష్ఠవగుల.

(విషయ వివరణము)—

అసమగ్రముగా యుద్ధకాండము మాత్ర మిందుఁగలదు. వ్రాఁత యొకమాదిరిగా నున్నది తప్పులు గలవు. శైథిల్యమించుక కలదు.

సంస్కృతమున విశ్వామిత్ర కృతమగు నధ్యాత్మరామాయణమున కీకృతి గేయరూపమగు ననువాదము. గ్రంథకర్త పేరిందుఁ

గల గ్రంథభాగమునఁ జెప్పఁబడి యుండలేదు ; కాని సుబ్రహ్మణ్య కవి రచించినట్లు ముద్రితగ్రంథమువలనఁ దెలియుచున్నది.

Foll 20 contains a song in praise of god Nāgēśvara of Kadalipura. Foll. 21 contains a few passages from Tārāśaśāṅkavijaya of Śēsam Vēnkaṭapati.

R. No. 2.

Palm-leaf. 17⅜ × 1¼ inches. Foll. 125 Lines, 6 in a page. Telugu. Injured.

Presented to the Library in 1910-11 by Prayāga Sītārāma Śāstri of Guntur

అప్పకవీయము.

APPAKAVĪYAMU.

This is a grammatical treatise explaining in Telugu the five Paricchēdas, containing 82 stanzas, of Āndhraśabdacintāmaṇi, which is a Sanskrit work on Telugu grammar attributed to Nannayabhaṭṭa The author of the work is Kākunūri Appakavi, a Brahmin of the Bhāradvājagōtra and a follower of the Āpastambasūtra of the Kṛsnayajus Śākhā. He was the son of Veṅganārya and lived in Kāmēpalli He studied Yajurvēda under Mārti Sarvanna, grammar under Kāndūri Giridēśika, philosophy under Sūrabhaṭṭa, poetics and rhetoric under Mañcikanṭi Ōbanakavi, religious and social law under Kolacelamala Singanārya, and the Āgamas under Rājayōgi. The work was composed in Śaka 1578 (1655 A.D) at the command of Gōpālasvāmi in Kāmēpalli, and was dedicatedto him ; and all the illustrations are in praise of this god. Of the eight Paricchēdas of the work, only five are now extant, and this MS. contains only Bhāsāparicchēda, Varṇaparicchēda and Padyaparicchēda incomplete.

Beginning:

శా. శ్రీయున్ భూమియునాఁగఁ బ్రాచిని ప్రతీచిన్ రుక్మిణీదేవి స
త్యాయోషామణియున్ మహోత్సుకత సేయన్ ముంగలన్గో
[ద్బుఁగే

KUPPUSWAMY SASTRI
RESEARCH INSTITUTE,
84, R.H. ROAD, MADRAS-4.

ద్దోయిం దార్క్ష్యమరుత్సుతుల్ గొలువ శ్రీదుండేలునా ప్రోలు మో
మై యూకామెపలిఁ వసించుహరి నిత్యంబుఁ మిముం బ్రోచుతఁ.

*　*　*　*

సీ. శబ్దశాసనుపాద జలజంబులు భజించి
　　యుభయసత్కవిమిత్రు నభినుతించి
　శంభుదాసునకు నంజలి వేడ్క నొనరించి
　　సహజపాండిత్యుని సంస్మరించి
　సకలవిద్యాసనాథకవీంద్రుఁ గొనియాడి
　　సౌజన్యగేయువాక్పరణుఁ బొగడి
　తగ నాంధ్రకవితాపితామహు వర్ణించి
　　సుజనవిధేయు హెచ్చుగ నుతించి
గీ. రామరాజవిభూషణ రత్నఖచిత
　చారుసూక్తకలాపాపహారి వాక్య
　గౌరవము పెక్కుభంగుల గణనచేసి
　పిదప నితరాంధ్రకవులకుఁ బ్రియము పలికి.

సీ. ఆదిని రెండవ వేదంబు చెప్పిన
　　మాత్రిసర్వజ్ఞుఁ గ్రమస్మరారిఁ
　దరువాత శబ్దశాస్త్రముఁ జదివించిన
　　కాండూరి గిరిదేశికప్రకాండు
　నామీఁద సకల సిద్ధాంతముల్ దెలిపిన
　　ధీరవర్యుఁ బ్రధాని సూరభట్టు
　వెస నన్ను లక్ష్మణవేత్తఁ గావించిన
　　ఘను మంచికంటి యోబనకవీంద్రు
గీ. స్మార్తకర్మంబు లెఱిఁగించి సభలఁ బూజ్యుఁ
　జేయు నలకొల చెలమల సింగనార్యు
　నాగమము లుపదేశించినట్టి రాజ
　యోగివర్యునిఁ దలఁతు విద్యాగురులను.

సీ. ధాత రెండవ పరార్ధమున నాదిదినంబు
పగటివరాహకల్పంబునందు
మహిత వైవస్వత మనువేళ దేశంబు
లర్థిఁ ప్రసైనమహాయుగమునఁ
గలిసమయంబునఁ దొలిచరణంబున
మానితంబగు చాంద్రమానమునను
శాలివాహననామ శకమున గజశైల
శరసుధాకిరణుల సంఖ్యనడవ

గీ. నంగజాబ్దంబునను దక్షిణాయనమున
జలధరర్తువు మొదటిమాసంబునందు
బహుళమున దేవకికిఁ జక్రపాణిపుట్టి
నట్టియష్టమి చనుదేర నధికభక్తి.

సీ. చక్రవాళాంతరక్ష్మా మధ్యసంస్థిత

*

మలయవింధ్యాచల మధ్యంబునను గృష్ణ
యామ్యతీరమున బ్రహ్మాశ్రమమున

గీ. దండకాటవి నాంధ్రాభిధానపుణ్య
దేశమున శ్రీగిరీశాన్యదిశను గొండ
వీటిపడమటఁ దంగెడ విషయమునను
గామెపల్లిని గోపాలధామమునను.

క. కల్పోక్తమార్గమున సం
కల్పముగావించి గోపికావిభుపూజల్
సల్పి మది నతనిపదములు
ఒల్పి పురాణార్థగోష్ఠి నిశ గడపు నెడన్.

సీ. * * * *
తలఁచి చూచిన నాకులదైవమగుచుఁ

బోలుచు నాకులదైవంబుఁ బోలువాఁడు
నిలిచె నొకరుఁడు నాదుముంగలను గలను.

* * * *

ఉ. ఈయువతుల్ ధరారమణు లేనుబయోరుహపత్రనేత్రుఁడన్
నీయెడఁగూర్మిఁ గల్గి ధరణీదివిజోత్తమ ! వచ్చినాఁడ శ్రే
యస మబ్బునీకు నిఁక సిద్ధము నన్నయభట్ట యాంధ్రముం
జేయుము మాయనుగ్రహముచేఁ గవులచ్చెరువంది మెచ్చఁగన్.

క. వినియును గనియును నెఱుఁగని
ఘనశక్తిం దెనుఁగుసేయఁగా నెట్లగు నా
కనవలదు దాసిలక్షణ
మును నీకదికలుగుచందమును విను మింకన్.

గీ. ఆంధ్రశబ్దచింతామణివ్యాకరణము
ముందు రచియించి తత్సూత్రములఁ దెనుఁగు
బాసచేఁ జెప్పె నన్నయభట్టు తొల్లి
పర్వములుమూఁడు శ్రీమహాభారతమున.

వ. ఆసమయంబున,

గీ. భారతముఁ దెనిఁగించుచుఁ దా రచించి
నట్టిరాఘవపాండవీయము నడంచె
ఛందము నడంచ నీశక్తి సంగ్రహించె
ననుచు భీమనప్రచ్చిలి గొడఁచె దాని.

వ. తదనంతరంబు.

ఉ. ఆదిని శబ్దశాసనమహాకవి చెప్పిన భారతంబులో
నేది వచింపఁగాఁబడియె నెందును దాని నె కాని సూత్రసం
పాదనలేమిచేఁ దెలుఁగుఁబలుకుల్ మఱియొకరీతిఁ గూర్చి చెప్పఁగా
రాదని దా[illegible]వాటి కవిరాక్షసుఁడే నియమంబు చేసినన్.

క. ఆమూఁడు పర్వములలో
నామాన్యుఁడు నుడువు తెనుఁగున లగసికొని కృతుల్
దాము రచించిరి తిక్కనసు
ధీమణి మొదలైనతొంటి తెల్గుఁగవీంద్రుల్.

గీ. రాజరాజ నరేంద్ర తనూజుఁ డార్య
సఖుఁడు సారంగధరుఁడు శైశవమునందు
నన్నయ రచించునెడఁ బఠనం బొనర్చె
నన్య లెవ్వ రెఱుంగరీ యాంధ్రఫక్కి.

క. అతడుఁ దనకాలుసేతులు
మతిచెడి జనకుండు దఱుఁగ మత్స్యేంద్రునిసం
గతి నవి క్రమ్మఱ మొలచిన
క్షితి సిద్ధులఁగలసి యొకఁడు సిద్ధుం డయ్యెన్.

క. ఆలోకనుతుఁడు మున్నటి
కీలకసమ నామతంగగిరికడ నొసఁగెన్
బాలసరస్వతులకు నతఁ
డోలిఁ దెనుఁగుఁటీక దాని కొప్పుగఁ జేసెన్.

క. ఆదిఁ భీమకవీంద్రుఁడు
గోదావరిలోనఁగలిపెఁ గుత్సితమున నా
మీఁదట రాజనరేంద్ర
త్మోదయుఁ డెసిపట్టి దాని మహిఁ వెలయించెన్.

క. ఇల నెనుబది రెండార్యలు
గలిగి పరిచ్ఛేదపంచకంబునఁ దగు నీ
విలసితఫక్కి మతంగా
చలవిప్రునివలన నీదుసదనముఁ జేరున్.

* * * *

గీ. శబ్దశాసనునందు సంస్కృత గ్రంథంబు
గానఁ దెలుఁగుమాట గలయరామి
లక్షణంబెకాని లక్ష్యమొకటియును
బలుకకునికిఁ దెలియఁబడవు కొన్ని.

వ. రమణను సత్కవీంద్రులు పురాణచయంబితిహాసపత్త్రికా
వ్యములును దొల్లియైన నిప్పుడైనను నుంగల్గినదీనిసూ
త్రములను దక్క వేఱొకవిధంబున నాంధ్రముఁ జేయఁజాలమిన్
క్షమఁ దెనిఁగింపు దీననవిసర్వముఁ జేయు ఫలంబు నీకగున్.

క. తాతనయు నూత్నదండియు
నీతెనుఁగుల లక్షణం బొకించుక దెలియం
జేతఃప్రౌఢిమఁ జెప్పిరి
త్ర్యాతలమున దీని తెఱఁగుగా వలె యెల్లన్.

గీ. ధరణి నీకు నిష్టదైవ మెప్పుడుఁ గామె
పల్లినున్న చక్రపాణియగుట
నంకితంబుదీని నతనికిఁ జేయుము
విప్రవర్య మాకు వేఱుగలదె.

చ. అనియుతఁడానతిచ్చి సన నంతట మేల్కనినాల్గు దిక్కులుం
గనుఁగొని యద్భుతంబుఁ గుతుకంబును డెందమునం బెనంగ వే
గినఁ 'గలకేదిబద'మని కేరుచునుండెడు వేళ నామతం
గనగనివాసి పుస్తకనికాయధరుండొకరుండు వచ్చినన్.

క. ఆవిప్రు నతిథిగా సం
భావించి భుజింపఁ బెట్టి భాషించు నెడన్
దా 'విశ్వశ్రేయ'యనుచు
నీవచనము చదువ నెచటిదిది యన నతఁడున్.

క. నన్నయ భట్టీయములో
నెన్నఁగఁ బ్రథమార్యగాదె యీపొత్తములో
నున్నవి యవి యెనుబదిరెం
డన్న మహాద్భుతముఁ బొంది యపుడెల్లరకున్.

గీ. శ్రేయ మబ్బుననుచుఁ జెప్పె విష్ణుఁడనంగ
మంచికలయటంచు నెంచ నేల
యతఁడు చెప్పుమన్న దితనిచే నిప్పుడు
గలిగె నిదియె సాక్షిగాదె మనకు.

కవివంశము.

గీ. అతఁడు తనరారు సర్వలోకైకయోగ్య
తారకాపథవర్తి విస్తారకీర్తి
దురితకర్మపరిత్యాగి పరమయోగి
వరగుణాస్థాని శ్రీభరద్వాజమౌని.

గీ. అమ్మహాముని గోత్రాబ్ధి నవతరించి
తమ్ములును దాను నన్యోన్యతను దనర్చి
తమ్ములనె పోరునని సోముఁ ద్రస్తరించు
నారసోమాహ్వయుఁడు గాకునూరిఘనుఁడు.

గీ. అతఁడు మధురను బుధసమూహములఁ దొడరి
వేదశాస్త్రపురాణాదివాదములను
గాకునూరింటిఁ జేసిన కారణమునఁ
గాకునూరింటివాఁడన ఘనతఁ గాంచె.

సీ. బాలుఁడై కాశికాపట్టనంబున కేఁగి
బ్రహ్మేంద్రునొద్ద శాస్త్రములు చదివె
బ్రహ్మరాక్షసుతోడఁ గ్రమము సెప్పుచుబఁడి
గట్టినగండభాగంబు మోఁదె
జరిగొండసీమలో సంతరించెను గాకు
నూరను సర్వాగ్రహార మొకటి
ఒడుదవెల్లిని బొద్దినేపల్లి నవదళ
పురిని మాన్యక్షేత్రములు గడించె

గీ. నవని సర్వజ్ఞుఁడగుట గంగాంబికాభి
రాముఁడగుటను నికరంబు సోముఁడనఁగ

మసిరియె నలకాకునూరితిమ్మనసుతుండు
సోముఁ డభినవమూత స్వగ్రామమునను.

చ. అతఁడభవత్పితామహున కయ్యెఁబితామహుఁడాఘనుండుభా
రతిని దపంబునంగని వరంబడిగెందనయింటవిద్య ప్ర
స్తుత మగుచుండ నందనకుఁ జిమ్ముజగంబునఁగాకునూరి సం
తతియగువారి శోభనదినంబులమున్నగవాణిఁగొల్చుటల్.

*   *   *

గీ . . . .
కాంచెఁబెక్కుఁకుమారుల గంగయందు
సోముఁడలకాకునూరివంశోత్తముండు.

సీ. అమరేశ్వరుండు భోగాతిశయంబున

*   *   *   *

అందులోఁ గాకునూరి రంగాహ్వయుండు
కనియె నలువురఁ దనయుల గంగమాంబ
యందుఁ దిరుమలభట్టు రంగార్యవర్యు
నెలమిఁ బెదసోము జినసోము నిందులోన.

*   *   *   *

ఉ. వట్టెముపోతనార్యసుతవర్యుఁడనందగు పెద్దిభట్టుతోఁ
బుట్టిన కృష్ణఁగైకొనిసుపుత్త్రిల వెంగనగన్నభట్టు బ
ల్లిట్టనుగంగయ న్సుతులఁదిమ్మను రంగనులింగఁ గోనమ
రట్టడికాకునూరి పెదరంగయసోముఁడుగాంచె వేడుకన్.

గీ. పల్లెనాటను నూటతొంబదియు నాల్గు
గ్రామముల నీడుగానక కాకునూర
వెంగనార్యుఁడు వేదవేదాంగములను
బ్రస్తుతికినెక్కె మాటట బ్రహ్మయనఁగ.

గీ. కాకుమూరివెంగఘనుఁడు సీసమయందుఁ
గాంచె మొదల నప్పకవినిఁగన్న
వెనుకసోమనార్య వేంకటపతిఁ గృష్ణ
భట్టు లక్ష్మణాఖ్య బాలుబుచ్చి.

క. శ్రీగిరిన నిలిచి నీపును
భోగివిభూషణుని పట్టపుఁగవీంద్రుఁడవై
వాగీశవినుతకామెప
లీగరుడాసన కృపాకలితవాక్ప్రౌఢిన్.

సీ. జగతినాపస్తంబ సూత్రోక్తషట్కర్మ
పద్ధతిఖండనిబంధనంబు
కాలబాలార్ణవాఖ్య జ్యౌతిషగ్రంథ
సంహితాసుశ్లోక సంగ్రహంబు
శ్రీమదనంతప్రసిద్ధమహావ్రత
కల్పకథాంధ్రోక్తికావ్యరచన
శ్రీనగాధీశసుశ్లేషనిందాస్తుతి
భావగర్భితసీసపద్యశతము

గీ. లలితకవికల్పకాఖ్యాన లక్షణంబు
మహితసాధ్వీజనౌఘ ధర్మద్విపదము
నంబికావాదనామకయక్షగాన
కృతియుఁ జేసితి కాకుమూరికుల యప్ప.

క. పరమోత్సుకతను నన్నయ
విరచించినఫక్కి వ్రాసి విప్రునిఁ గాశీ
పురి కనిచి వృద్ధబాంధవ
గురువిబుధులచే ననుజ్ఞఁగొని చిత్తమునన్.

వ. ముందు బృందారకభాషనశేషవిద్యాజలజాసనుండగు శబ్దశాసనుండు సంక్షేపంబుగాఁగూర్చిన యాంధ్రవ్యాకరణమునందలి సంజ్ఞా, సంధి, తత్సమ, దేశ్య, క్రియా, పరిచ్ఛేదంబు లయిదునుం దెలుఁగుఁబలుకుల నేను విస్తరించి భాషాపరిచ్ఛేదంబును, వర్ణపరిచ్ఛేదంబును, వళిప్రాసపరిచ్ఛేదంబును, బద్యపరిచ్ఛేదంబును, సంధిపరిచ్ఛేదంబును, తత్సమపరిచ్ఛేదంబును, దేశ్యపరిచ్ఛేదంబును, క్రియాపరిచ్ఛేదంబును, ననునామంబుల నభిరామంబులగు నాశ్వాసంబు లెనిమిదిగా నలకూచి బాలసరస్వతి సకలభాషాకవి మహోపాధ్యాయ ప్రణీతాంధ్రవాఖ్యానగ్రంథం బాధారంబుగా రచియించఁబం బూని—

క. దేశీమీసురగురువాసర
శశితారావజ్రయోగ షష్ఠకరణయు
క్తశరాసనలగ్నంబున
శిశిరకరాంశమున మొదలుసేసితిఁ గృతికిన్.

* * * *

క. శ్రుతిశాస్త్రాగమజితగీ
ష్పతివక్త్రైముపెద్దనార్యసంపాదితపు
ణ్యతరాగ్రహారపూర్వ
క్షితిజశమీయామ్యమున వసించినహరికిన్.

* * * *

Colophon:

ఇది శ్రీమదాపస్తంబసూత్ర భారద్వాజసగోత్ర కామెపల్లి పురమందిర నందనందనచరణారవిందవందనాభిలాషమనీషాప్రాభవ వెంగనార్యతనూభవ విద్యావిశేషసురాచార్య కాకునూర్యప్పక వివర్య విరచితంబైన యాంధ్రశబ్దచింతామణియనువ్యాకరణ శాస్త్రంబునందుమూల సూత్రంబులును, వర్ణసంజ్ఞలును, వర్ణోత్పత్తిస్థానంబులును, శుద్ధాంధ్రలిపిలేఖన క్రమంబును, పంచాశద్వర్ణనిర్ణయంబును, ప్రాకృతోనాక్షరపరిగణనయు, నంధ్రభాషావర్ణసంఖ్య

యుం, దత్తద్వర్ణ భేదంబులును, గోవ్యాది గ్రావ్యావర్ణంబులును, నాయకాక్షర కూటంబులును, గృత్యాది వర్ణద్వయయోగ ఫలంబును, సంయుతాక్షర విశేషంబును, శ్రీకారప్రభావంబును, కృతిముఖప్రశస్తంబులును, దత్తత్స్థానప్రయోగ నిషిద్ధాక్షరంబులును, దోషప్రభావంబును, గుణావగుణబాహుళ్యఫలంబును, మాతృకార్చనావిధానంబును, శుభకాలంబులును, సారస్వతౌషధంబులునుగల వర్ణపరిచ్ఛేదంబును ద్వితీయాశ్వాసము.

End :

ఇది నూటయిరువది యొకర్రటవది. దీనిపేరే మయూర భాషిణీవృత్తము.

(వి-వి.)—

అసమగ్రము. మొదటి రెండాశ్వాసములును గలవు. మూడవయాశ్వాసము లేదు నాలవయాశ్వాసమునం గొంత భాగము మాత్రము కలదు. పురుగు తినుటచే నందందు శైథిల్యము కల్గెను. గ్రంథపాతములు లేవు. వ్రాతబాగున్నది. దోషము లంతగా లేవు.

ఆంధ్రశబ్ద చింతామణి, ప్రక్రియా కౌముది, యను నామములుగల్గి సంస్కృతమున నెనుబదిరెండార్యావృత్తములలో నన్నయభట్టరచితమనం బరగు తెల్గువ్యాకరణగ్రంథమున కిది యాంధ్రభాషలో వివరణము. కృతికర్త యాంధ్రశబ్ద చింతామణి యనియే యీ గ్రంథమునకును బేరిడెను; గాని యప్పకవీయమను పేరే ప్రఖ్యాతముగా నున్నది. ఆ సంస్కృత గ్రంథమునకు నెలకూచి బాలసరస్వతిమహామహోపాధ్యాయుఁడు రచించిన టీకనుబట్టి యీ వివరణము చేయఁబడినట్లు కృతికర్త చెప్పికొనెను. ఈ గ్రంథమునం "ప్రతాపరుద్రీయము, కువలయానందము, రసమంజరి, సాహిత్యచంద్రోదయము, సాహిత్యరత్నాకరము, వృత్తరత్నాకరము, సమస్తారచంద్రిక, షడ్భాషాచంద్రిక, షడ్భాషావివరణము, త్రివిక్రమవృత్తి, హేమచంద్రఫక్కి , కవిభల్లట ఫక్కి, అథోక్షజఫక్కి, శబ్దానుశాసనీయము, కవిరాక్షసీయము,

కవికంఠపాశము, కవిమూషికమార్జాలము, కవిగజాంకుశము, కవిసర్పగారుడము, కవిజనాశ్రయము, కవిలోకసంజీవని, కవికంఠాభరణము, కావ్యాలంకారచూడామణి, కావ్యచింతామణి, అనంతామాత్యచ్ఛందము, అథర్వణచ్ఛందము, గోకర్ణచ్ఛందము, శ్రీధరచ్ఛందము, ఛందోదర్పణము, అలంకారసంగ్రహము, అలంకార రత్నావళి, ఆంధ్రభాషాభూషణము, రేఫఱకార నిర్ణయము, లక్షణవిలాసము, సులక్షణసారము, సర్వలక్షణసారసంగ్రహము, లక్షణదీపిక, శారదాదీపిక, శారదాముకుటము, శారదాతిలకము, వాగింద్రచూడామణి, నరసభూపాలీయము" నను ప్రాచీన గ్రంథ నామములు పేర్కొనఁబడెను- గ్రంథకర్త యెనిమిది యాశ్వాసములు రచించునట్లు ప్రతిజ్ఞచేసెను; గాని యాఱాశ్వాసములు మాత్రమే లోకమున లభించుచున్నవి. గ్రంథకర్త కాకునూరి అప్పకవి, వైదిక బ్రాహ్మణుడు; కృతిస్వామి కామేపల్లిలో వెలసిన గోపాలస్వామి; సంస్కృతగ్రంథమును గూర్చిగల యైతిహ్యములును కృతికర్తకుల గోత్రాదివృత్తాంతమును గ్రంథకరణప్రతిజ్ఞాదికమును గ్రంథకర్తయితరకృతులును బైనుదాహరింపఁబడిన పద్యములవలనఁ దెలిసికొననగును.

R. No. **3**.

Palm-leaf. 14½ × 1½ inches Foll 29. Lines, 6 in a page. Telugu. Good

Presented by Ch. Sūryanārāyanagāru of Rēpalle in 1910–11.

శ్రీకాకుళాంధ్రనాయకశతకము.

ŚRĪKĀKUḶĀNDHRANĀYAKAŚATAKAMU.

This is a hymn consisting of 108 Sīsapadyas and eulogizing the idol Āndhranāyaka worshipped in the shrine at Śrīkākula, a village on the banks of the Krsṇā. The author is Kāsula Purusōttamakavi who composed it when the temple was in a bad state of repair and when the worships and festivals were not properly done. The author states that he composed three other eulogies, the names of which are given below in the Telugu remarks.

Complete.

Beginning:

సీ. శ్రీమదనంత లక్ష్మీయుతోరస్స్థల
చతురాననాండ పూరితపిచండ
దరశంఖచక్రగదా శరాసనహస్త
నిఖిలవేదాంతవర్ణితచరిత్ర
సకలపావననదీజనకపాదాంభోజ
రమణీయఖగకులోత్తమతురంగ
మణిసౌధవ త్క్షణామండలోరగతల్ప
వరకల్పకోద్యాన వనవిహార

గీ. భానుసితభానునేత్ర సౌభాగ్యగాత్ర
యోగిహృద్ధ్యేయ భువనైకభాగధేయ
చిత్రచిత్రప్రభావ దాక్షిణ్యభావ
హతవిమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ.

End:

సీ. శతక మొకటి 'మనసాహరిపాదము
లాశ్రయించవె' యని యల్లినాఁడ
గరిమ 'రామభక్తకల్పద్రుమా' యని
యొప్పగా శతకంబు చెప్పినాఁడ
నలరుల . . . . . హంసలదీవి
గోపాలశతకంబుఁ గూర్చినాఁడ
యుష్మదంకితముగ నూహించి శతకమే
నందితంబుగ రచియించినాఁడ

గీ. భవదనుగ్రహకవితచేఁ బ్రబలినాఁడ
నవసిఁ గాసుల పురుషోత్తమాఖ్యవాఁడ
చిత్రచిత్రప్రభావ దాక్షిణ్యభావ
హతవిమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ.

(వి-వి.)—

సమగ్రము. 108 పద్యములు గలవు. వ్రాఁత బాగున్నది. తప్పు లంతగా లేవు. శైథిల్యము లేదు గ్రంథపాతము లొండు రెండు గలవు.

కృష్ణాతీరమందలి శ్రీకాకుళ పుణ్య క్షేత్రమందు వెలయు నాంధ్రనాయకస్వామి దేవాయతనాదులు శిథిలములై యుత్సవాదులు తగ్గియుండు కాలమునఁ గాసల పురుషోత్తమకవి నిందాస్తుతిగో 'చిత్ర చిత్ర ప్రభావ! దాక్షిణ్యభావ! హతవిమతజీవ! శ్రీకాకుళాంధ్రదేవ' యను మకుటముఁగూర్చి యీసీసపద్యశతకమును రచియించెను. ఏతద్గ్రంథకర్త 'మనసాహరిపాదము లాశ్రయింపవే' యను మకుటముగల శతకమును, 'రామాభక్త కల్పద్రుమా' యను మకుటముగల శతకమును, హంసలదీవి గోపాలశతకమును, గూడ రచించినట్లు చెప్పికొన్నాఁడు. ఆతని కులగోత్రాదిక మెఱుఁగఁబడదు.

R No. 4.

Palm-leaf. 15 × 1⅛ inches. Foll. 33. Lines, 6 in a page. Telugu. Injured.

Presented by P. Sītārāma Śāstri of Guntur in 1910–11.

(*a*) ఆంధ్రనామసంగ్రహము.

ĀNDHRANĀMASAṄGRAHAMU.

Foll. 1*a*—24*b*.

This is a lexicon of the pure Telugu and the Sanskrit-derived words of the Telugu language, arranged in five Vargas. The author of the work is Paidipāṭi Lakṣmaṇamantri of Kauṇḍinyagōtra, son of Ēkāmranāmātya and a devotee of Śiva. The work is dedicated to God Viśvanātha of Benares.

Complete.

Beginning :

క. శ్రీపతి వంద్యు విశాలా
శ్రీపతిని భజించి యిష్టసిద్ధులు వరుసం
బ్రాపింపఁగ గణనాథుని
శ్రీపాదంబులకు నెఱఁగి చెందిన వేడ్కన్.

క. నతభక్త లోకరక్షా
రతికిం జంచత్కృపాతరంగితమతికిన్
శతమఖముఖసురనుతిసం
గతికిన్ మహిమోన్నతికిని గాశీపతికిన్.

గీ. అంకిత మొనర్తుఁ దెనుఁగుపే ళ్లరసికూర్చి
గరిమతో నాంధ్రనామ సంగ్రహ మనంగ
నమరుకృతిఁ బైఁడిపాటి యేకామ్రమంత్రి
సుతుఁడఁ గవిలక్ష్మణాఖ్యుఁడ సుజనహితుఁడ.

గీ. దేవ మానవ స్థావర తిర్యగాఖ్య
వర్గు లోనరింతు నానార్థవర్గుకూడ
వర్గములు గాఁగఁగూర్తు సాహ్వయములందు
నిడుదు వివరించు నెడల సంస్కృత పదంబు.

End :

క. ఎద యనఁగఁ బరఁగుభీతికి
హృదయమునకు వక్షమునకు నిల జో డనఁగా
నది దనగు నామ మగుచును
సదృశమునకు వక్షమునకుఁ జంద్రార్ధధరా.

క. నానార్థ వర్గు విది స
న్మానముతో దీనిఁ జదివినను వ్రాసిన స
న్మానవుల కబ్బు నెప్పుడు
నానార్థంబులును విశ్వనాథుని కరుణన్.

Colophon :

ఇది శ్రీమ దేకామ్రనామాత్యపుత్త్ర కౌండిన్యగోత్రపవిత్ర, సదారాధితదిశాపటలపట పైడిపాటి లక్ష్మణకవిప్రణీతంబైన యాంధ్రనామ సంగ్రహంబను కృతియందు సర్వంబును బంచమాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత బాగుండలేదు. దోషములంతగా లేవు. శైథిల్యముకలదు. గ్రంథపాతములు కలవు.

ఇది యచ్చతెలుఁగునిఘంటువు. దేవవర్గు, మానవవర్గు, స్థావరవర్గు, తిర్యగ్వర్గు, నానార్థవర్గు, ననునైదువర్గులుగాఁ బద్యరూపమున రచింపఁబడినది కౌండిన్యగోత్రుఁడును, ఏకామ్రనామాత్యనందనుఁడును, శివభక్తుఁడును నగు పైడిపాటి కవిలక్ష్మణమంత్రి యేతత్కృతి కర్త. కాశీవిశ్వనాథస్వామి కృతిభర్త.

(*b*) ఆంధ్రనామశేషము.

ĀNDHRANĀMAŚĒṢAMU.

Foll. 25*a*–33*b*.

This is a supplement to the last work and contains the words which were left out in it. The author of this work is known to be Aḍidam Sūrakavi, although his name is not mentioned in this MS. The work is dedicated to God Śiva worshipped in the shrine at Rāmacandrapura.

Complete.

Beginning :

క. శ్రీ గౌరీ ప్రియవల్లభ
రాగద్వేషాదిరహిత రమ్యచరిత్రా
యోగిధ్యేయపదాంబుజ
భోగివలయ రామచంద్రపురవర నిలయా.

వ. అవధరింపుము,

గీ. ఆంధ్రనామ సంగ్రహమునం దుం జెప్పని
కొన్ని తెనుంగు మాటలు గన్ని కూర్చి
యాంధ్రనామశేష మను పేరం జెప్పెద
దీనిం జిత్తగింపు దేవదేవ.

క. తెలిసి యజ్జద నన సమయం
బులం దనంగను సరకుసేయ కుండె నననంగం బే
ళ్లాలపగు గణేపడను టకుం
గలిచర్మాంబర త్రినేత్ర గౌరీమిత్రా.

End:

క. కట్టడియన సవరణ పడి
కట్టనగ నియోగమునకుం గదురుంబేళ్లా
చుట్టరిక మనగ ధరంగ
స్పష్టిన బాంధవమునకును నామము లగురా.

గీ. ఉక్రుడంగ జేవగొలగెను గ్రుక్కి నననగ
జడను వడినెన నన బయల్పడియె నసరగ
డీలుపడె డిందుపడె స్సంద్రూలె నన గ
క్షీణపడెనంట కృశ్యులై చెల్లు సభవ.

(అ-అ)—

సమగ్రము. వ్రాంత బాగుండలేదు. తప్పులంతగా లేవు. శైథిల్యము మిక్కిలి కలదు. గ్రంథపాతములును గలవు.

ఇదియునచ్చు తెల్లునిఘంటువే. పైడిపాటి లక్ష్మణకవి యాంధ్రనామసంగ్రహమునం జెప్పినవిగాక మిగిలినపదము లిందుం జేకొనంబడినవి. గ్రంథకర్త పేరుగలపద్య మీప్రతియందు లేదు ; అడిదము సూరకవియే తద్గ్రంథకర్త. కవిజన రంజనము, ఆంధ్రచంద్రాలోకము, రామలింగేశ్వర శతకము, కవిసంశయవిచ్ఛేదము నను నవి

యాతని యితర కృతులు. ఈ కృతి రామచంద్రపుర నిలయుండగు శివునకు సమర్పింపఁబడినది.

R. No. 5.

Palm-leaf. 16 × 1¾ inches. Foll. 58 Lines, 7–8 in a page. Telugu. Injured.

Presented by the same owner as the MS. described in the last number in 1910–11.

(*a*) శ్రీరామస్తవరాజము.

ŚRĪRĀMASTAVARĀJAMU.

Foll. 1*a*—48*b*.

This is a Telugu rendering of the Sanskrit Rāmastavarāja in three Āśvāsas: by Mallanārya, of Śāndilyagōtra and son of Krsnayāmātya. The work is dedicated to Krsna. The author praises the Godhead in himself in a few Sanskrit verses in the beginning. He also gives his genealogy. He states that he composed another work, called Tattvacandrōdayamu.

Complete.

Beginning:

శ్లో. శ్రీకంజే నివసన్ యో మాం సించత్యానందశీకరైః।
తస్య మల్లనామ్నోఽస్య పాదే శిరః ధారయే

శా. శ్రీకల్యాణసదాశివేశ్వరకపర్దిబ్రహ్మవిష్ణుస్వరూ
పాకారాకృతినిర్గుణనట్టి పరమాత్మైక్యానుసంధానభో
గాకారోన్నతయోగివర్యగురువాక్యావాప్తబోధోజ్జ్వల
శ్రీకాంతాప్రియుఁడైన నిన్ను మది నే సేవింతు నాత్మార్థినై.

వ. అని యిష్టదేవతాప్రార్థనంబును, భాగవతకీర్తనంబును, వాల్మీకాదిసత్కవీశ్వరస్తోత్రంబును, జేసి సర్వజనంబులకుఁ బ్రియంబుగ పలికిన మద్గురుఁడైన ధేనువుకొండ తిమ్మయాచార్యులం బూజించి శ్రీరామస్తవరాజంబను మంత్రరాజంబు దెనుంగు సేయం

బూని బాల్యంబున సకలవేదాంతసిద్ధాంతసారసంగ్రహంబైన తత్త్వార్థంబులఁ దత్త్వచంద్రోదయంబను ద్విపదకావ్యంబు రచియించి యాతత్త్వచంద్రోదయంబునకు జానకీనాథు నాథుంగావించి సంతసిల్లి యిప్పుడు మంత్రరాజంబైన శ్రీరామస్తవరాజంబను నీప్రబంధనాయకరత్నంబునకు, సర్వలోకాధినాయకుండయిన శ్రీరుక్మిణీనాథు నాథుంగా నియోగించి సద్గురుధ్యానంబును బరబ్రహ్మానుసంధానంబును, జేసి కృతకృత్యుండనగు మద్వంశక్రమం బెట్టిదనిన—

సీ. శ్రీకరం బైనట్టికృష్ణానదికి దక్షి
ణాదియా నాంధ్రరాజ్యంబునందు
నొప్పైన కొప్పురావురు రాజధానికి
భోజుండౌ నుమ్మడి రాజమంత్రి
శుభగుణాపస్తంబసూత్రి యజుర్వేది
కౌండిల్యగోత్రుం డాచతురు నకును
దనయుండు పెద్దన తనసతి జువ్వాంబ
వారికి గంగన్న వరసుతుండు

గీ. వానికిల్లాలు సర్వాంబ వారలకును
ఘనుఁడు కృష్ణయ ప్రభుఁడన గలిగెనతఁడు
పేర్మిఁ దుర్లా వారింటి పిల్లయైన
రఘుపతమ్మ వివాహమై రాణమించె.

క. ఆ మిథునమునకు మువ్వుర
మేముదయించితిమి యందు మే టగువాఁడన్
రాముని భక్తుఁడ మల్లన
నామాఖ్యాతుఁడను సజ్జన శ్రీయుతుఁడన్.

క. గురుబోధామృత తుష్యుఁడ
గురు తత్త్వాత్మోపదేశకోవిదగురుఁడన్

గురుసేవా వ్రతచర్యుఁడ
గురుతరవేదాంతరంగగురు కవివరుఁడన్.

క. ఆరోగ్యభాగ్య మొసఁగెడు
నారాయణుఁడే ప్రబంధనాయకమణిగా
శ్రీరామస్తవరాజము
ధారుణి వెలయంగఁ జెప్పెదను నేఁ బ్రీతిన్.

వ. ఆది సూతప్రణీతంబును, వ్యాసధర్మజసంవాదంబును, నారద ప్రోక్తంబును నగుటం జేసి యిదియు నొక యీశ్వరారాధన విశేషంబగుట నేఁ జేసెదను.

* * * *

End:

మాలిని. నయనహృదయబింద్వంతర్మనఃప్రాణముద్రా
నయనఘనసుషుమ్నానాడిసంయోగనిద్రా
నయనశతసురంధ్రానాళసద్బ్రహ్మరంధ్రా
నయనకళదినేశానాసికాగ్రప్రకాశా.

Colophon:

శ్రీరామచంద్ర వరప్రసాదలబ్ధ కవితావిలాస శాండిల్యసగోత్ర పవిత్ర కృష్ణయామాత్యపుత్త్ర వినుతగుణధైర్య మల్లనార్య ప్రణీతంబైన శ్రీరామస్తవరాజంబను మహాప్రబంధంబునందు శ్రీవ్యాసభట్టారకుండు ముముక్షులక్షణంబును ఆచార్యరూపంబును శుశ్రూషాలక్షణంబును స్వరూపలక్షణంబును జెప్పి ధర్మజున కాత్మోపదేశంబును జేయుటయు ధర్మజుండు శ్రీవ్యాసభట్టారకాచార్యుఁ బ్రశంసించుటయు సద్గురుఁడగు కృష్ణద్వైపాయనుండు బ్రహ్మానందనగరవర్ణనంబును, ఆత్మకాంతాసమేతుఁడగు వివేకస్వామి తన సుతయగు మోక్షలక్ష్మీ స్వయంవరంబు చాటించి నానామతాధీశ్వరులు

చను దెంచిన నాముక్తికాంత తమ తండ్రియగు దేశికస్వామియను మతిని నుపరతిసతి చేయాగక లౌకిక కామ్య కర్మ సత్కర్మ ఫలత్యాది నానావిధవాదజయుండగు వేదాంతిని వరించుటయు దేశికస్వామి వేదాంతశాస్త్రోక్తంబుగాఁగళ్యాణం బొనగూర్చుటయు, వసంతోత్సవాది మహోత్సవంబులు నడచుటయు, శ్రీరామస్తవరాజకథా శ్రవణంబునకు మహాఫలంబు చెప్పుటయు నన్నది సర్వంబును ద్వితీయాశ్వాసము.

ప్రతిని లేఖకుఁడు గ్రంథాంతమునందిట్లు వ్రాసెను :—

"ప్రభవనామ సంవత్సర జ్యేష్ఠ బ ౧౧ పరుచూరు ఉప్పలాచార్యులుగారికి పొన్నలూరి పద్మరాజు రామస్తవరాజం మూఁడు ఆశ్వాసములు సంపూర్ణముగా వ్రాసెను."

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత యొకమాదిరిగా నున్నది తప్పులు మెండు. శైథిల్యము కలదు. అందందు గ్రంథపాతములును గలవు.

పద్మపురాణమందలి శ్రీరామస్తవరాజమున కిది తెలిఁగింపు. రామచంద్ర వరప్రసాదలబ్ధకవితావిలాసుఁడును శాండిల్యగోత్రుఁడును కృష్ణయామాత్యపుత్రుండును నగుమల్లనార్యునిచే మూఁడాశ్వాసములుగా రచింపఁబడెను. కృతిపతి శ్రీకృష్ణమూర్తి. గ్రంథకర్తనుగూర్చి విశేషాంశములు పై నుదాహరింపఁబడిన పద్యముల మూలమున నెఱుఁగునది.

(*b*) ఆత్మైక్యబోధము.

ĀTMAIKYABŌDHAMU.

Foll. 49*a*—58*b*.

An address to one's own soul about the identity of the individual with the Supreme soul: by Yōgānandāvadhūta, a disciple of Lingaguru.

Complete.

Beginning:

ద్విపదము. శ్రీమన్మహాభాగ్య శృంగార మగుచు
నామరూపుల కెల్ల నాటపట్టగుచు
నానా క్రియల కెల్ల నాధార మగుచు
భానుకోటిప్రభా భాసురుం డగుచు
వేదాంతములయందు వివరింపఁబడుచు
నాదాంతమై లోకనాయకుం డగుచు
భక్తజనము కెల్ల బ్రహ్మరూ పగుచు
ముక్తినాయకుఁడై ముకుతుదనిలుచు
? నాఱుపూవుల సునా యుదకమందు
నారమై కలసి యానాద ఘోషమగుచు
మేలుగాఁ బలుకుచు మెఱగియందున్న
శ్రీలింగగురునాజ్ఞ చిత్తంబులోన

భావించి యతసినే పట్టి కలయుచు
సావధానతపొంది సకియరో నేను
అతని యాజ్ఞధరించి యాత్మైక్యబోధ

వితతము లెస్సగా వినిపింతు మఱియు.

End:

విర్నవైన యాత్మైక్య విజ్ఞానపరులు !

విన్నపం బొకటి విన్నపించెదను
చెలువైన లింగగురు శిష్యుండ నగుచు
నలరుయోగానంద అవధూతస్వామి

నైనట్టినేను . . . నాగురుఁ దలచి
పూనికఁ జెప్పెద బుద్ధియుక్తి చెలికి
సకలవేదార్థంబు సారమైయున్న
యకలంక మాత్మైక్య మది విస్తరించి

యొప్పైన ద్విపదగా నున్న దున్నట్లు
చెప్పితి ద్విపదను జిత్తగింపుఁడు
తప్పులు గల్గినఁ దగ దిద్దరయ్య
తప్పు తెలియక దిద్ద ధర్మంబు గాదు
శంక లేనిది యెందు శంకింపఁబోక
పొంకముతో నిది పూర్వపూర్వమును
అనుభవార్థం బంత యది లెస్స తెలివి
యతిప్రాసములగొడవేఁనుమాకు
గతిగురు (?) తలఁచి గతియతిమాకు
ప్రతి లేని గురుభజన ప్రాసంబుమాకు
? సతతమైగురుసేవ సతతంబుమాకు
మిక్కిలి విస్తార మేటికిలింకఁ
జక్కఁగా నీ మైక్యచఁ గనరయ్య
ఈలోకమునజ (?)
పాలించి చూచినఁ బట్టి వ్రాసినను
బుద్ధికుదురై లెస్స బుధజనులఁ జేరి
శుద్ధులై యిహపర సుఖములఁ జెందుదురు.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత యొకమాదిరిగా నున్నది. తప్పులు మెండు. శైథిల్యముకలదు. ● గ్రంథపాతములు కలవు.

ఇది యద్వైత వేదాంత గ్రంథము. లింగగురుని శిష్యుఁడగు యోగానందావధూతచే బుద్ధియనుచెలికి బోధించినట్లు ద్విపదరూపమున రచింపఁబడెను. పై నుదాహరింపఁబడిన గ్రంథ భాగమువలన విశేషములఁ దెలిసికొనునది.

R. No. 6.

Palm-leaf. 13 × 1¼ inches. Foll. 16. Lines, 6 in a page. Telugu. Very much injured.

Presented by P. Sītārāma Śāstri of Guntur in 1910–11.

కొక్కోకము.

KOKKŌKAMU.

This is a Telugu rendering, by Erṟanakavi, of the Sanskrit work, Ratirahasya of Kokkōka, which treats of erotics. Wants beginning and end.

Beginning:

క. హేమంతంబున యౌవన
కామిని వర్షావసంతకాలము లందుఁ
గామించి ప్రౌఢబాలిక
నేమాసంబైన . . . . .

End:

ఫలసిద్ధి విచారించి ప్రథమంబున ద్రవోద్భవకారణంబైన బాహ్యరతి సల్పునది. అందులకు నాదియైన యాలింగన ప్రకారంబులు.

(వి.వి.)—

మొదలు లేదు, చివర లేదు. అత్యంతశిథిలము. గ్రంథపాతములు మిక్కుటము. వ్రాఁత యొకమాదిరిగా నున్నది. స్పష్టముగాఁ దెలియుట లేదు. తప్పులు కలవు.

ఇది కొక్కోకపండితుఁడు సంస్కృతమున రచియించిన రతిరహస్యమను కామశాస్త్రమునకు నెఱ్ఱనకవిచేఁ జేయఁబడిన తెనుఁగు సేఁత

R. No. 7.

Paper. 7½ × 6 inches. Foll. 45. Lines, 20 in a page. Telugu. Good.

Presented by P. Lakṣmayyagāru of Guntur in 1910–11.

కృష్ణరాయవిజయము

KRSNARĀYAVIJAYAMU.

This is a Prabandha in four Āśvāsas describing the construction of the city of Vidyānagara, the coronation of Krsnadēvarāya, who is also called Āndhra Bhōja, his various expeditions, and his marriage with the daughter of king Gajapati. The author of the work is Dhūrjati (the younger) of the Bāganādu Ārvēla family, a grand nephew of Dhūrjatikavi who was in the court of Krsnadēvarāya and the disciple of Oruganti Kāśīpati Rājayōgīndra The work is dedicated to Śrī-Rāma and was composed at the instance of the king Ārviti Cina-Vēnkatarāya The author also composed in his boyhood Sāvitrīcaritra and Indumatīparinaya.

Complete

Beginning:

శా. శ్రీ సీతాసతి పక్కకోరగనులకుఁ స్మేరప్రభాశ్రీ చంద్రికల్
గా సంపూర్ణసుధాంశుబింబరుచిచేఁ గప్పట్టు నెమ్మోముతో
భాసిల్లుఁ రఘువీరుఁ డెంతయు సంపత్ప్రాప్తిఁ గల్పించుచిఁ
ఖాసద్వైఖరి నాగిపేటి చినరాజశ్రీమహా రాయనిఁ

సీ.

కలితపర్వతతటంబున నిలుచువాఁడు
శ్రీవిరూపాక్షశివుఁడు రక్షించునెపుడు
నఖిలసస్యాఢ్యమగు పేటి నాగిపేటి
చిన్నవేంకటరాయని జెలువుమీఱ.

* * * *

క. . . . .
. . . . సం
పద్వైభవుఁ గాళహస్తిపతి నతియింతుఁ.

సీ. . . . .
మోహవిస్ఫూర్తి దక్షిణామూర్తి శివుఁడు
తా నయి యవతరించి నన్ ధన్యుఁ జేసి

నట్టి వేదాంత మహిత విద్యాధురంధ
రుండు కాశీపతిస్వామి ప్రోచుననున్న.

* * * +

గీ. నేను శ్రీరామచంద్రుండ నిఖిలలోక
కర్త నగువాఁడ నీదు భాగ్య బుకతన
నిపుడు ప్రత్యక్షమైతి సందియమువలదు
వేగఁ గృతిసేయు మొక కథ నింతకర.

* * * +

వ. . . . . . .

వర్షాశనప్రభృతి వివిధ జీవనోపాయప్రదాన సమాహూయమాన శ్రీరంగ కాంచికా శేషాచలాదిపుణ్యస్థలస్థ శేషవిప్రజనకృత స్తోత్రుండును, సదాత్రేయ గోత్రపవిత్రుండును. . . . .

. . కర్ణాట కాశ్మీర కాంభోజ గాంధార సింధు సంవర మగధ ద్రవిడ కేరళ కళింగ వంగాంగ బంగాళ పాంచాలాది దేశాధినాథ దత్త బహువిధోపదాసమారబ్ధగంధసింధురసైంధవ బంధుర తదీయ సౌవర్ణమణిమయ కోటీర కోటీరమాసాతత్య సమలంకృత నిజశ్రీపాదాంగణాభిరాముండును. . . . . .

మూరురాయరగండ ప్రచండ బిరుదాంకుండును, ధరణీవరాహాంకుండును, చాళుక్యనారాయణుండును, ఖడ్గనారాయణుండును, లోభివేశ్యాభుజంగుండును, చంద్రవంశపయఃపారావారసంపూర్ణచంద్రుండును, రామప్పృథ్వీరమణ సాధ్వీమణి నాచారమాంబాగర్భ శుక్తి ముక్తాఫలంబును నగు చిన్న వేంకటరాయ రాజదేవేంద్రుండు

. . . . పేరోలగంబుండి యొకనాఁడు.

* * + *

సీ. ననుభరద్వాజగోత్రుని సదాపస్తంబ
సూత్రుని బాంధవస్తోత్రపాత్రుఁ
బ్రాకనాటార్వేల వంశప్రసిద్ధు
ధూర్జటిపౌత్రు బంధురచరిత్రు

సద్గురుకారుణ్య సంప్రాప్తవిద్యావి
హారుని శ్రీకాళహస్తినిలయు
చిత్రప్రసూనాంబికా శ్రీకరానుగ్రహా
సాదితకవితారసజ్ఞహృదయు

గీ. సారరచనాధురీణుఁ గుమారధూర్జ
టిప్రధానాగ్రగణ్యుఁ బటీరహార
మహితసత్కీర్తిఁ గాళయామాత్యపుత్త్రు
వేంకటార్యుని బిలిపించి వేడ్కఁ ననియె.

క. బాలుఁడ వయ్యును విద్యా
శీలుఁడవు గభీరమధుర శృంగారకళా
లాలితచాతుర్యకవి
త్వాలోచననిపుణ! వేంకటామాత్యమణీ.

ఉ. చిత్రముగాఁగఁ జిన్నపుడె చెప్పితి నా రసము ల్చెలంగ సా
విత్రిచరిత్రము న్నిగులవేడుక నిందుమతీ వివాహము న్
స్తోత్రము నొనర్పునర్హమగు సూక్తిగతిన్ రచియించితౌఁగదా
ధాత్రి బ్రసిద్ధిగాంచితివి ధన్యుఁడ వార కుమారధూర్జటీ.

* * * *

చ. స్తుతమతియైన యాంధ్రకవిధూర్జటి పల్కులకేల కల్గె నో
యతులితమాధురీమహిమ నా మును నీ పెదతాత చాలస
న్నుతిగనె కృష్ణరాయల మహోజ్జ్వలసభ నీవు నట్లు మ
త్కృతబహుమానశేఖరుల కీర్తి వహింపుము ధాత్రిలోపలన్.

క. మాకరుణకుఁ బాత్రుఁడవు
ప్రాకటముగఁ బద్యకావ్య ఫణితిం జెపుమా
శ్రీకృష్ణ రాయచరితము
నీ కవితాప్రౌఢి సుకవినికరము మెచ్చన్.

* * * *

క. శ్రీరామున కంకితముగ
గారవమునఁ జేయు మనఘ కడు శీఘ్రముగా
శ్రీరంజిలు నీ కనవు డ
యారె మహిగన్ భాగ్య మబ్బనని కడువేడ్కన్.

క. శ్రీ జనక నందనా స్తన
రాజత్కుంకుమ కళాభి రాజితవక్షో
భ్రాజిత భూషణ ఘృణికి మ
హాజినటద్దితిజసామజావళిసృణికిన్.

* * * *

క. ఆర్వీటి వంశ చినరా
జోర్వీరమణాభిరతుణోత్సుకునకు గం
ధర్వాదిదివిజనుతునకు
సర్వజ్ఞునకు సమస్త జగదీశునకున్.

వ. నా విన్నవింపంబూనిన కృష్ణరాయ విజయంబను మహా ప్రబంధంబునకుఁ గథాప్రారంభం బెట్టిదనిన.

సీ. శ్రీరమారమణీ విహార హారి గృహంబు
బహుశోభనాన్విత ప్రత్యహంబు
సతత పౌరజన చరిత గిరీశమహంబు
దుర్వార చతురంగ ధూర్వహంబు
శ్రమహర సుమగంధ సహితగంధవహంబు
దీపితారాతి గర్వాపహంబు
నాయికానాయకోన్నతరహఃకలహంబు
సర్వవస్తువ్రాత సంగ్రహంబు

గీ. మహిని రహిమీఱు నౌర పంపానదీత
రంగ సంఘుమంఘుమారవవిధూత
జాహ్నవీనిమ్నగాసుధాసాగరంబు
విజయనగరంబు సుజనసంవితరంబు.

End:

శా. నిర్వాణ ప్రద దివ్యనామ బలభిన్నీలోపలశ్యామ గం
ధర్వస్తుత్యయశోవిహార జనహృత్తాపార్తి సంహారకా
శర్వాణీరమణాద్భుత ప్రద(?) శౌర్య ప్రభావోదయా
యార్వీటాన్వయ సన్నవే కటధరాధ్యక్షార్చితాంఘ్రిద్వయా.

క. శరణాగత రక్షణఘన
బిరుదాంకా భక్తిమద్విభీషణలంకా
భరణకరణాతికరుణా
స్ఫురణ సకలదివి(చర) ప్రపూజిత చరణా.

ఉత్సాహ. తాటకాహరా ప్రసిద్ధ తారకాక్షరప్రదా
హాటకాంగదావతంసహారభూషణోజ్జ్వలా
పాటితారివీర నిత్యపావనాకృతీ జగ
న్నాటకక్రియాధురీణ నవ్యసద్గుణోన్నతీ.

Colophon:

ఇది శ్రీమదోరుగంటికాశీపతి సద్గురురాజయోగీంద్ర చరణారవింద సంధానిత మనోవిహార నిరంతరానందకర రాజయోగ సామ్రాజ్యలక్ష్మీధురంధర స్వస్వరూపానుభవ సంపన్న జ్ఞానప్రసూనాంబికా కాళహస్తీశ్వర కరుణాకటాక్ష ప్రసాదాసాదితకవితా చమత్కార ధూర్జటిపౌత్త్రి కాళయామాత్య లక్ష్మాంబికాదత్త పాలప(న) మంత్రి గుర్వమాంబికాకుమార కుమారధూర్జటి ప్రణీతంబైన కృష్ణరాయ విజయంబను మహాప్రబంధంబునందు సర్వంబును చతుర్థాశ్వాసము.

(వి.వి.)—

సమగ్రము. వ్రాంత బాగున్నది తప్పులు కలవు. శైల్యము లేదు. గ్రంథపాతములు లేవు

కృష్ణరాయ విజయమను నీ గ్రంథమున విద్యానగర నిర్మాణము ఆంధ్రభోజుఁడని ప్రసిద్ధిగన్న శ్రీకృష్ణదేవరాయఁడు పట్టాభిషి

స్తుండగుట దండయాత్రలు సల్పుట గజపతి కుమార్తను వివాహమగుట మొదలగు చరిత్రాంశములు వర్ణింపఁబడినవి. గ్రంథము నాల్గాశ్వాసములు గలది. శ్రీ రామాంకితము ఆర్వీటి చిన వేంకటరాయ భూపాలుని ప్రోత్సాహముచేఁ బాకనాటి యార్వేల వంశ్యుఁడగు కుమారధూర్జటి కవి రచించెను. కృష్ణరాయల యాస్థానమున పొగడ్తగన్న ధూర్జటి కవి తనకుఁ బెద్దతాతయయి నట్లీ కవి చెప్పికొనెను. సావిత్రీ చరిత్రము, ఇందుమతీ పరిణయము నను గ్రంథము లీ కవి పిన్నటనాఁటనే రచించెనఁట. ఓరుగంటి కాశీపతిరాజయోగీంద్రుఁ డీకవికి గురువు. గ్రంథ రచనకుఁ బ్రోత్సాహము చేసిన చినవేంకటరాయ భూపాలునిఁ గూర్చియు నీ కవిని గూర్చియుఁ బైనుదాహరింపఁబడినపద్యముల వలన విశేషము తెలియఁగనగును.

R. No. 8.

Paper 7⅝ × 5½ inches. Foll. 1. Lines, 26 in a page. Telugu. Good

Presented by the same owner as that of the last MS. in 1910-11.

కేశవశతకము.

KĒŚAVAŚATAKAMU

This is a eulogy on Kēśava, a manifestation of Visnu, consisting of 100 stanzas of Campakōtpalamālikā metre. The name of the author is not known This MS contains stanzas 57 to 68

Beginning:

చ. బలమును శౌర్యసంపదయుఁ బారధనంబు సమస్తవిద్యలున్
కలిగినయేనియున్ మఱికి గర్వము దోఁపక సాధువాదమే
గలిగిన బోధనేమనిను కారుణికోత్తమువీటి(ని?)నంటినన్
గలుగవు మోక్షసౌఖ్యము భూపవరా! కేశవా! సద్గురుప్రభూ.

End:

ఉ. అందఱిప్రాప్యతాఖ్యమవా (?) విఫలమైనది మంత్రయోగమం
చందురు (వ)ఁబూర్వులగు సంయమివర్యులు మోక్షవాటికిన్

ముందటిత్రోవయందురతి మోదమునన్ నజపాఖ్యమైలస
ద్ద్వంధుగబంధముక్తి (ను?) విభాసిత కేశవ సద్గురుప్రభూ !

(వి-వి.)—

అసమగ్రము. 57 వ పద్యము మొదలు 68 పద్యమువఱకుఁ గలవు. వ్రాఁత యొకమాదిరిగా నున్నది. నిర్దుష్టముకాదు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది "కేశవ సద్గురుప్రభూ!" అను మకుటముతో ముగియు చంపకోత్పలమాలికావృత్త శతకము. రచించిన దెవరో తెలియదు. నీతి వేదాంత విషయములు దీనియందుఁ బ్రతిపాదింపఁబడినవి.

R. No. 9.

Paper 8 × 6¼ inches Foll. 25. Lines, 16 in a page. Telugu. Good.

Presented by the same owner as that of the last in 1910-11.

(*a*) గణితశాస్త్రము.

GANITAŚĀSTRAMU.

Foll. 1*a*—12*b*.

This is an elementary treatise in Arithmetic dealing with addition, subtraction, numeration, etc., and intended for beginners. The Anglo-Indian system of weights and measurements is used. The author of the work is not known.

Incomplete.

Beginning:

దీనియందు ముఖ్యమైన పద్ధతులు అయిదు. అవి యేవంటే:—

1. సంఖ్యాస్థాన వివేచనము—అనగా సంఖ్యలు చదవడమున్నూ వ్రాయడమున్నూ తెలియజేసేది.

2. సంకలనము—అనగా సంఖ్యలు కలిపి కూడడమును దెలియజేసేది.

3. వ్యవకలనము—అనగా నొక సంఖ్యలో నొక సంఖ్యను తీసివేసే క్రమమును తెలియజేసేది.

4. గుణకారము—అనగా ఒక సంఖ్యచేత నొక సంఖ్యను హెచ్చవేయడమును తెలియజేసేది.

End:

3 హండ్రడ్వేట్లో 4 క్వా 3 పౌ 20 ఓ 15 లున్న హ 12 క్వా 2 పౌ 24 ఓ 14 లున్న హ 18 క్వా 1 పౌ 18 లున్న హ 12 క్వా 2 పౌ 22 లున్న హ 5 క్వా 1 న్న హ 16 క్వా 2 పౌ 12 లున్న కూడిన మొత్తమెంత.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంతబాగున్నది. తప్పులు లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

బాలురకు సంకలన వ్యవకలనాది గణితవిషయములు సులువుగా బోధపడునట్లుగా నిందు నిరూపింపఁబడినవి. ఈ గ్రంథము వ్యావహారిక భాషలో రచింపఁబడెను. రచించిన దెవరో తెలియదు. దీనియందాంగ్లేయుల కొలతలు, తూనికలుగూడఁ జెప్పఁబడినవి.

(*b*) గణితశాస్త్రము.

GANITAŚĀSTRAMU.

Foll. 13*a*—25*b*.

This appears to be a Telugu adaptation of the Līlāvatī of Bhāskarācārya. The problems are worked and are accompanied by diagrammatic illustrations. This contains a portion of the Ksētraprakarana and the chapter on fractions and problems bearing on them.

Beginning:

క్షేత్ర ప్రకరణము.

త్రిభుజా సంజ్ఞలు.

క. ముమ్మూలమ్మునఁ దగఁ బా
ర్శ్వమ్మును నడ్డంబు కోటి బాహు వనియుఁ గ

ణమ్మని మూఁడవ దిశయుఁ గ్ర
మమ్మునఁ బిలుకఁబడు గణకమతమున నెందుఁ గా.

దర్శనము.



End :

పాలుయం (ఎం?) త.

గీ. పాలిమొత్తంబుచెప్పి యంబారమడుగ
నాదిలోదృశ్యమగు పాలునంతరించి
శేషమును కెలన (?) గు పాలిచేగుణించి
నిర్ణయపుబాలబాల్గొన్న నెరయుఫలము.

ఖ 1 టింటికి ఖ $\frac{1}{4}$ పాలు. పాలు ఖ $\frac{1}{2}$ కి, అంబారంయెంత.

(వి-వి)—

అసమగ్రము క్షేత్రప్రకరణమును, భిన్నప్రకరణమునం గొంతభాగమును మాత్రమే కలవు. వ్రాత బాగున్నది. తప్పులు లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది భాస్కరాచార్యునిచే సంస్కృతమున రచింపఁబడిన లీలావతీ గణితశాస్త్రమునకుఁ బద్యరూపముగ తెలిఁగింపుగాఁ గన్పట్టుచున్నది; కాని విషయక్రమము సంస్కృతమున నున్న తీరున నిందుఁ గన్పట్టదు. ప్రతిపద్యమును సవివరణమును సోదాహరణమునుగా నున్నది. ఉదాహరణములందుఁ బెక్కుచోట్ల రేఖలును అంకములును జూపఁబడినవి. కర్త యెవరో తెలియదు.

R. No. 10.

Palm-leaf. 12¼ × 1½ inches. Foll. 20. Lines, 5 in a page. Telugu. Good.

Presented by Lakṣmīkāntamgāru of Guntur in 1910-11.

సురాభాండేశ్వరము.

SURĀBHĀṆḌĒŚVARAMU.

This is a Telugu rendering of the Surābhāṇḍēśvarōpākhyāna occurring in the Kāśīkhaṇḍa of Skāndapurāṇa. It illustrates the holiness of the city of Benares by narrating the story of a person who became a god although he died of drowning in a toddy-pot in a shameless manner. The author of the work is Gaṭṭu Prabhu.

Incomplete.

Beginning:

క. శ్రీమత్కాశీపట్టన
ధాముఁడు విశ్వేశ్వరుండు ధరణీధరజా
భామాకుచకుంభయుగ
స్థామలవక్షుండు మముఁ గృతార్థులఁ జేయున్.

ఏఁబదియొంకఁలో నెకుఱుఁడు కాశికా
ఖండంబుముక్తికిఁ గారణంబు
పరఁగునందులసురాభాండేశ్వరంబను
పుణ్యచరిత్రంబు భూరిమహిమ

గీ. నట్టిక తేటతెల్లున నతులమృదుల
సరసమాధుర్య వాక్యము ల్సంఘటించి
కవులకరుణావిశేషంబు కలిమికతన
విశ్వపతికంకితంబుగా విన్నవింతు.

క. భ్రమరాంబా కరకంజో
ద్యమవిలసద్వర్ణసముదయాంకితజిహ్వా
సుమహితుఁడ నాది(నంధ్ర ?)కవితా
క్రమ నాజనకుఁడ! గట్టుప్రభాఖ్యుండన్.

షష్ఠ్యంతము.

క. ధరణీధరకన్యాకుచ
పరిరంభణవివిధ నిఖిలబంధురసౌఖ్యో
త్తరపరశివ మానసునకుఁ
గరుణారసవీక్షణునకుఁ గాశీపతికిన్.

End:

సీ॥ ఫలుఁగు మొత్తంబులు భూరుహంబులు చేతెఁ
జక్రవాకములు (కులు?) విరసమునఁదాతెఁ
దామరసాప్తకాంతగ్రావములు పేరె
వనజపత్రంబులు వాడఁబాతెఁ
గల్హారములకు సతాంతులు చేకూతె
నెండమావులపోఁడి మెల్లజాతె
నపరభాగమ్మన . . . . .
. . . . . .

(వి-వి.)—

అసమగ్రము. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు. వ్రాఁత బాగున్నది. నిర్దుష్టము కాదు.

ఇది కాశీఖండమందలి సురాభాండేశ్వరోపాఖ్యానకథ ననుసరించి తెన్గున గట్టుప్రభువను కవిచే రచింపఁబడిన శృంగార ప్రబంధము.

R. No. **11**.

Palm-leaf. $14\frac{1}{4} \times 1\frac{1}{4}$ inches. Foll 40. Lines, 7 in a page. Telugu. Injured.

Presented by P. Sītārāma Śāstri of Guntur in 1910–11.

సులక్షణసారము.

SULAKṢAṆASĀRAMU.

This is a treatise on the Yati, Prāsa, Chandas, choice of auspicious time and metrical foot for the commencement of a literary work, etc. It is said to consist of nine Prakaraṇas, but no such division is found in this MS. The author is Timmakavi, son of Lakṣmanayya, grand son of Sarvārya, brother of Rāma, pupil of Cikkayabhaṭṭa and a resident of Lingamaguṇṭa, a village on the bank of the river Vrddhakundikā (the modern Gandlikāma), a tributary of the Krsnā in the Guntur district. He was a follower of the white Yajurvēda and was the amanuensis of his brother in regard to his works Vāmanapurāna, Matsyapurāna, etc. The names of some of the works quoted by the author are given in the Telugu description given below.

Incomplete.

Beginning:

క. శ్రీవని తాసమ భూతన
యా పక్షోజార్ద్రకుంకుమాంకితవక్షా!
పావనచారిత్రక నిను
సేవించెదఁ జెదలువాడ శ్రీరఘురామా!

సీ. శ్రీవైష్ణవహితుండఁ జిక్కయ భట్టరు
శిష్యుఁడఁ గవితావిశేష శేష
తులితసర్వార్యపౌత్త్రుఁడ లక్ష్మణయ్యకుఁదిమ్మాంబకు సుతుఁడఁ బెద్దనకుమాచ
నకు రామకవివరునకు ననుజన్ముఁడ
నా రామకవి చెప్పినట్టి మహిత
మత్స్యపురాణవామనపురాణాది స
త్కవితలకెల్ల లేఖకుఁడ వృద్ధ

గీ. కుండికాతీరగలింగమగుంట నామ
పట్టణస్థితికుండ సౌభాగ్యయుతుఁడ

నాదిశాఖాప్రవర్తన నమరువాఁడఁ
గాశ్యపసగోత్రుఁడను దిమ్మకవిని నేను.

క. లక్షణశాస్త్రములెల్లఁ బ
రీక్షించుట కొంతకొంత యెఱిఁగినవాఁడ౯
లాక్షణికానుగ్రహత సు
లక్షణసారం బొనర్తు లక్ష్యము లమర౯.

గీ. కొండ ఱెంచు లక్షణములు కొంద ఱెంచ
రండఱును నెంచినవి కొన్ని యవియు నవియు
దొరయఁగాఁ గూర్చి కవిసమ్మతులను వ్రాయ
దొకటి కొకటికి సంస్కృతాంధ్రోక్తు లెనయ.

గీ. గ్రంథసామగ్రి గలుగుటఁ బ్రతిపదమున
కన్నిలక్షణములు వ్రాయుఁడనిన నిందు
గ్రంథవిస్తారమగుఁగాన కవిత నూత్న
మెన్నిటను దేటపడు నన్నియే లిఖింతు.

End:

సీ. భాసిల్లు సప్తవిభక్తులందును మఱి
సంబోధనంబును సరవి గాఁగఁ
బ్రభునామయుతమగు పద్యమొక్కటియును
దగఁజెప్పి . . . . .
కళికలుప్రత్యేక దళము లెన్మిది చేసి
. . . . . లనుత్కళిక లనఁగ
నేకసమాసమై యేడుదళంబుల
తుదవిభక్త్యర్థంబు దోఁపఁ బలుక

గీ. దాని కెనకాఁగఁ జికిలిన దళ మమర్చి
ఫణితు లొనగూర్చి సార్వవిభక్తికముగఁ
గట్టకడపటఁ బద్య మొక్కటి రచింప
నది యుదాహరణంబగు నబ్జనాభ.

సులక్షణసారస్సమాప్తః.

గీ. భీమనయు ననంతనయును బెద్దనయును
దాతనయుఁ జెప్పినట్టి ఛందములు గూర్చి
ప్రకరణములొప్పఁ జేసెను బ్రహ్మసంఖ్య
నొనర లింగమగుంటతిమ్మనను కవియు.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత ముచ్చట గూర్చుచున్నది. తప్పులు లేవు. శైథిల్యము కలదు. గ్రంథపాతములును గలవు.

ఇది యాంధ్రభాష కొకలక్షణగ్రంథము. లింగమగుంట తిమ్మకవి యేతద్గ్రంథకర్త. ఈ తిమ్మకవి వైష్ణవమహితుఁడు; చికరాయ భట్టరు శిష్యుఁడు; సర్వార్య పౌత్త్రుఁడు; లక్ష్మణయ్యకును, తిమ్మాంబకును బుత్త్రుఁడు; రామకవికిఁ దమ్ముఁడు; ప్రథమశాఖ బ్రాహ్మణుఁడు; కాశ్యప గోత్రుఁడు; వృద్ధకుండికా నదీతీరమందలి లింగమగుంటయందు నివసించువాఁడు. తనయన్న రామకవి రచించిన వామనపురాణ మత్స్యపురాణాది కృతులకుఁదానే లేఖకుఁడుగా నుండెనఁట! ఈతనియన్న కృతులు లభించుట లేదు. ఈ సులక్షణ సారమందు లక్ష్యములుగా నుదాహరింపఁబడిన పెక్కు పద్యము లప్పకవీయమందును జేరినవి. ఇందు గోకర్ణచ్ఛందస్సు, ఉత్తమగండచ్ఛందస్సు, భీమచ్ఛందస్సు, అథర్వణచ్ఛందస్సు, అనంతచ్ఛందస్సు, కవిసర్పగారుడము, శ్రీధరచ్ఛందస్సు, కవిగజాంకుశము, సర్వలక్షణశిరోమణి, సర్వ లక్షణసారసంగ్రహము, కావ్యచింతామణి, కావ్యాలంకార చూడామణి, ఆంధ్రభాషాభూషణము, మొదలగు ప్రాచీనలక్షణ గ్రంథములందలి పద్యములుకూడఁ జేకొనఁబడినవి. ఇందు లక్ష్యములుగా, శూద్రకరాజ చరిత్రము ఆదినారాయణ చరిత్రము మొదలగు గ్రంథములనుండికూడ గొన్ని పద్యము లుదాహరింపఁబడినవి. ఆ గ్రంథములిప్పుడు చేకుఱుట లేదు. ఈ ప్రతి తుదనున్న పద్యమువలన నీ సులక్షణసారము తొమ్మిది ప్రకరణములు గలదిగా రచింపఁబడినట్లు

తెలియుచున్నది. కాని యట్టి ప్రకరణవిభాగము లిందుఁ జూపట్టుట లేదు. ఈప్రతి యసమగ్రమగుటయ కాక సంకీర్ణము నైయుండును.

R. No. 12.

Palm-leaf 14½ × 1¼ inches. Foll 142. Lines, 6 in a page. Telugu. Much injured.

Presented by P. Sītārama Śāstri of Guntur in 1910-11.

జైమినిభారతము.

JAIMINIBHĀRATAMU.

This is a Telugu rendering in eight Āśvāsas of the Sanskrit work Jaiminibhārata—Aśvamēdhaparvan. The author of the work is Piḷḷalamarri Pina Vīrabhadrakavi, son of Gādayāmātya and pupil of Bhāratītīrtha. The work is dedicated to Sāluva Narasiṁharāja. The author gives his own genealogy as well as that of his patron, for which see extracts below.

Complete.

Beginning :

శా. శ్రీలావణ్యపయోనిధి త్రివళివిదిమధ్యగోమావళీ
వ్యాళానల్పసుఖైకతల్పుఁడు జగద్వ్యాపారలీలావతా
రాలంకారవిహారి శౌరి సదయుండై సాళ్వగుండక్షమా
పాలాగ్రేసరు నారసింహుని సదభ్రశ్రీయుతుం జేయుతన్.

* * * *

మ. కవులన్ బంకజగర్భసన్నిభుల వక్కాణింతు వల్మీకసం
భవులన్ వ్యాసులఁ గాళిదాసుబిలహాన్ బాణున్ మయూరుఁ [శుకుఁ
భవభూతిన్ శివభద్రు మల్హణుని ఘంటామాఘునిఁ జోరు భా
రవి మానన్నయభట్టుఁ దిక్కకవి నెఱ్ఱాప్రెగ్గడన్ సోమునిన్.

1045

క. సాళువనరసింగమహీ
పాలుని నత్యంత ఘనకృపాళుని ననుహృ
త్పాలితనగరీవశ్య
త్పాలుని నా చేయుకృతికిఁ బతిఁ గావిఁతున్.

వ. అని ప్రబంధంబు చెప్ప నుద్యోగించు సమయంబున.

వ. ఆరాజపరమేశ్వరుం డొకనాఁడు కురు కరూశ మగధ మరాట లాట ఘోట గాంధారాది సింధు పరివేష్టిత వసుంధరా రమణకిరీట మణిగణ కిరణ జాల బాలాతప స్మేర తరుణ చరణార విందుండు . . . . ఐ . . . . పేరోలగంబుండి పురాణేతిహాసకథాప్రసంగంబుల వినోదించుచు.

* * * *

క. నామది నిరతము భారత
రామాయణకథలఁ బ్రేమరంజిలునంమన్
జైమినిభారత మనఁగా
భూమి నపూర్వము పురాణములు గణియింపన్.

గీ. ఆపురాణంబుగనఁ దెనుఁగయ్యె నేని
చెప్ప నేర్చిన కవియుఁ బ్రసిద్ధుఁ డేని
తెలుఁగు నుడికారమునమించు గలిగె నేని
కుందనము కమ్మవలచినచందమౌను.

వ. అని సభాసదుల మొగంబు చూడ నవధరించిన రాజసత్తము చిత్తమెఱింగి వా రిట్లని విన్నవించిరి.

క. ప్రీతి నెఱిఁగినో పిక
పీరన దేవరతలంపు విఖ్యాతముగాఁ
బేరును బెంపునుగనఁదన (మ?)
పేరుగ రచియింపఁబూనెఁ బేశలఫణితిన్.

క. తాతయుఁ దండ్రియు నగ్ర
భ్రాతయునుం దాను భువనభాసురకృతిని
ర్మాతలు పిల్లలమఱ్ఱివి
ఖ్యాతునిఁ బినవీరుఁ బోలఁగలరే సుకవుల్.

* * * *

క. అని విన్నపంబు చేసిన
ననుఁ గనుఁగొని యలరి నాధనమ్ము ఋణముగాఁ
దినక యుపార్జించె యశో
ధన మిటు గావలదె యాశ్రితత్వం బనుచున్.

* * * *

వ. . . సమీపంబునం గొలిచియున్న నన్నుం గృపాతరంగి
తాపాంగంబున విలోకించి మామకమనోరథం బెఱింగినట్లు హృద్యా
నవద్యగద్యపద్యానుబంధంబుగాఁ బ్రబంధం బంధ్రభాషను జెప్పనుద్యో
గించితివి జైమిని భారతంబునం దశ్వమేధపర్వంబు నిర్విఘ్నంబు
గా రచియింపుమని యానతిచ్చినఁ బ్రసాదంబని యంగీకరించి తన్మ
హా ప్రబంధంబునకు మంగళాచారంబుగాఁ దదీయవంశావళివర్ణనం
బభివర్ణించెద.

సీ. . . . .

దానవారాతి దక్షిణేతరకరంబు
రాజితం బందు వెలయించె రాజకులము
కైరవాప్తుండు దనకుఁ బఱంబుగాన
కువలయానందకరలక్ష్మి కొమరుమిగిలి.

శా. ఆవంశంబున నుద్భవించె నమితక్ష్మాధీశకోటీరకో
టీవిన్యస్తవినూత్నరత్నరుచివాటీవిస్ఫురత్పాదరా
జీవద్వంద్వుఁడు గుండశౌరిజయలక్ష్మీకంధరాబంధుర
గ్రైవేయాంతర పద్మరాగ సఖదోఃఖడ్గప్రతాపారుణుఁడై.

మ. జననం బందిరి గుండభూవిభునకున్ సంధాకబంధాగిగో
రనయున్ శ్రీనిధివీరయాభభుండు నుత్యతీర్ ద్రిమాడయ్యాయున్
ఘనతేజోనిధిగుండబ్రహ్మాండును సంగ్రామస్థలీపార్థస
జ్జనమందారులుసాళ్వమంగనృపుండున్ సావిత్రిమంగాంకుడున్

* * * *

సీ. దురములోదక్షిణ సురతాను సేదిరించి
కోనివచ్చి కం (సంబు?) పరాయనికిచ్చి
సామ్రాజ్యమునినిల్పి స బురాయస్థాప
నాచార్యబిరుద విఖ్యాతి ...ంచె
శ్రీరంగవిభుం బ్రతిష్ఠించి యర్వదివేలు
మాడ లద్దేవు నుమ్మడిక (?) నొసంగె
మధురాసురత్రాణు నడెయించిపగపక్షి
సాళువబిరుదంబు జగతినెఱపి

గీ. గబ్బితనమునం దేజి మొగంబుగట్టి
తఱిమినగరంపు గవంకులు విఱుగంద్రోలి
తాను వేసినగవంకు లుద్దవడి వంచె
సాహసంబు నుప్పొంగు సాళ్వమంగు.

గీ. అట్టిసాళ్వమంగయకు సింగవిభుగుండ
శౌరి గౌతరాజ సావడిజి
తీశహాస్నమాన వేశ్వరాణ్ణామణి
నాథు లనంగ సుతులు నమదహాతులు.

గీ. చక్రవర్తులతోడుత సటతువచ్చు
వీర లార్వురలోపల వినుతకీర్తి
గౌడవతీజన పర్యాయ మదనమూర్తి
మతరాజవసుంధరాకాంతునకును.

గీ. . . . .

సంభవించిరి సుతులు సౌజన్యయుతులు
హరిపదధ్యానరతులు లోకైకనుతులు
గుండపరివృఢ సాళువకువలయేశ
బొప్పజననాథ సాళువతిప్పవిభులు.

వ. . . . . . . వీరలయందు.

ఉ. గుండమహీవిభుండు తనకుం గులభావిని మల్లమాంబగాఁ
గుండలికుండలుండు వలిగుబ్బలిపట్టియు వైనతేయవా [సను
హుండును నాదిలక్ష్మియుఁ బయోరుహగర్భుఁడు వాణియుం
ద్రుండును జహ్నుకన్యయును దుల్యముగా నుతికెక్కిరిమ్మహిన్.

ఉ. ఆమహీతానుభావునకు నాసుచరిత్రకు నుద్భవించి రు
ద్దామయశోధనుల్ విజయధాములు విక్రమభీము లాహవ
స్థేములు సార్వభౌములు ప్రసిద్ధులు తిమ్మనరేంద్రచంద్రుఁడున్
శ్రీమదహోబలేశ్వరనృసింహుఁడునయ్యంశమునన్ నృసింహుఁ
[డున్.

క. శ్రీవేంకటాద్రినాథదయావర్ధితరాజ్య.

* * * *

మ. కనకాద్రి ప్రతిమానధైర్య జగదేకస్తుత్యసౌభాగ్యమో
హనలీలానుతపంచబాణ నిజబాహాశౌర్యరేఖావిరా
జినయోపాయవిహార బోనగిరిచెంజీ కొంగు ధారాపురీ
పెనుకొండాద్యఖిలైకదుర్గహరణప్రేంఖత్ప్రతాపోదయా.

శా. పాంచాలద్రమిళాంగమాగధశకప్రాగ్జ్యోతిషక్షోణిభృ
త్పంచాస్య ప్రతివర్షదత్త వివిధోపగ్రాహ్య రత్నాంశుమ

తాళాంచీ వేంకట కాళహస్తి నగరీకల్యాణసౌధాంచల
ప్రాంచచ్ఛాసన సాళ్వశంకితశశప్రాలేయరుక్ష్మండలా.

End:

సీ. . . . .
కల్లరులచేతదర్పించుఁ గలియుగంబు.

* * * *

క. ఆసమయంబున ధర్మజ
నే సోమకులంబు నసుజనించి కుటిలులన్
శాసించి ధరణిపాలన
సేసెదఁ దగ సాళ్వనారసింహుండ నడుచున్.

చ. అని వినిపించి శౌరి శమనాత్మజుఁ డర్మిలి నిచ్చుపూజ నై
కొని సకుటుంబుఁడై నృపతికోటిభజింపఁగ ద్వారకాపురం
బునకనురక్తితో నరిగి పూర్వపదంబుల నిల్పె రాజులన్
జనసుతుఁ డాయుధిష్ఠిరుఁడు సర్వధరిత్రియు నేలె నున్నతిన్.

* * * *

క. ప్రేమమున శ్రోత వక్తకుఁ
జామీకరదంతితురగచామగములునా
నామణివిభూషణంబులు
గ్రామము కృపచేయవలయు గ్రంథసమాప్తిన్.

క. అని జైమిని వినిపించిన
జనమేజయజనవరుండు సంతసమున న
మ్మునివరుని గారవింపుచు
వినియెం దరువాతికథలు వేడుక నసుచున్.

సీ. నీకునుమల్లమాం బాకుమారునకు సో
మకులాంబునిధిపూర్ణి మాఽధునకు

భారతకీర్తికిఁ దులాపురుషాదిదానాంబు
జంబాలితాస్థాన సౌధునకును
పరరాజభీకరధరణీవరాహున
కాత్రేయగోత్ర పవిత్రునకును
గుండయ నరసింహ కువలయేశ్వరునకు
నభ్యుదయపరంపరాభివృద్ధి

గీ. కరముగా భారతీతీర్థగురుకృపాను
వృద్ధసారస్వతుఁడు సత్కవీంద్రసఖుఁడు
కుకవిమల్లకపోల్లసత్కశలహస్త
పల్లవుఁడు చెప్పెఁ బినవీరభద్రసుకవి.

* * * *

మత్త. శర్వరీశకులావతంసయశఃపతాపవిభూషణా
గర్వితాహితరాయమీసర గండబీకరవిక్రమా
పూర్వవిశ్వవసుంధరాభృదపూర్వవృత్తచమత్క్రియా
నిర్విశేషవితానబంధుర నిత్యసత్యగుణోదయా.

Colophon:

ఇది శ్రీభారతీతీర్థశ్రీచరణకరుణాపాత్ర గాదయామాత్యపుత్త్రి వినయవిద్యాసముద, పినవీరభద్ర ప్రణీతంబైన జైమినిభారతంబు నం దశ్వమేధపర్వంబునం దష్టమాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. అత్యంత శిథిలము. మొదటి పత్రములు మిక్కిలి శిథిలములై కొంత లోపించినవి. గ్రంథపాతములు మెండుగాఁ గలవు. వ్రాఁతచక్కఁగానున్నది; కాని సిర్దుష్టము కాదు.

స సంస్కృతమున జైమినిమునిప్రణీతమగు భారతము నశ్వమేధపర్వమున కిది తెనుఁగు. ఆశ్వాసము లెనిమిది. గాదయామాత్యపుత్త్రుఁడును, భారతీ తీర్థుల శిష్యుఁడును నగు పిల్లలమఱ్ఱి పినవీర

భద్రకవి యేతత్కృతికర్త. సాళువ నరసింహరాజు కృతిభర్త. కృతికర్తయొక్కయుఁ గృతిభర్తయొక్కయు వంశ వృత్తాంతాదికము పైనుదాహరింపఁబడిన పద్యములవలన నెఱుఁగనగును.

R. No 13.

Paper. 8⅜ × 5⅜ inches Foll. 119. Lines, 8 in a page. Telugu. Good

Restored from a MS of the Library in 1910-11.

చిక్కదేవరాయవిలాసము.

CIKKADĒVARĀYAVILĀSAMU.

A description of Cikkadēvarāya, a king of Mysore, who reigned at Śrīrangapaṭṭaṇa, and of his court. There are no particulars of historical value in it. The work is in the form of Yaksagāna, which is a kind of dramatic composition. Rather, it is a poem set to music and intended to be sung.

Complete

Beginning:

శా. శ్రీరంగైకవిహారిశౌరి భువనక్షేమంకరప్రాభవో
దారస్ఫారకృపాకటాక్షములచేతన్ విశ్వవిశ్వంభరా
ధౌరంధర్యకళావిశేష విలసద్బాహార్గళుండైనమై
సూరి శ్రీచిక దేవరాయలకు నిచ్చున్ శాశ్వతైశ్వర్యముల్.

వ. మఱియు నారంగస్వామి సేమని వర్ణించుచున్నాఁడు.

కుచుచజంపె.

చుట్టుకైదువు కేలువాఁడు, తమ్మిఁ, బుట్టునెమువు మేలువాఁడు.

End:

చ. అనిలోకత్రితయంబునంగలుగు వా రాకార రేఖాకళా
ఘనకీర్తి ప్రతిభా విశేషములు వకాణింప శ్రీరంగప
ట్టనసామ్రాజ్యధురంధరుండవయి వేడ్కన్ ధాత్రిఁ బాలించుచున్
మనుమీ శ్రీ చిక దేవరాయనృపచంద్రా సాంద్రతేజోనిధీ !

(వి-వి.)—

సమగ్రము. వ్రా.తబాగుండలేదు. నిర్దుష్టముకాదు. క్రొత్తగా వ్రాయింపఁబడిన దగుటచే దృఢముగా నున్నది. గ్రంథపాతములు లేవు.

శ్రీరంగపట్టణ ప్రభువగు మైసూరి చికదేవరాయని వర్ణించు నీ యక్షగాన మెవ్వరిచే రచింపఁబడెనో తెలియదు.

R. No. 14.

Paper. 13½ × 8½ inches. Foll. 485. Lines, 20 in a page. Telugu Good.

Transcribed for the Library in 1910—11 from a MS of T. Rāmācār of Bangalore.

జ్యౌతిషఫలగ్రంథము.

JYAUTIṢAPHALAGRANTHAMU.

This is a Telugu version of the Sanskrit work on horoscopy by Vēmulavāda Bhīmakvai. The author of the Telugu version is not known. The work is partly in Sīsapadya and partly in prose. They are in some places so mixed together as to obscure the sense.

Complete.

Beginning:

సీ. శ్రీకరంబై ధరఁజెలువు గాంచినయట్టి
భీమపురంబునఁ బ్రేమమీఱ
భీమేశ్వరుండును బ్రియముతో భక్తుల
కోర్కెలొసంగుచుఁ గొమరుమిగుల
నొకనాఁడు తత్పురి యువతులు కొందఱు
భక్తి భీమేశ్వరు భవనమునకుఁ
బోయి పుత్త్రిల వెంట ముగ్ధత్వమున నొక
విధవకుమారుని వేడ్కఁ గోర

నా లేమముగ్ధతకపహాసించుచునల
భీమేశ్వరుఁడు పుత్త్రిఁ బ్రీతినొసఁగ
నాకాంతగర్భిణియై కాంచెఁ దనయుని
గలియుగాడని బ్రేమ గడలుకొనఁగఁ
ప్రభవ వర్షంబున శ్రావణమాసంబు
శుక్లపక్షంబున శోభనంబు
మీఱ: బంచమి శుక్రవారంబు నలహాస్త
యందుఁ గన్యాలగ్నమందు వెలయ
వెలిపెట్టి రకాంత విధవ పుత్త్రినిఁ గాంచె
నని నింద మెడఁ గట్టి యఖిలజనులు
నంతఁ దత్తనయుండు నైకేంద్లబాలుఁడై
పురి బాలకులతోడఁ బొసఁగ నాడ
జను లెల్ల గోళకుండని నిందచేసిన
రోషించి యాతండు దూషితయని
రా యెత్తి తల్లిపై నేయఁబోయిన నది
భీమేశ్వరుఁడు తండ్రి వ్రేయు మనిన
వెసఁ జని యాతని వ్రేయ నుంకించిన
భీమేశ్వరుఁడు దయ పెద్దగలిగి
ప్రత్యక్షమై వత్స ! రమ్మని తగఁ జేఱి
పశుపక్షిమృగములు ప్రాణికోట్ల
కల్పించుకడునన్నయదియును నడచును (?)
చెప్పినకవనము యుర్విలోనఁ
గలిగించు శక్తియుఁ గరమొప్పజనులకు
బిడ్డలనాయువు పెంపుదనర
సంపద లొసఁగెడి సామర్థ్యమును మఱి
కానిది యౌనని స్థైనదెల్లఁ
గాదని యిట్టులు కావించుబలిమును
మున్నను రాఁగలయదియుఁ దెల్పఁ

ప్రావీణ్యమును నిచ్చి ప్రబలుముఁ నీవని
వరమిచ్చెఁ బదియాఱు వర్షములకు.
(సరస్వతి సహాయమై) యతఁ డెట్లుచెప్పినగట్ల చే
యుచునుండె సరి లేనికీర్తిచే జగతియందు। వెలసి।
యతఁడుచెప్పిన శాస్త్ర మందధికభక్తి
కలిగి నిజమనితలఁచినఁ గల్గుశుభము
కోర్కెలెల్లను ఫలియించు గురుతరముగ
సకలజనులకుఁదప్పదు జగతిలోన.

ప్రభవ సంవత్సర చైత్రమాసంబున మేషలగ్నంబున జననమం దిన యాతనికి లగ్నమందున రవి రేరాజు బుధ శుక్రులు రెంట రాహువు ఉచ్చుఁడగు నాటింట శని యెన్మిదింటఁ గేతు తొమ్మిదింట గురువు పదింటఁగుజుఁడు రహినుచ్చనీచ గ్రహంబులున్నగడింపసింధు దుర్గము జన్మసీమయగును.

End:

శశివంశములు వర్ధిలుచుండు నేపునాపశము లేక యింద్రదతా రన రేశువంశమందు దత్తపుత్త్రునిఁగాంచి నిరువదిన రేశులు ఇందు ధరణి సంపదలం బొంపొంది అబ్ధి తీరంబగును ఇందుధరణికి నింతులు ననుజాతులు అభిషిక్తమైన శశికడు వేద అటి అబ్దములకు భువిని విడుతురు. అనుచుఁజెప్పితి నింతయుఁదప్పదు నిజము భీమేశ్వరా జ్ఞయు.

(వి-వి).—

సమగ్రము. వ్రాఁత బాగున్నది. యథామాతృకముగా వ్రా యఁబడుటచే నందలిదోషములన్నియు నిందును జేరినవి. శైథిల్య ముగాని గ్రంథపాతములుగాని లేవు.

ఇది వేములవాఁడ భీమకవి రచించినట్లు గల సంస్కృత జ్యోతిష గ్రంథమునకుఁ దెలుఁగని తోఁచుచున్నది. గ్రంథము చాలమట్టునకు సీసపద్యములతో రచింపఁబడినది. నడుమనడుమ వచనమును గలదు.

కాని యా సీసపద్యములు నీవచనమును సంకరమై మిక్కిలి తప్పి ప్పులగుటచే గ్రంథమర్థము కానంతటిదశకు వచ్చినది. జన్మకాల మునుబట్టి (స్త్రీ) పురుషులకుఁగల్గు మంచి చెడుగులను దెల్పు జాతక భాగజ్యౌతిషవిషయ మిందుఁ గలదు. ఈ జ్యోతిశ్శాస్త్రకర్తయగు వేములవాఁడ భీమకవి వృత్తాంతము పై నుదాహరింపఁబడిన పద్యముల మూలమునఁ దెలిసికొనఁగూడును.

R. No. 15.

Palm-leaf. $16\frac{3}{8} \times 1\frac{1}{4}$ and $14\frac{1}{8} \times 1\frac{1}{4}$ inches Foll. 14. Lines, 5 in a page. Telugu. Injured.

Presented by P Sītārāma Śāstri of Guntur in 1910-11.

(*a*) సుమతిశతకము.

SUMATIŚATAKAMU.

Foll. 1*a*—8*b*.

This is a centum of verses containing ethical rules and erotic sentiments The stanzas containing rules of conduct are generally taught to boys. The author of the work is known to be Bhadra-bhūpāla as he himself mentions this as his work in Nītiśāstra-muktāvali.

Here there are 77 stanzas.

Beginning :

క. శ్రీ ((స్త్రీ)?) ల యెడ వాదు లిడకుము
బాలురతోఁ జెలిమిచేసి భాషింపకుమీ
మేలైన గుణము విడువకు
మేలినపతి నిందసేయ కెన్నఁడు సుమతీ!

End :

క. ఎప్పుడు (సంపద వ?) చ్చిన
నప్పుడు కులమెల్లఁ జేరు నదియె ట్లనినన్
దెప్పలుగఁ జెఱువునిండినఁ
గప్పలు పదివేలుచేరుఁ గదరా సుమతీ.

(తె-తె.)—

అసమగ్రము. 77 పద్యములు కలవు. వ్రాఁతయొక మాదిరిగా నున్నది. తప్పులంతగా లేవు. శైథిల్యము కలదు. అందందు గ్రంథపాతము లల్పముగాఁ గలవు.

నీతిశృంగారబోధకములగు పద్యములుగల యీ గ్రంథ మెవరిచే రచింపఁబడెనో యిందుఁ దెలుపఁబడియుండలేదు ; కాని నీతిశాస్త్రముక్తావళి రచించిన భద్రభూపాలుఁడే దీనినిగూడ రచించినట్లు గ్రంథమునఁగలదు. ఇందలి ప్రతి పద్యమును ‘ సుమతీ ’ యను సంబోధనముతో ముగియుచున్నది.

(b) సుమతిశతకము.

SUMATIŚATAKAMU.

Foll. 9*a*—14*b*.

This is the same as the last, but some verses are different and there are also different readings.

Here there are only 56 stanzas

(తె-తె.)—

అసమగ్రము. 56 పద్యములు మాత్రమే కలవు. వ్రాఁత చక్కఁగానున్నది. దోషములు కలవు. శైథిల్యకలదు. గ్రంథపాతములు లేవు.

ఇది నెం 14*a* రున వర్ణింపఁబడిన గ్రంథమేకాని యందుఁగల పద్యములు కొన్ని యిందు లేవు. కొన్ని పద్యములకుఁ బాఠభేదములు కలవు.

R. No. 16.

Palm-leaf. 13×1¼ inches. Foll. 96. Lines, 6 in a page. Telugu. Injured.

Presented by P. Sītārāma Śāstri of Guntur in 1910–11.

పట్టాభిరామవిలాసము.

PAṬṬĀBHIRĀMAVILĀSAMU.

This is a Prabandha in five Āśvāsas, in the first four of which the story of the Rāmāyana is related. In the last Āsvāsa is given an account of the construction of a temple for a newly consecrated idol in the form of Pattābhirāma in Haubuganēśapēta in Kondavīdu country at the instance of the author's patron, Manūri Vēnkatarāya, a Brahmin of the Mādhva sect. The author of the work is Nāgalinga, son of Vīrēśalinga, grandson of Śambhulinga and a descendant of Śrīpati Panditārādhya. For fuller particulars regarding the author and his patron, *see* extracts below.

Complete.

Beginning:

శా. శ్రీ సీతాలలనాలలామవిలసచ్ఛృంగారసామ్రాజ్యశో
భాసౌభాగ్య విభాసమానుఁడగుచున్ బట్టాభిషిక్తాప్తిచే
శ్రీ సాకేతమునన్ వసించు విజయశ్రీరాముఁ డుద్యద్గుణా
వాసున్ వేంకటరాయచంద్రుని మహైశ్వర్యాన్వితుఁ జేయుతన్

క. తెనుఁగుఁగవిత్వము సెప్పిన
ఘనులను శ్రీనన్నయార్యకవినాథునిఁ ది
క్కనసోమయాజి భాస్కరు
ననఘమతిం బోతరాజు నభినుతిసేతున్.

*

రమ్యగుణహేళి! వెంకటరాయమౌళి.

*

వ॥ ....నిండు కొలువుండు సమయంబునం గాంచి పండితవరేణ్యు లిట్లని ప్రశంసించిరి.

సీ. నాటకాలంకార నైపుణ్యగణ్యుండు
సరస సాహిత్య విశారదుండు
సంస్కృతాంధ్ర ద్విభాషా వ్యాకరణవేత్త
షడ్విధ ప్రకృతి భాషాచణుండు
బంధకవిత్వ నిబంధనాభిజ్ఞుండు
చిత్రకవిత్వ విశేషశాలి
సమధిక యమకాది చాతురీధౌరేయుఁ
డచల జిహ్వానిరోష్ఠ్యాదినిపుణుఁ

గీ. డమిత శాంతుఁడు చతురకావ్యప్రణేత
పండితారాధ్య వంశసంభవుఁడు శంభు
లింగపౌత్రుండు వీరేశ లింగపుత్రుఁ
డంగజాకారి శ్రీ నాగలింగసూరి.

క. అతనిం బిలిపించి సుస
మ్మతిగా బహుమతినొసంగి మహనీయమతిన్
గృతినంది కీర్తి సెందుము
వితతాఖిల గుణగణేయ! వేంకటరాయా!

* * * *

చ. ననుశ్రీసాంబపదాంబుజద్వయ మరందస్వాదుధారా నిమ
జ్జనమత్త భ్రమరాయమాణ హృదయున్ సంపూర్ణసాహిత్యస
జ్జన సంస్తుత్య విచిత్ర కావ్యరచనాసామర్థ్యకూలంకషున్
వినయశ్రీనిధిఁ బిల్వఁబంచి పలికెన్ వేడ్కల్ మదిం బర్వఁగన్.

క. రాజులు హెచ్చఁగ సత్కవి
రాజులు మెచ్చంగ భోజరాజచరిత్రం
బోజ రచించితి వన్నిటఁ
బూజితుఁడవు నాగలింగ బుధజనమౌళీ.

క. పూర్ణ ప్రజ్ఞాచార్యుని
పూర్ణ కటాక్షేక్షణమున భూమీస్థలిలో
వర్ణితమై మధ్వమతం
బర్ణవముగ వెల్లివిరిసిన ట్లలరారెన్.

* * * *

గీ. అట్టి మధ్వమతంబున నవతరించి
గురుభరద్వాజ గోత్ర విస్ఫురితుఁ డనఁగ
వరయజుర్వేద శాఖాప్రవర్తకుఁడనఁ
బ్రబలెఁగొండల రాయభూపాలమౌళి.

* * * *

ఉ. ఆజనపాలమౌళి వినయాన్వితయై తగుకొండపిట్టియ
ప్పాజితనూజఁ గోనమను భాసితసబ్బినవీసుసంతతిం
దేజముమించు వేంకటపతిప్రభుపుత్త్రికయైన శాయమాం
బాజలజాక్షి నిర్వ్వర వివాహముగాంచి చెలంగె నుర్వ్వరన్.

గీ. ఆనెలంతుక లిర్వ్వరలోనఁ బెద్ద
భార్యయైతగు కోనమాంబావధూటి
యందుఁ బొందిక నిర్వ్వురునందనులను
గాంచెను సహస్రకరసుధాకరులనంగ.

క. ఆరసికులలో నగ్రజు
డారసికన నరసవర రసాధిపమణి...... ..

* * * *

క. ఆమను జేశుని తమ్ముఁడు
ధీమణి వెంకన్న . . . . .

* * * *

గీ. దండి వినుకొండ బెల్లముకొండ కొండ
వీటి దుర్గంబు నీమూఁటి నూటిదనర

మేటి తనమునఁ బాలించి మించెనౌర
ధీవరుండన వెంకపృథ్వీవరుండు.

గీ. పరఁగఁ గొండలరాయభూపాలరత్న
మలరి రెండవ సతి శాయ మాంబయందు
నందనుల నిర్వురను గాంచె నందమొదవ
నందులో నగ్రజన్ముఁ డప్పాజివిభుఁడు.

* * *

ఉ. అతనికిఁ దమ్ముఁడకర్పధరాధిప చంద్రుఁడు

* * *

క. ఆసుగుణాంబుధి సబ్బని
వీసుకు లేశుఁడగు కృష్ణవిభునకు సుతయై
భాసిల్లుచుండు వేంకాం
బాసతి నాసతిని మించి పరిణయమయ్యెన్.

క. ఆలలనయందుఁ గ్గి

. . . . వేంకటాద్రి పార్థివుఁడలరెన్.

క. పొంకముగఁ బెండ్లియాడెని
రంకుశుఁ డప్పాజివిభుఁ డనాహతసుగుణా
లంకారుం డుమ్మెత్తల
వెంకార్యునితనయయైన వేంకటలక్ష్మిన్.

ఉ. ఆలలనావతంసమున కాత్మజుఁడయ్యెను వేంకటేశభూ
పాలకమౌళి . . . .

* * * *

గీ. ధీరుఁడాన్నృపాల తిలకుండు శుభలీలఁ
జబుకు పద్మనాభసచివతనయ

లలితగుణకదంబ లక్ష్మాంబ నుద్వాహ
మగుచు నగణితముగ నెగడె జగతి.

ఉ. ఆజలజాక్షియందుఁ జతురాస్యుని మోములనం గ్రపాళున
ప్పాజిన్నపాలు సర్వసుగుణాకరు శ్రీనరసింహమూర్తి నా
నాజనపాలవంద్యు రమణప్రభు జానకిరాయ శేఖరున్
దేజమెలర్పఁ బుత్త్రులనతిప్రథితాత్ములఁగాంచె నల్వురన్.

*   *   +   +

క. ఆరమణధారుణీప్రమ
దారమణుఁడు పెండ్లియాడెఁ దమితీఱఁగ ల
క్ష్మీరమణిని విలసితగళ
హారమణిని రాజ్యభోగహితలాలసుఁడై.

*   +   *   *

క ఆవనరుహనేత్రకుఁ బ్రే
మావహుఁడై జననమందె నప్పాజిధర
తీవరుఁడు . . . .

గీ. మఱల వేంకటరమణభూవరుఁడు పరమ
పావనచరిత్రయై మించు భారతీస
తీమణిని బెండ్లియాడి యద్దేవియందు
విదిత వేంకటగోపాలవిభునిఁ గనియె.

*

శా. ధీమంతుం డతిశాంతచిత్తుఁడు మహాధీరుం డుదారుండు నా
శ్రీమత్కొండలరాయధీవరుఁడు లక్ష్మీభామినీరత్నముం
బ్రేమాసాగరు చిలుకూచిలకమను సంప్రీతిన్ సముద్వాహమై
భూమిం గీర్తివహించె సంతతము సంపూర్ణప్రభావంబునన్.

ఉ. ఆమహనీయమూర్తితనయాగ్రకుటుంబినియైన లక్ష్మమాం
బామణియందు సర్వగుణభాసితయైత గురుక్కమాంబికన్

ధీమణియైన రెండవసతీమణి చిలకమ్మయందుఁ గృష్ణునిన్
రామునిఁ గాంచెఁ గృష్ణబలరామసమానులభాసమానులన్.

క. ఆరుక్మిణీసతీమణి
నారూఢిగఁ బెండ్లియాడె నప్పాజీధా
త్రీరమణీరమణుఁడు.

*   *   *   *

ఉ. ఆజలజాక్షియం దిరువు రాత్మజులై ప్రభవించిమించి ర
ప్పాజిధరాపురందరవికాసితభవ్యయశఃప్రతాపవి
భ్రాజితమూర్తిమత్కుముదబాంధవతామరసాప్తు లిద్దఱన్
దేజ మెలర్ప నివ్వసుమతిం జనియించిన రీతి దెల్పుచున్.

క. ఆయిద్దఱిలో నగ్రజుఁ
డాయుఃకీర్తులను మించె ననఘుతెరగుఁ
స్థేయుఁడు శ్రీమద్వేంకట
రాయమహీవల్లభుండు ప్రాభవ మెనయన్.

క. ఆయనఘున కనుజుండై
శ్రీయుతుఁ డనఁ దనరె నౌర చిరతరకీర్తి
స్థేయుండగు వేంకన్నా
రాయనరేంద్రుండు సుకవిరాజులు మెచ్చన్.

*   *   *   *

గీ. ప్రబలుఁడగు సబ్బినీడిసురామరాయ
విభునకుఁ దనూజయై మించు వెంకుబాయి
ననఘమతిఁ బెండ్లియాడి విఖ్యాతిఁగాంచెఁ
బ్రథితగుణతతి వేంకన్నరాయనృపతి.

*   *   *

క. శ్రీమద్వేంకటరాయమ
హీమహిళావల్లభుండు హృదయంగమశో

భామహిత శేషమాంబా
భామ హితప్రేమదనరఁ బరిణయమయ్యెన్.

*   *   *   *

క. పావనమానూరికులను
ధావననిధిజనితపూర్ణతరచంద్రునకున్
భావుకగుణసాంద్రునకును
శ్రీవేంకటరాయచంద్ర పృథ్వీంద్రునకున్.

వ॥ . . . . అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన పట్టాభిరామవిలాసంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన.

End :

పంచచామరము.

పరిస్ఫురత్పరాక్రమ ప్రభావభూతియుగ్ధరా
వరాధినాథయూథసత్సువర్ణపూర్ణతాలస
త్కిరీటకోటికోటిభాగదీపితాబ్జరాగభా
విరాజమానశోణపాదపీఠదేశభాసురా.

Colophon :

ఇది శ్రీసరస్వతీసతీనిరంతరానుకంపా సంపాదిత కవితామాధురీధురీణ కౌశికగోత్రపవిత్ర శ్రీపతిపండితారాధ్య వంశపయఃపయోరాశిరాకాసుధాకరాయమాన విద్వత్కవికంఠీరవ శంభులింగారాధ్యపౌత్త్ర వీరనారాధ్య సత్కవిపుత్త్ర సకలసుకవిజనవిధేయ నాగలింగాభిధేయ ప్రణీతంబైన పట్టాభిరామవిలాసంబను మహాప్రబంధంబునందు సర్వంబును బంచమాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత యొకమాదిరిగా నున్నది. నిర్దుష్టము కాదు. శైథిల్యము కలదు. గ్రంథపాతములును గలవు.

ఇది పట్టాభిరామవిలాసమను పేరుగల యైదాశ్వాసముల ప్రబంధము. నాల్గాశ్వాసములలో శ్రీరామచరిత్రమును నైదవ

యాశ్వాసమునందుఁ గృతినాథుఁడగు మానూరివేంకటరాయభూనాథుఁడు కొండవీటియొద్దనున్న హఁబుగశేశుపేటయందు నూతనముగాఁ దేవాలయము నిర్మించి యందుఁ బట్టాభిరామదేవుఁ బ్రతిష్ఠించుట మొదలగు వృత్తాంతము వర్ణింపఁబడినది. గ్రంథకర్త పండితారాధ్యవంశ్యుఁడును, శంభులింగ పౌత్త్రుఁడును, వీరేశలింగ పుత్త్రుఁడును నగు నాగలింగకవి. ఇతఁడు శైవబ్రాహ్మణుఁడు. కృతిభర్త మాధ్వబ్రాహ్మణుఁడగు మానూరి వేంకటరాయ భూపాలుఁడు. కృతికర్తను గూర్చియుఁ, గృతిభర్తృ వంశాదివృత్తాంతమును గూర్చియు విశేషములు పై నుదాహరింపఁబడిన పద్యముల మూలమున నెఱుఁగునది.

R. No 17.

Palm-leaf. $18\frac{1}{8} \times 1\frac{1}{4}$ inches Foll 177. Lines, 6 in a page. Telugu. Very much injured

Presented by P. Sītārāma Śāstri of Guntur in 1910–11.

ప్రభులింగలీలలు.

PRABHULIṄGALĪLALU.

This is a work in five Āśvāsas giving an account of the lives of Vīraśaiva saints : by Koccerlakōṭa Rāmakavi.

The work here breaks off in the fifth Āśvāsa.

(వి-వి.)—

అసమగ్రము. ఆదినుండి యైదవ యాశ్వాసమునఁ గొంతవఱకే కలదు. అతి శైథిల్యముచే గ్రంథము రూపుమాసియున్నది. గ్రంథపాతములు కుప్పతెప్పలుగాఁ గలవు. అనేక పత్త్రములు నశించినవి. ఉన్నపత్త్రములు కొన్ని తారుమారయినవి. వ్రాఁత బాగున్నది. తప్పులుగలవు.

ఇది కొచ్చెర్లకోట రామకవిచే రచింపఁబడిన పద్యగద్యాత్మకమగు ప్రభులింగలీలలను శైవప్రబంధము. ఈ ప్రతి యత్యంతశిథిలమవుటచే విషయవివరణము చేయఁబడదయ్యె.

R. No. 18.

Paper. 11 × 9 inches. Foll 213. Lines, 18 in a page. Telugu. Good. There are omissions owing to the injured condition of the original from which this was copied.

Restored from a MS. of the Library in 1910–11.

గాధేయోపాఖ్యానము.

GĀDHĒYŌPĀKHYĀNAMU.

This is a Prabandha in five Āśvāsas on the story of the life of Viśvāmitra, which is here presented as having been told by Śatānanda to Rāma The author of the work is Anantanārya, son of Lingakavi and grandson of Rēvūri Kālahastikavi He had four brothers: Kālahastikavi, Ēkāmrakavi, Gurvakavi and Śivānandakavi. The work is dedicated to Kṛṣṇarāja of Salem, whose genealogy contained in the introduction is summarized and given in the Telugu notes below This MS. contains only four Āśvāsas of the work.

Beginning:

శా. శ్రీలావణ్యసముల్లసద్విజఘనా శ్రేణీకుచోద్యన్మహా
శైలగ్రామణులన్ వహించుటకు దోశ్శక్తిం బరీక్షిం (పఁగా
నా ?) లన్ ద్రేలనుగావవే(వ్రే ?)ల ధృతశైలాధీశ మాబాలగో
పాలబ్రహ్మము ప్రోచుఁగాత ముదమొప్పం గృష్ణుసేలాధిపున్.

*　　*　　*　　*

గీ. ఉర్వి శబ్దశాస నోభయకవిమిత్ర
శంభుదాసబిరుదచారుతరుల
నన్న పార్వతికరినమ రేంద్రు నెఱ్ఱన
(నన్న పార్యుఁదికరినమఖీంద్రు నెఱ్ఱన ?)
పొగడు (పెగడ?) కవితనెగడఁ బొగడువాఁడ.

*　　*　　*　　*

వ॥ వెండియునజాండ . . . .
. . . .
. . . . నరలోకగండబిరుదసముజ్జ్వ
లుండును. . . . .

యాదవరాయ రాఖ్యస్థాపనాచార్యుండును . . . .
గంగువాడ హాదినెంటుమన్నియరగండాకుండును, గామాంబికా
చిన్నభూపాలప్రభృతపటిష్ఠలాభ్యుదయుండును . . . . .
నగు కృష్ణమహీమహేంద్రుండొకనాఁడు . . . ఓలగంబుండి.

సీ. ఘనమానికులమాన్య కౌండిన్యగోత్రప
విత్రు నాపస్తంబసూత్రమహిత
గతివారిరేవూరి కాళహస్తికవీంద్ర
పౌత్త్రులింగకవీంద్ర పుత్త్రుఁగాళ
హస్తిమహాకవియనుజన్ము నేకామ్ర
కవిశిఖామణి గుర్వకవితిలక శి
వానందసుకవులయగ్రజన్ముని ఘటి
కాశతగ్రంథ సంఘటనలేఖ

గీ. నీశతకలేఖ్య కవితాప్రకాశకుని ది
నప్రబంధనిబంధను నను ననంతుఁ
దనరుచిరబోధయుతమనోవనరుహమున
దనరునెనరునఁ గనుఁ గొని యనియె నిట్లు.

క. ఆలింతురో లాలింతురో
పాలింతురో మూఢజానపతు లకులరస
శ్రీలాలిత మోహనపాం
చాలీలాలిత్యనిత్యచంచత్కవితల్.

మ. తనరఁగా మజ్జనకుండుఁ దజ్జనకుఁడుం దారావళీదండకా
ద్య నవోద్యద్భువదీయచాటుకృతులం దారావళీదండకాం
చనకీర్తుల్ గని కాంచనాంబరగజాశ్వగ్రామభూషాదులం
దనియ న్నిన్ను బహూకరించిరిగదా తాత్పర్యధుర్యాత్ములై.

చ. సుగతులకెక్కు నీదుమృదుసూక్తులయందు మరందకందళిం
బమరుటయెంతయింత వినుమా నినుమాబిరుదంచు నెంచు మా
కమితరసానుసారసముదారభవత్కృతికన్యకావళి
త్వము సమకూర్పుమా మతిపితామహతామహనీయవర్తనా.

క. ముఖ్యాద్వ్యగ్రరతి శ్రుతి
సౌఖ్యావహాసంస్కృతాంధ్రసందర్భోద్య
ద్విఖ్యాతిగగాధేయో
పాఖ్యానముకృతియొనర్పు మా మాకెనయన్.

*   *   *   *

కృతిపతివంశావతారంబు ప్రశంసించెద.

సీ. ముల్లోకములయందుఁ గల్లోలవతితన
యందు సముత్పన్నమై చెలంగ
నాదిత్యమండలం బహారహంబును దన
సన్నిధానము సారెసారెకోర
దోషాకరప్రభా స్తోమంబు తనచేతి
నపనీత మగుటెంపు నధిగమింప
ఆశ్రితాళులఁజేర నరిగెడునెడల భ
వ్యాసక్తి తనకు నవ్యాహతముగ

గీ. చిత్రచారిత్రమైన లక్ష్మీకళత్ర
చరణశతపత్రమునఁ దుర్యజాతికుశల
ధుర్యరీతిజనించె నందునుతిగాంచె
గంబళంబనుకులము సత్కర్మఫలము.

End:

ఉత్సాహ.
అలఘుశీల ! సుజనలాలనైకలోల ఖేలనో
జ్జ్వలదవేలరజతశైలశరమరాళభారతీ
వలవిశాలకరివిశాల వత్య (?) మూలకీర్తికం
దళవిశాలవిభవసేల నగరపాలనోత్సవా !

Colophon:

ఇది శ్రీమ ద్వామదేవసేవాహేవాక ప్రభావాకలితలలితకవితావైభవ లింగకవితనూభవ నిరంతర తత్త్వచింత నానంతనార్య ప్రణీతంబైన గాథేయోపాఖ్యానంబను మహాప్రబంధంబునం జతుర్థాశ్వాసము.

(వి-వి.)—

అసమగ్రము. నాల్గాశ్వాసములుమాత్రమే యిందుఁగలవు. ఐదవయాశ్వాసమునకు శుద్ధమగు కాకతపత్రప్రతి వేఱ కలదు గావున నదియిందు వ్రాయఁబడలేదు. ఇదియును శిథిలమయిన యీ పుస్తకశాలలోని తాళపత్రప్రతినిబట్టి వ్రాయఁబడినదే. వ్రాఁతబాగుండలేదు తప్పులు మెండుగాఁగలవు. స్థూలదృష్టిని గొన్ని సవరింపఁబడినవి. మాతృకలోని గ్రంథపాతము లిందును జేరినవి.

ఈప్రబంధమున విశ్వామిత్రుచరిత్రము శ్రీరామునకు శతానందుఁ డుపదేశించినట్లు వర్ణింపఁబడియున్నది. రేవూరి కాళహస్తి కవీంద్రునకుఁ బౌత్త్రుండును, లింగకవీంద్రునకుఁ బుత్త్రుండును, గాళహస్తి మహాకవికిఁ దమ్ముండును, ఏకామ్రకవి, సర్వకవి, శివానందకవుల కగ్రజుండును నగు ననంతనార్యునిచే నీ ప్రబంధము రచింపఁబడినది. ఈ కవి సామర్థ్యాదులు పై నుదాహరింపఁబడిన పద్యములఁబట్టి తెలిసికొన నగును. ఈ గ్రంథము సేలము ప్రభువగు కృష్ణభూపతి కంకితము సేయఁబడినది. ఆ కృష్ణభూపతి వంశచరిత్ర మీ క్రిందఁ దెలుపఁబడుచున్నది—

చతుర్థ జాతి, కంబళవంశమున సాలన్నపతి మూలపురుషుఁడు. (వంశవర్ణనమునఁదొలి పత్రము సగము విఱిగిపోవుటచేఁ గొంత వంశ చరిత్రము విడువవలసి వచ్చెను) చిక్కభూపాలునకుఁ దిరుమలక్షితివిభుఁడు జనించె. ఆతనికిఁ జీలమ్మ చెల్లకమ్మ యన నిద్దరు భార్యలు, చీలమ్మకుఁ బెద్దవిభుఁడు జనించెను. ఆతనికి రంగాజమ్మ మహిషి. వారి కుమారుఁడాదిభూపతి-ఇఁకఁ జెల్లకమ్మకు రామ

చంద్రవిభుఁడు జనించె. ఆతనిభార్య తిమ్మాంబిక. వారిర్వురకుఁ బెద్దళభూవిభుఁడు, కృష్ణనరపా, పుత్త్రులు. వీరిలో రామచంద్ర విభుఁడు రాజయ్యె. ఆతని తమ్ముఁడు లక్ష్మణక్ష్మాపతి. ఆతనికి అక్క మాంబ. బొమ్మమాంబిక, సత్యభామమ, ఓబళమ, అచ్చమ్మ, కిచ్చమ్మ, తిమ్మాంబిక, తెవ్వానమ్మ, శ్రీరంగమ్మ, ఇందువదనమ్మ, జానకమ్మ, వేంకటాంబ, వరదమ్మ, అనువారు భార్యలు. అందు అక్కమాంబకు రామక్షమాపతి, రఘుపతివిభుఁడు కుమాళ్లు. బొమ్మమాంబకుఁ జిన్న నరపాలుఁడు జనించె. సత్యభామాంబకుఁ దిరుమలక్ష్మా విభుఁడు జనించె. ఓబళమ్మకుఁ, గస్తూరిరంగశౌరి జనించె. అచ్చమకు నచ్యుతనృపతి, గోవిందక్ష్మాపతి, వేంకట నృపతి, అను మువ్వురు జనించిరి. కిచ్చమ్మయందు నరసింహావిభుఁడు, పాలప్రభుఁడు, నను నిర్వురుద్భవిల్లిరి. తిమ్మాంబయందుఁ బెద్దళవిభుఁడు, తిరుమలనర పతి, లక్ష్మణనృప, జనించిరి. తెవ్వానమ్మయందు నగ్గితిమ్మనృపతి జనిం చెను. శ్రీరంగాంబయందు వేంకటధీగుఁడును ఇందువదనమ్మయందు రామప్రభుఁడును జనించిరి. జానకమ్మయందు నవనీతకృష్ణనృపతి జనించె. వేంకటమకు వేంకటకృష్ణేంద్రుఁడు జనించె. వరదాంబ యందుఁ గొండనృపతిపుట్టెను. ఇది లక్ష్మణనృపతి సంతానము. ఈ లక్ష్మణనృపతి తమ్ముఁడు వేంకటభూధవుఁడు. ఆతనికిఁ దిమ్మమ, లక్ష్మ మ, మల్లమ, ఎఱ్ఱమ భార్యలు. లక్ష్మమయందు రఘునాథశౌరి, మల్లమ యందు వేంకటకృష్ణభూవిభుఁడు గిరివాసనృపతి జనించిరి. ఎఱ్ఱమకు జనించిన వేంకటకృష్ణపృథ్వీశుని తిమ్మమ పెంచుకొనెను. ఇది వేంక టవిభు సంతతి. ఆతని తమ్ముఁడు కృష్ణనృపతి. ఆతనికి దాదమ, చిన్నమ, నాచారమ, గురువమ, భార్యలు అందుఁ జిన్నమయందు వేంకటవసుమతీవిభుఁడు, నాచారమ్మయందు లక్ష్మణవిభుఁడు, జనిం చిరి. గురువమ్మయందు కృష్ణభూవిభుఁడు జనించె. వీరికెల్లఁ జిన్న నృపతి యగ్రజుఁడు. ఆతనికిఁ గామమ, బొమ్మమ, తిరుమలమ్మ, ఎఱ్ఱ మ, చీలమ, అళగాజమ, వెంగమ. మల్లమ అను నెనమండ్రు భార్యలు. అందు, కామమకు జానకమ్మ, కృష్ణభూజాని, వేంకటనృపతి, తిరుమలా

ధిపతి జనించిరి. అందుఁ గృష్ణభూపతి భార్య్య చీలాంబ. ఇంక బొమ్మమయందు బాలాంబ, తిరుమలమ్మ, రామనృపతి, జనించిరి. ఎఱ్ఱమయందు లక్ష్మణప్రభువు, పెద్దళనృపతి, జనించిరి. చీలమ్మయందు బొమ్మమయు, అళగాజమయందు దాదమాంబిక, వెంగమయందు గోవిందవిభుఁడు, జనించిరి మల్లమయందు కిచ్చమ జనించెను.

మ. అనుజుల్ వీగలుభక్తితోఁ గొలుచుచున్ హర్షంబు గావింపఁ గాఁ
బినతండ్రుల్ తనయుంగరక్షణముతోఁ బ్రేమంబునం బూనఁగా
జనకుండైతగుచిన్న శౌరికి మహైశ్వర్యంబునన్ యావరా
జ్యనుతశ్రీఁ బ్రజ నేలుఁ గృష్ణవిభుఁ డుద్యద్ధర్మనిర్వాహియై.

క. ఏతాదృశభృశవిశదగు
ణాతిశయోద్ధారునకుఁ బరాభీలభుజా
శాత సిధారునకుఁ బ్ర
ఖ్యాతదయాధారునకు జయాధారునకున్.

* * *

R. No. 19.

Paper. 7¼ × 5½ inches. Foll. 49. Lines, 26 in a page. Telugu. Good.
Presented by P. Lakshmayyagāru of Guntūr in 1910-11.

భగవద్గీత (వచనము).

BHAGAVADGĪTA(VACANAMU).

This gives the Telugu meaning of the Sanskrit Bhagavadgītā. It is learnt from another MS. of the Library that the author of the work is Tupākula Anantabhūpāla. It is dedicated to God Gōpāla.

Complete.

Beginning :—

క. శ్రీరమణీహృదయప్రియ
సారసపత్రాయతాక్ష! సకలాధ్యక్షా!

భూరికరుణావిలాసా!
శ్రీరాజితసుగుణజాల! శ్రీగోపాలా.!

వ॥ అవధరింపుము భవదీయచరిత్రాతిశయ ప్రకారంబైన శ్రీమహాభారతంబున భీష్మపర్వంబునందుఁ గౌరవశ్రేష్ఠుండైన ధృతరాష్ట్రుండు వ్యాసవరప్రసాదలబ్ధదివ్యజ్ఞానసంపన్నుండగు సంజయువలన భూగోళవిస్తారంబును, జంబూఖండనిర్మాణంబును, భవిష్యద్దేశప్రవర్తనంబును, విని (కౌరవులును పాండవులును) కురుక్షేత్రంబున యుద్ధసన్నద్ధులైయున్నమనవారును పాండవులును నేమి గావించి రనియడిగిన ధృతరాష్ట్రుంజూచి ॥౧॥ సంజయుండిట్లనియె॥ వ్యూహాకారముగా నిల్చియున్న పాండవబలంబు వీక్షించి దుర్యోధనుండు ద్రోణాచార్య సమీపంబునకుంజని యతనితో నిట్లనియె ॥౨॥ నీ శిష్యుండైన ధృష్టద్యుమ్నునిచే వ్యూహాకారంబుగా నిల్పియున్న పాండవబలంబుంగనుము ॥3॥

End:

రాజేంద్రా! అద్భుతంబగు నీపుణ్యసంవాదంబు తలంచి మఱియు సంతోషించెద ॥౭౬॥ రాజోత్తమా! అద్భుతంబైన హరివిశ్వరూపంబుఁ దలంచి యత్యాశ్చర్యంబున మాటిమాటికి నానందంబు నొందెద ॥౭౭॥ యోగేశ్వరుండైన కృష్ణుండును, ధనుర్ధరవర్యుండైన యర్జునుండును నెచ్చటనుండు రచట నైశ్వర్యంబును జాల దిగంతవిశ్రాంతంబైన కీర్తియు నీతియు శాశ్వతంబుగానుండునని నానిశ్చయంబు ॥౭౮॥

Colophon:

ఇది శ్రీమన్మహాభారతమునందు సకలశాస్త్రనిర్ణయ మోక్షయోగంబనునది పదునెనిమిదవయధ్యాయము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతబాగున్నది; కానిఁ కొన్నిచోట్ల స్పష్టముగాఁ దెలియుటలేదు. తప్పులుగలవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

శ్రీమహాభారతమందలి భీష్మపర్వమునఁగల భగవద్గీతాశాస్త్ర
మున కిది యథాశ్లోకమగు నాంధ్ర వచనము. గ్రంథకర్త పేరిందుఁ
దెలుపఁబడియుండలేదు. కాని, యీ పుస్తకశాలయందుఁగల ప్ర
త్యంతరమునఁ దుపాకుల యనంతభూపాలుఁడు కర్తయని కలదు.
ఇందలి వచనమునకు సంస్కృతశ్లోకముల ప్రకారము సంఖ్య వే
యఁబడినది. గ్రంథాదిని గల పద్యమువలన నీ కృతి గోపాలస్వామి
కంకితమయినట్లు గుఱుతింపనగును. కృత్యవతరణము కొంతయుండి
యీ ప్రతియందు లోపించెనో తెలియదు.

R. No. 20.

Palm-leaf. $15\frac{5}{8}\times1\frac{1}{4}$ inches Foll. 184. Lines, 7 in a page. Telugu. Very much injured.

Presented by P. Sītārāma Śāstri of Guntūr in 1910-11.

భాగవతము (ఆఱుస్కంధములు).

BHĀGAVATAMU (SKANDHAS 1-6).

This is a Prabandha composed by Bammera Pōtarāju, the subject matter being the same as the Sanskrit Bhāgavata. This MS. contains only the first six Skandhas; and as it is very much injured, no extracts are given.

The scribe's name and the date of transcription as found in the MS. are given below.

అసమగ్రము. వ్రాఁత బాగున్నది తప్పులును గలవు. మిక్కిలి
శిథిలమయినది. గ్రంథపాతములు కుప్పతెప్పలుగా నున్నవి.

బమ్మెర పోతరాజాదులచే రచింపఁబడిన యాంధ్రభాగవతకృతి
యందలి మొదటి యాఱుస్కంధము లిందుఁగలవు. పుస్తక మతిశిథి
లముగా నుండుటచే విషయవివరణ మింకఁ జేయఁబడదయ్యె.

ప్రతివి లేఖకుఁడు గ్రంథాంతమం దిట్లు వ్రాసికొన్నాఁడు.

"ఈశ్వరనామసంవత్సర చైత్రశుద్ధ ౧౦ వఱకు పకానర్స రాజు పౌత్రుడున్ను నర్సరాజుపుత్రుడునైన కొండయ ప్రతినున్న ప్రకా . . . . . ఇష్ట దేవతయైన శ్రీకృష్ణులకు ప్రీతిగా సమర్పించెను"

R. No. **21.**

Palm-leaf. 17⅞ × 1⅝ inches. Foll. 179. Lines, 7 in a page. Telugu. Injured.

Presented by P. Sītārāma Śāstri of Guntūr in 1910-11.

భారతము (ఉద్యోగ భీష్మ పర్వములు).

BHĀRATAMU (UDYŌGA AND BHĪṢMA PARVAS).

This is the work of Tikkana Sōmayāji; and this MS. contains only the Udyōga and Bhīṣma parvas.

Beginning:

క. శ్రీ గౌరీవల్లభ (పల్లవ?) పుట
యోగాశ్రయమంజరీసముజ్జ్వలమూర్తి
యోగీంద్రప్రసంతతాంత
ర్యాగమపరిపాకరూప! హరిహరనాథా!

End:

మా. శరణాగహితవృత్తిర్గాహ్య భక్తప్రవర్తి .
కరణగమనలీలా! గాఢకారుణ్యశీలా
స్మరణశుభదమూర్తి! మధ్యరశ్మిప్రవర్తి
చరణవిస(ర?)మహేం(దిం?)ద్రా! సంతతానందసాంద్రా.

ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్య పుత్త్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతంబైన భీష్మపర్వంబునందుఁ దృతీయాశ్వాసము సంపూర్ణము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత బాగున్నది. తప్పులంతగా లేవు. శైథిల్యముకలదు. గ్రంథపాతములు లేవు. తిక్కన సోమయాజి ప్రణీతమగు భారతేతిహాసమందలి యుద్యోగభీష్మపర్వములు మాత్ర మిందుఁగలవు.

R. No. 22.

Palm-leaf. 17¼ × 1⅝ inches. Foll. 34. Lines, 6 in a page. Telugu. Good.

Presented by Avvāri Ullaki Sāstri of Guntūr in 1910-11.

భారతము (స్త్రీ మహాప్రస్థానిక పర్వములు).

BHĀRATAMU (STRĪ AND MAHĀPRASTHĀNIKA PARVAS).

Same work as the last The portions contained in this MS. are Strīparva and Mahāprasthānikaparva.

(వి-వి.)—

సమగ్రము. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు. వ్రాఁత బాగున్నది. తప్పు ల తగా లేవు. తిక్కన సోమయాజి విరచితమగు నాంధ్ర భారతమందలి స్త్రీపర్వమును, మహాప్రస్థానిక పర్వమును, నిందుఁ గలవు.

R. No. 23.

Palm-leaf. 18 × 1⅜ inches. Foll. 348. Lines, 6 in a page. Very much injured.

Presented by P. Sītārāma Śāstri of Guntūr in 1910-11.

భాస్కరరామాయణము.

BHĀSKARA RĀMĀYAṆAMU.

This is a poem in Telugu with the same subject matter as Vālmīki's Rāmāyaṇa. The author of this work is Bhāskara;

THE KUPPUSWAMY SASTRI
RESEARCH INSTITUTE,
84. R. H ROAD. MADRAS-4

but he composed only some of the Kāṇdas, while some others were done by his son, Mallikārjunabhaṭṭa, by Ayyalārya and by Kumārarudradēva. This MS. contains Kiskindhākāṇḍa, Sundarakāṇḍa, and Bāla and Yuddha Kāndas (incomplete). It is noteworthy that the Sundarakāṇḍa is here dedicated according to the first verse to Sāhini Māra, the patron of Bhāskara, and according to the last verse to Śiva to whom Mallikārjuna dedicates his portion of the Rāmāyaṇa.

కిష్కింధాకాండము.

Beginning:

క. శ్రీరమణీప్రియ రమణీ
శ్రీరమ్యోరుకుచకుంభసేవా లో (ల ?)
ల్పారద్ప గాత్రయ నేత్రాం
భోరుహ పూజాప్రహృష్ట పురుషవిశేషా (శిష్టా ?)

వ. ఘనులగు రామలక్ష్మణులు గార్ముక బాణకృపాణ పాణులగా.

End:

క. శరనిధి నున్న భుజంగము
నిరవుగ బక్షములనడుమ నిడుకొని గరుడం
డురుగతిఁ దెచ్చువిధంబున
నురువడిఁ దెచ్చెదను లంక నున్న మహీజన్.

మాలిని.

సురనుతపదపద్మా! శుద్ధవిజ్ఞానసద్మా!
హరిణకలితహస్తా! యాపగాసిక్తమస్తా!
హరిహరసురరమ్యా! యంచితధ్యానగమ్యా!
స్ఫురదురుగిరిచాపా! పుణ్యపీఠి ? స్వరూపా!

Colophon:

ఇది శ్రీమదష్టభాషాకవిమిత్ర కులపవిత్ర భాస్కరసత్కవి పుత్త్ర మల్లికార్జునభట్ట ప్రణీతంబైన శ్రీ రామాయణంబను మహాకావ్యంబునందుఁ గిష్కింధాకాండమునందు సర్వంబు నేకాశ్వాసము.

సుందరకాండము.

Beginning:

క. శ్రీరమణీ హృదయేశ్వర
కారుణ్యసుధాంబురాశి కల్లోలభవ
శ్రీరంజితవర వైభవ
సారయశశ్శ్రీవిహార ! సాహిణిమారా !

వ. అంత హనుమంతుం డిట్లనియె.

End:

క. అరుణ తటకరకలి తోజ్జ్వల (?)
ఖరకిరణోన్నమిత తేజ కమనీయభవ
చ్చరణసరసిరుహసేవా
కర ?రణ ప్రమథయూథ ! గోపీనాథా !

మాలిని.

సవనభు భివం (నం?) ద్యా సర్వలోకైకవంద్యా
రవిశశిశిఖినేత్రా రమ్యహారా (మా?)ర్థగాత్రా
భువననివహనేతా భుక్తిముక్తిప్రదాతా
ప్రవిమల గుణసంగా పార్వతీప్రాణసం (లిం?) గా !

Colophon:

ఇది శ్రీమ దష్టభాషాకవిమిత్రకులపవిత్ర భాస్కర సత్కవి పుత్త్రి మల్లికార్జునభట్ట ప్రణీతంబైన శ్రీమద్రామాయణమహాకావ్యంబునందు సుందరకాండము సంపూర్ణము.

(వి-వి.)—

అసమగ్రము. తొల్తఁ గిష్కింధాకాండమును, పిదప సుందరకాండమును, దర్వాత బాలకాండమును, పయిని యుద్ధకాండమును గలవు. అందుఁ గిష్కింధాకాండమును, సుందరకాండమును, సమగ్రముగాఁ గలవు. బాలయుద్ధకాండము లసమగ్రములు. వ్రాఁత యొకమాదిరిగా నున్నది. తప్పులు మెండు అతి శిథిలము. గ్రంథపాతములు కలవు.

సంస్కృతమున వాల్మీకిమహర్షిచే రచింపఁబడిన రామాయణ మహాకావ్యమున కిది తెలుఁగు. ఇందు సమగ్రముగానున్న కిష్కింధాసుందరకాండములు భాస్కరపుత్త్రుఁడగు మల్లికార్జున భట్టారకునిచే రచింపఁబడినట్లు గద్యములందుఁగలదు ; కాని, సుందరకాండమంతకును, మల్లికార్జునభట్టారకు డేకర్తయను నెడఁ జిక్కు వాటిల్లుచున్నది భాస్కరరచనము సాహిణిమారుని కంకితము సేయఁబడెను. మల్లికార్జునభట్టారకరచనము శివున కంకితము సేయఁబడెను సుందరకాండమున నాదిపద్యము సాహిణిమారుని సంబోధనముగాను, దుదిపద్యములు శివుని సంబోధములుగాను నున్నవి. ఈ కాండ మొకటి మల్లికార్జునభట్టారకుని కృతియే యగునప్పు డాదియందును శివునిసంబోధనమే యుండవలసియుండును. భాస్కరుఁడే సాహిణిమారునిపేర నీకాండమును గూడ రచింప మొదలిడి యేలయో విడనాడఁగా మల్లికార్జునభట్టారకుఁడు పూరించెనేమో ! ఎల్లప్రతులందును సుందరకాండాదిని సాహిణిమారునిఁ గూర్చియే చెప్పఁబడినపద్యముకలదు.

R. No. 24.

Paper. 7½ × 5⅝ inches Foll 16. Lines, 26 in a page. Telugu. Good.

Presented by P. Lakshmayyagāru of Guntūr in 1910-11.

మహిమస్తవటీక

MAHIMASTAVAṬĪKA.

This contains the Sanskrit text of Puspadanta's Mahimnastōtra, a eulogy on Śiva, and the Telugu meaning word by word, together with an analysis of the stanzas into the words composing them.

Complete.

Beginning:

శ్లో. మహిమ్నః పారం తే పరమవిదుషో యద్యసదృశీ
స్తుతి ర్బ్రహ్మాదీనా మపి తదవసన్నా స్త్వయి గిరః

అ థావాచ్య స్సర్వ స్స్వమతిపరిణామావధి గృణ౯
మమా ప్యేష స్తోత్రే హర నిరపవాదః పరికరః.

పదచ్ఛేదము.

మహిమ్నః, పారం, తే, పరమ్, అవిదుషః, యది, అసదృ శీ, స్తుతిః, బ్రహ్మాదీనామ్, అపి, తత్, అవసన్నాః, త్వయి, గిరః, అథ, అవాచ్యః, సర్వః, స్వమతిపరిణామావధి, గృణ౯, మమ, అపి, ఏషః, స్తోత్రే, హర, నిరపవాదః, పరికరః.

అర్థము-

హే హర!=ఓయి సాంబశివుడా, తే=నీయొక్క, మహిమ్నః=సామర్థ్యముయొక్క, పరమ్=ఉత్కృష్టమయిన, పారమ్=అంతమును, అవిదుషః=గుర్తెఱుగనివానికి, స్తుతిః=స్తోత్రము, అసదృశీ యది=అయోగ్యమయినట్టాయెనా, తత్=అప్పుడు, బ్రహ్మాదీనామపి=బహ్మాదులయొక్కానున్ను, గిరః=వాక్యములు, త్వయి=నీయందు, అవసన్నాః=క్షీణాలయినవి, అథ=అటుత ర్వాతను, స్వమతిపరిణామావధి = స్వబుద్ధియొక్క పరిపాకమానట్టుగాను, గృణ౯=స్తోత్రము చేస్తున్నటువంటి, సర్వః=సమస్తమయినటువంటి, జనము, అవాచ్యః=పల్కశక్యముకానిది, మమాపి=నాకున్ను, స్తోత్రే=స్తోత్రమందు, ఏష పరికరః=ఈసాధనసంపత్తి, నిరపవాదః=అపరాధంలేనిది

End:

శ్లో. శ్రీపుష్పదంతముఖపంకజనిర్గతేన
స్తోత్రేణ కిల్బిషహరేణ హర పియేణ
కంఠస్థితేన పఠితేన సమాహితేన
సంప్రీతిమాగ౯ భవతి భూతపతి ర్మహేశః.

శ్రీపుష్పదంతునియొక్క ముఖపద్మంవల్లనుండి బయలువెళ్లేష్వంటి, కిల్బిషహరేణ=పాపమును వారించేష్వంటి, హరప్రియేణ=శివప్రియమయినష్వంటి, కంఠస్థితేన=కంఠమందువున్నష్వంటి, స

మాహిం తేన=స్వస్థచిత్తముచేతను, పరితేన=పరిపంచబద్ధమువంటి, స్తోత్రేణ=మహిమ్నస్తోత్రం చేతను, భూతపతిః=భూతాలకు నాయకుడైనటువంటి, మహేశః=శివుడు, సంప్రీతిమాన్=లెస్సగా సంతోషముకలవాడై, భవతి=అవుచున్నాడు.

గ్రంథావసానమున బ్రతివిలేఖకుఁడిట్లు వ్రాసెను:—

"విళంబినామ సంవత్సర పుష్యబహుళ 2 బుధవారము పగలు మూఁడుజాములవఱకు కోడూరు కనకరాజు మహిమ్న స్తవము సంపూర్ణముగా వ్రాసి, ప్రతిని ఉన్నక్రమాన ఆ కెళ్ల బ్రహ్మకర్తగారికి పరబ్రహ్మార్పణంగా యిచ్చెను.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత బాగున్నది. తప్పులు కలవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

సంస్కృతమునఁ బుష్పదంత ప్రణీతమగు శివ మహిమస్తవమునకుఁ బదవిభాగమును వ్యావహారికపుఁదెల్గునఁ బ్రతిపదటీకయును గలవు. మూలముకూడ వ్రాయఁబడియున్నది.

R. No. 25.

Palm-leaf 17 × 1¼ inches Foll 35, Lines, 5 in a page. Telugu.
Much injured.
Presented by P. Sītārāma Śāstri of Guntūr in 1910–11.

(*a*) మహిమస్తవటీక.

MAHIMASTAVAṬĪKA.

Foll. 1*a*–23*b*.
Same work as is described in the last number.
Complete

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత యొకమాదిరిగా నున్నది. నిర్దుష్టము కాదు. శైథిల్యము కలదు. గ్రంథపాతములును గలవు.

ఇది నెం 24 రు న వర్ణింపఁబడిన గ్రంథమే

(b) ప్రౌఢానుభూతివ్యాఖ్య.

PRAUDHĀNUBHŪTIVYĀKHYA.

Foll. 24 *a*–35*b*.

This contains the Sanskrit text and the word for word Telugu meaning of Prauḍhānubhūti which describes the Advaitic self-realization.

Complete.

Beginning:

శ్లో. అద్వితీయాపరిచ్ఛిన్నసచ్చిదానందమూర్తయే ।
దక్షిణామూర్తిరూపాయ మహ్యమేవ నమోనమః.

శ్లో. ప్రౌఢః ప్రౌఢనిజానుభూతిగ (గి?) ళితద్వైతేంద్రజాలోగురు
ర్గూఢంగూఢమహోఘదుష్టకుధియాం స్పష్టం సుధీశాలినామ్।
స్వాంతే సమ్య గిహానుభూత మపి సచ్ఛిష్యావబోధాయ త
త్తత్త్వంసంస్కృతవాక్సమస్తజనతానైజంనిజాలోకనాత్.

టీక॥ ప్రౌఢః=దేహేంద్రియాదివిలక్షణమైన సాక్షిచైతన్య ప్రకాశంబనేను అని నిశ్చయించుకుని, విధినిషేధాలవల్లను భయపడక ధీరుడైవున్నటువంటి, ప్రౌఢనిజానుభూతిగళితద్వైతేంద్రజాలః, ప్రౌఢ=నిస్సంశయమైనటువంటి, నిజానుభూతి=స్వరూపాపరోక్ష నిశ్చయముచేతను గ(గి?)ళిత=మింగబడినటువంటి, ద్వైత=దృశ్యప్రపంచమనెడి, ఇంద్రజాలః=ఇంద్రజాలము గలిగినటువంటి, గురుః=బ్రహ్మవిష్ణు , గూఢమహోఘదుష్టకుధియామ్-గూఢ=అనాదికాలాననుంచిఅణగివున్నటువంటి, మహోఘ = కామక్రోధాత్మకమైన మహాపాపముచేతను, దుష్ట=మలినమైనటువంటిదిగనుకనే, కు=తత్త్వమును గ్రహించనేరనటువంటి, ధియామ్=బుద్ధులుగలవార్లకు, గూఢమ్=తెలియశక్యము గానటువంటిన్నీ - సుధీశాలినామ్, సు=తత్త్వమును గ్రహించనేర్చనటువంటి, ధీ=బుద్ధిచేతను - శాలినామ్=ఒప్పుచున్నటువంటి మహాత్ములకు, స్పష్టమ్=కరతలామలకమువలె విశదమైనటువంటిన్నీ, నిజాలోకనాత్ - నిజ=తనస్వరూపముయొ

కర్త, ఆలోకనాత్ =చూచుటవల్ల, సమస్త జనతానైజమ్-సమస్త= సకలమైనటువంటి, జనతా=ప్రాణి సమూహమునకు, నైజమ్=స్వరూపమైనటువంటిన్ని, ఇహస్వాన్తే = పరిశుద్ధాంతఃకరణమందు, సమ్యక్ =లెస్సగాను, అనుభూతమపి = అనుభవింపబడ్డదైనాగానిన్ని, తత్ =మహావాక్య ప్రసిద్ధమైనటువంటి, తత్త్వమ్=ప్రత్యగభిన్న బ్రహ్మతత్త్వమును, సచ్ఛిష్యావబోధాయ-సత్ = సాధనచతుష్టయ సంపన్నుడైనటువంటి, శిష్య=శిష్యునకు, అవబోధాయ=స్వరూపసాక్షాత్కారము కొఱకు, సంస్కృతవాక్=గ్రంథరూపంచేతను లెస్సగా అనుసంధానంచేసెను.

End:

శ్లో. స్వారస్యైకసుబోధచారుమనసే ప్రౌఢానుభూతిస్త్వియం
దాతవ్యా నతు మోహదగ్ధకుధియే దుష్టాంతరంగాయచ।
యే యం రమ్యవిటార్పితోత్తమశిరఃప్రాంతే చకాస్తి స్వయం
సా చే న్మర్కటహస్తదేశపతితా కిం రాజతే కేతకీ

టీక॥ స్వారస్యైకసుబోధచారుమనసే- స్వారస్యైకసుబోధ అంతస్సారము లెస్సతెలిసేటి(యుట)యందు చారు=మంచిదైనటువంటి, మనసే=మనస్సుగలిగినటువంటి అధికారికొఱకు, ఇయం=ఈ, ప్రౌఢానుభూతిః=ప్రౌఢానుభవము అనే గ్రంథము, దాతవ్యా=ఈయతగినది. మోహాదగ్ధకుధియే, మోహ=దేహాత్మభ్రమచేతను, దగ్ధకుధియే-కు= చెడిపోయినటువంటి - ధియే=బుద్ధిగలిగినవానికొఱకున్ను, దుష్టాంతరంగాయచ = రాగద్వేషములచేత చెడిపోయిన అంతఃకరణము కలవారల కొఱకున్ను, న దాతవ్యా=ఈయతగినది కాదు ; యే యం=ఏ గేదంగిరేకు, రమ్యవిటార్పితా, రమ్య=రసికుడైనటువంటి, విట=విటునియందు, అర్పితా=పెట్టబడినదౌకుంచూన్నా, ఉత్తమశిరః ప్రాంతే, ఉత్తమ=కిరీటాదికముచే నలంకరించబడినటువంటి, శిరః=శిరస్సుయొక్క, ప్రాంతే=మీదను, స్వయం=తాను, చకాస్తి ప్రకాశించునో, సా కేతకీ=ఆ గేదంగిరేకు, మర్క

టహస్తదేశపతితా-మర్కట=క్రోతియొక్క, హస్తదేశ=చేతిలోపలను, పతితా చేత్=పడినట్టాయెనా, రాజతే కిం=ప్రకాశించునా ?

"పదిహేడు శ్లోకాలు సంపూర్ణంగావున్నవి."

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత బాగున్నది. నిర్దుష్టముకాదు. శైథిల్యము మిక్కుటముగాఁ గలదు. గ్రంథపాతములును గలవు.

సంస్కృతమునఁగల ప్రౌఢానుభూతియను నద్వైతగ్రంథమునకు వియ్యాది టీక. ఇందు సంస్కృతశ్లోకములును గలవు. టీక రచించినదెవరో తెలియదు.

R. No. 26.

Palm-leaf. 13¼ × 1¼ inches. Foll. 16. Lines, 5 in a page. Telugu. Much injured.

Presented by P. Sītārāma Śāstri of Guntūr in 1910–11

మాతృశతకము.

MĀTṚŚATAKAMU.

A century of verses in praise of the mother, in Campakōtpalamālikā metre. Contains only 22 verses.

Beginning:

ఉ. శ్రీకరవాంఛితార్థఘనసిద్ధికిఁ గావ్యపటుత్వవృద్ధికిన్
ప్రాకటభక్తి . . . .
. . . . చింతనకుం బ్రతిసేసి భద్రముల్
దాకొనియుండునట్లుగ ముదంబునఁ దల్లినిబోల రెవ్వరున్.

End:

చ. వినఁగనసిద్ధమింతయును వేదరహస్యము సప్తతంతులున్
ఘనమ… …… సేవలును గాంచనషోడశదాన ధర్మముల్
దనరఁగనాచరించి తలిదండ్రులప్రీతియొనర్పకున్న నా
యనువుఫలంబులన్నియు . . . . .

(వి-వి.)—

అసమగ్రము 22 పద్యములు గలవు. వ్రాంత యొకమాదిరిగా నున్నది నిర్దుష్టముగాదు. శైథిల్యము విశేషముగాఁ గలదు. ఇది "తల్లినిఁబోలరెవ్వరుఁ" అను మకుటముతో మరియు చంపకోత్పలమాలికావృత్తముల శతకము. రచించిన దెవరో తెలియదు. మాతృపూజ యిందుఁ బ్రతిపాదింపఁబడినది.

R. No. 27

Paper. $7\frac{5}{8} \times 6\frac{1}{4}$ inches. Foll. 22. Lines, 12 in a page. Telugu. Good.

Presented by P. Laksmayyagāru of Guntūr in 1910–11.

యోగీంద్రవర్యశతకము.

YŌGĪNDRAVARYAŚATAKAMU.

This is a century of verses which are addressed to Dattātrēya and treat of some philosophical and religious topics, such as the bondage of Saṁsāra, the three desires, etc. The author of the work is Kondayya, a Brahmin of Vēginādu and son of Baṇḍlapalle Nāgayapradhāni.

Incomplete.

Beginning:

సీ. శ్రీకరాకార శాశ్వ(?)త నిత్యపరిపూర్ణ !
ఆనందయోగ విద్యావిహార
రూపవిక్రమకళాదీపప్రకాశ యో
గాధ్యక్ష యోగికులావతంస
నారదస్తుతపూర్ణ . . . చితవినోద
కరుణాకటాక్షవీక్షణవిశాల
భూతిలేపన జగత్ఖ్యాతచారుచరిత్ర
సకలలోకాధార సగుణరూప
గీ. పరమపావన మహనీయ భవ్యగాత్ర
విశ్వస . . . యోగీంద్ర వినుతిలోల

చిరశుభాకార మోక్షలక్ష్మీవిహార
సాంద్రరుచిధుర్య దత్తయోగీంద్రవర్య.

End:

సీ. పరతత్త్వవాచ్యార్థభావంబు లన్నియు
వేర్వేఱ నొక్కొక్క విధముగాఁగ
సీసపద్యంబులఁ జెలువంగ శతకంబు
చెప్పితి సత్కవిశ్రేష్ఠు లలర
పరఁగుదత్తాత్రేయగురుసంకితంబుగా
నానేర్చువిధమున నవ్యముగను
వేఁగినాటికులాబ్ధివిధుఁడను బండ్లపు
ల్లన్వయుఁడను నాగయప్రధాన

గీ. సుతుఁడ శ్రీవత్సగోత్రుఁడ సుకవికొండ
ధన్యుఁడ వెలయ నాచంద్రతారకముగఁ
జిరశుభాకార! మోక్ష లక్ష్మీవిహార
సాంద్రరుచిధుర్య! దత్తయోగీంద్రవర్య.

(వి-వి.)—

అసమగ్రము 26 పద్యములుమాత్రమే కలవు. వ్రాఁత బాగున్నది. తప్పు లంతగా లేవు. ఒకటి రెండు పత్రములం దించుక గ్రంథపాతములు కలవు. శైథిల్యము లేదు.

"చిరశుభాకార! మోక్షలక్ష్మీవిహార! సాంద్రరుచిధుర్య! దత్తయోగీంద్రవర్య!" యను మకుటముతో ముగియు నీ సీసపద్య శతకము వేఁగినాటిబ్రాహ్మణుఁడును బండ్లపల్లె నాగయ్య ప్రధానుని కుమారుఁడునునగు కొండయ్యచే రచింపఁబడినది. సంసారబంధనము, ఈషణత్రయము, అసత్యభ్రాంతి, అష్టకష్టములు, అష్టపాశములు, క్షుద్రప్రశంస, తాపత్రయప్రశంస, అష్టమదములు, సప్తవ్యసనములు, ఈ మొదలగు విషయము లొక్కొక్కటి యొక్కొక్క పద్యమందు రూపింపఁబడినవి.

R. No. 28.

Palm-leaf. $15\frac{1}{4} \times 1\frac{1}{4}$ inches. Foll 26. Lines, 5 in a page. Telugu. Very much injured.

Presented by P. Sītārāma Śāstri of Guntūr in 1910–11.

యోగీంద్రవర్యశతకము.

YŌGĪNDRAVARYAŚATAKAMU.

Same work as the one described under the last number.

Complete.

(ఖ-ఖ.)—

సమగ్రము. వ్రాఁత యొకమాదిరిగ నున్నది. నిర్దుష్టము కాదు. శైథిల్య మపరిమితముగ నున్నది గ్రంథపాతములు తండో పతండములు

ఇది నెం. 27 రు న వర్ణింపఁబడినగ్రంథమే కాని వేఱుకాదు.

R No. 29.

Paper. $7\frac{3}{4} \times 5\frac{7}{8}$ inches Foll 8. Lines, 22 in a page. Telugu. Good.

Presented by P. Lakṣmayyagāru of Guntūr in 1910–11.

రత్నశాస్త్రము.

RATNAŚĀSTRAMU.

This is a Telugu version of the Sanskrit work on this subject by Agastya. It treats of the distinguishing features of the nine precious gems, their characteristics, etc. The author of the work is Bhairava, son of Gaurana, and a devotee and protege of Bhramarāmbā. The author's other works are Śrīrangamāhātmya and Kavigajāṅkuśa.

Complete.

Beginning:

క. శ్రీ వెలయఁగఁ బద్యములను
పావననవరత్నకుసుమ బహువిధపూజా (పత్త్రికాలఁబూజిల్ !)

గావించెద ముదిగొండ
శ్రీవీరేశునకు భక్తచింతామణికిన్.

క. తన్నుఁ బ్రియ మాఱ వేఁడిన
మున్ను మునీంద్రుల కగస్త్యముని చెప్పినయా
సన్నుతమణిలక్షణములు
చెన్నుగఁ గ్రోడీకరించి చెప్పెదఁ దెలియన్.

క. భ్రమరాంబాదేవీవర
సముదితనిరవద్యహృద్యసాహిత్యకళా
క్రమవిమలప్రతిభావ (భోప ?)
క్రమవిక్రమశాలియైన గౌరవ(న ?) సుతుఁడన్.

క. భైరవుఁడ నుభయభాషా
పారీణుఁడ లోభిభవనభవభూమివ్యా
పారాధికారదుష్కవి
ఘోరపిశాచుల నదల్చుకొను భైరవుఁడన్.

End:

ఉ. ఈ నవరత్నలక్షణము లెన్నికమాన్పుమువాక్యమాలతీ
సూనము లెప్పుడున్ నిరతసుస్థిరతోడుతవీరభద్ర స
? న్మానితసత్ఫలంబు లగునట్టుముదంబునఁబూజసేసెదం
గానవిలోలమాభ్రమరగాచుచునుండుము సర్వకాలమున్.

గ్రంథాంతమునఁ బ్రతివిలేఖకుఁ డిట్లు వ్రాసికొనెను :—"జయ నామసంవత్సర వైశాఖ శు ౧౦ ఆదివారమువఱకు ప్రతిలో ఉన్న క్రమాన పూర్ణంగా వ్రాసెను."

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కఁగా నున్నది. తప్పులు మెండు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

సంస్కృతమున నగస్త్యమునిచేఁ జెప్పఁబడిన రత్నశాస్త్రమున కిది తెనుఁగు. భ్రమరాంబావరప్రసాదలబ్ధకవితావిలాసుఁ

డును గౌరనకుమారుఁడు నగు భైరవకవిచే రచింపఁబడినది. ఈ భైరవుఁడే శ్రీరంగమాహాత్మ్యము, కవిగజాంకుశము, నను గ్రంథముల రచించినవాఁడు. నవరత్నపరీక్షయు, వాని గుణములును, దాల్చుటవలని ఫలములును, నిందుఁ జెప్పఁబడినవి.

R. No. 30.

Paper. 7¼ × 6 inches. Foll. 14 Lines, 22 in a page Telugu. Good.

Presented by the same owner as the last in 1910–11.

రాజయోగప్రకాశిక.

RĀJAYŌGAPRAKĀŚIKA.

This is a treatise in Yōga describing in colloquial Telugu the physiological details of the human body, the different means of concentrating one's attention, the different kinds of concentration, etc

Incomplete.

Beginning:

లోకమందు మనుష్యుఁడు తన యంగుళాలచేత ౯౬ అంగుళాలప్రమాణము ౮ జానలపొడుగు నాల్గుజానల వలయము ౩౩ కోట్ల రోమద్వారములున్నూ ముప్పదిరెండు మూళ్ల పెద్దపేగులున్నూ ౯౭ సంధులున్నూ ౯౦ పెద్ద యెముకలున్నూ ౮ పలాలు గుండెలున్నూ ౪౦౦ రుధిరమున్నూ ౩౬౦ పలాలు మాంసమున్నూ, సోలెడు పైత్యమున్నూ, అరసోలెడు శ్లేష్మమున్నూ, అరసోలెడు శుక్లమున్నూ ఇన్నింటితో గూడుకుని వుండేటి(ది ?) యీ శరీరం. ఇన్నిటికిన్నీ యీ జీవుడు వున్నాడు గనుక శాంతికల్గి మనుష్యాకారమైవుండి (డును ?) ఆజీవులకు పరబ్రహ్మ సాక్షియై సకలభూతాలలో వున్నాడు.

End:

సుషుప్తియందు జీవుడు అవిద్యయందు లీన మవుచున్నాడు గనుక ఆనందమయప్రకాశం. ఈ పంచప్రకాశాలు ఆత్మను

పొరలువలె కప్పుకొని యుండును. శరీరమందు దశావస్థలుగలవు
అవి యేవంటె :

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత యొక తెఱఁగా లేదు నిర్దుష్టముగాదు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇందు యోగాభ్యాసవిధములు యోగభేదములు మొదలగునవి వివరింపఁబడినవి. గ్రంథము వ్యావహారికభాషలోఁ గలదు. రచించినవారెవరో తెలియదు.

R. No. **31**.

Palm-leaf. 11¾ × 1¼ inches. Foll. 56. Lines, 5 in a page. **Telugu.** Good.

Presented by B. Laksmīkānta of Guntūr in 1910–11.

(*a*) రాజయోగామృతసారము.

RĀJAYŌGĀMRTASĀRAMU.

Foll. 1*a*–45*b*.

This is a Telugu version, consisting of three Prakaraṇas in stanzas of Dvipada metre, of the dialogue between Kapila and Dēvahūti, regarding Yōga as explained in the third Skandha of Śrībhāgavata The work was composed by Tarigonda Veṅkamāmbā, a lady, who won the favour of Vīranarasiṁha.

Complete.

Beginning:

ద్విప. శ్రీగణనాథు నాశ్రితపరిపాలు
నాగమసంవేద్యు నాధారసదను
ననిశంబుఁ గీర్తించి యతిభక్తి పెంచి
యనువొందఁ దరికొండ హరిని మహాను
? భావుని భవ్యవిగ్రహు (వైభవు ?)ని భావించి
పావనమూర్తిని బరమసాధుని

వేదాంతవేద్యుని విశ్వతోముఖుని
నాదవినోదుని నళినలోచనుని
ఆదినారాయణు ననిశంబు నాద్యు
మనములోన రహస్యమార్గమందుంచి—

కుదురుగా నదియట్టు గురుపరంపరను
సదమలభక్తితో సన్నుతించుచును
విహితోక్తి నత్యంత విఖ్యాతి నమరు
సర్వయోగీప్రజల సమ్మతిగాఁగ
నుర్విలోపల రాజయోగసారంబు
వలనొప్ప ద్విపదకావ్యముగా రచించి
యలరుశ్రీహరికి సమర్పింపఁ దలఁచి
మున్నుగా నాచందములు తేటగాఁగ
విన్నవించెద మీకు విశదంబుగాను
వినరయ్య కవులార ! విద్వాంసులార !
వినరయ్య మీరెల్ల విమలాత్ములార !
ఘనయతిప్రాస సంగతుల నే నెఱుఁగ
వరుస నాక్షేపింపవలదు సత్కృపను
శ్రీకరంబుగ నారసింహులకరుణ
నీకథాప్రారంభ మేర్పఱిచెదను—

End:

కనుక నీయమనస్ఘనతరాభ్యాస
మున నెప్డుఁబరిపూర్ణముగ నిండియుండు
మానసయగు వేంగమాంబికారచిత
మైనట్టి రాజయోగామృతసార
మందెన్నఁగా, ద్వితీయప్రకరణము
పొందుగాఁ దరిగొండపురధాముఁడైన

పీరనృసింహుఁడు వెలయఁ గైకొనియె
ధారుణి నాచంద్రతారారర్కముగను.

ప్రతిలిపిలేఖకుఁడు గ్రంథాంతమం దిట్లు వ్రాసికొనెను :—

"ధాతనామ సంవత్సర ఆషాఢ బ ౨ శనివారము రోజున ఈ గ్రంథము సమాప్తము అయినది. చెన్నం సెట్టి సుబ్బారాయని స్వహస్తము".

(వి-వి.)—

సగ్రము. వ్రాఁత బాగున్నది. నిర్దుష్టము కాదు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది శ్రీమద్భాగవతమందలి తృతీయస్కంధమందుఁ గల కపిల దేవహూతి సంవాదరూపమగు యోగశాస్త్ర విషయమునకు పీర నరసింహవరప్రసాదిని యగు తరిగొండ వేంకమాంబయను విదుషి చే ద్విపదరూపమున మూఁడు ప్రకరణములుగాఁ జేయఁబడిన తెలుఁగు సేఁత.

(*b*) వేదాంతకీర్తనములు.

VĒDĀNTAKĪRTANAMULU.

Foll. 46*a*–55*b*.

Contains some verses on philosophic truths and some on the story of Rāma.

Beginning:

దీనిభావము తెలియండన్న దీనిమర్మముకనండి, అన్నవరవు పోలింగని అడిగి తెలుసుకోండి ॥దీ॥

నెత్తిని నోరుండునన్న, నొసట కండ్లునన్న, మూలిగతో కుం డునన్న, మూడు మొకములు గలవు అన్న ॥దీ॥

End:

చేరి యతనితోను చెలిమి చేసి రామరాము
నారసమున వాలిఁగూల నేసి రామరామ

మాల్యవంతపర్వతమున నిలిచి రామరామ
మహితశౌర్యు లయిన కపులఁ బిలిచి రామరామ.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత యొకమాదిరిగా నున్నది. నిర్దుష్టము కాదు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇందుభిన్నవిధములయిన కొన్ని వేదాంత కీర్తనములును జీవర రామచరిత్రమును దెలుపు నొకకీర్తనమును గలవు.

R. No. 32.

Palm-leaf 19⅜ × 1¼ inches. Foll. 34. Lines, 6 in a page. Telugu. Injured.

Presented by P. Sītārāma Śāstri of Guntūr in 1910-11.

శ్రీరామస్తవరాజము.

ŚRĪRĀMASTAVARĀJAMU

Same work as the one described under No. 5 (*a*) *ante*.

Complete.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత బాగున్నది. నిర్దుష్టము కాదు. శైథిల్యము కలదు. గ్రంథపాతములు కలవు.

ఇది నె 5 రున వర్ణింపఁబడిన గ్రంథమే కాని వేఱు కాదు.

R. No. 33.

Paper. 8¼ × 6½ inches. Foll. 38 Lines, 21-38 in a page. Telugu Good.

Presented by P. Laksmayyagaru of Guntūr in 1910-11.

వల్లవీపల్లవోల్లాసము.

VALLAVĪPALLAVŌLLĀSAMU.

This is a Prabandha in three Āśvāsas on the story of the marriage of Śrī Kṛṣṇa with Satyabhāmā; by Māḍabhūṣi Nṛsimhācārya,

son of Vēdāntācārya. The work was composed at the instigation of Śōbhanādri Apparāya of Nuzvid and dedicated to Śōbhanādriśvara.

Complete.

Beginning:

ఉ. శ్రీలక్ష్మీకరకర్ణభూషణములై చెన్నొందు పద్మోత్పలో
ద్వేలాలోలనిదాననేత్రయుగళీదివ్యార్కచంద్రద్యుతుల్
త్రైలోక్యాఘత మోనివారణము చిత్రంబొప్పఁ గావించునా
శ్రీలక్ష్మీనరసింహనామకశుభాద్రిస్వామినిం గొల్చెదన్.

* * * *

గీ. జగతి శ్రీశైలవంశసంజాతు లగుచు
సకలవేదపురాణశాస్త్రజ్ఞగమ్య
బ్రహ్మవిద్వంద్యవరలైన రంగనాథ
దేశికులఁ గొల్తు మత్కృతి తేజమునకు.

* * * *

సీ. గీ. చటులవిక్రమపటురటద్భటచయంబు
నటవిటశ్రేణిరంజితనరచయంబు
మత్తవేదండతండంబు మహితచక్రి
తురగనికరంబు నూజివీడ్పురవరంబు.

గీ. ఆపురంబున విలసిల్లు భూపమౌళి
రత్ననిచయ ప్రభాపుంజరంజితాంఘ్రి
రమ్యుఁడై శోభనాద్ర్యప్పరాయరాజ
శేఖరుఁడు తేజమున నిందు శేఖరుండు.

*

మ ననుఁ గోపాలదయాసముల్లసితనానాశాస్త్రవిజ్ఞానసై
పుణశీలాంచిత శేముషీవిలసితున్ భూరిప్రభావోన్నతున్

వినుతానూనకటాక్షలబ్ధకవితా విఖ్యాతచాతుర్యుఁ జ
య్యన రా రమ్మని చేరఁబిల్చి రమణీయాహ్లాదచేతస్కుఁడై.

* * * *

చ. మృదుపదవాక్యగుంభనల మేదురమై శ్రవణాతిశాయిస
మ్మద మొదవంగఁ జేయు రసమంజులమై సదలంకృతిన్ మహో
దయదమగు నవ్యకావ్యము శుభాంధ్ర నృకేసరి కర్పితంబుగా
మదిఁ దిలకించి సత్కవిసమాజ మొసర్చును నేర్పు మీఱఁగన్

* * * *

సీ. మహనీయగుణరత్నమాడభూష్యాన్వయ
కలశాంబురాశిశీతలకరుండు
కమనీయనైధ్రువకాశ్యపగోత్రుఁ డా
పస్తంబసూత్రుండు పరమయశుఁడు
వేదశాస్త్రపురాణవిద్యానవద్యుండు
సకలధర్మాధర్మసారవిదుఁడు
సంస్కృతప్రాకృతశౌరసేన్యాది స
ద్భాషావిశేషప్రబంధకరుఁడు

గీ. నతఁడు మద్వంశకూటస్థుఁ డఖిలరాజ
పూజనీయాంఘ్రిరాజీవరాజితుండు
వాదివేదండపంచాస్యవైఖరీ స
మంచితుఁడు వేంకటాచార్యుఁ డార్యవిభుఁడు.

క. ఆవేంకటగురుచంద్రుఁడు
పావనగుణశేషమాఖ్యభామామణితోఁ
శ్రీ వెలయఁగ గార్హస్థ్యము
భావించుచు నుండె విబుధపరివృతుఁ డగుచున్.

క. నవశేవధిసన్నిభసుత
నవకం బాదఁ పతులకు నయ మొందఁగ ను

ధ్రువమై గుణగణమణిసం
భవమై విలసిల్లె సర్వవైభవహితమై.

ఉ. ఆనవకంబునం దనరె నాగమశాస్త్రవిశారదుండు శ్రీ
సూనుసమానసుందరుఁడు శోభితభూరియశోంచితుండు సం
తానమహీరుహోపమితదానమహీసురకోటిమోదసం
ధానుఁడు శ్రీనివాసుఁడు బుధస్తవనీయకళావిలాసుఁడై.

గీ. శ్రీనివాసార్యుఁ డిలయందు శ్రీనివాసుఁ
డనఁగఁ జెలువొంది వేంకటమ్మాఖ్యసాధ్వి
తోడ గృహమేధియై కడుఁ బ్రోడయగుటఁ
బండితాఖండలుండనఁ బరఁగె నతఁడు.

క. ఆపండితజనశేఖరుఁ
డాపన్నగశాయిఘనదయన్ వంశసము
ద్దీపకతనూజరత్నముఁ
బ్రాపించెను వేంకటార్యభాస్వదభిఖ్యన్.

క. . . . .

కృష్ణాంబతోడ రమతోఁ
విష్ణువలె వేంకటార్యవిబుధుం డలరెన్.

గీ. పంచరత్నంబులో లేక పంచబాణు
పంచశరములో యన సుతపంచకంబు
వారి సుకృతంబు లెల్లను వన్నెకెక్క
నుదయమయ్యెఁ దదన్వయాభ్యుదయమునకు.

గీ. అయిదుగురలోనఁ దండ్రికి దయితుఁడగుచు
సకలవేదపురాణశాస్త్రములు చదివి
యమితభాషావిశేషము లభ్యసించి
తేజరిల్లెను వేదాంతదేశికుండు.

క. అనసూయారుంధతులను
ఘనపాతివ్రత్యమునను గదుముచుఁ గృష్ణ
మ్మన వెలయు సతీమణితోఁ
దనరెం వేదా తగురుఁడు తద్దయు వేడ్కన్.

*   *   *   *

క. ఆవేదాంతాచార్యుఁడు
భూవలయమునందు సకలబుధసన్నుతుఁడై
శ్రీ వెలయఁ గనియె మమ్ముల
నేవురుతనయులను ఖండితేంద్రచరితులన్.

క. వారిజలోచనుకరుణ న
వారితసురవాహినీప్రవాహసుకవితా
ధోరణి కల్గి చెలంగితి
ధీరుల్ శ్రీనారసింహదేశికుఁ డనఁగన్.

వ. మఱియు వైనతేయకలాశీలబ్ధవిద్వత్కవిరాజసమాజ మనోరంజక సంగీతసాహిత్యపాండిత్యవిచిత్రకవిత్వనిర్మాణ నిపుణుండనైన నారచియింపం బూనిన ప్రబంధంబున కధీశ్వరుండైన శ్రీ శుభాద్రీశ్వరస్వామి నభివర్ణించెద.

End:

గీ. వల్లవీపల్లవోల్లాస ముల్లసమున
వినినఁ జదివిన వ్రాసిన జనుల కెపుడు
మదనగోపాలమౌళి సమ్మదముతోడ
సకలసంపద లొసఁగును సంతతంబు.

*   *   *

స్రగ్విణి. ఇందిరాధ్యక్షకోరేంద్రబింబన్ముఖా
వందినీతామితావార్యసంపత్సుఖా
నిందితప్రోదినీనీతిభాస్వన్నఖా
నందితాగేంద్రకన్యావచస్త్రీసఖా.

Colophon:

ఇది శ్రీమాడభూషికులపయోరాశిరాకాసుధాకర వేదాంతాచార్యతనూభవ వైనతేయకటాక్షలబ్ధవిద్వత్కవిరాజమనోరంజకసంగీతసాహిత్యకవిత్వచతురనరసింహాచార్యప్రణీతంబైన వల్లీపల్లవోల్లాసంబను సత్యాపరిణయాఖ్యానప్రబంధంబునందు సర్వంబును ద్వితీయాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత ముద్దుగ నున్నది. తప్పులంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

శ్రీకృష్ణుఁడు సత్యభామను పెండ్లియాడు కథతో మూఁడాశ్వాసముల ప్రబంధముగా మాడభూషి నృసింహాచార్యకవి వల్లీపల్లవోల్లాసమను నీ శృంగారగ్రంథమును రచించెను. నూజివీటి ప్రభువగు శోభనాద్ర్యప్పారాయని పేరఁ నిది రచింపఁబడినట్టు గ్రంథకర్త చెప్పికొనెను. కృతిస్వామి శోభనాద్రీశ్వరస్వామి. గ్రంథకర్త కుల గోత్రాదులు పై నుదహరింపఁబడిన పద్యములఁ బట్టి తెలిసికొనునది.

R. No. 34.

Palm-leaf. 16 × 1¼ inches. Foll. 44. Lines, 5 in a page. Telugu. Injured.

Presented by P Sītārāma Śāstri of Guntūr in 1910–11.

వసుచరిత్రము.

VASUCARITRAMU.

This is a love-poem in six Āśvāsas by Rāmarājabhūṣanakavi. It treats of the story of the marriage of Uparicaravasu and Girikā. As the MS. is incomplete and injured, extracts and a fuller account are not given here. Contains only two Āśvāsas.

(వి-వి.)—

అసమగ్రము. రెండాశ్వాసములు మాత్రమే కలవు. శైథిల్యము కలదు. గ్రంథపాతములు గలవు. వ్రాఁత యొకమాదిరిగా నున్నది. నిర్దుష్టము కాదు.

ఇది రామరాజభూషణకవిచే రచింపఁబడిన వసుచరిత్రమను శృంగార ప్రబంధము. పుస్తక మసమగ్రముగను శిథిలముగను నుండుటచే విషయవివరణ మిందుఁ జేయఁబడదయ్యె.

R. No. 35.

Palm-leaf. 12¾ × 1⅝ inches. Foll 41. Lines, 7 in a page. Telugu. Injured.

Presented by P. Sītārāma Śāstri of Guntūr in 1910-11.

వాసిష్ఠరామాయణము.

VĀSISṬHARĀMĀYANAMU.

This is a Telugu version of the Sanskrit work of this name by Maḍiki Singanakavi. Breaks off in the third Āśvāsa.

Beginning:

ఉ. శ్రీకరలీలఁ బ్రాణుల సృజింపఁ దలంచి విధాత తానయై
. . . .
. . . . యై వెలుంగును
శ్లోకుఁ బురాణపుణ్యపురుషుం బరమాత్ముని భక్తిఁ గొల్చెదన్.

End:

క. తుదమొదలు లేదు కాలం
బిదమిత్థమనంగరాదు (ద ?) యిందుల నూఱేం
డ్లిదియెంత యానికృష్టపుఁ
బ్రదుకులయం దేమియాస్థ పరమవివేకా.

(వి-వి.)—

అసమగ్రము. మూఁడవ యాశ్వాసమునఁ గొంతభాగమువఱకే కలదు. వ్రాఁత బాగున్నది. తప్పులు లేకపోలేదు. శైథిల్యము మిక్కిలి కలదు. గ్రంథపాతములును హెచ్చుగాఁ గలవు.

ఇది సంస్కృతమునఁగల వాసిష్ఠరామాయణమునకు మడికి సింగనకవిచేఁ జేయఁబడిన తెలుఁగుసేఁత. ఈ గ్రంథ సంపుటము మతి శిథిలముగానుండుటచే నిందు విషయవివరణము కావింపఁబడదయ్యె.

R No. 36.

Palm-leaf. 12¼ × 1½ inches. Foll. 25 Lines, 6 in a page. Telugu. Injured.

Presented by Addēpalli Rāmasēśayya of Rēpalle in 1910–11.

వాస్తుశాస్త్రము.

VĀSTUŚĀSTRAMU.

There is neither beginning nor end in this MS.; and the work treats of construction of houses, etc It is dedicated to Krṣṇa.

Beginning:

సీ. తనరుపూర్వప్రదక్షిణంబుగ దూరములుగూర్పవలయు
నపుడు ఆగ్నేయమునను మూలాగ్రసంయోగంబు ?

* * * *

అర్థము. దూలములు చౌకముగా గూర్చేటప్పుడు తూర్పు దూలం మొదలున్నూ దక్షిణదూలం కొనాను న్నూ ఆగ్నేయానకు రావలెను. దక్షిణదూలం మొదలున్నూ పడమటి దూలం మొదలున్నూ నైఋతిమూలను కూడవలెను.

* * * *

End:

* * * *

గురుతులుంచిన దక్షిణోత్తరముల ద్య
అయువత్యుంటినుత్రిమంల్ వేధినపుడు
మూలమేర్పడు నీరితి మొదల దిక్కు.

(వి-వి.)—

అసమగ్రము. మొదలు లేదు చివర లేదు. వ్రాఁత మొకమా దిరిగా నున్నది. తప్పులు తండోపతండములు. శైథిల్యము కలదు. గ్రంథపాతములు లేవు.

ఈ వాస్తుశాస్త్రము శ్రీకృష్ణాంకితము. ఇండ్లు మొదలగు వాని నిర్మాణవిషయమునవిధులిందుఁ దెలుపఁబడినవి. గ్రంథ మిందు బ్రభ్రష్టమై చూపట్టుచున్నది. ఈ ప్రతినిబట్టి యింతకంటె నీ గ్రంథ విషయము గుఱుతింపఁదగినది లేదు.

R. No. 37.

Palm-leaf. 16¾ × 1¼ inches. Foll. 69. Lines, 6 in a page. Telugu. Injured.

Presented by Gollapūdi Laksmaṇa Śāstri of Bezwada in 1910-11.

వేంకటేశ్వరవిలాసము.

VĒṄKAṬĒŚVARAVILĀSAMU.

This is a Prabandha describing the marriage of God Vēṅkaṭēśvara of Tirupati with a Chenchudamsel, by Cellapiḷḷa Narasakavi. Incomplete. For further particulars about the author, see extracts below.

శా. శ్రీమద్గోపకుమారముఖ్యసమయోత్సేకప్రణామక్రియా
సామర్థ్యోదితరావణభ్రమసుదృక్సంశ్లేషభావజ్ఞుఁడై
ప్రేమన్ భూమిజనాదరించి
త్యామోదంబు లొసంగు శౌరి రఘునాథస్వామి మమ్మేలుతన్.

* * * *

ఉ. ... .మధురీకృతతత్త్వః బోధపాఠన
ప్రాపితభక్తిసారనిరపాయసుఖోదయకారకౌరవ
ళ్లీపురసారయోగబహుళీకృత వేదులవేంకటార్యవా
గ్రూపణభాష్యకారయనిరూఢినుతించెద మద్గురూత్తమున్.

క. భాస్వద్బ్రహ్మానందర
సాస్వాదసుఖప్రపూరితాత్మాంధ్రవచ

శ్రీస్వోపదేశకోత్తమ
సుస్వాంతులఁ గోనయాఖ్య సూరులఁ దలంతున్.

* * * *

మ. ప్రవరుల్ కొందఱు మేలుకోటఁ గలచెల్వప్పిళ్లరాయందు భ
క్తివిశేషంబున కాత్మ మెచ్చి కరుణోక్తిన్ వేగ సాక్షాత్కరిం
చి వరంబిచ్చి మదీయభక్తులని వాసిం బ్రో(వఁగా?)వారు స
ర్వవిశేషంబుల వృద్ధిఁ బొందిరిలఁ జెల్వప్పిళ్ల . . .

గీ. అది మొదలుగాఁగ సకలజనానులావ
వినుతిఁ దగఁ జెళ్లపిళ్లవా రనుసమాఖ్య
ఘనతమీఱఁ దదన్వయక్రమమునందు
వంశపావనుఁ డన్నయాహ్వయుఁడు కలిగె.

* * * *

చ. అఖిలజగత్ప్రసిద్ధమతి యన్నయ య న్మతిశాలికిన్ మన
స్సుఖఫలదాయియై సకలశోభల శ్రీహరిమూర్తికిన్ జతు
ర్ముఖుఁ డుదయించినట్లు కులముఖ్యుఁడు వేంకటనామధేయుఁడు
న్సుఖమఖవాహ్యధుర్యమతి పుత్త్రకుఁడై జనియించెఁ బెంపుగన్.

చ. మతిహితకార్యధుర్య మనపాయసుఖోదయ మైన ప్రేయసీ
ద్వితయమునందు వేంకటసుధీమణి సంతతిగాంచి మించె నం
దతిపరివర్ధితాన్వయమహాత్ముఁడు రామయ నామధన్యుఁ డ
ప్రతిసతికృష్ణమాంబకుఁ జిరప్రియపుత్త్రకుఁడై ప్రవర్ధిలెన్.

క. ఆభాగ్యమాంబయందు మ
హాభాగుడు రామయార్యుఁ డాత్మజులుగఁ గా
మాభిధుని వేంకటాఖ్యుని
శోభితమతి యన్నయార్యసూరులఁ గనియెన్.

* *

క. ఆవేంకమకులసతియం
దావిద్వన్మౌళి రామయార్యుఁడు పుత్త్రి

స్త్రీవరసంతతి గనె నం
దావరపుత్త్రికులు మూవ్రు రందగ్రజుఁడై.

* * * *

క. వా రిరువుర కే ననుజుఁడ
శ్రీరామపదారవిందసేవారత హృ
త్సారసుఁడ నృసింహాసమా
ఖ్యారంజితసకలవిబుధహార్ద్దోదయుఁడన్.

సీ. ఘనతరశ్రీరామకరుణాకటాక్షవీ
క్షణసమారబ్ధశృంగారసరస
బంధురబంధప్రబంధకల్పనకళా
చాతుర్యయుక్తభాషాకవిత్వ
కౌశలమతిని సత్కవిహృద్యగద్య ప
ద్యానవద్యప్రయోగార్హలక్ష
ణాలంకరణమహోన్నత యామినీపూర్ణ
తిలకావిలాసంబు లలితముగ నొ

గీ. నర్చి రామాంకితంబుగాఁ గూర్చినాఁడ
గౌతమీతీరకంకణ గ్రామధామ
సౌఖ్యసంసిద్ధి గాంచిత క్ష్మావతీంద్ర
కృతబహూకృతిఁ జెందిన వితతయశుఁడ.

చ. అదియనుగాక విద్య లరయ న్నవభోజుఁడు సర్వమంగళా
భ్యుదయుఁడు పద్మనాయకవిభూత్తమరత్నము ధారుణీజగ
ద్విదితుఁడు చింతపల్లికులవేంకటరాయ నృపాలమౌళి వా
గ్విదుఁడని గౌరవించిన కవిప్రభుచంద్రుఁడ నన్నెఱుంగుఁడీ.

* * * *

క. శ్రీమద్రఘువంశసుధా
ధామక్షేమాభిరామధామునకు మహా

ద్దామమదద్విపదుత్పల
ధామనిధిస్ఫురితతీక్ష్ణశరధాముఁడనకుఁ.

*　　*　　*　　*

End :

సీ. కలిమిచే సగమైనఁ గాకున్న జగడంబు
వలవదు నీతోడ వద్దరాకు
నెలఁతరో పలుచనినీటఁ బుట్టినపోలికఁ
గనుపట్టె ననుచు బలుకఁగనేల
యంత కన్నను బల్చ నగుచోటఁ బుట్టిన
జాడ నీయందున్న సన్నగనుము
డెందంబు రాపొందఁ జెందు నందువు మది
నిర్మలమణిలీల నివ్వటిల్లు

గీ. నెచ్చుతగ్గన సర్వార్థ్య లెచ్చుతగు
గలిగియుండెద రల్పులు గాన రెపుడు
రిక్కలట్లను నాకు హృత్ప్రియులపెనుక
రంటి వట్టులైన విఘ్నంశలంటరటవె.

గీ. సామిఁజేపట్టి నంత నేసకియ నేను
నీవలెనె రొమ్ముపై కెక్కి నిల్చితటవె
కాని శేషునులను . . . . . .

(వి-వి.)—

అసమగ్రము. ఆశ్వాసాద్యంతపద్యములు వ్రాయఁబడియుండ లేదు. వ్రాఁత జిలుగుగా నున్నది. తప్పులంతగా లేవు. నడుమఁ గొన్ని పత్రములందుఁ గొంత గొంతభాగము భిన్నమై పోయినది. ఆ భాగములందు గ్రంథపాతములు గలవు.

వేంకటేశ్వరస్వామి చెంచుగన్నియను బెండ్లియాడుకథ యిందు వర్ణింపఁబడినది. ఎన్ని యాశ్వాసములుగా నీ గ్రంథము రచింపఁబడెనో యీ ప్రతినిబట్టి గుఱుతింపరాదు. గ్రంథకర్త చెళ్లపిళ్ల నరసకవి. కవినిగూర్చి విశేషములు, పై నుదాహరింప బడిన పద్యములందుఁ దెలియఁగలవు.

R No. 38.

Paper. 11¼ × 7⅜ inches. Foll 8. Lines, 35 in a page. Telugu. Good.
Presented by P. Laksmayya of Guntur in 1910-11.

సరసహృదయానురంజనము.

SARASAHRDAYĀNURAÑJANAMU.

This Prabandha seems to have been written in imitation of Vasucaritra and Manucaritra, and treats of a story which cannot be fully ascertained on account of the imperfect nature of the work. The author is Pāpayārādhya, a descendant of Vēmanārādhya. The work seems to be dedicated to Kuśa and Lava, the sons of Rāma. Begins in the course of the second Āśvāsa and breaks off in the third.

Beginning:

శా. కైదండంగొని యల్లనల్లన విరుల్ గాటంబుగా రాలిన
పుప్పొడిం దోటన్ నడిచల్వ గొజ్జంగులగుంపుల్ పెపరంబైనయ
కేదారంబులగొందిత్రోవనడుచుక్రొంగప్పుగా (ల్గ?)ప్పుచున్
బ్రోదుల్గట్టఁగ నందదుంగు (దునొగ్గు?)లిడుచు బూఁబోఁడి
[మెచ్చెల్లనన్.

Colophon:

. . . . . . చంద్రాత్మజా

క. రంభోరూమదన జయా
రంభావహ రాజనయవిరాజిత వాణీ
పుంభావ కీర్తిగుంభిత
కుంభీనసరాజధామ! కుశలవరామా!

* * * *

ఇది శ్రీమదుభయభాషారసజ్ఞ రసజ్ఞాగ్రగన్యత్యన్నాటకాలంకార గ్రంథాంధ్రప్రబంధబంధురకవితానిబంధన శ్రీమద్వేమనారాధ్యవంశ పయఃపారావారరాకాసుధాకర శ్రీ పాపయారాధ్యవిరచితంబగు సరసహృదయానురంజనంబను మహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

End:

గీ. అంతఁదహాతహాళో బోటు లలమికొనుచు
నూరడించుచుఁ గేల్దమ్మియూ . . . ని
నిద్దపుంజెక్కుటద్దముల్ నిమిరి చాల
బుజ్జగించియుఁ దమిమించి . , . . క.

చ. తమతమ నేర్పు లేర్పఱిచి తామర రేకున రక్తిగూర్చి ఘుం
ఘుమఘుమవాసనల్ గురియు గొజ్జఁగినీటఁ గురంగనాభిచా
కర్చముగ ఘటించి రంగుల నిగారముతోఁ గొనగోట. .

(వి-వి.)—

అసమగ్రము. ద్వితీయాశ్వాసముకొంతనుండి తృతీయాశ్వాసమునఁ గొంతవఱకుఁ గలదు వ్రాఁత ముద్దుగూర్చుచున్నది. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

మనువసుచరిత్రములను బోలిన కల్పనముగల యీ ప్రబంధము వేమనారాధ్యవంశ్యుఁడగు పావయారాధ్యునిచే రచింపఁబడినట్లు గద్యమువలనఁ దెలియుచున్నది. రామచంద్రాత్మజుఁడగు కుశలవరామయ్య యేతత్కృతిభర్తయని యాశ్వాసాంతపద్యములఁబట్టి యెఱుఁగనయ్యెడిని.

R. No. 39.

Palm-leaf $13\frac{3}{4} \times 1\frac{1}{2}$ inches. Foll. 75. Lines, 7 in a page. Telugu. Injured.

Presented by P. Lakṣmayyagāru of Guntur in 1910–11.

శ్రీపర్వతపురాణము.
ŚRĪPARVATAPURĀṆAMU.

This is a Telugu rendering in six Āśvāsas of the Sanskrit Śriśailakhaṇḍa which forms part of the Skāndapurāṇa: by Śēṣanārādhya. This work describes the sanctity of the Śrīśaila hill in the Kurnool district and of God Mallikārjuna in the shrine on the hill.

Complete.

Beginning :

మ. శ్రీమత్పర్వతరాజ్య(జ ?)రాజ్యపదపీసింహాసనస్థుం జగ
ద్గ్రామగ్రామణి మల్లికార్జును నపాంగవ్యాప్తలోకక్రియా
సామాన్యం దుహినాద్రిజాకుచతటీసంలిప్తపాటీర చం
ద్రామోదాంచితవామభాగు శివు నారాధింతు డెందంబునన్.

* * * *

క. . . . .
. . శ్రీ తోటవీరభద్రుఁ డలంతున్

శా. . . . . నాగులూరిపురవీరస్వామిఁ గీర్తించెదన్.

* * * * [మతో

శా. నావారుం గడుఁ జిన్నప్రాయమున "నోనామః" కులుం [బ్రే
"శివాయకారలు" జెప్పనంటఁ గొలెన్? నే సేవింతు నీయాన నా
భావంబందును నిన్నె యెన్నుదును విభ్రాజద్భవద్భక్తిస
ద్భావజ్ఞానసుధానుభావరతుఁగా భావింపు మల్లీశ్వరా !

* * * *

క. శివజన్ముఁడ శివగోత్రుఁడ
శివలింగధ్యానరతుఁడ శీలవ్రతుఁడన్
శివపూజావరతంత్రుఁడ
శివయోగసుధానుభవుఁడ శేషాహ్వయుఁడన్.

మ. ప్రణుతశ్రీగిరినాథలబ్ధకవితాప్రజ్ఞాకళాశ్లిష్టుఁడన్
గణభృద్గ్రంథమతప్రయోగవిలుఠద్గాఢార్థసంవేత్తఁ ద
త్ఫణిభాష్యాయతఫక్కికాద్భుతపదప్రౌఢి సమాఢౌకిత
ప్రణిపత్యస్ఫుటశబ్దశాస్త్రనివహప్రామాణ్యపారీణుఁడన్.

* * * *

క. భూమణిలీలల దేశవి
భాషలు తత్తత్ప్రదేశభాసురములగున్
భూషించు వస్త్రముట్లను (సు ?)
భాషితమై సంస్కృతంబు బహుదేశములన్.

చ. జనని సమస్తభాషలకు సంస్కృతభాష ధరాతలంబునన్
ఘనలలితార్థగౌరవవిశాసి తెనుం గభిరామ మంతకున్
గనుఁగొనఁ జాతబీజమునకం తెను గోమలపత్త్రపుష్ప శో
భనమృదుపల్లవాభినవపాలరసాలము సొంపునింపదే.

ఉ. జల్లియు నక్రమ బు నపశబ్దము వైరిపదంబు సంధులున్
బొల్లును ద్రాభ కంటకము పూరకముల్ విరసంబు జోలి గా
నల్లిక లల్లుకబ్బములు నాదరణీయమె వాక్యచాతురీ
సల్లలితార్థదృష్టిగల సత్కృతి సేన్యత పొందునైనడిన్.

శా. చేతశ్శుక్తికయందు నిల్చి కళలం జేకూటి శాస్త్రోదక
వ్రాతం బుట్టుమూర్తి మౌక్తికములై వర్ధిల్లుడున్ సత్ప్రభు
ఖ్యాతో పేతగుణ పయుక్తిసదలంకారాంగహారాళిగా
రీతిన్ సత్కవికావ్యనేర్పును బుధశ్రేణీగళాగ్రంబునన్.

వ. అని యాంధ్రభాషానుబంధంబుగా నా యొనర్పంబూనిన పర్వతపురాణకథాధీశుండగు శ్రీమల్లేశు నభివర్ణించెద.

End:

స్ర. జంభద్విట్కుంభజాంభోజజముఖదివిజస్వాంతనాళీకసద్మా
శుంభత్కుంభీనసేంద్రస్ఫుటకటకరటచ్ఛోభమానాంఘ్రిపద్మా
గంభీరాంభోధికన్యాఘనకుచయుగళీకాంతిమద్బాణదేశా
స్తంభావష్టంభమోహాతరవిబుధమనస్తారకశ్రీగిరీశా !!

Colophon:

ఇది శ్రీమల్లికార్జునకృపాలబ్ధమేదురాష్ట్రభాషావిశిష్టశివయోగవర్య శేషనాథార్యప్రణీతంబైన శ్రీపర్వతపురాణంబాద్యంతమును షష్ఠాశ్వాసము.

ప్రతివిలేఖకుఁడు గ్రంథాంతమం దిట్లు వ్రాసికొనెను:—

" పార్థివనామ సంవత్సర అధిక శ్రావణ శు ౩ ఆదివారము వఱకు యేలూరి పెదఅమరప్ప కుమారుఁడు వీరేశలింగముకు చదువుకునేటందుకు తాడేపల్లి బుచ్చన్న కుమారుడు పర్వతాలు ప్రతిలో ఉన్న క్రమాన వ్రాసియిచ్చిన శ్రీశైలఖండము సంపూర్ణము.

(వి-వి.) —

సమగ్రము. వ్రాంత చక్కగా నున్నది. తప్పులు లేకపో లేదు. శైథిల్యము కలదు. గ్రంథపాతములు కొన్ని మొదటి పత్రములఁ గలవు.

సంస్కృతము స్కాందపురాణమందలి శ్రీశైలఖండమునకు నిది తెలిఁగింపు. ఇందు కర్నూలు మండలమునఁగల శ్రీగిరియొక్కయు నందు వెలసిన మల్లికార్జున దేవునియొక్కయు మాహాత్మ్యము వర్ణింపఁబడినది గ్రంథకర్త శేషనారాధ్యుఁడు. ఇయ్యది యాఱాశ్వాసముల ప్రబంధముగా రచింపఁబడెను.

R. No. 40.

Palm-leaf. 16¾ × 1⅜ inches. Foll. 52. Lines, 6 in a page. Telugu. Very much injured.

Presented by B. Laksmikāntamgāru of Guntur in 1910-11.

శ్రీరంగమాహాత్మ్యము.

ŚRĪRAṄGAMĀHĀTMYAMU.

This is the Telugu version of the Sanskrit work of this name forming part of the Brahmāṇḍapurāna. It describes the religious importance of the shrine of Śrīrangam in the Trichinopoly district. This MS. contains two Āśvāsas, it is not known how many more there are in it. The author is Bhāgavatula Rāmaya, son of Buccanārya of Śāṇdilyagōtra. The work is dedicated to Nallapāti Ramanapradhāna.

Beginning:

చ. జనలోకాధిప! మమ్ముఁ గాంచి యట యుష్మద్వంశకూటస్థుఁడై
న నళిన్యాప్తుఁడు మానులార! వినుఁడీ నాళీకగర్భాలయం
బున కేనొక్కదినంబునం దఱిఁగి సంపూర్ణేందుబింబోపమా
నను శ్రీరంగనిఁ బూజచేసి పరమానందంబు సంధిల్లఁగన్.

* * * *

. . . . . . శాశ్వతైశ్వర్య సంపూర్ణగేహుండును,
గౌతమగోత్రపవిత్రుండును నత్యంతపుణ్యచారిత్రుండును, శ్రీ నల్ల

పాటి వంశవయఃపారావారరాకాచంద్రుండును, నగు రమణప్ర
ధాను . . . . మంతమంత్రి ప్రధాన హితపు
రోహితవిద్వత్కవివ్రాతబంధుభృత్యపరివారపరివృతుండై సభాభవ
నంబునందు సముచితాసనంబునం గూర్చుండి సాహిత్యగోష్ఠీగరిష్ఠుం
డగుచు . . . . కటాక్షవీక్షణంబునన న్ని
రీక్షించి యిట్లనియె.

చ. అవనిఁ దనర్చు సంతతులయందు బుధుల్ కృతి నెక్కుడండ్రు రం
గవిభుచరిత్ర మీవు కృతిగా నిడి న న్నలరింపుమయ్య భా
గవత . . . . బుచ్చనాహ్వయా
ర్యవరతనూభవాగ్రభవ రామకవీ పరిభూతకాకవీ!

End :

క. అన విని కలహాశనముని
మనమున రాగిల్లి చంద్రమఃఖండధరుఁ
గని తదనంతరచరితము
●నిపింపవె వీను లలర వినియెద . . .

క. ●ష్టజనప్రతిపాలన
దుష్టవిరోధిప్రభాగ్నితోయద కవిరా
డిష్టద కీర్తిస్థగితది
గష్టక సంస్పష్టవాగ్విహార సుధీరా!

తూణకము. నిత్యసత్యభాషసన్మనీషి శేఖరాన్నయా
మాత్య . . . . కీర్తిమౌక్తిక ప్రభాకరా
పత్యకల్పదాతృతాఢ్యభవ్యరూపధిక్కృతా
దిత్యరాట్సుతాంగజాత ధీరతాజితాచలా!

Colophon :

ఇది శ్రీమద్రామచంద్ర వరప్రసాదలబ్ధకవితావిచిత్ర శాండిల్య
గోత్రపవిత్ర శ్రీమద్భాగవతుల సుధాసాగర కుముదమిత్ర బుచ్చనా

ర్యపుత్ర గురుజనవిధేయ రామయనామధేయ విరచితంబైన శ్రీరంగమాహాత్మ్యంబను మహాప్రబంధంబు ద్వితీయాశ్వాసము.

(వి-వి.)—

అసమగ్రము. ఆద్యంతములు లేవు. పత్రములపై సంఖ్య లేదు. అన్నియు మిక్కిలి తారుమారయినవి. రెం డాశ్వాసములగద్యములు కానవచ్చుచున్నవి.

బ్రహ్మాండపురాణమందలి శ్రీరంగమాహాత్మ్యమను సంస్కృత గ్రంథమున కిది తెలుఁగుసేఁత నల్లపాటి రమణప్రధానునకుఁ గృతిగా భాగవతుల రామకవిచే రచింపఁబడినది. గ్రంథ మెన్ని యాశ్వాసములుగలదో యీ ప్రతినిబట్టి గుర్తింపరాదు.

R. No. 41.

Paper. 13¾ × 8½ inches Foll. 202. Lines, 20 in a page Telugu Good.

Restored from a MS. of the Library in 1910—11.

(*a*) అచలాత్మజాపరిణయము.

ACALĀTMAJĀPARINAYAMU

Foll. 1*a*—31*a*.

This is a Prabandha describing the marriage of Sītā with Rāma; and by means of a pun on the words carried throughout the poem, it describes also the marriage of Pārvatī with Śiva. This MS contains only three Āśvāsas. By Vēnkatācārya, son of Annayācārya, grandson of Tirumala Bukkapatnam Śrīnivāsa Tātācārya, and nephew and disciple of Śrīnivāsācārya.

Beginning:

చ. అట చని కాంచె నంబగసదంబుధిశిఁ బరజాలబింబదు
త్కటనవరత్నగోపురముఖప్రతిలంభకచర్మకుంభికా
పటలవిలోకనాకలితభర్మ సరోజకులభ్రమభ్రమ
త్కుటిలసరిభ్రమభ్రమరకూటము నిందిరదివ్యవాటముఁ.

End:

శా. శుంభత్ప్రక్రియఁ బద్మబాంధవమహాచూడామణీ మోహనో
త్తుంభద్రోషయుతప్రదోషమిషనక్తంచారిసంచూర్ణనా
రంభభ్రశ్యదహర్మ్యపాలతనునిర్యద్రక్తశైవాలినీ
సంభారంబన సంజకెంజిగి వికాసం బొప్పెఁ బ్రత్యగ్దిశన్.

క. శరణాగతజనభరణా
భరణాయితలసదపాంగవలితంకరణా
కరణాతిగ (సంచరణా?)
చరణాంభఃకలితగర్భజడిమవిశరణా.

Colophon:

ఇది సర్వతంత్రస్వతంత్ర సకలభాషావిశేషకవితాధురంధర ప్రతిదినప్రబంధపరమేశ్వర, శ్లేషయమకచక్రవర్తిబిరుదాంక, తిరుమల బుక్కపట్టణ శ్రీనివాస తాతాచార్య తనయ శ్రీమదణ్ణయాచార్య దీక్షితసుత పితృవ్య శ్రీనివాసాచార్య కృపాకటాక్షలబ్ధ సకల పాండిత్య, తర్కాలంకార వాగీశ్వర బిరుదాంక వేంకటాచార్య ప్రణీతంబైన యచలాత్మజాపరిణయంబను శ్లేషప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

(వి-వి.) —

అసమగ్రము. మూఁడాశ్వాసములు మాత్రమే కలవు. వ్రాఁత బాగున్నది. తప్పులు మెండు. ఈ పుస్తకశాలలోనిదే యగు శిథిలతాళపత్త్రప్రతినిబట్టి వ్రాయఁబడినది. అందలి గ్రంథపాతము లిందును గలవు.

ఇది ద్వ్యర్థికావ్యము. సీతా పార్వతుల పరిణయవృత్తాంతము లిందు శ్లేషతో నేకముఖమున వర్ణింపఁబడినవి. గ్రంథకర్తయగు వేంకటాచార్యుఁడు, తర్కాలంకారవాగీశ్వరబిరుదాంకుఁడు. ఈతఁడు శ్లేషయమకచక్రవర్తి తిరుమలబుక్కపట్టణ శ్రీనివాసతాతాచార్యపౌత్త్రుఁడును, అణ్ణయాచార్యదీక్షితపుత్త్రుఁడును

త్తు గ్రిందును, శ్రీనివాసాచార్యుఁ డనుపితృవ్యునియొద్ద సకలపాండిత్యము నలవఱచుకొన్నవాఁడును.

(*b*) సేతుఖండము.

SĒTUKHAṆDAMU.

Foll. 33*a*—62*a*.

This is a Telugu version of the Sanskrit Sētukhaṇḍa of the Skāndapurāṇa. It treats of the sacredness of the temples and waters of Rāmēśvaram. The work here breaks off in the first Āśvāsa. The author of the work is Pāpanāmātya. He is said to have composed this work at the instigation of God Gōpālasvāmi of Śākanagara (Kōrapādu?), whose shrine was repaired and then consecrated by means of a purificatory ceremony at the instance of the author.

Beginning:

క. శ్రీవాగాగార్యరమణుల
శ్రీవాగాగార్యరమణులఁ జేతఃప్రీతిం
శ్రీవాంఛార్యత్వంబులు
మానసతుల నిల్పుకొఱకు మతి వినుతింతుం.

సీ. మూర్తియై చెలువందె ముఖ్యపేశలశబ్ద
శాసనుండగు నన్నసత్కవీంద్రు-
డనువుగా వెలసిల్లె నఃసోమయాజియుఁ
బటుతరావయవాళి భాస్కరుండు
వాసఁగఁ గట్టినయట్టి పుట్టంబు పోతన
పింగళిసూరప గంగుఫ్రాఁత
అలసాని పెద్దన విలసదాత్మస్థితి
శృంగారములప్రోవు వెంగళప్ప
గీ. జగతిఁ గవితామతల్లికిఁ (జాగ్రవద ?)
కనుచు గొనియాడు నట్టియాయాంధ్రకవుల
నభినుతించెదఁ దత్ప్రసాదాతిశయము
తోడుగావుత మత్కవితోక్తి కనుచు.

వ. మద్వంశావతారం బభివర్ణించెద.

* * * *

ఉ. హారితసగోత్రజాతుఁడయి యంచితదానవినోదశీలియై
కరిమను వర్తులాపలనగర్యధినాథుఁడనంగ శాయి మం
త్రి రసికుఁ డంచనం జెలఁగె దీపితరాజసభాప్రసిద్ధుఁడై
చిరతరకీర్తిశాలియయి చింతితయాచకకామితార్థియై.

* * * *

వ. ఆమంత్రివరుండు,

గీ. లక్ష్మమాంబయందు లక్షణయుక్తునిఁ
బుత్త్రుఁ గాంచెఁ జారుపుణ్యఘనుని
శాయిమంత్రివరుఁడు శాశ్వతవృద్ధిగా
వంశవల్లభుండు వాగ్వరుండు.

గీ. రామచంద్రుఁ డనెడి రాజితనామము
గల్గి తనయుఁ డొప్పె గౌరవమున
సకలసూరివర్గసంరక్షకుండయి
భాగ్యమహిమఁ గాంచెఁ బ్రభుత నెలమి.

శా. దమ్మాయమ్మను బెండ్లియాడె నెలమిన్ ధర్మాత్ముఁడై రాజరా
రమ్మాయంచన రామచంద్రుఁడు భువిన్ రాజిల్లి విఖ్యాతిచే
దమ్మాయమ్మయెడం గుమారుఁగనె సద్ధర్మున్ దయాశీలునిన్
నెమ్మిన్ యాచకకోటికిచ్చుఘనునిన్ నిర్వైరతామానసున్.

క. వేంకటకృష్ణుం డనియెడు
పంకజశరజనకపాద భక్తుఁడు పుట్టెన్
సంకటము లెల్లమాన్పుచు
నంకుశమై వైరిమంత్రు లనుగజములకున్.

* * * *

వ. అప్పురుషుండు,

సీ. సాధ్విలక్ష్మమయందున సమ్మదమునఁ
బుత్త్రినను(గాంచె మంత్రిరాట్పూజితుఁడన
పేరుపాపయయని పిల్వఁ బ్రీతినన్ను
విదితమై సర్వజను లట్ల పిలుతు రవని.

వ. మజ్జననిసద్గుణం బభివర్ణించెద,

క. ఆసతిపుట్టినయింటను
వాసోధనధాన్యధేనువర్గము లెల్లన్
భూసురుల కొసఁగి దానా
భ్యాసకుశలయ(మ?)య్యె హస్త పద్మము మెఱయన్.

వ. వెండియు నుతించెద,

శా. ఆసాధ్వీమణిలచ్చమాంబవను పేట్యావాసగౌరిప్రసా
దాసంపాదితభోగభాగ్యయగుచున్ దానంబు లుర్వీసుర
స్త్రీసంఘంబులకిచ్చు నెచ్చుపడ నాశ్రీలక్ష్మినా విశ్రుతిన్
వాసఃకాంచనధేనుధాన్యసమితిన్ వంచింప కెల్లప్పుడున్

వ. నేను మజ్జననీజనకలాలన ప్రవర్ధమానుండనై కాంతావా
గిందిరావామకన్యను బాణిగ్రహణంబు చేసి సంతతివడసి వ్యవహార
దశను శాకనగరంబునకు నధికారంబు సేయుచుండితి. . . .

. . . .

ఇట్టి ప్రాశస్తిగల శాకనగరంబు నధికారంబు సేయుచుండి, తన్న
గరంబున గోపాలస్థలంబుండి శిథిలంబైయున్నఁ బునరాలయంబుఁ
గల్పించి సాధారణనామ సంవత్సర జ్యేష్ఠశుద్ధపూర్ణిమా పర్వం
బున శ్రీగోపాలస్వామి సంప్రోక్షణంబు గావించి, ద్విజ సంతర్పణం
బాచరించి (తీర్థవారి నాటిరాత్రియం ?) దుత్సవంబు చేసినఁ దద్రాత్రి
సుఖసుప్తుండనగు నాస్వప్నంబున శ్రీగోపాలస్వామి సాక్షాత్కా
రంబుగా దర్శనంబుఁ బ్రసాదించె.

End:

శౌనకాదిమునులార ! సర్వతీర్థంబున (కు?) భేతాళవరదాఖ్యం
బు వచ్చినచొప్పు నెఱింగించితి యీయధ్యాయంబెవ్వరేని పఠించిన వినిన
సర్వపాపవిముక్తు లగుదురు.

ఓమిత్యాది మహాపురాణే స్కాందే సేతుఖండే భేతాళ వరద సిద్ధప్రశ్న సామగ్రం సుదర్శన సుకర్ణశాపమోక్షణం నామ నవమోధ్యాయః.

(వి-వి.) —

అసమగ్రము మొదటి యాశ్వాసమే తుదముట్ట లేదు. ఇది యీ పుస్తకశాలలోనే యున్న వ్రాఁత తాళపత్ర పుస్తకమునందలి కొన్ని మొదటి పత్రములకుఁ బ్రతిక, అది సమగ్రముగనే కలదు. ఇందలి వ్రాఁత బాగుండ లేదు. తప్పులు మెండుగాఁ బడినవి. గ్రంథపాతములు లేవు.

ఇది స్కాందపురాణమందలి సేతుఖండమునకుఁ బాపనామాత్యునిచేఁ జేయఁబడిన తెలుఁగు సేఁత. ఈ పాపనామాత్యుఁడు శాకనగరమున నుద్యోగియఁట! మఱియు నా శాకనగరమున శిథిలమగు గోపాలస్వామి యాలయము నీతఁడు పునరుద్ధరణము చేసి సాధారణనామ సంవత్సర జ్యేష్ఠశుద్ధ పూర్ణిమనాఁడు సంప్రోక్షణము చేసెనఁట! నాఁటిరాత్రి స్వప్నమున నాదేవునిచే నాజ్ఞాపింపఁబడి యీ గ్రంథమును రచించెనఁట! ఆ శాకనగరమేదో విచారింపవలసియున్నది. ఈ గ్రంథ మా గోపాలస్వామికే సమర్పింపఁబడెను. గ్రంథకర్తనుగూర్చి విశేషములు పై నుదాహరింపఁబడిన పద్యములఁ బట్టి తెలిసికొననగును.

(c) చంద్రికాపరిణయవ్యాఖ్య.

CANDRIKĀPARIṆAYAVYĀKHYA.

Foll. 64a-174a.

Restored in 1908-09 from a MS. of the Library.

(d) మధురవాణీవిలాసము.

MADHURAVĀṆĪVILĀSAMU.

Foll. 175a-202b.

This is a poem on the story of the marriage of Madhuravāni, daughter of Vikrama Śāli of Vardhamānapura and king of Pāñcāla

with **Kārtavīryārjuna**, one of the six great emperors of olden times. The au-thor of the work is Cintalapalli Vīrarāghava, son of Vēṅkatārya and grandson of Vīrarāghava of Vāsisthagōtra and Āśvalāyana Sūtra. The author belongs to a family of pandits. The extracts and the Telugu description given below contain further information about the author and his family. This MS. contains only the first Āśvāsa

Beginning.

ఉ. శ్రీకళ్యాణిసురత్నభూమలుతనుం జేర్పం దదాకారితా
నేక శ్రీలవరించు భ్రాంతికయులన్నిగౌరుభావంబు ? దా
నాకాంక్షించినిరంతరాయముగఁదత్ప్రాగ్జేశవక్షస్థలిఁ
జేకోనానలమేల్గోరఁ గొలిచెదఁ శ్రీవేంకటాద్రిప్రభుఁ.

* * * *

శా. సాహిత్యంబుఁగవిత్వముఁ వివిధశాస్త్రప్రజ్ఞసత్కర్త, తా
సా (సౌ?) హిత్యంబును, దత్త్వబోధమును బ్రసంధాత్మక [జ్యౌతిషం
బూహాచాతురి దేవభక్తియును, నీకొప్పుఁ స్వభావంబులై
యాహా ! చింతలపల్లిరాఘవకవీ ! యాధ్యుండ వీ వన్నిటఁ.

మ. అవధానంబు లనేకముల్ నెఱపి రాజాస్థానముల్ చేరి వా
దవిధిఁ ధీరుఁడవై చతుర్విధకవిత్వప్రౌఢిమల్ చూపి భూ
ధవదత్తద్విప ఘోటకాదిబహుసత్కారంబు కైకొన్న మి
న్నవునీకబ్రమె వేంకటేశ్వరుఁడుస్వప్నంబు బ్రసాదించుటల్.

వ. . . . . అని . . . . . మదీయవంశానుచరితం బభి
వర్ణింపఁ దలంచి యిట్లనిరి.

గీ. ఆవసిష్ఠుకులము నభివృద్ధిశక్తి ప
రాశరాదిమునిపరంపరాప్తిఁ
జెంది (జేసి ?) విస్తరిల్లెఁ జింతలపల్లివా
రనఁ బ్రసిద్ధమై తదన్వయంబు.

వ. అందు సత్పవిత్రచరిత్రప్రభావభాసమానుండు,

గీ. ఎల్లకవి యనంగ నుల్లసిల్లుఁ బ్రపంచ
మెల్లఁ దెలియఁ దనకె యెల్లయాఖ్య
కలితమహిమ రాజాఁగని మెప్పఁగనె నగ్ర
హారనిత్యవర్తనాదిధనము.

సీ. పథన్యహారితత్త్వబోధాప్తి కలపుష్ప
గిరిదుర్గతోడైన వరముసాక్షి
పవాగ్మిసుకుమారతావృత్తికిని బినా
కిని చెంత సేవింపుచునికి సాక్షి
పమాన్యనైశ్వర్యసామాన్యతకు రాజ
కృతిశిరోభూషణ కృతి(యు?) సాక్షి
పగ్రంథకారువంశాగ్రియతకు ఘన
ప్రభుమానితంబైన బ్రతుకు సాక్షి

గీ. అట్టిఘనుఁ డేకులంబునఁ బుట్టి (ట్టు?) వారి
కలిమి కవితయకా నగ మడిగికొనియె
నట్టిచింతలపల్లివంశాగ్రయాయి
పల్లకిపదస్థుఁడై మించు నెల్లసుకవి.

క. ఆయెల్లకృతికి వాగ్వని
తాయత్నవిభూషణాయితాతిమధురిమ
స్వేయల్లాలితకవితా
స్వాయత్తులుగల్గి రిరువు రాత్మజు లెలమిన్.

క. ఆయగ్రజుండు జోగయ
వైయాకరణులకు నవ్యవరరుచియనఁబోల్
నైయాయికులకు గౌతముఁ
డైయలరున్ వేంకటార్యుఁ డతని యనుజుఁడై.

క. ఆజోగగ్రామణికిఁ ద
నూజాగ్రణి కొండయజ్వ నుతికెక్కెను వి
భ్రాజిసకలాగమోన్నతుఁ
డీజగతిన్ బరవసంబు లితనివె యనఁగన్.

గీ. అతనివలననుదయమై యొప్పువేంకట
జోగినాఁగఁ దత్త్వయోగనిష్ఠుఁ
డాతఁ డాగమముల నావ్యాసుఁ డనఁ బొల్చి
యువిద నెల్లమాంబ నుద్వహించె.

క. అతఁడల్లమాంబవల్లను

. . . మూర్తిఁగనియె సురుచిరకరుణన్.

* * * *

క. ఆమూర్తిజ్యౌతిషికుఁడు
రామాంబికయందు వీరరాఘవు గోపా
లామితమతిఁ గనెనర్ణవుఁ
డోమికశశికౌస్తుభముల నొదవించుగతిన్.

వ. అందగ్రజుండగు మహానుభావచరిత్రుండు,

సీ. ఎవఁడు వేదపరీక్ష లిచ్చి మట్లయనంత
రాజు చేఁ గొనియెఁ జక్రములువేయు
? నెవనికవిత్వంబు వివరించి పూలరం
గపతిరా(జని ?) చ్చెఁ గ్రామపతిగాఁగ
నెవ్వాఁడు రాణువనేలి కైకొనె రాజు
వారి చెంగట దళవాయితనము
నెవ్వాఁడు బహుకాల మేలె నెన్నేని గ్రా
మంబులు రాణువసంబడముగ

గీ. నట్టిసకలగుణోదీర్ణుఁ డభినుతింపఁ
దగఁడె వీర్యాటవీనాథతతకటాక్ష
లబ్ధనైజప్రభావైకలాఘవుండు
రాఘవవిధేయుఁడగు వీరరాఘవుండు.

క. అతఁడు పరిణయమయ్యెన్
నాతిన్ మొద లచ్చమాంబ, నరసాంబ నటన్

శ్రీతరుణిన్ - భూతరుణిన్
చేతోజగురుండు శౌరి చేకొనుమాడ్కిన్

* * * *

క. అన్నగసమాంబయందుఁ బ్ర
సన్నత సుతు లార్వు రొకర్-సత్పుత్రి) నతం
దున్నతిఁ గనె . . .

సీ. సకలేతిహాసవిశాలుఁడు గోపాలుఁ
డధ్యాత్మధీరంహుఁ డచ్యుతాహ్వుఁ
డతులితనైగమస్థితి మిన్నరామన్న
వృతసాహితీభద్రి వేంకటాద్రి
అవధానధూర్వహుం డయ్యపకొండయ్య
యతిసుశీలవిడంబ యకర్మాంబ
ఆగమానుష్ఠాన మందు యోగానందు
లందఱు సంప్రదాయముగఁ గవులు

* * * *

వ. అందగ్రజుండుసమస్తగుణాలంకారుఁ డతండు,

మ. విలసత్పాండితిఁ గల్పనాగతి జగద్విఖ్యాతుఁడై జాములో
పల నార్యాశతకంబు వజ్రగిరి గోపాలాంతంబూహచే
నెలమిం (సిలలిన్?)దివ్యసుమాంబరాభరణముల్ శ్రీమించఁ [జేకొన్నయో
గ్యులమేటిన్ గవిరాజు నెన్నఁదరమే గోపాలవిద్వన్మణిన్.

మ. రహినాధీరుఁడు వేంగళాంబికను నారాయణ్యుపాఖ్యను
ద్వాహమై రెండవపత్నియందుఁ గనియెం దా శేషశాయిన్ [మహా
మహుఁఛాయాపతిముఖ్యునందు నిజనామప్రీత శేషాంబను
ద్వాహమై యగ్రజుఁ డొప్పెనయ్యనుజుఁ డుద్యద్వ (ద్వై?) [ద్యవిద్యాధ్యుఁడై.

చ. మృదుసంగీతకవిత్వ తత్త్వముల కల్మి న్మేటిమై రాఘవా
భ్యుదయంబన్ కృతి శౌరి కర్పితముగా నూహించి (?) రా
భ్య(ఖ్య?)దయాలబ్ధదుకూలహేమమణిభూషావస్తువాహాది సం
పదలక్ష్మీపతియయ్యె నెన్నఁడరమే ప్రౌఢోక్తి ఛాయాపతిన్.

వ. అందు ద్వితీయగర్భావిర్భవుండైన యచ్యుతాహ్వయుండు,

క. ఆగోపాలుని యనుజుఁడు
ధీ గోపాలుఁడు వినీతి ధిజ్ఞుఁడు మిగులన్
రాగ మనుకూలమైతగ
రాగమను వివాహమయ్యె రసికులు మెచ్చన్.

శా. బ్రాహ్మణ్యోక్తసమస్తవైదికవిధిప్రావీణ్యుఁడై నిత్యమున్
బ్రహ్మజ్ఞానముఁ జెంది యాగమగి(శి?)రఃపద్యోక్తసాత్త్వాదహం
బ్రహ్మాత్మ్యాదికవాక్యబోధనకళాపారీణుఁడై యంతటన్
బ్రహ్మాత్మాశ్రమ నిష్ఠ నచ్యుతుఁడు సద్బ్రహ్మైక్యతన్ వర్తిలెన్.

వ. తత్తృతీయగర్భసంభవుండు,

క. రామన్న సత్య కీర్తులు
రామన్న వివేకశాలి రాజిల్లును మే
ల్రా మన్ననఁ గనితనసరి
రా మన్న బుధాళిఁ బ్రోచి రసికోత్తముఁడై.

వ. తచ్చతుర్థపంచమసంభూతులగు నయ్యప్ప, కొండయ్య ప్రవీ
ణులు ప్రతాప విద్యానిధులై విలసిల్లిరి.

మ. చతురుండై యవధానముల్ సలిపి దేశీయాలు మెచ్చన్ మహా
న్నతుఁ డయ్యప్ప కవీశ్వరుండు గిరియన్నారీవతంసంబునన్
దతివిద్యానిధి సాహితీనిపుణు రాజాస్థానసంపూజ్యు నం
చితవాగ్ధాటిఁ బ్రబంధకర్తఁ గవిసంజీవాఖ్యుఁ బుత్త్రుం గనెన్.

శా. శ్రీఖ్యాతుల్ కన బోలు మేలుకవిసంజీవుండు చంద్రాంగదో
పాఖ్యాన ప్రముఖ ప్రబంధములు భూపాలాంకితంబుల్ జగ

ద్విఖ్యాతంబుగఁ జేసి చెందె శిబికాదిత్య (వ్యాం?)గద్రైకావళీ
ముఖ్యాలంకరణాదులెన్నఁ బరమై ! భూమిన్ దదీయప్రభల్.

వ. అందఱికవరజనుండయ్యు వరజనుండగు యోగానంద
ఘనుండు.

సీ.

నిశ్చయార్థదమంత్ర పునశ్చరణలు
చేసి నిగమాగమప్రౌఢి వాసికెక్కి
స్మృతిపురాణేతిహాసవిజ్ఞత ప్రసిద్ధిఁ
బొంది వెలసె యోగానందబుధవరుండు.

శా. యోగానందుఁడు వెంగళాంబ మితసాధూక్తి న్వివాహించి త
ద్యోగాప్తింగనెఁ జెన్నయార్యునరసింహున్ రాఘవాఖ్యు న్మహా
భాగు న్విశ్వపతిం దనూజులఁ గళాభావజ్ఞులన్సంహితా
యాగప్రాజ్ఞుల నౌచితీజ్ఞులఁ గవిత్వాభిజ్ఞుల న్నల్వురన్.

వ ఇట్లుత్తరోత్తరాభివర్ధితంబైన తదర్భ(క)షట్కంబునకుమధ్య
క(గ?)తంబై ఋషిసప్తకంబునందుఁ గౌశికులీల .... తురీయ
గర్భప్రాదుర్భవుండై భద్రవిద్వన్ముద్రనిద్రసురాద్రియగు వేంకటా
ద్రి మహాభాగధేయుండు.

సీ.

దగుననఁగ సర్వతంత్ర స్వతంత్రుఁ డగుచు
వెలసె సత్యప్రవర్తనుల్ వినుతిసేయ
సకల భూపాల సంస్థాన శంసనీయుఁ
డమితరుచిరవి శ్రీవేంకటాద్రిసుకవి.

. . . . కాశ్యపగోత్రోద్భవులై . . . .

క. చిరివెళ్లివంశ్యులనఁ బొ
ల్చిరివేల్లితదోము(?) వెల్లసింహప్రముఖుల్

మఱి వెల్లివిరిసి శేషా
ధ్వరియెల్లయసంగమకును దనయుండగుచున్.

ఉ. ఆచిరివెల్లి శేషవిబుధా(గ్ర)ణికిం దగుశాయమాంబకున్
ధీచణులైన వేంకటపతి ప్రభుఁడెల్లయ దూరయాఖ్యులై
తోఁచిరి నల్వురాత్మజులు తోఁచిరి ముగ్వురు కూఁతులందు స్వ
ర్ణైచికి చర్య లక్ష్మమ ఘనంబుగలక్ష్మినె పోలె నెన్నికన్.

* * * *

క. ఆ లక్ష్మమాంబయందు ద
యాలక్ష్మిప్రియుఁడు వేంకటార్యుఁడు గనియెన్
బాలామణి నరసమను గు
ణాలంబను వీరరాఘవాఖ్యుని నిన్నుఁ గా.

సీ. జాములో శతకంబు సంధించి కంకణా
దులుగొంటి వలరాయదుర్గమునను
బహుళావధానముల్ పఱపి నాలుగునగల్
తేజి నందితి మల్ల ధీరువల్ల
వాగ్ధాటి సంప్రీతదిగ్ధరాధిపదత్త
వస్తువాహనముల వార్తగంటి
(కూపవాపీతటాకో?) పవను ల్చేసి
స్థిరకీర్తిఁజెందితి పురుతరముగ

గీ. సకలభూపాల సంస్థాన శంసనీయ
నిజచతుర్విధకవితాభివేయపాండి
తీసమాఘాకనాపూర్ణ దిక్ప్రదేశ
వీరరాఘవ! నీసరివిప్రు లేరి.

* * * *

శా. శాండిల్యోజ్జ్వలగోత్రజుండు మిగులన్ శాంతుండు సంగాపురీ
కొండుశ్రౌతులు పుత్రికాష్టకమునాకొన్నిన్ను మం(తు?)గాం

[చిమే

ల్నిండన్ రామపయందువారియెడనెం తేఁదల్లికిం బ్రేమయం
దుండుద్దానిసరస్వతీసతినినిందుద్వాహమై కూర్మిమై (?)

చ. పటుతరభక్తి శేషగిరిభర్తవరంబు ప్రతిజ్ఞఁ జెంది వేం
కటరమణాదిపుత్రులను గాంచితి వేంకటశౌరిపట్టివై
స్ఫుటమతి వేంకటప్రభునిఁ బుత్రునిగాఁ గయికొన్ననీయశః
పటిమ శివుం డెఱుంగఁదగు బ్రహ్మవుగావె సరస్వతీపతీ.

చ. మునుపొకదర్శనంబునసమ చి(మూర్జి?)త సంతతినిచ్చెనట్టివా
చనువున నీసుదర్శనము సంతతినియ్యనె కాదయమ్మహా
ఘనుఁడు ప్రసన్నుఁడయ్యె నటుగావున సంశయమేల నీమనం
బనువుగఁ జేసి చేయుమొకయత్రిమప్రతిభప్రబంధమున్.

* * * *

ఆ. తన సుదర్శనమునఁ దత్కథానాయకుం
డౌనరుననుచు శౌరియనుట నిక్క
మాసుదర్శనాంశుఁడగు నర్జునాహ్వుఁ బ్రి
శంసచేయు మదియె సముచితంబు.

సీ.

పఘనునిసంస్మరణమయ్యె మోఘచర్య
కా ర్తవీర్యార్జునుని చక్రవర్తివర్య
చరితకృతిసేయు మది నీవుచదువువారి
కెల్లనభిమతసిద్ధిగా యొసఁగఁ గలదు.

* *

వ. అనియిట్లు తెలిపిననేను
మానసుండనై.

క. శ్రీమదలమేలుమంగా
భామాకుచకలశలిఖితభాస్వత్కస్తూ
రీమకరీరేఖామిళి
తామలవక్షునకు వేంకటాధ్యక్షునకున్

End:

సింధురనాయక! జీవనదాయక! శ్రీకరసాయక! శేషకుభృ
త్కంధరచారణ! కంధివిహారణ! కంసవిదారణ! క్రమనిశా
బంధువిరోచన బంధురలోచన! బాధవిమోచన! భవ్యదయా
గంధిలవీక్షణ! గర్వితశిక్షణ! కల్మషమోక్షణకారి హరీ.

Colophon:

ఇది శ్రీమద్వేంకటేశ్వర వరప్రసాదపాత్రచరిత్రాశ్వలాయన సూత్రపవిత్రవీరరాఘవ పౌత్త్ర, వేంకటార్యపుత్త్ర చిత్రవిచిత్ర కవితాభినీతనానావి(ధావ)ధానలాఘవ శ్రీచింతలపల్లి వీరరాఘవ కవిప్రణీతంబైన మధురవాణీ విలాసంబను మహాప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

(వి. వి.)—

అసమగ్రము ప్రథమాశ్వాసము మాత్రమే కలదు. ఏతత్పుస్తకశాలలోనే యయిదాశ్వాసము (అసమగ్రము)ల గ్రంథభాగము గల శిథిలతాళపత్త్రసంపుటము కలదు. వానిని జూచియే యిది వ్రాయఁబడినది. దీని వ్రాఁత బాగున్నదికాని తప్పులెక్కువ; అందలి గ్రంథపాతాకు లిందును జేరినవి.

పాంచాలదేశాధీశ్వరుఁడును, వర్ధమానపురవాస్తవ్యుఁడును, నగు విక్ర(మ?) శాలికిఁ గూఁతురయిన మధురవాణిని ఆఱవచక్రవర్తియగు కార్తవీర్యార్జునుఁడు వివాహామాడు కథను ప్రబంధముగా వసిష్ఠగోత్రుఁడగు చింతలపల్లి వీరరాఘవ కవి రచించెను. వేంకటేశ్వరాంకితము. ఆశ్వాసము లెన్నో తెలియదు. గ్రంథకర్తవంశము పండితవంశము. ఈతనివంశమునపూర్వులనేకులు గ్రంథకర్తలై మట్లయనంతభూపాలాదులచే సత్కరింపఁబడినట్లు పేర్కొనఁబడిరి. కాని యిందుఁగొందఱ గ్రంథములు మాత్రమే పేర్కొన బడినవి.

	కవినామము.	కావ్యనామము.
1	గోపాలకవి	ఆర్యాశతకము.
2.	ఛాయాపతి	రాఘవాభ్యుదయము.
3.	సంజీవికవి	చంద్రాంగదోపాఖ్యానము.

ఈ వీరరాఘువకవి, రాయమన్గమున జాములో శతకముఁ గూర్చి కంకణాదులఁగొనెనఁట ! అనేకావధానములుచేసి మల్లధీరునివలన నాల్గునగలను నశ్వమును నందెనఁట ! ఈతనిఁగూర్చియు నీతనిపూర్వులనుగూర్చియు విశేషములు పైనుదాహరింపఁబడిన పద్యములవలన దెలుఁగునది.

R. No. 42.

Paper. 8½ × 6¾ inches. Foll. 69. Lines, 12 in a page. Telugu. Good.

Restored from a MS. of the Library in 1910-11.

ధర్మఖండము.

DHARMAKHANDAMU.

This is a Telugu version of the Sanskrit Dharmakhaṇḍa of Skāndapurāṇa. It treats of the religious importance of repeating the name of Rāma. The author is Īdulapalli Bhavānīśaṅkara, son of Śaṅkarāmātya and grandson of Narasāmātya of Bhāradvāja-gōtra and Āpastambasūtra. The author is said to be the disciple of Diṭṭakavi Vēṅkaṭarāya and a friend of Vakkalaṅka Vīrabhadra, and to have composed Śṛṅgāramañjari (?).

This MS. contains only the first Āśvāsa.

Beginning:

ఉ. శ్రీనగకన్య ముత్యములచేఁ దలఁబ్రాలిడువేళ శీర్షగం
గానదిఁ జింద బిందువులక్రందున సర్వసుపర్వకోటి ను
ర్వీసుత వైభవ బునఁ బవిత్రితగాత్రులఁజేయుశంభుఁ డా
శ్రీనగరాజమందిరుఁ డశేషశుభంబుల మాకు నీవుతఁ.

* * * *

ఉ. శ్రీమదయవాగ్విలాసుఁడు నశేషలిపిప్రవణుండు భూరిశో
భానుహనీయమూర్తియుఁ బ్రబంధనిబంధనబంధురక్రియా
భామహతుల్యసూత్రుఁడు నృపాలకపూజ్యుఁడునంచుఁ దన్ బుధుల్
వేమఱు నెంచ దిట్టకవివేంకటరాయకవీంద్రుఁ డొప్పగున్.

చ. అతని కృపాకటాక్ష విభవాతిశయం బనిశంబు గల్గ నే
నతుల కవిత్వతత్త్వ మహితాద్భుత ప్రౌఢిమ గంటి గావునన్
గృతపతిచేఁ బ్రబంధమొనరించుతలంపుదు(న?) స్వప్తి నేసమం
చితగతి నమ్మహాత్మునకుఁ జేతులు మోడ్చుచు విన్నవించితిన్.

వ. మద్గురుండైన యకరువివరుండు నత్యంతకృపాతరంగితాంతరంగుండై,

సీ. ధాత్రి భారధ్వాజగోత్రపవిత్రుఁడై
సురుచిరాపస్తంబసూత్రుఁడగుచు
నిరతాన్నదానాభినిరతుఁడౌ నీమల
పలినరసామాత్యపౌత్త్రివరుని
సతతసంపూజితశంకరుండగుశంక
రామాత్యమౌళికి నాత్మభవుని
బ్రాజ్ఞుని నచ్చమాంబాగర్భశుక్తిము
క్తామణి నీశ్వరధ్యాననిరతు

గీ. భవ్యశృంగార మంజరీ కావ్యరత్న
మాంధ్రభాషనొనర్చి నయనఘుచరితు
శంభునిభుఁ డగునివటూరిశంభుశిష్యు
నను భవానీశనాముఁ గన్గొనుచు బలికె.

క. శ్రీకరమతాకారుణ్యర
సాకలనఁ బ్రబంధకర్తవై యలరితి నీ

వీకృతిన్యర్ మాన్యర్ .
శ్రీకంఠున కర్పణంబు సేయుము వేడ్కర్.

[వ్యాఖ్యా

మ. హరిశౌర్యుండగుకో(రా ?)పుమాధవనృపాలాగ్రేసరుంగా
తురిమెచ్చించి తదియసత్కృప సిరుల్ తోరంబుగానంది బం
ధురతేజుండయి వక్కలంకకులపాథోరాశిరాకాసుధా
కిరణుండైతగు వీరభద్రసుకవిర్ గీర్తింతు నానెచ్చెలిర్.

End:

స్రగ్విణీ భూరికారుణ్యసంపూర్ణపూర్ణే . .
పారికాంతీశహృత్పంకజేందిందిరా
దారితాఘౌఘపాతాళగంగానదీ
వారికేళీకళావైభవాభ్యున్నతా !

Colophon:

ఇది శ్రీమద్గురువరకరుణాతిశయలబ్ధకవితావైభవ యీదుల పల్లి శంకరమంత్రితనూభవ, సుధీజనవిధేయ భవానీశనామధేయ ప్రణీతంబైన ధర్మఖండంబను ప్రబంధంబునందు బ్రథమాశ్వాసము.

(వి. వి.)—

అసమగ్రము. ప్రథమాశ్వాసము మాత్రమే కలదు. వ్రాంత యొకమాదిరిగా నున్నది. నిర్దుష్టము కాదు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది స్కాందపురాణపు టేఁబదిఖండములలో నొకటియగు ధర్మఖండమునకు నీదులపల్లి భవానీశంకరకవిచేఁ జేయఁబడిన తెలుఁగుకృతి. ఇకర్విఖ దిట్టకవి వేంకటరాయకవీంద్రునకు శిష్యుఁడును వక్కలంక వీరభద్రకవికి మిత్రుఁడును. ఈ కవి శృంగారమంజరి కావ్యముఁలుకూడఁ దెల్గించినట్లు చెప్పుకొన్నాఁడు. ఇది శ్రీశైల మల్లికార్జున కర్పింపఁబడెను. ఈ గ్రంథభాగమున రామనామ మాహాత్మ్యము వర్ణింపఁబడెను.

R. No. 43.

Paper. 11 × 8¾ inches. Foll. 107. Lines, 18 in a page. Telugu. Good.

Restored from a MS. of the Library in 1910–11.

వికచోత్పలమాల.

VIKACŌTPALAMĀLA.

This gives the story of the Rāmāyana (Uttarakāṇḍa excepted) in Utpalamāla metre. The author of the work is Goḍlavarti Veṅkanamantri, son of Vēṅkaṭanṛsiṁha and grandson of Dharmamantri-haṁvīra. He was the disciple of Abhinavatīrtha (?). The work is here complete.

Beginning:

ఉ. శ్రీరమణీమణీకుచకుశేశయకోశలసత్పటీరకా
శ్మీరనిశాకురంగమదమిశ్రితకుంకుమసాంద్రచంద్రనీ
హారపయోఘుమంఘుమఘుమాయితవక్షు సుధాబ్ధికుందమం
దారతుషారపారద సుధాకరహారశతారతారడిం
డీరశరద్బలాహకపటీరసితాంబుజతారహారగో
క్షీరసురాపగావిమలకీర్తివళక్షు విదూరకంసచా
ణూర . . . .

End:

చేరుదు రంచుముందు మునిశేఖరుఁడైనప్రచేతసాత్మజుం
డారసి కూర్చినట్టియితిహాసము సంకుచితంబుగాఁగఁ దా
నేరిచినట్లు శ్రీహరిని నెమ్మనమందుఁదలంచి మ్రొక్కి మం
దారమరందగుంభితసుధామయశబ్దవిచిత్రచాటువా
గ్ధోరణిమీఱ వత్సమునిగోత్రలలాముఁడు గొడ్లవర్తివి
స్తారకులాబ్ధిపూర్ణహిమధాముఁ డభిన్నవతీర్థమానికం
ఠీరవశిష్యవర్యుఁ డవనీధరధైర్యుఁడు ధర్మమంత్రిహం
వీరవరేణ్యపౌత్త్రుఁడు నవీనచరిత్రుఁడు సద్వివేకమం

జీరుఁ డుదారవేంకటనృసింహకిశోరుఁడు రామమాదర
స్మేరముఖీతనూజుఁడు విచిత్రగుణౌజుఁడు గార్గ్యఖడ్గవి
ద్యారుచిరప్రవీణుఁ డతితంత్రధురీణుఁడు కృష్ణపాదప
ద్మోరుగళన్మరందసరిదూర్మిచరద్భ్రమరాయమాణగం
భీరమనోవిశాలుఁ డతివిస్మయశీలుఁడు సంస్కృతాంధ్రభా
షారమణీయవాక్సుకవిచంద్రుఁడు వేంకనమంత్రిచంద్రుఁ డిం
పూరరచించినట్టి వికచోత్పలమాల్య మనంగనొప్పుసీ
తారఘురామచంద్రులకథాసుమదామము భూతలంబునం
దారవిచంద్రతారకమ్మునై నుతి కెక్కఁ జెలంగుఁ గావుత౯.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత బాగుండ లేదు. తప్పులు మెండు. మాతృకలోని గ్రంథపాతము లిందును గలవు. ఇది యీ పుస్తకశాలలోని శిథిలతాళపత్రప్రతినిబట్టి వ్రాయఁబడినదే.

రామకథయెల్ల రేఫప్రాసముతోఁ దెకతెంపు లేని యొకట్యుత్పలమాలికగా, నభిన్నవతీర్థస్వామిశిష్యుఁడును, ధర్మమంత్రి హంవీరపౌత్త్రుఁడును, వేంకటనృసింహపుత్త్రుఁడును గార్గ్యఖడ్గనిపుణుఁడును, నగు గొడ్లవర్తి వేంకనమంత్రిచే రచింపఁబడినది. ఇందుత్తరకాండ కథ చేర లేదు. గ్రంథకర్తనుగూర్చి విశేషము లుదాహరింపఁబడిన గ్రంథభాగమునుబట్టి తెలిసికొనునది

R. No. **44.**

Palm-leaf. $15\frac{7}{8}$ to $14\frac{1}{4}$ × $1\frac{1}{4}$ inches. Foll. 58. Lines, 6 in a page. Telugu. Injured.

Presented by Brahmānanda Rao of Cocanada in 1911-12.

గోవ్యాఘ్రచరిత్రము.

GŌVYĀGHRACARITRAMU.

This is a Prabandha in three Āśvāsas illustrating the importance of truthfulness. In this story a cow seized by a tiger keeps her

promise to return to it after feeding her calf. The author of the work is Kāmarāju, son of Kanakayāmātya. The work is dedicated to Harihara. He states that he composed other poems which were dedicated to Laksmīnārāyaṇa and Viśvanātha.

Complete.

Beginning:

సీ. శ్రీరత్నమును సతీసీమంతినీమణి
యను వక్షమున నర్ధతనువు నమర
నీలజీమూతంబు నెఱి శారదాభ్రంబు
కరణి దేహద్యుతుల్ గానిపింపఁ
గలువలచెలికాఁడు కంజాతమిత్రుఁడు
నేత్రద్వయంబునై నిల్వఁటిల్లఁ
జక్రత్రిశూలముల్ శార్ఙ్గపినాకముల్
కరముల విక్రమక్రమము దెలుప

గీ. కంఠసీమలఁ గౌస్తుభగరములొప్పఁ
గస్తురియుబొట్టు మిక్కిలికన్నుఁదనరఁ
దలఁప నొకతేజ మిటుదెఱంగులవహించి
నట్టి హరిహరులను గొల్తు ననుదినంబు.

* * * *

సీ. . . . .
. . . .
అదివేయుశాఖలై యవనిపైవిలసిల్లె
నందుభరద్వాజుఁడను మునీంద్రు

గీ. గోత్రమునఁబుట్టి సద్బుద్ధికోవిదుండ
నంగ నొప్పారె మాచిరాజనెడు ఘనుఁడు
వైదికంబున ధాతంతవాఁ డితండ
నంగఁ బెం పగ్గలించి యయ్యనఘుఁడొప్పె.

ఉ. ఆతనివంశమందుహనుమయ్యయనంబ్రభవించియింపునన్
బ్రీతిగఁబార్వతీసతిని బెండిలియయ్యెను వారలందు సం

జాతము (త ?) నెంది కల్పతరుసన్నిభుఁడచ్చయమంత్రినెమ్మ [ది౯

గౌతుకమొప్పసాధ్వియగుకామమనంతవివాహమైతగ౯.

క. అదంపతు లత్యంతా
మోదంబున బంధుజాతములు హర్షింప౯
శ్రీదయితుని సత్కరుణా
సాదరమున (?) గనిరి వారు లార్వురు సుతుల౯.

ఉ. ఆసుతు లార్వురు౯ విమలు లంచితమూర్తులు పుణ్యశీలురు౯
భాసురకీర్తిసాంద్రు లన భాసిలుచుండెడి వారిలో సదా
భూసురపాదసేవకుఁడు భూతదయాళుఁడు కన్నయార్యుఁ [డా
శ్రీసతి కెత్తువచ్చునరిచేకొనె వేంకటలక్ష్మి నింపుతో౯.

సీ. అకన్ననన్నయార్యుఁ డయ్యంగనామణియందుఁ
గనెఁ గుమారుల మువ్వురను బ్రియమున
నం దగ్రజుఁడు వేంకయార్యుఁడు భూసుర
కల్పద్రుమంబన ఘనతనొప్పె
నాతనికనుజన్ముఁడగు సూరయామాత్యుఁ
డాదినారాయణు పాదయుగళ
మతిభక్తి సతతంబు నంతరంగంబున
నిడుకొని భూదేవ నివహమునకుఁ

గీ. గొంగుబంగారమనఁదగి కోర్కులొసఁగు
నామహాత్మునితమ్ముఁడ నగుచుఁ బుడమిఁ
గామరాజను పేరిట గణుతికెక్కి
నాఁడ హరిహరదాసుఁడ నగుచు నెలమి.

వ. ఏను శ్రీహరిహరచరణారవిందమకరందపానానంద సంపూరితస్వాంతుండనగుచు నాదగు జన్మం బియ్యిలాతలమున కృతార్థత్వంబు నొందునని నిశ్చయించి యొకప్రబంధంబు లక్ష్మీ

నారాయణుల కంకితంబుగా రచియించి మఱియు నొకప్రబంధం బార్యాసనాథుండగు విశ్వనాథున కంకితంబుగా నొనరించి మఱియు నొకచరిత్రంబు భక్తిపూర్వకంబుగా హరిహరుల కంకితం బొసంగం దలంచి షష్ఠ్యంతంబుల రచియించెద నెట్లనిన—

End:

మా. సకలదివిజపోషా సంయమీంద్రప్రణోషా
ప్రకటితమణిభూషా పాపవారాశిశోషా
అకలుషబహువేషా యార్యసంస్తూయ(స్తుత్య ?)భాషా
త్రికరణహతరోషా దేవతారాతిదూషా.

Colophon:

ఇది శ్రీహరిహరకరుణాకటాక్షవీక్షణలబ్ధకవితావిశేష కనకయామాత్యపుత్త్ర సజ్జనవిధేయ కామరాజప్రణీతంబైన గోవ్యాఘ్ర చరిత్రంబను పురాణంబునందు సర్వంబును ద్వితీయాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత బాగున్నది. తప్పులు లేవు. శైథిల్యము కలదు. గ్రంథపాతములు లేవు.

వనమున నొకగోవు నొకవ్యాఘ్రముపట్టి హింసింపనుండు వేళ నాధేనువు తనబిడ్డకుఁ బాలిచ్చి బుద్ధులు గరపి పెద్దలచాటునఁ జేర్చి తిరిగివచ్చెదనని చెప్పి యెట్టకేల కొప్పించి, పోయి, తుదకుఁ జెప్పినట్లు వచ్చి సత్యపరిపాలనముచేసి తన్మూలమున నావ్యాఘ్రమునుగూడ సద్వృత్తికిఁద్రిప్పి యుత్తమగతులు సెందినట్లు గల యుత్తమనీతికథ మూఁడాశ్వాసముల ప్రబంధముగా కనకయామాత్యనందనుఁడగు కామరాజు హరిహరాంకితముగా రచించెను. ఈకామరాజు లక్ష్మీనారాయణాంకితంబుగా నొకకబ్బమును, విశ్వనాథాంకితముగా నొకకబ్బమును, నింతకుఁబూర్వము రచించినట్లు చెప్పుకొనెను. ఈతనిఁ గూర్చి విశేషములు పైనుదాహరింపఁబడిన పద్యములమూలమున గుర్తించునది.

R. No. 45.

Paper. 8 × 6¼ inches. Foll. 230. Lines, 20 in a page. Telugu. Good.

Presented by K. R. V. Kṛṣṇa Rao Bahadūr in 1911-12.

(*a*) నిరంకుశోపాఖ్యానము.

NIRAṄKUŚŌPĀKHYĀNAMU.

Foll. 1*a*—61*b*.

A Prabandha in four Āśvāsas illustrating the greatness of Śiva's mercy by relating the story of a Brahmin who was saved although completely addicted to sensual pleasures. The author of the work is Rudraya of Kandukur, a place in the Nellore district. He was a goldsmith by caste and was the son of Pedaliṅganna He was also the author of Sugrīvavijaya, a Yakṣagāna.

Complete.

Beginning:

శా. శ్రీభాషారమణావిమృష్టపదరాజీవోత్తమాంగాగ్రుఁడా
ర్యాభామాపరిణేతసర్వజగదారాధ్యుండు మూర్తిత్రయీ
శోభాకందము కందుకూరినగరీసోమేశ్వరస్వామి లో
కాభీష్టంబులొసంగుఁగాతఁగరుణాయత్తైకచిత్తంబునన్.

* * * *

ఉ. కోమలవర్ణదామయును గోవిదసంస్తవనీయలక్షణ
స్తోమఫలాభిరామయును శుంభదలంకరణప్రసాధన
స్థేమయు నప్రతర్క్యగుణసీమయు నైనమదీయకావ్యక
న్యామణి నిచ్చి మంచుమలయల్లుని నల్లునిగా నొనర్చెదన్.

* * * *

క. కాశీపట్టణముఖ్యని
వేశున కవనీశసౌధవేశునకు వియ
త్కేశునకుఁ గందపురసో
మేశునకు విభానిరస్తహిమకాశునకున్.

End :

శా. భస్మోద్ధూళితదేహ పోషణకళా పారీణ వారాకరా
కస్మాదుత్థితకాలకూటవిషదిగ్ధగ్రీవ పాదాంబుజా
తస్మర్త్యవ్రజకల్పభూజ కరుణాధన్యేక్షణా సేవమా
నాస్మత్స్తోత్రకమత్తనూభవకనా గాఖ్యాంకలింగాహ్వయా.

క. అతులతరసోమవార
వ్రతనియమధురీణహృదయవారిజపాఖ్వ
శతవినుతచన్నమాంబా
ప్రతిదినసంసేవ్యమానపదవంకేజా.

Colophon :

ఇది శ్రీమత్కాళీవరప్రసాదలబ్ధలబ్ధవర్ణవర్ణనీయకవిత్వతత్త్వ ధౌరేయ పెదలింగనార్యగర్భార్ణవపౌర్ణిమాత్రేయ గురువరాచార్యపదారవిందమిళిందాయమానమానసాశ్రయ పండితమ్మన్యటరాజేయ సకలవిద్వజ్జనవిధేయ రుద్రయనామధేయ ప్రణీతంబైన నిరంకుశోపాఖ్యానంబను మహాప్రబంధంబునందుఁ జతుర్థాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత యొకమాదిరిగా నున్నది. తప్పులు దిద్దఁబడెను. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

వేశ్యాలోలుఁడై చెడునడవడిఁ జిక్కిన యొక యెలప్రాయపు బ్రాహ్మణుఁడు శివునియనుగ్రహమున మహనీయుఁడగు కథ నాల్గాశ్వాసముల ప్రబంధముగా రచింపఁబడినది. గ్రంథకర్త కందుకూరి రుద్రయ్య. తండ్రిపేరు పెదలింగన్న. అగసాలి కులపువాఁడు. నివాసము నెల్లూరు మండలములోని కందుకూరు. ఈ రుద్రయ్య సుగ్రీవవిజయమను యక్షగానమును గూడ రచించెను.

(*b*) కేయూరబాహుచరిత్రము.

KĒYŪRABĀHUCARITRAMU.

Foll. 62*a*—142*b*.

This MS. seems to be a copy of the MS. in the Library made many years ago and containing suggestions from other copies as well.

This describes the story of the marriage of Kēyūrabāhu and introduces incidentally many stories taken from Viddhasālabhañjikā of Rājaśēkhara. The author of the work is Mācana who dedicates the work to Nandūri Gandamantri, a minister of king Pṛthvīśa, son of Rājēndracōla. For further particulars about the patron, see Telugu remarks below.

Complete.

Beginning:

ఉ. శ్రీవసియించుఁ గాత సుఖసిద్ధివహించియనేకబంధుహం
సావళియుం బ్రహృష్టిరతిశాంతిసముత్కరషట్పదంబునై
జీవనమెప్పుడుం సుకవిసేవ్యమనంబొగడొందు సర్వపు
ణ్యావహమై నగుండదసచివాగ్రణిగేహసరోవరంబునన్.

మ. శ్రవణానందన భారతీచతురునిన్ బ్రాచేతసుం దివ్యస
త్ప్రకృతీనందనుఁ గాళిదాసుఁ గృతికర్తన్ గొల్చెదన్ వాక్సుమే
సత్కవులన్ నన్నయభట్టు తిక్కయపిండుంభక్తితోఁ గొల్చియు
ద్ధవబాణకృత్యయుగంధరాదినయవిన్యస్తకోవిదధ్యానినై.

వ. ఇట్లు (కృతి ?) కృతి ప్రారంభముఖ్య కర్తవ్యండనైయు
న్నవాని.

సీ. . . . .

నెగడు బ్రహ్మవంశ నీరధి సంపూర్ణ
చంద్రముఁడు కళావిశారదుండు

నైజధార్మికుండు నండూరిగుండన
మంత్రి నిఖిలమంత్రిమండనంబు.

వ. నిరంతర సరసకవివరగోష్ఠీనిష్ఠుండుగావున నొకనాఁడు చిత్రకథాశ్రవణప్రసంగంబున,

క. తన యిష్టసఖుని విద్వ
జ్జనమాన్యుని నుభయకావ్యసరణిజ్ఞుని మం
చననామధేయు నన్నుం
గనుఁగొని యిట్లనియె వినయగౌరవ మెసఁగన్.

గీ. నందనుండు వనము నల్లిల్లు నిధి సుర
గృహము చెఱువు మేలికృతి యనంగ
జగతి వెలయు సప్తసంతానములు విన
బుణ్యములు యశంబుఁ బొందవచ్చు.

క. సౌమ్యులలో మ పోర్వ్యు జ
గమ్మెల్లను జోడుముట్టఁ గాఁ జేయును శ్లా
ఘ్యమ్మగు వస్తువు నగుటను
గమ్మనికనకంబుగాదె కవిత దలంపన్.

ఉ. కావున నాకు నొకకృతికై కొనఁ దిష్టము నీవుఁ బ్రాజ్ఞసం
భావిత కావ్యదక్షుఁడవు భవ్యమతిం ద్విజదేవనిర్మితం
బై విలసిల్లుతంత్రము ప్రియంబునఁ జూచిన నందుఁ గర్ణసౌ
ఖ్యావహామైప్రబంధరచనాశ్రయ మయ్యెడుమార్గ మూఁతగన్.

క. స్థాయిరసమున్శృంగార
మై యలవడ గథలు నియతులై యెడనెడరాఁ
గేయూరబాహుచరితము
సేయుము నీ వట్టికావ్యశిల్పము మెఱయన్.

వ. అనిపలికి . . . .

* * * *

ఉ. బాలరసాలపుష్ప నవపల్లవకోమలకావ్యకన్యకన్
గూళలకిచ్చి యప్పడుపుఁ గూడు భుజించుటకంటె సత్కవుల్
హాలికులైననేమి మఱియంతకు నాయతిలేనినాఁడు కౌ
ద్దాలికులైననేమి నిజదారసుతోదర పోషణార్థమై.

* * * *

వ. . . . . . . గుండనామాత్యువంశంబు జగత్ప్ర
సిద్ధంబైనను కృతిపతిక్తికిముఖతిలకంబుగా రచియించుచున్నది యెట్లన్నను.

గీ. . . . .

నాఁగ ధనదుపురీనామనగర మొప్పు.

. . . .

గీ. మంటికడవ నులుకమంచంబు పూరిల్లు
నూలిచీర రత్నకీలితంబు
కానితోడవుఁ బుడమిఁగలుగు టెఱుంగరు
ధనదపురములోని జనములెల్ల.

శా. ప్రాగ్దేశాపరదక్షిణోత్తరదిశాభాగప్రసిద్ధక్షమా
భృద్దర్పాంతకుఁ డేలె గుండవిభుఁ డీభూచక్ర మక్రూరతన్
వాగ్దేవీస్తనహారనిర్మలయశోవాల్లభ్యసంసిద్ధితో
దిగ్దంతిశ్రవణానిలజ్వలదటత్త్రీవ్రప్రతాపాఢ్యుఁడై.

క. ఆవిభునకుఁ బ్రెగ్గడయై
భూవలయంబున యశోవిభూషణుఁ డయ్యెన్
గోవిందన ప్రధానుం
డావాసము కౌశికాన్వయంబన సిరికిన్.

క. ధీరుఁడు గోవిందనకును
గూరిమినందనుఁడు వెలసెఁ గొమ్మన గొంక
క్ష్మారమణున కుదయించె (చిన ?)
వీరుఁడు రాజేంద్రచోడవిభు ప్రెగ్గడయై.

సీ. నవకోటి పరిమిత ద్రవిణ మేభూపతి
భండారమున నెప్డుఁ బాయకుండు
నేకోనశతదంతు లేరాజునగరిలో
నీలమేఘంబుల లీలఁ గ్రాలు
బలవేగరేఖలు పదివేల తురంగంబు
లేనరేంద్రుని వాగె నెపుడు దిరుగుఁ
బ్రతి వాసరంబు డెబ్బది యేనుపుట్లనే
యేవిభుమందల నెపుడుఁ గలుగు

గీ. నట్టి యధికవిభవుఁ డగుకులోత్తుంగరా
జేంద్రచోడనృపతి కిష్టసచివ
తంత్రముఖ్యుఁ డనుఁగుమంత్రి గోవిందనం
దనుఁడు కొమ్మనప్రధానుఁ డొప్పు.

వ. ఇల వెలనాటిచోడమనుజేంద్రునమాత్యత యానవాలుగాఁ
గులతిలకంబుగా మనిన కొమ్మన ప్రెగ్గడకీర్తి మాటలన్
దెలుపఁగనేల తత్క్రియాప్రతిష్ఠితమైన తటాకదేవతా
నిలయమహాగ్రహారములు నేఁడును నెల్లెడఁ దార చెప్పఁగాన్.

సీ. రమణీయమైన కూర్ప(ర్మ ?) గ్రామమునయందు
గుడధాత్రిపురమునఁ గొత్త చర్ల
ద్రిపురాంతకమునఁ బేర్చిన కొట్టియదొనపొగ్గ (పు?
రమునఁ గళింగ రాష్ట్రంబులోని
యెలమంచిలి(ల్లి ?) నాదిగా నెలమి ముప్పదిరెండు
విష్ణుప్రతిష్ఠలు వెలయఁ జేసి
నిచ్చ వేవురు మేదినీసురులకు భక్తి
తోడఁ బాయసము . . . !

గీ. పంచదారతోడఁ బోటించి యెదుట జ
న్మవ్రతంబుగాఁగ నడపినను సు
గుణగరిష్ఠుఁడైన కొమ్మన ప్రెగ్గడఁ
బోలఁ గలరె ధర్మపురుషు లెందు.

ఉ. అరు పండఁన్ వెలనాటిచోడమనుజేంద్రాజ్ఞాపనంబొందిదు
స్తరశక్తిన్ జని యేకవింశతి సహస్రగ్రామసంఖ్యాకమై
ధరణిం బేర్చినపాకనాడు నిజదోర్దర్పైకలగ్నంబుగాఁ
బరిపాలించె నమాత్యకొమ్మన జగత్ప్రఖ్యాతచారిత్రుఁడై.

క. చలము మెయిఁ గటకసామం
తులు గరిహయబహుళసేనతో నేతేరన్
దలపడియెఁ గొమ్మసచివుఁడు
బలియుఁడై క్రొత్తచర్ల పరిసరభూమిన్.

క. ఆకొమ్మన ప్రెగ్గడసుతుఁ
డై కేతన చోడభూవరాత్మజుఁడనధై
ర్యాకరుఁడగు పృథ్వీశమ
హీకాంతుని మంత్రియయ్యె నెంతయుఁ బేర్మిన్.
*   +

ఉ. కేతనమంత్రినందనులు కీర్తివహించిరి బంధుజాతవి
జ్ఞాతవినీతభావుఁడనఁ జాలిన కొమ్మన దండనాథుఁడున్
భ్రాతరహార్పతిప్రతిమభాసురతేజుఁడు మల్లశౌరియున్
బ్రీతసమస్తసజ్జనుఁడు భీమనప్రెగ్గడయుం గుణాగ్రణుల్.

ఉ. అందఱిలోనఁ బ్రాయమున నారసిచూడఁగ జిన్నయయ్యుఁ బెం
పొందిగుణంబులం బొగడ నొందె ధరిత్రిన మాత్యభీముఁ డా
నందము తల్లిదండ్రులు మనంబున నందఁగ నిశ్చలంబులై
గుందవరాచ్ఛకచ్ఛపముకుందము లొందఁగ మందిరంబునన్.

సీ. క్షితిఁ గశ్యపప్రజాపతిమనుమండయి
పుట్టుట నతనిన పోలుననుచు

? జనులెల్లవారును దనుఁ బొగడ నెగడిన
గుండదండాధీశుకూర్మిపుత్త్రి
పుణ్యలక్షణమూర్తి ప్రోలనమారన
పేరన లాదిగాఁ బేరుకలుగు
సచివసప్తకముతో జనియించి మునుగల
భూధరంబులతోడ బుట్టినట్టి
గీ. వసుమతీదేవి కెత్తొరవచ్చు ప్రోల
మాంబ జండిలియై యన్వయంబు పావ
నంబులోకము గీర్తిపూర్ణంబు గాఁగ
భీమనామాత్యుఁ డెల్లెడఁ బేర్మిమిగిలె.

*

చ. అతిశయపౌరుషైకపరులై జనియించిరి పుత్త్రులట్టి జం
పతులకు మువ్వు రుత్కట కృపాంధకేతనదండనాథుఁడున్
క్షితిధరతుల్యధైర్యుఁ డగు కేతసమంత్రియు సర్వసద్గుణా
యతనసుబుద్ధి గుండసచివాగ్రణియున్ నిజవంశభూషణుల్.

* + * +

చ. నలుపుగఁ గాకులేశుఁ డునాథులలోపల గుండమంత్రి ని
ర్మలమతిఁ బెట్టు వేగమయి మాడలు గత్నచయంబుఁ జల్లఁగా
నలవడు హేమవృష్టిక్రియా నర్థులు చాతకకోటిగాఁగ లోఁ
గలగొనరాలు ముత్యములు గానఁబడున్ వడగండ్లకైవడిన్.
సీ. వాచకత్వము లేఖనీచితత్వము నంధ్ర
లిపియట్ల మహాసర్వలిపులయందు
ఫణితిజాతియుఁ దీవ్రభంగియును దెనుంగు
భాషలట్లు(యట్టుల?) సర్వ భాషలందు
మర్మజ్ఞతయుఁ బ్రౌఢమతియును [దెలివియు?]
గణకత్వ (విద్యయట్టులె సర్వ ?) విద్యలందు
వదనవికాసంబు మృదువాక్యతయు బంధు
జనుయట్లు(నియట్టుల?) సర్వజనులయందు

గీ. మన్ననయు (ను ?) నిర్వంచనమతియు మిత్ర
గణములట్ల (ట్టుల ?) సర్వార్థి గణములందు
ననుట సహజంబు లివియు వర్ణనలుగావు
గుండనామాత్యునకు మంత్రికుంజరునకు.

క. ఈగుండయప్రెగ్గడకును
ధీగుణచింతామణికి నతిస్థిరధర్మో
ద్యోగమతికి శై స్త్రైపురా
ణాగమదుగ్ధాబ్ధి మందరాచలమతికిన్.

వ. ఇష్టార్థసిద్ధియు నైశ్వర్యసమృద్ధియుఁ బుత్త్రపౌత్త్రాభివృద్ధి
యుఁగా నారచియింపఁబూనిన కథాక్రమం బెట్టిదనిన.

End:

మా. గణకశిఖరరత్నా కావ్యవిద్యాప్రయత్నా
ప్రణుతజనశరణ్యా ప్రాజ్యలోకాగ్రగణ్యా
ఫణిశయదృఢభక్తా బంధువర్గానురక్తా
గుణిజనకృతసఖ్యా గుండనామాత్యముఖ్యా.

Colophon:

(వి-వి.)—

ఇది సకల సుకవిజనవిధేయ మంచననామధేయప్రణీతంబైన
కేయూరబాహుచరిత్రంబునందుఁ జతుర్థాశ్వాసము.

సమగ్రము. వ్రాఁత యొకమాదిరిగా నున్నది. నిర్దుష్టము
కాదు. ఇది యీపుస్తకశాలలోని తాళపత్త్రప్రతికి పుత్త్రికయయి
యుండును. ఆ తాళపత్త్రప్రతిపాఠములే యిందును గలవు. ఇందుఁ
బెక్కుచోట్లపాఠములకు సవరణలు చేర్పఁబడియున్నవి. శైథిల్యము
లేదు. మాతృకలోని చిన్ని చిన్ని గ్రంథపాతము లిందును జేరినవి.

మహాకవిరాజశేఖరుని విద్ధసాలభంజికలోని యితివృత్తము
ను గొని నడుమనడుమ నీతి కథలఁ బెక్కింటి జేర్చి మంచనయను
కవీశ్వరుఁడు నండూరి గుండమంత్రి కంకితముగా నాల్గాశ్వాసముల

యీప్రబంధమును రచియించెను. గ్రంథకర్త కులగోత్రాదు లెఱుఁగవచ్చుట లేదు.

కృతిపతి

ఘనదపురము రాజధానిగా రాజ్యమేలిన గొంకరాజునకు గౌతమాన్వయుఁడు గోవిందనప్రెగ్గడగానుండెను. ఈ గోవింద ప్రధానుని కుమారుఁడు కొమ్మన. ఈతఁడు గొంకరాజు కుమారుఁడగు రాజేంద్రచోడవిభునకుఁ బ్రెగ్గడగా నుండెను. రాజేంద్రచోడుని ధనాగారమున నెల్లప్పుడును దొమ్మిదికోట్ల ధనముండెడిది. నగరిలోఁ దొంబదితొమ్మిది యేనుఁగులుండెడివి సాహిణమునఁ బదివేల గుఱ్ఱములుండెడివి. ఆలమందలనుండి డెబ్బదియేనుపుట్ల నేయి ప్రతిదినమును జేకుఱుచుండెడిది. కొమ్మనమంత్రి, కూర్వ(ర్మ ?) గ్రామమున, గుడధాత్రి(?) పురమున, క్రొత్తచర్లపురమున, త్రిపురాంతకమునందు, కొట్టియదొనపురమున, కళింగరాష్ట్రములోని యెలమంచిలి, మొదలగు స్థలములందు ముప్పదిరెండు విష్ణు ప్రతిష్ఠలు చేసెను. రాజేంద్రచోడు ననుమతిచొప్పున నేకవింశతిసహస్రగ్రామ సంఖ్యాకమగు పాకనాటి నీకొమ్మన పరిపాలించెను. క్రొత్తచర్లచెంత నీతఁడు కటకసామంతులతోఁ దలపడి పోరొనర్చెను. కొమ్మనప్రెగ్గడకుమారుఁడు కేతనప్రెగ్గడ. ఈతఁడు రాజేంద్రచోడుని కుమారుఁడగు పృథ్వీశరాజునకు మంత్రి. ఈ కేతనప్రెగ్గడకుఁ గొమ్మనదండనాథుఁడు, మల్లశౌరి, భీమనప్రెగ్గడయనువారు పుత్త్రులు; భీమనప్రెగ్గడభార్య పోలమాంబ. వీరికి కేతన, చినకేతన, గుండన, యనువారు మువ్వురు పుత్త్రులు. వీరిలో గుండయప్రెగ్గడ యేతత్కృతినాథుండు. ఇయ్యెడ విశేషము లుదాహరింపఁబడిన పద్యములఁ బట్టి గుర్తించునది.

(*c*) మార్కండేయపురాణము.

MĀRKAṆḌĒYAPURĀṆAMU.

Foll. 144*a*—152*b*.

This is a Telugu version of the Sanskrit Purāṇa of this name; by Mārana. Even the first Āśvāsa is incomplete. Hence further details about the work are not given here.

(వి-పి.)—

అసమగ్రము. ప్రథమాశ్వాసమేని తుదముట్టలేదు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది మారనకవిచే వ్యాసవిరచితమగు మార్కండేయపురాణమునకుఁ జేయఁబడిన తెలుఁగుసేఁత. ఈ సంపుటమందు గ్రంథమత్యల్పభాగమేయుండుటచే విషయవివరణము చేయఁబడదయ్యె.

Foll. 154—156 contain a Telugu translation, by Tirupati Vēnkatēśvarakavi, of a small portion of Rājaśēkhara's Karpūramañjari.

ఆవల మూఁడు (154, 155, 156) పత్రములలో, రాజశేఖరకవి ప్రాకృతభాషలో రచించిన కర్పూరమంజరిసట్టకమునఁ గొంత భాగమునకుఁ దిరుపతివేంకటేశ్వరకవులు చేసిన తెలుఁగుసేఁత కలదు.

R. No. 46.

Paper. 8 × 6¼ inches. Foll 186. Lines, 22 in a page. Telugu. Good.

Presented by the same owner as the last in 1911-12.

(*a*) ముకుందవిలాసము.

MUKUNDAVILĀSAMU.

Foll. 1*a*—95*b*.

This is a Prabandha in three Āśvāsas relating the story of the marriage of Kṛṣṇa with Bhadrā. The author of the work is Peddana Sōmayāji, son of Nandavara Timmanārya of Ātrēyagōtra. He was a follower of Āśvalāyana and younger brother of Lakṣmīpatipaṇḍita. He is said to have been well versed in Bāhaṭa, a work on medicine, and the author of a Sanskrit commentary on

Bhōjacampu, of a Citrakāvya called Śēsaśailēśalīla and of a Telugu translation of Adhyātmarāmāyana. The work is dedicated to Mustipalle Sōmabhūpāla, a nobleman of Gadvāla State. It is complete.

Beginning :

శా. శ్రీమేల్మీర్వ భరింపుమీ సకలధాత్రీరాజ్యమున్ నీవయ
న్యామోదాప్తినొసంగులీలవలనా (నౌ?)హస్తంబునం దెల్పు [నా
శ్రీమత్తేజశవశౌరిసాంద్రకరుణాశ్రీరంజిలన్ సద్గుణ
స్తోముందిర్మలరాయసోమనృపతిఁ సుశ్రీయుతుం జేయుతన్.

* * *

ఉ. నన్నయభట్టు భీమన ననంతునధర్వణుఁదికదఁ జెూాత్రినె
ఱ్ఱన్నను సోమభాస్కరుని నయ్యలు నైషధకావ్యకర్తఁ బో
తన్నను బిన్నవీరునిఁ జిన్నను సూరప రామభద్రుఁ బె
ద్దన్నను దిమ్మనార్యు గరుడాంకుని మూర్తిసుకీర్తి నెంచెదన్.

క. ఎల్లప్పుడు సేవించెద
నుల్లంబున వేదశాస్త్రయోగాన్వితులన్
బిల్లేవంశాంచితులన్
మల్లేశ్వర దీక్షితులను మద్గురువరులన్

క. ఉర్వర వీరనృసింహో
ఖర్వకృపాలబ్ధ సరసకవితాలహరీ
ధూర్వహు మద్భాగినీధవు
దూర్వసినాగార్యు సుగుణధుర్యు నుతింతున్.

* * *

వ. అని . . . . . ప నొకదఁ ప్రబంధంబు రమారమణపరి
ణయప్రసంగసంగతశృంగారచమత్కారరసానుబంధంబుగా నొన
రింపబూని యున్నసమయంబున

వ. . . . . . హరిచరణసంజాతసురవాహినీసహో
దరీభూతమహాన్వయవిశిష్టముష్టిపల్లివంశాలంకారుండును, నిజసంప్ర
దాయపారంపరీకల్పితాగ్రహారసమూహమహితమహీసురమహా వి
భవరక్షణవిచక్షణుండును, స్వకీయసోమపాత్రతాసార్థీకృతచక్రవర్తి
లక్షణుండును, శ్రీమత్కేశవస్వామిచరణకమలయుగళభక్తినిష్ఠాగరి
ష్ఠుండును, షోడశమహాదానచతుష్షష్టివిద్యాపటిష్ఠుండును, కేళాది
రాయరాయవేశ్యాభుజంగసంగ్రామధనంజయాదిగర్భేశ్వరాదిబిరు
దసార్థకమర్థనధూర్వహసాహసాంకుండును, తిరుమలరాయమహీ
శ్వరార్ధాంగలక్ష్మీబిడంబమంగాంబాగర్భసుధార్ణవపూర్ణిమాశశాంకుం
డును, శ్రీమద్విజయలక్ష్మీసహాయుండును, నగు సోమభూపాలరా
యండొకట శుభవాసరంబున . . . . . పరివారంబు
పరివేష్ఠింప సకలవైభవసాంద్రుండగు దేవేంద్రుని సొంపున సంపద
నింపొందుచు.

సీ. నను నంకవరపురాన్వయపయోనిధిచంద్రుఁ
గాణాదవంశ విఖ్యాతిసాంద్రు
నాశ్వలాయనసూత్రు నాత్రేయమునిగోత్రు
సకలవిద్వత్కవి ప్రకరమిత్రుఁ
బ్రౌఢలక్ష్మీపతిపండితసోదర్యు
బాహాటగ్రంథానుభావధుర్యు
వేదశాస్త్రపురాణ వివిధమర్మధురీణు
వరచతుర్విధ కవిత్వ ప్రవీణు

గీ. భోజచంపూ ప్రబంధార్థబోధనాను
బంధగీర్వాణటీకానిబంధనాది
పేశలవచోరచనచర్యుఁ బెద్దనార్యుఁ
గాంచి దయమించి పలికె సగౌరవముగ.

తే. కాదివర్ణంబు లిరువదియైదువిడిచి
చేసితిరపంచవర్గీయ చిత్రకృతిని

శేషశైలేశలీలాఖ్యచే నెసంగ
యాదిమితవర్ణనియతశక్యంబె జగతి.

క. మీ తాతయు మీ తండ్రియు
మీ తమ్ముఁడు మీరు మఱియు మీ కులజులువి
ఖ్యాత ప్రబంధరచనా
ప్రీతచరిత్రులు కణాద పెద్దనసుక

క. పురుషోత్తమాష్టమహిషీ
పరిణయములలోన మున్నుభద్రాదేవీ
పరిణయ మెవ్వరుఁ దెనుఁగున
విరచించుట వినము పూర్వవిబుధులలోనన్.

క. కావున మీ రది తెనుఁగునఁ
గోవిదులౌననఁగ శ్రీముకుందవిలాసా
ఖ్యావిధిఁ జేయుము కేశవ
దేవున కంకితముగాఁగ ధీరవతంసా

క. అనిబహుమతి నొనరించిన
విని బహుమతినేను సోమవిభు ననుమతిచే
నను మతిమంతులు మే లన
ఘనకృతి రచియింతుఁ జతురకవితావిహృతిన్.

ఆ. ఇందుసకలహితము నిచ్చుమున్విష్ణుచి
త్తీయతుల్యమా మదీయకవిత
యుదుటుచేవదొలువ నులిఁ బోలు నళిమోము
మృదువుగాదె విరులమీఁద వ్రాలి.

వ. అని నిశ్చయానుసంధానంబున మదీయ ప్రబంధ సంధాయకుండగు సోమభూపాలరాయవతంసుని వంశాభ్యుదయంబభివర్ణించెద.

క. శ్రీ ముష్టిపల్లినామ
గ్రామప్రాముఖ్యనాడ గౌడుకులమునన్
ప్రేమను మాధవసేవా
శ్రీమంతుఁడు వెలసెఁ బెద్దనృపవరుఁడవనిన్.

ఆ. అట్టిముష్టిపల్లియా పెద్దనృపుఁడు శృం
గారనాడగౌడు వీరఘనుని
తనయఁ జిక్కమాంబికను బెండ్లియాఁడె న
వీరవిభుని నెన్న నేవశము.

ఉ. కందనవోలుముఖ్యముగఁ గల్గినసీమల నాడగౌడు కీ
ర్తిందగె తుంగభద్రకును గృష్ణకుమధ్యమసీమరాజ్యల
క్ష్మిందగి ముష్టిపల్లికుల సింహుఁడు పెద్దన భూవరుండు పే
రందె నిరూఢి వీరఘనునల్లుఁడు వైరిమృగాళిభిల్లుఁడై.

ఆ. పాకనాటిమేటి పరిపాటికులకోటి
నేటికందుఁబెద్దనృపకిరీటి
గనియెఁ బెద్దసోమఘను సిరిగాహ్వయు
నాత్మజులను జిక్కమాంబయందు.

సీ. అనురక్తి నుదయించినపుడ ప్రభావాప్తిఁ
గువలయపాలన ప్రవణమించి
మదినిజకృష్ణాంగ మండలంబు వెలుంగ
నుదయాద్రి మొదలుగా నొగిగ్రహించి

తుంగభద్రోన్నతి దొడరి రాఁగం దన
వోలుమున్న గుదేశ మేలుబడిగఁ
గరకాండవిస్ఫూర్తిగలయవనారుల
బలములఁగడుభీతిఁ బారనణఁచి

గీ. దనరి విష్ణుపదాసక్తిఁ దనకు నదియ
సత్పథముగాఁగఁ బ్రహ్లాదసరణి వెలసి
దిక్కులం దెల్లఁగీర్తి చంద్రికలునించి
సోముఁ డలరారె శుభకళాస్తోముఁ డగుచు.

మ. గురుభూమీసురమాళికిం దనమహాగోత్రైక సామ్రాజ్యమిం
పరయన్ భార్గవుఁ డిచ్చినట్లు పెదసోమక్ష్మాధిశుఁ డౌరా యనన్
గురుభూమీసురమాళికిం దనమహాగోత్రైకసామ్రాజ్య మిం
పరయన్ దానమొనర్చె నిట్టి నృపుఁ డాహా కల్గఁగా నేర్చునే

వ. వెండియుఁ దత్సోమ భూపాలుండు . . . . . హరిగృహాస
మ్మార్జన కరదీపికారోపణవ్యజనాతపత్రపల్యంకికావహనాది కైంకర్యా
లంకృత హర్షపులకాంకుర సకలాంగుండును నిరంతర క్రియమాణ
మహాధ్వర దీక్షాదక్షకమలాక్షకరుణాకటాక్షవీక్షణాకల్పితదక్షిణాది
ఫలోత్కృష్ట మృష్టాన్న సత్ర సంతుష్ట విశిష్టజన బహుసహస్రాశీ
ర్వాదాసాదిత మహాభ్యుదయుండును శరచ్ఛిశిరపూర్ణిమా మహో
త్సవ సముత్సాహదిగంత విశ్రాంత విశ్రాణనప్రీతి సేతుకాశీతలప
ర్యంత భూతలాగతవిద్వత్కవి గాయకాద్యర్థిసంతానుండును, జండ
తరదండయాత్రాసముద్దండమండలాగ్రఖండితానేక భండనాగతయవ
నమహీనాథసేనా . ండులుండును నగు చుంబేరయ్యేనయ్యేడ.

తే. అట్టి పెదసోమభూజాని హర్షమూని
ప్రబలుగద్వాలయనుమహా రాజధాని

నతిశయించి ప్రతిష్ఠించి యందుమించి
పేరువూడూరి కేశవస్వామి నిలిపె.

* * * *

క. సిరిగాధిపుఁడిలవెలసెన్
సిరిగా పెదసోమనృపతి సింహుననుజుఁడై
సరిగా రేన్నృపు లతనికి
నరిగాపులఁ జేసెఁ దనకు యవనాధిపులన్.

తే. అందుఁ బెదసోమభూమీశుఁ డమ్మమాంబఁ
బేర్మి, లింగాంబ రామాంబఁ బెండ్లియాడె
నందు లింగాంబ సకలగుణావలంబ
కలిమి జగదంబయనఁ బేరుకలిమి నలరె.

సీ.

తనదుకోనేట నమృతఖేలన మొనర్చు
హరికిఁ గలశాబ్ధిసుఖకేళి నెఱుఁగఁ జేసె
లీలఁ బెదసోమవిభుభార్య లింగమాంబ
తనకు లింగాంబ పేరు సార్థంబుగాఁగ.

తే. అట్టిపెదసోమనృపతి లింగాంబవలనఁ
బ్రేమఁ దిరుమలరాయలు రామరాయ
లనుసుతులఁ గాంచె భూమిజయాదురాముఁ
డలరఁ గుశలవులను గాంచు ననువుమీఱ

* * * *

తే అట్టి తిరుమలరాయేంద్రు ననుజుఁడైన
రామరాయఁ డుపేంద్రుని రహి నెసంగి
విక్రమస్ఫూర్తి స్వాధీన చక్రుఁడగుచు
నతనిసామ్రాజ్యరక్షణం బాచరించె.

* * * *

క. శ్రీ తిరుమలరాయనికిన్
ఖ్యాతిగలత్త్రాంబమంగమాంబయు ననఁగాఁ
జేతః ప్రియసతు లాలసిరి
శ్రీతరుణియు భూతరుణియు శ్రీహరికివలెన్.

* * * *

క. తిరుమలరాయమహీవరుఁ
డరయన్ మంగాంబయందు ననురూపముగా
సరసీరుహాంబకాంచితు
స్మర సదృశుఁ జిన్నసోమజనవరుఁ గనియెన్.

* * * *

సీ. సుకవుల కొకరొకగిరి కొసంగె నేఘనుం
డలరి వేమాట పదార్లుగాఁగ
బహుభక్ష్య సత్రముల్ పరఁగించె నేదాత
ద్విజుల కర్థము పదివేలుగాఁగ
మాఘకార్తిక పూర్ణిమల నిచ్చె నేరాజు
విప్రకోటికి బహువేలుగాఁగ
నాగిఁ గేశవస్వామి కొనగించె నేమేటి
లలితభూషాదులు లక్షగాఁగ
గీ. నతఁడు సామాన్యుఁడే యనేకాగ్రహార
భూసురాశీర్వచస్స్ఫురద్భూరిపూరి
తాయురారోగ్యభోగభాగ్యాత్మజాది
బహువిభవపాళి సోమభూపాలమౌళి.

* * * *

సీ. . . . .
పూర్ణభాగ్యక్షమాశీల భోగరూప
ధనవిభాగణరత్నసంతతులఁ దనరి
సోమవిభునకు భామినుల్ ప్రేమవెలసి
రీమహిని వెంకమాంబయు రామమాంబ.

క. ఈముష్టిపల్లి సోమ
క్ష్మామండలనాథవిభవ సంరక్షణచే
శ్రీమంతు డగుచులక్ష్మీ
వామాదృతికామి కేశవస్వామి దగున్.

* * * *

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాసమర్పింపంబూనిన భద్రాపరిణయోల్లాసంబగు ముకుందవిలాసంబను మహాప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన.

End:

క. అని శుకమునిపలికిన విని
వనజాక్షుని భక్తిపారవశ్యమువలనన్
జనకనృపాలకుఁ డలరెన్
మనమున నానందవిభవ మగ్నత మెఱయన్.

* * * *

మఁ. శ్రీధవసాదావిబుధసేవధిసుధాధవళశీలవిధిశోభితయశశ్శ్రీ
సాధువనమాధవ సుసాధనగదాగిదరసాధితనిరంతరజయశ్రీ
భూధవసుధీనికరబోధకరసాధుతర భూషితవినిర్మలగుణశ్రీ
మాధవదయావనధిమందరగిరీంద్రధరమంజుతరమంగళమహా
[శ్రీ.

Colophon:

గద్య. ఇది శ్రీమదభయికవితానిస్సహాయసాహితీవిహారకాణాదాన్వయతిమ్మనార్యకుమారవినయగుణధుర్యపెద్దనార్య ప్రణీతంబైన భద్రాపరిణయోల్లాసంబగు ముకుందవిలాసంబను మహాప్రబంధంబునందు సర్వంబును దృతీయాశ్వాసము.

(వి-గ.)—

సమగ్రము. వ్రాఁత చక్కఁగా నున్నది. తప్పు లంతగా లేవు. శైథిల్యము లేదు గ్రంథపాతములు లేవు.

మూఁడాశ్వాసములుగల యీ ప్రబంధము కాణాదపెద్దన సోమయాజిచే రచింపఁబడినది. ఇది కృష్ణుఁడు భద్రను వివాహమాడుకథ వర్ణింపఁబడినది. గ్రంథకర్త నందవరవంశ్యుఁడు, నాశ్వలాయనసూత్రుఁడు, నాత్రేయగోత్రుఁడును. లక్ష్మీపతి పండితుననుజన్ముఁడు. బాహటగ్రంథానుభవముగలవాఁడు. భోజచంపువునకు సంస్కృతటీక రచించినవాఁడు. స్పర్శవర్ణరహితముగా "శేషశైలేశలీల" యను చిత్రకృతిని రచించినవాఁడు. మఱియు నధ్యాత్మరామాయణ మీతనిచే దెలిఁగింపఁబడెను. ఈతనివంశమున పూర్వులును బ్రబంధకర్తలు. ఏతత్కృతి గద్వాలసంస్థాన ప్రభువగు ముష్టిపల్లి సోమభూపాలునకు నంకితముగా రచింపఁబడినది. ఆ సోమభూపాలు వంశవృత్తాంతమునుగూర్చియు, మఱియు గ్రంథకర్తవిషయమును గూర్చియు విశేషములు పైనుదాహరింపఁబడిన పద్యములఁ బట్టి గ్రహించునది.

(*b*) దశరథరాజనందనచరిత్రము.

DAŚARATHARĀJANANDANACARITRAMU.

Foll 99*a*—186*a*.

This is a Prabandha in five Āśvāsas relating the story contained in the first six Kāndas of the Rāmāyana without once using in the whole work the words with the vowel *u* or the consonants *p, ph, b, bh, m*. *c* The author of the work is Mariganṭi Singarācārya who claims to have come of a well known Vaisnava family. He was the son of Vengalācārya and grandson of Tirumaladēśika of Maudgalyagōtra, and states that he was the author of 20 works. For particulars, see extracts below.

The work is complete.

Beginning:

శా. శ్రీరామామణియాననాంబుజముపై సింగారము ల్గులుకం గ
స్తూరీబిందుమరందవాసనలకుం జొంపొందుభృంగంబులో

నా రంజిల్లెడుచూడుర్లన్ దనిపి యానందాబ్ధి నోలాడునా
వీర శ్రీనరసింహుం డెల్లపుడు శ్రీవి న్నమ్ము రక్షించుతన్.

*   *   *   *

గీ. రాజపూజితు వేదశాస్త్రప్రవీణు
సరససాహిత్యలక్షణ చక్రవర్తి
నుభయభాషాకవిత్వధుర్యుని మదగ్ర
జన్ము మ గంటియప్పలాచార్యునెంతు.

సీ. జలజాక్షపరికరాంశప్రభూతాత్ములఁ
బదుగు రాళ్వారులఁ బ్రణుతిచేసి
పంచసంఖ్యల శాస్త్రపారీణుల భజించి
యామునాచార్యుల నభినుతించి
రామమిశ్రుల నతిప్రేమచేఁ గీర్తించి
ఘనుల శ్రీమన్నాథమునుల బొగడి
నె (పె?) రియజియ్యరు శిష్యసురకల్పకము నెన్ని
నూరి తూపురిపిళ్ళ గారిఁ దలచి

గీ. వాసి డెబ్బదినాల్గు సింహాసనముల
గురువుల సమగ్రవైభవాకరులఁ గొలిచి
సిరులనాతల్లిదండ్రుల వరదమాంబ
వెంగళాచార్యుల హృద్వీథి వేడ్క నిలిపి.

*   *   *   *

క. కంటిన్ లక్ష్మణముని నట
కంటిన్ గూరేశదేశికస్వామి మఱి
గంటిన ద్రివ్వరనన్ (?) మఱి
గంటిమహాన్వయముదనరె గణ్యం బగుచున్.

ఆ. సలలితానూరికులచేఁ (?) బ్రశస్తిగన్న
సాధుభట్టారకుఁడు రంగశాయివలన

నిల మరింగంటి వారన్నయింటిపేగ
గురుశిఖామణు లెన్నంగఁ బరిఢవిల్లె.

సీ. ఆసాధుభట్టారకాత్మజుండై దయా
కలితతేజుఁడు పిళ్లగారు పుట్టె
నతనికిఁ బెరియపిళ్లాఖ్యుఁ డాఘనునకు
శ్రీరంగనాథదేశికుఁడు పొడమె
నతనికిఁ దీర్ఘపాదయ్య యాసూరికి
జియ్యగారలు జనించిరి ప్రసిద్ధ
నతనికి యామునుం డాభవ్యమూర్తికి
మాధవగురుఁడు సమ్మతిగఁ గలిగె

గీ. నతనికి జనించె సకల రాజాధిరాజ
రాజమకుటాగ్ర ఘటితచిరత్నరత్న
బహుళనీరాజనాలివిభ్రాజితాంఘ్రి
సరసిజుఁడు చిన్నయాచార్యచక్రవర్తి.

క. తనజననీ గర్భంబున
జనియించెడివేళ నొకభుజంగము కవచై
కనుపట్టియనంతాళ్వా
రను పేరఁబరఁగెఁ జెన్నయార్యుం డెలమిన్.

సి

శ్రీమతంబుప్రతిష్ఠచేసియామణవాళ
యతికి సహాయుఁడై యతిశయిల్లె
సూరినల్లందిఘుళ్ నారాయణస్వామి
భాగినేయతఁ గీర్తిఁ బరిఢవిల్లెఁ

గీ. బంచి (చెఁ ?) పైకంబు మఁడుచులుబ్ధకులకెల్ల
సంటిబోజుఁగుల (గయి ?) విలసిల్లె (ల్లు ?) నిట్టి చెన్న
దేశికునకుఁ దనూజులై తిరుమలయ్య
భట్టరుఁడు సింగగప్పఁడు ప్రబలిరందు.

చ. విరవిర (విరివిగ ?) భట్టరార్యునకు వెంగళనాథుఁడు పుట్టి (పు
[ట్టె?) వారికిన్
బరమత భేది తిర్మలయ భట్టరుఁడుం బ్రభవించిగందులోఁ
దిరుమల శౌరికిం గలిగి తేజముమించిరి వెంగళప్పఁడున్
సరసగురుం డనంతుఁడు ఘనప్రతిభానిధి సింగరప్పఁడున్.

క. సరసుఁడు వెంగళగురుమణి
వరదాంబను బెండ్లియాడె వనజాక్షుండా
శరనిధికన్యారత్నము
వరియించినపోలిక నధిక వైభవ మెసఁగన్.

*　　　*　　　*　　　*

గీ. అట్టిమహిగంటి తిరువేంగళార్యువలన
వరదయాగుణనికురుంబ వరదమాంబ
సిరులసౌందర్య విద్యావిశేషకళల
బలియులైనట్టి యష్టపుత్త్రిలను గనియె.

సీ. ముగురురాజులచేత మ్రొక్కులుగొన్నట్టి
భగవత్సమానుఁ డప్పలగురుండు
వేదవేదాంగాది వివిధార్థసంపత్తి
నతిశయిల్లిన వేంకటార్యమౌళి
కలితసౌందర్యరేఖా విలాసంబులఁ
జెంగలించెడి శ్రీనృసింహవిభుఁడు
కుపితమాయావాది గురుశాస్త్రహరణపా
రగుఁడైన కోనేటి రాయశౌరి.

గీ. సరసశతపద్యలేఖకావిరచనోక్తి
గఁ జగన్నాథసూరు లగ్రజులు గాఁగ
నఱి రంగప్ప నరసింగరప్ప దమ్ము
లై మెఱయువాఁడ భువి సింగరాహ్వయుండ.

మ. సముదీర్ణస్థితి వేంకటేశ్వరుఁడు నాస్వప్నంబునన్ షోడశా
బ్దములన్ మాణవకాకృతి న్నిలిచి వత్సా! యంధ్రభాషానిరో
ష్ఠ్యమహాకావ్య మొనర్పుమీ యనిన సత్యాజ్ఞ మేలాఁగించి మో
దమునన్ జెప్పితి భూమిపైఁ గవిజనాఢ్యుల్ ప్రశంసింపఁగాన్.

మ మును రామాయణమున్ నిరోష్ఠ్యముగ నింపుల్ మీఱ శాకల్యమ
ల్లన తా సంస్కృతభాషఁ జేసె నన నాలాగున్ జెపుల్ నిండఁగా
ఘను జేకొని ధరిత్రిపై నిజముగా వీక్షింపలే డట్టి దేఁ
దెనుఁగుం జేసెద నెల్లెడం గవులకున్ దృష్టాంతమై యేర్పడన్.

మ. వరవందారుజనావళీహృదయ సద్వాంఛార్థకృద్వేంకటే
శ్వరసంపూర్ణకృపాసుధామిళితదీ (ప్రా ?) ప్తామాధురీమార్గవి
స్ఫురితైకైకదినప్రబంధరచనా స్ఫూర్జత్స్వచశ్శ్రీకుఁడన్
నానాధాత్రీశ్వనృపాలసభ్యగణితుండన్ (?) సింగరాచార్యుఁడన్.

End:

ఉత్సాహ. శౌరిహరిసూరివంద్యశాపతాపకోపనే
త్రా (?) రిభూరివైరిహరివాంసనోష్ణలోచనా
నారిదుర్విచారకర్ణనాసికారిదారిని
ర్వారితోగ్రదైత్యగర్వవనకృశానుపావనా.

Colophon:

ఇది శ్రీమల్లక్ష్మీనృసింహావతారవేంకటేశ్వరవరప్రసాదలబ్ధసక
లైశ్వర్యధురీణ యంధ్రభాషానిరోష్ఠ్యాది వింశతి ప్రబంధనిర్మాణ
మౌద్గల్యగోత్రపవిత్ర తిరుమలదేశికపౌత్త్ర వేంగళాచార్యపుత్త్ర
మరిగంటి సింగరాచార్య ప్రణీతంబైన దశరథరాజనందనచరిత్రంబు
నందు సర్వంబును షట్కాండ పంచమాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కఁగా నున్నది. తప్పులు లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

అచ్చులలో "ఉ" వర్ణమును, హల్లులలో "ప" వర్గమును "వ"కారమును రాకుండెడు (నిరోష్ఠ్య) పదములతో రామాయణకథ యాఱుకాండములు నైదాశ్వాసముల ప్రబంధముగా మరిగంటి సింగరాచార్యునిచే రచింపఁబడినది. గ్రంథకర్త వైష్ణవుఁడు. ఆతని వంశవృత్తాంతాదికము పై నుదాహరింపఁబడిన పద్యములఁబట్టి గుర్తించునది. ఆంధ్రభాషయందు నిరోష్ఠ్య ప్రబంధములు రచించినవారిలో నీతఁడే యాద్యుఁడుగాఁ గన్పట్టుచున్నాఁడు. శాకల్య మల్లనయను నాతఁడు రామాయణకథను సంస్కృతమున నిరోష్ఠ్యముగా రచించె నను నానుడిమాత్రము కలదు గాని యయ్యది చేకుఱుటలేదని యీతఁడు చెప్పికొనెను. ఈతఁడు వింశతిప్రబంధముల రచించెనఁట. విశేషములకుఁ బై పద్యములఁ జూచునది.

R. No. **47**

Palm-leaf. $17\frac{1}{2} \times 1\frac{1}{8}$ inches. Foll. 222. Lines, 6 in a page. Telugu

Very much injured.

Presented by Brahmānanda Rao of Cocananda in 1911-12.

కాశీఖండము.

KĀŚĪKHAṆḌAMU.

This is the Telugu version of the Sanskrit work of this name which is a portion of Skāndapurāṇa · by Śrīnātha As the MS., though complete, is much injured, extracts are not given.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత యొకమాదిరిగా నున్నది. తప్పులంతగా లేవు. శైథిల్యము మిక్కిలి కలదు. గ్రంథపాతములును గలవు. పత్రములు కొన్ని తబ్బిబ్బులై యున్నవి.

ఇయ్యది స్కాందపురాణాంతర్గతమగు కాశీఖండమునకు శ్రీనాథ కవిసార్వభౌమునిచేఁ జేయఁబడిన తెలుఁగుసేఁత. ఈసంపుట మతిశిథిలముగా నుండుటచే విషయ వివరణము చేయఁబడదయ్యె.

R No. 48.

Palm-leaf $14\frac{1}{2} \times 1\frac{1}{8}$ inches Foll 77. Lines, 6 in a page. Telugu. Good.

Presented by Brahmānanda Rao of Cocanada in 1911-12.

కర్మవిపాకము.

KARMAVIPĀKAMU.

This is a work in three Āśvasas treating of the sins committed by a person in his previous births, the diseases to which he is liable as a consequence of the sinful acts, the remedial measures to counteract the effects of those acts, etc These Dharmas are said to have been taught by Śuka to Pariksit The author of the work is Narasayya, son of Dhēnuvukonda Jōganna of Puspalagōtra.

Complete.

Beginning:

క. శ్రీసీతాహృద్వల్లభ
వాసవభోగీశవినుత వారిజనేత్రా
వాసవపుత్రవిమర్దన
దాశరథిరామభీమ ! దశరథరామా !

వ. మహనీయగుణ గరిష్ఠుండగు శంకరుండు శాంకరికిం జెప్పినట్లుగాఁ గర్మవిపాకంబు సవిస్తరంబుగా నెఱిఁగించువాఁడై యగస్త్యుఁడాత్రేయున కిట్లనియె.

End:

ఓసూతా ! నీ వెఱుంగనియర్థంబు గోరంతయు లేదు. కావున మ న్నగస్త్యునిచేతఁ గర్మవిపాకం బత్రినందనుండు వినెనని

విందుము. తత్కథాక్రమం బెట్టిది చెప్పవే యనిన వినుమని పూర్వకృత సంచయంబైన దోషంబు నందుటవలన మర్త్యులు రోగంబు ననుభవించుటయు దిపిరి తద్దోషానుభవంబైన నరకంబునం బొందుటయు బదంపడి క్షుద్రాది జంతువులందు సంభవించుటయుఁ దద్దోషపరిహారార్థంబై గో భూ హిరణ్య తిలా న్న జల తటాకవాపీకూపారామదేవతాస్థా (ప?) నంబు లెఱిగించుటయు మఱియు విశ్వరూపునివలన ననుభవంబైన బ్రహ్మహంత (హత్య?) యు భూజలాగ్ని వృక్ష స్త్రీలకుఁ బంచియిచ్చిన విధంబును, వత్సమానంబైన కృత్యంబులును, వ్రత నియమంబును, బుణ్యతీర్థ ఫలవిశేషంబులును, బ్రాహ్మణ ప్రభావంబును, బితృయజ్ఞ ప్రకారంబును శౌచాదివిధియును, వర్ణాశ్రమధర్మంబులును, ఆయుఃక్షైణ్యాభివృద్ధియును, తీగాతురమహత్త్వంబును, బిండోత్పత్తియు, బ్రకృతి నిర్ణయంబును, సాంఖ్యయోగ నిర్ణయంబును, అష్టాంగ నిర్ణయంబును, జెప్పినట్లు సాత్యవతేయుండును, ద్వాపరాంతంబునఁ దత్కథ శుకునకు నెఱింగించెను. ఆ శుకుండు ప్రాయోపవిష్టుండైన యభిమన్యునందనున కెఱిగించె మఱియును,

క. ఈయితిహాసము వినినను
బాయనుగలుషములు మఱియు బహుభాగ్యములన్
? రోయక యనుభవుడైతుది
సాయుజ్యముఁబొందఁగలఁడు జగతీస్థలిపై.

క. ధరణీసురవరపోషా
శరణాగత (సుజన?) పోష సత్యవిభాషా
వరకౌస్తుభమణిభూషా
సురతోషా! వంక్తికంఠశోషిత (వక?) వేషా!

Colophon:

ఇది శ్రీరామచంద్ర వరప్రసాదలబ్ధ కవితా విలాస పుష్పాల గోత్ర పవిత్ర ధేనువుకొండ జోగనాఖ్య పుత్త్రి నరసనామ

ధేయ ప్రణీతంబైన కర్మవిపాకంబను ధర్మశాస్త్రంబునందు సర్వం బును ద్వితీయాశ్వాసము.

గ్రంథాంతమునఁ బ్రతిలేఖకుఁ డిట్లు వ్రాసికొనెను:—

“ భావనామ సంవత్సర శ్రావణ బ ౨ స్థిరవారము నాఁటికి కామరాజు భోగరాజు సంపూర్ణముగా వ్రాసెను.”

(బి-బి.)—

సమగ్రము. కృత్యవతరణము లేదు. ఈ ప్రతియందు విడు వఁబడి యుండును. వ్రాఁత బాగున్నది. నిర్దుష్టము కాదు. శైథి ల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ముఖ్యముగా నిందు మానవు లేపుణ్యకార్యముల మూలమున దుష్కర్మములఁ బోఁగొట్టుకొనఁ గల్గుదురో తెలుపఁబడినది. పై నుదాహరింపఁబడిన గ్రంథాంత భాగమువలన గ్రంథమందలి యావ ద్విషయమును గుర్తింపనగును. కొనకీ ధర్మశాస్త్రము శుకుఁడు పరీక్షిత్తున కుపదేశించినట్లు తెలుచున్నది. తెలుఁగున దీని బుచ్చాల గోత్రోద్భవుఁడును ధేనువుకొండ జోగన్న కుమారుఁడునగు నర సయ్య రచించెను. మూఁడాశ్వాసములు గలవు.

R. No. 49.

Palm-leaf. 15 × 1¾ inches. Foll. 64 Lines, in a page. Telugu. Very much Injured

Presented by Brahmananda Rao of Cocanada in 1911–12.

కృష్ణకర్ణామృతము.

KṚṢṆAKARṆĀMṚTAMU.

This is the Telugu rendering of Līlāśuka's Sanskrit work of this name: by Velgapūḍi Venganakavi.

Complete, but the MS. is so injured that no useful extracts can be given from it.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కఁగా నున్నది. తప్పులుగలవు. శైథి ల్యము మిక్కిలి యెక్కువ. గ్రంథపాతములును మెండు.

ఇది సంస్కృతమున లీలాశుకునిచే రచింపఁబడిన కృష్ణకర్ణామృతమను స్తోత్రగ్రంథమునకు వెల్లపూఁడి వెంగనకవిచేఁ జేయఁబడిన తెలుఁగుసేఁత. ఇందు సంస్కృతశ్లోకములుగూడ వ్రాయఁబడినవి గ్రంథ మతిశిథిలమగుటచే విషయవివరణ మిచ్చుట విరమింపఁబడెను.

R. No. 50

Palm-leaf. $16\frac{7}{8} \times 1\frac{1}{2}$ inches. Foll 225. Lines, 7 in a page Telugu Good.

Presented by K. R. V Krsna Rao Bahadūr, Zamindar of Pōlavaram, in 1911-12.

(*a*) మూర్తిత్రయోపాఖ్యానము.

MŪRTITRAYŌPĀKHYĀNAMU.

Foll. 1*a*-111*b*

A Prabandha in six Āśvasas on the deeds of Brahma, Visnu and Rudra; by Dantulūri Bāparāju, son of Vēnkaṭarāju of Dhanañjayagōtra The author belongs to Ksatriya caste and traceshis descent from the moon. The genealogy given in the work is summarized in the Telugu remarks below. The work is dedicated to God Gōpāla

Complete.

Beginning:

శా. శ్రీలక్ష్మీజలజాక్షియంశములచేఁ జెల్వొందువారిం బదా
ర్వేలన్ స్త్రీల ననేకరూపములతో శ్రీమీఱ నుద్వాహమై
యాలోలాక్షుల నేకరూపమగుసౌహార్దంబుతో నేలుగో
పాలస్వామివసించు మామకమనఃపద్మాంతరాళంబునన్.

క. సేనాపతికులవర్యుల
నానతలక్షకుల ? వేంకటాచార్యుల స
న్మానవహృదయజ్ఞాన త
మోనీరజహితులఁ దలఁచి మ్రొక్కుచు మఱియున్.

గీ. ఆమహాత్ముని సుతులఁ బాదాశ్రయులకుఁ
గరుణధర్మార్థకామ మోక్షము లొసంగ
నాల్గువిధములఁ గనుపట్టునలిననాభు
మూర్తులనుమీఱుఘనుల సత్కీర్తిధనుల.

ఉ. ఆశ్వసికాయవర్ణితగుణాశ్రయపావనచర్యు వేంకటా
చార్యుని సింగరయ్య నతిశాంతవిలాసుని శ్రీనివాసు నౌ
దార్యవివేకలోకవినుతప్రతిభానయధుర్యు రంగనా
థార్యునిఁ బ్రస్తుతింతు వినయాన్వితభక్తిరసోదయంబునన్.

గీ. వారిలోపల నాయందు వార్యమైన
కృప ప్రసాదించి మనుప నంగీకరించి
యలరెడుమహానుభావుఁ బ్రత్యక్షవాసు
దేవు శేషాహిసమవాఙ్మతిప్రభావు.

సీ.

సేనాపతికులాఖ్యజలధిపారి
జాతమైనట్టి రంగపార్యవర్యు
నాత్మఁ దలఁచి యొనర్తు సాష్టాంగనతి.

ఉ. నన్నయభట్టు తిక్కకవి నాచనసోమన నెఱ్ఱప్రెగ్గడన్
సన్నుతభాగతార్థఘటనాచణు దిక్కనసోమయాజి వి
ద్వన్నుతనీయభాగవతవాక్పటు బమ్మెరపోతధీమణిన్
సన్నుతిచేసి యాధునికసత్కవిరాజిఁ బ్రశంసచేసెదన్.

ఉ. మిత్రసమానతేజుఁ డయి మీఱినయచ్యుతరాజమౌళికిం
బౌత్త్రుఁడు వేంకటేంద్రునకు భవ్యగుణోన్నత కోనమాంబకుం
బుత్త్రుఁడు రుక్మిణీరమణభూరికృపాపరిపూర్ణదృష్టికిం
బాత్రమునైన దంతులురిబాపన్న పాలకనామధేయుఁడున్.

* * + +

క. సంతస మందుచునుండఁగ
నంతట నొకనాఁడు మేక రౌదార్యశ్రీ
మంతులు మదగ్రజులు శ్రీ
కాంతాప్యాదమేశభక్తికలితస్వాంతుల్.

ఉ. కీర్తిపరాయణుండు పెదకృష్ణనృపాలుఁడు రాజమాన్యస
ద్వృత్తుఁడైన సింగజనవల్లభుఁడున్ నయశాలిజగ్గభూ
భర్తయు నం బ్రసిద్ధులగు పావనచర్యులు ముప్వురుం దయా
మూర్తులు ధీరచిత్తులుఁ బ్రమోదము మీఱ సభాంతరంబునన్.

* + + +

క. అని బ్రహ్మవిష్ణుశంకర
వినుతకథాప్రథితకావ్యవిరచనకై నే
ననుమతిచేసి తదాదిని
వినిపింతు మదీయవంశవిస్తారంబున్.

* + + +

End:

పం. సనందిగోపగోపికాత్మసమ్మదప్రదాయకా
సనందనాదియోగిరాజసంస్తుతప్రభావకా
సనందకాబ్జచక్రపాణి సత్పదారవిందదా
సనందకోపయతకృపానిశాంతలోచనాంచలా.

Colophon:

ఇది శ్రీమదనగోపాలకృపాప్రసాదసంలబ్ధకవిత్వచాతుర్య
దంతులూరి వంశపర్య ధనంజయ గోత్రపవిత్ర వేంకటరాజపుత్త్ర

సకలసుకవిగణగేయ బాలపక్షమానాథనామధేయ ప్రణీతంబైన మూర్తిత్రయోపాఖ్యానంబను మహాప్రబంధంబునందు సర్వంబును షష్ఠాశ్వాసము.

(వి-షి.)—

సమగ్రము. వ్రాత ముద్దులుగూర్చుచున్నది. తప్పులు లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

పరబ్రహ్మమునకు సత్త్వరజస్తమోగుణ సంసర్గముచే గల్గిన మూర్తిభేదములగు బ్రహ్మ, విష్ణు, శివుల చరిత్రము పంతులూరి బాలపక్షమానాథునిచే గోపాలాంకితముగా నాఱాశ్వాసముల ప్రబంధరూపమున రచియింపబడినది. గ్రంథకర్త పంతులూరి వంశ్యుడును, ధనంజయ గోత్రుడునగు చంద్రవంశపు క్షత్రియుడు. వంశవృత్తాంత మిదె తెలుపబడుచున్నది :—

చంద్రుడు.—చంద్రునకు బుధుడు. బుధునకుఁ బురూరవుండు. ఆతనికి నహుషుడు. నహుషునకు యయాతి. యయాతికిఁ బూరుడు. ఆతనివంశమున భరతుడు జనించె. ఆవంశమున ధర్మరాజాదులు జనించిరి. వారి యన్వయమున విష్ణువర్ధనుడు జననమందెను. తత్సంతతియందు హరిసీమ కృష్ణజనపతి కల్గెను. ఆతనికి భీమరాజు. భీమరాజునకు గన్నరాజు, వెన్నరాజు, సింగరాజు, నను వారు జనించిరి. గన్నరాజు వంశమునఁ గొండధరణీశుడుజన్మించె. ఆతనికి రామ భూపతి, బుస్సమరాజు, నాగన్నృపుడు జనించిరి. అగ్రజుడు రామభూపతికి లకుమదేవి భార్య. వారికి గొండరాజు, చిట్టివిభుడు, అచ్యుతరాజు, ననువారు పుత్త్రులు కొండరాజునకు భార్య లక్ష్మి. వారికి లింగరాజను కుమారుడు జనించె. ఆతనిభార్య కొండమాంబ. వారికి దిమ్మవిభుడను కుమారుడు జనియించె ఆతనికి జగ్గమ్మ భార్య. వారికిఁ బేరరాజు, వేంకటప్రభుడు, లింగరాఘవుడు, శ్రీరామ క్షమానాథుడు కుమారులు. అందుఁబేరరాజునకు యెఱ్ఱమాంబ భార్య. వారికి లచ్చభూజాని కుమారుడు. ఆతనిభా

ర్య సింగాంబ. వీరికి నారాయణరాజు, పేరరాజు కుమారులు. తిమ్మ భూవిభు పేరరాజు తమ్ముఁడగు వేంకటప్రభునకు భార్య కొండమాంబ. వీరికిఁ బెదరామరాజు కృష్ణరాజు పుత్త్రులు-పెదరామరాజు లక్ష్మమాంబయందు వేంకటరాజును గాంచెను-తిమ్మభూవిభు వేంకటప్రభుని తమ్ముడు శ్రీరామరమానాథునకుఁ దిరుమలాంబ భార్య. వీరికిఁ జినరామభూవరుఁడు, పెద్దనృపాలశేఖరుఁడుఁ గుమారులు-చినరామనృపతి సూరమాంబయను భార్యయందు రామభద్రరాజును కుమారుఁ గాంచెను.

గీ. రామనృపతికొండభూమీశుపుత్త్రపౌ
త్త్రనృపతిసుతుల యన్వయంబు
వసుధయందు మిపుల వర్ధిల్లు నీరీతి
దానశౌర్యగుణనిధానమగుచు.

చిట్టనరపతి.—ఆతనిభార్య. అకలమాంబ వారికి వేంకటరాజు, అప్పరాజు, పుత్త్రులు, అప్పరాజు, పెదగోపమాంబ, పినగోపమాంబ యను భార్యలసర్వోరఁజేకొనెను. చినగోపమాంబకు బాఁపనృపాలుఁడు పుత్త్రుఁడు. ఆతనికి నప్పలాంబ భార్య వారికి అప్పరాజు, రామభద్రరాజు, నరసరాజు, సూరరాజు.

గీ. కొండభూజాని రామరాటుకుంజరంబు
రెండవకుమారు చిట్టధాత్రీతలేశు
పుత్త్రపౌత్త్రాదులైనట్టి భూపసుతుల
యన్వయం బిట్లు వర్తిల్లుగవనిలోన.

చిట్టరాజుతమ్ముఁడు అచ్యుతరాజు. ఆతనిభార్య రామాంబ వారికి సింగరాజు, బాఁపరాజు, చిట్టరాజు, వేంకటరాజుననువారు పుత్త్రులు. సింగరాజు భార్య వేంకటాంబ. వారికి అచ్యుతరాజు, చిన్నకృష్ణరాజు కుమారులు. అచ్యుతరాజు భార్య పెద్దాంబ. వీరికిరామరాజు, సింగరాజు, జగ్గరాజు, వేంకటాద్రి అనువారు

నల్వురు కొడుకులు. అచ్యుతరాజు తమ్ముఁడు చిన్నకృష్ణరాజు భార్య లక్ష్మమాంబ. వీరికి నరసన్నపాలుఁడు కొడుకు. సింగరాజు తమ్ముఁడు బాఁపరాజు. ఆతనిభార్య సింగమాంబ. సింగరాజు తమ్ముఁడుచిట్టిరాజు భార్య గంగమాంబ. వీరికి సింగరాజు కొడుకు. చిట్టిరాజు తమ్ముఁడు వేంకటరాజు. పిన్నమరాజు పర్వతరాజు కూఁతురగు కోమాంబను బెండ్లియాడెను. వీరికిఁ పెద్దకృష్ణరాజు, సింగరాజు, జగ్గరాజు. బాఁపరాజు, (ఈతఁడే యేతద్గ్రంథకర్త) అను నల్వురు కొమాళ్లు పెదకృష్ణరాజు భార్య నరసమాంబ. వీరికి రంగరాజు, వెంకటాద్రి, నారాయణుఁడు, [illegible]ఁడు, ననువారు నల్వురు కొడుకులు. సింగరాజు భార్య పేరమాంబ. వీరికి గోపరాజు, దేవరాజు, వేంకటపతి, యనువారు పుత్త్రులు. జగ్గరాజు భార్య మాదపదేవి. వీరికి శ్రీకృష్ణరాజు కొడుకు. బాఁపరాజు (గ్రంథకర్త)కుఁ బద్మనాభుఁడు, దేవన్న, ఆదినారాయణుఁడు, కోనరాజు కొడుకులు.

"ఏవం విధ . . . . . రామరాజకిశోర ప్రసవసమగ్ర దంతులూరి వంశపారిజాత మహీజాత[illegible] కాండం బనవెలయుకొండమహీజాని కుమారత్రయంబునందు [illegible] జుండైన రామరాజచూడామణివంశం బిబ్బిధంబునఁ [illegible] తంపరై వర్ధిల్లుందదనుజుండు :—" అతని తమ్ముఁడు బుస్సరాజు. ఆతనిభార్య సింగమ. వారికి రామరాజు, నరసింహరాజు, కొడుకులు. నరసింహరాజునకు నెల్లమాంబ, నరసమాంబ యను వారు ఇద్దరు భార్యలు. ఎల్లపదేవికిఁ బేరన్నపతిజనించె ఆతఁడు లకమ్మ దేవియందు నరసరాజును బుస్సరాజును, [illegible] యను భార్య యందుఁ జిన నరసరాజును గాంచెను. పెద్ద నరసరాజు లక్ష్మి యను భార్యయందుఁ బేరరాజును గాంచెను. అతని తమ్ముఁడు బుస్సరాజు సూరమాంబయందుఁ బేరరాజుఁ గాంచెను. మొదటిబుస్సరాజుకొడుకు నరసరాజు, రెండవ భార్యయైన నరసమాంబయందుఁ దిమ్మరాజు, సింగరాజు, నను కొమారులఁ గాంచెను. తిమ్మరాజు

సర్వపదేవియందు, నరసన్నృపుఁడు పెద్దవిభుఁడు ననుకొమరులఁ గాంచెను. ఆ యిద్దఱిలో నరసరాజు లచ్చమను బెండ్లియాడి వెలసెను. పెద్దరాజు రంగపయను సతియందుఁ దిమ్మరాజు, కృష్ణరాజు, పేరరాజు, నరసరాజు, జగన్నాథరాజు, వేంకటాద్రి, నాగనాయకుఁడు, నను కొమారులఁగాంచెను. తిమ్మరాజుతమ్ముఁడు సింగరాజు సర్వమయను భార్యయందు నరసరాజు, చినన్నృసింహుండు, కృష్ణరాజు, నను కొమరులఁ గాంచెను. "ఇవ్విధంబునఁ గొండనృపాలుని రెండవకుమారుండైన బుస్సుకరనాథునన్వయం బభివృద్ధి నొందఁదనుజుండు" నాగనృపాలుఁడు లింగరాజుఁ గాంచెను. లింగరాజు కొడుకులు సూరరాజు, నాగరాజు.

(b) ధరాత్మజాపరిణయము.

DHARĀTMAJĀPARIṆAYAMU

Foll. 112a—170a

This is a poem in four Āśvāsas, each stanza of which is so composed as to give two meanings. The poem therefore describes the marriage of Lakṣmī and Pārvatī with Viṣṇu and Śiva, respectively. The author of the work is Kottalanka Mṛtyuñjaya, son of Viśvanātha, according to the colophons at the end of each Āśvāsa. But according to the introduction the author is Allūri Apparāju. Perhaps Mṛtyuñjaya fathered this work on Apparāju for the sake of money. The genealogy of Apparāju given in the work is summarized below in the Telugu remarks. The work is dedicated to Hari. This MS. contains commentary for difficult passages.

Complete.

Beginning:

శా. శ్రీకాంతామణిసర్వలోకనికరక్షేమంకరాత్యున్నత
శ్రీకారుణ్యకటాక్షు నిత్యముఁ దనుఃసేవింపఁగాఁ గోరి య

స్తోకప్రేమముచే భుజాంతరమునందు న్నిల్పఁ జెల్వొందులో
కైకారాధ్యుని శ్రీహరిం దలఁతు నిత్యానందరూపాన్వితున్.

* * * *

ఉ. ఎల్లజగంబులం గరుణ నేలుమహాత్ముని నిందిరామనో
వల్లభు నాశ్రయించి నిరవద్యతదీయకృపావిభూతి భూ
వల్లభసత్సభాబుధవర్ణ్యకవిత్వనిరూఢిఁ గన్నశ్రీ
యల్లురివంశసంభవుఁడ నప్పనృపాలకనామధేయుఁడన్.

* * * *

వ. అని సంతసించి సర్వదేవతాసార్వభౌముండైన శ్రీహరి పేర నిక్కావ్యం బంకితము సేయువాఁడనై తదాదియందు మదీయ వంశ విస్తారం బభివర్ణించెద.

End:

స్రగ్విణి. భోగిపర్యంకసాభోగభోగాన్వితా
యోగిహృత్పంకజసంయోగిపాదాంబుజా
వాగమేయప్రభావాగమాంతస్తుతా
యాగభుక్సేవ్యమాయాగరిష్ఠక్రియా !

Colophon:

ఇది శ్రీమద్భవానీశ్వర శాశ్వత కృపాపాత్ర క్రొత్తలంక విశ్వనాథపుత్త్ర సహజపాండిత్య మృత్యుంజయ నామధేయప్రణీతంబైన ధర్మాత్మజాపరిణయంబను ప్రబంధంబున సర్వంబును జతుర్థాశ్వాసము.

ప్రతిలేఖకుఁడు గ్రంథాంతమం దిట్లు వ్రాసికొన్నాఁడు :—

"విళంబిసంవత్సర కార్తిక శు ౧3 శుక్రవారముఃఅను వడ్డాది సుబ్బన్నకుమారుడు వెంకట్రాయుడు సంపూర్ణముగా వ్రాసెను".

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత ముద్దులు గూర్చుచున్నది. తప్పులు లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది నాల్గాశ్వాసముల ద్వ్యర్థికావ్యము. లక్ష్మీ పార్వతుల వివాహకథ లిం దేకముఖమున వర్ణింపఁబడినది. కృత్యవతరణమున గ్రంథకర్త యల్లూరియప్పన్నపాలుఁ డయినట్లు కలదు. ఆశ్వాసాంతగద్యములు క్రొత్తలంక మృత్యుంజయకవి పేర నున్నవి. మృత్యుంజయకవియే గ్రంథమును రచి చి ధనలాభముచే నా యప్పన్నపాలుని పేరఁ బ్రకటించినట్లు తెలఁపవలసియున్నది. నతఁడే కొన్ని గ్రంథములనుగూడ దానురచించి యీతఁ డన్యుల పేళ్లతో బ్రకటించెను. ఈ ప్రతియందుఁ గ్లిష్టములగు పెక్కు పద్యములకు వ్యాఖ్యసయితము వ్రాయఁబడియున్నది. ఈ గ్రంథము శ్రీహరి కర్పింపఁ బడెను. అల్లూరి యప్పన్నపాలుని యన్వయక్రమమిదె తెలుపఁబడుచున్నది.

సూర్యవంశమున మాధవవర్మ యనురాజు జనించెను. ఆ రాజువంశమున నల్లూరి మల్లనృపాలుఁడు పుట్టెను. అతఁడు వేమాంబ యనెడు వనితయందు బసవనృపాలుని గనెను. అతఁడు సూరమయను భార్యయందు వేమభూపతి, తిమ్మరాజు, వల్లరాజు, పినతిమ్మశౌరి, యను కొమరులఁ గాంచెను. అందు వల్లరాజు, అబ్బమదేవియందుఁ బెదబాపిరాజు, వేమనృపాలుఁడు, కన్నరాజు, పినబాపిరాజు, బసవరాజు, విస్సరాజు, రాయరాజు, నను నేడ్వురు పుత్త్రులంబడసె. వారలలో బసవరాజు, అక్కపదేవియను పత్నియందు, అప్పరాజు, వల్లరాజు, వేంకటరాజు, కృష్ణరాజు, అబ్బరాజు, బాపరాజు, నరసరాజు, లింగరాజు, నను కొడుకులఁ బడసెను. పెద్దవాఁడగు నప్పరాజు సూరమాంబయను భార్యయందు బసువరాజు, అక్కరాజు, బాపరాజు, పేరరాజు, నను కొమరులఁ గాంచెను. బసువరాజు, అబ్బమదేవి రామాంబయను వెలఁదులఁ బెండ్లియాడి రామాంబయందు వేంకటరాముఁ డనుకుమారుఁ గాంచెను. బసువరాజు తమ్ముఁడు అక్కరాజు రామాంబయను భార్యయందుఁ బెద్దరాజు, అప్పరాజు (ఏతత్కృతి కర్తయైనవాఁడు) అను సుతుల నిద్దఱఁగాంచెను. పెద్దరాజు లక్ష్మమాంబను బెండ్లి

యాఁడె. వాగకి బాఁపరాజు, వేంకటపతిరాజు, నను నిద్వురు కొడు
కులు కల్గిరి. అక్కరాజు తమ్ముఁడు బాఁపరాజు, గుర్వమాంబ
నుద్వాహమయ్యెను. బాఁపరాజు తమ్ముఁడు పేరిరాజు వేంకటాం
బను బెండ్లియాడె. ఈ యిర్వురకు వేంకటాద్రి, అప్పరాజు,
మాధవరాజు, బసువరాజు, నను కొమరులు జనించిరి.

(c) ప్రబోధచంద్రోదయము.

PRABŌDHACANDRŌDAYAMU.

Foll. 171*a*—214*b*.

This is a Prabandha in five Āśvāsas giving a Telugu version of Krsnamiśra's Prabōdhacandrōdaya which is an allegorical drama expounding the principles of the Advaita Vēdānta. The work was composed by Mallaya, son of Nandi Siṅgaya and Siṅgaya, the Malayamāruta, son of Ghanṭa Nāgaya; and it was dedicated to Pesalavāya Gangayāmātya. The portion in the introduction narrating the genealogy of the poet's patron is omitted in this MS. and hence not given. Otherwise the work is complete. Vārāhapurāna is another work composed by the author and it was dedicated to Narasarāju, father of Krsnadēvarāya.

Beginning:

శా. శ్రీ నిత్యంబుగ నిచ్చు నాహరివిరించిస్తంబపర్యంత మీ
నానాజీవులలోన రత్నములలోన న్సూత్రముంబోలెఁ దా
లీనుం డయ్యు జగత్కరండకనిచోళీభావముం దాల్చుబో
ధానందైకమయుండు శంకరుఁ డనంతామాత్యగంగయ్యకున్.

(కృతిపతి వంశవర్ణనముగల గ్రంథభాగ మొకకొంత యీ ప్రతి యందు విడనాడఁబడెను.)

సీ. సరిలేనినీతిచాతురిచేత రాజ్యతం
త్రంబులు నడిపిననుడుపుఁ గాని

యనిశంబుఁ బుష్పచందనవనితాది సౌ
　ఖ్యంబుల నందిన నందుఁ గాని
సంగీతసాహిత్య సరసవిద్యావినో
　దంబులఁ దగిలినఁ దగులుఁ గాని
స్వామిహితాసక్తి సదవనాసదనుశా
　సనలీల జరిపిన జరుపుఁ గాని

గీ. నీళ్లలోపల సరసిజినీదళంబు
సరణి నిర్లేపుఁడైన సంసారయోగి
సందియము లేదు ప్రత్యక్షశంభుమూర్తి
యీయనంతయ గంగమంత్రీశ్వరుండు.

క. అని శివపూజావసర
మ్మున దీవనలిచ్చి పొగడి బుధులుఁ గవులు ని
ట్లని పలికిరి కౌతుకమున
గనబల(?)శృంగావతీర్ణగంగారభటిన్.

ఉ. ఈదృశవర్తనంబునకు నెక్కుడువన్నె యగుం బ్రబోధచం
ద్రోదయ మంధ్రభాష నతియోగ్యకవీంద్రునిచే నిజాంకితం
బైదిశలన్ బ్రసిద్ధముగ నాదినఁ గస్తురితావి హైఁడిశిన్
మేదురహేమకాంతిధరణిన్ మృగనాభికిఁ గల్గులాగునన్.

*　　*　　*　　*

క. అనవుడు ననంతవిభుగం
గనవారలఁ జూచి యీమహానాటకమున్
దెనుఁగునఁ బ్రబంధశయ్యకు
నొనగూర్పఁగ నేర్చు సుకవు లుర్విఁ గలరే.

వ. అని పలికిన,

సీ. కలరు కౌశికగోత్ర కలశాంబురాశిమం
　దారంబు సంగీతనంది నంది

సింగమంత్రికిఁ బుణ్యశీల పోచమ్మకు
నాత్మసంభవుఁడు మల్లయమనీషి
యతనికి మేనల్లుఁ డంచిత భారద్వాజగో
త్రాగ్రామచైత్రోదయుంబు ఘంట
నాగధీమణికిఁ బుణ్యచరిత్ర యెల్లమాం
బకుఁ గూర్మితనయుండు మలయమారు

గీ. తావ్వాయుఁడు సింగనార్యుండు నమృతవాక్కు-
లీశ్వరారాధకులు గాంతు లిలఁ బ్రసిద్ధు
లుభయభాషల వేర్పరు లుపమరులు స
మర్థు లీకృతిరాజనిర్మాణమునకు.

వ. అని పలికిన వారలం గను గొని వికసితవదనారవిందుండై మీతలంపు నాతలంపు నేకంబయ్యె నిదియ సరిలేని శుభనిమిత్తంబని నూతనకనకరత్నమయమహాస్థానమంటపంబునకు వచ్చి మమ్ముఁ బిలిపించిన మేమును . . . . కొలువున్న తన్మంత్రిశేఖరుం గనుంగొని పరమహర్షంబుతో నాశీర్వదించిన నతండు,

* * * *

క. నేరుపరి పోహణించిన
హారము వెలయెక్కు-లీల నతిశయముగ నా
పేరఁ దెలిఁగింపవలయును
సారపుఫణితులఁ బ్రబోధచంద్రోదయమున్.

తే. అనిన సౌందర్యలక్ష్మికి యౌవనోద
యంబు దొరకినగతి నిమ్మహాప్రబంధ
మునకుఁ బతివైతి మాకు నపూర్వమైన
కీర్తి గలిగె నటంచు నంగీకరించి.

సీ. . . . .

గీ. అట్టిసర్వేశుతోడి తాదాత్మ్యమహిమ
గలిగి పరిపూర్ణభావ విఖ్యాతులైన
దక్షిణామూర్తి దేశికోత్తము నఘోర
శివుఁ భజియించి యేకాగ్రచిత్తములను

క. బాధ్యప్రబోధబోధక
తాధ్యాసీనాత్మ తన్మయస్ఫురదెరనా
రాధ్యానుగ్రహసంతత
శుద్ధ్యంతఃకరణునకును సుగుణాంబుధికిన్.

* * * *

వ. అభ్యుదయపరంపరావాప్తిగా మారచియింపఁ బూనిన ప్రబోధచంద్రోదయంబను మహాకావ్యంబునకుఁ గథాసూత్రం బెట్టిదనిన.

* * * *

Canto 4 ends —

క. ప్రఖ్యాతనాచికేతూ
పాఖ్యాన మహాప్రబంధ పరిమళితసుధీ
వ్యాఖ్యాన శ్రవణోదిత
సౌఖ్య సంఘటితచిత్త శంకరసఖ్యా.

End:

మంగ. శ్రీకరుణ శీతకరశేఖరసరోజభవ సేవితధనేశ్వరరమాస్యో
దారవివిధోపనిషదర్థనిహమైక నిలయ ప్రతిభనిర్మలచరిత్రో
దారశిబికర్ణవిబుధక్షితిజ ఖేచరవదాన్యగుణ జైత్రఘనదాన
స్ఫారశిబికాధవళచామరతురంగకరిసంఘయుతమంగళ
[మహాశ్రీ.

Colophon:

ఇది శ్రీమదుమామహేశ్వర వపాదలబ్ధ సారసారస్వతాభినంది నందసింగయామాత్యపుత్త్ర మల్లయమనీషితల్లయ(జ ?) మలయ

మారుతాభిధాన ఘంటనాగయప్రధానతనయ సింగయకవిపుంగవ ప్రణీతంబైన ప్రబోధచంద్రోదయంబను మహాప్రబంధంబునందు సర్వంబును బంచమాశ్వాసము.

ప్రతివిలేఖకుండు గ్రంథాంతమం దిట్లు వ్రాసికొన్నాఁడు :—

"విళంబి సంవత్సర కార్తిక బ ౨ ఆదివారము వఱకు వడ్డాది సుబ్బన్న కొమారుడు వేంకట్రాయడు ప్రబోధచంద్రోదయమును సంపూర్ణముగా వ్రాసెను."

(వి-వి.)—

సమగ్రము కాని, కృత్యవతరణమున కృతిపతివంశవర్ణనపుం బద్యములు పెక్కు విడనాడఁబడెను. వ్రాంత చక్కనైయున్నది. తప్పులు లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతము లింతకంటె లేవు.

ఇది సంస్కృత భాషయందుఁ గృష్ణమిశ్రుని చే రచింపఁబడిన ప్రబోధచంద్రోదయమను నద్వైతవేదాంత ప్రతిపాదకమగు నాటకముఁబట్టి, నందిసింగయ కుమారుఁడగు మల్లయ చేతను, నాతనికి మేనల్లుఁడును ఘంట నాగయ కుమారుఁడును మలయమారుత బిరుదాఖ్యుఁడును నగు సింగయ చేతను రచింపఁబడిన యైదాశ్వాసముల ప్రబంధము. పెసలవాయాన్వయుఁడగు గంగయామాత్యున కిది యంకితము సేయఁబడినది. కృతిభర్త వంశాదివృత్తాంత మీ ప్రతియందు విడువఁబడియుండుటచే నీ విషయ మింతకంటె నిందు విశేషించి తెలుపఁ గుదురదయ్యె. ఈ కవుల చేతనే వారాహపురాణము కృష్ణదేవరాయల తండ్రియగు నరసరాజునకుఁ గృతిగా రచింపఁబడెను. గ్రంథకర్తలను గూర్చి విశేషములు పై నుదాహరింపఁబడిన పద్యములఁబట్టి కనుఁగొనునది.

(*d*) భోజరాజీయము.

BHŌJARĀJĪYAMU.

Foll. 215*a*—225*b*

This contains a number of moral stories connected with king Bhōja. The author of the work is Anantāmātya. This MS.

begins in the course of the sixth Āśvāsa and breaks off in the seventh. Hence extracts relating to the author are not given here (వి-పి.)—

అసమగ్రము. ఆఱవ యాశ్వాసమున సగమునుండి యేడవ యాశ్వాసమున సగమువఱకే కల౯. వ్రాంత బాగున్నది. తప్పులు లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఈ ప్రబంధ మనంతామాత్యునిచే రచింపఁబడినది. గ్రంథమున నత్యల్పభాగమే యుండుండుటచే విషయవివరణము కావింప రాదయ్యె.

R No. 51.

Palm-leaf. 16 × 1⅛ inches Foll. 122 Lines, 6 in a page. Telugu. Injured.

Presented by the same owner as the last in 1911–12.

షట్చక్రవర్తిచరిత్రము.

SAṬCAKRAVARTICARITRAMU.

This is a Prabandha in eight Āśvāsas narrating the story of six emperors of olden times, viz., Hariścandra, Nala, Purukutsa, Purūravas, Sagara and Kārtavīryārjuna. The author of the work is Mallāreḍḍi, son of Kacabhūpāla of Rāculḷagōtra. The work is dedicated to God Siddharāmēśvara worshipped in the shrine at Bikkanavōl in the Gōdāvari district.

The work in this MS. is complete, but a portion in the introduction is wanting.

Beginning :

క. శ్రీమద్భూమీధరపు
త్త్రీమణి కుచకుంభికు భమృగమదవిదిత
శ్యామలకోమలవక్షో
దామున కభిరామభూమిధరధామునకున్.

End :

తో. శక్రసుతక్రమ శౌర్యసకాశా
చక్రధరస్తుత శక్రసకాశా

శుక్రదృగాహత శుక్రదృగాశా
విక్రమసిద్ధనివేశ మహేశా।

Colophon :

ఇది శ్రీమద్బికఱనవోలిపట్టణ ప్రసిద్ధ సిద్ధసరస్తటావలంబ సాంబ సిద్ధరామేశ్వర వరప్రసాదసమాసాదితసంస్కృతాంధ్రభాషా కవితా రసపోషణవిశేషతాచమత్కార గురుభక్తివిహార రాచుళ్ల గోత్రపవిత్ర కాచభూపాలపుత్త్ర బుధజనవిధేయ మల్లారెడ్డి నామధేయ ప్రణీతంబైన షట్చక్రవర్తిచరిత్రంబను మహాప్రబంధంబునందు సర్వంబు నష్టమాశ్వాసము.

ప్రతి విలేఖకుఁడు గ్రంథాంతమం దిట్లు వ్రాసికొనెను :—

“భావనామ సంవత్సర పుష్యశు ౧౦ శుక్రవారము రోజున మూఁడు యామాలవఱకు మడపా లక్ష్మీనారాయణుఁడు షట్చక్రవర్తి చరిత్ర అనే ప్రబంధము అనుమంచి జగన్నాథము వ్రాసిన ప్రతిచూచి తన ఖాసాకు శ్రీరామార్పణంగా వ్రాసుకొనెను.”

(వి-వి.)—

మొదలు లేదు, షష్ఠ్యంతములనుండి తుదదనుక సమగ్రముగఁ గలదు. వ్రాఁత చక్కఁగ నున్నది. శైథిల్యము కలదు. గ్రంథపాతములు గలవు. తప్పు లంతగా లేవు.

ఈ యెనిమిదియాశ్వాసములప్రబంధమందు హరిశ్చంద్రుఁడు, నలుఁడు, పురుకుత్సుఁడు, పురూరవుఁడు, సగరుఁడు, కార్తవీర్యార్జునుఁడు నను నాఱుగురు చక్రవర్తుల చరిత్రములును వర్ణింపఁబడినవి. రాచుళ్లగోత్రజుఁడును, గాచభూపాల పుత్త్రుఁడును నగు మల్లారెడ్డి గ్రంథకర్త. గోదావరీ మండలమందలి బికఱనవోల్పట్టణమందు వెలసిన సిద్ధరామేశ్వరస్వామి కీకృతి సమర్పింపఁబడెను.

R. No. 52

Palm-leaf. 16½ × 1¼ inches. Foll 67. Lines, 6 in a page. Telugu. Injured.

Presented by Brahmānanda Rao of Cocanada in 1911-12.

షట్చక్రవర్తిచరిత్రము.

ṢAṬCAKRAVARTICARITRAMU.

Same work as the above.

Āśvāsas six to eight.

(వి-వి.)—

అసమగ్రము. ఆఱవ యాశ్వాసమునుండియే కలదు. శైథిల్యము కలదు. గ్రంథపాతములు అల్పముగాఁ గలవు. వ్రాఁత బాగున్నది. తప్పు లంతగా లేవు.

ఇది నెం 51 రున వర్ణితమగు గ్రంథమే.

గ్రంథాంతమున నాలుగురు చక్రవర్తులను గీర్తించెడు సీసపద్యము లేడు గలవు.

R No 53.

Palm-leaf. 11 × 1¼ inches Foll 189 Lines, 5 in a page Telugu. Good.

Presented by K. R. V. Kṛṣṇa Rao Bahadūr of Pōlavaram in 1911-12.

పంచతంత్రి.

PAÑCATANTRI.

This is the Telugu rendering of the Sanskrit Pañcatantra. by Dūbagunta Nārāyana. The introduction is wanting in this MS. and the work breaks off in the fourth Tantra.

Beginning:

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నా యొనర్పఁబూనిన పంచతంత్రియను మహాప్రబంధంబునం గల కథలకు నలంకారంబుగా వర్ణింపం దగిన పాటలీపురం బెట్టి దనిన.

End:

ఉ. గుండియఁ బుచ్చి చెఌ కొనకొమ్మపయింబదిలంబుచేసినే
నుండుము నట్టిభారమున కోర్వక యప్పుడు నేఁడు నే సభా
గ్యండను నీకు సకలంబుకుఁగూర్చిన పొత్తునిము న్నెఱింగి లే
కుండుటఁ జేసియేమని . . . . .

(వి-వి.)—

అసమగ్రము. గ్రంథావతరణము లేదు. లబ్ధనాశమను నాల్గవ తంత్రము కొంతభాగమువఱకే కలదు. వ్రాఁత యొకమాదిరిగా నున్నది. తప్పులంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది సంస్కృతమునఁ గల పంచతంత్రియను నీతిశాస్త్రమునకు దూబగుంట నారాయణ కవిచేఁ జేయఁబడిన తెల్గుసేఁత. అసమగ్రముగ నుండుటచే నిందు విషయవివృతి చేయఁబడదయ్యెను.

R No. 54.

Palm-leaf. 13¾ × 1¼ inches Foll. 86 Lines, 7 in a page Telugu. Good.

Purchased by P. D. Śrīnivāsa Śāstri of Tonjore in 1910-11.

(*a*) పరమానందశతకము.

PARAMĀNANDAŚATAKAMU.

Foll. 1*a*—8*a*

This consist of 111 Kandapadyas in praise of Visnu and Śiva, and treating of Advaitic oneness of the universe: by Paramānandayatīndra. He is also the author of Dattātrēyaśataka and Sampangimannaśataka. Wants Padyas 31 to 39.

Beginning:

క. శ్రీవర గిరిజానాయక
గోవింద లలాటనేత్ర గోకులతిలకా
భావజసంహార హరిహర
భావాత్మక శివ ముకుంద పరమానందా !

క. దైవము లిద్దఱు నేకో .
దేవాదిస్మృతులవలనఁ దెలియఁగ నొకటే
భావించెద మిము నేకీ
భావంబున శివముకుంద ! పరమానందా !

End:

క. పరమానందయతీంద్రముని
విరచిత మీశతక మిలను విఖ్యాతముగా
గురుతింపఁ జగదధీశ్వర
పరమాత్మా ! శివముకుంద ! పరమానందా !

పరతత్త్వం బిది శతకము
పరమరహస్యంబు ముక్తిభాజన మిలలోఁ
బరయోగవిలాసం బిది
పరమాత్మా ! శివముకుంద ! పరమానందా !

క. హరి హర గిరిధర పురహర
గరుడధ్వజ నీలకంఠ కనకాంబర శం
కర మాధవ గౌరీధవ
పరమాత్మా ! శివముకుంద ! పరమానందా !

(వి-వి.)—

అసమగ్రము. 1 మొదలు 30 వఱకును, 40 మొదలు 111 వఱకును, సరిగా నున్నవి. ముప్పదవ పద్యమునుండి నలుబదవ పద్యమువఱకు వ్రాయఁబడి యుండలేదు. వ్రాఁత తిన్నగనే యున్నది. తప్పులు లేవు. శైథిల్యము లేదు.

పరమానంద యతీంద్రునిచే "శివముకుంద ! పరమానందా" యను మకుటముతో నీ కందపద్య శతకము రచింపఁబడినది. దీని యందద్వైత వేదాంతవిషయమును నీతియును బ్రతిపాదింపఁబడినవి. ఈ పరమానంద యతీంద్రుఁడు దత్తాత్రేయ శతకమును, సంవఁగి మన్న శతకమును గూడ రచియించె.

(*b*) దత్తాత్రేయశతకము.

DATTĀTRĒYAŚATAKAMU.

Foll. 9*a*—15*b*.

This consists of 112 Kandapadyas addressed to Dattātrēyayōgi and treating of Advaita Vēdānta and Yōga: by the same author as the last.

Complete.

Beginning:

క. శ్రీవిలసిత వరసంయమి
సేవిత పాదారవింద చింతితఫలదా
కావుము మము నెల్లప్పుడు
తావరముగ గుణవిధేయ ! దత్తాత్రేయా !

క పరమానందయతీంద్రుఁడఁ
బరమవివేకానుబంధభాగ్యోన్నతిచే
వివరించెదఁ గృతిఁ గైకొను
తరమిడి కరుణావిధేయ ! దత్తాత్రేయా!

End:

క. తనగురు వెవ్వఁ డెఱుంగును
తన కందఱుగుట్టు లెల్లఁ దగఁ గనిపించున్
దనగుట్టు తెలియు నతఁడున్
దనవలెనే ముక్తుఁడాయ దత్తాత్రేయా !

శా. శ్రీవిఖ్యాతిగ నాత్మతత్త్వరచనాసిద్ధాంతవాక్యార్థముల్
ఠీవి స్త్రీలకుఁ గద్యపద్యములఁ బ్రౌఢిం జెప్పి యర్పించితిన్
దేవా ! కైకొను భక్తవత్సలతఁ బ్రీతిన్ నన్ను రక్షింపు ప్ర
జ్ఞావిర్భూతప్రమోదచిత్తమున దత్తాత్రేయయోగీశ్వరా !

(వి-వి.)—

సమగ్రము. 112 పద్యములు గలవు. వ్రాఁత తిన్నగనే యున్నది. తప్పు లెడనెడఁ గలవు శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

"దత్తాత్రేయా" యను మకుటముతో మఱియు నీ కంద పద్యశతకము పరమానంద యతీంద్రునిచే రచింపఁ బడినది. ఇం దద్వైత వేదాంతవిషయమును యోగవిషయములును బ్రతిపాదింపఁ బడినవి. ఈ పరమానందయోగీంద్రుఁడు, సంపఁగిమన్నశతకమును, బరమానంద శతకమును కూడ రచియించెను.

(c) సంపఁగిమన్నశతకము.

SAMPAÑGIMANNAŚATAKAMU.

Foll. 40a—47a. Foll. 16a—23a.

This consists of 116 Kandapadyas addressed to Sampangimanna and treating of Vēdānta as in the last: by the same author.

Complete.

Beginning:

క. శ్రీమానినీమనోహర
సోమార్క విశాలనేత్ర సురనుతచరణా
దామోదర నీలమణి
శ్యామా నను బ్రోవవన్న సంపఁగిమన్నా!

క. పరమానందయతీంద్రుఁడఁ
బరిపూర్ణుఁడనైన నీదుభక్తుఁడ నెలమిన్
విరచించెద నొకశతకము
శరణాగతసుప్రసన్న! సంపఁగిమన్నా!

క. విను చెప్పనేరనైనను
ఘనమే నతిగనుకఁ గూరగాయకవిత్వం
బనక కృపామతిఁ గైకొను
సనకాదిమునిప్రసన్న! సంపఁగిమన్నా!

End

క. వినుము మృదువచనరచనలఁ
దనరఁగఁ గృతి లోకసమ్మతంబుగ వెలయన్
ఘనయోగివరులు మెచ్చగ
నన బరమానందతీర్థయతి రచియించెన్.

1045

...Y SASTRI
... INSTITUTE,
84. R. H ... MADRAS-4.

(ఖి-ఖి.)—

సమగ్రము 116 పద్యములు గలవు. వ్రాఁత తిన్నగ నున్నది. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

"సంపఁగిమన్నా" యను మకుటముగల యీ కందపద్య శతకము పరమానంద యతీంద్రునిచే రచింపఁబడినది. నీతి, అద్వైత వేదాంతము, నిందుఁ బ్రతిపాదింపఁబడినవి. ఈ పరమానందయతీంద్రుఁడు పరమానందశతకము, దత్తాత్రేయశతకము నను గ్రంథములఁగూడ రచియించెను.

Foll. 23*b*, 24 and 25 contain some Padyas from four different works as detailed below:—

గ్రంథాంతమున నాల్గు పుటలలో 4 చెన్నమల్లు సీసములును నే గ్రంథములలోనివో 3 యోగశాస్త్రవిషయ ప్రతిపాదకములగు సీసపద్యములును, "తారక బ్రహ్మనామ ! సీతాభిరామ" అను మకుటపు సీసపద్యమొకటియు, యోగీంద్రవర్య శతకపుఁ బద్యమొకటియుఁ గలవు.

R. No. 55.

Palm-leaf. 16½ × 1½ inches. Foll 116. Lines, 6 in a page. Telugu. Good.

Presented by K. R. V. Kṛṣna Rao Bahadūr, the Zamindar of Pōlavaram, in 1911–12.

పార్వతీపరిణయము.

PĀRVATĪPARIṆAYAMU.

This is a Prabandha in six Āśvāsas describing the birth and marriage of Pārvatī: by Rāyaraghunātha Tondamān, son of Vijayaraghunatha of Pudukōta and pupil of Mahōddanḍakavi. His son, Nudurupāṭi Veṅgana, who is a Velanāṭi Brahmin and author of Āndhrabhāsārṇava, lived in the court of this royal author. The work is dedicated to God Gōkarṇēśvara worshipped at Pudukōṭa.

Complete.

Beginning:

శా. శ్రీమత్పర్వతరాజకన్యను వరించే వేళఁ దన్మాత సో
మ్మేమైనానిడుమన్న నెట్లనుచు మున్నే యోజనం జేసె నా
హేమాద్రిన్ మణులం జెలంగుటను జూపెచ్ఛన్ వలెన్ బట్టితా
గీ మెల్లన్ రజతంబుచేయునసితగ్రీవుండు నన్ బ్రోవుతన్.

క. సరసీరుహాభవవనితా
కరయుగఘుణఘుణితరత్నకంకణనినద
స్ఫురితరసభరితమృదుపద
విరచితకావ్యశతకార్య వెంకన్నార్యన్.

వ. కాంచి స్వప్నంబొకటి కంటి వినుమన నతండు పెద్దలకుఁ దెలుపుమన నీ కన్న నెవరని యతనిఁ జూచి.

* * * *

గీ. ముందు వెలనాడు దివ్యమా నంమలోన
నుదురుపాటికులంబున నెదురుగాన
నచట నుద్దండకవి సుతుండైన వెనుక
శంకరులిమించుఁ ద్వచ్ఛర్య వెంకనార్య!

వ. . . . .
. . నీవు తెలుపకమున్నె తెలిసె శంకరుండు గౌరినిజూపి కళ్యాణంబుసేయించుమనుట యేమని యడుగవచ్చితివి. అది ప్రబంధరూపంబుగా నొనరింపుము. స్వీయుండు గాననిన్నడిగె. ఇంద్రుండు శివార్చనానిస్తంద్రుఁడు తత్కులప్రసూతుండవీవు నది యెట్లంటేని,

సీ. గీ. అల్లదేవేంద్రుఁ డలవియేయతనిఁబొగడ.

క. అతఁ డొక నాఁడొకమానవ
సతిని వరించెను దదీయసౌందర్యం బ

ద్భుత మగుఁగద యాయింతిక్ (కి?)
సుతు లంతటఁ గలిగి రఘుసుగుణాన్వితులై.

క. ఆయన్వవాయమండలి
రాయక్షితిపాలమౌళి రాజిల్లె యశ
శ్శ్రీయుక్తిని బ్రహ్మాండం
బాయెడఁగాఁ (?) బాలకడవ యట్లు చెలంగెన్.

క. ఆరాయనృపతి గాంచెఁ గు
మారుల రఘునాథరాయమహీపతి నమన
త్కారమణుఁడు పచ్చనహం
వీరుఁడు పేరమవిభుఁ డన విరలలోనన్.

క. ఆరఘునాథనృపాలుఁడు
ధారుణి నేలంగఁ దొడఁగె దైవతయువతీ
హారపటీరతుషారశ
తారసుధారసవిధాముధాకృతికీర్తిన్.

* * * *

గీ. అతఁడు గాంచెను బెద్దరాయక్షితీంద్రు
భుజబలవిహారు శ్రీముద్దువిజయధీరు
ధర్మగుణశీలుఁ దిర్మలధరణిపాలు
రవితులితదేహవిభుఁ జిన్నరాయవిభుని.

సీ. గీ.

అట్టితిర్మలవిభు నెన్న నఃవియగునె.

గీ. అతఁడు గాంచెను శ్రీవిజయరఘునాథ
నరపతిశిఖామణిని ముద్దునమనవిభుని
రాజగోపాలధీరుఁ దిర్మలనృపాలు
నవల రణభాషిఖాఖ్యు మహాద్భుతమున.

వ. అక్కుమారులందు,

గీ. హరిని దలఁపనియట్టి దిక్కరుల రోసి
గండములఁ గల్గు కరులను గడకుఁ ద్రోసి
ధారుణీ కాంత వరియించెఁ దానె యంత
విజయరఘునాథు జయభార్గవీసనాథు.

* * * *

క. తెలిసెఁ గద నీకుఁ దావక
కులరీతులు నుతకవీంద్ర కోటినిజాఖ్యా
కలితజపా ఫలితతపా
లలితకృపా ! కోటిరాయరఘునాథనృపా !

* * * *

వ. అనినఁ గులరీతిఁ దెలిసియుండియు మహాకవి ప్రశంసించిన నతిశ్లాఘ్యతమం బనియెంచి విని కృతిభర్త యెవ్వండని యూహింప నిష్టదేవతారమణుండగు గోకర్ణేశ్వరుండు స్ఫురించిన.

* * * *

End :

గీ. అల్ల గౌరియె బృహదంబ యల్ల హరుడు
నీవు నీపెండ్లి నేను వర్ణించినాఁడ
వ్యాసమతకృతులను వాసి యరసి నన్నుఁ
గరుణ మనుచుట వాసి గోకర్ణవాసి.

క. గిరివర్యదుహితృవిభ్రమ
పరిమర్దితధైర్య స్వీయపదభక్తివిభా
సురసురగణసురుచిరఘృణ
గురుతరగుణరత్నకోశ ! గోకర్ణేశా !

Colophon :

ఇది శ్రీమద్బృహన్నాయికా కృపాకటాక్ష సంప్రాప్త నిత్యమహాసామ్రాజ్యధుర్య సర్వమహీపాల సంస్తూయమాన శౌర్యౌదార్యగాంభీర్య శోణాయమానదృక్కోణ విలోకనమాత్రహస్తగత సామంతదుర్గ నిరంతరపూజాసంతోషితభర్గ కోటిసమాఖ్యా

సమాఖ్యాతసతుగలకలశపయోధిరాకాశశాంక, ఘంటికాతురగ కరవాలదామశార్దూలకృత్తిపల్లియనహాయసింహాస్యకటక నీలాతపత్రహనుమద్ధ్వజమకరకేతనదివాదీపికాదినిఖిలబిరుదాంక, వాత్స్య ఋనాదివేదాంతపర్యంతనిఖిలతంత్రనిర్మితగ్రంథ, స్వచ్ఛశ్రవణవిదిత మహాకవిప్రబంధ, నూతనతంత్రకరణసామర్థ్య నిరంకుశప్రతిభావిభాసుర, బహుళాగ్రహార ప్రతిష్ఠాసంతోషితభూసుర, కులక్రమాయాతసాహిత్యవిద్యానవద్య సకలసమ్మతనిజబిరుదపద్య, దక్షిణాస్యసంసేవనా జీవన్ముక్తాయమాన శ్రీ విజయరఘునాథమహీనాథ గర్భశుక్తిముక్తాయమాన, మహాబాహూద్దండకవిబిరుధేయ శ్రీగాయరఘునాథ తొండమాన్ మహీపాలనామధేయ ప్రణీతంబైన పార్వతీపరిణయంబను మహాప్రబంధంబునందు సర్వంబును షష్ఠాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాత చక్కగా నున్నది. వ్రాత తప్పులు లేవు. శైథిల్యము లేదు గ్రంథపాతములు లేవు.

ఆఱాశ్వాసముల యీహృద్యప్రబంధమందుఁ బార్వతీజననము, కాముఁడు దేవేంద్రప్రేరణమున శివతపోభంజనము కావింపనరుగుదెంచి శివుని కంటిమంట నీఱగుట, పార్వతీతపశ్చర్య, పార్వతీ పరమేశ్వర పరిణయము, వర్ణింపఁబడినవి. గ్రంథకర్త పుదుకోట ప్రభువగు గాయరఘునాథతొండమాన్ మహీపాలుఁడు. ఈతఁడు విజయరఘునాథమహీనాథుని పుత్త్రుఁడు. మహాబాహూద్దండకవి శిష్యుఁడు. ఈతనియాస్థానమున వెలనాటిబ్రాహ్మణుఁడును, మహాబాహూద్దండకవి పుత్త్రుఁడును, ఆంధ్రభాషార్ణవాది గ్రంథకర్తయునగు నుదురుపాటి వేంకనార్యకవి కలఁడు. ఈ వేంకనార్యుఁడు కావ్యశతమును రచియించెనఁట. ఈ ప్రబంధము, పుదుకోటలో వెలసిన గోకర్ణేశ్వరస్వామికి సమర్పింపఁబడినది. గ్రంథకర్తనుగూర్చి విశేషములు పై నుదాహరింపఁబడిన పద్యములఁ బట్టి తెలిసికొనునది.

R. No. 56.

Palm-leaf. $16\frac{1}{4} \times 1\frac{1}{4}$ inches. Foll. 76. Lines, 6 in a page. Telugu Slightly injured.

Presented by Brahmānanda Rao of Cocanada in 1911–12.

నలరాజచరిత్రము.

NALARĀJACARITRAMU

This is a Prabandha in five Āśvāsas narrating the exploits of Nala and his marriage with Damayanti: by Tirumalarāja, son of Kūnanṛpāla of Dhanañjayagōtra and Rudrarāja family. The work is (Nirōṣṭhya) composed without using labial letters; and it is dedicated to God Antarvēdilakṣmīnṛsimha.

Incomplete.

Beginning:

క. శ్రీకాంతాలలితానన
రాకాశశిసాహచర్యగసికకటాక్షా
లోకలనాశ్రితజనరా
జీకల్యాణార్థజనక శ్రీనరసింహా!

గీ. సదయహృదయుఁ జిత్తగించంగఁ దగియె
నంత నాక్రీడదర్శనాత్యంత కేళి
యంద చనిచని జగతీతలాధినేత
సరసజనహార్షకరమైన సరసి గాంచె.

End:

ఉ. అంతర్యామితగన్న దేవరడె యీ యారంభ మూహించి య
త్యంతప్రేరణ యాచరింపఁగని రోష్ఠ్యంబైన యీకావ్య మా
ద్యంతంబుఁ సమకూడె దీనిఁ గరుణాధౌరేయతం జూడు మో
యంతర్వేదిపురినివాస! నరసింహా! దేవచూడామణీ!

పం చ. రమావధూకపోలపాళిరమ్యపత్రవల్లికా
సమాజకల్పనైకశిల్పచాతురీధురావహా
సమానతానవద్యదీనజాతపంకజాతభూ
సమానతానివారిరాజ్యసౌఖ్యదాన పండితా!

Colophon:

ఇది శ్రీమదంతర్వేదిలక్ష్మీనృసింహస్వామి చరణారవిందైకశరణ రుద్రరాజాన్వయాభరణ ధనంజయగోత్రపవిత్ర కూనన్నృపాలపుత్త్ర నిరర్గళకవితావిలాససంతోషితానేకవిద్వత్కవిరాజ తిరుమలరాజ ప్రణీతంబైన నలరాజచరిత్రంబను నిరోష్ఠ్య ప్రబంధంబునందుఁ బంచమాశ్వాసము.

ప్రతి విలేఖకుఁడు గ్రంథాంతమం దిట్లు వ్రాసికొనెను:—

"పరీధావినామ సం॥ జ్యేష్ఠశు ౭ ఆ. మూఁడు జాముల సరికి చాగంటి చిన వెంకయ్య వ్రాసెను."

(వి-వి.)—

అసమగ్రము. ప్రథమాశ్వాసము తక్కఁ దక్కిన గ్రంథమెల్లఁ గలదు. వ్రాఁత బాగున్నది. తప్పు లంతగా లేవు. శైథిల్య మం దందుఁ గలదు. గ్రంథపాతములు లేవు.

ఐదాశ్వాసముల యీ ప్రబంధమందు, హంససందేశముఁ దొట్టి దమయంతీపరిణయాంతమునకుఁగల నలచరిత్రము వర్ణింపఁబడినది. ఈ ప్రబంధమున "ఉ, ప, ఫ, బ, భ, మ, వ" యను నోష్ఠ్య వర్ణములు విడనాడఁబడినవి. గ్రంథకర్త క్షత్రియుఁడు, ధనంజయగోత్రుఁడు, కూనరాజుకుమారుఁడు, రుద్రరాజాన్వయుఁడు, నగు తిరుమలరాజకవి. ఈ కృతి యంతర్వేది లక్ష్మీనృసింహస్వామి కర్పింపఁబడినది ప్రథమాశ్వాస మిందు లేదుగాన గ్రంథకర్తనుగూర్చి విశేషము లిందుఁ దెలుపఁగుదురదయ్యె.

R. No 57.

Palm-leaf. 10⅜ × 1⅛ inches. Foll. 164. Lines, 5 in a page. Telugu. Slightly injured.

Presented by Brahmānanda Rao of Cocanada in 1911–12.

సుభద్రాపరిణయము.

SUBHADRĀPARINAYAMU.

A Prabandha in five Āśvāsas describing the story of the marriage of Subhadrā with Arjuna: by Jagannātha or Jagga, son of Kūcimañci Gaṅganāmātya of Kauṇḍinyagōtra and brother of Kūcimañci Timmakavi, the well-known author of Rasikajanamanōbhirāma and other works. Jaggakavi also wrote Candrarēkhāvilāpa. The work now described is dedicated to God Jagannātha worshipped at Purusōttamaksētra (Puri).

The work is complete This MS. is said to have been copied from one belonging to Kūcimañci Vēnkatrāju, a descendant of the author. The MS. is dated Śaka 1783, i.e., 1861 A.D.

Beginning:

ఉ. శ్రీయలరన్ సుభద్రయును సీరియుఁ బార్శ్వములన్ మెలంగ న
త్యాయతలీల నీలకుధరాగ్రమునందు వసించి నిచ్చలున్
బాయక భక్తకోటి కనపాయశుభంబు లొసంగు శ్రీజగ
న్నాయక దేవదేవుఁ డభినంద్యకృపామతి మమ్ముఁ బ్రోవుతన్.

* * * *

గీ. నన్నపార్యునిఁ దిక్కయ నాచిరాజు
సోము నమరేశు శ్రీనాథు భీమకవిని
రంగనాథునిఁ బోతయఁ బ్రాజ్ఞవరుని
శంభుదాసుని భాస్కరు సంస్మరింతు.

సీ. కౌండిన్యగోత్రవిఖ్యాతునిఁ గూచిమం
చ్యన్వయాంభోధినీహారకరుని
గంగనమంత్రిశేఖరునకు నంగనా
మణియగు లచ్చమాంబకును సుతుని

బహుకావ్య నిర్మాణబంధుర ప్రతిభునిఁ
గుకుక్కవీశ్వరకృపాంకూరలబ్ధ
సత్కవితామహా సామ్రాజ్య భారధౌ
రేయుని బుధజనప్రియచరితుని

గీ. దెందులురి లింగనారాధ్య దేశికేంద్ర
దత్తమాహేశ్వరాచారవృత్తిరతుని
గండరాడ మహాగ్రామమందిరుని మ
దగ్రజునిఁ దిమ్మకవిరాజు నభినుతింతు.

*   *   *   *

క. వెర నొప్పార సుభద్రా
పరిణయ మొనరించి మాకు భక్తిం దలిర్పన్
దిరముగఁ గృతి గావింపుము
సరసయశస్సాంద్ర! జగ్గసత్కవిచంద్రా!

వ. అని యానతిచ్చి యప్పరమేశ్వరుం డంతర్హితుండైన నేను నత్యంత సంతుష్టాంతరంగుండనై.

*   *   *   *

క. శతధృతినుతచరణునకున్
దితిసుతకులహరణునకు సుధీరక్షణ వి
శ్రుతకరుణాభరణునకున్
నతజనశరణునకు నీలనగశరణునకున్.

వ. సమర్పణంబుగా నారచియింపఁ బూనిన సుభద్రాపరిణయం బునకుఁ గథావిధానం బెట్టిదనిన—

End:

మా. సరసగుణకలాపా సర్వలోకప్రదీపా
పరిచితమునిజాలా భవ్యకారుణ్యశీలా
హరిమణినిభగాత్రా యామినీశార్కనేత్రా
నిరుపమఖగవాహా నీలశైలేంద్రగేహా!

Colophon :

ఇది శ్రీమజ్జగన్నాయక దేవదివ్యకృపానిరీక్షణసంలబ్ధసారకవితా విచిత్ర కౌండిన్యసగోత్రపవిత్ర కూచిమంచిగంగనామాత్య పుత్త్రి సకల విద్వజ్జనవిధేయ జగన్నాథనామధేయ ప్రణీతంబైన సుభద్రాపరిణయంబను శృంగారరసప్రబంధంబునందు సర్వంబును షష్ఠాశ్వాసము సంపూర్ణము.

ప్రతి విలేఖకుఁడు గ్రంథాంతమం దిట్లు వ్రాసికొనెను :—

"దుర్మతి సం॥ శ్రావణ బ ౫ సోమవారము వఱకు ఓలేటి వేంకట కృష్ణారావు కూచిమంచి వేంకట్రాజు ప్రతిక్రమంగా లోకోపకారార్థం శ్రీ రుక్మిణీసత్యభామాసమేతశ్రీ కృష్ణార్పణంగా వ్రాసెను."

సీ. జననుతశాలివాహనశకాబ్దంబులు
    రామదిక్పర్వత రాజసంఖ్య
సరణి దుర్మతినామ సంవత్సరశ్రావ
    ణబహుళపంచమి నలినవైరి
వారంబువఱకు శ్రీ వైకుంఠు కృప సుభ
    ద్రాపరిణయము సర్వంబు కూచి
మంచివేంకటరాజుమాత్యక విధమున
    వ్రాసెను వోలేటి వంశజలధి

గీ. చంద్రుఁ డననొప్పువిద్యన్న సతుకుమారుఁ
డైన వేంకటకృష్ణరాయాహ్వయుండు
ధరణి లోకోపకారమై పరఁగ బుధులు
తప్పు లున్నను దిద్దుఁడు దయదలిర్ప !

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత సకర్రణైై యున్నది. తప్పులు లేవు. అల్పముగా శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

సుభద్రాపరిణయమను పేరుగల యీ యాఱాశ్వాసముల ప్రబంధమున నర్జునుఁడు చాంద్రాయణవ్రతము సల్పుకాలమున సుభద్రను బెండ్లియాడు కథ వర్ణింపఁబడినది. గ్రంథకర్త కూచిమంచిజగ్గకవి. రసికజనమనోభిరామాదిగ్రంథప్రణేతయగు కూచిమంచి తిమ్మకవిసార్వభౌమునకుఁ దమ్ముడు ఈ జగ్గకవిచే చంద్రరేఖావిలాపమను వేఱొక క్షుద్ర కావ్యముకూడ రచియింపఁబడినది. ఈ సుభద్రాపరిణయమును జగ్గకవి పురుషోత్తమ క్షేత్రమున వెలసిన జగన్నాథస్వామి కర్పించెను. ఈ ప్రతి గ్రంథకర్త వంశపరంపరలోనివాఁడగు కూచిమంచి వేంకట్రాజుగారి ప్రతినిబట్టి వ్రాయఁబడినట్లు ప్రతివిలేఖకుఁడు వ్రాసికొనెను.

R No. 58.

Paper. $8\frac{1}{8} \times 6\frac{5}{8}$ inches. Foll. 85. Lines, 23 in a page. Telugu. Good.

Presented by K. R. V. Krsna Rao Bahadūr of Cocanada in 1911-12.

యామినీపూర్ణతిలకావిలాసము.

YĀMINĪPŪRNATILAKĀVILĀSAMU.

This is a Prabandha in six Āśvāsas describing in Telugu the amorous story of Bilhana's marriage with his royal pupil. The Sanskrit Cōrapañcāśat of Bilhana is the basis of this work. By Cellapilla Narasakavi, son of Kāmaya and grandson of Rāmaya of Āpastambasūtra and Bhāradvājagōtra. The author lived in Kaḍiyam situated on the bank of the Gautamī, a branch of the Gōdāvari, and he is said to have been honored by Vēnkaṭanīlādribhūpāla of Piṭhāpura. He also composed another work called Vēnkaṭēśvaravilāsa The work under description is dedicated to Śrī Rāma.

Complete.

Beginning:

శా. శ్రీమద్దర్పణకల్పితాత్మసురతక్రీడాగృహాభ్యంతర
క్షేమారంభనవప్రదీపకళికాశ్రీరమ్యచిత్రావళీ

సామర్థ్యోదితదీపికాజనమతిః సద్వ్యస్త్రిపాలాపయా
భూమిప్రోద్భువఁ గౌగిలించి నను తద్భూభర్త మ మ్మేలుతన్.

గీ. సరససుజ్ఞానవరమంత్రచక్రవర్తి
సమదపరవాదిగజగజాసనకరాగ్ర
జాగ్రదుగ్రప్రతాపసమగ్రమూర్తిఁ
గోనయాఖ్యాంధ్రగురుకీర్తిఁ గూర్తు మదిని.

మ. తనరార స్నుతియింతు దాంతులను మేధావంతులన్ సాహితీ
ధనవిశ్రాంతుల భాష్యకాగమతసిద్ధస్వాంతులన్ మానసా
ర్చనగౌరీమణికాంతులన్ గుణవిభాస్వన్ముఖ్యనామాత్మబో
ధనహృద్వేదుల వేంకటార్యజనభృత్స్వామంతులన్ శాంతులన్.

సీ. కుశలభారద్వాజగోత్రవిఖ్యాతుండు
వేంకయధీరుఁ డే విభునితాత
రామనామార్యుఁ డే రామభక్తునితండ్రి
వినుతభాగాంబ యే ఘనునిజనని
వేంకయ యన్నయ విఖ్యాతచర్యు లే
ధన్యమూర్ధన్యు సద్భ్రాతృవరులు
అఖిలసంస్తుతవేంకమాంబాఖ్యవిఖ్యాత
పరమసుసాధ్వి యే వరునిరాణి

గీ. యమ్మహాత్మ్ముని సకలజనానుమతుని
సరసకామయయన్నయనరసయాఖ్యు
లగుసుతత్రయజనకుఁడై యలరునట్టి
మద్గురునిఁ గామయాఖ్యుని మదిఁ దలంతు.

సీ. త్రిభువనపూతకృతిశ్రీయగల్గు గౌతమీ
తీరవితీర్ణధాత్రీప్రసిద్ధ

తరమైన కంకణపురవరస్థానసం
భూతిఁ జెందినవాఁడ భూసురుండ
శ్రీరామనామమంత్రారాధనపరుండ

. . . .

పూజ్యతరప్రాజ్యరాజ్యసత్ప్రతికా
పురవరసామ్రాజ్యపరివృఢుండు

గీ. విమలరేచర్లగోత్రపవిత్రమూర్తి
రావు వేంకటనీలాద్రిరాయనృపతి
చేత సత్కృతిఁ బొంది విఖ్యాతివడసి
నట్టినరసాహ్వయుఁడ జనానం దకరుఁడ !

*   *   *   *

End:

సీ. అని యిట్లు పూర్వోక్తరాంకితచారుపం
చాశత్సమాహ్వయోజ్జ్వలరసప్ర
ధానకావ్యకథాభిధానకల్పనచమ
త్కారగౌరవసూక్తిగలుగ నాదు
నేర్పుకొలఁది యామినీపూర్ణతిలకావి
లాసంబనఁగ నాంధ్రరచనఁ గూర్చి
భవదంకితమొనర్చి భక్తితాత్పర్యస
మర్పణ చేసితి మనవి చిత్త

గీ. గింపు దీని సమస్తదిగ్దేశరాజ
సభలయందు వసించి యాచంద్రతార
కముగ వర్ధిలఁజేయ రక్షకుఁడ వీవె
భూమిజానందసాంద్ర ! శ్రీరామచంద్ర !

*   *   *   *

మ. హనుమల్లక్ష్మణశత్రునిఘ్నభరతారాట్పత్యర్కకేయినం
దనతారాసుతజాంబవద్ధనులు ప్రాప్తప్రాకృస్రైన్యర్థపా
వనిదిఙ్మారుతముఖ్యకోణములఁ గొల్వన్ సీత వామాంకమం
దెనయన్ మధ్యనెసంగురామునిసుఖాప్తిన్ గొల్చెదన్ శ్యాము
[నిన్.

Colophon:

ఇది శ్రీరామచంద్రగురుకరుణాకటాక్షవీక్షణసంలబ్ధసకలసంపూర్ణసగసత్వం ః రరసధారాధారమాధురీధురీణాలంకారి తాంధ్రగీర్వాణకవితావిలాసవిచిత్ర విలసితాపస్తంబసూత్ర భారద్వాజగోత్ర పవిత్ర చెళ్లపిళ్లకులసుధార్ణవరాకానిశాకర యశోధురంధర ధరామరప్రవర్య రామయనామార్య పౌత్ర కామకవిసుపుత్ర సకలజనవిధేయ నరసయనామధేయప్రణీతంబైన యామినీపూర్ణతిలకావిలాసంబను శృంగారరసమహాప్రబంధంబునందు సర్వంబును షష్ఠాశ్వాసము సంపూర్ణము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత సక్రమమై యున్నది. తప్పు లంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది సంస్కృతభాషయందు బిల్హణకవిచే రచింపఁబడిన పూర్వోత్తరచోరపంచాశత్తులఁ బట్టి తెల్గునఁ బెంపొందించి రచింపఁబడిన యాఱాశ్వాసముల శృంగార ప్రబంధము. మదనాభిరామన్నపతి కుమార్తెయగు యామినీపూర్ణతిలకకు బిల్హణకవీశ్వరుఁడు తొలుత విద్యాగురువుగనుండి యావల భర్తయగుకథ యిందు వర్ణింపఁబడినది. గ్రంథకర్త చెళ్లపిళ్ల నరసకవి. ఈతఁడు పిఠాపురప్రభువగు రావు వేంకటనీలాద్రిభూపాలునిచే సమ్మానింపఁబడినవాఁడఁట! గౌతమీతీరమందలి కడియమనుగ్రామ మీకవివాసస్థలము. ఈతఁడు, భారద్వాజగోత్రుఁడు; కామయకుమారుఁడు; ఈతనిచే

వేంకటేశ్వరవిలాసమను వేఱొక ప్రబంధముకూడ రచియింపఁ బడి నది. ఈ గ్రంథము శ్రీరామునకు సమర్పింపఁ బడెను.

R. No. 59.

Palm-leaf. 15⅝ × 1⅝ inches. Foll. 75 Lines, 6 in a page. Telugu. Slightly injured.

Presented by Brahmānanda Rao of Cocanada in 1910-11.

(*a*) రాజశేఖరవిలాసము.

RĀJAŚĒKHARAVILĀSAMU.

Foll. 1*a*—71*a*.

This is a Prabandha in three Āśvāsas dealing with the life of Bhallānarāya as given in Pālkuriki Sōmanāthakavi's Basavapurāṇa: by Kūcimañci Timmaya, son of Gangayāmātya of Kaundinyagōtra. He also composed Accatelugu Rāmāyaṇa.

Complete.

Beginning:

ఉ. శ్రీనగజాతనుద్యుతుల చెంగవ మెఱుంగులుగా వియన్నదీ
ధ్యానము లెల్ల గర్జితకదంబముగా రజతాచలాంబర
. . . . మీఱ మ
న్నానసబృద్ధి నెంతయు ఘనంబుగ సంతస మందఁ జేయుతన్.

మ. రమణన్నన్నయభట్టుఁదిక్కమఖి నెఱ్ఱప్రెగ్గడన్ భాస్కరున్
గ్రమమింపొందఁగఁ బోతనాహ్వయునిలోకఖ్యాతుఁడౌ జిమ్మపూ
డమరేశున్ ఘను శ్రీమసత్కవినిఁ దక్ష్యం బొప్పశ్రీనాథము
ఖ్యమహాంధ్రాంచితకావ్యకల్పకుల నేఁబ్రార్థింతు నెల్లప్పుడున్.

సీ. గురుతరకౌండిన్యగోత్రవిఖ్యాతుండు
బయ్యనామాత్యుఁ డేభవ్యతాత

బిరతాన్నదానవర్ణితయశస్సాంద్రుండు
తిప్పన . . . పుం దేధీరుతండ్రి
ఘనులు జగ్గనయు సింగనయుం గూచన్నయు

* * * *

గీ. . . . .
లతిపతివ్రత లక్ష్మీ యేచతురరాణి
యట్టిశ్రీకూచిమంచివంశాబ్ధివిధుని
మజ్జనకుండైన గంగనామాత్యు దలంతు.

End:

సీ. అనుచు సూతుండు నైమిశారణ్యవాసులై
యలరుచుండెడు శౌనకాదికులకు
రమణీయబసవపురాణోక్తమైన యీ
భల్లాణరాయభూపాలుచరిత
వినిపించుక్రమమునం బనిమీఱ నానేర్చు
విధమున రచియించి విమలభక్తి
దనర మీకొసంగితిం దగ మీఱ లిందుల
తప్పులు క్షమచేసి దయగలిర్చ

గీ. నిమ్మహాకావ్య మెప్పుడు నిర్ధరిత్రి
నేర్పుతో విస్తరిల్లి బుధేంద్రులెల్లం
బొగనాడ చంద్రతారార్క మగుచు నుండు
నటుల నొనరించి మముబ్రోవుమయ్య శర్వ !

క. నరవరులకుం గృతులొసంగి(విడియు ?)
ద్ధరణిం గవివరులు సంపదలం బొందుదురో
కౌతి నిహపరసుఖములకై
ఘురుబుద్ధి నీకుం గావ్య మొసంగితి నభవా !

\- * * *

మా. సదమలతరరూపా ! సర్వలోకప్రదీపా !
ముదితబుధకలాపా ! ముఖ్యసత్యానులాపా !

విదళితఘనతాపా! విశ్రుతోద్యత్ప్రతాపా!
కదనతలసకోపా! కాంచనాహార్యచాపా!

Colophon:

ఇది శ్రీమత్కుక్కుటేశ్వరవరప్రసాదలబ్ధ కవితాసామ్రాజ్యధురంధర కౌండిన్యసగోత్రపవిత్ర కూచిమంచిగంగనామాత్యపుత్త్ర బుధజనవిధేయ, తిమ్మాయనామధేయ ప్రణీతంబైన రాజశేఖరవిలాసం బను మహాప్రబంధంబునందు సర్వంబును తృతీయాశ్వాసము.

గ్రంథాంతమున వ్రాయసకాఁ డిట్లు వ్రాసికొనెను :—

" చ. పటుతరమైన శంభుకథ భాసిల వ్రాయఁ దరంబె యేరికిన్
అటుగను కందమొప్ప ననయంబును నెంతయు నేర్చినట్లుగా
జెటు . . ఘూఘుసంగములు చేరవటంచు మదిందలంచి
నేదటకునబీంతిచేత రవితారకచంద్రులు నున్ననాళ్లనుం
నిటులను వ్రాసినాఁడను ధరిత్రిపయింగడు నుండఁగావలెన్.

శార్వరినామసంవత్సర ఫాల్గున శు ౧౨ గురువారము రోజువఱకు మారుజోళ్లమల్లయ్యప్రతిచూచి టాకంటి మల్లేశలింగం అయ్యవార్లగారి కొమారుఁడయిన మల్లయ్య రాజశేఖరవిలాసము మూఁడు ఆశ్వాసములూ సంపూర్ణంగా ప్రదోషకాలముకు ప్రెగళ్లపాటి సుబ్బారాయుఁడుగారి అరుగుమీఁద కూర్చుండి పశ్చిమదిక్కుగా వుండి వ్రాసుకొనెను."

(బి-బి.)—

సమగ్రము. వ్రాఁత యొకటిమాదిరిగా నున్నది. నిర్దుష్టముకాదు. శైథిల్యము కలదు. గ్రంథపాతము లంగందుఁ గలవు.

రాజశేఖరవిలాస మను పేరుగల యీమూఁడాశ్వాసములప్రబంధమును, పాల్కురికి సోమనాథకవీశ్వరునిచే రచింపఁబడిన బసవపురాణమందలి భల్లాణరాజ చరిత్రపుఁ గథను గైకొని కూచిమం

చితిమ్మకవి రచియించెను. అచ్చ తెలుఁగు రామాయణాదు లీకూచి మంచితిమ్మకవి కృత్యంతరములు.

(b) గోవ్యాఘ్రచరిత్రము.

GŌVYĀGHRACARITRAMU.

Foll 71a—75a.

This gives in conversational prose the story of the work described under R. No. 44 *ante*.

Complete

Beginning:

బ్రహ్మ భూలోకమందు నిర్మించిన జనులు బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు వర్ణాశ్రమధర్మముగలవారున్నూ, పశువులు, పక్షులు, మృగాములున్నూ మొదలయినవారికి . . .

End:

ఈగోవ్యాఘ్రచరిత్రం యెవరు వ్రాసినా చదివినా విన్నా వారలకు ఇహపరసాధనంబులు కలుగును. శివలోకసాయుజ్యము నుబొందుదురు. అని నారదాదిదేవఋషులకున్నూ వసిష్ఠాదిబ్రహ్మఋషులకున్నూ సనకసనందనసనత్కుమారయోగీశ్వరులకున్నూ యీపుణ్యకథ లోకోపకారార్థం . ... పూర్వకంగా నిర్ణయించిరి.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత యొకమాదిరిగా నున్నది. నిర్దుష్టము కాదు. శైథిల్యము కలదు. గ్రంథపాతములు కలవు.

ఇది, నెం. 44 న వర్ణింపఁబడిన గ్రంథవిషయమే కాని అది వేఱు; ఇది వేఱు. ఇది వ్యావహారికవచనరచనతో నున్నది. రచించిన దెవరో తెలియదు.

తుద నొకపత్రమున ధాన్యవ్రతవిధానము వ్యావహారికవచనమున నే వ్రాయఁబడియున్నది.

R. No. 60.

Palm-leaf. 16¼ × 1⅝ inches. Foll 138. Lines, 8 in a page. Telugu. Good.

Presented in 1911-12 by Viśvanātha Śāstri of Vijayanagaram.

(*a*) శ్రీరామస్తవరాజము.

ŚRĪRĀMASTAVARĀJAMU.

Foll. 1*a*—49*a*.

Same work as the one described under No. 5 (*a*) *ante*

Complete.

గ్రంథాంతమందుఁ బ్రతిలేఖకుఁ డిట్లు వ్రాసికొనెను :—

"సాధారణ నామసంవత్సర ఫాల్గున 30 జయవారమువఱకు సంపూర్ణంగా వ్రాయడమయినది."

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కఁగా నున్నది. తప్పులు లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది నెం 5 న వర్ణితమగు గ్రంథమే కాని వేఱు కాదు

(*b*) జ్ఞానవాసిష్ఠరామాయణము.

JNĀNAVĀSISTHARAMĀYAṆAMU.

Foll. 51*a*—138*b*. Foll 49*b* and 50 are left blank

This is a Telugu rendering in five Āśvāsas of the Sanskr work of the same name by Madiki Singanārya, son of Ayyalāmātya of Bhāradvājagōtra. The work is dedicated to Nṛsiṁhasvāmi worshipped at Ahōbala. For further particulars, see extracts and Telugu remarks given below.

Complete.

Beginning :

శ్లో. శ్రీమద్దివ్యమునీంద్రచిత్తనిలయం సీతామనోనాయకం
వల్మీకోద్భవవాక్పయోధిశశినం స్మేరాననం చిన్మయమ్

నిత్యం నీరదనీలకాయ మమలం నిర్వాణసంధాయినం
శాంతం నిత్య మనామయం శివకరం శ్రీరామచంద్రం భజే।

ఉ. శ్రీకరలీలఁ బ్రాణుల సృజింపఁ దలంచి విరించి తానయై
చేకొని వానిఁ బ్రోచునెడ శ్రీవిభుఁడై యవి సంహరింప నీ
మాకృతిఁ దాల్చి ముప్పురకు నవ్వల నాకటీరియై వెలుంగు సు
శ్లోకుఁ బురాణుఁ బుణ్యపురుషుం బరమాత్ముని భక్తిఁ గొల్చెదన్.

* * * *

గీ. వ్యాసవాల్మీకిశుకకాళిదాసబాణ
హర్షణాదుల నాద్యుల నాత్మ నిలిపి
సకలభాషారసజ్ఞుల సముల నన్న
పార్యతికవీంద్రుల నభినుతింతు.

* * * *

క. తిరువేంకటనాయకపద
సరసిజమధుకరుల నఖిలసమయజ్ఞుల మం
త్రరహస్యవిదుల నఘసం
హరులను మద్గురుల ఘనుల నార్యులఁ గొలుతున్.

* * * *

వ. . . . . . కృతకృత్యుండనై తొల్లి హరిభక్తి
రసావేశంబున . . . . పద్మపురాణోత్తరఖండంబును భాగ
వతదశమస్కంధంబును దెనుఁగున రచియించి యన్యాన్యపురాణం
బులకుం గృతిపతిఁ గా నెవ్వనిం బ్రార్థింతునో యని విచారించి
గజగంధవారణ గండగోపాల చలమర్తిగంధ (డ?) రాయగజకేసరి
దొంతిమన్నెవిభాళాది నానాబిరుదవిఖ్యాతులం బ్రసిద్ధుండును, రా
మగిరిపట్టణాధీశ్వరుండును, ముప్పభూపాలుమాన్యమంత్రిపదధురంధ
రుండును . . . . వాణవంశాబ్ధిసుధాకర కాశ్యపగోత్ర

పవిత్రాంబనార్యతనూభవ కందనామాత్యుండును, నతిస్నేహబాంధవుండును . . . . నపూర్వవచనరచనానుబంధబంధుర కావ్యరసాభిజ్ఞుండును . . . . గావున నమ్మంత్రియుగంధరుం గృతిపతిం గావించి నెండియుం గవిత్వతత్త్వరచనకౌతుకంబునం జిత్తంబు జొత్తిల్ల నొకకృతిఁ జెప్పం బూనితి . . . . చిత్తశాంతి జీవన్ముక్తియుఁయునుం బెక్కువిధములు నుపన్యసించునట్టి వాసిష్ఠసంగ్రహం బాంధ్రభాష నఖిలలోకోపకారార్థంబుగా రచియించెద.

* * * *

క. మృదుమధురరచనఁ గబ్బము
గదియించిన యట్ల తత్త్వగాఢార్థముఁ జె
ప్పుదుఁ బూవుఁదేనె గొనుతు
మ్మెద మ్రాఁకులు దొలిచి నేర్పు మెఱసినభంగిన్.

* * * *

వ. అని . . . యేతత్కృతితాలతాలవాలంబగు మదీయ వంశంబు వర్ణించెద.

ఉ. ఆజలజాక్షు నాభిజలజాత్మజమానసపుత్త్రుఁడై భర
ద్వాజుఁడు ధాత్రిఁ బెంపెసఁగెఁ దన్మునిగోత్రజులందు సత్త్వవి
భ్రాజితపుణ్యమూర్తి యగుబ్రహ్మనమంత్రికిఁ బుట్టెఁ దిక్స్ఫుర
త్తేజుఁడు గుండనార్యుఁడు సుకేజనభూజనకీర్తనీయుఁడై.

క. అంబుజభవనిభుఁ డాప
స్తంబాగ్రణియైన గుండసచివునకుం ది
మ్మాంబకుఁ బుట్టిరి పుత్త్రయు
గం బొగి నల్లాడవిభుఁడు గంగన యనఁగన్.

వ. అందు నల్లాడమంత్రి,

సీ. అతఁడు తిక్కనసోమయాజుల పౌత్త్రుఁడై
కొమరారు గుంటూరికొమ్మవిభుని
పుత్త్రికఁ జిట్టాంబ బుధలోకకల్పక
వల్లి వివాహమై వైభవమున
భూసార మగుకోటభూమిఁ గృష్ణానదీ
దక్షిణతటమున ధన్యశీల
నలరు రావెలయనునగ్రహారము దన
కేకభోగంబుగా నేలుచుండి

గీ. యదు నొక్క దేవాలయంబమర్చి? గోవిందుఁజిన్న
గోపికానాథునిఁ బ్రతిష్ఠ కోరిచేసి
యఖిలవిభవంబులందును నతిశయిల్లె
మనుజమందార మల్లాడమంత్రి విభుఁడు.

క. అయ్యువతీరన ణులకును
నయ్యువతీలు (య్యలు?) మంత్రీంద్రుఁ డుదితుఁడై
[ధారుణిలో
నెయ్యెడ నర్థార్థులు మా
యయ్యర యని పొగడ నెగడె నౌదార్యమునన్.

+

సీ. ఆత్రేయగోత్రపవిత్రపారయమంత్రి
పుత్త్రి సింగాంబికఁ బుణ్యసాధ్వి
వెలయ వివాహమై వేంగిదేశంబులో
నేపారురాజమహేంద్రపురికి
నధిపతి తొయ్యేటి యనపోతభూపతి
మంత్రియై రాజ్యసంపదలఁ బొదలి
యొప్పారుగౌతమి యుత్తరతటమున
మహనీయమగు పెదమడికియందుఁ

గీ. చిరతరారామములను సుక్షేత్రములను
చెరువు లార్జించి సితకీర్తిఁ బెంపుమిగిలి
యఖిలజగదన్నదాత నా నవనిఁ బరఁగె
మధురగుణధుర్యుఁ డయ్యలుమంత్రి వరుఁడు.

వ. ఒనరఁగ సద్వధూవరు ల సూరాంబలదేవునిఁ గొల్చి తద్వరం
బున నొగి సింగనార్యుని నమోఘగుణాఢ్యు ననంతుని న్మహీ
జననుతు నప్పయాఖ్యు బుధసన్నుతిపాత్రుని నారయాహ్వ[యుఁ
గని నరసింహనామకుని గౌరవ మారఁగఁ బెట్టి రందఱున్.

క. వారలలో నగ్రజుఁడను
వారిజదళనయనచరణవారిజసేవా
సారమతి నతులవాక్య
శ్రీరచనాచతురమతిని సింగాహ్వయుఁడున్.

క. కూనయ యప్పనృపాలుని
సూనుండగు తెలఁగవిభుని సుందరి మల్లాం
బానందనుఁ డగుముప్పిడి
భూనాథుఁడు సుకవివరుఁడు బుధసన్నుతుఁడున్.

* * * *

గీ. ఆమహీవిభు రామాద్రిసీమఁ జెరువు
వృత్తులను నగ్రహారముల్ వెలయఁ గాంచి
యతని యాశ్రితులఁ దెల్ల నధికుఁ డనఁగ
జతురుఁ డన ధన్యుఁ డన సడిసన్నవాఁడు!

వ. అట్లు గావున.

శా. ఆయుశ్శ్రీశుభనోతుదున్ హరిఁ బ్రబంధాధీశుఁ గావించి దు
ర్మాయాదూరము నిర్వికారము సదామాంగళ్యయుక్తంబు నా

మ్నాయాంతార్థవివేకసారము మనోమత్తేభసింహంబు సు
శ్రేయోమార్గము నైన బోధమయవాసిష్ఠంబు నేఁ జెప్పెదన్

End :

వ . . . . వాసిష్ఠరామాయణంబు పదార్థప్రమేయంబులు సర
ణిదప్పక తెనుంగుబాసను గద్యపద్యంబుల రచియించితి నవధరింపుము.

* * * *

మాలిని. సుకవినుతకలాపా, శుద్ధబుద్ధస్వరూపా,
వికసితజలజాక్షా, విశ్వరక్షైకదక్షా,
సకలరిపునిరస్తా, శంఖచక్రాహస్తా,
ప్రకటితశుభగాత్రా, పద్మసద్మాకళత్రా.

Colophon :

ఇది శ్రీనరసింహవరప్రసాదలబ్ధకవితావిలాస భారద్వాజస
గోత్రపవిత్ర యయ్యలామాత్యపుత్త్ర సరసగుణధుర్య సింగనార్య
ప్రణీతంబైన జ్ఞానవాసిష్ఠరామాయణంబునందు నిర్వాణప్రకరణం
బన్నది సర్వంబును బంచమాశ్వాసము.

గ్రంథాంతమునఁ బ్రతిని లేఖకు డిట్లువ్రాసికొనెను,

"తిమ్మరాజు మంగళాద్రిగారి ప్రతినున్నక్రమానను చెరుకుపల్లి
లక్ష్మీనృసింహునిచేత సంపూర్ణముగా వ్రాయబడినది"

(వి-వి.)—

సగ్రము. వ్రాఁత ముద్దులుగార్చుచున్నది. తప్పు లంతగా
లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది వసిష్ఠునిచే సంస్కృతమున రచియింపఁబడిన జ్ఞానవాసిష్ఠ
రామాయణమును బట్టి మడికి సింగనయను కవిచేఁ దెలుఁగున రచిం
పఁబడిన యైదాశ్వాసముల ప్రబంధము.

గ్రంథకర్తవంశము.

భరద్వాజగోత్రమందు బ్రహ్మమంత్రి జనించె. అతనికి గుండ
నార్యుఁడు కుమారుఁడు; అతనికిఁ దిమ్మాంబయను భార్యయందు,

అల్లాడవిభుఁడు, గంగన, యను నిర్వురు సుతు లుద్భవిల్లిరి. అల్లాడమంత్రి (ఆంధ్రభాగవతకర్త) తిక్కన సోమయాజి పౌత్త్రుఁడగు గుంటూరు కొమ్మవిభుని కొమార్తెయగు చిట్టాంబను వివాహమై కృష్ణానదీ దక్షిణతీరమందలి రావెలయను నగ్రహారము నేకభోగముగా నేలుచు నాయూర గోపీనాథ దేవాలయమును నిర్మించి వెలసెను. అతనికుమారు డయ్యలుమంత్రి ఆయయ్యలుమంత్రి. ఆత్రేయగోత్రుడగు పారయమంత్రి కుమార్తెయగు సింగాంబను వివాహమై వేంగీదేశమందలి రాజమహేంద్రపురమున కధిపతియగు తొయ్యేటి అనపోతవిభుని మంత్రియై గౌతమీ తీరమందలి పెదపుడికియందు వసించి పేర్వెలసెను. అయ్యలుమంత్రికి అహోబలదేవునివరమున సింగన, అనంతన, అబ్బయ, నారయయను పుత్త్రులుజనించిరి. వారిలో నగ్రజుడగు సింగనయే గ్రంథకర్త. కూనయముప్పరాజు కొడుకగు తెలగవిభుని కుమారుఁడు ముప్పిడి భూపతి యాస్థానకవి.

కృతిస్వామి అహోబలనృసింహస్వామి. గ్రంథకర్తను గూర్చి విశేషములకుఁ బైనుదాహరింపబడిన పద్యములఁ జదువునది. నెం 35 రున వర్ణితమగు గ్రంథము, యిదియు నొక్కటే కాని వేఱు కాదు.

R. No. 61

Paper. 8 × 5¼ inches Foll. 91. Lines, 24 in a page. Telugu. Good.

Presented by K. R. V. Krsna Rao Bahadūr of Cocanada in 1911-12

వల్లవీపల్లవోల్లాసము.

VALLAVĪPALLAVOLLĀSAMU.

Same work as the one described under No. 33 *ante*.

Complete.

ప్రతివిలేఖకుఁడు గ్రంథాంతమం దిట్లు వ్రాసికొనెను :—

" అక్షయ నామసంవత్సర పుష్యబహుళ 7 ఆదివారము పల్లవీ పల్లవోల్లాసమను సత్యాపరిణయము శేతరాజు రంగయ్యపంతులు సంపూర్ణముగా వ్రాసెను "

(వి-వి.)—

సమగ్రము.—వ్రాంత ముద్దులుగూర్చుచున్నది. తప్పులు లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది నెం 33 రున వర్ణిత మగు గ్రంథమే కాని వేఱు కాదు.

R. No. 62.

Palm-leaf. 14×1½ inches Foll. 239. Lines, 5 in a page. Telugu. Slightly injured.

Presented by Puligadda Gangarāju in 1911-12.

(*a*) అచ్చ తెలుఁగు రామాయణము.

ACCATELUGURĀMĀYAṆAMU.

Foll. 1*a*-174 *b*.

This is a Prabandha in six Āśvāsas· by Kūcimañci Timmakavi. It is composed in pure Telugu, and treats of the story of the Rāmāyaṇa (to the end of Yuddhakānda). The author dedicates the work to śiva and states that he already composed Rājśēkhara-vilāsa, Rukmiṇīpariṇaya, Simhaśailamāhātmya and Nīlāsundari-pariṇaya.

Complete.

Beginning :

చ. సిరులకు మక్రియై పొలయలు చెన్నలరారెడి వెండికొండపై
నరుదుగ నేల్చుఁచిమ మరునయ్యయు నల్వయుఁ గొల్వ జల్వడా
ల్గారరతనంపుటుప్పరిగెలో వలిగుబ్బలి రాచకూఁతుతో
నిరవుగఁ గూడి ముజ్జగము లేలెడు వెన్నెలతాల్పుఁ గొల్చెదన్.

* * * *

సీ. నీతంఁడ్రి గంగన నిచ్చ నిచ్చలు మమ్ముఁ
బూజించె నపరంజిపూలచేత

నీతల్లి లక్ష్మమ నే సంతసిల నోర
ములు వెట్టెఁ బుడమివేల్పులకు నెల్ల
నీపినతండ్రు లెన్నికలు గాంచిరి జగ
నయు సింగరాజును నరసనయును
నీతమ్ము లెలమి నొందించిరి మమ్ము సిం
గనయు జగ్గనయు సూగనయుఁ జెలఁగి

గీ. నీయనుఁగురాణి బుచ్చమ నెలఁత లెల్ల
మే లనఁ దనర్చు గట్టురామాని గొల్చి
మానికంబవుగద కూచిమంచికొలము
న గకయుఁ దిమ్మకవిగాయ యలర నీవు.

గీ. మునుపు మా కీవె బల్లాణు డనెడు ఈని
కతయు రుక్మిణీపెండిలికతయు బొబ్బ
మెకము గుబ్బలికతయు మేల్మిఱి నీల
పెండ్లికతయును గబ్బముల్ పేర్మిఁ గూర్చి

* * * *

క. కావున మా కప్పనముగఁ
గావింపుము చాల్పుకుత్తుకల తొలుజేజేఁ
జేవ దలిర్ప నడంచిన
యావెరవరికతయుఁ బూని యచ్చతెనుఁగునన్.

గీ. ఒనరఁ బేరులు బిరుదులుఁ దెనుఁగు సేయఁ
బోల దని మున్ను పెద్దలు పూని త్రోవ
యిడిరి గావునఁ గూరుపు మిదియు నట్ల
తెనుఁగు తెఱఁ గెల్ల నేర్పడఁ దిమ్మ పెగడ.

End :

పణవము. జేజేగాయఁడు సిరిగేస్తు డుఁగా
దేజ ల్మీఱఁగ దిటమూ బల్కఁగా
వే జోహారులు నెఱిఁ గావి పఁగా
బూజం జెందుచుఁ బొనరా క్ష్మేటిఁగా.

Colophon ·

ఇది శ్రీమదుమారమణకరుణాకటాక్షనిరీక్షణసంలబ్ధసక
సకవితాసామ్రాజ్యధురంధర ఘనయశోబంధుర కౌండిన్యసగోత్ర
పవిత్ర కూచిమంచి గంగనామాత్యపుత్త్ర బుధజనవిధేయ తిమ్మ
యనామధేయప్రణీతంబైన రామాయణమహాకావ్యంబునందు యు
ద్ధకాండము సర్వంబు నేకాశ్వాసము.

ప్రతివిలేఖకుఁడు గ్రంథాంతమం దిట్లు వ్రాసికొనెను :—

క. వ్రాలా సెబ్రలు తప్పులు
చాలం గల, వేను శబ్దసంగతు లెఱుఁగఁ
గేలిం బెట్టక నవ్వక
పోలంగా దిద్దరయ్య బుధజనులారా !

జన్నాడ నరసింహాచార్యులుగారు పంతెన శేషాచార్యులు గార్ల పుస్తకములు చూచి దుర్మతి సం॥ ఆశ్వయుజశు 8 శుక్రవారము రెండుజాముఃవఱకు అద్దంకి పెదజగన్నాథాచార్యులు ఆత్మార్థం నిమిత్తం వ్రాసుకొన్న పుస్తకము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కనై యున్నది. తప్పులు లేవు. తుదిపత్రములఁ గొన్నింట నించుక శైథిల్యమును గ్రంథపాతములును గలవు.

ఇది కూచిమంచి తిమ్మకవిచేఁ దత్సమపదములు కలియని (అచ్చ తెలుఁగు) భాషతో రచియింపఁబడిన రామాయణము. ఆఱుకాం

డములును నాలాశ్వాసములుగా రచియింపఁబడినవి. తిమ్మకవి, యీగ్రంథరచనమునకుఁ బూర్వమే రాజశేఖరవిలాసము, రుక్మిణీపరిణయము, సింహశైలమాహాత్మ్యము, నీలాసుందరీపరిణయము, నను కబ్బముల రచించిన ట్లిందుఁ జెప్పికొనెను.

(*b*) నీలాసుందరీపరిణయము.

NĪLĀSUNDARĪPARINAYAMU

Foll. 175*a*—231*b*. The remaining eight foll. contain a tract on Telugu prosody

This is a Prabandha in three Āśvāsas dealing with the story of the marraige of Kisna with Nilā· by Kūcimañci Timmakavi. The work is written in pure Telugu (*i.e*, unmixed with Tatsama words) and is dedicated to Śiva.

Complete.

Beginning·

ఉ. శ్రీలకుఁ దానకం బగుచుఁ జెన్నలరారెడు వెండికొండపై
మేలిక డాసి డాల్ హొయలు మీటెడు జాబిలిరాలమేడలో
వేలుపుతేఁడు నల్వయును వెన్నుఁడుఁ గొల్వఁగ మంచుఁగొండరా
చూలిని గూడి వేడుకలఁ జొక్కెడు లేనెలతాల్పుఁ గొల్చెదన్.

* * * *

క. ఎదఁ గుదురుగ (రగుల్) బత్తిని గొ
ల్చెదఁ బలుపుట్టువులఁ గూరిచినదోసంబుల్
వదలెడుకొఱ కెంతయు బ
లిమిఁడగు మా దెందులూరిలింగనగరునిన్.

End :

తరలము.

చిలువపేరులు ఱొమ్మునన్ దలఁ జిన్క్రొన్నెలపూవునన్
మొలను బెబ్బులితోలు కేలను ముద్దుగుల్కెడుచిల్కయున్
నలువయూవలపున్కపల్లెము నల్పుఁ గుత్తుక యి (నె?) మ్మెయిన్
వలచున వ్వెలిబూదిపూఁతయు వావిరిం గల వేల్పుపా!

Colophon .

ఇది శ్రీమదుమారమణకరుణానిరీక్షణసంలబ్ధసరసకవితా సామ్రాజ్యధురంధర ఘనయశోబంధుర కౌండిన్యసగోత్రపవిత్ర కూచిమంచిగంగనామాత్యపుత్త్ర బుధజనవిధేయ తిమ్మయనామధేయ ప్రణీతంబైన నీలాసుందరీపరిణయంబను నచ్చతెలుగుప్రబంధంబునందు సర్వంబును దృతీయాశ్వాసము.

ప్రతివిలేఖకుఁడు గ్రంథాంతమం దిట్లు వ్రాసికొనెను :—

"జన్నాడ నరసింహాచార్యులు పంతెన శేషాచార్యులు గార్లపుస్తకములు చూచి దుర్మతిసంవత్సర కార్తికశు 5 లక్ష్మి వారము రెండుజాములకు శ్రీశ్రీఅద్దంకి పెదజగన్నాథాచార్యులు వ్రాయడమయినది.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కనై యున్నది. తప్పులు లేవు. శైథిల్యమును గ్రంథపాతములును నొకక్కమూలఁ గొంచెముగాఁ గలవు.

శ్రీ కృష్ణుఁడు నీలను బెండ్లియాడుకథను గూచిమంచి తిమ్మకవి యచ్చతెలుఁగున మూఁడాశ్వాసములప్రబంధముగా రచియించెను. ఈగ్రంథము శివున కర్పింపఁబడినది.

ఈ గ్రంథము ముగిసిన తరువాత నెన్మిది పత్రములలో గణయతిప్రాసలక్షణములఁ దెలుపు పద్యములు వ్రాయఁబడియున్నవి.

R. No. 63.

Palm-leaf. 15⅞ × 1½ inches Foll. 208. Lines, 6—7 in a page.
Telugu Go·d

Presented by K. R V. Kṛsna Rao Bahadūr of Cocanada in 19 1-12.

రామచంద్రోపాఖ్యానము.

RĀMACANDRŌPĀKHYĀNAMU

This is a Nirvacana Prabandha (*i. e*, without any prose passage) in seven Āśvāsas narrating the story of the Rāmāyana (including the Uttarakanda) Mikkili Mallikārjuna, son of Vēṅkatanāyaka and grandson of Mallikārjuna composed this work and dedicated it to Śrī Rāma worsshipped at Lingamaparti, at the instance of Udatala Pāpayārya who is said to have built and consecrated a temple to Him in Śaka 1778, Rākṣasa year, which corresponds to 1855. A D.

Complete.

Beginning ·

శా. శ్రీమత్కోమలపాణిపల్లవరుచిం జేనొందు భక్తానుకం
పామాధ్వీరసభాసురస్మితసుమాభాకీర్ణమై జానకీ
రామామంజులతాకృతింబయిన శ్రీరామానుజోర్వీజము
ద్దామంబుద్దలపాపయార్యహృదయస్థంబేలు లోకంబులన్.

* * * *

గీ. ఘనులు మెచ్చంగ లోకోపకారలీల
భారతపురాణ మాంధ్రభాషారచన గ
ఁ జించినట్టిమహాకవిశ్రేష్ఠు నన్న
పార్యుఁ దిక్కన నెఱ్ఱన నభినుతింతు.

* * * *

సీ. ఏమహామహుతాత యిందుచందనకుంద
శరకీర్తి పాపయ సచివమౌళి
యేమహాత్మునితండ్రి రామపదధ్యాన
పరమానసుఁడు రఘుపత్యమాత్యుఁ

డేధన్యనముతల్లి యెల్లసద్గుణముల
రాణించురమణాంబ రాజితముగ
నేమంత్రివరుభార్య కామాంబ నిడసన
మెట్లశేషయపుత్త్రి వ్యాసలగాత్రి

గీ. యేమహాపోన్నతచరితుఁడా కామమాంబ
యందుఁగాంచెను సుతుల సూరా(ర్యా?)ర్యమతుల
పరుల రఘుపతిరాజగోపాలరామ
నామధేయాంచితుల గుణస్తోమయుతుల.

గీ. అట్టియుడుతలవంశమహాంబురాశి
చంద్రుఁ డాయతసద్గుణసంఘసాంద్రుఁ
డైనపాపయమంత్రీంద్రుఁ డాత్మబంధు
గురుబుధకవీంద్రులను గూర్చి కొలువుదీర్చి.

గీ. కవికులవరేణ్యు సమగుణగణ్యు విపుల
శారదానుగ్రహకటాక్షసంలబ్ధ
సరసకవితాధురీధురంధరుని రామ
పాదసరసీరుహధ్యానపరుని నన్ను.

క. పిలిపించి . . .

* * * *

ఉ. ఏ నొకవేళ మున్ను మది నెంతయు భక్తి దలిర్ప రామపూ
జానిరతిన్ వసింపఁగ నిశావరభద్రగిరీంద్రవాసుఁడౌ
జానకినాయకుం డఖిలసజ్జనసత్ఫలదాయకుండు లోఁ
బూని దయ న్మదీయఘనపుణ్య మగణ్యతఁ దేజరిల్లగన్.

* * * *

క. అని వినుతిసేయునన్నున్
గనుఁగొని కరుణార్ద్రహృదయకమలుండై య

మ్మనువంశరత్న మి ట్లను
ననుపమసుగానాధివాస హరిహరదాసా!

క. శ్రీలింగమప ర్తిపురిఁ
వాలాయముగా వసింప వాంఛగలిగె మా
కాలయము వేగ నొనరిచి
లాలితముగ మత్ప్రతిష్ఠ రచియించి తమిన్.

ఉ. ఇంతకుమున్న సత్కథను హృద్యముగాఁగ మదంకితంబుగాఁ
బంతముమీఱఁ జేసెను ప్రబంధము మిక్కిలిమల్లికార్జునుం
డెంతయు నాదునెమ్మదికి నీప్సితమయ్యెను దత్కృతిం గొనన్
సంతసమొప్పఁ దత్కవిని సయ్యనఁ బిల్వఁగఁ బంపిపిమ్మటన్.

క. ఆకృతి సదలంకృతిగా
మాకర్పింపఁగ ఘటింపుమా డెందమునం
దాకవియు ననుమతించున్
బ్రాకటముగ నస్మదీయభక్తుం డగుటన్.

* * * *

గీ. అనుచుఁ జెప్పి రాముఁ డంతర్హితుండుగా
నంత నిద్ర దెలిపి సంతసమున
నేను జేయుపుణ్య మెట్టిదో రామద
ర్శనము గల్గె నేఁడు స్వప్నమునను.

సీ. అని యీవిధంబున నాత్మీయకృతకృత్య
తకు సంతసిల్లుచు ధరను శాలి
వాహనశకవర్షపరిమితివసుశైల
గిరిసుధాంశులసంఖ్యఁ బరఁగియుండఁ
దనరెడురాక్షసాబ్దమ్మున మధుమాస
సితపక్షనవమీసహితపునర్వ

సుప్రశస్తభమున సుందరంబై తగు
కోవెల గట్టించి కోర్కు లలర

గీ. సకలజనహృదయంబులు సంతసిల్ల
బూర్వజన్మార్జితమదీయపుణ్యనిచయ
మసమమై తేజరిల్లఁగ ననుపమాన
వైభవంబొప్పఁ దద్దివాభాగమునను

సీ. గీ. . . . . . .
. . . .
మాలికాధూపదీపసంభాసమాన
మైన తద్దేవగృహమున జానకీస
మేతు నిల్పితి వితతవిఖ్యాతిమీఱ.

శా. పాపారణ్యదవంబు భద్రగిరిసంవాసస్ఫురన్నాయకం
బాపద్వ్యాధిహృద్యముం బుధజనాహ్లాదంబు నౌరామచం
ద్రోపాఖ్యానము తన్మయత్వమున మాయూర౯ మహోభ [క్తర
త్నాపారీణత నున్నరామునకు వేడ్క౯ శ్రీమతి నర్పింపుఁడీ!

చ. అని యొడఁగించి లక్ష్మిపురమందలిధారుణి మూఁడుపందుము
లఁగ నకరుచిం దనర్చుకరకంకణయుగ్మము భాసమానమౌ
తనమృదువస్త్రజాలమును ద్రవ్యముఁ గొంత యొసంగి నెమ్మ [ది౯
దనుప మహోత్సవం బలరఁ దత్తదుపాయన మంది వేమ [ఱు౯.

గీ. ఐహికాముష్మికములకు నాకరంబు
శ్రీకరం బగుఁ గద భద్రశిఖరివలన
వెడలి లింగమువర్తిని వెలసియున్న
ధరణిజాపతి కిడుట ః తాఁగ్రవ్యథము.

End :

మాలిని. వినుతగుణసమాజా విశ్వభూభృద్విరాజా
దినకరసమతేజా ధీరరాటల్పభూజా
ఘనవిమలశిరోజా కామసౌందర్యభాజా
యనఘముఖసరోజా యరఘువంశాబ్ధిరాజా !

Colophon :

ఇది శ్రీరఘురామచరణారవిందమకరందరసపానమధుపాయమానమానస శారదానుగ్రహకటాక్ష ప్రసాదలబ్ధసరసకవితాధురీధురంధర మల్లికార్జునపాత్రి వేంకటనాయకతనూభవ మల్లికార్జునయశోధారేయ మికిలిమల్లికార్జుననామధేయ ప్రణీతంబైన రామచంద్రోపాఖ్యానం బనునిర్వచనమహాప్రబంధంబునందు సర్వంబును సప్తమాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము వ్రాఁత తిన్నగనే యున్నది. తప్పు లంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది యేడాశ్వాసముల నిర్వచనప్రబంధము. ఇందు రామాయణపు టేడుకాండముల కథయు వర్ణింపఁబడినది. గ్రంథకర్త మికిలి మల్లికారునుఁడు. ఈ గ్రంథ ముడుతల పాపయార్యుని ప్రేరణమున లింగమర్తిపురమున నెలకొల్పఁబడిన రామచంద్రునకు సమర్పింపఁబడినది. ఆ యుడుతల పాపయార్యుఁడు శాలివాహన శక 1778 రాక్షస సం॥ చైత్రశుద్ధనవమినాఁడు లింగమర్తిపురిని గోవెలగట్టించి శ్రీరామునిఁ బ్రతిష్ఠించెనఁట ! ఉదాహరింపఁబడిన పద్యములఁబట్టి విశేషముల గుర్తించునది.

R No. 64.

Palm-leaf. 14 × 1¼ inches Foll 34 Lines, 4 in a page Telugu. Injured

Presented by V. Jagannātham of Vijayanagaram in 1911–12.

14-A

రామలింగేశశతకము.

RĀMALIṄGĒŚAŚATAKAMU.

This consists of a hundred stanzas in Sīsa metre containing moral precepts and praise addressed to God Rāmaliṅgēśa worshipped at Rāmachandrapuram in the Gōdāvari district. By Adidamu Sūrakavi.

Incomplete; contains 95 stanzas only

(వి-వి.)—

అసమగ్రము. 95 పద్యములు గలవు. శైథిల్యము కలదు. గ్రంథపాతములు కలవు. వ్రాంతి యొకమాదిరిగ నున్నది. నిర్దుష్టము కాదు.

ఇది "రామలింగేశ రామచంద్రపురవాస" యనుమకుటముం గూర్చి యడిదము సూరకవి రచియించిన సీసపద్యశతకము. ఇందలి పద్యములు లోకనీతిస్తుత్యాత్మకములై యున్నవి. అసమగ్రము శిథిలము నగుటచే నుదాహరింపఁబడదయ్యె.

R. No. 65.

Palm-leaf. 16¼ × 1⅜ inches. Foll. 31. Lines, 7 in a page. Telugu. Slightly injured.

Presented by K. R. V. Kṛṣṇa Rao Bahadūr of Cocanada in 1911-12.

విఘ్నేశ్వరచరిత్రము.

VIGHNĒŚVARACARITRAMU.

This gives an account of the birth of Vighnēśvara or Gaṇapati and the legends connected with Him. It consists of two Āśvāsas composed by Naṇḍūri Bāpirāju a Niyōgi Brahmin, who dedicates the work to God Sōmēśvara worshipped at Vēṭūri. The author states that he composed the work in Śaka 1739, Īśvara year, which corresponds to 1816 A.D.

Complete.

Beginning:

ఉ. శ్రీనగజాకుచస్తబకచిత్రితకుంకుమపంకసమ్మిళ
త్పీనవిశాలవక్షుని సుధీజనరక్షుని సేవకానుకం
పానిధి నారదాదిసురమౌనిమనోంబుజమత్తబంభరున్
మానసవీథిఁ గొల్తు మసమానుని వేటూరి సోమనాథునిన్.

మ. పరమామ్నాయవిశారదున్ మదనహృత్ప్రత్యర్థిదోషజ్ఞసిం
ధురపంచాననుఁ బంచవక్త్రపదపాథోజాతసేవాధురం
ధరు శాస్త్రవ్రజపారగున్ బదపదార్థజ్ఞున్ గుణాంభోనిధిన్
గురునిన్ శ్రీయడవల్లిలక్ష్మణసమాఖ్యున్ గొల్తు వాక్సిద్ధికిన్.

మ. అసమానోజ్జ్వలధీయుతున్ గణితవిద్యాతత్త్వవేద్యున్ లస
త్ప్రసవాస్త్రప్ర[illegible]సుందరాంగుని జగత్ప్రఖ్యాతచారిత్రునిన్
రసికాగ్రేసరు దామరాజుకులపారావారశుభ్రాంశుఁ బ్రా
ణసమానాప్తు సగోత్రు వేంకటప్రధానగ్రామణిన్ గొల్చెదన్.

సీ. నీతాతతండ్రి లోకాతీతవిశదవి
ఖ్యాతయశస్కుండు కామరాజు
నీతాత భూసురనివహబంధువ్రాత
పరిపోషణుండు బాపప్రధాని
నీతండ్రి సేతుకాశీతలమధ్యభూ
విభుసభాపూజ్యుండు వేంకమంత్రి
నీతల్లి భువనవర్ణితదానధర్మప్ర
పూతగుణాలంబ బుచ్చమాంబ

గీ. నీవనేకభవార్జితనిర్మలాస్మ
దీయపదభక్తిసంజాతదివ్యసుకృత

వాసనావాసితుఁడవు శ్రీవత్సగోత్ర
పావనుఁడ వెన్న నడూరి బాపమంత్రి.

గీ. ఇపుడు నీ వొనరించు విఘ్నేశ్వరునిచ
రిత్ర మాకంకితముగ నర్పించు మెలఁకు
దీన నీ కీప్సితార్థసిద్ధియును భువన
విదితవిఖ్యాతి గల్గు భావించిచూడ !

End:

కందమిళితమణిగణనికరము
కరిదనుజహరణ ఘనతరకరుణా
. . . త గరదరభుజగా
భరణకలుషహర భవ సితధరణీ
ధరనిలయ భవవిదళన శుభకరా !

Colophon:

ఇది శ్రీమద్దక్షిణామూర్తివరప్రసాదలబ్ధకవితామాధురీధురీణ నందూరిబాపయనామధేయప్రణీతంబైన సకలజనమనోరంజకం బగు విఘ్నేశ్వరచరిత్రం బను ప్రబంధంబునందు సర్వంబును ద్వితీయాశ్వాసము.

సీ. . . . . . ఖ్యోత్తరసద్గ్రంథభా
గవతపురాణస్థకథ లరసి
సకలజనానురంజనముగా విఘ్నేశ్వ
రచరిత్రయనియెడు గ్రంథ మొకటి
నా నేర్చినట్లు (పొనర్చితి?) శాలివా
హనశకాబ్దములు నందాగ్నిశైల
హిమకరసంజ్ఞల నెసఁగునీశ్వరవత్స
రంబున నింక దోషంబు లున్న

గీ. గణనసేయక గుణములే కైకొనుండు
. . . తద్గ్యజసమితి విడిచి

సారము గ్రహించువైఖరి సంతసమున
రసికులైనట్టికవిబుధప్రవరులార !

ప్రతిలేఖకుఁడు గ్రంథాంతమం దిట్లు వ్రాసికొనెను :—

"సాధారణనామసంవత్సర ఫాల్గున బ౧ జయవారమువఱకు ప్రతినున్నక్రమానను మందలపర్తి వేంకటరాఘవులు వ్రాసెను".

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కఁగ నున్నది. తప్పు లంతగా లేవు. తుదిపత్రములందు శైథిల్యము కలదు. గ్రంథపాతము లల్పముగాఁ గలవు.

విఘ్నేశ్వరచరిత్రమను పేరి యీ రెండాశ్వాసముల ప్రబంధమున విఘ్నేశ్వరుని జననాదికము వర్ణింపఁబడినది. గ్రంథకర్త నండూరిబాపిరాజు. ఈతఁడు నియోగిబ్రాహ్మణుఁడు. కృతిస్వామి వేటూరిసోమేశ్వరస్వామి. ఈగ్రంథము శాలివాహన శక 1739 సంవత్సరమున రచియింపఁబడినట్లు గ్రంథకర్త తెలిపికొనెను. గ్రంథకర్తనుగూర్చి విశేషము లుదాహరింపఁబడిన పద్యములఁబట్టి తెలిసికొనునది.

R. No. 66.

Palm-leaf. 17½ × 1½ inches. Foll. 88. Lines, 6 in a page. Telugu Injured.

Presented by Brahmānanda Rao of Cocanada in 1911–12. This MS. is said to have been transcribed from the copy of the author's patron

రామేశ్వరమాహాత్మ్యము.
RĀMEŚVARAMĀHĀTMYAMU.

This is a Telugu rendering in five Āśvāsas of the Sanskrit Sētukhaṇḍa which forms part of Skānda Purāṇa It describes

the sanctity of the Rāmasētu or Rāmēśvaram. The author of the work is Ēnugu Lakṣmaṇakavi, son of Timmanāmātya and grandson of Laccayāmātya. He wrote this work at the instance of Bhadrirāju Mallana Mantri and dedicated it to Mallīśvarasvāmi of Gurujānapalle who is the patron god of Mallana Mantri. The author is also said to have composed other works like Rāmavilāsa, etc.

Complete.

Beginning:

శా. శ్రీతుల్యాతటినీమహాజలధిసంశ్లేషస్థలోపాంతవి
ఖ్యాతశ్రీగురుజానపల్లి పురనిత్యావాసుఁ డబ్జాక్షకం
జాతప్రోద్భవసేవ్యుఁ డైందవకళాంచన్మౌళి మల్లీశ్వరుం
డాతారార్కముఁ బ్రోచుఁగావుతఁ గృపాయత్తాత్మతన్ భక్తు
[లన్.

* * * *

క. భారతముఁ దెల్గుసేసిన
ధీరాత్ముల నన్నయార్యుఁ దిక్కనమఖి నం
భోరుహభవనిభు నెఱ్ఱసు
ధీరత్నము నాత్మలో నుతింతున్ భక్తిన్.

గీ మహితచింతామణీదివ్యమంత్రసిద్ధు
నైషధాది ప్రబంధసందర్భనిపుణు
సకల విద్యావిశారదు సత్కవిత్వ
పట్టభద్రుని శ్రీనాథుఁ బ్రస్తుతింతు.

క. భీమకవిరా[illegible]
సోముని భాస్కరకవీంద్రు సూరనసుకవిన్
భూమీస్థలి నెన్నికగల
శ్రీమంతుల నాంధ్రకవివరేణ్యులఁ దలఁతున్.

మ. సరసప్రౌఢవచోవిశాలవిబుధాచార్యున్ సువర్ణక్షమా
ధరధీరున్ వివిధప్రబంధరచనాదక్షున్ శివధ్యానత

త్పరచిత్తుఁ బ్రణమత్సమస్తధరణీపాలుఁ సుభద్రామనో
హరునిం గొల్చెద మత్పితామహుని లచ్చామాత్యచూడామణిన్.

గీ మద్గురుస్వామి నఖిలాగమస్వభూమి
సద్వినుతకీర్తిఁ బాండిత్యచక్రవర్తి
భక్తి భజియింతు నాకగపల్లికులసు
ధాపయోనిధిసోముఁ గోదండరాము.

వ . . . . . ఒకమహాప్రబంధంబు సేయం దలంచి యున్నసమయంబున.

సీ. ఏవదాన్యునికులదైవంబు గురుజాన
పల్లిమల్లీశుండు భవ్యమూర్తి
ఏమంత్రితాత భూమీశసంసద్గణ్య
మహిమోన్నతుండు చెన్నమల్లమంత్రి
ఏమహాత్మునితండ్రి యిందుచందనకుంద
బృందనిర్మలకీర్తి భీమమంత్రి
ఏధన్యుతల్లి ధాత్రీధరాధిపసుతా
కలితసౌభాగ్యవిఖ్యాత సీత

గీ. ఏ మహాత్మునిసోదరుం డీశ్వరాంఘ్రి
పూజనాసక్తమతి సింగరాజ ?
అతఁడు శ్రీభద్రిరాజువంశాధికుండు
మహితగుణశాలి మల్లనమంత్రిమౌళి !

వ ఒకనాఁడు . . . కూర్చుండి . . . . . .

* * * *

సీ. శోభితాపస్తంబసూత్రు వాధూలస
గోత్రు సమస్తసద్గుణసమేతు
నేనుఁగులచ్చకేంద్రమునిపౌత్త్రుని
శ్రీమాచిరాజునృసింహామంత్రి
దౌహిత్రు భూవరాస్థానపూజితుండు తి
మ్మనమంత్రికినిఁ బేరమకుఁ దనూజు
ధన్యు ననంతప్రధానుసోదరు వీర
మంత్రి కగ్రజు రాజమాన్యచరితు

గీ. నన్ను మతిమంతు లక్ష్మణనామధేయు
నమరఁ బిలిపించి యుచితాసనమున నుంచి
కలితసత్కార మొప్పఁగ గారవించి
పలికె గంభీరభాషణప్రౌఢి మెఱయ.

వ. మదీయవిజ్ఞాపనం బవధరింపుము సపాద . . . .
సార్ధదంబను నాదిమపురాణంబునందు సేతుఖండంబు శ్రీరఘుపతి
ప్రతిష్ఠితరామేశ్వరస్వామి మాహాత్మ్య సంయుక్తం బగుటం జేసి
రామేశ్వరపురాణం బనంబరఁగు; నది యంధ్రదేశభాషచేతం
బ్రబంధంబు గావించి మదీయకులదైవతంబగు శ్రీగురుజానపల్లి చెన్న
మల్లీశ్వరస్వామిపేర నంకితంబు సేయుము. . . . . అని
ప్రార్థించె నయ్యవసరంబున.

ఉ. రాజమహేంద్రదుర్గరుచిరంబగు దేశమునం బ్రసిద్ధిచే
భ్రాజిలు కాకినాడశలపాకమహాళ్లకు రెంటికిన్ మహా
తేజ మెలర్పఁగా స్థలపతిత్వము గాంచినదిట్ట శాశ్వత
శ్రీజయశాలి వైరిగజసింహము నండురికామమంత్రియున్.

వ. నన్నుంజూచి లక్ష్మణకవీంద్రా మల్లనమంత్రి విన్నవించినవచ
నంబు లాదరించి ప్రబంధంబు రచియింపు మని వినయపూర్వకంబు
గ భాషించిన. . . .

* * * *

End:

మత్త. భద్రిరాజుకులాబ్ధికైరవబంధుమల్లనమంత్రిరా
డ్భృగదాయక పాదపంకజ పంకజాసనసారధీ
కాద్రవేయసుభూషణోజ్జ్వలగాత్ర గోత్రశరాసనా
సద్రయోత్థతురంగదైవతసార్వభౌమ మహేశ్వరా!

Colophon:

ఇది శ్రీమదుమామహేశ్వరకరుణాకటాక్షవీక్షాపాత్ర, యేనుఁగులచ్చయామాత్యపౌత్త్ర తిమ్మనామాత్యపుత్త్ర విబుధవిద్వజ్జనవిధేయ లక్ష్మణకవినామధేయప్రణీతంబైన రామేశ్వరమాహాత్మ్యంబను మహాప్రబంధంబునందు సర్వంబును బంచమాశ్వాసము.

ప్రతివిలేఖకుఁడు గ్రంథాంతమం దిట్లు వ్రాసికొనెను :—

"సర్వజిన్నామ సంవత్సర భాద్రపదశు ౧౨ శనివారము సరికి భద్రిరాజు మల్లపరాజుగారి ప్రతినున్న క్రమానను బాలాంత్రపు కృష్ణరాజుకొమారుఁడు వీర్రాజు రామేశ్వరమాహాత్మ్యము సంపూర్ణముగా వ్రాసెను"

(వి-౧.) —

సమగ్రము. వ్రాత సరళమై యున్నది. తప్పులు లేవు. శైథిల్యము కలదు. అల్పముగా గ్రంథపాతములును గలవు. ఈ ప్రతి, కృతిప్రేరకునియొద్దనున్న ప్రతినిబట్టి వ్రాయఁబడినది.

స్కాందపురాణమందలి సేతుఖండమునకుఁ దెనుఁగుగా, రామేశ్వరమాహాత్మ్య మను పేర నీయైదాశ్వాసములప్రబంధము, ఏనుఁగులక్ష్మణకవిచే రచింపఁబడినది. రామేశ్వరపురాణమనిదీనికి నామాంతరము. భద్రిరాజు మల్లనమంత్రి ప్రేరణమునరచించి

లక్ష్మణకవి యీప్రబంధము నామల్లనమంత్రియిలువేల్పగు గురుజానపల్లి మల్లీశ్వరస్వామికి సమర్పించెను. ఈలక్ష్మణకవి రామవిలాసము మొదలగు బహుగ్రంథములను రచియించినవాఁడు. విశేషాంశములు పై నుదాహృతములగు పద్యములఁబట్టి తెలిసికొనునది.

R. No. 67.

Paper. 8 × 6½ inches. Foll. 186. Lines, 22 in a page. Telugu. Good.

Presented by K. R. V. Krsna Rao Bahadūr of Cocanada in 1911-12.

శకుంతలాపరిణయము.

SAKUNTALĀPARINAYAMU.

This gives in three Āśvāsas the story of the marriage of Sakuntalā as described in the Mahābhārata. Peddāḍa Nāgarājāmātya, son of Sūrayāmātya of Gautamagōtra and a resident of Vīrāsana (probably the modern Vīravāsara in the Gōdāvari district), composed this work and dedicated it to Viśvēśvarasvāmi worshipped at Benares.

Complete.

Beginning:

శా. శ్రీవాణీవరవాసవాదిసురరాజిప్రార్చితాంఘ్రిద్వయీ
సేవాచారసుధీమనోభినుతసంసిద్ధిక్రియాశాలియై
భావింపం దగు లోకరక్షణకళాప్రావీణ్యగణ్యుండు కా
శీవిశ్వేశుఁడు ప్రేమతో నను శుభశ్రీయుక్తునిం జేయుతన్.

* * * *

క. అనఘులు కొందఱు గౌతమ
మునిపతిగోత్రమున మంత్రిముఖ్యులు కరుణా
వనధులు పెద్దాడకులాం
బునిధిసుధాకరు లనంగఁ బొడమిరి పుడమిన్.

క. మానితసుకీర్తిఁ దత్సం
తానక్రమమున జనించె ధైర్యకళాజాం
బూనదశిఖరి సుధీర
జ్ఞానయుతత్పరుఁడు పట్టసప్రభుఁడు మహిన్.

ఉ. పండితసార్వభౌముఁడగు పట్టసమంత్రికిఁ గల్గె

పాండురకీర్తి విశ్వపతి భావభవప్రతిమానరూపుఁడై.

క. శ్రీమత్పెద్దాడకుల
గ్రామణియగు విశ్వపతికి గాదిలికొమరుం
డై మహనీయశ్రీసు
గ్వీముఁడలి వీరరాజు వెలసె సుకీర్తిన్.

క. నిరతాన్నదానదీక్షా
పరతంత్రుఁడు భోగభాగ్యపరిహాసితపురం
దరుఁడగు వీరన చేకొనె
గురుమతి లింగాంబఁ దనకుఁ గులసతిగాఁగన్.

క. ఆజంపతులకు విద్యా
భోజమహీజాని సుజనపోషణకరుణా
రాజీవాక్షుఁడు సూరిస
మాజస్తుతకీర్తి సూరమంత్రి జనించెన్.

మ. అల పెద్దాడకులాబ్ధిసోముఁడగు సూరామాత్యశార్దూల మ
త్యలఘుశ్రీనిధి నర్సమం బరిణయంబై భోగభాగ్యోన్నతిన్
బలవైరిప్రతిమానుఁడై ప్రబలె దిక్పాలీసమాలీఢని
ర్మలకీర్తిన్ దనుసంభవాష్టకఫలప్రాప్తిన్ మహీమండలిన్.

సీ. అం దగ్రజుండు సీతాంభోజలోచనా
రమణుండు శ్రీవీరరాజమంత్రి
దృఢకీర్తిశాలిద్వితీయాకుఁ డనఘు
వీరాంబికాపతి యచ్చయప్రభుండు
శ్రీయుతమూర్తి తార్తీయాకుఁ డమల
సీతాంబికాపతి రామయాహ్వయుండు
సుగుణాబ్ధి తదవరజుండు వేంకాంబికా
హృదయేశ్వరుండు శ్రీకృష్ణమంత్రి

గీ. తదనుజన్ములు రాజ భిధాననాగ
రాజశరభాఖ్యులుచ్చనప్రభులు వెలసి
రవనిఁ బాపమలక్ష్మిపద్మాక్షి వియ్య
మలనఁ దగుకులకాంత లక్ష్మిలి భజింప !

చం. అనుపమకీర్తి వీరసచివాగ్రణి సీతమయందుఁగాంచె (?)
చినశరభాభిధానుని . . . .

గీ. ఆశరభమంత్రి భువనవిఖ్యాతనయులఁ
దనయులను గాంచి యయ్యన యనెడువాని
సూరయాఖ్యుని గిరుపుర సూరిజనము
పొగడఁ జిరకీర్తిసంపదఁ బొలుపుమిగిలె.

ఉ. వీరమయందుఁ గాంచె గుణవిశ్రుతుఁ డచ్చన పుత్త్రి నన్మ
[హో
దారచరిత్రులన్ సరసయాఖ్యుని గంచన బాపయాహ్వయున్
వీరయమంత్రిశేఖరుని నీరజగర్భముఖంబులట్ల దు
ర్వారకుమంత్రిగర్వతిమిరప్రభమిత్రుల భవ్యగాత్రులన్.

ఉ. అంబుజబాంధవోపమవిభాంగుడు కృష్ణయమంత్రి గాంచె వేం
కాంబికయందు నందనుల నయ్యప వేంకయఁ బేరయాఖ్యు న

బ్జాంబక రూపలక్షణసమన్వితు రామయమంత్రి బంధువ
ర్గంబు నుతింపఁగా నలువురర్ ఘనదానకళాధురీణులర్.

ఉ. భారవి రాజనాఖ్యునకుఁ బాపమ కిర్వురు పుత్త్రులంగజా
కారకళాభిరాముఁడగు గంగయ రామయ గల్గి రెన్నఁగా.

*   *   *   *

క. వీరలలో నాఱవవాఁ
డై రంజిలె నాగరాజ హారహంబు-

*   *   *   *

మ. ప్రియయౌ లక్ష్మికి నాగరాజునకు ధాత్రిర్ నందను ల్గల్గి రఁ
వ్యయసత్కీర్తులు సూరయాహ్వయుఁడు నర్సామాత్యు [డుర్ మల్లనా
హ్వయుఁడుర్ సుబ్బయవీరమంత్రిమణిబాపామాత్యచంద్రుం [డుధ
ర్మయుతాంతఃకరణైకమూర్తి శరభామాత్యేంద్రుఁడప్పన్న [యుర్.

గీ. అనఘగుణశాలినియగుపద్మాక్షివలన
శరభనాఖ్యుఁడు సుతుల ముగ్వురను గనియె
రామయాఖ్యుని వేంకటరాయమంత్రి
నూళ్ళి యజ్ఞనామాత్యు సంభ్రమముకలిమి.

గీ. మానితసుకీర్తి బుచ్చయామాత్యమౌళి
యనఘ వియ్యమువలన నందనులఁ గాంచె
భూరికరుణాపయోధుల సూరనాఖ్య
సుబ్బయామాత్యకులమణి సుజను లెన్న.

మ. ఘనపెద్దాడకులామృతాంబునిధిరాకాచంద్రుఁడౌ నాగరా
ట్తనయాగ్రామణి సూరయాఖ్యసచివేంద్రస్వామియొప్పెర్ [ఘనా

*   *   *   *

మ. స్థిరసంపన్నిధి మాంజులూరికులవర్ధిష్ణుండు త్రైలోక్యసం
భరితోదారసుకీర్తిశాలి యన శ్రీమత్పద్మరాజాఖ్యమం
త్రి రహిం బొల్చుతదీయపుత్త్రి సుగుణశ్రీరూపలక్ష్మీమనో
హర సావిత్రివరించె సూరఘనుఁ డార్యన్మాలిచందంబునన్

* * * *

మ. విమలస్వాంతుఁడు సూరయప్రభుఁడు సావిత్రీవధూటీవ్రతం
సమునం దాత్మజులన్ జగన్నుతతనూసౌభాగ్యశోభారమా
రమణీయాంగుల నేవురం బడసె నార్యత్రాణదీక్షామ [హో
ద్యములం గల్పకభూజపంచకము నయ్యంభోధిరాజుంబలెన్.

క. అం దగ్రజుండు వేంకప
చందనమందారకుందశరదిందుశరా
మందయశస్స్వీకృతది
క్కుందరుఁడై ప్రబలె నార్యగణము భజింపన్.

* * * *

గీ. సరసగుణశాలి వేంకపసచివమౌళి
భూరిసంతోషకలన నందూరిరామ
యాహ్వయునికూర్మిపుత్త్రిఁ బేరమ నగస్త్య
రాజువేంకయసుత నిర్వ్యారను వరించె.

చ. అలసుగుణాబ్ధి వేంకపమహాసచివాగ్రణిసోదరుండ ని
ర్మలనిగమాగమాదికపురాణకళాచతురుండ సూరిపుం
డలహితముఖ్యకార్యచనాకుశలాఖ్యుఁడ నాగరాజునా
వెలసినవాఁడ నిచ్చ లరవిందహితప్రతిమానతేజుఁడన్

గీ. రూపసుమసాయకుండు లక్ష్మీపతియును
నబ్బలారాతివిభవుండు సుబ్బరాయఁ
డాయతసుకీర్తి గంటలరాయఁ డనఁగఁ
బరఁగుమూఁగురు మత్సహోదరులు ఘనులు.

End:

మాలిని. అవిరళవిశదాంగా యార్యచేతోబ్జభృంగా
ధవళవృషతురంగా దర్పితానంగభంగా
భువననిధినిషంగా భూతధాత్రీశతాంగా
భవతిమిరపతంగా పార్వతీచిత్తసంగా.

Colophon:

ఇది శ్రీవిశాలాక్షీకాశీవిశ్వేశ్వరకరుణాకటాక్షవీక్షాలబ్ధసరససాహితీధౌరేయ విద్వజ్జనవిధేయ గౌతమగోత్రపవిత్ర సూరయామాత్యపుత్త్ర సద్గుణసమాజ నాగరాజ ప్రణీతంబైన శకుంతలాపరిణయంబనుమహాప్రబంధంబునందు సర్వంబును తృతీయాశ్వాసము

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కఁగా నున్నది. తప్పులు లేవు. [illegible]ము లేదు. గ్రంథపాతములు లేవు.

శకుంతలాపరిణయమను పేరుగల యీ మూఁడాశ్వాసముల ప్రబంధము పీఠాసనగ్రామవాస్తవ్యుఁడును గౌతమగోత్రుఁడును నగు పెద్దాడనాగరాజామాత్యునిచే రచియింపఁబడినది. వ్యాసభారతమున నున్నక్రమముననే యిందు శకుంతలాపరిణయకథ వర్ణింపబడినది. కాశీవిశ్వేశ్వరస్వామి యేతత్కృతినాథుఁడు. పీఠాసనగ్రామమిప్పుడు పీఠవాసరమని పేర్కొనఁబడుచున్నది. అది గోదావరిమండలమునఁ గలదు. గ్రంథకర్తృవంశవృత్తాంతాదికము పైనుదాహరింపఁబడిన పద్యములఁబట్టి తెలిసికొనునది.

R. No. 68.

Palm-leaf. $13\frac{1}{4} \times 1\frac{1}{8}$ inches. Foll. 182. Lines, 6 in a page. Telugu. Slightly injured.

Presented by K. R. V. Kṛṣṇa Rao Bahadur of Cocanada in 1911-12.

విజయవిలాసము.

VIJAYAVILĀSAMU.

A Prabandha in three Āśvāsas describing Arjuna's travels and his marriage with Subhadra· by Vēnkatarāja, son of Cēmakūra Lakṣmaṇāmātya. The work is dedicated to Raghunātharāya of Tanjore who was the grandson of a sister of Acyutarāya's wife. The author is known to have composed also Sāraṅgadharacarita and dedicated it to the same patron. He is considered to be an illegitimate son of Lakṣmaṇāmātya.

Complete.

Beginning:

ఉ. శ్రీ తెల్లప్పు డొసంగునీకచ ధాత్రీచక్రమున్ బాహుపీ
ఠీలగ్నంబుగఁ జేయ దిగ్వియజ మీ కీకొన్నయందాగ నే
వేళన్ . . . ండు దను సేవింపంగ వి ల్వాని చె
లొప్ప లీలం దగురామమూర్తి రఘునాథాధీశ్వరుం బ్రోవుతన్.

* * * *

క. ఆరాజశేఖరప్రియు
వారిజముఖితోడు గాఁగ వర్ధిలువిమల
శ్రీరుచిరవర్ణమున ధా
త్రీరంజనసుకృతి చెవ్వనృపతిజనించెన్.

క. ఆచెవ్వనృపాలాగ్రణి
యాచంద్రార్కముగఁ గాంచె (చి ?) నరుణాచలవృ
ద్ధాచలములఁ గట్టించె మ
హాచతురత మీఱఁగాఁ బురావగణంబుల్.

గీ ఠీవి నచ్యుతరాయలదేవియైన
తిరుమలాంబకుఁ జెలియలై తేజరిల్లు
మూర్తిమాంబను బెండ్లియై కీర్తివెలసెఁ
జెవ్వవిభుఁడు మహోన్నతశ్రీ చెలంగ.

క. ఆమూర్త్యంబకు నఖిలమ
హీమండలవినుతుఁ డచ్యుతేంద్రుఁడు సుగుణో
ద్దాముఁడు జనియించెం ద
ద్భూమీపతి రంగధామపూజ న్మించెన్.

శా. శ్రీరంగేశుఁడు వచ్చి యచ్యుతధరిత్రీభర్తయై భాగ్యరే
ఖారూఢిన్ విలసిల్లుతాను తనకుం గైంకర్యముల్ చేసెఁ గా
కేర్పాటైనను జేయఁగా గలిగనే యిట్లుర్వి (న్వి?) మానం [బబ్బా
భూరిస్నిగ్ధముగా మహామణిమయంబు ల్గాఁ గిరీటాదులన్.

End:

భుజంగప్రయతము.

అరాతిక్ష్మాభృద్భిదాఁచత్ప్రతాపా
నరాధీశ్వరాకారనాళీకబాణా
స్థిరానందనా రామసేవాధురీణా
విరాజచ్చతుష్షష్టివిద్యాప్రవీణా.

Colophon:

ఇది శ్రీసూర్యనారాయణ వరప్రసాద సిద్ధసారస్వత సుధాసారజరితయశోలతాంకూర చేమకూర లక్ష్మణామాత్యకుమార సమారాధిత బుధజనసమాజ వేంకటరాజ ప్రణీతంబైన విజయవిలాసం బను శృంగార ప్రబంధంబునందు సర్వంబును తృతీయాశ్వాసము.

ప్రతివిలేఖకుఁడు గ్రంథాంతమున నిట్లు వ్రాసికొనెను :—

"శుక్లనామసంవత్సర జ్యేష్ఠశు ౧౫ గు వఱకు విజయవిలాసము 3 ఆశ్వాసములు సంపూర్ణముగాను చెళ్లపిళ్ల నరసన్న స్వహస్త లిఖితముగా వ్రాసెను."

(వి-వి.)—

సమగ్రము వ్రాఁత బాగున్నది. తప్పులు లేవు. శైథిల్యము మొదటి కొన్ని పత్రములందుఁ గలదు. గ్రంథపాతములును గొన్ని చోట్లఁ గలవు.

విజయవిలాసమను పేరుగల యీ మూఁడాశ్వాసముల శృంగారప్రబంధము వేఁకటరాజకవిచే రచియింపఁబడినది. ఈ వేంకటరాజు చేమకూర లక్ష్మణామాత్యునకుఁ గుమారుఁడు. ఇంతకంటె నీగ్రంథమువలన గ్రంథకర్తవిషయము ఎఱుఁగరాదు. కృతిస్వామి తంజాపురీపాలకుఁడగు రఘునాథరాయలు. అచ్యుతరాయల తోడియల్లుఁడగు చెవ్వరాజునకీ రఘునాథరాయలు మనుమఁడు వేంకటరాజకవి సారంగధరచరిత్రమను వేఱొక ప్రబంధమునుగూడ రచియించి రఘునాథరాయలకే కృతియిచ్చెను.

R No. 69.

Palm-leaf. $14\frac{3}{4} \times 1\frac{1}{4}$ inches. Foll 176. Lines, 6 in a page. Telugu
Good.

Presented by K R V Krsna Rao Bahadur of Cocanada in 1911-12.

(*a*) శృంగారనైషధము.

ŚṚṄGĀRANAIṢADHAMU.

Foll. 1*a*—129*a*.

This is the Telugu rendering of Śrīharsa's Naiṣadha in Sanskrit It consists of eight Āśvāsas and relates the story up to the marriage of Damayanti with Nala The author of the work is the well-known Śrīnātha, son of Mārayāmātya and grandson of Kamalanābha The work is dedicated to Māmidi Singanāmātya, a minister of Pedda Kōmati Vēmabhūpāla. For further particulars about the author see extracts below.

Complete.

Beginning :

శా. శ్రీరామాకుచమండలీమృగమదశ్రీగంధసంవాసిత
స్ఫారోదారభుజాంతరుండు ధరణీసంశ్లేషసంభావనా
పారీణుండు కృతార్థుఁ జేయుఁ గరుణాపాథోధి పద్మాక్షుఁ డిం
పార న్మామిడిపెద్దమంత్రిసుత సింగామాత్యచూడామణిన్.

సీ.

కాళిదాసు మనంబులోఁ గాంచి మ్రొక్కి
రాజశేఖరుఁ గవిరాజుఁ బ్రస్తుతించి
ధీరమతి నన్నపార్యునిఁ దిక్కయజ్వ
శంభుదాసునిఁ గర మర్థి సంస్మరించి.

వ. నవరసభావానుభావబంధురంబుగా నొక్క ప్రబంధంబు నిర్మింపం దలంచి . . . . ఉన్న సమయంబున.

గీ. పరఁగు శ్రీవేమమండలేశ్వరునిమంత్రి
యహితదుర్మంత్రివదనముద్రావతార
శాసనుఁడు రాయవేశ్యాభుజంగబిరుద
మంత్రి పెద్దయసింగనామాత్యవిభుఁడు.

శా. పంచాంగస్థిరమంత్రరక్షణకళాప్రౌఢుండు బాలామనః
పాంచాలుండు విరించివంశజలధిప్రాలేయభానుండు దో
శ్చంచచ్ఛాతకృపాణలబ్ధవిజయైశ్వర్యుండు దికా మినీ
కాంచీమౌక్తికకీర్తి పెద్దవిభుసింగం డొక్కనాఁ డిమ్ములన్.

వ. . . . . . కొలువుండి సకలవిద్యాపారంగతుండు సరససాహిత్యగోష్ఠీ వినోదప్రసంగంబున,

శా. భారద్వాజపవిత్రగోత్రుని శుభాపస్తంబసూత్రుని వి
ద్యారాజీవభవుండు మాగయకుఁ బుణ్యాచార భీమాంబకున్
గారామైనతనూజు నన్నఘను శ్రీనాథాఖ్యుఁ బిల్పించి స
త్కారం బొప్పఁగ గారవించి పలికె న్గంభీరవాక్ప్రౌఢిమన్.

* * * *

క. జగము నుతింపఁగఁ జెప్పితి
ప్రెగడయ్యకు నాయనుంగుఁ బెద్దనకుఁ గృతుల్
నిగమార్థసారసంగ్రహ
మగు నాయారాధ్యచరిత మాదిగఁ బెకుల్.

* * * *

సీ. కవిరాజరాజశేఖరహీరముకురంబు
శ్రీహీరకులవార్ధిశిశిరకరుండు
మామల్లదేవికుమారరత్నంబు చిం
తామణిమంత్రచింతనఫలంబు
కవికులాదృష్టాధ్వగమనాధ్వనీనుండు
కా శ్మీరనృపసభకమలహేళి
ఖండనగ్రంథసంగ్రథనకర్కశబుద్ధి
షడ్తర్కఫక్కికాచక్రవర్తి

గీ. భట్టహర్షుండు ప్రౌఢవాక్పాటవమున
నెద్ది రచియించె బుధలోకహితముపొంటె
నట్టి నైషధసత్కావ్య మాంధ్రభాష
ననఘ యొనరింపు నాపేర నంకితముగ.

* * * *

వ. అని పలికి నన్ను సబహుమానంబుగాఁ గర్పూరతాం బూలంబు లొసంగి జాంబూనదాంబరాభరణంబులు గట్టనిచ్చి వీడ్కొలిపిన నేను నమ్మహాప్రధానునిం గృతినాయకుం జేసి నైషధ కావ్యంబుఁ జెప్పం దొడంగి తత్ప్రారంభంబునకు మంగళాచారం బుగాఁ దదీయవంశావతారం బభివర్ణించెద.

శా. తోరంబైన తపోవిశేషమున సద్యోజాతవక్త్రంబునన్
గౌరీవల్లభుచేత దీక్షగొనియెన్ సప్తర్షులం దొక్కఁడై
తారావీథి నలంకరించెఁ గనియెం ద్రయ్యర్థసంఘాతమున్
భారద్వాజమహామునీంద్రుఁ డగదే భక్తిం బ్రశంసింపఁగన్.

ఉ. ఆమునినాథునన్వయమునం దుదయించెఁ బయఃపయోనిధిన్
యామవతీకళత్రుఁ డుదయంబయినట్టులు కల్పవృక్షచిం
తామణికామధేనుసమదాననిరూఢుఁడు విద్వదుత్తమ
స్తోమదివాకరుండు పెదతూర్కనమంత్రి కులాగ్రగణ్యుఁడై.

వ. తత్సంతానక్రమంబున,

మ. కుటిలారాతివరూథినీధవశిరఃకుట్టాక ధాటీమహా
పటహధ్వానవిపాట్యమానదశదిగ్భాగుండు త్రైలోక్యసం
పుటపేటీపరిపూర్ణకీర్తిమయకర్పూర పకాండుండు శ్రీ
చిటిపెద్దప్రభుఁ డొప్పె విక్రమపురీసింహాసనాధ్యాసియై.

క. ఆచిటిపెద్దప్రభునకు
వాచస్పతిసదృశనీతివైభవలక్ష్మీ
వైచిత్ర్యనిధికి నమలశ
వాచారఘనుండు మామిడన్న జనించెన్.

* * * *

సీ. అనవద్యహృద్యవిద్యాబుద్ధిసంశుద్ధి
బిసరుహాసనునుద్ది పెద్దవిభుఁడు
భద్రనిర్నిద్రవాఙ్ముద్రాసముద్వృత్తి
కద్రూభవుఁడు వీరభద్రమంత్రి
మేరుభూధరసారధీరతాగుణహారి
వైరిశైలబలారి మారశౌరి
స్వామిభక్తిహితైకభూమి వైభవభూమి
భామినీరతిరాజు నామరాజు

గీ. మామిడీశ్వరసాగరామరకుజంబు
లక్కమాంబికాశుక్తిముక్తాంకురములు
వంశపావను లర్థార్థివాంఛితార్థ
దానశౌండులు సౌభ్రాత్రధర్మపరులు.

మ. అనతారాతివసుంధరారమణసప్తాంగాపహారక్రియా
ఘనసంరంభవిజృంభమాణపటుదోఃఖడ్గాద్వితీయార్జునుం
డనవేమాధిపరాజ్యభారభరణవ్యాపారదక్షుండు పె
ద్దనమంత్రీశుఁడు మామిడన్నసుతుఁ డీతం డాత్రుఁడే చూడఁగన్.

* * * *

శా. స్వామిద్రోహరగండలాంఛనునకున్ సంగ్రామగాండీవికిన్
వేమక్ష్మాపతికార్యభారకళనావిఖ్యాతశక్తికిన్

నామామాత్యున కన్యరాజనిటలాంతర్న్యస్తభాగ్యాక్షర
స్తోమాపాకరణప్రవీణునకు మంత్రుల్ సాటియే యెవ్వరున్.

ఉ. తమ్ములు దిన్న ముప్పురును దైవముగా గురుగా మహానిధా
నమ్ముగ దాతగా దమమనంబుల భావనచేసి కొల్వ భా
గ్యమ్ముల కెల్ల నెల్లయయి కాంచెఁ బ్రసిద్ధి నృపప్రధానర
త్నమ్ము గుమంత్రి పెద్దన యుదాత్తమతిన్ రఘురాముకైవడిన్.

సీ. గౌతమగోత్రవిఖ్యాతుఁ డాపస్తంబ
పరమసంయమిసూత్రపావనుండు
గారాపుఁబౌత్త్రుండు గంధవారణుఁ డగు
శ్రీతిక్కనామాత్యశేఖరునకు
షేషిణివాహుమంతబిరుదాంకు లగురాచ
వారికి నెయ్యంపువరసఖుండు
చౌహత్తమల్లుండు దోహత్తనారాయ
ణుండు ఖండియరాయచండబిరుదు

గీ. మంత్రి యల్లాడరాజును మహితపుణ్య
యన్నమాంబయుఁ దనకు సంతతమహిమఁ
దండ్రి యును దల్లియును గాఁగఁ దనరునట్టి
తెల్లమాంబికాదేవి నుద్వాహమయ్యె.

మ. వనితారత్నము తెల్లమాంబకును శ్రీవత్సాంకతుల్యుండు పె
ద్దనకుం బుట్టిరి నందను ల్విమలవిద్యాభారతీవల్లభుల్
వినతాసూనుసమానవిక్రమనిధుల్ వీరుండు వేమాహ్వయుం
డును శ్రీపెగ్గడదండనాథతిలకుండు స్సింగనామాత్యుఁడున్.

వ. ఇందు . . . .

మ. అరుదార న్వివిధాగ్రహారములతో నాందోళికాచత్రచా
మరకళ్యాణకళాచికాదిబహుసమ్మానార్హచిహ్నంబు లా

దర మొప్పారఁగ వేమభూవరునిచేతం గాంచె సామ్రాజ్యసం
భరణప్రౌఢుఁ డమాత్యసింగఁడు నయప్రాగల్భ్యగర్వోన్నతిన్.

వ. ఈ ద్వివిధగుణగణాలంకారుండైన యమ్మహాప్రధానశే
ఖరునకు.

* * * *

క. కురుకురుచేదికేరళ
శకమరుకర్ణాటలాటసౌవీరనృప
ప్రకరసభాభరణమహా
సుకవిజనానీకవినుతశుభచరితునకున్.

క. చెంచుమలమూరకారున
కు . . . .

* * * *

క. శ్రీమహిత పెద్దకోమటి
వేమక్షితిపాలరాజ్యవిభవకళార
తామణికి సింగసచివ
గ్రామణికిం బాండ్యరాయగజకేసరికిన్.

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నా యొనర్పం బూనిన యిమ్మ
హాప్రబంధంబునకుఁ గథానాయకుండు.

* * * *

I ends—

క. కేళాదిరాయ . . .
. . . .

II begins—

క. శ్రీరాజరెడ్డివేమ
ధ్మారమణకృపాకటాక్షసంవర్ధితల
క్ష్మీరక్షితబుధలోక యు
దారగుణాధార సింగనామాత్యనిధీ.

II ends—

మ. నవరత్నోపలదివ్యలింగవరదానప్రీతదాక్షాయణీ
ధవ కర్పూరవసంతరాయ యనవద్యద్వాదశీవాసరో
త్సవరుక్మాంగద వేమభూపతిసువర్ణస్నానసజ్యాగచూడామణీ
యువనాధీశసభానిరంకుశవచోవ్యాపారపారంగతా.

* * * *

III ends—

స్రగ్విణి. తల్లమాంబాసుతా ధైర్యహేమాచలా
పల్లవాదిత్య సౌభాగ్యభాగ్యోదయా

* * * *

IV ends—

మాలిని. . . . .
విరహితమదశంకా వీరనారాయణాంకా.

* * * +

V ends—

క. వీరావతారరక్షణ
నారాయణరాయరూపనారాయణకం
ఠీరవవిక్రమవితరణ
పారాయణయుభయవంశపావనచరితా.

VI begins—

క. శ్రీగురుశంకరమానిద
యాగౌరవనిత్యవర్ధితాన్వయ .

VI ends—

క. అరివీరబసువశంకర

End:

మామల్లదేవీనందనుండును శ్రీహీరరోహణాచలరత్నప్రరోహం
బును, చింతామణిమంత్రచింతనఫలంబును, కాన్యకుబ్జరాజాస్థానరంగ
మంగళాభరణంబును గౌడవిజయకావ్యకర్తయుఁ గవిచక్రవర్తియు

ఖండనకారుండును వైతండికకమలషండవేదండుండును నగుభట్టహర్షకవీశ్వరుండు కవికులాదృష్టాధ్వపాంథుం డొనర్చిన నైషధశృంగారకావ్యప్రబంధం బాంధ్రభాషావిశేషంబున నశేషమనీషిహృదయంగమంబుగా శబ్ద మనుసరించియు నభిప్రాయంబు గుఱుతించియు భావంబు లక్షించియు రసంబు పోషించియు నలంకారంబు భూషించియు నౌచిత్యం బాదరించియు ననౌచిత్యంబు పరిహరించియు మాతృకానుసారంబునం జెప్పంబడిన యీ భాషానైషధకావ్యం బాచంద్రార్కంబుగా నెల్లూరి తూర్కరాజపౌత్త్రుండును భారద్వాజగోత్రుండును, నాపస్తంబసూత్రుండును, నుభయకులపవిత్రుండును, మామిడి పెద్దనామాత్యపుత్త్రుండును, బెద్దకోమటివేమభూపాల కరుణాపాత్రుండును నైన (—?)వినయ వివేక సాహిత్య పుణ్యశ్లోకుండు? నలుండు కథానాయకుండుగా నాచంద్రార్కంబు మంగళమహశ్రీ చేయును?

సీ. నలచక్రవర్తి పుణ్యశ్లోకుఁ డగుటను
దమయంతి పతిదేవతాశతం స
మగుట నప్పరమపుణ్యపురంధ్రిపురుషుల
చరితంబు సతార్కవ్యసరణిఁ గూర్చ
చింతామణీమంత్రసిద్ధుఁ డుసాధ్యాయ
భట్టహర్షుండు వాగ్బ్రహ్మకరుణఁ
జెప్పిననైషధశృంగారకావ్యంబుఁ
దెలియఁ జెప్పితి నాంధ్రదేశభాష

గీ. నిమ్మహాకృతిఁ బఠియించు నెవ్వఁ డేని
నాతఁ డపగతకలిదోషుఁ డగుచుఁ గాంచు
నాయురారోగ్యవినయవిద్యావివేక
భాగ్యసౌభాగ్యవైభవప్రాభవములు.

* *

మాలిని. జగదవనధురీణా సాధురక్షాప్రవీణా
నగపతిసమధైర్యా నందితాచార్యవర్యా

అగణితగుణభద్రా త్యాగముద్రాసముద్రా
విగతసకలదోషా విశ్వలోకైకభూషా ।

Colophon :

ఇది శ్రీమత్కమలనాభపౌత్త్ర మారయామాత్యపుత్త్ర సకలవిద్యాసనాథ శ్రీనాథ నామధేయ ప్రణీతంబైన శృంగారనైషధకావ్యంబునందు సర్వంబును నష్టమాశ్వాసము.

ప్రతివిలేఖకుఁడు గ్రంథాంతమం దిట్లు వ్రాసికొనెను :—

"స్వభాను సంవత్సర ఫాల్గున బహుళ 3౦ ఆదివారమున గాలిభీమలింగం, కొమాళ్లపెల్లి వీరన్నచేత నైషధం వ్రాయించెను."

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్నగనున్నది. తప్పులు గలవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

శృంగారనైషధమను నెన్మిదియాశ్వాసముల యీకావ్యరాజము, శ్రీనాథభట్టకవిసార్వభౌమునిచే శ్రీహర్షకవి సంస్కృతమున రచియించిన నైషధమహాకావ్యమునకుఁ దెలిఁగింపుగా రచియింపఁబడినది. ఇందు దమయంతీ పరిణయాంతమగు నలచరిత్రము వర్ణింపఁబడినది పెద్దకోమటి వేమభూపాలునిమంత్రియగు మామిడిసింగనామాత్యున కిదియంకితము చేయఁబడినది. కృతికర్త భారద్వాజ గోత్రుఁడు, ఆపస్తంబ సూత్రుఁడు, కమలనాభామాత్యపౌత్త్రుఁడు, భీమాంబికా మారయామాత్యులకుఁ బుత్త్రుఁడు, మరుత్తరాట్చరిత్రాదికము లితని యితర కృతులు.

కృతిపతి విషయము.

భారద్వాజగోత్రమున బెదతూరకసమత్రి జనించె. తత్సంతానక్రమమున విక్రమపురిసింహాసనాధ్యాసియై చిటిపెద్దప్రభుఁడొప్పె. అతనికి మామిడన్న జనించె. మామిడన్నకును, అక్కమాంబికకును, బెద్దవిభుఁడు, వీరభద్రమంత్రి, మారశౌరి, నామరాజు, ననువారు పుత్త్రులు. అందుఁ బెద్దవాఁడగు పెద్దవిభునకుఁ దల్లమాం

బిః భార్య. ఈమె గౌతమగోత్రుఁడును ఆపస్తంబసూత్రుఁడును గంధవారణబిరుదుఁడు నగు కేతనామాత్యునకుఁ బౌత్రుఁడును, చౌహత్త మల్లి దోహాత్తనారాయణ ఖండియరాయ బిరుదాంకుఁడు, నగు నల్లాడరాజునకును నన్నమాంబకును గూఁతురు. పెద్దవిభునకుఁ దల్లమాంబికకు వేమాహ్వయుఁడు, ప్రెగ్గడయ్య, సింగనామాత్యుఁడు కుమారులు. అందుఁ బెదకోమటి వేమభూపాలు మంత్రియగు సింగనామాత్యుఁడు కృతిస్వామి. ఈతఁడు గురుశంకరస్వామి శిష్యుఁడు. ఈగ్రంథమునకుఁ బూర్వమే పండితారాధ్యచరితమను ప్రబంధము రచించి శ్రీనాథకవీశ్వరుఁడు సింగనామాత్యు నన్నప్రెగ్గడదండనాథునకుఁ గృతిగా నొసఁగెను కృతికర్తను గూర్చియు గృతిభర్తను గూర్చియు విశేషములు పయి నుదాహరింపఁబడిన పద్యములఁ బట్టి తెలిసికొనునది

(*b*) నామలింగానుశాసనము.

NĀMALIṄGĀNUŚĀSANAMU

Foll. 130*a*—175*b*.

See Sanskrit part of the Catalogue

R No. 70

Palm-leaf 15½ × 1¼ inches Foll 14 Lines, 5 in a page. Telugu. Injured

Presented by Brahmānanda Rao of Cocanada in 1910–11

సీతావిజయము.

SĪTĀVIJAYAMU

This Prabandha describes the conquest of Śatamukha-Rāvaṇa (*i.e.*, the hundred-headed Rāvana) by Sītā, wife of Rāma, the plot having been taken from the Sanskrit Vāsiṣṭha Rāmāyaṇa The name of the author and the number of chapters of the work are not known. It is also different from another work of this name composed by Rangaya in four Āśvāsas.

Incomplete.

Beginning :

క. శ్రీపార్వతీమనోహర
యాంబుద్మభవాదిదేవతార్చితపద వి
భ్రూప జగన్మయ భూతివి
లేపనధవళాంగ ... మలింగ మహేశా!

వ. దేవా! యవధరింపుము రోమశమహామునిం గని ధర్మరా
జతివినయంబున మ్రొక్కి సీతా విజయకథాశ్రవణకుతూ . .
శతాననవధప్రకారంబు వినవలతుం జెప్పవే యని యడిగిన సంతో
షించి వసిష్ఠరామాయణంబునందు జెప్పం . . . సీతా
విజయంబు చెప్పం దొడంగె నది యెట్టి దనిన.

End :

గీ. అనుజు లందఱు భుజియించి రట్లు సీత
పార్వతియుఁ దాను నాకశక్తిపంతియందు
నిందువేడుకఁ గూర్చుండి నెమ్మిఁ గుడిచె
దివిజసతులకు కోరూక ది . . .

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత బాగున్నది. నిర్దుష్టము కాదు.
శైథిల్యము కలదు. గ్రంథపాతములు కలవు.

సీతావిజయ మనుపేరు గల యీ ప్రబంధమున శతముఖ
రావణుని సీతాదేవి జయించెడు కథ వర్ణింపఁబడినది. ఈ కథ
వాసిష్ఠరామాయణమునుండి కైకొనఁబడెను. ఈ ప్రబంధ మెన్ని
యాశ్వాసములుగా నెవ్వరిచే రచింపఁబడెనో యీ ప్రతినిబట్టి
గుర్తింపరాదు రంగయ యను కవియు నీకథను సీతావిజయ
మను పేరనే నాల్గాశ్వాసముల ప్రబంధముగా రచించెను. అదియు
నీపుస్తకశాలయందుఁ గలదు. ఈరచనము వేఱు అది వేఱు.

R. No. 71.

Palm-leaf. 16⅝ × 1¼ inches. Foll. 89. Lines, 5 in a page. Telugu. Injured.

Presented by Brahmānanda Rao of Cocanada in 1911-12.

షట్చక్రవర్తిచరిత్రము.

SAṬCAKRAVARTICARITRAMU.

Same work as the one described under R. No. 51 *ante*.

Incomplete; contains only the first five Āśvāsas.

(ఔ-ఔ.)—

అసమగ్రము. ఐదాశ్వాసములు మాత్రమే కలవు. వ్రాంత బాగున్నది తప్పు లంతగా లేవు. శైథిల్యము కలదు. గ్రంథపాతములును గలవు.

ఇది నె 51 రున వర్ణితమగు గ్రంథమే.

R No. 72.

Palm-leaf 16 × 1⅛ inches. Foll. 122 Lines, 5 in a page. Telugu. Injured.

Presented by K. R V. Kṛṣna Rao Bahadur of Cocanada in 1911-12.

షట్చక్రవర్తిచరిత్రము.

SAṬCAKRAVARTICARITRAMU.

Same as the above

Complete, but without the introduction

(ఔ-ఔ.)—

సమగ్రము. కాని; కృత్యవతరణము లేదు. వ్రాంత బాగున్నది నిర్దుష్టము కాదు. శైథిల్యము కలదు. గ్రంథపాతములును గలవు.

ఇది నె 51 రున వర్ణితమగు గ్రంథమే.

R. No. 73.

Palm-leaf. $16\frac{5}{8} \times 1\frac{5}{8}$ inches. Foll. 63. Lines, 7 in a page. Telugu Injured

Presented by K. R. V. Krsna Rao Bahadur of Cocanada in 1911–12.

ధరాత్మజాపరిణయము.

DHARĀTMAJĀPARINAYAMU.

Same work as the one described under R No 50 *ante*.

Incomplete.

(వి-వి.)—

అసమగ్రము. ప్రాఁత తిన్నఁగనే యున్నది తప్పులు కలవు. శైథిల్యము కలదు. గ్రంథపాతములు నల్పముగాఁ కలవు.

ఇది నె 50 రు వర్ణితమగు గ్రంథమే. కొం దర్థములుకలపద్యముల కిందను వ్యాఖ్య కలదు.

R. No. 74.

Palm-leaf $14\frac{1}{2} \times 1\frac{1}{4}$ inches Foll. 116 Lines, 5 in a page. Telugu. Much injured

Presented by Brahmānanda Rao of Cocanada in 1910–11.

ధరాత్మజాపరిణయము.

DHARATMAJĀPARINAYAMU.

Same work as the above.

Breaks off in the second Āśvāsa

(వి-వి.)—

అసమగ్రము. మొదటినుండి ద్వితీయాశ్వాసము కొంత భాగము వఱకే కలదు. ప్రాఁత తిన్నఁగనే యున్నది. తప్పులు లేకపోలేదు. శైథిల్యము మెండుగాఁ కలదు. గ్రంథపాతములును కలవు.

ఇది నె 50 రున వర్ణితమగు గ్రంథమే; దశ స్కంధపద్యముల కిం దు వ్యాఖ్యానము కలదు.

R No. 75.

Palm-leaf. $16\frac{3}{4} \times 1\frac{1}{2}$ inches Foll. 111. Lines, 8 in a page. Telugu. Good

Presented by Puligadda Gangarājugāru of Vizianagaram in 1911–12.

భాగవతము (దశమ స్కంధము).

BHĀGAVATAMU—(X SKANDHA).

Same work as the one described under R No. 20 *ante*.

Incomplete

(ఐ-ఐ.)—

అసమగ్రము. మొదలు లేదు, తుద లేదు. వ్రాంత తిన్నదై యున్నది. తప్పు లంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది నె 20 రున వర్ణితమగు గ్రంథములోని భాగమేయగు దశమస్కంధము.

R. No. 76.

Palm-leaf $11\frac{1}{4} \times 8\frac{1}{2}$ inches. Foll 42. Lines, 29 in a page. Telugu. Injured

Presented by Sōmayājulu of Guntur in 1910–11.

(*a*) శకుంతలాపరిణయము.

ŚAKUNTALĀPARIṆAYAMU.

Foll. 1*a*—31*b*.

This Prabandha describes in three Āśvāsas the story of the marriage of Śakuntala: by Kṛṣṇakavi, son of Nṛsiṁhaguru of

Maitrēyagōtra. The author borrows for the plot from Śakuntalōpākhyāna of the Mahābhārata and from Kālidāsa's Śākuntala. He states that he composes the work at the instance of Cirumāmilla Pāpayaprabhu, an account of whose family is given in the following extracts The work is dedicated to God Vēnkatēśvara worshipped at Tirupati It is different from the one described under R. No. 67 *ante* This author composed also Dhanurvidyāvilāsa as is evident from the colophon and the introduction given therein

Complete, but the first three leaves are lost.

Beginning:

*　　*　　*　　*

శా. మాన్యుండై తగువాసిరెడ్డి పెదలక్ష్మక్కకుఁ గీర్తిభృన్మౌళికిన్
కన్యారత్నము కోనమాంబ తనకుం గాంతాలలామంబుగాఁ
గోన్యోమత్స్వపరిష్వదారభుజుడై కోదండరామార్యమూ
ర్ధన్యుం డాత్మభవుం జలన్నయనునుద్యన్మూర్తిఁ గాంచెన్
[రహిన్.

క. శ్రీపతి భాతిఁ జలన్నా
ర్యాపతి యలబోడిపూడి వేంకటరామ
క్ష్మాపతి గాదిలిపట్టిన్
రూపవతిఁ బకీరమ న్నిరూఢి వరించెన్.

వ. అక్కాపురిలోన గోదండరామన్నృపాలునకుం గడగొట్టుతమ్ముండు.

*

క శ్రీవాసిరెడ్డినాగ
క్ష్మావరునకుఁ బాగ్యతమ్మగారికి సుతయై
శ్రీవం దగు వేంకటజను
శ్రీ విలసిల నాయుడమ్మ చేకొని తనరెన్.

క. ఆవేంకటరామప్రభు
దేవి సిరులతావి సిరులదీవి యమృతపుం

భావి నెఱతీవిఁ దనరున్
వేవిధముల వెంగమాంబ కృశు నిఱున్.

*   *   *   *

క. శ్రీవెంగమాంబికామణి
శ్రీవేంకటరామనృపతి కిరువురు తెఱయుల్
శ్రీవిం గలిగిరి గుణగణ
భావితులై రామనృపతి పాపయ్యాయనన్.

*

క. శ్రీమీఱఁ దప్లిదంద్రులు
నామ మిడిరి వేంకటాద్రినాయఁ డనుచు నా
రామక్షితిపతి(ఁడ?)తమ్మునిఁ
బ్రేమన్ బాపయ్య యనుచుఁ బిలిచిరి పిదపన్.

*   *   *   *

క. శ్రీమచ్చిరుమామిళకుల
సోమునకున్ బాపయప్రచురనామునకున్
గామిని యిభగామిని శుభ
గామిని మీనాంబ దనరుఁ గలిమిన్ బలిమిన్.

*   *   *   *

సీ. విలస దగ్డంకితిర్మలతిర్మలార్యుల
యంఘ్రిపల్లవయుగం బాశ్రయించి

తీవిఁ దనరారుమీనాక్షిదేవితోడ
మహితతేజుఁడు పాపయక్ష్మావిభుండు.

వ. . . . . పయిడికులగోత్రపవిత్రుండును, పాప
(!) త్రుండును నగు శ్రీచిరుమామిళ్లపాపయప్రభుం డొకనాఁడు

పుత్త్రమిత్త్రామాత్యబంధుసందోహపరివృతుండై నిండోలగంబున సు
ఖాసీనుండై సరససల్లాపంబులం బ్రొద్దు గడపుచు

మ. నను రామానుజపాదపద్మయుగళీనవ్యావ్యయధ్యానపా
వనహృద్భాగవతావతంసపదసేవాసక్తచిత్తు న్మరు
త్తనయారాధనలబ్ధచారుకవితాధారుఁ సదారూఢభా
వను నాస్థానకవిఁ నిజాశ్రితుని బిల్వంబంచి పల్కెం గృపన్.

క. మిత్త్రుండవై మైత్త్రేయస
గోత్త్రుండవై నారసింహాగురువర్యునకుం
బుత్త్రుండవై వెలయుదు వి
ధాత్రిఁ మాపనుపు సేయఁ దగుఁ గృష్ణకవీ!

క. అవ్యయభవ్యావహ మగు
కావ్యరచన మదియు మేలుగాదే బుధసం
భావ్యము " విశ్వశ్రేయః
కావ్య. " మ్మనుసూత్ర మార్యకథితం బగుటన్

వ. అదియునుంగాక . . . .
శ్రీవేంకటేశ్వరార్పణంబుగా నివేదింపం దగు నిది మదీప్సితం బని
యాదేశించుటయు . . . జనన్యాజ్ఞావర్తనంబు సలుపం
బూనియున్న మాకు భవత్సన్నిధానంబు దొరకొనియెఁ గావున.

End:

భుజంగప్రయాతము.

కృపాధార బాసేర కృష్ణార్తిదూరా
విపశ్చిజ్జనారాధ్య వేదాంతబోధ్యా
కపాలిస్తుత క్షేమ కల్యాణధామా
రిపుధ్వాంతఘస్రేశ శ్రీవేంకటేశా!

Colophon:

ఇది శ్రీమత్తౌరసల్యానందనప్రసాదసమాసాదితకవితావిచిత్ర
మైత్త్రేయసగోత్ర నృసింహాగురుపుత్త్ర కృష్ణకవిప్రణీతంబైన శతకం

తలాపరిణయంబను మహాప్రబంధంబునందు శకుంతలాదుష్యంతపునస్సమాగమంబును దుష్యంతుండు సేనాసమేతుండై క్రమ్మఱం గరినగరంబు ప్రవేశించుటయు, భరతసంభవంబును, శకుంతలావిచాగంబును, కణ్వమహాముని మనుమనిం గూంతుం గరినగరంబున కనుపుటయు, శకుంతలాదుష్యంతసంవాదంబును, శ్రీవిష్ణుసాక్షాత్కారంబును, శ్రీవిష్ణుసంకీర్తనంబును, భరతపట్టాభిషేకంబును, శకుంతలాదుష్య తపునస్సంభోగోపాఖ్యానంబును, ననుకథలం గలిగి సర్వంబును ద్వితీయాశ్వాసము.

(వి-వి.)—

మొదటి మూండుపత్రములు పోయినవి. తక్కిన గ్రంథ మెల్లం గలదు. వ్రాంత తిన్ననై యున్నది. తప్పు లంతగా లేవు. శైథిల్యము కలదు. గ్రంథపాతములు లేవు.

వ్యాసభాగవతమందలి దుష్యంతోపాఖ్యానమును, గాళిదాసుని యభిజ్ఞానశాకుంతలనాటకమును, బట్టి శకుంతలాపరిణయమను నీప్రబంధము రచియింపంబడినది. నె 67 రున వర్ణింపంబడిన గ్రంథము వేఱు. ఇది వేఱు. ప్రకృతగ్రంథకర్త పేరు కృష్ణకవి. ఈతండు రామానుజమతాభిమాని. ఆంజనేయారాధకుండు. మైత్రేయసగోత్రుండు. నరసింహగురునకుం బుత్రుండు. చిరుమామిళ్లపాపయప్రభుని ప్రేరణమున నీగ్రంథమును రచియించి కృష్ణకవి వేంకటేశ్వరస్వామి కర్పించెను. చిరుమామిళ్లపాపయప్రభునివంశవృత్తాంతము గొంత పైనుదాహరింపంబడిన పద్యములం బట్టి తెలిసికొననగును. ధనుర్విద్యావిలాసమునుగూడ నీతండే రచియించినట్లం దలిగద్యాదులవలనం దెలుచున్నది.

(*b*) సునందాపరిణయము.

SUNANDĀPARINAYAMU.

Foll. 32*a*—42*b*.

This is a Prabandha in five Āśvāsas describing the marriage of Sunandā with Pradīpa, a king of the Kuru race: by Cintaguṇṭa

Kōdandarāmanāmātya, son of Akkaṇamantri, a Niyōgi Brahmin of Nandavara. For an account of his ancestors see extracts below.

Breaks off in the second Āśvāsa.

Beginning :

శా. శ్రీమద్దేహసుగంధపయోధరతటీసింధూరపంకారుణ
శ్రీవిభ్రాజదురస్స్థలాంతరపరిస్ఫీతాచ్ఛముక్తాళిహా
రావారాంచితదివ్యమంగళశరీరాభావిలాసుం డయో
ధ్యావాసుండగురాఘవుం డొసఁగుఁగాతన్ మాకునిష్టార్థముల్

* * * *

వ. ఇవ్విధంబున . . . గావించి యేతత్ప్రబంధంబు నకు నాదియగు మదీయవంశం బభివర్ణించెద.

*

ఉ. నందనృపాలకోత్తములు నందవరంబున నుండు ట్టి యా
నందవరీకభూసురజనంబులలోపలఁ బెద్దటంచు నెం
చం దగుచింతగుంటకులసాగరచంద్రుఁడు పెద్దనార్యుఁ డిం
పొందె దిగంతరాళములఁ బూర్ణముగాఁ దనకీర్తి నిండఁగన్.

* * + *

క. ఆ పెద్దన్న కుమారుఁడు
శ్రీపతిపాదారవిందసేవకుఁ డంచ
ద్రూపవినిర్జితమన్మథుఁ
డేపొందెను వెంగళన్న యెన్నఁగ విబుధుల్.

క. వెంగళమంత్రికి భాస్కరుఁ
డంగజనిభమూర్తి తిరుమలామాత్యుండున్
రంగమరెడువేటమరా
ట్పుంగవుఁడు జనించి రతులభోగాస్పదులై.

క. ఆభాస్కరమంత్రికి నుదు
శోభాయుతవిగ్రహుండు సుతుఁ డుదయించెన్
బ్రాభవ మొప్పఁగ భాగ్య
శ్రీభరితుఁడు తిమ్మనార్యశేఖరుఁ డెలమిన్.

చ. పొలుపుగ జింతకుంటకులముఖ్యుఁడు తిమ్మనమంత్రిచంద్రుఁ డిం
పలరఁగ ఘట్టమూరినరునారితనూజను మాదమాంబికా
లలనను ప్రేమమీఱ శుభలగ్నమునందు వివాహమై జగం
బులు దినుసన్నుతింపఁ జెలువొందెఁ గనద్విభవాభిరాముఁడై.

క. ఆరమణీరమణుల కరు
దారఁగ జన్మించె
. . . . . .
. . . సర్వనార్యుఁ డరయన్.

సీ. ఏమంత్రి నిర్మించె నీశ్వరాలయములు
శ్రీనగాద్యుత్తమక్షేత్రములను
ఏమంత్రి కావించె నెల్లదేశములను
నానాతకూపతటాకవితతు
ఏమంత్రివాకిట సామంతబృందంబు
గాంచి మ్రొక్కులు వేయఁ గాచియుండు
ఏమంత్రియింటను భూమీసురశ్రేష్ఠు
లాగమోక్తిశివార్చనాసురక్తి

గీ. లతఁడు దిగ్దేశభూపసభాంతరప్ర
శస్తకవిబృందమధురవాగ్జనితకావ్య
చయనుతౌదార్య విక్రమాంచద్యశుండు
గుంటుపలిముత్తనార్యుఁ డికుఁ జరుండు.

క. నాలుగుదుర్గంబులు పదు
నాలుగుదేశములప్రజల నయమార్గమునన్

లాలించుచుఁ జిరకాలము
పాలించెను ముత్తమంత్రి ప్రభుమ్మాత్యుఁడే.

క. ఆముత్తనమంత్రిప్రౌఢుఁడు
ప్రేమం దగుచింతగుంటవేటయతనయన్
భామామణిఁ దిమ్మాంబను
గామించి వివాహమయ్యెఁ గరుణ దలిర్పన్.

క. ఆజంపతులకు భాస్వ
త్తేజోజితభాస్కరుండు (డుసు ?) ధీజననిచయాం
భోజవనీభాస్కరుఁడు
ద్భ్రాజితవిక్రముఁడు భాస్కరన్న జనించెన్

సీ. స్థిరతరప్రజ్ఞావిశేషాతినిష్ఠాతి
రస్కృతనిర్జరారాడ్గురుఁడు
అసదృశమంత్రయోగాతివశీకృత
సన్మంత్రదేవతాసముదయుండు
నిరుపమశ్రుతిసూక్త నిర్ణీతసన్మార్గ
వర్గోచితాచారవర్తనుఁడు
ఘనతరపాణినిగ్రంథార్థశోధన
సంపర్కసన్మనీషాన్వితుఁడు

గీ. సత్యభాషాహరిశ్చంద్రజనవిభుండు
సలలితౌదార్యనిర్జితజలధరుండు
యెల్లమాంబాసతీ ప్రాణవల్లభుండు
గుంటుపల్లిభాస్కరుండు సత్కులవరుండు.

గీ. ఆవధూవల్లభులకు శుభాస్పదముగ
జనన మొందె . . . . . .
. . . .
మహితసద్గుణనికురుంబ మల్లమాంబ.

కం. ఆమల్లమాంబ నతుల
శ్రీ మించగ సర్వమంత్రిశేఖరుఁడు శచీ
భామామణి నింద్రుం డుప
యామం బైనట్లు పరిణయం బై చెలఁగెన్.

కం. ఆసర్వన కగ్రసుతుం
డై సరసులు మెచ్చ నెగడె నతులితభాగ్య
శ్రీసంపద్వైభవజిత
వాసవుఁ డనఁ బద్మనాభవర్యుం డుర్విన్.

* * * *

గీ. ప్రథితమైన కుంటుపల్లిముమ్మడిముత్తి
మంత్రిసుతను రామమాంబ నెలమిఁ
బద్మనాభమంత్రి పరఁగ వివాహమై
పెంపు నొందె బంధువితతు లెన్న.

కం. అజాయాపతులకు సుర
రాజోన్నతవైభవాభిరాముఁడు విద్యా
భోజుఁడు ధైర్యశ్రీవి
భ్రాజితుఁ డుత్తముఁడు సర్వమంత్రి జనించెన్.

* * * *

గీ. గుంటుపలిశంకరామాత్యుకూర్మితనయ
నంబమాంబావధూలలామను (!) వివాహ
మై ముదంబునఁ బుత్త్రపౌత్త్రాభివృద్ధి
దనరఁ జెన్నొందె సర్వప్రధానమౌళి.

ఉ.

పెం
పొందెను జింతకుంటకుల(?) సర్వయతిమ్మన మంత్రి వేడుకన్.

గీ. పెంపు మిగుల సాగి పెరుమాళ్లతనయను
లింగమాంబ నతుల లీల లాదవ
తిమ్మనప్రధానధీమంతుఁ డుద్వాహ
మయ్యె నచలమైన నెయ్య మొనర.

క. కౌలికున ఫల ముదయించిన
తెలుఁగునఁ బుత్తడికిఁ దావి దివిరినరీతిన్
సరసుఁడు తిమ్మయమంత్రికి
గురుతనయుఁడు జగ్గరాజు మూర్తి జనించెన్.

చ.

. . . . ని
చ్చలముగఁ జిత్తకుంటకులసర్వయకన్యనికీర్తి పూర్తిగన్.

*　　*　　+　　*

క ఎనయఁగ గుణములవె గన
తనయను మంగాభిధానతరుణీమణి నిం
పలరఁగఁ బరిణయ మయ్యెను
ఘనుఁ డకన్నసచివుఁ డతులకరుణ దలిర్పన్.

చ. సురుచిరగౌరవసంపదల సుందరరూపవిలాసరేఖలన్
స్థిరతరకీర్తిశాలియగు తిమ్మనమంత్రికి లింగమాంబకున్
వరతనయుండు వంశమునువన్నెయు వాసియుఁ గల్గువాఁడు వెం
పరయఁగ (గల్గుపు?)త్తుఁడను అకన్నమంత్రికి మంగమాం
[బకున్.

క. భూమీశ్వరసమ్మాన్యుఁడు
శ్రీమంతుఁడు సుకవిజనవశీకరుఁడు సదా
ర మార్చనాభిరతుఁడను
నామము కోదండరామనామాత్యుండున్.

సీ. ఘనతరౌదార్యదీప్త్యాకల్పితానల్ప
కరనిబద్ధసువర్ణకంకణుండు
ఆసేతుశీతనగాంతరరాట్సభా
మధ్యవిశ్రుతకీర్తిమండలుండు
కొండపల్లివినుకొండదుర్గద్వయీ
దేశప్రజావనశ్రీయుతుండు
సకలవనీపకసంతానయాచిత
వస్తుప్రదానప్రవర్తనుండు

గీ. అన్నవేమమహీశదత్తాగ్రహార
మదకలాందోళికాజసన్మణివిశేష
భూషణాద్యష్టభూతివిభూషితుండు
భానుతేజుండు రాయనభాస్కరుండు.

ఉ. వన్నెకు నెక్కు భాస్కరునివంశమునం దుదయించెఁ గీర్తిసం
పన్నుఁడు బంధుబృందపరివారజనాశ్రితసత్కవీశ్వరా
పన్నశరణ్యుఁ డంచితకృపాఢ్యుఁడు వేంకటనారసింహుఁ డు
త్పన్నతిఁ జెంది దుర్వ్యసనతుల్యులసద్విభవాభిరాముఁడై.

* * * *

గీ. అరయ వేంకటనారసింహార్యమౌళి
సరసవాక్ప్రౌఢి రెంటాలచమడమంత్రి
తనయ నచ్చమసాధ్వి నుద్వాహమయ్యె
నింద్రుఁడు పులోమసుత వరియించినట్లు.

* * * *

గీ. ఆరమణీరమణులకు

. . . .

మారిక జనించె రామమాంబ యనంగ.

గీ. అంత నాదంపతులు ప్రేమ లంకురింప
రామమాంబాఖ్యతనయాలలామ నెలమి
దనరఁగాఁ జింతకుంట కోదండరామ
వరున కుపయామ మొనరించి గురుతరముగ.

గీ. అంతటను రామమాంబయుం దతులలీలఁ
బుత్త్రపౌత్త్రాభివృద్ధిఁ బెం పొందియుండె.
స్థిరముగా నేనొనర్చు ప్రదీపభూప
వరుచరిత్ర కధీశు నేర్పఱుపఁ దలఁచి.

Colophon:

ఇది శ్రీరామభద్రకటాక్షలబ్ధకవితావిచిత్ర, చింతగుంటవంశ పవిత్ర, అకరూనమంత్రిపుత్త్ర సహజసాహిత్య కోదండరామనామాత్య ప్రణీతంబైన సునందాపరిణయంబను మహాప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

End:

గీ. మొదల నలువ మొల్లమొగ్గలభంగిఁ గ
ల్పించి వణఁకుదేరి పిడిపోవ
మెచ్చుమీఱ దాడిమీబీజములరీతి
మగువకు దశనపంక్తి తగ నొనర్చె.

(బి-బి.)—

అసమగ్రము. ద్వితీయాశ్వాసమున సగమువఱకు మాత్రమే కలదు. వ్రాఁత చిన్నగ నున్నది తప్పు లంతగా లేవు. శైథిల్యము గలదు. గ్రంథపాతములును గలవు.

సునందాపరిణయమను పేరుగల యీ ప్రబంధము చింతగుంట కోదండరామకవిచే రచియింపఁబడినది ఇందుఁ బ్రదీపునిచరిత్రము వర్ణింపఁబడెను. కోదండరామకవి నందవరీక నియోగిబ్రాహ్మణుండు. ఈతని వంశవృత్తాంతాదికము మీఁద నుదాహరింపఁబడిన పద్యములఁ బట్టి తెలిసికోఁ జెల్లును.

R. No. 77.

Palm-leaf. 8¼ × 6¼ inches. Foll. 79 Lines, 16 in a page. Telugu Injured.

Presented by K. R. V Krsna Rao Bahadur of Cocanada in 1911-12.

హైమవతీపరిణయము.

HAIMAVATĪPARINAYAMU.

This is a Prabandha in three Āśvāsas treating of the story of the marriage of Pārvatī with Śiva : by Cāganti Vēnkatakrsna, son of Rāmayāmātya, and grandson of Vēnkatakrsna, a Niyōgi Brahmin of Ātrēyagōtra The author was a disciple of Karrā Appa Śāstri and an admirer of Sistu Krsnamūrti Śāstri and Mikkili Mallikārjunakavi The work is dedicated to God Vēnugōpāla worshipped at Ōdūru.

Complete

Beginning:

శా. శ్రీలావణ్యతనూవిలాసమహిమశ్రీతుల్యగోపాలస
ల్లోలాక్షీసతతోపగూహనభవోల్లోలస్తనాకీర్ణగం
ధాలంకారవివర్ధమానవసనాలాలంకృతోరస్కు గో
పాలస్వామిం గొల్తుఁ జిత్తమున సద్భావార్థసంసిద్ధికిన్.

* * * *

మ. రసికాధీశుని నాటకాదివరశాస్త్రప్రోక్తనానార్థభా
వసదాశిష్యనికాయబోధకుని సర్వజ్ఞేశసంస్తుత్యు నా
యసమానోజ్జ్వలశేముషీఘనుని విద్యాపూర్ణు గణ్యాన్వయా
బ్ధిసరోజారిని నప్పశాస్త్రిగురునిం బ్రీతిన్ నుతుల్ సేసెదన్.

ఉ. అష్టకకుమ్మహీశ్వరసభాంతరసన్నుతకీర్తిశాలి భూ
శిష్టజనోపకారకరసేవితపాదసరోజు నిత్యస
ద్గోష్ఠిని వైభవేంద్రుఁ గవికోటిశిఖామణిఁ గృష్ణమూర్తినిన్
శిష్టుని శిష్టువంశజలధీశకలానిధి నాశ్రయించెదన్.

ఉ. . . . .

. . . .

మిక్కిలి కీర్తిచే వెలయుమిక్కిలి విప్రపయోధిసోమునిన్

మక్కువతోడ గొల్చెదను మల్లయసత్కవిసార్వభౌమునిన్

శా. శ్రీమత్సర్వనృపాలశేఖరసభాజేగీయమానాంచితో

ద్దామప్రాభవసంస్తుతాంఘ్రిప్రకృతులన్ దైవాళిమెప్పించి త

త్స్వామ్యంబున దేజరిల్లె భువి గాఢాత్మౌకజాత్రుండు నా

మాన్యాత్మామహుండైన జగ్గకవిసన్ మన్నించి కీర్తించెదన్.

శా. ఆత్రేయాఖ్యవిశాలగోత్రభవు గోత్రానేకవర్గస్తుత్యచా

రిత్రున్ రాఘవపాండవీయవసుచారిత్రాదికోశస్థవా

క్పిత్రార్థజ్ఞుని సత్కవీశ్వరుని లక్ష్మీనారసింహాఖ్యునిన్

మిత్రుం దత్త్వవిచారమార్గజుని నెమ్మిన్ గొలు నశ్రాం

[తమున్.

ఉ. ప్రాణసమాన . . గిపరిపంథిసమూహవలాహకాబ్జగ

ర్భాణుని సుందరాంగజితపంజకబాణుని నిత్యపూజిత

స్థాణుని మేదినీరమణసన్నుతసర్వకలాప్రవీణునిన్

జాణను పూర్ణవంశభవచంద్రుని మాగయమంత్రి మెచ్చెదన్.

End:

మాలిని సరసిజదళనేత్రా శైలజానాథమిత్రా

సరసనుతచరిత్రా సత్యభామాకళత్రా

సురయమజనజీవా శుంభదాత్మస్వభావా

విరచితగుణభావా వేణుగోపాలదేవా.

Colophon:

ఇది శ్రీమత్సూర్యనారాయణకరుణాకటాక్షవీక్షణామృతధారా సముద్భూతకవితాప్రసిద్ధాత్రేయగోత్రపవిత్ర వేంకటకృష్ణపౌత్ర రామయామాత్యపుత్ర సకలసుకవినికరవిధేయ చాగంటివేంకటకృష్ణనామధేయ ప్రణీతంబైన హైమవతీపరిణయంబను మహాప్రబంధంబునందు దృతీయాశ్వాసము.

(మ-మ.)—

సమగ్రము. వ్రాఁత యొక్కమాదిరిగా నున్నది. తప్పులు గలవు. శైథిల్యము కలదు. గ్రంథపాతములు లేవు.

ఇది మూఁడాశ్వాసముల ప్రబంధము ఇందుఁ బార్వతీపరిణయకథ వర్ణింపఁబడినది. గ్రంథకర్త చాగంటి వేంకటకృష్ణకవి. ఈతఁడు కస్తూరి అప్పశాస్త్రికి శిష్యుఁడు. శిష్టు కృష్ణమూర్తి శాస్త్రికిని, మిక్కిలి మల్లికార్జునకవికిని విధేయుఁడు. వేంకటకృష్ణకవి నియోగిబ్రాహ్మణుఁడు. గ్రంథము వేణుగోపాలస్వామి కంకితము సేయఁబడినది.

R. No 78.

Palm-leaf $17\frac{3}{4} \times 1\frac{1}{4}$ inches Foll. 224 Lines, 6 in a page Telugu. Good.

Presented by K R V Kimsa Rao Bahadur of Cocanada in 1911-12.

శేషధర్మము.

ŚĒṢADHARMAMU

This is a Telugu rendering in five Āśvāsas of the Sanskrit work of this name which forms a part of Harivaṁśa and which treats of Dharmas (religious laws). The author of the work was Vēnutumpalli Viśvanātha, son of Dattakavi Vēnkatāmātya, a Niyōgi Brahmin of Āpastambasūtra and Kāśyapagōtra. The work was dedicated to Vatsavāya Timmarāja, about whom more can be learnt from the extracts below. The author had already composed Śrīrāmavijaya (a Yakṣagāna), Gaurīvivāha (Dvipada) and Hariscandracaritra (a Nirōsthya poem) in Telugu and Pārijātāpaharana in Sanskrit

Complete

Beginning:

శా॥ శ్రీలావణ్యనిధిపయోధరయుగశ్రీగంధపుంజల్ప నే
పాలెన్ జల్లని నల్ల ముల్లసిలఁగాఁ బొల్పొందు జేజేదయన్

భూలోకేంద్రుని వత్సవాయకులజుఁ బుణ్యాత్ముఁ బేరక్షమా
పాలగ్రామణిశ్రీతిమ్మభూవిభుని సౌభాగ్యాన్వితుం జేయుతన్.

వ. . . . .
వత్సవాయవంశపవిత్రుండును వేరభూపాలపుత్త్రుండును, బుణ్యశీ
లుండును నైన తిమ్మభూపాలుండు బ్రాహ్మణాశీర్వచనప్రభావసంవర్ధిత
సామ్రాజ్యమహావైభవంబుఁ గాంచి . . . యొకనాఁ
డు శ్రీభీమేశ్వరస్వామిమహామహిమాభిరామంబైనదాక్షారామం
బునకు విజయంచేసి యేను కృతిసేయంబూనుట తనయనుఁగుమం
త్రియగు నేమఁగుగురువప్రభాండు విన్నవించిన విని సంతోషించి
సకలశాస్త్రప్రవీణులగు విద్వాంసులును . . . కుతూ
హలాయత్తచిత్తంబున.

సీ. సురుచిరాపస్తంబసూత్రుఁ గాశ్యపగోత్రుఁ
బ్రాజ్ఞుఁడౌ వెనుతురుపల్లిరామ
మంత్రీశ్వరునిపౌత్త్రు మల్లవరప్రభా
సుకవిదౌహిత్రుఁ బట్టకవియనఁగ
విఖ్యాతిగాంచినవేంకటామాత్యున
కును సర్వమాంబకుఁ గూర్మిపుత్త్రు
విశ్వనాథాఖ్యుని విశ్వేశవరకృపా
లబ్ధసత్కవితావిలాసు నన్ను
గీ. నాదరంబునఁ బిలిపించి యర్హపీఠ
కమునఁ గూర్చుండ నియమించి కరుణఁ జూచి
తనప్రసన్నముఖారవిందమున మంద
హాస మలరంగ నిట్లని యానతిచ్చె.
సీ. సృజియించినాఁడవు శ్రీరామవిజయంబు
యతి నంబు చిన్నవుడె రూఢిఁ

గల్పించినాఁడవు కవిజనశ్రవణసౌ
ఖ్య మన గౌరీవివాహంబు ద్విపద
రచియించినాఁడవు ప్రచురచాతురి నిరో
ష్ఠ్యప్రబంధము హరిశ్చంద్రచరిత
కావించినాఁడవు దేవభాషను బారి
జాతాపహరణంబు శాశ్వతముగ

గీ. అన్నిటను నీవ నేర్పరి వార్యవర్య!
వర్ణనీయకవిత్వతత్త్వంబునందు
నిందుకోటీరచరణారవిందవంద
నప్రభావనిధీ! విశ్వనాథసుకవి?

శా. ఏరీ! నీకు సమాను లిప్పటితఱి న్విద్వత్కవిగ్రామణుల్
పారావారపరీతవిశ్వవసుధాభాగంబులం దున్నట
గ్గౌరీకాంతజటాచ్ఛటాంతరగళద్గంగాతరంగావళీ
భూరిశ్రవ్యఘుళంఘుళధ్వనులఁ దెల్పు న్నీవచోగుంభనల్.

గీ. ఎలమిఁ గవిరాజు లెంచంగ నిపుడు నీవు
చెప్పఁ బూనిన కావ్యంబు శేషధర్మ
మంకితముసేయు మా పేర ననఘచరిత
ధారుణీస్థలి నాచంద్రతారకముగ.

వ. వత్సవాయతిమ్మభూపాలున
కభివృద్ధికరంబుగాఁ దదీయవంశావతారం బభివర్ణించెద

* * * *

గీ. అందు జనియించె జానకీప్రాణవిభుఁడు
సకలదేవమునిస్తోమసన్నుతుఁడు
ఘోరదైతేయగర్వాంధకారహేళి
రామచంద్రుండు జగదేకరక్షకుండు.

క. ఏతాదృశసంతతిఁ బ్ర
ఖ్యాతంబుగ నుద్ధరించె గర్వితవిమత
వ్రాతలపతిహిమదినరా
జై తిరుమలరాజు రాజు లందఱుఁ బొగడన్.

* * * *

క. అతనికిఁ గలిగె సుపుత్త్రుఁడు
రతిరాజమనోజ్ఞమూర్తి రణరంగసము
ద్ధతరిపువిదళనవిద్యా
ప్రతిపన్నుఁడు నాగరాజు భాగ్యం బలరన్.

* * * *

క. ఆరాజునకును మాదమ
గారికిఁ బ్రభవించె సుతుఁడు ఘనరిపుబలసం
హారి సకలార్థిగణా
పారీణుఁడు తిప్పరాజు ప్రాభవ మొప్పన్.

క. ఆతిప్పరాజువలనను
పాతివ్రత్యయుగు (యుత య ?) నమ్మవకు సింగధరి
త్రీతలపతి పుట్టె గుణా
న్వీత కుమమ్మకు(ను ?)జగ్గనృపతి జనించెన్.

క. ఆసింగభూపతికిని మ
హాసౌభాగ్యవతి కృష్ణమాంబకు మదనో
ల్లాసుఁడు కోదండ (నృ)పతి
భూసురనిధిజగ్గరాజు పుట్టిరి జగతిన్.

* * * *

క. ఆకోదండనృపతికి ర
మాకాంతనుబోలు నరసమాంబకుఁ బుణ్యా

శ్లోకులు గలిగిరి సుతు లు
ర్వీకాంతులు సింగరాజు వేంకటరాజుఁ.

* * * *

ఉ. సింగనృపాలమౌళికిని స్త్రీతిలకంబగు వేంకమాంబకుఁ
రంగదభంగసంగరపరాక్రమశక్రసుతుల్ . . కన
ద్గాంగతరంగకీర్తులు జగన్నుతమూర్తులు గల్గి రార్యనీ
తిం గుదురైన వేంకటపతిక్షితినాథుఁడు నారసింహుఁడుఁ.

గీ. కోరుకొండనృపతి కూర్మితమ్ముఁడు జగ్గ
రాజునకును బుణ్యరమణులందు
యశము గాంచు రంగమాంబకు జనియించె
నందనుండు గోపినాథరాజు.

గీ. గోపినాథరాజునకు సద్గుణకదంబ
నాగమాంబకుఁ గల్గిరి నల్గురు సుతు
లంగసంభవసౌందర్యు లద్రిధైర్యు
లనఘతరచర్యు లభిమానధనులు ఘనులు.

(జగన్నాథరాజు, చిన వేంకటపతి, వేంకట కృష్ణనృపతి, కస్తూ
రి రంగరాజు.)

వ. ఇది సింగభూపాలుని వంశక్రమము. ఇటమీఁద నతని యను
జుండైన జగ్గరాజేంద్రునిసంతతిక్రమం బభివర్ణించెద.

* * * *

ఉ. జగ్గనృపాలవర్యునకు . . . .
. . . .
. . . . యల్లమాంబకుఁ
దిగ్గజరాజతుల్యులు జనించిరి పుత్త్రులు లోకపూజితుల్.

రాయపరాజు పెదకొండశౌరి, పుట్ట కొండయ్య, పేరనృపతి, పెదవేంకటరాజు, చినవేంకటాద్రి, పెదయప్ప భూపతి, చినప్పలన్న.

గీ. పుట్టకొండరాజ పుంగవునకు గోస
మాంబకును దనూజుఁడై జనించెఁ
జక్కఁదనమునందు సరిపోల్చ రతిరాజు
ప్రజకు ధర్మరాజు బాపిరాజు.

క. పెదవేంకటభూపతికిని
సుదతీమణి యెల్లమకును సుతుఁ డుదయించెన్
గదనార్జునుండు వనితా
మదనుఁడు పినబాపిరాజు మహిమోన్నతుఁడై.

గీ. ఘనుఁడు చినవేంకటక్షమాకాంతునకును
ముమ్మమాంబకు సుతుఁడై జగమ్ములోన
వన్నె వాసిని మించె నావత్సవాయ
సంతతిసుధాంబునిధిరాజు జగ్గరాజు.

క. పినయప్పలభూపతిమణి
కిల లక్ష్మినిబోలు లక్ష్మికిఁ గల్గిరి నం
దనులు జగన్నాథుఁడు చ
క్కనిరాయపరాజు ఘనులు కర్ణసమానుల్.

గట్టిగ వత్సవాయకులగణ్యుఁడు పుణ్యుఁడు రాజనీతిఁ బా
పట్టిన పేరభూపతికి భాగ్యవతీమణి నారమాంబకున్
బుట్టిరి రామలక్ష్మణులఁ బోలినపుత్త్రులు బంధుకోటిఁ జే
పట్టినతిమ్మభూపతియు భవ్యుఁడు జగ్గనృపాలచంద్రుఁడున్.

మ. మనుజస్తుత్యుఁడు జగ్గభూవిభుఁడు గామక్ష్మావిభుల్ లక్ష్మణుం
డనువర్తించువిధంబునన్ దను మహోహర్షంబునన్ సర్వదా
యనువర్తింపఁగ ధర్మమార్గమున హెచ్చైపేరభూపాలనం
దనుఁడౌ తిమ్మనృపాలమౌళి సిరులన్ ధాత్రీస్థలిన్ వర్ధిలెన్.

గీ. గుణవిభూషణుఁ డేనుఁగుగర్వమంత్రి
ధీరుఁడగు పోలప్రెగ్గడ సూరమంత్రి
కడమ రెండు భుజంబులు గాఁగఁ బ్రబలె
మహిఁ జతుర్భుజ రహిని దిమ్మప్రభుఁడు.

*   *   *   *

క. పేరనృపాలకవరునకు
మారునకున్ ధీరవినుతమహనీయగుణా
ధారునకు ననుమశరకృం
గారునకును దిమ్మరాజ గంభీరునకున్.

End:

సరసిజవృత్తము
స్తుతగుణదరహాస సురుచిరవదనా
తతయశ విలసిత తనుజితమదనా
ప్రతిభటవిదళన పరిచితకదనా
సతతసకలశుభసమధికసదనా

Colophon:

ఇది శ్రీవిశ్వేశ్వరచరణారవిందవందన వెణుతురుపల్లి వేంకటామాత్య నందన విద్వజ్జనగేయ విశ్వనాథ నామధేయ విరచితంబైన శేషధర్మంబను మహాప్రబంధంబునందు సప్తంబును విచమాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము వ్రాఁత చక్కఁగ నున్నది. తప్పులు లేవు. శైథిల్యము లేదు. తుది మొదళ్లఁ నెడనెడ గ్రంథపాతములు గలవు.

సంస్కృతమున శేషధర్మ మను పేరఁ గల్గు ధర్మశాస్త్ర గ్రంథమున కిది తెలిఁగింపు. గ్రంథకర్త వెణుతురుబల్లి విశ్వనాథకవి. ఆపస్తంబ సూత్రుఁడు. కాశ్యపగోత్రుఁడు. దిట్టకవియని పేరుగాంచిన వేంకటామాత్యునకుఁ గుమారుఁడు. విశ్వనాథకవి యేతద్గ్రంథరచనమునకుఁ బూర్వము తెల్గున శ్రీరామవిజయ మను యక్షగానము, గౌరీవివాహ మను ద్విపదకృతి, హరిశ్చంద్రచరిత్రమను నిరోష్ఠ్యకృతి, సంస్కృతమునఁ బారిజాతాపహరణము నను గ్రంథముల రచియించెను. ఈగ్రంథము వత్సవాయ తిమ్మరాజుగారి కంకితము సేయఁబడినది. తిమ్మరాజుగారినిగూర్చి యెల్లవిషయములను బైనుదాహృతములగు పద్యముల బట్టి తెలిసికొన నగును.

R No. 79.

Palm-leaf 15½ × 1¼ inches Foll. 102. Lines, 6 in a page. Telugu Injured, especially the first ten leaves.

Presented by Puligadda Gangarāju of Vizianagaram in 1911-12.

(a) లంకావిజయము.

LAṄKĀVIJAYAMU.

Foll. 1a—55a. Foll. 55b and 56 are left blank.

This is a Prabandha in two Āśvāsas describing the story of the Rāmayana. The stanzas are so written that each of them is capable of another meaning, and in this way the poet finds opportunity to curse Dammaya who dispossessed him of his lands in the Lankā (islets in the river Gōdāvari). Dammaya is put in the place of Rāvana and Lakṣmaṇagraja plays the part of Rāma as this word may be made to mean the elder brother of Lakṣmaṇa and the Brahmin Lakṣmaṇa. The author of the work is Piṇḍiprōli Lakṣmana, son of Gōpālamātya of Āpastambasūtra and Bharadvājagōtra.

Complete.

Beginning :

శా॥ శ్రీలక్ష్మీస్తనకుంకుమాంక మొకో నాఁ జెన్నై యెదఁ గౌస్తుభం
బోలిన్ ద్రాల దయారసా . . . . .
. . . లక్ష్మీజాని కుయ్యేటిగో
పాల . . . సౌఖ్యముం బరము శుంభల్లీల మా కీవుతన్.

End :

ఉభయ భాషాకందము.

కం. రామము దేవర కావవ
యామా జే జేయనయమయామున్నల జే
జేమదినినారదేమయి
తేమద్ధా మోదరయద తేలందాలిన్.

Colophon :

ఇది శ్రీమత్కుయ్యేటిగో పాలలీలాకటాక్షవిశ్వాసంప్రాప్తదీప్త సాహిత్య సకలకవిజనస్తుత్య శుభాపస్తంబసూత్ర భారద్వాజగోత్రపవిత్ర పిండిప్రోలిగోపామాత్య పుత్ర సరసకవితాలక్షణ విచక్షణ లక్ష్మణకవి ప్రణీతంబైన లంకావిజయంబను ద్వ్యర్థిప్రబంధంబునందు సర్వంబును ద్వితీయాశ్వాసము.

గ్రంథాంతమునఁ బ్రతివిలేఖకుఁ డిట్లు వ్రాసికొనెను :—

"జల్లిడిమూడి బంగారు వ్రాసిన లంకావిజయము. పార్థివ సం॥ శ్రావణ శు ౧౫ సోమవారంనాడు లంకావిజయము సంపూర్ణముగా జల్లిడిమూడి బంగారు వ్రాసినాడు."

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత బాగుండలేదు. దుష్టము కాదు. కృత్యవతరణమందలి పత్రములు పది మిగుల శిథిలము లయినవి. గ్రంథపాతము లయ్యెడ నెందుఁగాఁ గలవు.

లంకావిజయమను పేరుగల యీద్వ్యర్థికావ్యము పిండిప్రోలి లక్ష్మణకవిచే రచియింపఁబడినది. దీనికి రావణదమ్మీయ మని నామాం

తరము కలదు. తన లంకపాలమును రావుధర్మారాయఁడను నాతఁడపహరింపఁగా నాక్షేత్రాపహరణవృత్తాంతమును రామాయణకథతో జతకూర్చి లక్ష్మణకవి యీవ్యాఖ్యకావ్యము రచియించెను. ఇందు ధర్మారాయఁడు రావణునితోఁ బోల్పఁబడెను. ఈ పుస్తకమున గ్రంథావతరణము శిథిలముగా నుండుటచే గ్రంథవిషయమునుగూర్చియు గ్రంథకర్తనుగూర్చియు నింతకంటెఁ దెలుప వలనుపడదయ్యె.

(b) శేషధర్మము.

ŚĒṢADHARMAMU·

Foll. 57a—102b.

Same as the work described under R. No. 78 *ante*. The introduction given therein is not found in this MS

Breaks off in the second Āśvāsa

(వి-వి.)—

అసమగ్రము. కృత్యవతరణము లేదు. ప్రథమాశ్వాసమును ద్వితీయాశ్వాసమునఁ గొంతపట్టును గలవు.

ఇది న 78 రున వర్ణితమగు గ్రంథమేకాని వేఱుగాదు.

R. No. 80.

Palm-leaf 16 × 1¼ inches Foll 70. Lines, 7 in a page. Telugu. Good.

Presented by Brahmānanda Rao of Cocanada in 1911–12.

శివరహస్యఖండము.

ŚIVARAHASYAKHANDAMU.

This is a Telugu rendering of the Sanskrit work of this name, which forms part of the Śankarasaṁhitā of Skandapurāna: by Bālasarasvati Vēṅkatācalakavi, son of Śaṅkarāmātya and Laskmī, and grandson of Kōdūri Yallanāmātya of Kaśyapagōtra. The work is dedicated to God Śiva

The work here is incomplete and wants beginning It breaks off in the fourth Āśvasa. Even the Sambhavakānda is not complete.

Beginning:

క. జననుత నాదేవాంబా
తనయునఁ దనుఁ జూచి కాసుధాకరబింబా
స్యను సద్గుటూరివంశా
గ్రణి (?) రాయఘనుఁడు వరించెన్.

*   *   *   *

Colophon:

ఇది శ్రీమత్సకలసుకవిజనానుగ్రహపాత్ర కాశ్యపసగోత్ర కోడూరియల్లనామాత్యపౌత్త్ర శంకరామాత్యపుత్త్ర లక్ష్మాంబాతనయ వినయవిధేయ బాలసరస్వతీనామాంక వేంకటాచలకవిప్రణీతంబైన శ్రీస్కాందంబను మహాపురాణంబునందు శంకరసంహితయను శివరహస్యఖండంబునందు సంభవకాండంబునఁ బ్రథమాశ్వాసము.

End:

క. యాగం బుపక్రమించుచు
భాగాలంబన మొనర్ప భాగముఁ బొందున్
వేగము జనించి దైవని
యోగంబున జగము లెల్ల నుద్ధతిఁ గలఁచెన్.

(వి-వి.)—

అసమగ్రము. మొదలు లేదు. తుద లేదు. మొదటియాశ్వాసమున మధ్యాంతమునుండి, నాల్గవయాశ్వాసమునఁ గొంతవఱకుఁ గలదు. వ్రాఁత బాగున్నది తప్పులు కలవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

స్కాందపురాణమందలి శంకరసంహితయను శివరహస్యఖండమందలి సంభవకాండమున కిది తెలిఁగు. కాశ్యపగోత్రుఁడును కోడూరియల్లనార్యపౌత్త్రుఁడును, లక్ష్మాంబాశంకరామాత్యులపు

త్రుండును, నగు వేంకటాచలకవి యేతద్గ్రంథకర్త. ఈతనికి బాలసరస్వతియను బిరుదనామము కలదు. ఈ కృతి శివునకు సమర్పింపఁబడినది గ్రంథము సమగ్రముగా నుండుటచే నింతకంటె హెచ్చు గుఱుతింప వలనుపడదు.

R No. 81.

Palm-leaf 16½ × 1 inches. Foll. 83 Lines, 5 in a page. Telugu. Good

Presented by K. R V Krsna Rao Bahadur of Cocanada in 1911–12.

విజయవిలాసము.

VIJAYAVILĀSAMU

Same work as the one described under R. No. 68 *ante.*

Complete.

(వి-వి.)—

సమగ్రము కాని కృత్యాది పద్యములు కొన్ని విడనాడఁబడినవి. వ్రాఁత యొకమాదిరిగా నున్నది. తప్పు లంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది నెం 68 రున వర్ణితమగు గ్రంథమే కాని వేఱు కాదు.

R. No 82.

Palm-leaf. 14¼ × 1½ inches Foll. 88. Lines, 7 in a page Telugu. Good.

Presented by C Visvanatha Sastri of Vizianagaram in 1911–12.

వాసిష్ఠరామాయణము.

VĀSIṢṬHARĀMĀYAṆAMU.

Same work as the one described under R. No. 60(*b*) *ante*

Breaks off in the fourth Āśvāsa

(వి-వి.)—

అసమగ్రము. మొదటినుండి నాల్గవ యాశ్వాసములోని కొంతభాగమువఱకు సరిగాఁ గలదు. వ్రాఁత చక్కనై యున్నది. తప్పు లంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది నెం 60 (b) రున వర్ణితమగు గ్రంథమే కాని వేఱుకాదు.

R. No. **83**.

Palm-leaf 16¼ × 1¼ inches. Foll 55 Lines, 8 in a page Telugu. Good From the copyist's statement it is seen that this MS is a copy of the one written by the well-known Telugu poet Kūcimañci Timmakavi for himself

Presented by K R. V. Kisna Rao Bahadur of Cocanada in 1911-12.

బహుళాశ్వచరిత్రము.

BAHULĀŚVACARITRAMU

This Prabandha describes in five Āśvasas the story of the visit paid as a guest by Śrī-Kisna to king Bahulāśva, who is a devotee of Visnu It was composed by Dāmarala Vengalanāyaka, of Inigēlagōtra, and dedicated to his father Vēnkatādhīśa. This author states that he has also composed Krsnacarita. He had a brother by name Cennabhūpāla, and his mother was Gurvamāmba. The author's cousin (aunt's son) was Bangāru Yācamanāyaka, son of Veligōti Kastūriranganāyaka who seems to be an ancestor of the present Venkatagiri Zamindar

Complete.

Beginning:

శా. శ్రీమద్భ్వాఁ తనూభవాకబరభూపిమంతసీతాలలం
తీమ క్త్రామగపేగివిత్తుఁ గకు జ్యోత్స్న కాంత కాంతిచ్ఛటా [ముఁడే
భూమండలం బయిఁ జెలుఁగెతెళుఁగనును జూఘల్ సూచుశ్రీరా
దామెర్లాన్వయు వేంకటాద్రివిభుసింధన్యాత్ముఁ గాఁ జేయుతన్.

ఉ. దామెర వేంకటప్రభువతంసుని వెంగళభూప మాపయిన్
శ్రీమెఱయంగఁ గృష్ణకథ చెప్పితి విప్పుడు నీదు తండ్రియున్
మా నుకభక్తుఁ డాతనికి మాకును భేదము లేదు గాన నీ
వామహిమాఢ్యు పేర బహుళాశ్వచరిత్రము చెప్పు మొప్పుగన్

* * * *

క. ఆచరణాంబుజమున నా
గాచరణాచరణచలిత రాజన్యుఁడు వా
చాచణయాచకఖేచర
నైచికి శ్రీపాదమనుజనాథుఁడు పుట్టెన్.

క. శ్రీపతిపదపద్మమున ఘృ
ణాపటిమ జనించి పద్మనాయకమణియై
ధీపాండితి నేపారిన
శ్రీపాదప్రభున కబ్బనృపతి జనించెన్.

* * * *

క. అబ్బనృపాలాగ్రణికిని
బిబ్బోకవతీవతంసబిసరుహవిశిఖుం
డిబ్బలియుఁ డనఁగ నీవుల
నబ్బలి యన ధర్మనృపతి యతఁడు జనించెన్.

* * *

క. ఆధర్మనృపతి కుధరమ
హాధృతి వెలిగోటితిమ్మయప్రభుసత్పు
త్రీధన్య వేంగళాంబిక
గాథాసిధి ధర్మపత్నిగా నుతికెక్కెన్.

వ. ఆ వెంగళాంబికయందు (వరదయ, వెంగళాధిపుఁడు, తిమ్మయ, కోనయ యని నల్గురుదయించిరి).

ఉ. శర్మఘనుండు వేంగళరసాతలభర్తకు లక్ష్మమాంబకున్
ధర్మనృపాలమౌళి వరదప్రభుచంద్రుఁడు వేంకటేంద్రుఁడున్
నిర్మలశౌరి నల్గురు జనించిరి శ్రీహరిబాహులట్ల . . .

చం. తదనుజయైన లోకహితధర్మవిశంకట వేంకటాంబికన్
గదనకిరీటి యేచనృపుకస్తురిరంగనృపాలవర్యుఁ డిం
పొదవ వరించి కాంచె విభవోజ్జ్వలు రంగయయాచభూవరున్
విదితగుణాఢ్యు సింగపృథివీవరచంద్రుని నక్కమాంబికన్.

ఉ. ఏచతురుండు సాటి మనయేచనృపాలుని మేనమామ యు
ర్వీచిరకీర్తి చామరలవెంగళభూవిభు వేంకటాద్రి హే
మాచలధన్వి మామ ధృతి నంబుజమామ రుచిన్ వితీర్ణిఁ బ్ర
హ్మాచణవర్యు మామ యభిమన్యుని మామ ఘృణాగుణాదులన్.

* * * *

గీ. చామరల వేంకటప్రభు దారమణులు
గుణధరణి యయ్యమాంబిక గుర్వమాంబ
కేసమాంబిక యనుసతుల్ భూసమాన
లై సమాఖ్యానిధానంబులైరి జగతి.

* * * *

చ. స్థిరమతియైన యయ్యమకుఁ జెన్నమహీశుఁడుఁ గేసశౌరియున్
హారితరుణీసమానగురువాంబకు వెంగళభూమిభర్తయున్
వరదనృపాలమౌళి మఘవప్రమదాసమ కేసమాంబకున్
గిరిధృతి కృష్ణధీరుఁడు జనించిరి కల్పకపంచకంబనన్.

* * * *

క. ఈపుత్త్రులంగను వేంకట
భూపాలకుఁ డతఁడు వెలయుఁ బుడమిని నుద్య
చ్చాపలతారోపశతా
టోపహతారాతిభుజపటుప్రాభవుఁడై.

End:

ఉత్సా. వాసవాంబరాంఘ్రిభక్తవశమనోబ్జభాసురా
భాసురారివరతురంగవాహికీర్తివాసనా
వాసనావిశోభితగుణవారసుమహిమాసమా
మాసమాజవిభవదీప్తమాననీయవాసవా

Colophon:

ఇది శ్రీమద్వేంకటేశ్వరసమగ్రకరుణానుగ్రహాశాశ్వతైశ్వర్య ధుర్యతామహేశ్వర రూపరేఖావిజితరతీశ్వర సరససంగీతసాహిత్య సకలకళావిచక్షణ సమాశ్రితపక్షపాతరిపురక్షణదక్షవీక్షణ ఇనిగేల గోత్రపావన పరిపంథిరాజకల్పితపాదసేవన దామరలవేంకటాధీశ పుత్త్రచెన్నభూపాలకలితసౌభ్రాత్రగురువయ్యాంబాగర్భశుక్తిముక్తాఫల గురువనజసంభవాభవశేషభాషామనీషాబల (?) ప్రతిదినాగతార్థిజనవరప్రదానకర శ్రీవేంగళనాయక ప్రణీతంబైన బహుళాశ్వచరిత్రం బను మహాప్రబంధంబునందు సర్వంబును బంచమాశ్వాసము.

గ్రంథాంతమునఁ బ్రతిని లేఖకుఁ డిట్లు వ్రాసికొనెను :—

"క్షయనామసంవత్సర శ్రావణ శు ౫ శ॥ వఱకు, నాచిమ చిగురుపాటి రాజు కుమారుడు తిక్కవి సార్వభౌముఁడు వ్రాసిన ప్రతి చూచి భావసంవత్సరమాఘ బహుళ ౧౩ బు॥ వఱకు సుంకరణం రామరాజు కుమారుఁడు భీమరాజు శ్రీరామార్పణంగా బహుళాశ్వచరిత్ర వ్రాసెను."

(వి-వి.)—

సమగము. వ్రాఁత యింపుగూర్చుచున్నది. తప్పులు లేకపోలేదు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు

బహుళాశ్వచరిత్ర మను పేరు గల యీ నైదాశ్వాసముల ప్రబంధము దామరల వేంగళనాయకునిచేఁ దనతండ్రి యగు వేంకటాద్రిభూపాలున కంకితముగా రచియింపఁబడినది. హరిభక్తుఁడగు బహుళాశ్వుఁడను రాజుచరిత్ర మిందు వర్ణింపఁబడినది. వెలిగోటి కస్తూరిరంగనాయకుని కుమారుఁడగు బంగారుయాచమనాయఁడీ గ్రంథము రచించిన తిరువేంగళనాయకునకు మేనత్తకొడుకఁట. ఏతద్గ్రంథరచనమునకుఁ బూర్వ మీకవి కృష్ణుని చరిత్రము రచించెనట! గ్రంథకర్తృవంశవృత్తాంతము గొంత పైనుదాహృతములగు పద్యములం దెలుఁగనయ్యెడిని. ఈ ప్రతి సుప్రసిద్ధాంధ్ర కవీశ్వరుఁడగు కూచిమంచి తిమ్మకవిసార్వభౌముఁడు స్వహస్తముతో వ్రాసిన ప్రతికిఁ బుత్త్రిక యని లేకరి వ్రాతవలనఁ దెలియుచున్నది.

R. No. 84

Palm-leaf. 16 × 1¼ inches Foll. 52 Lines, 5 in a page Telugu Good.

Presented by Brahmānanda Rao of Cocanada in 1911-12

(*a*) పంచతంత్రి.

PAÑCATANTRI.

Foll. 1*a*—8*a*. Fol. 8*b* is blank.

Same work as the one described under R. No. 53 *ante*.

Contains the third Āśvāsa incomplete.

(వి-వి.)—

అసమగ్రము. తృతీయాశ్వాసమునఁ గొంతభాగమే కలదు వ్రాఁత బాగుగ నున్నది. తప్పు లంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇదియు నెం. 53 రున వర్ణింపఁబడిన గ్రంథమును నొకట సంస్కృతగ్రంథమునకే తెలుఁగు సేఁతలు. ఆ గ్రంథము రచించిన యాతఁడు వేఱు, ఈతఁడు వేఱు.

(b) భాగవతము (11, 12 స్కంధములు).

BHĀGAVATAMU (SKANDHAS 11 AND 12.)

Foll. 9a--52b.

Another portion of the work described under R. No. 20 *ante* . by Bammera Pōtanāmātya.

Eleventh Skandha incomplete and the twelfth complete. The stanzas recording the name of the scribe and the date of transcription are given below :--

గ్రంథాంతమునఁ బ్రతిని లేఖకుఁడిట్లు వ్రాసికొనెను :—

సీ. గుండపాకాన్వయ మండనుండగు వేంక
టార్యకోవిదునకు నాత్మజుండు
ఓబన్నాఖ్యుండు విప్రుండు వరరుధి
రోద్గారివత్సరంబు చిరమైన
చైత్రమాసంబున బాత్రిత బగుకృష్ణ
యేకాదశి వ్రాంత సేపునాడి
చేసె శ్రీవైశాఖ మాసశుద్ధైకాద
శీసౌమ్యవాసర సిద్ధిసరికి

గీ. వ్రాసె ముదమున శ్రీభాగవతమునందు
దంబు లేకాదశ ద్వాదశంబులైన
స్కంధములు దేవపూజితచరణుఁడైన
సర్పకప్రియజనకు సమర్పణముగ|

(ఐ-ఐ.)—

అసమగ్రము. ద్వాదశస్కంధము మాత్రము పూర్ణముగాఁ గలదు. వ్రాత బాగున్నది. తప్పు లంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

బమ్మెరపోతనామాత్యాదులచే రచియింపఁబడిన యాంధ్రభాగవతప్రబంధమందలి యేకాదశ ద్వాదశస్కంధములు.

R. No. 85.

Palm-leaf. 15 × 1½ inches. Foll. 24. Lines, 6 in a page. Telugu. Injured.

Presented by D. Tirupati Śāstri of Cocanada in 1911-12

ఆంధ్రశబ్దచింతామణిప్రవృత్తిః (ససూత్రమ్).

ĀNDHRAŚABDACINTĀMAṆIPRAVṚTTIḤ WITH SŪTRAS.

This contains the Sūtras on Telugu grammar generally attributed to Nannayabhaṭṭāraka, and a Sanskrit commentary thereon. The name of the commentator is not known

Breaks off in the fifth Paricchēda

Beginning :

౧౨. కేవలతయా నుసర్వస్యభే చ యే యుంయ తత్ర భాషా॥

పార్థక్యేన యద్భేద్యం యే యం భాషా ఉభే చ ఆద్యే తత్స మాదిభి రనువర్తతే; చంద్రుండు వనము ఇత్యాద్యా స్సంస్కృతస మాః; చందురుండు సాంద్రము ఇత్యాద్యా స్తద్భవాః; జను జనుండు ఇత్యాద్యాః ప్రాకృతసమాః; కంబము, బోనము, ఇత్యాద్యా స్తద్భ వాః; ఏవం శౌరసేన్యా మతే తత్సమతద్భవత్వం చింత్యమ్

౧౩ ఆద్యాయాః పంచాశద్వర్ణాః

Colophon :

ఇత్యాంధ్రచింతామణి ప్రవృత్తౌ తృతీయో...జాతపరిచ్ఛేదః.

End :

లఘ్వేకాక్షరపూర్వక్రియాంతిమస్యానయోర్ద్వ వేదిద్వా ॥

లఘు ఏకాక్షరం పూర్వం యస్యాంతిమాక్షరా దిత్వం వా స్యాత్ ఘుటియించెన్ ఘుటించెన్ నటియించెన్ నటించెన్ లఘు కిమ్ ? రంజించెన్, ఏకాక్షరం కిమ్ ? కరుణించెన్, క్వచి త్ప్రాతిపది కయోగేపి, అత్తఱిన్ ఉత్తరియించెన్.

తిఙ్మధ్యనామకా స్స్యు ర్మధ్యమపురుషా శ్చ యే రమాంతాశ్చ యే మధ్యమపురుషక్రియాశబ్దాః యే రేఫమకారాంతాశ్శబ్దా స్తేపి చ తిఙ్మధ్యనామకా స్స్యుః.

(వి-వి.)—

అసమగ్రము. మొదటిపత్రము పోయినది. అయిదవపరిచ్ఛేద మగు క్రియాపరిచ్ఛేదము కొంతభాగము వఱకే వ్రాయఁబడియున్నది. అంతవఱకు గ్రంథ మెల్లఁ గలదు. వ్రాఁత బాగున్నది. తప్పులు లేకపోలేదు. శైథిల్యము కలదు. గ్రంథపాతములు కలవు.

ఇది నన్నియభట్టారకకృత మనఁ బరఁగుచున్న యాంధ్రశబ్ద చింతామణియను వ్యాకరణగ్రంథమునకు సంస్కృతభాషలోనే చేయఁబడిన వివరణము రచియించిన దెవరో తెలియదు. ఇందు మూలసూత్రములు కూడఁ జేర్పఁబడియున్నవి.

R. No **86**

Palm-leaf 18 and 19 × 1⅜ inches Foll 199, Lines, 6 in a page. Telugu. Good.

Presented by K. R. V. Krsna Rao Bahadur of Cocanada in 1911-12.

బృహన్నారదీయము.

BRHANNĀRADĪYAMU.

This is a Telugu rendering in six Aśvāsas of the Sanskrit Purāna of this name: by Krottalanka Mrtyuñjaya, son of Viśvanātha of Bōdhāyanaśūtra and Bhāradvājagōtra. The work is dedicated to God Laksmanēśvara, worshipped in the shrine at Komaragiri, situated on the bank of the river Kauśiki.

Complete.

Beginning·

శా. శ్రీవాణీవరముఖ్యసర్వసుమనశ్శ్రేణీమహాతాండవ
ప్రావీణ్యంబులు సూచుచుం గిరిజతో భాషించుచుం దేవతా

భావంబుల్ గొని వారివారికోలఁదుల్ భావించి యీడేర్చునా
దేవారాధ్యుఁడు లక్ష్మణేశ్వరుఁడు మత్ప్రీతిం గనుం జేయఁగన్
[(యుతన్ ?)

*　　*　　*

గీ. సకలసారపురాణముల్ సరసకవులు
తెలుఁగు లోనరించి రిదియును దెలుఁగు సేయఁ
గనఁగ లేరైరి నాదుభాగ్యంబు కతనఁ
దెనుఁ గొనర్తు బృహన్నారదీయ మిపుడు.

*　　*　　*　　*

గీ. మహితచర్య భారద్వాజమౌనివర్య
గోత్రబోధాయనాఖ్యానసూత్రకలిత
క్రొత్తలంకవంశాంబుధి కువలయాప్తుఁ
డగుచు వెలయుఁ బోతాపంతు లను ఘనుండు.

కం. అతనికి సర్వాపంతులు
చతురుం డగు విశ్వనాథ సత్కవి యనఁగా
సుతు లిరువురు జనియించిరి
మతిమంతులు విబుధలోక మాన్యులు ధరణిన్.

మ. ఘనచారిత్రుఁడు విశ్వనాథకవియుం గాంచెం గుమారత్రయం
బునునత్యంతప(తి(వ?)విత్రతాతిలకముల్ భూషించుసర్వప్రభా
మినియందుం దగ వీరభద్రభగవన్మృత్యుంజయాఖ్యాకులన్
జననాధోత్తమపూజలం దనరువాంఛన్ నిర్జరాచార్యులన్.

వ. వారిలోన,

గీ. సకలవిద్వత్కవీంద్రులు సన్నుతించి
ప్రస్తుతింపంగ గావ్యముల్ విస్తరించి
పలుక నేర్తును నుభయభాషలను నేను
నబ్బురంబుగ మృత్యుంజయాఖ్యకవిని.

End:

భు-ప్ర. మదాయత్తదైతేయమార్గ ప్రభంగా
పదారాధనాశీలభక్తాబ్జభృంగా
చిదానందలీలావశీకారచిత్తా
సదారా సదానంద శర్వా మహేశా.

Colophon:

ఇది శ్రీమత్కౌశికీతీరనివాసి సర్వపర్ణ విరాజమానశ్రీకొమర గిరి పట్టణసంస్థిత శ్రీలక్ష్మణేశ్వరమహాదేవ కృపాకటాక్ష పరిలబ్ధస ర్వవిద్యానిధానబోధాయనాఖ్యాకసూత్రపవిత్ర శివద్విజోత్తమ కొ త్తలకంఠవిశ్వనాథపుత్త్రి సకలసుకవిజనవిధేయ మృత్యుంజయనామ ధేయ ప్రణీతంబైన బృహన్నారదీయంబను మహాపురాణంబునందు (అతని ?) పుత్తృలైన యజ్ఞమాలిసుమాలులు మోక్షంబునందుటయు నుదంకమాహాత్మ్యంబును జయధ్వజరాజుచారిత్రంబును నింద్రసుకర్మ సంవాదంబును జతుర్యుగధర్మంబులును గీర్తితంబుల య్యె నను నిప్పు రాణంబునందు) సర్వంబును షష్ఠాశ్వాసము.

ప్రతివిలేఖకుడు గ్రంథాంతమం దిట్లు వ్రాసినాడు :—"ప్లవ నామసం॥ కార్తీకశు॥ ౧ స్థిరవారముపఅకు బృహన్నారదీయములో ఆఅవ యాశ్వాసము పాలకి కొమన్న వ్రాసి కసిరెడ్డి వన్నన్న గా రికి ఇచ్చెను."

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత సొగసుగా నున్నది. తప్పులు గలవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది యష్టాదశపురాణములలో నొకటియగు బృహన్నార దీయమునకుఁ దెలిగింపు. కొత్తలకంఠ మృత్యుంజయునిచే నాఱా శ్వాసముల గ్రంథముగా రచితమై కౌశికీతీరమునఁ గల కొమరగిరి

పట్టణమున (?) వెలసిన లక్ష్మణేశ్వరస్వామిదేవునకు సమర్పింపఁబడినది. గ్రంథకర్త బోధాయనసూత్రము భారద్వాజగోత్రము గల శివద్విజుఁడు.

R. No. **87.**

Palm-leaf 16⅛ × 1½ inches. Foll 134. Lines, 8 in a page. Telugu. Much injured.

Presented by Brahmānanda Rao of Cocanada in 1911–12.

ప్రభులింగలీలలు.

PRABHULIṄGALĪLALU.

Same work as the one described under R No 17 *ante.*

Breaks off in the fourth Āsvāsa.

(వి-వి.)—

అసమగ్రము. మొదటిమూఁడాశ్వాసములును సమగ్రముగాఁ గలవు నాలవయాశ్వాసమునఁ గొంతభాగమే కలదు. వ్రాఁత యొకమాదిరిగా నున్నది. నిర్దుష్టము కాదు. శైథిల్యము మెండుగఁ గలదు. గ్రంథపాతములును గలవు. కొన్నిపత్రములు తారుమారైనవి.

ఇది నెం 17 న వర్ణితమగు గ్రంథమే. పుస్తకము శిథిలమై యుండుటచే నిందును విషయవిస్తరణము కావింపఁ బడదయ్యె.

R. No. **88.**

Palm-leaf. 14 × 1¼ inches. Foll. 4. Lines, 7 in a page. Telugu. Good.

Presented by Burrā Śēsagiri Rao of Vizianagaram in 1911–12.

రసజ్ఞనృసింహపంచవింశతి.

RASAJÑANRSIṀHAPAÑCAVIṀŚATI.

This contains 25 stanzas of praise and prayer addressed to God Nrsimha, worshipped at Ahōbala (Kurnool district) : by Garugulālu, son of Laksmanasing, grandson of Dhanasing and great grandson of Makaranasing He calls himself a Ksatriya and prays to Nrsiṁha to destroy the Christians who are accused of injustice and wickedness and of trying to injure the Hindu Dharmas. He appears to have lived in the time of the Sepoy Mutiny of 1858.

Complete.

Beginning:

సీ. శ్రీకమాలోల యాశ్రితజనమందార
లోకేశ సద్భక్తలోకపోష
బాలార్కజితనేత్ర భావజాహితవంద్య
దంభోళిసమధగద్ధగితదంష్ట్ర
వజ్రాయుధప్రభావజితనఖాంకుర
ధవళధరాధరోదార దేహ
సంపూర్ణవిక్రమసంయుతభుజదండ
ప్రళయకాలాంతకప్రతిమకోప

గీ. కుమతజనశిక్ష ! మాధవాశ్రూరవరద
దానవాంతక వల్లవీధైర్యచోర
క్రీస్తుమతజులఁ జెండుమా కినుకతోడ
వైరిగజసింహ ! ఓబళనారసింహ.

End:

సీ. వసుధలో క్షత్రియవంశాబ్ధిచంద్రుఁడౌ
మకరనసిం గనుమానధనుఁడు
అతనిపుత్రుఁడు రమాపతిపూజితుండగు
ధనసింగు పేరిటి ధన్యచరితుఁ

డతనికిఁ బుత్త్రుండు నబ్ధిగంభీరుండు
సకలశాస్త్రపురాణసంగ్రహుండు
నిత్యదానవినోది సత్యవచస్కుండు
దేవబ్రాహ్మణభక్తిభావరతుఁడు
ఆచారవంతుండు నతిదయాపగమూర్తి
లక్ష్మణసిం గను లక్షణాఢ్యుఁ
డతనికి నే హైమవతి దేవివరమున
జననమొందితి నయ్య జగతియందు
పేరు గరుగులాలు ప్రేమతో నెప్పుడు
నీపాదభక్తియే నిత్యమనుచు
నిరతంబు నేఁ బూనియిలలోని క్రీస్తుల
చేత కోర్వక వార్ని సమయఁ జేయ

గీ. పంచవింశతిఘనసీసపద్యములను
విన్నవించితి నీకు నే విశదముగను
తప్పు లేమైనఁ గల్గిన నొప్పికొమ్ము
తనయు తప్పులు దప్పులే తండ్రులకును
నామ మోరాలించి భువిని దుర్నయము లెల్ల
సాహసంబునఁ గడతేర్చు చక్రవాస్త్ర
క్రీస్తుజనులను జెండుమా కినుకతోడ
వైరిగజసింహా! ఓబలనారసింహా!

ప్రతివిలేఖకుఁడు తుద నిట్లు వ్రాసికొనెను:—"క్రోధివత్సర పుష్య శు॥ ౮ సౌమ్యవారము రోజున నృసింహపంచవింశతి భవానీ సింగుకు గర్గలాల్ వ్రాసి యిచ్చెను."

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత బాగున్నది. తప్పులు గలవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

క్రైస్తవులమాలమున దేశమున కేదో మొప్పుమూడినట్లు తల పోసి గరుగులూలను క్షత్రియుండు, క్రైస్తవులకుఁ జేటు గల్గుఁగావు తమని యహోబలనరసింహస్వామి వేఁడికోలుగా నీయిర్వదియైదు సీసపద్యముల రచియించెను.

R. No. 89.

Paper. $9\frac{1}{4} \times 6\frac{3}{8}$ inches Foll 216. Lines, 24 in a page. Telugu. Good.

Presented by K. R V. Krsna Rao Bahadur of Cocanada in 1911-12.

శుకసప్తతి.

ŚUKASAPTATI.

This consists of 70 amorous stories said to have been related, one on each night, by a parrot to a woman when she was about to start in the night to meet her paramour It is stated that she was thus prevented from leaving her house until the return of her husband who had been absent from home. This work is different from one of the same name in Sanskrit, although similar to it in plan and character. The author of the work is Pālavēkari Khadiripati, son of the chief of the country called Khadira (Kadiri in the Ceded Districts) and grandson of the king Tādigōlla Kariyamānikya.

Incomplete.

Beginning :

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పం బూనిన శుకసప్తతియను మహాప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టి దనిన.

Colophon :

ఇది శ్రీమత్ఖాదిరీనృసింహకరుణాకటాక్షవీక్షణసమాగతకవితాధార పాలవేకరి కులకలశాంభోనిధిసుధాకర తాడిగోళ్లకరియమాణిక్యనృపహర్యక్షపౌత్ర పవిత్రచరిత్ర ఖదిరధరామండలాఖండలపుత్త్రి

విద్వత్కవిరక్షణానుసంధాయక ఖదిరీపతినాయక ప్రణీతంబైన శుకసప్తతియను మహాప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

End:

ఉ. కంటిరె యెంతవింత కలగన్నపు డెల్లను మీరు వచ్చి న
న్నంటినయట్టు లుండ నది యాఁగక రాతిరి మిమ్ముఁ బాసి నే
నొంటిగఁ బవ్వళించుటకు నోపక చింత వహించ నంతలోఁ
గంటికి నిద్రవచ్చెఁ గలగంటి భవద్రతి గల్గినట్లుగాన్.

గీ. వామహస్తము కుచమ్ముపై వైచి నిదుర
చెందుతఱిఁ గాని కలఁగఁదు రందు రెండ!
నవ్విధంబునఁ బవళించి యైనఁ గలయఁ
గంటి భవదీయకారుణ్యగరిమవలన.

క. అని పలుకుదాని మాటలు
విని నిశ్చయమని తలంచె విభుఁ డాపద్మా
నన యంత నేర్పుగలిగినఁ
జనవచ్చు నట చుఁ గీరచంద్రుఁడు పలికెన్.

(వి-పి.)—

అసమగ్రము. మొదటినుండి నాల్గవయాశ్వాసము కొంత వఱకుఁ గలదు. కృత్యవతరణము లేదు. వ్రాఁత బాగున్నది. తప్పులు లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు. ఇది మూఁడుసంపుటములు గాఁ గలదు.

శుకసప్తతియను పేరుగల యీగ్రంథమునఁ గామచారేచ్ఛగల యొక వనితను, దేశాంతరగతుఁడగు భర్త వచ్చుదనుకను దుర్నీతికిఁ బోరనీక కాపాడుచుఁ జిలుక చెప్పుచువచ్చిన శృంగార నీతికథలు గలవు. ఈప్రతియం దిరువదియొకటవ కథవఱకే కలదు. గ్రంథకర్త పాలవేకరి ఖదిరిపతి. ఈతని తండ్రి ఖదిరథరామండలాఖండలుఁడఁట తాత తాడిగోళ్లకరియమాణిక్యనృపుఁడు. సంస్కృతముననున్న శుకసప్తతితో నిది భేదించుచున్నది.

R. No. 90.

Palm-leaf. 17¾ × 1½ inches. Foll. 113. Lines, 6 in a page. Telugu. Slightly injured.

Presented by K. R. V. Krsna Rao Bahadur of Cocanada in 1911-12.

ఒడయనంబివిలాసము.

ODAYANAMBIVILĀSAMU.

A Prabandha in six Āśvāsas illustrating the importance of Śiva-pūja by means of a story connected with Odayanambi. The author of the work is Ajvara Pērayalinga, son of Kondamantri and Pāpamāmba and grandson of Pērayāmātya of Bhāradvāja-gōtra. He was the pupil of Ivatūri Pedarāmanātha and married Yellama.

Almost complete

Beginning:

సీ. శ్రీకంఠుప*పద్మసేవచే నాదిమ
శివభక్తరూఢిచేఁ జెలఁగినాఁడ
పెంపొంద నివటూరిపెదరామగురువర్య
దత్తమంత్రస్ఫూర్తిఁ దనరినాఁడ
మహితభారద్వాజమౌనిసద్గోత్రాంబు
(రాశిచం?) ద్రుఁడనఁ బ్రబలినాఁడ
ఘనసాధ్వి పాపాంబికను గొండమంత్రికిఁ
బుత్త్రిరత్నం బనఁ బొల్చినాఁడ

గీ. సరవి నెల్లాఖ్యకులసతీసదయహృదయ
పద్మపద్మాప్తమూర్తినై ప్రబలినాఁడ
నజ్వరపుసత్కులాధ్యక్షుఁ డనుచు బుధులు
లెస్సగా నెంచఁ బేరయలింగకవిని.

మ. మహితాదిత్యపురాణహారమునకుఁ మధ్యప్రభారత్నమై
బహుశైవోన్నతశాస్త్రమార్గమునకుఁ బ్రత్యక్షమై నిత్యమై
యహిభూషాంకితమై తనర్చుపురసంహారంబు పూర్వంబుగా
మహిపై వర్తిలునీకథాక్రమము నీమం బొప్ప వర్ణింపుమీ.

క. అనతియిచ్చినశంభున
కానతగావించి లేచి హర్షించుచు నే
నానాటను రచియింపఁగ
బూనితిఁ గృతి బ్రహ్మకల్పమును ధర నిల్వన్.

* * * *

గీ. భవుఁడు తనసాదియగు వీరభద్రసుతుఁడు
సూరమాంబకుఁ బార్వతీసుందరికిని
నాథుఁ డివబూరి పెదరామనాథగురుఁడు
మద్గురుస్వామి గావున మహిమ నెంతు.

* * * *

క. ధర నాభారద్వాజుని
గురుగోత్రమునందుఁ బుట్టి కొండన ధైర్య
స్ఫురణయు సత్వక్షంబును
గరిమ మహోన్నతియుఁ గల్గి ఘనసంగతుఁడై.

శా. శ్రీరంజిల్లఁ జెలంగుచున్నగజరాట్సింహాసనాధ్యక్షునిన్
ధారాళంబుగ వేదశాస్త్రఘనవిద్యారూఢి మెప్పించి యా
వీరాగ్రేసరుఁ డీయఁ గొండన మహావిఖ్యాతిగాఁ గౌతమీ
తీరక్షోణిని నజ్వరంబనఁగఁ దాఁ దెచ్చెన్ మహాగ్రామమున్.

వ. అతఁడు ముగుళ్ళవంశమున నర్థిఁ జనించియు రాజదత్తమై
క్షితిఁ జెలువొందు నజ్వరము చేకొని పాలన మొప్పఁజేయు భా
సితగతి నజ్వరంపుఁగులసింధుసుధాకరుఁడై చెలంగె నా
శ్రితులును బాంధవుల్ హితులు బ్రేమ నుతింపగఁ గొండమం
[త్రియున్.

క. ధాత్రిని విద్వజ్జనములు
పాత్రత్వముచేతఁ గొండుభట్లన ఘనచా
రిత్రం గంగమఁ జేకొని
పుత్త్రులఁ గనె మల్లమంత్రిపుంగవు నెలమిన్.

గీ. మహినిసర్వజ్ఞమూర్తి? (మ?)
యజ్వరపువంశాధ్యుఁడైనట్టియా
హరిమంత్రిన్ హరిమంత్రిఁ బోల్పఁదగు
వాక్యప్రౌఢి నెంచంగ నా
హరిరాజకర్మయందుఁ బుత్త్రికుల
నద్యత్ప్రియుతోఁ గాంచె నా
సరవిం గొండనఁ బేరుధీరుని
మహాసర్వజ్ఞుఁ దిమ్మాహ్వయున్.

వ. వారిలో నగ్రజుండు,

ఉ. ఆరయ నజ్వరంపువారియప్పసుతుండగు కొండమంత్రి దా
వీరమసాధ్వియందుఁ గడువేడుకఁ బుత్త్రులఁ గాంచె నల్వురన్
మేరుసుధైర్యు హార్యపను నీతివిచక్షణు వెంగళేంద్రునిన్
వీరనదండనాయకుఁ బ్రవీణుని సింగమంత్రిశేఖరున్.

వ. అజ్జనకానుజుండు,

గీ. రమణ హరిరాజసుతుండు పేరప్రధాన(నుఁ ?)
య(డ ?)జ్వరపుసత్కులాధ్యుఁడగుచు ధాత్రి
ఘనతగాంచెను బుధబంధుకల్పశాఖి
యనుచుఁ దను వేదద్విజు లెల్ల నాశ్రయింప.

వ. తదనుజుండు.

క. శ్రీరమ్యఫణిపవాక్యవి
శారదుఁ డజ్వరపుఁదిమ్మసచివుఁడు గాంచెన్

కాఁగిమి సింగమయందు ను

దారుణ నరసింహుఁడనెడితనయుఁడు నలరెన్.

వ. అజ్జనకాత్మజుఁడు.

ఉ. దండిగ నజ్వరంపుఁగులధన్యుఁ డనందగు పేరమంత్రిమా

గ్త్యాండుఁడు భార్య యైతనరు రామకియామన కాంచెఁ బుత్త్రులన్

ఖండితు లాశ్రితుల్ హితులు బాంధవు లెంచఁగ వీరనార్యునిం

గొండయదండనాయకు నకుంఠితవైభవు వేంకటేంద్రునిన్.

వ. వారిలోనగ్రజుఁడు,

పేరామాత్యుఁవీరమంత్రిమణి.

గీ. మాన్యుఁడై యజ్వగపవీరమంత్రివార్థి

యూత్మసతియైనకొండాంబయు మంగమయు

సుతుల నిష్టుల బంధుసన్నుతుల బేగ

దండనాథుని మాచప్రధానవరుని.

శా. భారద్వాజసగోత్రజుండు మహితాపస్తంబసూత్రుండు వి

ద్యారాజీవభవుండు పేరయసుతుండాయజ్వరంపుం గులో

దారుండిందుకళాకిరీటపదపద్మధ్యాననిష్ఠాపరుం

డై రంజిల్లెను గొండమంత్రి సుజనాహ్లాదంబు సంధిల్లఁగన్.

ఉ. శంకరసేవనాధృతివశంకరభాసురచక్రమూర్తి ని

శ్శంకరమావిలాసము సత్యవచోమహిమానురక్తియున్

బొంకముగాఁగ బేరఘువుపుత్త్రికుఁ డజ్వపుంగులాధ్యుఁడా

వేంకటమంత్రి మించెను బ్రసిద్ధత వేంకటభర్తకైవడిన్.

గీ. ఇతనియన్నగు కొండమంత్రీశ్వరునకు

భార్య లిద్దఱు పేరాంబ బాపమాంబ

పావనాచారరూపసౌభాగ్యములను
ఘనతకెక్కిరి పార్వతీగంగ లనఁగ.

వ. వారిలోన,

ఉ. పాంతురి వేంకటాద్రికిని భవ్యసతీమణి లక్ష్మిదేవికిన్
గూఁతురు బాపమాంబ తనకుం గులభామినియై చెలంగ వి
ఖ్యాతిఁగనన్ జ్వరంపుఁగులకన్యక యైను కొండయమంత్రి బాపమాం
బా తరళాక్షియందుఁ గనెఁ బ్రౌఢి ననుం గవిపేరయార్యులన్.

క. తదనంతరంబ బాపము
సదయతమల్లాంబయ నెడుసాధ్విని గన న
మ్ముదితయుఁ గందెపుఁగులమున
మది రంజిల వెలసె బుధులు మానిని యనఁగన్.

వ. తదగ్రజుండు,

ఉ. బమ్మెరసత్కులంబున ప్రబోధసరస్వతిసద్దుఁ గాంచి తా
నెమ్మె దగిర్పు కేసనసుధీశ్వరు డప్పలనామసాధ్వియం [డన్
దిమ్మహిఁ గాంచె నన్నసుత యెల్లమయందున పేరయార్యు
సమ్మతిఁ గాంచితిన్ సుతుల సభ్యుల సిద్ధయ గంగనాఖ్యులన్.

క. వారిహరకరగవిభవోజ్జ్వల
కరుణారస మెలమి గల్గి కావ్యులు మెచ్చన్
ధరనజ్వరపు గంగా
ధరమంత్రిద్వయము వెలసెఁ దత్తన్మహిమన్.

గీ. వారితోడ నగ్రవనిత యెల్లమయందు
వీరనరసమాంబ వేడ్కఁ బుట్టి
కూర్మి నోడరేవుకులపవిత్ర యనంగఁ
బ్రబలెఁ జెన్నమంత్రిభార్య యగుచు.

వ. ఇవ్విధంబున . . . .
మదీయవంశంబు వర్ణించి యనంతరంబ . . . .
మత్కృతీశ్వరుండైన యానంటరామేశ్వరస్వామి నభివర్ణించెద.

End:

చ. అని శివుఁ డానతిచ్చి కమలాసనముఖ్యుల నంపి వేడ్కతో
జనె నని మానికోటికిఁ జాతుఁడు సూతుఁడు విన్నవించు లా
గునను ధరిత్రి నజ్జరపుగొండయమంత్రికిఁ బాపమాంబకుఁ
దనయుఁడు పేరసత్కవిముదంబునఁ గావ్యముఁ జేసె నాంధ్రతన్.

*

పృథ్వి. సహస్రకోటిభానుతేజ శౌర్యధైర్యలక్షణా
బహుప్రతాపదుర్మదప్రబంధవైరిశిక్షణా
అహీంద్రభవ్యభూతి

Colophon:

ఇది శ్రీమచ్ఛివటూరి పిట్టి రామనాథగురూపదిష్టశైవపంచాక్షర జపపరాయణ లింగప్రాణశివాచారవిరాజమానానందభారద్వాజగోత్ర పేరయామాత్యపౌత్ర గొండమంత్రిపాపమాంబాసుపుత్త్రి యల్లి మాకళత్ర అజ్జరపుకులపవిత్ర పేరయలింగనామధేయప్రణీతంబైన యొడయనంబివిలాసంబను మహాప్రబంధంబునందు షష్ఠాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత బాగున్నది. తప్పులు లేవు. తుదిపత్రము లేదు కొంచెము శిథిలము లయినవి. వానియందే గ్రంథపాతములు గలవు.

ఒడయనంబివిలాస మను పేరుగల యీయాఱాశ్వాసముల ప్రబంధము, అజ్జరపుఁ బేరయలింగ నను కవిచే రచియింపఁబడినది ఈ

తండు ఇవటూరి పెదరామనాథగురుశిష్యుండు. భారద్వాజగోత్రుండు. కొండమంత్రిబాపమాంబలకుఁ బుత్త్రుండు. ఈతనిభార్య యెల్లమ. ఒడయనంబియను వీరశైవునియొక్కయు, పరమనాచియను వేశ్యయొక్కయుఁ జరిత్ర మిందుఁ బ్రధానముగా వర్ణింపఁబడినది. ఈ కథ యాదిత్యపురాణమునఁ గల దఁట

R No 91.

Palm-leaf $14\frac{3}{8} \times 1\frac{3}{8}$ inches Foll 259 Lines, 5 in a page. Telugu Good.

Purchased from G. Śrīnivāsa Rao of Mysore in 1911–12.

కన్యక.

VĀSAVĪMĀHĀTMYAMU.

This is a Prabandha in eight Āśvāsas describing how Vāsavi, the daughter of Kusumasetti of Penukonda (Anantapur district), kept her chastity by dying in a fire pit when she was compelled by the king, Visnuvardhana, to become his wife. The work incidentally describes the manner and customs of the Vaiśyas and of the greatness of their Guru, Bhāskarācārya It seems to be a Telugu rendering of the Sanskrit Kanyakāpurāna which is said to form part of the Skāndapurāna and which was first related by the prophetic Sālankāyana to the sages of Naimiśa The author of the Telugu work is Bhāskarācārya who is himself a Guru of the Vaiyśas.

Complete.

Beginning:

ఉ. ఆరయ నొకరానాఁడు కుసుమాంబతనూభవ వాసవాంబ తాఁ
జేరి మదీయస్వప్నమునఁ జిత్తములో బ్రమదీల నాపయిన్
గోరి ప్రబంధ మన్వయవిగుంభముగాఁ దగఁ జెప్ప మన్నచో
నేర నటన్న జిహ్వపయి నిల్చి ముదంబునఁ దెల్వ(ల్పఁ?)బలికిన్

క. మోదమున వైశ్యకులమును
సాదరముగఁ బ్రబలఁజేయ సాహసవృత్తిన్
ఈధరణిని గుసుమాంబకు
మోదముతోఁ బుత్త్రినైతి మునిసన్నుతిగాన్.

వ. దేవీ భవదీయచిత్తంబున విన నవధరింపుము.

క. కైలాసపురనివాసులు
శైలాధిపపుత్త్రిపాదసేవాపరులున్
శ్రీ లలరు వైశ్యవర్యులు
లాలితసుజ్ఞానపరులు లక్షణధుర్యుల్.

* * * *

వ ఇటువంటి వైశ్యఘనులు,

ఉ. ఇప్పుడు నన్ను వేడ్క రచియింపు మటన్న వణిక్పురాణ మిం
పొప్పు మదంకితంబుగను మోదముతో రచియించ సంపదల్
విప్పగు మాకు నంచుఁ దగ పీడె మొసంగి సువర్ణనిష్కముల్
కప్పురముం సుచేలములు కర్ణవిభూష లొసంగి యంపినన్.

* * * *

క సల్లలిత బ్రహ్మపుత్త్రుఁడ
నుల్లసితకవిత్వతత్త్వయుక్తుఁడ సుమనః
పల్లవితకీర్తిమహిమో
ద్వేల్లితహరిదంతరుండ ధృతి భాస్కరుఁడన్.

వ. అని తన్నభివర్ణనంబు చేసికొని గుణవంతులగు వైశ్యుల
పురవర్ణనం బెట్టిదనిన.

*

చండవిభవంబు శ్రీపెనుగొండపురము.

* * * *

క. నగరేశ్వరభక్తులకును
నగరాధీశులకు బాలనగరాధ్యులకున్
నగరాంకస్థితమతులకు
నగరస్వాములకు బాలనగరాధ్యులకున్.

* * * *

End:

వ. . . . . ఇచ్చట నశేష వైశ్యసంఘంబులును నగరేశ్వరజనార్దనవాసవాంబాభాస్కరాచార్యులకారుణ్యంబునఁ బుత్త్రపౌత్త్రాభివృద్ధియై పెనుగొండపురంబున వెలసి రని సాలంకాయనుండు వైశ్యఋషికుమారులకుం జెప్పిన కైవడి నకరకథకుండు శౌనకాదిమహామునులకుం జెప్పినవిధంబున భాస్కరాచార్యుం డాంధ్రభాషఁ బురాణరూపంబున బాలనగరంబులకుం జెప్పిన వారలు సంతోషభరితులై యమ్మహాత్మునిఁ బెక్కువందనంబు లాచరించి సంతుష్టాంతరంగులై సుఖంబుండి రాచంద్రతారార్కంబును మఱియును,

సీ. ఈప్రబంధము విన్న నింపుగా వ్రాసినఁ
జదివినఁ జూచిన సంతతమును
ప్రత్యక్షపాంచాలబాహటనటనాది
శయ్యల నుడివిన జనుల కెపుడు
నాయువు సంపద లారోగ్యభాగ్యముల్
ధనకనక(?)వస్తువాహనసమృద్ధి
కల వెందు వర్తించుఁ గలుగును శుభమును
దిగ్విజయంబును దేవుఁడొసఁగు

గీ. నెనిమి దాశ్వాసముల రూఢి నిడియెఁ బ్రౌఢి
కల్ప మనఁగను జెలఁగెను ఘనత ధరను

భాస్కరాచార్యవిరచితపరమకృతియు
సరససత్కవిబుధులును సన్నుతింప.

మ.కో. వందనాగతామరేంద్రబృందచారువర్ణనా
నందపూర్ణమానసాబ్జ నవ్యభవ్యవిక్రమా
కుందచంద్రికాప్రకారకోమలాంగశోభితా
నందివాహనాధిరూఢ నాగభూషణోజ్జ్వలా !

Colophon :

ఇది శ్రీసరస్వతీచరణసరసీరుహనిష్యందమకరంద సందోహ మధురధురీణమధుకరాయమానసరసకవితావిలాస శ్రీభాస్కరాచార్యనామధేయప్రణీతంబైన శ్రీవాసవీమాహాత్మ్యంబను మహాపురాణంబునందు సర్వంబును నష్టమాశ్వాసము సంపూర్ణము.

గ్రంథాంతమం దిట్లు కలదు :—

చ. తెలుఁగులవారు సంస్కృతము తేట యెఱుంగరు సంస్కృతమ్ము [వా
రలు తెలుఁగందుఁ గల్గు వడిప్రాస మెఱుంగఁగ లేరు వేడ్క భూ
వలయములోన సంస్కృతము వచ్చి తెనుంగుల గద్యపద్యముల్
పలుకఁగ నేర్చు సత్కవులు పాలన సేతురు గాక యీకృతిన్.

శ్లో. ఆద్యా బ్రహ్మోరుజాతా ఘనభువి తపసా తోషయిత్వా మ [హేశం
స్థిత్వా కైలాసశైలే చలసుతశివయోశ్చైవ వైవాహకాలే
వైశ్యా గోకర్ణజాతా భువి ముఖరముఖాష్టాదశ గ్రామనాథా
రాజ్ఞా కన్యామవంతం (?) శమననుఖే దైవముక్తిప్రతాపః.

శ్లో. క్రతుకాలే యాచమానో
కర్మకాలే పురోహితః

స్తోత్రకాలే గురుశ్చైవ
భాస్కరాచార్య ఉచ్యతే.

* * * *

సాధారణనామ స॥ పుష్య బ. ౧౦ భానువారం వ్రాసినది.

(బి-బి.)—

సమగ్రము. వ్రాంత యొకమాదిరిగా నున్నది. తప్పులు హెచ్చు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు

వాసవీమాహాత్మ్యమను నీగ్రంథము సంస్కృతమునకుఁ దెనుఁగు. ఈపురాణమునఁ గల్గుకథకు సంగ్రహ మిది:—పెనుగొండపురమునఁ గుసుమ శ్రేష్ఠియను వైశ్యునకు వాసవకన్యక యను కూఁతురు గలదు. విష్ణువర్ధనుఁడను ఱేఁడాకన్యను మోహించి తన కిమ్మని బలాత్కరించెను. ఎగ్నిలికిఁ జొరక యావాసవకన్యకయుఁ దక్కినకొందఱు వైశ్యులును నగ్నికుండములం జొచ్చిరి. కన్యకాశాపమున విష్ణువర్ధనుఁడు తలప్రకలయి మడిసెను—

విశేషించి యిందు వైశ్యులకులాచారధర్మములును, వారిగురువులగు భాస్కరాచార్యులనువారిమర్యాదలును మొదలగువిషయములు తెలుపఁబడినవి. దీనిసంస్కృతగ్రంథము స్కాందపురాణములోనిదని తెలుపఁబడినది. పెనుగొండలో విష్ణువర్ధనుని కాలమున జరిగిన యీచరిత్రాంశము స్కాందపురాణమున నెట్లు చేరఁగల్గెనో! సాలంకాయనుఁడను ముని భావిపరిజ్ఞానముతో నైమిశమున వైశ్యమునులకుఁ జెప్పినట్లు కలదు. దీని నాంధ్రమున రచించినయాతనిపేరు భాస్కరాచార్యులు ఈతఁడా వైశ్యగురువులపరంపరలోనివాఁడే. ఈపు స్తకభాండాగారమందలి వేఱొకప్రతికంటె నీప్రతియందుఁ గృత్యాదిని బెక్కుపద్యము లెక్కువగాఁ గలవు ఈకథయే తిమ్మనయనుకవిచే యక్షగానముగాఁ గూడ రచియింపఁబడినది.

R. No. 92.

Palm-leaf. 13¾ × 1¼ inches Foll. 177. Lines, 5 in a page. Telugu Good.

Presented by Brahmānanda Rao of Cocanada in 1911-12.

భాస్కరరామాయణము (కిష్కింధా-సుందర కాండములు).

BHĀSKARARĀMĀYANAMU (KISKINDHĀ AND SUNDARA KĀNDAS)

Same work as the one described under R. No 23 *ante*. According to the colophon in this MS the author of Sundarakānda is Bhāskara and not Mallikārjuna

Complete.

Colophon:

కిష్కింధాకాండము గద్యము.

ఇది శ్రీమదష్టభాషాకవికులపవిత్ర భాస్కరసత్కవిపుత్ర మల్లి కార్జునభట్ట ప్రణీతంబైన రామాయణంబను మహాకావ్యంబునందు కిష్కింధాకాండ సర్గంబు నేకాశ్వాసము.

Colophon:

సుందరకాండగద్యము.

ఇది శ్రీమదష్టభాషాకవిమిత్రకులపవిత్రయశస్కరభాస్కరప్రణీతంబైన రామాయణమహాకావ్యంబునందు సుందరకాండ సర్గంబు నేకాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాత బాగున్నది. తప్పులు లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది నెం 23 రున వర్ణితమగు గ్రంథమునభాగమే గాని వేఱు గాదు ఎల్లయెడ సుందరకాండము మల్లికార్జున భట్టరచితమని యుండగా నిందు భాస్కర రచితమనికలదు.

R. No 93

Palm-leaf 16¼×1½ inches. Foll 120 Lines, 6 in a page. Telugu. Injured.

Presented by Puligaḍḍa Gangarāju of Vizianagaram.

భాస్కరరామాయణము (యుద్ధకాండము).

BHĀSKARARĀMĀYANAMU (YUDDHAKĀNDAMU).

Same work as the one described under R. No 23 *ante* The Yuddhakānda here is said to have been composed partly by Bhāskara and partly by Ayyalabhatta at the instance of Pedavēdagirināyaningāru.

Incomplete.

(వి-వి.)—

అసమగ్రము. తుదను గొన్నిపత్రములు శిథిలములై పోయినవి. వ్రాఁత బాగున్నది. తప్పులు లేవు. శైథిల్యము కలదు. గ్రంథపాతములు కలవు.

ఈ యుద్ధకాండము గొంత భాస్కరకృతి యనియుఁ దర్వాతఁ పెదవేదగిరినాయనింగారు అయ్యలభట్టుచేతఁ జెప్పించిరనియు నిందుఁ గలదు.

R. No. 94.

Palm-leaf. 18 × 1¼ inches. Foll. 136. Lines, 6 in a page. Telugu. Injured.

Presented by Brahmānanda Rao of Cocanada in 1911–12.

భాగవతము.

BHĀGAVATAMU.

Same work as the one described under R. No. 20 *ante.*

Breaks off in the third Skandha.

(వి-వి.)—

అసమగ్రము. మొదటినుండి మూఁడవస్కంధము కొంత భాగమువఱకుఁ గలదు. వ్రాఁత ముచ్చట గొల్పుచున్నది నిర్దుష్టము గాదు. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

ఇది నెం 20 రున వర్ణితమగు గ్రంథమే. ద్వితీయస్కంధాంతమునఁ బ్రతిలేఖకుఁ డిట్లు వ్రాసికొన్నాఁడు :—

"శార్వరినామసం॥ భాద్రపద బ ౧౪ గురువారం సరికి అళ్ల సన్యాసికుమారుడు కామయ్య మాతృకలోనున్న క్రమాన నూతిచిన యజ్ఞేశం కుమారుడు బుచ్చయ్య శ్రీకృష్ణమూర్తివారి అనుగ్రహంవల్ల వ్రాసెను."

తుద నాల్గుపత్రము లందు కూచిమంచి తిమ్మకవి నీలా సుందరీ పరిణయమున భాగము కొంత వ్రాయబడియున్నది

R. No. 95.

Palm-leaf. 18 × 1½ inches Foll. 108. Lines, 6 in a page. Telugu. Injured.

Presented by Brahmānanda Rao of Cocanada in 1911-12.

భాగవతము (ప్రథమద్వితీయతృతీయస్కంధములు).

BHĀGAVATAMU (SKANDHAS 1 TO 3)

Same as the above.

Incomplete.

(బి-బి.)—

అసమగ్రము. మొదటినుండి మూడవస్కంధమున సగము వఱకుగలదు. వ్రాతబాగున్నది. నిర్దుష్టము కాదు. శైథిల్యము కలదు. గంథపాతములు కలవు.

ఇది కొంత వర్ణించిన గ్రంథమే. ఈ ప్రతి యసమగ్రమును, శిథిలము నగుటచే విషయవివరణము చేయబడదయ్యె.

R. No. 96.

Palm-leaf. 13¼ × 1⅓ inches. Foll. 34. Lines, 5 in a page Telugu Good.

Purchased from P. D. Śrīnivāsa Śāstri of Tanjore in 1910-11

మాయాచిదానందమంజరి.

MĀYĀCIDĀNANDAMAÑJARI.

This is a work treating of the principles of the Advaita Vēdānta: by Nādinḍla Umāpati, son of Sēṣayya, a Niyōgi

Brahmin of Ārvēla class and of Ātrēyagōtra. The author was a Karaṇa of Nādındla village. He states that he was asked by his teacher Cidānandaghanayōgi, in a dream, to compose this work.

Complete.

Beginning:

ద్వి. శ్రీవాసుదేవైక చిదచిదానంద
పావనామృతరాశి బద్ధక గాశి (?)
తాపత్రయాంతకుఁ దత్త్వార్థవేది
వ్యాపకు నవ్యయు వ్యక్తు సర్వజ్ఞ
* *
సాక్షియై వెలుఁగొందు సద్గురుస్వామి
పాదపద్మంబులు భక్తితోఁ గొలిచి
* * * *
మాయాచిదానందమంజరి యనెడి
ద్విపద గావింతును ధీరాత్ము లరసి
* * * *
చెలువగు నొకమహాసిద్ధవేషమునఁ
గలను జిదానందఘనయోగి ననుచు
సరసత వివరించి సకలవేదాంత
పరమరహస్యముల్ బయలుపడంగఁ
గర మొప్పఁ దనపేరఁ గథ సేయు మనిన
కరయ నాచేతఁ గా దది యనియంటి
* * * *
సన్నుతి నాదిండ్లశాసనాంకుండు
ఉమ్మయామాత్యుండు నొనరించెఁ బ్రేమ
ధర హరికీర్తనఁ దప్పొప్పు లున్న
సరసి దిద్దుదురు కా దన కాత్మవిదులు.

End:

సదయుండు నాదిండ్లశాసనాంకుండు
కూరిమి వీరయకులపవిత్రుండు

నారూఢిఁ దనరుబుధాగ్రగణ్యుండు
అతసిపుత్త్రుఁడు శేషయామాత్యుఁ డనఁగ
నతిపుణ్యుఁడల వేంగమాంబందుఁ గనియు
సకలవిద్యావిచక్షణుం డగునట్టి
యకలంకమతి పుణ్యుఁ డనఘచరిత్ర
గుణనిధి యాత్రేయగోత్రపవిత్ర
మణియగు నార్వేలమంత్రిశోభితుఁడు
అసమా(?)ధురీచిత్రయమితవిస్తార
భాసురవాక్ప్రౌఢీభావవిచిత్ర
సర్వవేదాంతనిశ్చయరహస్యములు
నుర్విని ద్విపద లోకోపకారముగ
గరిమ నుమాపతి కావింపఁ బూనె
నరయఁ జిదానందు ననుమతిసేయఁ
గరుణించరయ్య సత్కవివరులార
ధరణిలో నాచంద్రతారార్కముగను.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత యొకమాదిరిగా నున్నది. తప్పులు కుప్పలు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది మాయాచిదానందమంజరియను పేర ద్విపదరూపమున రచింపఁబడిన వేదాంతగ్రంథము. నాదిండ్లశాసనుఁడు (కరణము?) అయిన యుమాపతి దీక్షితుఁ గర్త. ఇందు, అద్వైతవేదాంతవిషయము ప్రతిపాదింపఁబడినది. విశేషము లుదాహృతములగు గ్రంథభాగముల మూలమున గుర్తించునది.

R No. 97.

Palm-leaf. 15¼ × 1⅛ inches Foll 117. Lines, 7 in a page. Telugu. Good.

Presented by Vasantavada Jagannāthamgāru of Vizianagaram in 1911-12.

భారతము (అశ్వమేధపంచకము).

BHĀRATAMU (FIVE PARVAS FROM AŚVAMĒDHA-PARVA)

Another portion of the work described under R. No. 21 *ante*

Contains the following five Parvas: Aśvamēdha, Āśrama vasika, Mausala, Mahāprasthāna and Svargārōhana.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత ముచ్చట గూర్చుచున్నది. తప్పులు లేకపోలేదు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

తిక్కనసోమయాజి రచియించిన భారతమందలి యశ్వమేధాదిస్వర్గారోహణాంతమగు పర్వపంచక మిందుఁ గలదు.

R. No. **98.**

Palm-leaf. 13½ × 1¾ inches. Foll. 36. Lines, 6 in a page. Telugu. Good

Purchased for the Library in 1911–12 from E. R. Kṛṣṇmācāri of Kalyānapuram, Tanjore district.

గురుశిష్యసంవాదము.

GURUŚISYASAMVĀDAMU.

This work contains the teachings imparted by a religious teacher to his disciple in regard to his conduct towards the teacher, the mode of renunciation, the division into three Gunas, the five sheaths of the soul and such other topics connected with Vēdānta. The author of the work is Yōgānandāvadhūta, a disciple of Linga-guru. He composed also another work, called Paramānanda-śataka.

Complete.

Beginning:

ద్విపదము. శ్రీకరసౌందర్యచిన్మయాకారు
లోకనాయకు సర్వలోకసంహారు

నిరుపమామృతపూర్ణ నిర్మలగాత్రు
సురుచిరానందమయు సుజ్ఞాననేత్రు
నిగమాంతగోచరు నిత్యప్రకాశు
అగణితదయసింధుఁ డగులింగగురుని
విమలపదధ్యానవిభవంబునందు
అమర యోగానంద అవధూతస్వామి
నగుసట్టి నేను ను నాలింగగురుని
జిగిరైన యాజ్ఞను శిరసావహించి
గురుశిష్యసంవాదగురుతరద్విపద
విరచింతు లెస్సగా విస్తరముగను.

End:

అని యిట్లు సంతోషహర్షాశ్రువులను
తనుపులకాంకురధర్మంబు నొంది
మాటిమాటికి గురుధ్యానంబు చేసి
పాటించి గురుపాదపద్మంబులందు
భక్తియుక్తముగాను ప్రణుతియుఁ జేసి
యుక్తమా గురునాజ్ఞ యొనర తలనుంచి
అమలజీవన్ముక్తుఁడై శిష్యవరుఁడు
అమితమా గురునందు నైక్యమై యుండు
సరణి యీగురుశిష్యసంవాదబోధ
గురుతరంబుగ లింగగురు నర్పితముగ
ఒనరఁ జేసినయట్టి యొప్పైనద్విపద
జను లెవ్వరైనను జెలఁగుచు విన్న
భక్తితోఁ జదివి పఠన చేసినను
* * * *
పరమసామ్రాజ్యమా పదముఁ బొందుదురు.

(వి-కి.)—

సమగ్రము. వ్రాఁత బాగున్నది. నిర్దుష్టము కాదు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

గురుశిష్యసంవాదరూపమున నీగ్రంథమందు గురుసేవావిధము, వైరాగ్యపద్ధతి, షోడశవికారములు, షడూర్ములు, గుణత్రయవిభాగము, పంచకోశపద్ధతి మొదలగు వేదాంతవిషయములు వివరింపఁబడినవి. గ్రంథకర్త యోగానందావధూత. లింగగురుని శిష్యుఁడు. పరమానందశతకాదు లీతని యితరకృతులు.

గ్రంథాంతమున మూఁడుపత్రములందు సిద్ధమతమునను, మునిమతమునను బంచవింశతితత్త్వనిర్ణయము తెనుఁగుమాటలతోను శ్లోకములతోను గలదు.

R. No 99.

Paper. $12\frac{7}{8} \times 8$ inches. Foll. 138. Lines, 38 in a page Telugu. Good

Purchased in 1911-12 from Krottapalli Sūrya Rao of Cocanada.

దాశరథివిలాసము.

DĀŚARATHIVILĀSAMU

This is a Prabandha in seven Āśvāsas treating of the story of Rāma by Krottapalli Laccaya, son of Rāmanārya, a Vaidika Brahmin, of Kaundinyagōtra He is also the author of Sūrya-śataka. The work under notice is dedicated to God Vēṅkatēśvara worshipped at Tirupati

Complete.

Beginning:

శా. శ్రీమద్గైరికధాతువేష్టితమునై జీమూతసంవ్యాప్తమై
రామంబై తనరారువేంకటనగేంద్రంబుఁ హారిహ్రివరో(రసో)
ద్దామంబై మృగనాభిలిప్తమగుపక్ష్మాదేవివక్షోజమం
బామోదించెడువేంకటేశ్వరుఁడు మమ్మాసక్తిఁ రక్షించుతన్.

THE KUPPUSWAMY SASTRI RESEARCH INSTITUTE,
84, R.H. ROAD, MADRAS-4.
1045

క. కృతినుతుని వేంకటేశునిఁ
గృతినాథునిఁ గా నొనర్చి కృపవుట్ట నమ
స్కృతి గావించెద మఱి స
త్కృతి యింతటికన్నఁ గలదె యెన్నివిధములన్.

* * * *

గీ. వెలయు నజునికగుణ విమలరామకథాప్ర
పంచ మెల్లఁ గానఁబడిన వేడ్కఁ
బ్రచురభంగిఁ జెప్పఁ బ్రాచేతసుండు శు
భక్రమంబుగా నుపక్రమించి.

వ. అట్టి మహామహనీయాభివర్ణనీయసుగుణసంతానంబును సంశ్రితదీనసంతానసంతానంబు నగు రామకపుణ్యసంతానంబునం జతుర్థపుత్రుండనగు నేను,

గీ. పరమభక్తిని దుష్కరప్రాసకంద
సూర్యశతకంబు విరచించి సూర్యదేవ
తాశిరోమణిఁ గర్పించి తద్ద్రాక్షావి
శేషమాధుర్యకసుధాప్రసిద్ధి మఱియు.

End.

మం-భా. సుమునిప్రకాండనుత సూరవందితా
కుమతిప్రజాపహతకుంభినీహితా
కమనీయచక్రధరకాంచనాంబరా
విమలాంతరంగవర వేంకటేశ్వరా!

Colophon

ఇది శ్రీసూర్యనారాయణపదాబ్జధ్యానపరాయణభూమధైర్య వినయ రామనార్యతనయ పండితసేవాసముత్సుక కొత్తపల్లి లచ్చయ ప్రణీతంబైన దాశరథివిలాసంబను మహాప్రబంధంబునందు సర్వంబును షష్ఠాశ్వాసము సంపూర్ణము.

(ఐ-ఐ.)—

సమగ్రము. వ్రాఁత బాగున్నది. తప్పులు లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

దాశరథివిలాసమను పేరుగల యీ యేడాశ్వాసముల ప్రబంధమున శ్రీరామచరిత్రము వర్ణింపఁబడినది. గ్రంథకర్త కొత్తపల్లి లచ్చయ్యకవి. కౌండిన్యగోత్రుఁడు. వైదికబ్రాహ్మణుఁడు రామనార్యుని పుత్త్రుఁడు. దుష్కరప్రాసములతోఁ గందపద్య సూర్యశతకము రచించినవాఁడు. ఈ కృతి తిరుపతివేంకటేశ్వరస్వామికి సమర్పింపఁబడినది.

R. No 100.

Palm-leaf $16\frac{1}{4} \times 1\frac{1}{4}$ inches Foll. 117. Lines, 5 in a page. Telugu. Good.

Purchased in 1911-12 from K. Sūrya Rao of Cocanada.

ఆంధ్రభాషార్ణవము.

ĀNDHRABHĀSĀRNAVAMU

This is a lexicon of Telugu words written in the form of stanzas and in the same plan of arrangement as Amarasiṁha's Nāmalingānuśāsana in Sanskrit. The author of the work is Nudurupāti Venganārya, son of Mahōddandakavi Sītārāmārya. He composed this work at the instance of his patron, Rāya raghunātha of Pudukōta, who was the same as the author of Pārvatīparinaya described under R. No 55 *ante* The stanzas giving the patron's genealogy in this work happen to be the same as those found in the Pārvatīparinaya The work now under description was dedicated to God Mātṛbhūtēśvara worshipped at Trichinopoly. In the last two leaves are given different readings in regard to the text of the work.

Complete in three Kāṇḍas.

Beginning :

శా. శ్రీమాతృప్రకటీకృతాంగరుచి సారెం జూచి భాషించుచో
నామే మైనత్రిలోకమాత యగుటన్ వైశ్యాంగనన్ దల్లియై
ప్రేమం బ్రోచుట కూడమే . . . శ్రీమాతృభూతేశ్వరుం
డామోదంబునఁ బ్రోచుఁగాత రఘునాథాధీశచూడామణిన్.

*   *   *   *

వ. . . . . . కొలువుండి నన్ను రప్పించి సన్మానంబు సేయుచు వినయంబున,

క. ఖచరీకచకుచవిచల
ద్విచికిలహారస్రవన్నవీనమరంద
ప్రచురరుచిం బెనఁగొన్నచ
కచ (కల్ ?) నీకవిత లెన్నఁ గవివేంగన్నా!

గీ. ఆంధ్రగీర్వాణకవనంబులందు నీకుఁ
గలుగుజ్ఞానం బదేరికిఁ గలుగ నేర్చు
నాశ్రితుండ వంచు నుతియించు టట్లు కాదు
కాని యవి యేల యిపుడు వేంకనకవీంద్ర!

గీ. దేవతలభాష గావునఁ దెలుఁగుకన్న
సంస్కృతమె మిన్న యాయుక్తి సరియె తెలిసె
రసికుఁడగువాఁడు తనదుజారుసిగలోనఁ
దుఃసినే యిడుకొనునో జాజులనె యిడునో.

గీ. కాన నీయాంధ్రకృతులను గలుగునట్టి
పదములకు నెల్ల నర్థ మేర్పడెడు రీతి
నద్భుతంబుగఁ గృతిని జేయంగవలయు
నర్థమైన రసస్ఫూర్తి యగుట యరుదె!

గీ. కృతికి నాయకు మాతృభూతేశుఁ జేయ
వలయు నని నేను నీతల పల పసిండి
సొమ్ము సేయించి పంటరాళ్లిమ్ముగాను
జెక్కినను మేలె రతనంబుఁ జెక్కకున్న.

వ. అంకితంబు : నాయొనర్పంబూనిన యాంధ్రభాషార్ణవం బను మహాకృతికి సందర్భం బెట్టనిన,

End :

గీ. అశ్రుతగ్రామ్యవిస్తృతవ్యర్థసులభ
శంకితాలస్యనిర్ముక్తశబ్దవితతి
దక్క రచియించు నీకృతి దయను గొనుము
మాతృభూత జగత్త్రయీమాతృభూత !

* + * *

మాలిని. సకలభువననాథా సంతతస్వావబోధా
మకుటఘటితసోమా మంగళాధారనామా
సకలవిహృదయగేహా సుందరస్వచ్ఛదేహా
యకలుషనిజచర్యా యాశ్రితామోదవర్యా !

Colophon :

ఇది శ్రీపరమేశ్వరకరుణాకటాక్షసంప్రాప్తసర్వజ్ఞత్వాదికవిపయగుణస్వామ్య తదితర సకలగుణౌపమ్య ఆసేతుహిమాచలఖ్యాత మహోద్దండకవిబిరుదప్రశస్త సీతారామార్యవర్యతనూజాత శౌర్యధైర్యస్థైర్యసకలచిరత్న రత్నాకర శ్రితజనశ్రీకర కోటిసమాఖ్యవంశసుధాపయోనిధిరాకాశశాంక ఘంటికాతురగనీలాతపత్రహనుమద్ధ్వజమకరకేతనదివాదీపనవివిధభేరికాదినిఖిలబిరుదాంక బృహదంబికాకటాక్ష జాతసామ్రాజ్యధురంధర విపులయశోబంధుర కర్ణాటచోళపాండ్యమహీపాలాదిసంస్తూయమాన శ్రీరాయరఘునాథమహీనాథసభాంగణబిరుదాయమాన ఆర్యనుతచర్య వేంకనార్యప్రణీతంబైన శ్రీమదాంధ్రభాషార్ణవంబునందుఁ దృతీయకాండము సంపూర్ణము.

కొత్తపల్లిగంగయ్య స్వంతమునకు వ్రాసెను.

(వి-వి.) —

సమగ్రము వ్రాఁత బాగున్నది. తప్పు లంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఆంధ్రభాషార్ణవ మను పేరుగల పద్యరూపమగు నీ నిఘంటువు నుదురుపాటి వెంగనార్యునిచే రచియింపఁబడినది. పుదుకోటప్రభువగు కోటిరాయరఘునాథరాయ చేత తత్కృతిరచనమునకుఁ బ్రేరకుఁడు. మాతృభూతేశ్వరస్వామి కీకృతి సమర్పింపఁబడెను.

సంస్కృతమున నామలింగానుశాసనమువలె నీ నిఘంటువు స్వర్వ్యోమదిక్కాలాదివర్గములతో మూఁడు కాండములుగా రచియింపఁబడినది. ఏతత్కృతిప్రేరకుఁ డగు రఘునాథరాయలు పార్వతీపరిణయ మను ప్రబంధమును రచియించెను. ఆతని వంశవర్ణనమున నాగ్రంథమం దున్నపద్యములే యిందును గలవు. ఆ గంథము నెం ౫౫ రున వర్ణింపఁబడెను. ఆయావిశేషముల నాచోటఁ జూచునది.

గ్రంథముతుద రెండుపత్రములందు గ్రంథమునందలి పాఠభేదాదికము కొంత వ్రాయఁబడియున్నది.

R. No. 101.

Palm-leaf. 5⅛ × 1¼ inches. Foll. 35. Lines, 10 in a page. Telugu. Injured.

Purchased from K Rāmasvāmi Ayyangār of Magadi in 1911–12.

కావ్యాలంకారసంగ్రహము.

KĀVYĀLAṄKĀRASAṄGRAHAMU.

This is a treatise on rhetoric and poetics. By Mūrti. This MS. contains only the Rasaprakaraṇa forming the third Āśvāsa.

(వి-వి.)—

అసమగ్రము. మూఁడవయాశ్వాసము మాత్రమే కలదు. శైథిల్యము కలదు. గ్రంథపాతములు లేవు; వ్రాఁత శిన్ననిది. తప్పులు లేవు; కాని కొంతగ్రంథభాగము ముందు వెనుకలుగా వ్రాయఁబడినది.

మూర్తికవిచే రచియింపఁబడిన కావ్యాలంకారసంగ్రహమందలి తృతీయాశ్వాసమగు రసప్రకరణ మిందుఁగలదు. గ్రంథ మసమగ్ర మగుటచేఁ దక్షిణనయాంశము లిందుఁ దెల్పఁబడవయ్యె.

R. No. 102.

Palm-leaf 11 × 1¼ inches. Foll. 40. Lines, 5 in a page. Telugu Good.

Purchased from Krottapalli Sūrya Rao Gāru of Cocanada in 1911-12.

ప్రశ్నశాస్త్రము.

PRAŚNAŚĀSTRAMU.

This is a treatise on prediction and divination. There are given here 40 questions and 9 answers for each question.

Complete

Beginning:

౧

ఈ చింతించినప్రయోజనం అయ్యేనో కాదో?

౧ ఈ చింతించినప్రయోజనం ఒక ధోరవల్ల అవును.

౨ సర్వథా ఆలస్యానకాని కాదు.

౩ ఈసొమ్ము తీసి నట్టింటనే మఱియొకదిక్కున పెట్టెను.

౪ ఈస్త్రీ బిడ్డలుగన్న వెనుక చచ్చెని.

౫ ఈకన్యకకు ధనలాభం అవును.

End:

౪౦.

ఈతనితో జగడంచేస్తే గెలిచేనో గెలవదో?

౧ ఈతనితో జగడంచేస్తే గెలవదు. దేశత్యాగమై వక
డూ పాయేసి.

౨ ఈసమర్తాడినముహూర్తం సంపద కడు లెస్సయియ్యాని.

3 ఈఅప్పు ఈయేడు తీరదు. ముందర తీరేని.

౪ ఈయిచ్చిన అప్పు జగడానగాని రాదు.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. నిర్దుష్టము కాదు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది యొక ప్రశ్నగ్రంథము. ప్రశ్నచూచువిధ మేమో యిందుఁ దెలుపఁబడి యుండలేదు. నలుబది ప్రశ్నములును, ఒక్కొకప్రశ్నకుఁ దొమ్మిదేసి బదుళ్లును గలవు. ఇంతకంటె నీ గ్రంథమును గూర్చి యెఱుఁగఁదగినది లేదు.

R. No. 103.

Palm-leaf. $16\frac{3}{4} \times 1\frac{1}{4}$ inches Foll. 303 Lines, 6 in a page. Telugu Good.

Purchased from Cirrāvūri Viśvanātha Śāstri of Vizianagaram in 1911-12.

భాగవతము (దశమస్కంధము).

BHĀGAVATAMU (TENTH SKANDHA)

Same work as the one described under R. No. 75 *ante.*

Complete.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది బమ్మెరపోతరాజాదులచే రచియింపఁబడిన భాగవతపురాణమందలి దశమస్కంధ మనెడు భాగము. ఇది నెం. 75 రు పుస్తకము సమానవిషయములే.

R. No. 104.

Palm-leaf. 17 × 1⅜ inches. Foll. 47. Lines, 8 in a page. Telugu. Injured

Presented by Brahmānanda Rao of Cocanada in 1911–12.

హరవిలాసము.

HARAVILĀSAMU.

This is a Prabandha in seven Āśvāsas describing the story of Siruttondanāyanār, a Tamil Śaiva saint, as also the story of the marriage of Pārvatī and Śiva and other stories connected with Śiva. The author of the work is the famous Śrīnātha, son of Mārayāmātya and grandson of Kamalanābha, and it is dedicated to the author's friend, Avaci Tripurāri, son of Avaci Setti and grandson of Pāvāṇi Setti of Simhavikramapaṭtana. The patron of the author is said to have lived at Conjeevaram and to have been a descendant of Śiruttondanāyanār. This patron's father was a friend of Reddi Vēmabhūpāla, who built a flight of steps to ascend the Śrīśailam hill in the Kurnool district. The author's brother, Tirumalanātha, was the friend of Kumāragirirāja, the patron of Kātayavēma, the author of a commentary on Kālidāsa's dramas, and assisted him in successfully conducting the Vasantō tsava (spring festival). Another brother was Cāma Setti, who looked after trade which was their profession, and extended even to distant countries. For fuller details see Telugu remarks and the extracts given below.

Contains only the first five Āśvāsas.

Beginning:

ఉ. శ్రీమహిళాపయోధరహరిన్మణిహారము హస్తిభూధర
స్వామి పయోజసంభవునిజన్మముగాచినవేల్పు దేవతా
గ్రామణి కంచిశ్రీవరదరాజు మనోహరపుణ్యకోటివీ
థీమణిమ ఱింతుం డవచిదేవయతిప్పు గృతార్థుఁ జేయుతన్.

*　　*　　*　　*

వ. అని ప్రార్థించి త్రిపురాంతకదేః దివ్యశ్రీపాదపద్మారాధకుం
డును, పరబలసాధకుండును, కమలసంభవోరఃప్రదేశసంభవవిమల

వంశో౽తారుండును, సర్వదావిశిబిరుగాధారుండును, సుజనవిధే యుండును, కర్పూరవసంతరాయఁడును, కీర్తివనితావల్లభుండును, ప్రతిదివసారాధితపరమేశ్వరుండును, మాణిక్యసింహాసనాధీశ్వరుండును, అంగీకృతభూసురాశీర్వాదుండును, కిష్కింధాచలక్రీడావినోదుండును, దానధర్మపరాయణుండును, ఇష్ఠిగరుడనారాయణుండును నిజకీర్తిశాసనస్తంభాయమానదిగంతదంతావళుండును, అభయప్రదా విభుండును, వశీకృతనిఖిలభూభుజుండును, సతతత్యాగధ్వజుండును, వినిర్మలకులశీలుండును, పాండ్యరాయకందుకక్రీడావిలోలుండును, కవిజనస్తోత్రపాత్రుండును, కౌండిన్యగోత్రపవిత్రుండును, చతుష్షష్టివిద్యాజన్మభూమియు నయోధ్యానగరస్వామియు, ననం బరఁగి జంబూద్వీపభూభువనమండలీమకుటమండనాయమానం బగు కొండవీ(?)లతాధిష్ఠితాష్టాదశద్వీపాంతరాళుండునునగు కొమరగిరి భూపాలువలన నాందోళికాఛత్రచామరతురంగ భద్రపీఠాదిరాజ్యచిహ్నములు వడసి యమ్మహారాజునకుఁ బ్రతివత్సరంబును సంవత్సరో (వసంతో?) త్సవంబున క (లగ?) స్తూరీకుంకుమ సంకుమద కర్పూరహిమాంబుకాలాగురు గంధసార ప్రధానంబులగు సుగంధద్రవ్యంబు లోడంగూర్చియు జీని సింహళ తవాయి హురుమంజి జోణంగి ప్రభృతి నానాద్వీపనగరాకరంబులు ధనకనక వస్తువాహన మాణిక్య గాణిక్యంబులు దెప్పించియు గవినైగమికవాదివాంశిక వైతాళికాదులగు నర్థిజనంబులకు నర్థంబులు గుప్పించియు ధీరుండన, నుదారుండన, సదాచారుండన, భువన విఖ్యాతి గైకొని యొప్పు నవచితిప్పప్రభుం డొకనాఁ డాస్థానమండపంబున సుఖోపవిష్టుండై.

సీ. కమలనాభుని పౌత్త్రుఁ గవితామహారాజ్య
భద్రాసనాసీను బరమపుణ్యు
బౌత్రు నాపస్తంబసూత్రు భారద్వాజ
గోత్రు సజ్జనమిత్త్రుఁ గులపవిత్త్రు

భీమాంబికామారనామాత్యనందను
నఖిలపురాణవిద్యాప్రవీణు
నధ్వర్యు వేదశాఖాధీతినిష్ణాతు
నంధ్రభాషానైషధాబ్జభవుని

గీ. నుభయభాషాకవిత్వ ప్రయోగకుశలు
బాలసఖు గారవించి తాత్పర్య మెసఁగ
నవచిత్రిపురాంతకుం డలకాధిరాజు
హితమి (. . . . . .)

క. కంటిఁబ్రబివిశుద్ధసంతతి
వింటిఁబురాణములు పెక్కు విశ్వము పొగడన్
మంటి బహువత్సరమ్ములు
కొంటి యశోధనము సుకవికోటి నుతింపన్.

సీ. కట్టించె నొక తాత కంచి హర్మ్యంబులు
హరిణాంకమౌళి కేకామ్రపతికి
బాలార్క మణిమేఁడు పద్మరాగము డాఁచె
నొకతాత కంచినాయకునినాభి
నొకతాత గట్టించె యోజనత్రయదీర్ఘ
వరతటాకాంభోధి తిరువళూర
కావేరి గట్టించెఁ గార్పాసరాసుల
నుబ్బి చోడఁడు మెచ్చ నొక్క తాత

గీ. ప్రతిదినంబును గపురదీపములు వేయు
వ్రతములుగ నొక్క తాత యాశ్వగున కొసఁగె
నిఖిలలోకప్రసిద్ధవాణిజ్యవ శ
ధరులు మా తాత యుభయగోత్రమ్ములందు.

గీ శైవవైష్ణవ సమయదీక్షాభి శేష
ధన్యమానసు లుభయగోత్రములవారు

నాయభీష్టంబు కడుఁ జిన్ననాఁటనుండి
పరమమాహేశ్వరాచార భక్తిపరము.

గీ. ఆగమజ్ఞాననిధివి తత్త్వార్థఘనివి
బహుపురాణజ్ఞుఁడవు శుభభవ్యమతివి
బాలసఖుఁడవు శైవసుకథ యొకటి
యవధరింపుము నాపేర నంకితముగ

వ. అనిన నేను శుభముహూర్తంబుగాన నిజాంతరంగమంగళాయతనాధిష్ఠిత కుమారాచల త్రిపురాంతకుం డవచిత్రిపురాంతకుండు కృతిస్వామిగా హారవిలాసంబను ప్రబంధంబు చెప్పం దొడంగితి నస్మదారంభంబునకు ముఖతిలకంబగు తదీయవంశావతారం బెట్టి దనిన

సీ. మయ్యేడు వాసరంబు లకాలవర్షంబు
జడివట్టి కురియఁ బర్జన్యుఁ బనిచి
తా నొకరుండుఁ దనరఁ దకొరకర శివయోగి
యూర (లేకుండంగ మే?)ర వెట్టి
క (కు?) దవంగఁ బెట్టినకొడుకు మాంసముతోడి
భోజనంబునకై విభూతి యొసఁగి
పుత్త్రుఁ బాకము చేసి భోనాము పెట్టినఁ
గుడువంగ నొల్లక పెడము వెట్టి

గీ. పరమమాహేశ్వరాచారపథియందు
నిజము లిపించె నెవ్వాని నీలగళుఁడు
వాఁడు పాత్రుండు గాఁడె కైవారమునకు
దురితదూరుండు శ్రీచిఱుతొండనంబి.

సీ. అర్ధరాత్రంబున నల్లాడనాథుండు
తానె యెవ్వనికిఁ గైదండయిచ్చె
సదకంపుఁబ (?) మి పై వేయవచ్చిన
దనుజారి నిల్పె నెవ్వనినిజంబు

అలిగిపోయిన వేంకటాచలంబున కేఁగి
కొనివచ్చె నెవ్వాని గుధగ[illegible]రుఁడు
వైకుంఠనాథుఁ డెవ్వని సేవనకు మెచ్చి
యాత్మసతాహారకళ్యాణ మొసఁగె

గీ. అతఁడు భాగవతోత్తముఁ డతడు శుద్ధుఁ
డతఁడు వైరాగ్యసంపన్నుఁ డతఁడు ఘనుఁడు
పరమవైష్ణవసభ నుతింపం దగండె
కాంచినగరికుటుంబి తిరుకం(గరాం?)వినంబి.

ప. అందు

గీ. సింహవిక్రమపట్టణ శ్రేష్ఠుఁడైన
సెట్టిజగజెట్టి పావాణిసెట్టివిభుఁడు
ఘనుఁడు నగరేశచంద్రశేఖరపదాబ్జ
వందనానందితాత్ముండు వంశకరుఁడు.

క. శ్రీపర్వతసోపాన
స్థాపితుఁ (పకుఁ?) డగు రెడ్డి వేమజగతీపతికిఁ
బ్రాపైనయచివధీమణి
యా పావాణికి జసించె నభ్యుదయముతోఁ.

ఉ. విశ్వజగత్ప్రసిద్ధిక (?) వివేకనిరంజన రామనాథయో
గీశ్వర పాదసేవకుఁ డహీన దయాగుణశాలి వీరమా
హేశ్వర చక్రవర్తి తరుణేందుకళాధర భక్తిభావనా
శాశ్వతమానసుం డవ(?) త్రుఁడే!

ఉ. అతతభక్తిసంపద నహర్నిశము ఘృతఖండశర్కరా
పాతముతో నపూపములు పాయసముం గదళీఫలంబులుఁ
స్ఫీతముగాఁగ నన్నములు పెట్టును శంకరభక్తకోటి కా
సేతుహిమాచలం బవచి సెట్టికి నెవ్వరు సాటి యిమ్మహిఁ.

మ. ఖుసిమీఁదన్ సురధాణి నిండుకొలువై కూర్చున్నచో నీకరా
భ్యసనప్రౌఢి నుతించు రాయవచిటప్పా చంద్రసారంగనా
భిసముత్పాదిత తాళవృంత పవనప్రేంఖోళనప్రక్రియా
వసరోదంచిత సాగసౌరభరసవ్యాలోలరోలంబముల్.

క. తిప్ప ధనార్థుల పట్టుం
గొమ్ము వివేకాది సకలగుణరత్ననిధా
నమ్ముఁ ద్రిపురారియనుఁగుం
దమ్మును బుధజనము సంతతమ్మును బొగడున్.

చ. వారిహర రాయ ఫేరోజసహా సురధాణగజాధిపాదిభూ
వరులు నిజప్రభావ మభివర్ణన సేయఁ గుమారగిర్యధీ
శ్వరుని వసంతవైభవము సర్వము నాకట డ నిర్వహించు మా
తిరుమలనాథ సెట్టికిని ధీగుణభట్టికి నెవ్వరీడగున్.

శా. చామున్ వైశ్యకులాబ్ధిసోము విలసత్సౌందర్యలీలా కళా
ధా (కా?) మున్ దానగుణాభిరాము సుమనఃకల్హారవాటీసుధా
ధామున్ కోమలయామినీశధవళోత్తంసప్రశంసారుచి
శ్రీమన్మానసశైవయోగివిహితక్షేము న్నుతింపం దగున్.

సీ. పంజార(బు?)కర్పూర పాదపంబులు తెచ్చి (చ్చె?)
జలనోగ బంగారు మొలక తెచ్చె
సింహళంబున గంధసింధురంబులఁ దెచ్చె
హురుమంజి బలు తేజి హరులఁ దెచ్చె
గోవస శుద్ధ సంకుమదద్రవము దెచ్చె
నాఁపకట్టాణిముత్యాలు దెచ్చె
భోటక (క?) స్తూరికాపు (?) ములు దెచ్చెఁ
జీనిచీనాంబరశ్రేణి తెచ్చె

గీ. జగనగోపాల రాయవేశ్యాభుజంగ
పల్లవాదిత్యభూదాన పరశురామ

కొమరగిరిరాజ దేవేంద్రు కూర్మిహితుఁడు
జాణజగజట్టి దేవయచామసెట్టి

గీ. తమ్ము లిద్దఱుఁ దనయాజ్ఞఁ దల ధరించి
యన్నిదీవులఁ దెచ్చులాభార్థకోటి
యర్థులకు నిచ్చి కీర్తిబేహార మాడు
నవచిత్రిపురాంతకుండు వంశాబ్ధివిధుఁడు.

మ. తెరుణాసీరితివాయిగోవరమణాస్థానంబులం జందనా
గరుకర్పూరహిమాంబుకుంకుమరజఃకస్తూరికాద్రవ్యముల్
శరధిం గప్పలి బోంగు(?)వల్లివలికాసమ్మాన్లఁ(?) దెప్పించునే
ర్పరియై వైశ్యకులోత్తముం డవచతిప్పం డల్పుఁడే యిమ్మహిన్.

గీ. పండువా ఢిల్లి రాఘాదిపట్టణముల
యధిపతులు మౌళిఁ దాల్చురత్నాంకురములు
అవచిత్రిపురాంతకానీతయానపాత్ర
సింహళద్వీపమండలక్షేత్రజములు.

* * * *

ఉ. ధీచతురుల్ సహోదరులు తిప్పయ(ర్యల ?) సెట్టియుఁజామి
[సెట్టియున్
మాచన విశ్వనాథ చినమల్లుకుమారులు వీర లాత్మజుల్
శ్రీచెలువంబు గైకొనఁ చేడియ యన్నమదేవి భార్యగా
గోచరమే నుతింప నయకోవిదునిఁ త్రిపురాంతకాధిపున్.

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నే నొనర్పం బూనిన హార విలాసంబను ప్రబంధంబునకుఁ బ్రథమవిలాసంబైన నాయకుని వాణిజ్యవంశంబునకుఁ గూటస్థుండైన చిరుతొండనంబిచరిత్రంబు చెప్పెద నది యెట్టి దనిన—

End:

మాలిని. . . . .

మృగమదఘనసారోన్మేళనాసంప్రయోగ
ప్రగుణితహిమవారిప్రౌఢకేళీవిహార
అగురుఘుసృణపంకా . . . . .

Colophon:

ఇది శ్రీమత్తిరుమలనాథపౌత్ర మారయామాత్యపుత్త్ర, సకల సుకవిజనవిధేయ శ్రీనాథనామధేయప్రణీతంబైన హరవిలాసంబు నందుఁబంచమాశ్వాసము.

(వి-వి.)—

అసమగ్రము అయి దాశ్వాసములుమాత్రమే యిందుఁ గలవు. వ్రాఁత యొకమాదిరిగా నున్నది తప్పులు లేవు. శైథిల్య మెక్కువగాఁ గలదు. గ్రంథపాతములును గలవు.

హరవిలాసమను పేరుగల యేడాశ్వాసముల యీరసవత్ప్రబంధము ప్రఖ్యాతుఁడగు శ్రీనాథకవిసార్వభౌమునిచే రచియింపఁబడినది. ఇందుఁ జిఱుతొండనంబిచరిత్రము, గౌరీకల్యాణము, దారువనవిహారము, మొదలగు శివవిలాసములు వర్ణింపఁబడినవి. ఈ కృతి త్రిపురాంతకుఁడను వైశ్యునకుఁ గృతి సేయఁబడెను.

కృతిపతి విషయము.

సింహవిక్రమపట్టణశ్రేష్ఠుఁడయిన పావాణిసెట్టికి అవచిసెట్టి కుమారుఁడు. ఈతఁడు శ్రీపర్వతమునకుసోపానములు కట్టించిన రెడ్డివేమన్నపాలునకుఁ బ్రాపయినవాఁడు. రామనాథయోగీశ్వరుని శిష్యుఁడు, అవచిసెట్టికి మాచాంబయను భార్యయందుఁ ద్రిపురారి, తిరుమలనాథుఁడు, చామసెట్టి యను మూవురు పుత్త్రులు జనించిరి. వీరిలోఁ బెద్దవాఁడగు త్రిపురాంతకుఁడే యీకృతికి భర్త. ఆతని పెద్దతమ్ముఁడు తిరుమలనాథసెట్టి, హరిహరరాయలు, ఫిరోజిషాహ, గజపతిరాజు, మెచ్చునట్లు కొండవీటిరెడ్డిరాజగు కుమారగిరి

భూపాలుని వసంతోత్సవములను నిర్వహించుచుండెడివాఁడు. రెండవతమ్ముఁడు చామసెట్టి, పంజా(బు ?)నుండి కర్పూరపుఁజెట్లు, జలసోగినుండి బంగారు మొలకలును, సింహళమునుండి మదపుటేన్గులను. హురుమంజినుండి గుఱ్ఱములను, గోవనుండి జవ్వాదిని ఆప(?)నుండి యాణిముత్తెములను, బోటనుండి కస్తూరిని, జీనినుండి యంబరములను దెచ్చుచుండెడివాఁడు. వీరికి ద్వీపాంతరములతో నోడలమీఁద వ్యాపారము జరుగుచుండెడిది. త్రిపురారికి,అన్నమదేవి భార్య. మాచన, విశ్వనాథుఁడు, చినమల్లి, అనువారు కుమారులు. ఈ త్రిపురారివంశమునపూర్వులలో నొకఁడు కంచి యేకామ్రేశ్వరునకుఁ బ్రాసాదములు కట్టించెను. వేఱొకఁడు కంచివరదరాజస్వామిబొడ్డున బాలార్క మనియెడు మణిని బొదిగించెను. ఇంకొకఁడు, తిరువళ్లూర మూఁడామడలపొడవుగల తటాకము ద్రవ్వించెను. మఱియు నొకఁడు కావేరిని గట్టించెను. ఈ వైశ్యులు చిఱుతొండనంబివంశ్యులు. శ్రీనాథకవిసార్వభౌముఁడీత్రిపురారిసెట్టికి బాలస్నేహితుఁడు. ఈ కృతి చెప్పించునాఁటికిఁ ద్రిపురారిసెట్టి మిక్కిలి వృద్ధుఁడు. ఈతనివాసస్థలము కాంచీపురము. ఇంతెకంటెను విశేషముల కుదాహరింపఁబడిన పద్యములఁ జూచునది.

R. No. 105

Paper. 11 × 8¾ inches. Foll 65. Lines, 7 in a page Telugu. Good.

(*a*) హయలక్షణవిలాసము.

HAYALAKṢAṆAVILĀSAMU.

Foll. 1*a*—31*b* Fol. 32 is left blank.

Restored from a MS. in the Library in 1911-12.

This work purports to explain in Telugu the characteristics of good horses, the diseases they are liable to, and the remedies for these diseases—all these as treated by Śālihōtra in his Sanskrit work. The author of the Telugu work is Manumañcibhaṭṭāraka,

son of Bhairavācārya. It is dedicated to king Kampa, son of Aubalarāya From a comparison of the titles and attributes of this king, as found in this MS., with those of Sāḷuva Narasiṁharāya, as given in Jaimini-Bhārata, it may be concluded that Kampa belonged to the Sāḷuva dynasty and not to the Cāḷukya dynasty

The work here breaks off in the fifth Āśvāsa; the introduction also is wanting.

Beginning:

క. (శ్రీ!) శ్రితరక్షక్ష్మాభువ
నాశ్రిత ఘృజరరఃరుపమాశ్రయ వస్తూ
పాశ్రయహృదయాంబుజని
త్యశ్రేయోజాల కంపధరణీనాథా

వ. అభ్యుదయపరంపరాభివృద్ధియు, పుత్త్రపౌత్త్రాభివృద్ధియు నాయురారోగ్యైశ్వర్యాభివృద్ధియుం గా నే జెప్పం బూనిన హయలక్షణవిలాసం బనుకృతికిఁ బ్రారంభం బెట్టెద నని--అశ్వప్రశంసయు, దినావర్తలక్షణంబును, దశక్షేత్రవిభాగంబును, వయోజ్ఞానంబును, క్షేత్రప్రమాణనిశ్చయంబును, వర్ణలక్షణంబును, గంధలక్షణంబును, పుండ్రలక్షణంబును, గతిస్వరలక్షణంబును, సామాన్యదోషమహాదోషం మప్రకారలక్షణంబును, ఉత్తమాశ్వలక్షణంబును జికిత్సయు లవణవిధియు, గడ్డికవణప్రకారంబును, గ్రమంబునఁ జెప్పెద నందు నశ్వప్రశంస యెట్టి దనిన.

* * * *

[యా

చ. అనఘుఁడు శాలిహోత్రుఁడు హయంబులకుఁ గ్రమును చెప్పినట్టి
యనుపమలక్షణంబులు వయఃపరిమాణము రోమజంబులుం
దెనుఁగున నెల్లవారలకుఁ దేటపడం రచియింతు సత్కవుల్
వినఁ గొనియాడ దానగుణవిశ్రుత . . . మేదినీశ్వరా.

Colophon:

ఇది సకల సుకవిజనసంస్తూయమానకవితాచాతురీధురీణ సకలభాషాప్రవీణ భైరవాచార్యపుత్త్ర మనుమంచిభట్టప్రణీతం బయిన హయలక్షణవిలాసంబునందు ఆవర్తలక్షణం బన్నది చతుర్థాశ్వాసము.

End:

సీ. పస్నైన శొంఠి పిప్పలి మిరియంబులు
నింగువు సతివస నెనయఁ దూఁచి
సన్నచూర్ణములు చేసి సమకూర్చి ప్రియమునఁ
దనర యచ్చవె? నీళ్ల ననుదినంబు
వాయుతైలంబున వత్తితోడుతఁ బెట్టి
సస్యపాదంబులు సమకఁజేసి
మేన మర్దనచేసి మేలుతోడుత వల
(?) యుపట్లనునిసుకపాత్రమునఁ గాఁచి.

(వి-వి.)—

అసమగ్రము. కృత్యవతరణిక లేదు. గ్రంథాదినుండి యైదవయాశ్వాసమున ౧౦౭ పద్యమువఱకును గలదు. వ్రాఁత తప్పులు గలవు. మాతృకలోఁ గల్గు గ్రంథపాతము లిందును జేరినవి.

'హయలక్షణవిలాస' మను పేరుగల యీ యశ్వశాస్త్రము మనుమంచిభట్టారకునిచే రచియింపఁబడినది. ఇం దశ్వముల మంచి చెడుగులు వానిరోగముల లక్షణములు, ఆరోగముల ప్రతిక్రియలు, మొదలగు విషయములు ప్రతిపాదింపఁబడినవి. గ్రంథకర్త బ్రాహ్మణుఁడు. భైరవాచార్యుని కుమారుఁడు ఈగ్రంథము కంపభూపాలున కంకితము సేయఁబడినది. ఈ కంపభూపాలుఁగూర్చి కొంత యీక్రింద నుదాహరింపఁబడు సంబోధనములవలన దెలిసికొననగును: —

'శత్రు నిర్భర! రాయవేశ్యాభుజంగ, రాజకులదీప ఓబళ రాయకంప' మోహనమురారి, అహితహృచ్ఛల్ల, రాయచౌహత్తమల్ల, మహితవిభవేంద్ర, కంపకుమారచంద్ర, చండభుజసార మీసరగండకంప, ఓబళయ్యకుమారా, రాయగండరమాళ్ళి బర్బర బాహా, సాళువబిరుదాంక కంపజగతీనాథా, ఫణిఘోణమల్ల నిరుపమకీర్తి, సన్నుతచాళుకీతిలక సాళువకంపకుమారమన్మథా, సరసోదారకుమారకంపనృపతీచాళుక్యచూడామణీ, గన్నవసుధాధీశా, పుడమీ (?) శ్వరకొంకనృపతిభోగసురేంద్రా, శ్రీపతిపాదాబ్జయుగళ సేవకకొంకా, సమతనూజా, గోకర్ణద, సమరజయకటారిసాళువాంక, గండరగూళకుమారకంపయా,.

పై సంబోధనములం దేతత్కృతిస్వామి చాళుక్యుఁడుగను సాళువవంశ్యుఁడుగను గూడఁ జెప్పఁబడెను. అయినను జెప్పఁబిరుదములు సాళువవంశ్యులవి యగుటవలన నీతఁడు జైమినిభారతకృతి నందిన సాళువనరసింహరాయలవంశమువాఁ డయియుండునని యూహింపఁజెల్లును. ఈతని తండ్రిపేరు ఓబళరాయలు. 'భీమతనూజుఁడని' యు జెప్పఁ బడెను. ఈతఁ డేకాలపువాఁడో తెలియదు. గ్రంథావతరణిక గలప్రతి చేకుఱ లేదు.

(*b*) దశరథరామచంద్రశతకము.

DAŚARATHARĀMACANDRAŚATAKAMU

Foll. 33*a* to 55*b*. Fol. 56 is left blank

Transcribed from a MS. of B. Satyanārāyana of Vizianagaram in 1911-12.

This is a poem of one hundred stanzas of praise and prayer addressed to Rāma and containing the refrain in each stanza "ధన్యగుణసాంద్ర! దశరథరామచంద్ర". By Vakkalanka Pantayamantri.

Complete in 128 stanzas.

Beginning:

సీ. శ్రీజానకీచిత్తసీమాంతరవిహార
నీరజాతాయతనేత్రసార

సారసాప్తపవిత్రసత్కులాధార ని
స్సారసంసారవిదూరధీర
ధీరదైతేయసంహార మాణిక్యకే
యూరభూషితచిదాకార వీర
వీరాధివీర సన్నీగదాకారశ
రీరపూర్ణప్రభాపూర హార

గీ. హారకర్పూరతారపటీరహార
తారకానిభకీర్తివిస్తార శూర
పోషితమునీంద్ర రఘుకులాంబోధిచంద్ర
గమ్యగుణసాంద్ర దశగథరామచాంద్ర.

End :

సీ. లాలిత్యముగ వకౄలంక పంతయమంత్రి
రచియించినట్టియీరామచంద్ర
శతకంబుగాఁ జేయ సల్పినపద్యంబు
లగనికి మేనల్లుఁ డైనపాలె
పాన్వయసంభూతుఁ డగువేంకనాహ్వయుం
డతులితభక్తి సత్యా (?) సురక్తి
ననుకూలముగను జెప్పినభంగి వ్రాసెను
దత్కాలమున సన్నిధానవర్తి

గీ. యాట నసమానలేఖకుఁ డనుచుఁ జూడ
దాశరథియైన నీ కిష్టదైవముగను
నమ్మికొల్చుట నీపాదనళినయుగము
రమ్యగుణసాంద్ర దశరథరామచంద్ర.

* * * *

సీ. గీ. కాను కొసఁగితినంచు దయానుసార
మతిని గైకొని నన్ను సన్మతిగఁ జేయు
మఖిలభోగానురాగమం దాసలేక
రమ్యగుణసాంద్ర ! దశరథరామచంద్ర. ౧౦౮

(వి-వి.)—

సమగ్రము. ౧౦౮ పద్యములు గలవు. వ్రాఁత నిర్దుష్టము కాదు. గ్రంథపాతములు లేవు.

“రమ్యగుణసాంద్ర దశరథరామచంద్ర” అను మకుటముతో ముగియు సీసపద్యములశతకము వక్కలంకపంతయామంత్రిచే రచియింపఁబడెను. ఇందు శ్రీరాముని స్తుతియును లోకనీతియును బ్రతిపాదింపఁబడినవి.

(*c*) తిట్టుదండకము.

TIṬṬUDANḌAKAMU

Foll. 57*a*—58*a*.

Transcribed from a MS. of B. Śēsagiri Rao of Vizianagaram in 1911-12

This contains the curses of a certain Brahmin on one Kastūri Appaya, who is said to have dispossessed him and certain other Brahmins of the lands granted to them by the Pūsapāti kings of Vizianagaram.

Complete.

Beginning:

ఉ. శ్రీయుతపూసపాటికులసింధుసుధాకరులైన భూపతుల్
వేయుతరాలనుండి కడువేడ్క నొసంగినయట్టిమాన్యముల్
న్యాయము దప్పి ఘాతకొడిగట్టిన నీకులమున్ యశంబు నీ
యాయువు క్షీణమై చను యథార్థము నమ్ముర కస్తురప్పయా.

* * * *

దండకము. ఛీ ఛీ హుంకారు చీ లండి చీ మొండి ఛీ కండి.

End:

నీకెంతచేటున్నదో కాని భూలోకమం దెన్నఁడున్ లేని దుర్మార్గపాలోచనల్ సంభవించెన్ మఱిన్ నీకు నీసారి యార్నెల్లకే తప్పినన్ ఒక్కయేడాదికిన్ మీఁదుగాకుండ నీచావు నిక్కంబుగా నమ్మనీ బ్రహ్మదేవుండు శంభుండు నీకడ్డమై వచ్చినాగాని నా మాటకుం దప్పఁగారాదు చీలండి మొండీ శిఖండీ గులామా.

(వి-వి.)—

సమగ్రము వ్రాఁత తప్పులు మెండు. గ్రంథపాతములు లేవు.

విజయనగరసంస్థానమునఁ బూసపాటివారు బ్రాహ్మణుల కొసఁగినభూములకుఁ గస్తూరియప్పయ యనునాతఁడు విఘాతము గలిగించుచుండఁగా నెవఁడో తిట్టుచుఁ జెప్పినదండకము.

(*d*) తాండవనదీమాహాత్మ్యము (?).

TĀNḌAVANADĪMĀHĀTMYAMU (?).

Foll. 59*a*—65*b*.

Transcribed for the Library from a MS. of Rāmacandra Rao of Samalkot in 1911–12.

The name here given was found written on the cover-leaf of the original MS ; and as it contains neither the beginning nor the end of the work, it is difficult to verify its name and to find out the author and the subject-matter. The work contains a description of Piṭhāpuram and the story of a woman who attempts to pluck a fruit from a tree by piling up the corpses of her sons, one above the other, and standing on them

Beginning:

సీ. . . . .
. తలఁగకేపురమున నిలిచియుండె
దివిజనాయకసంప్రతిష్ఠితుండై కుక్కు-
టేశ్వరుం డేపీట నిరవుకొనియె
పృథుతరాష్టాదశపీఠంబులకుఁ బెద్ద
పురుహూతికాంబ యేప్రోల వెలసె
పరమపావనమైన పాదగయాక్షేత్ర
మేరాజధానియం దేపుమీఱె

గీ. సేతుకాశీప్రయాగాద్యశేషదివ్య
తీర్థరాజంబు లట్లు ప్రతిష్ఠ గాంచె

నేమహాపట్టనం బది యెన్న నలరు
భువనసారంబు పీఠికాపురవరంబు.
సీ. వివిధశాస్త్రపురాణవేదవేదాంతసం
విదులై ప్రకాశించువిప్రవరులు

ఉ. అంతనికుండమానవవరాగ్రణిచేడియ తత్ప్రికార మా
ద్యంతముపీనుల న్విని రయంబున నాహవభూమి కేంతయుఁ
వంత దలిర్ప నేఁగి కదనస్థలిఁ ద్రెల్లినప్రాణనాయకుఁ
బంతిగఁ దూలి యున్నసుతవర్గముఁ గన్గొని శోకమగ్నయై.

End:

వ. అప్పుడు పాలంతి నితాంతజరఠానలసంత ప్తసకలావయ
వయగుచు సమీప బునం బడియున్న పుత్త్రికు నాకర్నిం దెచ్చి
వైచి యెక్కి యందుకొనం బోయినఁ దత్ఫలం బందక యంతరంబు
గలిగియుండె నట్లు క్రమంబునఁ బుత్త్రిశతంబు సోపానపద్ధతిం
గావించి కోయంబోవుచున్న నది యెప్పటియట్ల యందకున్న
నత్యంతదీనాననయై కన్నుల నశ్రుకణంబులు రాల నేమియుం
దోఁచక చికాకుపడి ఫలం బెగదిగం జూచుచున్న సమయంబున.

(ఓ-వి.)—

మొదలు లేదు. చివర లేదు. అల్పభాగమే కలదు. వ్రాఁత
నిర్దుష్టముగాదు.

ఉపలబ్ధమగు నేతద్గ్రంథైకదేశమున గ్రంథనామము లేదు;
కాని, యీ ప్రతికి మాతృకయగు ప్రతి ముఖపత్రమునఁ దాండవనదీ
మాహాత్మ్యమని పేరుకలదు. ఇది యెవ్వరిచే రచింపఁబడెనో
గుర్తింపరాదు. పిఠాపుర మిందు వర్ణింపఁబడినది. ఇంతకంటె
నీ గ్రంథమునుగూర్చి యెఱుఁగఁదగినవిషయ మగపడదు.

R. No. 106.

Paper. 11 × 8¾ inches. Foll 90. Lines, 18 in a page. Telugu. Good.

Transcribed from a MS. of P Laksmayyagāru of Guntur in 1911-12.

పట్టాభిరామవిలాసము.

PAṬṬĀBHIRĀMAVILĀSAMU.

Same as the work described under R. No. 16 *ante*.

Complete.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తప్పులు మెండు. స్థూలదృష్టిని గొన్ని దిద్దఁబడినవి. గ్రంథపాతములు లేవు.

ఇది నెం 16 రున వర్ణితమగు గ్రంథమేకాని వేఱుగాదు.

R. No. 107.

Paper. 11 × 8¾ inches. Foll 20. Lines, 18 in a page. Telugu. Good.

Transcribed from a MS of B Sēsagiri Rao of Vizianagaram in 19 1-12.

శృంగారామరుశతకము.

ŚṚṄGĀRĀMARUŚATAKAMU.

This is a Telugu rendering of the 100 stanzas of the Sanskrit Amaruśataka By Tiruvēngalappa, son of Tāḷḷapāka Vēnkatēśadīksita. Each stanza has a small introduction in prose There is another Telugu rendering of this Sanskrit work in the Library.

Complete.

Beginning:

ఉ. శ్రీరుచిరాంగనాశ్రమవిచిత్రవిభూషణనూనచందనో
దారవిలాసదీక్షితము నై యసితోత్పలకాంతి మించి శృం
గారరసంబు దోఁచె ననఁ గన్నులపండువు నైన మేనియొ
య్యారముఁజూపు వేంకటనగాధిపుఁడీవుత మాకుఁ గోరికల్.

వ. శృంగారరసప్రధాన మమరుకకావ్యము. శృంగారము సంభోగము, విప్రలంభము నని రెండువిధములు. అందులో సంభోగశృంగారము మొదలగా నుద్యోగించి శృంగారరసానకు ఆలంబనవిభావమైన నాయికాస్వరూపమునే దేవతగా భావించి తృతీయపురుషార్థమును గూర్చి ఆశీర్వచిస్తున్నాఁడు.

చ. చెదరి చలించుముంగురులు, స్వేదకణంబుల నింతజాఱుబొ
ట్టొదవ ప్రగతాంతకాంతిమెయి నొయ్యన సోలెడుకన్నుఁదామ [రల్
కదలెడుకుండలంబులును గిల్కిన పౌరుషభాసమానయౌ
ముదితముఖారవింద మతిమోదముమీకు నొసంగుఁ గావు [తన్.

End:

వ. నాయికాపాదతాడితుఁడైన నాయకుఁడు మదనదేవునకుఁ బ్రియుఁడని కావ్యాంతమందుఁ గవీశ్వరుఁడు మంగళాచరణమును జేస్తున్నాఁడు:—

ఉ. యావకసార్ద్రమై గిసలయారుణకోమలమై వినూత్నర
త్నావళినూపురంబును సదాలసభావము నొప్పఁ బ్రియంబుచే
నేవరపూరుషుండు ప్రణయేర్ష్యఁ బరాంగనచేతఁ దాడితుం
డైవిలసిల్లు వాఁడు కుసుమాయుధదేవునకుఁ బ్రియుం డగున్.

క. ఇలఁ దాళ్లపాకసతుర్యాల
తిలక శ్రీవేంకటేశదీక్షితసుతుఁ డు

జ్జ్వలకవితానిధి తిరువేం
కళయప్ప యమ్మ్రుగము (ప్ప యమరుకము)? తెనుఁగు
[గా విరచించెన్.

క. శ్రీతిప్పే నాచంద్రార్క
స్థితి మించఁగఁ దాళ్లపాక తిరువేంగళదీ
క్షితుఁ డమరుకము వేంకట
పతికి సమర్పణముగాఁగఁ బరువడిఁ జేసెన్.

శ్రీ కృష్ణార్పణమస్తు.

తుదఁ బ్రతివిలేఖకుని వ్రాఁత యిట్లున్నది :—

చ. హరి నిజజన్మకర్మచరితామృతపానమొనర్చు దాసులన్
బరమపదంబుఁ జేర్చుటకుఁ బల్మఱు ధాత్రి జనించెఁ గాక దు
స్తరబలగర్వకంటకనిశాచరకాననముల్ దహింపఁ ద
త్కరకమలాంతరోజ్జ్వలసుదర్శనవహ్నికణంబు చాలదే!

గీ. వ్రాసెఁ గాళయుక్తి వైశాఖబహుళాష్ట
మీందువాసరంబునందుఁ బొన్న
పాటి శేషమంత్రి ప్రతినున్నగతిని గొం
గాళరామచంద్రకవి ముదమున.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తప్పులు లేవు. గ్రంథపాతములు లేవు.

అమరకవిచే సంస్కృతమున రచియింప బడిన శృంగారపద్య శతకమున కిది తెలిఁగింపు. తాళ్లపాక వేంకటేశదీక్షితుని కుమారుఁడు తిరువేంగళప్పచే రచియింపఁబడినది. ఇందుఁ బ్రతిపద్యమునకు వచనమున నవతరణిక కలదు. ఈ యమరుశతకమునకే వేఱొకకవిచేఁ జేయ బడిన తెలుఁగుసేఁతయు నీ పుస్తకభాండాగారమునఁ గలదు.

R. No. 108.

Paper 11 × 8¾ inches. Foll 27. Lines, 19 in a page. Telugu Good.

Transcribed from a MS. of B Satyanarayana of Vizianagaram in 1911-12.

కుక్కుటేశ్వరశతకము.

KUKKUṬĒŚVARAŚATAKAMU

A hymn of 100 Sīsapadyas in praise of Kukkutēśa, this being the name of Śiva as worshipped at Piṭhāpuram in the Godavari district · by Kūcimañci Timmakavi

Contains stanzas 1 to 92

Beginning:

సీ. శ్రీకరధవళాంగ శ్రితజనావనసంగ
కరనివిష్టకురంగ పురవిభంగ
తరణీచంద్రదృగంగ ధరణీతలశతాంగ
విదళితానంగ గోవృషతురంగ
వలయీకృతభుజంగ విలసితఖట్వాంగ
ధృతనభోగంగ వార్నిధినిషంగ
మునిమనోంబుజభృంగ ఘనసమరాభంగ
యతిదయాపాంగ పుణ్యాంతరంగ

గీ. శైలజాసంగ నీ కొక్కశతక మిపుడు
కూర్చి యర్పింతుఁ గైకొమ్ము కోర్కు లిమ్ము
భూనుతవిలాస పీఠికాపురనివాస
కుముదహితకోటిసంకాశ ! కుక్కుటేశ !

* * * *

సీ. గురుతరకౌండిన్యగోత్రపవిత్రుండ
గంగనమంత్రిశేఖరునిసుతుఁడ
కూచిమంచ్యన్వయాకూపారచంద్రుఁడ
వితతతావకకృపావీక్షణాప్త

సతతవితామహాసామ్రాజ్యభారధౌ
రేయుఁడ బుధజనప్రియసచివుఁడ
ఘనదెందులూరిలింగనగురూత్తమదత్త
సారశైవాచారసంగ్రహుఁడను

గీ. తిమ్మకవిచంద్రుఁడను నేను తివిరి నీకు
శతక మొనరింతుఁ గైకొమ్ము సంతసమున
భూనుతవిలాస! పీఠికాపురనివాస!
కుముదహితకోటిసంకాశ! కుక్కుటేశ!

End:

సీ. అన్నంబు నాలుక కరుచియై కన్పట్టు
గలచినచో నిద్ర నలవిగాదు
మనుజేంద్రుతో నైన మాటాడ నైపడు
పనులయందేమియు మనసు లేదు
నడచుచో నడుగులు తడఁబాఱు గైకొను
దగఁబండువులనైన నగవు గాదు
తెవులుపుట్టినరీతి దేహంబు కృశియించుఁ
గలనైన నిద్దుర కలుగఁబోదు

గీ. శివశివా! ధాత్రిఁ దా వలచినవధూటిఁ
బాయునెడ వడ్డను మ్మెట్టిపలువకైన
భూనుతవిలాస! పీఠికాపురనివాస!
కుముదహితకోటిసంకాశ! కుక్కుటేశ!

(వి-వి.)—

అసమగ్రము. ౯౨ పద్యములు మాత్రమే కలవు. వ్రాంత నిర్దుష్టము కాదు. గ్రంథపాతములు లేవు.

"భూనుతవిలాస! పీఠికాపురనివాస, కుముదహితకోటి సంకాశ! కుక్కుటేశ!" అను మకుటముతో ముగియు సీసపద్యములు గల యీశతకము కూచిమంచి తిమ్మకవిచే రచియింపఁబడి

నది. పిఠాపురమున వెలసిన కుక్కుటేశ్వరస్వామి యను శివుని పేరనున్న యీశతకమునపద్యములు లోకనీతి, స్తుత్యాత్మకములు గా నున్నవి.

R. No. 109.

Paper. 11 × 8¾ inches. Foll 32. Lines, 20 in a page. Telugu. Good.

Transcribed from a MS. of K R V Krsna Rao Bahadur of Cocanada in 1911-12.

(*a*) కృష్ణలీలావిలాసము.

KṚṢNALĪLĀVILĀSAMU.

Foll 1*a*—23*b*

This work, as found herein, has neither the beginning nor the end. The portion contained in the MS narrates the story of the marriage of Krsna and Rukmini. The work is a compilation and is mostly made up of stanzas culled from various ancient works coming down to Vijayavilasa Some of the stanzas are perhaps composed by the compiler himself.

Beginning:

క. శ్రీకర ! దుష్టమదాసుర
భీకర ! సురవిసరవినుతపృథుతరగుణర
త్నాకర ! కటకీకృతద
ర్వీకర ! కరుణాంతరంగ ! వృషభతురంగా.

వ. అవధరింపుము,

క. ఆలోపల నే తమున
నాలోలవిశాలనేత్ర యగురుక్మిణి త
న్నాలోకలోచనుఁడు హరి
యాలోకము చేసి కదియఁ డని శంకితయై.

End:

సీ. తనుకాంతిగ్రమ్మిన వనభూజములుచుట్టు
తళుకుమే లపరంజితరువులుగను
దరువులపై వ్రాలుమెఱుఁగారుకూపులు
కాటుకరేఖలఁ గలయఁబర్వఁ
గాటుకరేఖలఁ గ్రమ్మిముద్దులచిన్ని
నవ్వువెన్నెలతేట నివ్వటిల్ల
వెన్నెలతేటపై వెడచల్లు నట్టులు
హస్తపల్లవకాంతు లలమికొనఁగ

గీ. మదన సామ్రాజ్య లక్ష్మి దా నదిను దెలిసి
చైత్రుఁ డత్యంతసంతుష్టి చిత్ర . . .

* * * *

సీ. గీ. కాక యిటువంటి శోభనకాంతిమోహ
నాంగవైఖరి సౌందర్య మరయ నరిది
కూడఁ జూడంగ మఱియును జోద్య మగుచుఁ
గా ననయ్యెడు వీసు శృంగారమహిమ.

(వి-వి.)—

అసమగ్రము. మొదలు లేదు తుద లేదు. వ్రాఁత నిర్దుష్టము కాదు. గ్రంథపాతములొండు రెండు గలవు.

కృష్ణ లీలావిలాసమను నీగ్రంథ మొకకవిచే రచింపఁబడినది కాదు. విజయవిలాసాది ప్రబంధములవఱకును గల ప్రాచీన ప్రబంధములందలి మంచిమంచి పద్యముల నేర్చి యెవరో ప్రబంధముగా సంధానించిరి. ఎడనెడ సంధాయకుని పద్యములు గూడ నుండిన నుండఁబోలును. ఇన్ని యాశ్వాసములుగా నిది విభక్త మయ్యెనో గుఱుతింపరాదు. ఉపలబ్ధమగు నీగ్రంథైకదేశమున రుక్మిణీకృష్ణుల పరిణయకథ కలదు.

ఈ గ్రంథము తర్వాత నేడు పుటలలోఁ గొన్ని చాటుపద్యములు గలవు.

(*b*) సూర్యవంశాగ్రణీశతకము.

SŪRYAVAṀŚĀGRAṆĪŚATAKAMU

Foll. 28*b*–31*b*

A hymn of 100 stanzas in the Mattēbha and Śārdūla metres in praise of Rāma of the solar race of kings. The name of the author is not known. All the stanzas end with the same refrain.

Contains the first 32 stanzas

Beginning:

శా. శ్రీధాత్రీతనయామణీహృదయరాజీవ ప్రియాకార భ
క్తాధీనాత్మవిహారసత్కలితవ్యాహారనీహారతా
రాధీశస్ఫటికాబ్జచందనసముద్యత్కీర్తివిస్తార లో
కాధారా ! రఘువీర ! రామ ! రఘువర్యా ! సూర్యవం
[శాగ్రణీ ! .

End:

శా. విధ్వస్తారి-యత నేత్ర ! బంధురధనుర్విద్యాసు లీలామహా
గ్రధ్యానామ (?) విషంగ నిర్దళిత గీర్వాణద్విషద్గాత్ర ! పా
పధ్వాంతాంబుజమిత్ర ! నీలజలదాభప్రస్ఫురద్గాత్ర ధ
ర్మాధ్యారూఢచరిత్ర ! రామ ! రఘువర్యా ! సూర్యవంశా
[గ్ర !

(వి.-వి.)—

అసమగ్రము. ముప్పదిరెండు పద్యములు మాత్రమే కలవు. వ్రాఁత యొకమాదిరిగా నున్నది. తప్పు లంతగా లేవు. గ్రంథపాతములు లేవు.

"రామా! రఘువర్యా! సూర్యవంశాగ్రణీ" అనుమకుటముతో ముగియు మత్తేభశార్దూల వృత్తములు గల యీశతక మెవరిచే రచింపఁబడెనో తెలియదు. ఇందలి పద్యములు శ్రీరామస్తోత్రాత్మకములు.

R. No. 110.

Paper. 11 × 8¾ inches Foll. 132 Lines, 18 in a page. Telugu. Good.

Transcribed from a MS of Śistlā Hanumat Śāstri of Guntur in 1911-12.

కుబ్జాకృష్ణవిలాసము.

KUBJĀKṚṢNAVILĀSAMU.

Foll. 1*a*—126*a*

This is a Prabandha in four Āśvāsas describing how Kṛṣna by his divine powers transformed a hunchback into a handsome lady and then married her The author of the work is Akkana-Pregada Haridāsa, son of Rāyanamantri, and it seems to have been composed in 1841 A.D

Complete.

Beginning:

శా. శ్రీమద్భూమితనూభవాకుచయుగ శ్రీగంధ కాశ్మీర రే
ఖామందారుణపంకచిహ్నితలసత్కందర్పపీఠోపమా
సామీచీన్యవిశాలవక్షుఁడు మహాసామ్రాజ్యుఁడౌ జానకీ
రామప్రాణవిభుండు నా కొసఁగు నశ్రాంతంబు సౌభాగ్య
[ము౯.

* * * *

సీ. జగతియం దక్కన ప్రెగడాన్వయంబున
సొరిది నాపస్తంబసూత్రమునను
కౌండిన్య గోత్రసంకలితుఁడై జనియించె
శేషప్ప యను బుధశ్రేష్ఠుఁ డతని

సతి పుణ్యవతి పతివ్రత సుందరాంగియు
నైనట్టి సావిత్రమాంబగర్భ
జనితులై యిద్దఱు తనయులు సంతతా
మోదులై కడుశాంతమూర్తులగుచు

గీ. సకలవిద్యలలో నెల్ల సభలయందు
మాన్యుఁడైనట్టి రాయనమంత్రివరుఁడు
మేరుపర్వతమును బోలు ధీరబుద్ధి
రన్యుఁడై యొప్పుచున్నట్టి రామఘనుఁడు.

గీ. వార లిరువురిలో
. . . . రాయన మంత్రివరుఁడు.

క. రయమున నన్నాప్రెగడా
న్వయుఁడగు కృష్ణాఖ్యమంత్రి వరసుత సుగుణో
చ్చయశీల సీతమాంబను
ప్రియసతిగాఁ బెండ్లియాడెఁ బెంపుదలిర్పన్.

క. అమ్మానవతియుఁ బతికి హి
తమ్ములు సల్పుచుఁ బతివ్రతా మణియనలో
కమ్మున నుతికెక్కెను నా
నెమ్మిఁ బహుసద్గుణముల నెగడుటవలనన్.

సీ. అట్టి సచ్చారిత్రుఁడైన రాయనమంత్రి
కిని సీతమాంబకు ఘనత వెలయ
జనియించినారము తనయుల మిరువుర
మార్యులెల్లను గృప నాదరింప
వరపిచ్చయామాత్య హరిదాసుఁ డన నేను
నతిసుగుణుఁడు భుజంగాహ్వయుఁడనఁ
బరఁగుచు నున్నమాయిరువురిలోపల
సుజనహితుం డగ్రజుండు నైన

గీ. నన్నుఁ గరుణించి జానకీనాయకుండు
బాల్యముననుండి తన దివ్యపదసరోజ
భక్తిధనము కవిత్వ సంపద యొసంగె
గాన నప్పటినుండి నేమానసమున.

* * * *

వ. ఇట్టి నాచేత విరచితంబైన తత్ప్రబంధ సామ్రాజ్య పట్టాభిషేకుండగు శ్రీరామచంద్రునకు నంకితంబుగా షష్ఠ్యంతంబులు రచియించెద.

End:

మాలిని. దశరథనృపపుత్రా తాపసాజ్ఞాతమిత్రా
నిశిచరగణజైత్రా నీలజీమూతగాత్రా
కుశలకరచరిత్రా కోవిదాగణ్య చైత్రా
శశిధరధరమిత్రా జానకీసత్కళత్రా.

Colophon:

ఇది శ్రీ భద్రాచల సీతారామచంద్ర వరప్రసాదలబ్ధ కవితావిచిత్ర, అక్కెన ప్రెగడరాయన మంత్రి పుత్త్ర శుభగుణవికాస, హరిదాస విరచితంబైన కుబ్జాకృష్ణ విలాసం బను శృంగారకావ్యంబునందు సర్వంబును జతుర్థాశ్వాసము సంపూర్ణము

గ్రంథాంత మం దిట్లు కలదు :—స్వస్తి శ్రీ విజయాభ్యుదయ శాలివాహన శకవర్షంబులు ౧౭౬౩ అగు నేటి ప్లవనామ సంవత్సర శ్రావణ శు ౧౫ ల వరకు అక్కెన ప్రెగడ పిచ్చయాఖ్య హరిదాసు రచియించిన కుబ్జాకృష్ణవిలాసము నాలుగు అశ్వాసములు సంపూర్ణము.

సాధారణనామ సంవత్సర అధిక వైశాఖ శుద్ధ ౧౦ ఆదివారము వఱకు, అక్కెన ప్రెగడ శ్రీ హరిదాసు రచియించిన కుబ్జాకృష్ణ విలాసంలో వున్న క్రమానను కొలిపాక వెంకటప్ప శ్రీ గోవిందార్పణంగా కుబ్జాకృష్ణ విలాసము నాలుగాశ్వాసాలు శ్రీ సాంబశివార్పణంగా వ్రాసుకొనెను.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తప్పులు మెండు. గ్రంథపాతములు లేవు.

శ్రీకృష్ణుఁడు కురూపయగు కుబ్జను సుందరరూప నొనర్చి ప్రేమించు కథ కుబ్జాకృష్ణవిలాస మను పేరుగల యీ ప్రబంధమున వర్ణింపఁబడినది. గ్రంథకర్త యకెౘనప్రెగడ హరిదాసకవి. రాయన మంత్రి కొడుకు. గ్రంథము నాల్గాశ్వాసములు గలది. విశేషముల కుదాహరింపఁబడిన పద్యములఁ జూచునది.

గ్రంథావసానమునఁ బదుమూఁడు పుటలందు భాగవతమందలి సాత్రాజితీపరిణయకథయు, దక్షిణామూర్త్యష్టకము (టీకతో) గలవు.

R. No. 111.

Paper 11 × 8¾ inches. Foll. 98. Lines 20 in a page. Telugu. Good

Transcribed from a MS. of Addēpalli Rāmaśēsayya of Repalli in 1911-12.

పరతత్త్వరసాయనము.

PARATATTVARASĀYANAMU.

This is a work on Vēdānta and Yōga and consists of five chapters; the subjects treated of in them are given below in the Telugu remarks. The author of the work is Phanibhatta, son of Īśvarabhatta of the Īśvara family and of Āpāstambasūtra and Gārgyagōtra, and a disciple of Sadānandāvadhūta to whom the work is dedicated. The source of the work is said to be the teachings given by Bhīsma to Yudhisthira, as based on the conversation between Hara and Sanatkumāra in the Mahābhārata. But in this work the teachings referred to above are not traceable to the conversation between Hara and Sanatkumāra. It has to be noted that the author mentions Nannaya, Tikkana, and others as ancient Telugu poets.

Complete.

Beginning:

శా. శ్రీకైవల్యరమావివాహ . . . . . ంబుభూషాళిగా

. . . ల్చుబ్రహ్మము దయాస్వాంతుండు నిత్యంబుదా
నాకిష్టార్థ మొసంగు గావుత సదానందాదిదేవుం డిలన్.

శా. హాస్తం బొకరుటఁ బట్టి యొకరుకుచ మన్యాం బాత్మతుండా [గ్రవి
న్యస్తప్రౌఢిమ దుగ్ధముల్ గొనుచు దివ్యామోద మామో[దకం
బస్తోకాకృతి మెరుచుం జనని నాహ్లాదించు విఘ్నేశుఁడీ
ప్రస్తోతవ్యనదీయకావ్యమున కాపాదించు నిర్విఘ్నమున్.

సీ. ప్రథమకవిత్వహేవాకిని వాల్మీకి
భారతాదికథావిభాసు వ్యాసుఁ
గావ్యత్రయీప్రవికాసుఁ గాళిదాసు
మారికథాదళితమవఘు మాఘు
వివిధప్రబంధవాగ్విత్రాణు బాణుని
సారార్థవిజ్ఞానధీరుఁ జోరు
నఖిలవిద్యామనోహారు మయూరుని
సన్నుతకవివర్యు నన్నపార్యు

గీ. తిక్కయజ్వాదిపూర్వప్రథితకవుల ను
తించి యేతత్కవీంద్రుల నెంచి భావి
కావ్యకరుః బహూక్రియాకలన నుంచి
ఘనిచేకొంద నాకకృతి పుణ్యనియతి.

* * * *

వ. అని యభీష్టదేవతానుసారంబున . . . . .
. . . సద్గురుకరుణావిశేషంబున నే రచియింపంబూనిన

యొక్క మహాప్రబంధరాజంబున కధీశ్వరుండైనశ్రీసదానందావధూత గురువర్యు నభివర్ణించెద.

సీ గీ. ఏమునీంద్రుని కరుణామయేక్షణంబు
లాశ్రితాఘౌఘరోగరసాయనంబు
లాతఁ డలగ సదానందయతి యనంగ
నవనిఁ జెంపొందు భువనత్రయంబుఁ బొగడ.

* * * *

వ. ఇట్టి మహాపుణ్యచరిత్రుండైనయవధూతపతి యొక్క నాఁడు—

సీ. గీ. తనదుసల్లాపరుచి పార్శ్వజనులధృతుల (?)
దప్పి దీర్పంగ వేంచేసెఁ దగ మదీయ
మందిరంబున కలసదానందమౌని
విభుఁడు మత్పూర్వభవపుణ్యవిభవమునను.

క. వచ్చినమునిఁ గని నామది
పెచ్చుపెరుఁగ మ్రొక్కి భక్తి, వినయము, హర్షం
బచ్చుపడఁగ నర్ఘ్యాదుల
విచ్చలవిడిఁ బూజచేసి వివిధాన్నంబుల్.

వ. నైవేద్యం బిడి తాంబూలం బొసంగి వివిక్తస్థలంబున సుఖోపవిష్టుండైన యతనిచరణారవింద బులకుఁ బుశిపునఃప్రణామంబు లాచరించి హస్తంబులు మొగిడ్చికొని వినయవినమ్రదేహుండనై తత్పాదపద్మంబులకయిం జూడిక నిలిపి భయభక్తితాత్పర్యంబుల తోడ నేకపార్శ్వంబున నొదిగి యున్న నన్నుం గరుణారసపూరితకటాక్షవీక్షణంబుల నిరీక్షించి సాదరంబుగా మెల్ల రమ్మని పిలిచి సమీపంబునఁ గూర్చుండ నియమించి దీనాభయదానప్రశస్తంబైన

తనదివ్యహస్తంబు మన్మస్తకంబుపై నిడి యభయంబొసంగి మదీయపూర్వభవసంచితపుణ్యఫలం బెట్టిదియో యెఱుంగ నత్యద్భుతంబుగా సకలవేదాంతసిద్ధాంతంబైన యద్వయబ్రహ్మవిద్యారహస్యంబుపదేశించిన నేనత్యాశ్చర్యరసావేశపులకితతనుండను హర్షాశ్రుపూరితనేత్రుండనై పాదంబుల కెఱఁగిన సతికృతార్థుండవు గమ్మని దీవించి యథేచ్ఛ నేఁగె నాఁటనుండియు.

సీ. కర్ణరంధ్రంబు లాఘనునిపలు కాలించు
చవిఁగొంది యొకవంక జరుగ వెపుడు

. . . .

నాదుసర్వేంద్రియము లాత్మనాథుఁ బొంది.

వ. ఇట్లు పరమేశ్వరుండైన సదానందగురునియందలి భక్తి దినదినప్రవర్ధమానం బగుచుండె నర్థప్రాణమనఃకాయంబు లతనిం జేర్చి వాగ్వ్యాపారంబు వృథగాకుండ నొకకృతి రచియించి యర్పించెద నని తలంచి మద్గురునాథసంపూర్ణకరుణావిశేషంబున.

* * * *

వ. ఇట్లు విరచింపంబూను మదీయవంశావతారం బభివర్ణించెద.

క. శ్రీకరకవిత్వవిద్యా
సాకల్యం బఖిలశాస్త్రచతురము నిగమ
వ్యాకీర్ణ మీశ్వరాన్వయ
మాకల్పయశోభిరామమై ధర వెలయున్.

వ అందు—

సీ. సురుచిరాపస్తంబసూత్రుఁడీశ్వరవంశ
పాత్రుండు [illegible]ర్గ్యసగోత్రుఁ డఖిల
వేదశాస్త్రపురాణవిఖ్యాతుఁ డభినవ
వ్యాసుండు సద్యశోభాసురుండు

ఫణిపతిభట్టునఁ బ్రఖ్యాతుఁ డతనికి
లక్ష్మమ్మ యను శుభలక్షణాంగి
పరమపాతివ్రత్యగరిమచే గిరిజాత
యన నుతిగన్న యయ్యతివ పత్ని

గీ. వారి కుదయించి రఖిలవిద్యారసజ్ఞు
లైన వేంగళభట్టు, సూరార్యుఁ డనఘుఁ
డైన గరుడాద్రిభట్లన నాత్రిమూర్తు
లందుఁ బూర్వజుఁ డగు వేంగళార్యమౌళి.

క. అతనిసతి యన్నదాన
వ్రతయుక్తి హితార్థిబంధువర్గసమగ్రా
దృతి పత్యనురక్తియుఁ గల
యతిసద్గుణ కొండమాంబ యలరు ధరిత్రిన్.

క. ఆదంపతులకుఁ బుట్టెను
మేదిని వెలుఁగొందు విబుధమిత్రుం డనఁగా
వేదవిదుం డీశ్వరభ
ట్టాదరమున సగుణులందు నగ్రియపోలెన్.

గీ. విద్యలకుబ్రహ్మ ప్రావీణ్యవిభవమునకు
విష్ణుఁ డమలత కీశుండు వేదవిత్త్వ
మున కలవసిష్ఠుఁ డగు జ్ఞానమునకు గురుఁడు
వక్తృత కహీశుఁ డీశ్వరభట్టు జగతి.

గీ. అతని కొసఁగెను దోర్గ్రాలచతురుఁ డనఘు
డమలవాధూలగోత్ర తిరుమలభట్టు
లఖిలవిదుఁ డలలక్ష్మమ్మయందుఁ గనిన
కన్య రామమ్మ నధికసౌజన్య నెలమి.

క. ఆమిథునమునకుఁ బుట్టి
మేము త్రిమూర్తులును బోలె నిల ముప్వర ము
ద్దామయశుఁడు గొండయ శో
భామణి నారాయణయ్య ఫణిపతి యనఁగన్.

గీ. అందుఁ బూర్వుండు కొండుభ ట్లఖిలయంత్ర
మంత్రతంత్రోద్ధరణుఁ డాగమములఁ బూర్ణుఁ
డతని కనుజుండు నారాయణార్యుఁ
. . . . కవివినుతుఁడు.

క. ఆయిరువుర కనుజన్ముఁడు
నాయతగురుసేవనాగతాద్వయవిద్యా
ధీయుతుఁడ నుభయకవనో
పాయుఁడ ఫణి . . . .

* * * +

క. . . . . . కీర్తివి
హారికి సత్కృతకలుషహారికి భువనో
ద్ధారికి ధీరమనోవ్యా
పారసదానందగురు విభాధారునకున్.

వ. సమర్పితంబుగా నాయొనర్పఁ బూనిన పరతత్త్వరసాయనం
బను మహాప్రబంధమునకుఁ గథాక్రమం బెట్టిదనిన.

End:

కాంతి. పంచభూతవిభ్రమ ప్రపంచకల్పనాదికో
దంచితక్రియానుకూలహర్షమూర్తిధాగిన
క్తంచగారి శౌరిసూరి కల్మషాపహారి
ర్వ్యంచితాత్మభక్తముక్తి వర్ధనాఢ్యసత్కృపా।

మాలిని. సకలభువనరక్షా సజ్జనానందదక్షా
సకలుషరిపుశిక్షా సర్వనిర్వాణదీక్షా

ప్రకటసుగుణపక్షా భక్తదాక్షిణ్యవీక్షా
స్వకసుఖదదిదృక్షా సర్వభక్తౌఘమోక్షా

Colophon:

ఇది శ్రీమదద్వయబ్రహ్మవిద్యాగహనార్థావబోధననిపుణతాధురీణ సాక్షాన్మహేశ్వర శ్రీసదానందసద్గురురాయపట్టభద్రకరుణాతరంగిణీ రంగత్తుంగాభంగతరంగహేలాందోళితహంసడింభాయమానేశ్వరాన్వయసంభూతేశ్వరభట్టతనూజఫణిభట్టప్రణీతంబైన పరతత్త్వరసాయనంబను మహాకావ్యంబునందు రాజయోగవిచా . . . క్షత్రియలక్షణంబును గణాచార్యమహత్త్వసంకీర్తనంబును ఉన్మన్యవస్థాలక్షణంబును పంచ . . . అమనస్కవిధంబును, యోగసిద్ధుని వృత్తులు నను వార్తలం గలుగు రాజయోగ ప్రకరణంబు పంచమాశ్వాసము సర్వము సంపూర్ణము.

(ఓ-వి.) —

సమగ్రము. వ్రాంత తప్పులు గలవు. మాతృకలోని గ్రంథపాతము లిందును జేరినవి. ఈ గ్రంథపుం దుదియాశ్వాసమున కీపుస్తకశాలలోం బ్రత్యంతరము కలదు.

పరతత్త్వరసాయన మను పేరుగల యీ వేదాంతగ్రంథ మీశ్వరాన్వయుండగు ఫణిభట్టరకునిచే రచియింపంబడినది. భారతేతిహాసమున భీష్ముండు ధర్మరాజున కుపదేశించినట్లుండు హరసనత్కుమారసంవాదమే యిట్లు ప్రబంధముగా రచియింపంబడినట్లు కవి చెప్పికొన్నాడు. శ్రీసదానందావధూతస్వామి యేతత్కృతిస్వామి. గ్రంథకర్త కీయవధూతస్వామి గురుండు. ఆశ్వాసాద్యంతములందీయవధూతస్వామి వర్ణనము చేయంబడుటయే గాక గ్రంథము నడుమను గూడ గురుని గూర్చిన ప్రస్తావము వచ్చునెడ శ్లేషభంగిచేం దద్వర్ణనము కావింపంబడినది. ఈ గ్రంథ మైదాశ్వాసములుగలది.

ప్రథమాశ్వాసమున కర్మయోగప్రకారము, ద్వితీయాశ్వాసమున అనాత్మవివేకము, తృతీయాశ్వాసమున ఆత్మవివేకము, చతు

ర్థాశ్వాసమున యోగత్రయలక్షణము, పంచమాశ్వాసమున రాజయోగప్రకారము వివరింపఁబడినవి.

ఈగ్రంథకర్త యాంధ్రకవీశ్వరులలో నన్నయతిక్కనలను బూర్వప్రథితకవులఁ బేర్కొనెను. ఒక్కతిక్కననే గాక 'తిక్కనాది' యని మఱికొందఱనుగూడఁ గూర్చి చెప్పుటచేఁ దిక్కనకుఁ దర్వాత మఱి కొంతకాలమునకు వెలసినవాఁడయి యుండునని యూహింపఁదగును.

ఆపస్తంబసూత్రము, గార్గ్యసగోత్రమును, గల యీశ్వరాన్వయమున ఫణిపతిభట్టు జనించె. అతని భార్య లక్ష్మమ్మ. వారిర్వురకు వేంకభట్టు, సూరార్యుఁడు, గరుడాద్రిభట్టు అనువారు మువ్వురు పుత్త్రులు జనించిరి. అందు వేంకభార్యునకుఁ గొండమాంబ భార్య- వారిర్వురకు నీశ్వరభట్టను కుమారుఁడు గలఁడు. అతనికి వాధూలగోత్రుఁడగు తిరుమలభట్టారకుని కుమార్త రామమ్మ భార్య యయ్యెను. వారిర్వురకుఁ గొండయ నారాయణయ్య ఫణిపతి యనువారు కొడుకులు - అందు మూఁడవవాఁడగు ఫణిభట్టారకుఁడే యేతత్కృతికర్త - విశేషములకుఁ బైనుదాహృతములగు పద్యములఁ జూచునది.

R. No. 112.

Paper. 11 × 8¾ inches. Foll 122. Lines, 18 in a page. Telugu. Good

Transcribed from a MS. of B. Satyanarayana of Vizianagaram

మహాభారతకూలంకష (ఉద్యోగపర్వము).

MAHĀBHĀRATAKŪLAṄKAṢA (UDYŌGAPARVAMU).

Foll. 1a-111b

This contains a commentary on the Udyōgaparva of the Telugu Mahābhārata of Nannayabhaṭṭa and others. The commentary is

called Kūlankasa; and the commentator is Laksmīpati, son of Laksmīnrsimha and Sūrama

Complete in four Āśvāsas

Beginning:

శ్రీగౌరులకు ప్రియుడౌ, . . పటుయోగానకు ఆశ్రయమైన వాడౌ, తీగవలెనే యొప్పుచున్న దేహము గలవాడౌ 3. యద్వా, శ్రీగౌరీపల్లవపుటయోగాశ్రయము జరీసముజ్జ్వలమూర్తి. అనిన్ని కలదు. శ్రీగౌరులు అనే రెండు దళములు గల చిగురుయొక్క యోగానకు ఆశ్రయమైనది గనుకనే తీగవలె ఒప్పుచున్న దేహము గలవాడౌ.

End:

అపరిమిత — తెలియబడ్డ రహస్యమునున యమనియమాసన ప్రాణాయామప్రత్యాహారధ్యానధారణసమాధులు అనే అష్టాంగముల సమ్యక్ప్రకారమందు వేడుకగల గురువుయొక్క కరుణావిస్తారముచేత గాఢశాంతియందు అభిముఖమయిన మనఃపద్మమందు ప్రకాశించుచున్న విజ్ఞానసారానకు అవ్యవహితమైన పరమానందానుభవమే యేకరూపముగా గలవాడా!

Colophon:

ఇది శ్రీమదుభయకవితాశూర, సూరమాలక్ష్మీనృసింహసూరికుమార భారతాన్వయధీర కైశోరప్రభృతిసమారాధితశ్రీపతి లక్ష్మీపతి ప్రణీతంబైన శ్రీమహాభారతకూలంకషాఖ్యవ్యాఖ్యానంబునందుద్యోగపర్వంబు సర్వంబును జతుర్థాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. ఒకటియుద్యోగపర్వవ్యాఖ్యానమే యిందుగలదు. వ్రాంతతప్పులు గలవు. గ్రంథపాతములు లేవు.

ఇది నన్నయాదులచే రచియింపబడిన యాంధ్రమహాభారతమునకు భారతము లక్ష్మీపతిపండితునిచే రచియింపబడిన 'మహాభా

రత్నాలంకార' యను వ్యాఖ్యానమునందలి యుద్యోగపర్వ వ్యాఖ్యానము. తక్కిన పర్వముల కన్నింటికి వ్యాఖ్య రచియింపఁబడెనో లేదో తెలియదు. సూరయయు, లక్ష్మీనృసింహసూరియు నేతద్గ్రంథకర్తకుఁ దలిదండ్రులు.

(111*b* to 114*b*) గ్రంథాంతమున నేడుపుటలందుఁ గురుక్షేత్రమునఁ గురుపాండవులకు జరిగిన పదునెనిమిదిదినముల సంగ్రామమునందే యే నాఁడే యే వ్యూహములు పన్నఁబడెనో యెవ్వ రెవ్వ రెవ్వ రెవ్వరిచేఁ జంపఁబడిరో యాయావిశేషము లెల్లఁ దెలుపఁబడినవి.

పదపడిన దునైదుపుటలందుఁ (115*a* to 122*a*) గొన్ని తద్భవ పదముల కొకపట్టికయు, (అపూపః = అప్పము, అర్ఘః = అగ్గువ, ఆజ్ఞా = ఆన, . అంసః = అంచ) తత్సమరూపభేదములు దెలుపు కొన్ని పదముల కొకపట్టికయు (బలవత్ = బలవంతము, లక్ష్మీవాన్ = లక్ష్మీవంతుఁడు, . . . కిమ్ = కిమ్ము)—మఱికొన్ని దేశ్యపదముల కొకపట్టికయు (అందము అందలము, . తాలి, గోడ, మిట్ట)—అర్థములతోఁ గొన్ని తెలుఁగుఁబలుకుల కొకపట్టికయు (అలవోక = ఉవితరితము, ఓలాకుపడనీక = చెదరనియ్యక, . . చెప్పుడు = చెప్పుట, బొమ్మలార్చి = బొమ్మలాడించి) వ్రాయఁబడి యున్నవి.

R. No. 113.

Palm-leaf. 11⅞ × 1½ inches Foll. 23. Lines, 8 in a page Telugu. Much injured

Purchased from E R. Kisnamacāriyar of Kalyanapuram in 1911-12

ఆయుర్వేదార్థసంగ్రహము.

ĀYURVĒDĀRTHASAṄGRAHAMU

This is a medical treatise describing the nature of some diseases and the manner of treating them. The author of the work is

Vēdayakavi, son of Anantāmātya, and it is dedicated to God Varadarāja worshipped at Conjeevaram.

Āśvāsas one and two only.

Beginning :

క. శ్రీరమణీప్రియరమణుని
గారుణ్యగుణాభిరాము ఘనభుజదాముఁ
నీరజనాభుఁ గొలతును
గారుడగమనేకవరద(?)కాంచిపురీశుఁ.

వ. ఇట్లు దండప్రణామంబు లాచరించి నారచియింపంబూనిన యాయుర్వేదార్థసంగ్రహంబను ప్రబంధంబునందలి కథాక్రమం బెట్టి దనిన —

Colophon

ఇది శ్రీగోవిందవరప్రసాదలబ్ధవాగ్విభవ అనంతనామాత్యసంభవ వేదయ ప్రణీతంబయిన ఆయుర్వేదార్థసంగ్రహప్రబంధంబునందలి క్షయరోగనిదానంబును, రక్త . . . . ప్రకారంబును, అమ్లపైత్యలక్షణంబును కాసగుణంబులును . . . . . .
. . . .
శూలనిదానంబును, విపృతినిదానంబును, దచ్చికిత్సలు భగంధరలక్షణంబును అతిసారగ్రహణినిదాన . . . . ద్వితీయాశ్వాసము.

(వి-వి.)—

అసమగ్రము. రెండాశ్వాసములే కలవు. వ్రాఁత తప్పులు మెండు. శైథిల్య మెకుడ్ువ. గ్రంథపాతము లధికము.

ఆయుర్వేదార్థసంగ్రహమను నీవైద్యశాస్త్రగ్రంథము గోవిందవరప్రసాదలబ్ధవాగ్విభవుఁడును, అనంతామాత్యసంభవుఁడు నగు వేదయకవిచే రచియింపఁ బడినది. ఇందుఁ గొన్ని వ్యాధులనిదానములును వానిచికిత్సలును దెలుపఁబడినవి. ఈ గ్రంథము పద్యాత్మకము. కృతిస్వామి కంచివరదరాజు.

R. No. 114.

Paper 11 × 8¾ inches Foll 29. Lines, 18 in a page. Telugu Good

Restored from a palm-leaf MS. of the Library in 1911-12.

భిన్నప్రకీర్ణాదిగణితములు.

BHINNAPRAKĪRNĀDIGANITAMULU.

This is a mathematical work on fractions and miscellaneous problems on fractions: Pāvulūri Mallana's Telugu rendering of Vīrācārya's mathematical work in Sanskrit was considered by the author to be inadequate and difficult to understand. The author is Eluganṭi Peddana, son of Koṇḍana of Kāśyapagōtra and Kātyāyanasūtra.

Incomplete.

Beginning:

క. శ్రీమన్మహామహిమ ని
నామస్మరణమునఁ గల్గు నన్నుం దయతో
భూమిఁ బ్రసిద్ధిగఁ బ్రోవుము
నామదిలో నిలిచి సూర్యనారాయణుఁడా !

క. ఇల శుక్లయజుర్వేదము
గల కాత్యాయనక సూత్ర కాశ్యపగోత్రుం
డెలుగంటికొండయప్రభు
కులముఖ్యుఁడఁ బెద్దఘనుఁడ గణితజ్ఞుండన్.

క. గణపతిని సూర్యనారా
యణదేవుని భక్తిఁ గొలిచి యనవరతము భూ
గణకులను దలఁచి వారిక
రుణతోడుత భిన్నగణితరూపముఁ గంటిన్.

* * * *

క. ఘనుఁడై వీరాచార్యులు
తనమహిమను వెలయఁ జేసె దశవిధగణితా
లనుపద్ధతులు ధరిత్రిని
మును పే యష్టాధికారములు మొద లనియున్.

క. గుణకారముఖ్యములుగఁ గల
గణితంబులలోన భిన్నగణితము లెక్కదున్
గుణియింపఁ గష్ట మగునని
గణితజ్ఞులచేత వినియుఁ గనియున్ వేడ్కన్.

*　　*　　*　　*

Colophon :

ఇది శ్రీసూర్యనారాయణవరప్రసాదసకలగణితజ్ఞయెలుగంటి కొండయామాత్యపుత్త్రి పెదననామధేయప్రణీతంబైన అష్టాధికారంబులంగల భిన్నగణితమునం దష్టమోత్తరలితము సమాప్తము.

ప్రకీర్ణగణితాదిని —

క. శ్రీనారాయణమూర్తిని
నానాజీవాత్ము లోకనాథుఁ బ్రసన్నుం
డైనత్రిగుణాత్ము సూర్యునిఁ
బూని ప్రకీర్ణమున కాది బుద్ధిఁ దలంతున్.

*　　*　　*　　*

క. ఘనకాశ్యపగోత్రుండను
జను కాత్యాయనుఁడఁ బ్రథమశాఖాన్వయుఁడన్
జనమల్లమాంబకొండన
తనయుఁడ నెలుగంటిపెద్దధన్యుఁడ జగతిన్.

క. నారాయణవరలబ్ధుఁడఁ
బారీణుఁడ సకలగణితపద్ధతులందున్
ధీరుఁడను రాజసభలను
జేరే యెలుగంటివంశ పెద్దన యనఁగన్.

ఇది శ్రీసూర్యనారాయణవరప్రసాదలబ్ధసకలగణితజ్ఞ యెలుగంటికొండయామాత్యపుత్త్రి పెద్దననామధేయ ప్రణీతంబైన యష్టాధికారవిశేషంబులం గల ప్రకీర్ణగణితంబునందు నష్టమోత్తరలితము సమాప్తము.

శా. వీరాచార్యులు సంస్కృతాన గణితాల్విఖ్యాతిగాఁ జేసెఁ దా
నారూఢిఁబదిపావులూరికవిమల్లామాత్యుఁ దెల్గించె (?) నన్
పేరే గాని గుణించ లేరు గణకుల్ భిన్నప్రకీర్ణంబు లీ
తీరైనన్ నెలుగంటిపెద్దన యవిన్ దెల్పెన్ గుణించన్ ధరన్

క. భిన్నప్రకీర్ణగణితము
లన్నవి గుణియించఁ గఠిన మందఱు కనఁగా
నెన్న నెలుఁగంటిపెద్దన
చెన్నలరఁగఁ బాలబోధ చేసెం దెలియన్.

క. హాటకమయినప్రకీర్ణము
పాటించి గుణించఁ జేతు బహుపద్ధతులన్
గాటంబగు లెక్కలు క
ర్ణాటకమున వెలయసూర్యనారాయణుఁడా.

* * * *

గీ. భిన్నములు ఉన్న పాల్గొను భిన్నసంఖ్య
ప్రతులు రెంటికిఁ బంపు లేర్పఱిచి కూడ
నగరితుష్టియుఁ గాపుల నష్టి తెలియ
బృథివిఁ గల్పించె నెలుగంటిపెద్దఘనుఁడు.

* * * *

End:

* * * *

సీ. గీ. క్రొవ్వి చెలరేఁగి పుట్టలు గ్రొచ్చి పగ్వ
తములు దొలిచె నాదాయాది దర్ప మెసఁగ
వనవరాహంబు లిరువదిదినము లోలి
నుండె నీవరాహంబు లెన్నుండుఁ జెపుమ.

౭ కి రు ౦౨ శేషభాగము ౫ మూలము ౧౦.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత తప్పులు మెండు.. గ్రంథపాతములు లేవు.

ఈగణితశాస్త్రగ్రంథము శుక్లయజుర్వేదియుఁ గాశ్యపగోత్రుఁడును కాత్యాయనసూత్రుఁడును నగు నెలుగంటిపెద్దన యను కవిచే రచియింపఁబడినది ఈతనితండ్రి పేరు కొండన సంస్కృతమున వీరాచార్యులు గణితముల రచియించె. పావులూరిమల్లామాత్యుఁడు తెల్గించెను. అందు భిన్నప్రకీర్ణగణితములు దుర్గ్రాహ్యములుగానుండును కావున వానిని విస్పష్టముగా నేను రచించితినని యాతఁడు చెప్పికొనెను. అష్టాధికారములతో భిన్నగణితమును, ప్రకీర్ణగణితమును వివరింపఁబడిన తర్వాత సువర్ణధాన్యాదులగణితములను గొన్ని తెలుపఁబడినవి. గ్రంథ మసమగ్రముగా నుండుటచే విస్పష్టముగా గ్రహింపఁ గుదురదయ్యె. అంకవిన్యాసముతోనిందు గణనవిధముగూడ జూపఁబడినది. వ్రాఁతతప్పులు మెండగుటచే గ్రంథము మిక్కిలి ప్రభ్రష్టమయ్యెను.

R. No. 115.

Paper 11 × 8¾ inches Foll. 384 Lines, 16 in a page. Telugu. Good

Restored from a MS. of the Library in 1911-12

వచనభారతము.

VACANABHĀRATAMU.

This is a prose version of the Sanskrit Mahābhārata; and the portion contained in the MS. under notice is the Ādiparva, which consists of three Āśvāsas and notes the divisions into Adhyāyas as found in the Sanskrit original. The version is fuller than Nannayabhaṭṭa's Telugu Mahābhārata, and is dedicated to Gōpālasvāmi. According to the colophon at the end of the first Āśvāsa, the author is Kaḷuve Vīrarāju, son of Doddarāju, a Ksatriya of Bhāradvājagōtra and Āśvalāyanasūtra. He was appointed as the ruler of Seringapatam by Cikkadēvarāya of Mysore; and is said to have defeated the Mahratta commanders such as Jasvanta Rāya

and Nīmmōji-dādōji. The work, called Vīrabhūpālīya, which deals with poetics and rhetoric like Appakavīya, is named after this author Vīrarāju. His son, Nañjarāju, composed a prose work called Hālāsyamāhātmya as well as other works. According to the colophon at the end of the second Āśvāsa, there was a joint author called Tupākula Anantabhūpāla, the son of Krsnabhūpāla of Candragiri and the author of works such as Visnupurāṇavacana, etc.

Breaks off in the third Āśvāsa.

Beginning:

శ్లో. నారాయణం నమస్కృత్య నరం చైవ నరోత్తమమ్ ।
దేవీం సరస్వతీం వ్యాసం తతో జయ ముదీరయేత్ ॥

శ్లో. యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః
తత్ర శ్రీ ర్విజయో భూతి ర్ధ్రువా నీతి ర్మతి ర్మమ.

శ్రీవైభవశరణ్యం బయిన నైమిశారణ్యంబున శౌనకుండను మహామునీంద్రుండు పండ్రెండు సంవత్సరంబు లాచరించందగిన సత్ర యాగంబు నడపుచు నొకనాఁడు తపోనిష్ఠులగు మునిశ్రేష్ఠులుం దానును నిష్టగోష్ఠిం బ్రవర్తిల్లుచుండ నాసమయంబున . . . రోమహర్షణతనయుండగు నుగ్రశ్రవుండను సూతుండు వచ్చుటయు నమ్మహామును లతనివలన విచిత్ర . . . కథలు విన . . . గలవారలగుచు నతని పరివేష్టించి సుఖాసీనులై యుండ నాసూతనందనుండును, వారలకందఱకు వందనం బాచరించి, యంజలిసేసి, కుశలం బడిగి వారలచేత నభినందితుండై తదీయానుమతంబు వడసి సుఖాసీనుండై యుండుటయు నతండును సవినయం బుగా.

* * * *

క. రాధారమణీపృథులప
యోధరమఘరాధరాంతరుచితనివేశా
సాధారణనఖరదనా
సాధితసమదారిసదన సారసవదనా.

మాలిని. వివిధనటనలీలా విస్ఫురద్రాసలోలా
కువలయదళనీలా గోపికాసంగశీలా
దివిజరిపువిఘాలా దివ్యసౌవర్ణచేలా
ప్రవిమలగుణజాలా బాలగోపాలలీలా ।

Colophon:

ఇది శ్రీరామచంద్ర చరణారవింద సేవాభినందన పవననందన
వరప్రసా దాసాదిత గీర్వా ణాంధ్ర కర్ణాటకాది నానాభాషా కా
వ్యరచనా చతుర శ్రీమ న్మహారాజాధిరాజ రాజపరమేశ్వర రాజ
మార్తాండ ప్రౌఢప్రతా పాప్రతిమ వీరనరపతిబిరుద ఎంటెంబరగం
డబిరుదాంకిత శంఖచక్రమకరమత్స్య హనూమ ద్గరుడ గండభే
రుండసింహ శరభ సాళ్వాది నానావిధ దేవార్హ ధ్వజాంకిత
యాదవవంశాబ్ధితిలకాంగవంగకళింగకాశ్మీర లాటమరాటద్రవిడద్రా
విడాదినానా దేశాధీశ్వరకిరీటకోటిసంఘట్టనత్రస్తనిస్తులనవరత్నపరా
గపరాగితనిజభవనద్వారాసక్తానేక భూపాలఫాలతలసంఘటితాంజ
లిపుంజరంజితారవిందకరాయమాణ సభాస్థానస్థ సింహాసనాధిరూఢ
నానావిద్యాదభీష్టవరప్రసాద (చిక ?) దేవరాజ కరుణాప్రాప్త కర్ణాట
రాజ్యలక్ష్మీ నృత్తరంగాయమాన శ్రీరంగపట్టణ పరిపాలనార్థాదృత
సైన్యాధిపత్యనిర్వాహక మహారాష్ట్రమదేభపంచానన కేళాదివం
శాటవీదావాన మధురానాథమదవిమర్దన జయాఘాటశిరరికందుక
క్రీడన యసవంతరాయనాసికాకృంతన ౦మోంజీసమూలోన్మూలన
దాదోజీప్రాణవారణ దండధర, పతాపశిల్పవితలఘాలేరాయఘాంకుర
విదళన నానావిధానేకాంతర్బాహ్యాదిశాత్రవమేఘాఘుజంఝామా
రుతపరరాజగర్వాంధకారవిదళనదినరాజ దళవాయిదొడ్డరాజతనూ
జ యాచకసురభూజ భుజబలాటోపపరాజితారిరాజన్యసమర్పితానే
కరత్నరాశియుతధనకనకవస్తువాహనాదిసువస్తువిస్తారితసంతోషితా
ఖిలభూసురాశీర్వాదానువర్ధితపుత్త్రపౌత్త్రాదివంశాభివృద్ధివిరాజ
మాన కళువేకులవంశాంబుధిరాకానిశాకర ఆశ్వలాయనసూత్ర ప
రమపవిత్ర భారద్వాజగోత్రప్రదీప కాసేతుశీతాచలమధ్యవర్తి కాశీ

ప్రభృతిపుణ్యక్షేత్ర తనిత్యాన్నదానవినోదవ్యనేకధర్మశాస్త్రోక్తదానదీ
క్షావిచక్షణ క్షాత్రాధీశ్వర కార్యఖడ్గప్రవీణానవధికాగ్రహారారామ
క్షేత్రాదిసంతోషితాఖిలకవిరాజ వీరరాజప్రణీతంబైన మహాభారత
వచనకావ్యంబునందు ద్వితీయాశ్వాసము.

End:

ప్రాజ్ఞోత్తముండును నగు పారాశర్యమునీంద్రుండు వారలకు
సన్నిధానంబుచేసినవార లతనిహితం (?) బులగు నభివాదనంబులు
చేసి కృతాంజలులై నిలిచినఁ గుంతీదేవియు నతనిచరణంబులకుఁ
బ్రణామంబు గావించెనంతఁ గృష్ణద్వైపాయనుండును వారలం
గనుంగొని యోభరతముఖ్యులారా! అధర్మప . . . ర్త
రాష్ట్రులవలన మీర లిట్లు స్థానభ్రంశంబుఁ జెందుట నామనంబునం
దెలిసి మీకు హితంబు సేయవలయు నను తలంపునం జనుదెంచితి.
మీమనంబుల సంతాపంబు లుడుంగుఁడు మీకు శుభంబులు . .
. . పూర్వజన్మంబున మీరలు సుహృజ్జనంబులకు వియో
గంబు గల్పించితిరిగావున మీకు నట్టివియోగంబు సంభవించె నిట్టి
దుష్కృతంబు పరిక్షీణంబగు కాలంబున కెప్పటట్ల నిజనగరంబున.

(వి-వి.)—

అసమగ్రము. మూఁడవయాశ్వాసమునఁ దుదిభాగము కొం
డొక లేదు. తప్పులు గలవు. మాతృకలోని గ్రంథపాతము లిం
దును జేరినవి.

సంస్కృతపువ్యాసభారతము ననుసరించి యీవచనభారతము
రచియింపఁబడినది. ఉపలబ్ధమయిన యీయాదిపర్వభాగము మూఁ
డాశ్వాసములుగా విభజింపఁబడియున్నది. సంస్కృతభారతప్రకా
రమిందధ్యాయవిభాగమును గలదు. నన్నయభట్టారకుని పద్యభా
రతపుఁ గథాగచనముకంటె నీదలికథారచనము కొంతవిపులము
గా నున్నది. ఈకృతి శ్రీగోపాలస్వామికి సమర్పింపఁబడెను.
ఆశ్వాసాద్యంతములందుఁ బద్యములు గలవు. ఏతద్గ్రంథకర్త

కలువె వీరరా జని కలదు. ప్రథమాశ్వాసమున పై నుదాహరింపఁబడినవీరరాజుగద్యమే కలదు. ద్వితీయాశ్వాసమునను వీరరాజుగద్యముగలదు. కాని యీ క్రింద నుదాహరింపఁ బడు తుపాకులయనంతభూపాలునిగద్యముగూడఁ గలదు.

Colophon:

ఇది శ్రీనందనందనచరణారవిందసేవానుభావభావితసారసారస్వతైశ్వర్యధుర్య, చతుర్విధకవితాసామ్రాజ్యభోజ, చంద్రగిరికృష్ణభూపాలకతనూజ, సాంద్రతేజోవిశాల తుపాకులయనంతభూపాలకప్రణీతం బయిన శ్రీమహాభారతవచనకావ్యంబునందు, ఆదిపర్వంబున ద్వితీయాశ్వాసము.

ఎవ్వరిగద్యము న్యాయ్యమైనదో గుర్తింపరాదు. వీరరాజు తండ్రి మైసూరుప్రభువగు చిక్కదేవరాయలచే శ్రీరంగపట్టణపరిపాలకుఁడుగా నేమింపఁబడినవాఁడు. జస్వంతరాయ, నిమోజి, దాదోజి, మొగలగుమహారాష్ట్రుల నాతఁడు జయించెనఁట! ఆతని పేరు దొడ్డరాజు. వీరు ఆశ్వలాయనసూత్రము, భారద్వాజగోత్రము గలక్షత్రియు లఁట! దొడ్డరాజుప్రతాపాదికము, వీరరాజుదాతృత్వాదికము గద్యమును బట్టి గ్రహించునది. ఈవీరరాజుపేరనే "వీరభూపాలీయ" మని యప్పకవీయమునుబోలిన లక్షణగ్రంథ మొకటి కలదు. ఈతనికుమారుఁ డగునంజరాజుచే హాలాస్యమాహాత్మ్యాదులగు ననేకవచనకావ్యములు రచియింపఁబడినవి.

ఇఁక దుపాకులయనంతభూపాలుఁడు చంద్రగిరికృష్ణభూపాలుని కుమారుఁడు. విష్ణుపురాణవచనము మొదలగునవి యీతని కృతులు. ఇంతకంటె విశేషముల కుదాహరింపఁబడిన గద్యములఁ జూచునది.

R. No 116.

Paper 11 × 8¾ inches Foll 48 Lines, 18 in a page Telugu. Good.

Restored from a MS of the Library in 1911-12.

పతితపావనచరిత్రము.

PATITAPĀVANACARITRAMU.

A Prabandha in three Āśvāsas describing the story of a person who became degraded and then regained his status and respectability by the power of the Rāmamantra. The author of the work is Yadavalli Vēnkatakavi, son of Kiccanāmātya of Hārīta-gōtra and of the Ārvēla community. He was a disciple of Dattātrēyayōgi and dedicated his work to God Vēnkatēśvara worshipped at Tirupati.

Complete.

Beginning:

ఉ. శ్రీయుతకౌస్తుభాతపముచేఁ బయి కెక్కిన యిందిరాతను
చ్ఛాయ యనంగ దక్షిణభుజాశిఖరంబున నుర్విఁ దాల్చి తా
నాయరవిందలోచనల నర్మిఁ గరంచుచునుండు భోగని
శ్రేయసదానశీలుఁ డగు శేషగిరీశుఁడు మమ్ముఁ బ్రోచుతన్.

సీ. అత్యంతగూఢమై యర్థంబుగాని సం
దర్భంబుకవిత కొందఱకుఁ బ్రియము
సరవి నశ్రుతపూర్వశబ్దప్రయోగముల్
బెరసినకవిత కొందఱకుఁ బ్రియము
పొఁడిమిరెట్టింప వాడికమాటలు
తఱచైనకవిత కొందఱకుఁ బ్రియము
సెలయేళ్లుదుమికిన సరణిఁ జంఝూళి
తంబైనకవిత కొందఱకుఁ బ్రియము

గీ. భువిని సందడమునసురాఁ గవిత సెప్పి
మెప్పుగైకొనఁ గా (గన ?) శక్య మప్పసమున
దాఁచ నేటికి బుద్ధికిఁ దోఁచినట్లు
రచనచేసెద వినరయ్య రసికులార !

వంశావళి.

క. హారితసగోత్రుం డెడవలి
పురవరుఁ డార్వేలవంశభూషణ మతిసు
స్థిరకీర్తి తమ్మనార్యుఁడు
ధరపై మును పల్లకీపదస్థుం డలరున్.

క. చెలువమున నతఁడు గాంచిన
నలవేంకటమంత్రి భూజనంబులు మెచ్చన్
విలసితవిద్యాప్రజ్ఞల
నలరుచు గుడిపాటివారియల్లుం డయ్యెన్.

సీ. ధీరుఁ డతఁడు మల్లతిరునాథమంత్రిలే
శ్వరునిచే నురుహాయచ్ఛత్రముఖ్య
బహుమానమును బొంది ప్రౌఢుఁడై గుడిపాటి
వంశాఢ్యుఁ డన వన్నెవాసి గాంచి
రమణఁ బతివ్రతారత్నంబు తిమ్మాంబ
యర్ధాంగలక్ష్మియై యభిమతంబు
లొనగూర్ప నామెయం దనఘమానసులైన
సుతుల మువ్వురఁ గాంచె నతిముదమున

గీ. మానధనుఁడు పెదప్పన్న మంత్రిమకుట
మణి చినప్పన్న సకలధర్మస్వరూపి
నాగరాజు వచోజితనాగరాజు
నగుచు వెలసిరి యాఘనుల్ జగతియందు.

ఉ. దక్షుఁడు నాగయప్రభుఁడు ధర్మవధూమణు లిర్వురందుఁ గా
మాక్షక కిచ్చఁ బ్రభునిమానవతీమణి తిమ్మమాంబ నీ
తిక్షమమైన వేంకటపతిత్రితయంబును బుచ్చివెంగనన్
లక్షణవంతు గోసనను లక్షణపుణ్యులఁ గాంచె నెంతయున్.

క. ముందు వరించెను లింగమ
యందముగా వెనుక వేంగమాంబను వరియిం
చెం దగఁ గృష్ణార్యుఁడు గో
విందమ్మ వరించె బాలవేంకటపతియున్.

క. మతిశాలి బాలవేంకట
పతి గోవిందమ్మ పుత్త్రపౌత్త్రాదికసం
తతి వడసి వితతభాగ్యా
యతిచేఁ జుట్టాలసురభియై ముదమందెన్.

గీ. అభ్యుదయపాత్ర మైనవంశాభివృద్ధి
గన్న కిచ్చయ వేంగమ నన్నుఁ గనియె
నేను వేంకటకవిని మానితకవిత్వ
కల్పనానల్పశేముషీకౌశలుండ.

ఉ. కావున నొకక్రొత్తకథ కావ్యము చేసెద నంచు నెమ్మదిన్
భావన సేయుచోఁ బతితపావననామచరిత్ర పాత్రమై
వావిరిఁ దోఁచెఁ దోఁచుటకు వారక మైనది నిర్నిరోధవాం
ఛావరణీయభాగ్యవిలసత్త్వమొ రామకథామహత్త్వమో.

End:

మాలిని. శకటదనుజహంతా సద్గుణశ్రేణికాంతా
శుకహృదయనిబద్ధా శోభితానందముగ్ధా
ముకురనిభకపోలా మోహనాకారలీలా
సకలజగదనస్తా (?) శంఖచక్రాంకహస్తా.

*   *   *   *

Colophon:

ఇది శ్రీదత్తాత్రేయయోగీశ్వరకరుణాకటాక్షసాక్షాత్కృత విద్యానవద్య సంస్కృతాంధ్ర కవితామాధుర్యధుర్య కిచ్చనార్యసంభవ వేంకటకవిసంక్రందన విరచితంబైన పతితపావనచరిత్రం బను మహాప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

(బి-బి.)—

సమగ్రము. మాతృకలోని తప్పులును గ్రంథపాతములును నిందుఁ జేరినవి.

పతితపావనచరిత్రమను పేరుగల యీ మూఁడాశ్వాసముల ప్రబంధమున బతితుఁ డగు నొకబ్రాహ్మణుఁడు శ్రీరామమంత్రప్రభావమునఁ బవిత్రుఁ డగు కథ వర్ణింపఁబడినది. తిరుపతివేంకటేశ్వరస్వామికి సమర్పింప బడినది. గ్రంథకర్త యడవలి వేంకటకవి. హారితగోత్రుఁడు. ఆర్వేలబ్రాహ్మణుఁడు. కిచ్చనామాత్యుని కుమారుఁడు. దత్తాత్రేయయోగీశ్వరుని శిష్యుఁడు. విశేషములకు దాహరింపఁబడిన పద్యములఁ జూచునది.

R No. 117.

Paper. 11 × 8¼ inches Foll 51 Lines, 18 in a page. Telugu. Good.

Restored from a MS. of the Library in 1911–12.

(*a*) అమరుకావ్యము.

AMARUKĀVYAMU.

Foll. 1*a*—33*a*.

This is a Telugu version of the Sanskrit Amaruśataka, but different from the work described under R. No. 107 *ante*. The name of the author is not known.

Incomplete.

Beginning :

సీ. శ్రీవాగ్రమాధరాభృత్సుతానను లా
గమశిలోచ్చయనిశాకాంతధరులు
కాంచననీలహీరాంచితవర్ణులు
దురితభోజపతిత్రిపురమథనులు

రాజమరాళతార్క్ష్యవృషవాహగమనులు
సృష్టిప్రపుష్టివినష్టికరులు
బ్రహ్మశీర్షాస్త్రచక్రత్రిశూలాయుధు
లాజిభుక్స్మరమూలకాశ్వజనకు

గీ. లైనపరమేష్ఠికేశవేశాను లరసి
పాటవంబైన యమరుప్రబంధవికృతి
కృతి నొనర్పఁగఁ బూనున న్నిపుడె సొంత
కృతిసిగాఁ జేసి ప్రోతురు కుతుక మొప్ప.

శ్లో.. జ్యాకృష్టిబద్ధకటకాముఖపాణిపృష్ఠ
ప్రేంఖన్నఖాంశుచయసంవలితో మృడాన్యాః।
త్వాం పాతు మంజరితపల్లవకర్ణపూర
లోభభ్రమద్భ్రమరవిభ్రమభృత్కటాక్షః.॥

సీ. భండచండాదిదోర్గండదర్పోద్దండ
శౌండారిఖండనసమయమందుఁ
గఠినకార్ముకగుణాకర్షణహితకట
కాముఖనామకకరవరోప
ప్రస్ఫురన్నఖఘృణిజాలమిళితంబు
గావున మంజరీకలితసత్ప్ర
వాళకర్ణాకల్పవాంఛాభ్రమద్భృంగ
విభ్రమవాహియై వెలయు వీర

గీ. ముద్రికారూఢయైపేల్చు భద్రకాళి
యోరచూపు దయారసం బుప్పతిల్ల
సిప్పు డతివేగమునఁ గుప్పతెప్పలుగను
సిరుల నొడఁగూర్చి నన్న రక్షించుఁగాత !

End:

శ్లో. లాక్షాలక్ష్మలలాటపట్టమభితః కేయూరముద్రా గళే
వక్త్రే కజ్జలకాళిమా నయనయో స్తాంబూలరాగోధరః

దృష్ట్వా కోపవిధాయి మండనమిదం ప్రాతశ్చిరం ప్రేయసో
లీలాతామరసోదరే మృగదృశశ్శ్వాసాః సమాప్తిం గతాః.

సీ. వేవినప్పుడు వచ్చు విభుని ఫాలంబుపై
నంటులాక్షాచిహ్న మలుకఁ జూచి
వేవినప్పుడు వచ్చు విభునికంఠ బుపై
నంటు నంగదచిహ్న మలుకఁ జూచి
వేవినప్పుడువచ్చు విభునివక్త్రంబుపై
నంటుకజ్జల చిహ్న మలుకఁ జూచి
వేవినప్పుడువచ్చు విభునినేత్రములపై
నంటుపీటీచిహ్న మలుకఁ జూచి

గీ. కొంత చింతించి పెఱకాంతఁ గూడివచె
నంచుఁ బోడమికయూర్పు లీలాబ్జమందుఁ
బుచ్చి చెలి నిద్ర లేదు గాఁబోలుఁ బవ్వ
ళించు మని విభునకు నల్వరించెఁ బాన్పు.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁతతప్పులు గలవు. స్థూలదృష్టినిగొన్ని దిద్దఁబడినవి. గంథపాతములు లేవు.

అమరుకవిచే సంస్కృతభాషలో రచియింపఁబడిన శృంగారరసాత్మకమగు పద్యశతకమున కిది తెలిఁగింపు. రచించిన దెవరో యిందుఁ దెలియవచ్చుట లేదు. నెం 107 రున వర్ణింపఁబడిన రచనము వేఱు, ఇది వేఱు.

(b) కలగూరగంప.

KALAGŪRAGAMPA.

Foll. 35a—51b

This is a gleaned collection of stanzas from various sources describing the valour of many kings of ancient times and also of some of recent times.

Beginning:

సీ. గుత్తిదుర్గాసక్తిఁగూడినమన్నీలఁ
బోఁ(?) కార్చె నేరాజు భంగపఱిచె
నరసి పోవఁగఁ గొల్ల లాడించె నేరాజు
పటుశక్తి నుదయాద్రిపట్టణంబు
సాధించె నేరాజు చలపట్టిభుజబలో
ద్వృత్తిలఁ బోరిమామిళ్లపురము
కామలాపురభయంకరవప్ర మేరాజు
విక్రమక్రమరూఢి నాక్రమించె

గీ. నతఁడు తగుబద్దెవోల్ పట్టణాభిధాన
మాతృనామైకలక్ష్మమాంబాతటాక
వేంకటేశప్రతిష్ఠాదివివిధసుకృత
శాలి తిరువేంగళక్ష్మాపాలమౌళి.

End:

సీ. పోలయవేమన్న పాలుపారఁబండ్రెంటఁ
బ్రజ్ఞఁ జేసెను బ్రజాపాలనంబు.

* * * *

గీ. సప్తసంతానములు చేసి జగతియిందు
మించి రారెడ్లు గహరాజు మేడ గట్టి
ఎలమి సబ్బంగి నాతేఁడు లేలినారు.

వ్రాఁత తప్పులుకుప్పలు. మాతృకలో మెండుకొన్న గ్రంథపాతములిదును జేరినవి.

ఈకట్టగూరగంపలో (1) మట్లవంశ్యులమీఁది పద్యములు, (2) ఆర్వురు చక్రవర్తులమీఁదపద్యములు, (3) షోడశమహారాజులమీఁదిపద్యములు (భారతమండలివి), (4) ఖడ్గతిక్కనమీఁదిపద్యములు, (5) నెల్లూరునుగూర్చిపద్యములు, (6) రెడ్లపాలనమునుగూర్చిపద్యము, కలవు.

R No. 118.

Paper. 8¾ × 5⅝ inches Foll. 111 Lines, 8 in a page Telugu. Good.

Transcribed from a MS. of B. Satyanārayana of Vizianagaram in 1911-12.

వాస్తుసారసంగ్రహలక్షణము.

VĀSTUSĀRASAṄGRAHALAKSANAMU

This treatise on architecture treats of the construction of houses and other domestic buildings, and of the determination of auspicious times for beginning their construction. By Gaṇapayāmātya, son of Vengalāmātya and Mallamāmba of Vāsisthagōtra and Āśvalāyanasūtra

Complete.

Beginning:

గీ. . . . . . .

వాస్తుశాస్త్రంబు మది నెంచి వారఁ గాంచి
మహిని జెలి వొందు గణపయామాత్యకవిని.

ఉ. వారిజసంభవప్రముఖవాస్తువిధిజ్ఞుల శాస్త్రసారముల్
గూరిచి లక్షణంబు సమకూర్పఁగ నెంతటివాఁడ నైన నా
నేరిచినట్టు లోకరక్కృతి నిర్మితిచేసెద నందు నేరుపుల్
నేరములుం గ్రహించి కరుణింపఁదగుఁ గవులార మ్రొక్కెదన్.

క. వాస్తుగతుల్ బహువిధములు
విస్తార మొనర్చ గ్రంథవిస్తార మగున్
ప్రస్తుతముకొలఁది నీగృహ
వాస్తువు మాత్రం బొనర్తు వసధం దెలియన్

* * * *

క. ఖరకరకిరణస్ఫురదురు
సురుచిరచేలునకుఁ జేరుసోమలనగర

స్థిరనిత్యోత్సవపూజా
గరుపరచేలునకు మదనగోపాలునకుఁ.

వ. సమర్పణంబుగా నాయొనర్పం బూనిన వాస్తుసారసంగ్ర
హలక్షణంబునందు గృహారంభమాససంక్రాంతి పక్షతిథివారనక్షత్ర
యోగకరణగ్రహచారలగ్నశుభాశుభంబులును . . . .

అష్టవాటంబులరూపనిర్ణయంబును, కూపఖనననిరూపణంబును
గృహాంగణవృక్షనియమంబును గ్రమంబున వివరించెద—

End:

మా. విమలచరితవ్యాద్యా వేదవేదాంతవేద్యా
సమధికగుణగణ్యా సర్వదేవాగ్రగణ్యా
అమరవినుతిపాత్రా యంబుదశ్యామగాత్రా
ప్రమథితశిశుపాలా రాజగోపాలబాలా!

క. మిచరణార్పితమతిప్ర
జ్ఞాచతురిమ వాస్తుసారసంగ్రహ మెలమి
న్నే(?)చేసినాఁడ నిద్ధర
నాచంద్రార్కముగ నిల్పుమయ్య ముకుందా!

Colophon:

ఇది శ్రీమన్మదనగోపాలస్వామికృపాకటాక్షవీక్షణప్రసాది .
. . . . . కలగణితగణితప్రశస్తవిస్తారశాస్త్రంబు రాశిప్ర
మథనమందరాచలాయమాన మేధావైశద్యానవద్యహృద్యచరిత్రమ
హాశ్వలాయనసూత్ర వాసిష్ఠసగోత్ర పేరుసోమల యా
మాత్యపౌత్ర వెంగళామాత్యమల్లమాంబాసగర్భ . . .
ముక్తాఫలవిరాజమాన సుధీజనవిధేయ గణపయనామధేయ ప్రణీతం
బైన వాస్తుసారసంగ్రహలక్షణం బన్నది సర్వంబు నేకాశ్వాసము
సంపూర్ణము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తప్పులు మెండు. గ్రంథపాతములు లేవు.

వాస్తుసారసంగ్రహలక్షణ మను పేరుగల యీవాస్తుశాస్త్రగ్రంథము గణపయామాత్యకవిచే రచియింపఁబడినది. ఈతఁడు వాసిష్ఠగోత్రుఁడు. ఆశ్వలాయనసూత్రుఁడు. వేంగళామాత్యమల్లమాంబలకుఁ బుత్త్రుఁడు. ఈగ్రంథమున, గృహాదినిర్మాణరీతులును, తదారంభశుభాశుభకాలనిర్ణయాదికమును వివరింపఁబడినవి.

R. No 119.

Paper. 11 × 8¾ inches Foll 28 Lines. 18 in a page Telugu. Good.

Restored from a MS of the Library in 1911-12.

(*a*) ఐరావతచరిత్రము.

AIRĀVATACARITRAMU.

Foll. 1*a*—16*b*

This is a Prabandha describing how Arjuna enabled Kunti to perform the Airāvatavrata by bringing actually the Airāvata elephant itself from the Indralōka for being worshipped in place of its image as is usually the case. This MS. contains neither an introduction nor a colophon indicating its authorship, etc. Although the story is connected with some of the chief characters of the Mahābhārata, it is not found either in the Sanskrit or in the Telugu Mahābhārata But there seems to be a work of this name dealing with the same story in Kanarese.

Complete

Beginning:

వ. అనఘవరేణ్య! నాఁడు చెవు లారఁగఁ గౌరవపాండవేయవ
ర్తనములు సర్వముఁ బ్రకటితంబుగ నీకృప వింటి శైశవం

బునను ధనంజయుండు సురపుంగవుదంతి ధరిత్రికిం బలం
బునఁ గొనివచ్చి కుంతివ్రతముం దగఁ జేసినభంగిఁ జెప్పవే!

వ. అని యడిగిన జనమేజయునకు వైశంపాయనుం డిట్లనియె:—

క. విను జనమేజయ ఘనుఁ డ
ర్జునుఁడు మహాద్భుతముగాఁగ సురకరి నిలకుం
దనభుజశక్తిని గొనివ
చ్చినతెఱఁ గంతయును దెలియఁ జెప్పెద నీకున్.

End:

సీ. విశ్వవిశ్వంభరాశాశ్వతోన్నతనుత
పాలనాంచితధనుఃపాణిచేత
ప్రణుతభూవరశిరోమణిగణస్ఫురతర (దురు?)
పృథులశాశ్వతపాదపీఠిచేత
సురుచిరమృదువాక్యసురకామినీమనో
మోదితస్పృహదివ్యమూర్తిచేత
చక్రవాళవిశాలశైలోన్నతస్థల
కేళివిహారసత్కీర్తిచేత

గీ. క్రీడిచేత గగనకీలితదివ్యాస్త్ర
విరచితసో (?) పానవేదిచేత
నిఖిలలోకమునకు నేత్రసుపర్వమై
యెంతయును జెలంగెఁ గుంతినోము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తప్పులు మెండు. స్థూలదృష్టిని గొన్ని దిద్దఁబడినవి.

ఐరావతచరిత్ర మను నీగ్రంథ మెవ్వరిచే రచింపఁబడెనో తెలియదు. ఇందలి కథాంశము మహాభారతమునకు సంబంధించియున్నది; కాని యట్టు మహాభారతమున నున్నట్టు కన్పట్టదు. ఈ గ్రంథము, కృత్యవతరణికయు గ్రంథాంతపద్యగద్యాదికమును లేకయేదోయొకగ్రంథమున నేకదేశ మయియుండినట్టు కన్పట్టుచున్నది.

కవిత్రయపుటాంధ్రమహాభారతప్రతులందుఁ జూపట్టదు. కవిత్రయప్రయోగములకు విరుద్ధములగుప్రయోగములు గూడ నిందుఁ జెక్కుగన్పట్టకుండుటచేఁ దత్కృత మనరాదు. కర్ణాటభాషలోఁ గూడ నిది పద్యకావ్యముగా రచియింపఁబడినది. సంస్కృతమునఁ గానరాదు.

ఇందలికథకు సంగ్రహ మిది:—

కౌరవపాండవులు ద్రోణాచార్యునొద్ద విద్యాభ్యాసముసేయుచుండుకాలమున, వేదవ్యాసునిచే నిబోధితయై గాంధారి యైరావతవ్రత మాచరించెను. ఐరావతము ను బ్రత్యక్షముగాఁ గొనివచ్చుట దుష్కరముగాన, మన్నునఁ దత్ప్రతికృతి కల్పించి నోము నోమెను. నాఁడు, గాంధారి యైశ్వర్యప్రమత్తయై కుంతీదేవిని జులుకనచేసి పిలువ దయ్యె. కుంతి యందులకు సంతాపపడి యర్జునున కెఱిఁగింప నాతఁడు బాణములతో స్వర్గమునుండి భూమికి సోపానములు గట్టి దేవేంద్రునియొద్దనుండి ప్రత్యక్షముగా నైరావతమును దెప్పించి మహావైభవముతోఁ గనదల్లిచేఁగూడ నానోము నోమించెను.

(b) సుందరీమణిశతకము.

SUNDARĪMANIŚATAKAMU

Foll. 17*a*—27*b*

A centum of erotic stanzas expressing the emotions of a lover separated from his beloved The author of the work is not known. The stanzas are written in Campakōtpalamalikā, metrical combination, and each of them ends with the refrain Sundarīmanī.

Incomplete; contains stanzas 1—88.

Beginning:

ఉ. శ్రీ లలరంగఁ జంద్రకళ చెల్వున లేనునునవ్వు వెన్నెలల్
గీలుకొనంగ నంగజశిలీముఖరీతిఁ జెలంగుచున్న నీ
లీల గనుంగొనంగ నవలీల నఖండసమస్తభూతలం
బేలినకన్న సౌఖ్యమని యెంచెఁ జుమీ మది సుందరీమణీ!

* * * *

చ. సరసములాడు నేర్పు కనుసైగలుసేసెడు నేర్పు, నామనం
బెఱిఁగెడు నేర్పు, నెమ్మది నొకించుక కోపముసేయు నేర్పు క్ర
మ్మఱ మురిపంబుతోడఁ బతిమాలెడు నేర్పు, మనోజకేళిలోఁ
గరఁగెడు నేర్పు, నీకె తగు గాదె తలంపఁగ సుందరీమణీ!

End:

ఉ. తే వదనస్య చంద్రరుచిధిక్కరణప్రతిభాస్తు తే దృశో
ర్భావభవోత్పలాంబురుహబాణకదంబజయో స్తు సంతతం
తే వచనస్య కోకిలతతిప్రవరాయసక్ళ (?) ద్విధోస్తు టం
చే వినుతింతు నీకు శుభ మీఱఁగ దేవుని సుందరీమణీ!

(వి-వి.)—

అసమగ్రము. ౮౮ పద్యములు గలవు. వ్రాఁత తప్పులు లేవు. గ్రంథపాతములు లేవు.

"సుందరీమణీ" యను మకుటముతో ముఱియు చంపకోత్పలమాలికావృత్తములుగల యీరసోత్తరశృంగారశతక మెవ్వరిచే రచియింపఁబడెనో తెలియదు. ఈశతక మెల్ల విప్రలంభశృంగారపుఁగూర్పునఁజోరపంచాశత్తు మొదలగు గ్రంథములను మీఱియున్నది.

R. No 120.

Paper. 11 × 8¾ inches Foll. 29. Lines, 18 in a page. Telugu Good.

Restored from a MS. of the Library in 1911-12

శృంగారసీసపద్యశతకము.

ŚṚṄGĀRASĪSAPADYAŚATAKAMU

This is a centum of erotic stanzas, in the Sīsa metre, in most of which the Gīti is omitted. From the Gīti given inthe first stanza it is surmised that a poet of the time of Cikadēva of Mysore composed this work based on the love incidents of Kṛsṇa and Rādhā. The work is divided into various sections like Vēśyāvidhamu, Svastrīvidhamu,etc.

Breaks off in the 107th stanza.

Beginning :

సీ. వింతగాఁ బొడగన్న వెలఁదిని నవలీల
సాధించు దేవవేశ్యాభుజంగ
ముందటఁ బొడకట్టు మొ(?)గనాగి నైనను
దొరకించుకొనునట్టి దుండగీఁడ
తిరునాళ్ల కనివచ్చు పరుపంపు వెలఁదులఁ
దిరిగిపోనీయని ధీరవిటుఁడ
వేటకుఁబోవుచో ? ? నెవ్వతెఁ గన్న
ననుపులఁ దేలించు నటనకాఁడ

గీ. నీదు శృంగారనటనల నేర్పువగల
శతక మొకఁటి వినిపింతుఁ జక్రహస్త
భక్తసుగసాల! చిక దేవ . . . . . ||౧||

సీ. వాలుఁజూపులఁ జేర వలచునైచును గాని
తనివితీఱక చూచుతగులు గలదె
చెలిఁపులకుఁ జెట్ట(?) తేక నవ్వును గాని
ననుపుసిగ్గుల చిన్నినవ్వు గలదె
వంచనార్థమె తాను వలచితి ననుఁగాని
నిమిషంబు పాయని నెనరు గలదె
మెఱమెచ్చులకు మే(?)ర్చునుగాని
. , . దీర్ఘాక్రరుము గలదె.

End :

సీ. మన్ననయొకకంట మక్కువ యొకకంట
సంతసం బొకకంట సందడింప
లాలనం బొకకంటఁ బాలనం బొకకంట
మార్దవం బొకకంట మస్తుమీఱ

కారుణ్య మొకకంటఁ గంద. యొకకంట
సౌహార్ద్ర మొకకంట సరస మెసఁగ
ఆరజం బొకకంట నాస్త్రంబు లొకకంట
దాక్షిణ్య మొకకంటఁ దగులువాఁడు

* * * *

(వి.వి.)—

అసమగ్రము.(?) ౧౦౭ పద్యములు గలవు ; కాని యేపద్యము నకును, ఎత్తుగీతి వ్రాయ బడియుండలేదు. వ్రాఁత తప్పులు తక్కువ. గ్రంథపాతములు పెక్కుకలవు.

ఈ శృంగారసీసపద్యశతక మెవ్వరిచే రచియింపఁబడెనో పే రేమో తెలిసినది కాదు. తొలిపద్యమున "చక్రహస్త! భక్తసుర పాల! చికదేవ. . . . అనియుండుటచే, మైసూరు ప్రభువగు చిక్కదేవరాయలకాలమున నేకవియో కృష్ణునిపేర రచియించి యుండునని యూహాపొడముచున్నది. ఇందు వేశ్యావిధము, స్వస్త్రీవిధము పరస్త్రీవిధము, మొదలగు విషయములతోఁ బద్యములు విభాగింపఁబడినవి.

R. No **121.**

Paper. 11×8¾ inches. Foll 111 Lines, 18 in a page Telugu. Good

Restored from a MS. of the Library in 1911–12.

శృంగారరాఘవము.

ŚRṄGĀRARĀGHAVAMU

This is a Prabandha describing the story of Rāma. By Cerukumūḍi Kṛṣṇakavi, the daughter's son of the well-known Telugu poet Dhūrjaṭi and son of Vēdayārya, a Pākanāḍi Niyōgi Brāhmin of Āpastambasūtra and Śrīvatsagōtra The author's foster-father was Vēṅkaṭādri The work is dedicated to Kāṭēpalli Nārāyaṇārya, a Nandavara Brahmin A description of his family is not given here, but is found separately mentioned in a palm-leaf MS. in the Library. The author is said to have composed also Vāmadēva-caritra,

Incomplete; contains Āśvāsas 1 to 3 only.

Beginning:

శా. శ్రీదక్షప్రభవాబ్ధివాహనగున లక్ష్మీనాథవాజ్మ్నాథచం
ద్రాదిత్యప్రముఖామరుల్ గొలువ మోహాసక్తిఁ గ్రీఁగంట నెం
తేఁ జెలిం గని వేడుకొందు శివు డర్థిప్రాతసంస్తుత్యు నా
నాదానోజ్జ్వలుఁ గాకెపల్లికులజున్ నారాయణుం బ్రోవు
[తన్.

ఉ. నాగనుశాసనున్ సుకవినాగనుశాసనుఁ గుండలీంద్రు వి
ద్యాగురుకుండలీంద్రు విదితవ్యుత్పత్తిసోముని సోమునిన్ రుచిన్
బాగగు భాస్కరున్ విబుధభాస్కరు ధూర్జటిధూర్జటిన్ మహా
భాగుల వీరి నెంతు సురవర్యశుభాహ్వయసత్కవీంద్రులన్.

కీర్తిమాంబాగర్భపయఃపారావారరాకాసుధాకరుండును, సుధాకరస్తవరచనామోదితసోమనాథాత్మసమ్మోదకుండును, నందవరకులకమలాకరప్రభాకరుండును కాకెపల్లాహ్వయసమంచితాన్వయసముదయుండును, ప్రధానవర్యాయ్యనార్యోత్తమపుత్రుండును, వసిష్ఠగోత్రపవిత్రుండును, సాత్త్వికగుణప్రత్యక్షనారాయణుండగు నారాయణకవిపుంగవుండు . . . . పేరోలగంబున నుండి,

సీ. గురుతరశ్రీవత్సగోత్రు నాపస్తంబ
సూత్రు నిత్యార్చితసోమగాత్రుఁ
బ్రాకనాబార్యేలవారలలో మేటి
ధూర్జటిదౌహిత్రు దురితదూరు
నెఱుఁగు వేదామాత్యువలన సుసాధ్వియౌ
నకలమాంబాగర్భమందు జనితుఁ

డగువాని నలవేంకటాద్రికి (దత్తునిఁ?)
చెరుకుమూడికులేంద్రు వరకవీంద్రు

గీ. దక్షిణామూర్తికరుణాకటాక్షలబ్ధ
చారుసామర్థ్యనిర్మితభూరికావ్య
నందితానేకబుధకోటి నన్ను వేడ్క
దనరఁ బిలిపించి పలికె (మోదమునఁ?) దలిర్ప.

ఉ. అనువుగ వామదేవచరితాదినుతోత్తమపద్యకావ్యముల్
మునుకొని యెన్నియైనను బ్రమోదముతో రచియించినావుగా
ఘనుడవు నీవు నన్నిక... ...న్నుతకీర్తనసేయఁగాఁ దలం
చిన నొకభవ్యనవ్యకృతి చేసి యొసంగుము కృష్ణసత్కవీ!

* * * *

End:

స్ర. శ్రీరాజత్కీర్తిభామాజితసురవిచధిస్యసేవాలజాల!
క్షీరాంభోరాశివస్యాంచితమహిశిఖరిత్ర్యేశకంశేశ్వరాం (..
........) బింబలక్ష్మీభవనవదశిరఃపుణ్యధీశాధరిత్రీ
ధారాధారాంసకాటేపలికులజలజబ్రధ్ననారాయణార్యా.

Colophon:

ఇది శ్రీదక్షిణామూర్తికటాక్షవీక్షణానిర్మితప్రబంధగ్రథిత శృం
గారజ్ఞానవైరాగ్యరచనాతోషితసకలసుకవికోటిదూర్జటి దౌహిత్ర
వేదయార్యప్రదత్త వేంకటాద్రిసుపుత్రి చెరుకుమూడికులపవిత్ర
సరసపాండిత్య కృష్ణయామాత్యప్రణీతంబైన శృంగారరాఘవం
బను మహాప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

(బి-బి.)—

అసమగ్రము. మూఁడాశ్వాసములే కలవు. వ్రాఁత తప్పులు
మెండు. మాతృకలోని గ్రంథపాతము లిందును జేరినవి.

శృంగారరాఘవ మను పేరుగల యీ గ్రంథమున రామకథ వర్ణింపఁబడినది. ఈ గ్రంథ మెన్నియాశ్వాసములుగా రచియింపఁబడెనో తెలియదు. గ్రంథకర్త చెఱుకుమూడి కృష్ణకవి. శ్రీవత్సగోత్రుఁడు. ఆపస్తంబసూత్రుఁడు పాకనాటినియోగి బ్రాహ్మణుఁడు. ప్రఖ్యాతాంధ్రకవీశ్వరుఁడగు ధూర్జటికవికి దౌహిత్రుఁడు. ఈతనికన్నతండ్రి వేదయార్యుఁడు, పెంపుడుతండ్రి వేంకటాద్రి.

ఈ గ్రంథకర్త యింతకుముందు వామదేవచరితాదిప్రబంధములను రచియించినట్లందుఁ దెలుపఁబడినది. ఈ గ్రంథము కాటేపల్లి నారాయణార్యుఁడను నందవరపు బ్రాహ్మణున కంకితము సేయఁబడెను. తద్వంశవర్ణనభాగ మీ ప్రతియందు విడనాడఁబడినది కాన వివరింపఁ గుదురదయ్యె ఆ భాగముమాత్ర మీ పుస్తకశాలలోనే వేఱొకఁటఁ గలదు. దానిపై యడి చూచునది.

R. No. 122.

Paper 11 × 8¾ inches Foll. 192. Lines, 18 in a page. Telugu Good.

Restored from a palm-leaf MS. of the Library in 1911-12.

ఉత్తరహరివంశము.

UTTARAHARIVAMŚAMU

This is a Prabandha rendering into Telugu the latter part of the Sanskrit Harivaṁśa The author is Nācana Sōmanātha, who states that he composed this work after Tikkanasōmayāji composed his Bhārata.

Breaks off in the sixth Āśvāsa and wants the introductory portion.

Beginning:

క. శ్రీ సర్వమంగళాకుచ
వాసంతీవకుళగంధవద్వనమాలా
వాసకవిలాసవేద
వ్యాసమునిమనోనివాస! హరిహరనాథా!

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె.

Colophon :

ఇది శ్రీమదుభయకవిమిత్రకృష్ణనామాత్యపుత్త్ర బుధారాధన విరాజి తిక్కనసోమయాజి ప్రణీతంబైన శ్రీమహాభారతకథానంతరంబున శ్రీమత్సకలభాషాభూషణ సాహిత్యరసపోషణ సంవిధాన చక్రవర్తి సంపూర్ణకీర్తి నవీనగుణసనాథ నాచనసోమనాథ ప్రణీతంబైన యుత్తరహరివంశంబునందుఁ బంచమాశ్వాసము.

End :

క. . . . .

విడువిడు మనిశూరగణము వేగురపడఁగా
గొడుగులు గగనముఁ గప్పఁగ
జడనిధి పతి వచ్చి నిలిచె సన్నిధ . . .

(వి-వి.)—

అసమగ్రము. ఆఱవయాశ్వాసము తుదముట్టలేదు. వ్రాఁత తప్పులు సవరింపఁబడినవి. గ్రంథపాతము లెక్కడనే నొకటి రెండు గలవు.

ఇది నాచనసోమనాథకవీశ్వరునిచే రచియింపఁబడినది. ఈ ప్రతియందుఁ గృత్యవతరణము లేదు. గ్రంథకర్తనుగూర్చి యింతే మియు విశేషము తెలియరావు.

R No. 123.

Paper. 11 × 8¾ inches Foll. 72 Lines, 8 in a page. Telugu Good.

Restored from a MS of the Library in 1911-12.

(a) శివభక్తిదీపిక.

ŚIVABHAKTIDĪPIKA.

Foll. 1a—10a.

This is a devotional poem in praise of Śiva by Ranganamantri. It is written in a metre called Nayanaragaḍa.

Complete.

Beginning:

క. శ్రీపార్వతీశుఁ జూడక
పాపాత్ముఁడ నగుచుఁ బోవఁ బథమునఁ జక్రుల్
దీపించు సృష్టి తొలఁగిన
శ్రీపతి నడుగంగఁ జెప్పె శివుఁడే కీర్తిగా.

రగడ.

శ్రీశైలవల్లభుని శిఖరంబుఁ బొడగంటిఁ
గాశీపురాధీశుఁ గౌరీశుఁ బొడగంటిఁ
సర్వలోకేశ్వరుఁ సర్వేశుఁ బొడగంటి
సర్వసంరక్షకుని సర్వంబు పొడగంటి
పరమాత్ము నీశానుఁ బరమేశుఁ బొడగంటి

End:

కడఁగి సంసారంబు కడగంటి నని కంటి
కడఁగి శ్రీగిరిచెన్ను కారుణ్య మని కంటి
ఘనుఁడు రంగన దూమకరగండఁ డనికంటి
జనకల్పతరులలో జయశాలి యని కంటి
తవిలి రంగనమంత్రి ధన్యకృతి యని కంటి
భువిలోనఁ బ్రోలాంబ పుణ్యవతి యని కంటి
ఇంక శ్రీగిరి చేర నేఁగందు నని కంటి
శంకరునికృపవడయ సమయ మిది యనికంటి
ఇంక నాయొత్తుకృతు లిత్తు నని పొడగంటి

మృదుఁడికి నాకృతుల్ మెచ్చునని పొడగంటి
తనర శ్రీరంగకవి దాతయని పొడగంటి
భువిలోపలఁ బ్రసిద్ధపుణ్యుఁ డనఁగాఁ గంటి
శివభక్తిదీపి కాచంద్రార్క మని కంటి
శ్రీగిరీశునకు నర్పింతునని పొడగంటి
శ్రీగిరీశ్వరునికృప చెన్నలరునని కంటి

(బి-బి.)—

సమగ్రము. వ్రాఁతతప్పులు స్థూలదృష్టిని దిద్దఁబడినవి. ఇది యీపుస్తకశాలలోనిదే యగు శిథిలతాళపత్రప్రతినిబట్టి వ్రాయఁబడినది. గ్రంథపాతములు లేవు.

ఇది 'శివభక్తిదీపిక' యను పేర, రంగనమంత్రిచే శివభక్తిప్రతిపాదకముగా రచియింపఁబడిన రగడ - దీనికి 'నయనరగడ' యనియుఁ బేరుగలదు. గ్రంథకర్తను గూర్చి విశేషము లుదాహృతములగు గ్రంథభాగములను బట్టి గుర్తించునది.

(*b*) సాంబవిలాసము.

SĀMBAVILĀSAMU

Foll 11*a*—71*b*.

This is a Prabandha in two Āśvāsas describing the story of the marriage of Sāmba, son of Śrī-Krsna, with Laksanā, the daughter of Duryōdhana. The author of the work is Vēnkataramana, son of Anantakavi and grandson of Peddana of Kātyāyanasūtra and Bhāradvājagōtra, and a student of the White Yajurvēda The grandfather and the father were poets, and he himself was the author of many other works. Details regarding these are given in the colophon and in the Telugu remarks below

Complete.

Beginning :

ఉ. శ్రీకనకాంగివక్షమునఁ జేరిచి సౌఖ్యమునందు దేవున
ప్తోకదయాకటాక్షమునఁ జూచి నిజాశ్రితరాజికిఁ సిరుల్
జోక నొసంగు దానగుణశూరు నుమావిభునుత్యచర్య ద
ర్వీకరరాజగోత్రమున వేడుక నుండెడు స్వామిఁ గొల్చెదన్.

* * * *

సీ. సర్వలక్షణసార సంగ్రహంబొనరించి
తనరె మీతాత పెద్దకవీంద్రుఁ

డలహరిశ్చంద్ర నలాధీశ సత్కథా
శ్లేషసత్కృతికిఁ బ్రసిద్ధికాఁగఁ
గవిహితంబైన వ్యాఖ్యానంబు నొనరించి,
మఱియు . . తినల (?) పరిణయంబు
మొదలైన సత్కావ్యములు చేసి రహిఁగాంచె
నచల మీతండ్రి యనంతసుకవి .

౧. చిత్రకవి మంజులాన్వయక్షీరవార్ధి
చంద్రమూర్తివి సద్బుద్ధిశాలి . .
నతి ర్పంగఁ బూను
కృతిగతంనంబు (?) నతనికి కంకితమొనర్తు.

End :

తోటకము. శరణాగతసజ్జనసంభరణా
శరజాతివినీలలసత్కరణా
స్థిరతామర సవ్రజచ్ఛరణా
యురురాక్షసబాహు బలోద్ధరణా !

Colophon :

ఇది శ్రీహనూమదీశ్వరప్రసాదలబ్ధసారసారస్వతపాత్ర భారద్వాజ గోత్రపవిత్ర ప్రథమశాఖావంశసంభవసముజ్జ్వలకాత్యాయనసూత్రలక్షణసారసంగ్రహరచనావిశారదచిత్రకవిపెద్దనార్యపౌత్ర హరిశ్చంద్రనలోపాఖ్యానవ్యాఖ్యాన హరిహరశ్లేషోదాహరణ సకలజీవసంజీవనప్రబంధబంధురవంశావళీసృజనాధురంధరానంతసత్కవీంద్రపుత్త్రదయాదాక్షిణ్యాదికసమస్తసద్గుణకదంబాంబాసమానౌబళాంబికాగర్భక్షీరవారాశికుముదబాంధవచరిత్ర శ్రీసుబ్రహ్మణ్యేశ్వరాజనేయాంకనమంజుల త్రిలోకసంజీవన్యభిమన్యువిలాససకలవర్ణనాపూర్ణరామాయణ కుమారగురువిలాసాదికదివ్యకావ్యకరణాతిధురీణ శేముషీవిశేషపారీణ రాఘవపాండవీయ విష్ణుచిత్తీయవసుచరిత్రప్రముఖ దివ్యకావ్యార్థబోధనసమర్థమహ్యాదయకమలసకలవిద్వత్కవీం

ద్ర విధేయ వేంకటరమణనామధేయ కవీశ్వర విరచితంబైన సాంబవిలాసంబను మహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము

(వి-వి.)—

సమగ్రమము. వ్రాత తప్పులు మెండు. కొన్ని స్థూలదృష్టిని దిద్దఁబడినవి. గ్రంథపాతములు తొల్త గలవు.

సాంబవిలాస మను పేరుగల యీ గ్రంథమున శ్రీకృష్ణదేవుని కుమారుఁడగు సాంబుఁడు దుర్యోధనకుమార్తె యగు లక్షణను పెండ్లియాడు కథ వర్ణింపఁబడినది. ఈ కృతి వేంకటేశ్వరస్వామి కర్పింపఁబడెను. గ్రంథకర్త చిత్రకవి వేంకటరమణకవి. భారద్వాజగోత్రుఁడు ప్రథమశాఖద్విజుఁడు. ఈతని తాతతండ్రులును ప్రఖ్యాతకవీశ్వరులు. తాత, చిత్రకవి పెదన—సర్వలక్షణసారసంగ్రహకర్త. తండ్రి అనంతకవి—హరిశ్చంద్ర నలోపాఖ్యానవ్యాఖ్యానము, హరిహరశ్లేషోదాహరణము, సకలజీవ సంజీవన ప్రబంధము, వంశావళి, యను కృతులు రచియించినవాఁడు. తాను— సుబ్రహ్మణ్యేశ్వరాంజనేయాంకసమంజులత్రిలోకసంజీవన్య భిమన్యువిలాస సకలవర్ణనాపూర్ణరామాయణ, కుమారగురువిలా, సాదికావ్య కర్త. మఱియు, రాఘవపాండవీయ విష్ణుచిత్తీయ, వసుచరిత్రప్రముఖ కావ్యార్థబోధనదక్షుఁడు.

R. No. **124**.

Paper. 11 × 8¼ inches Foll. 88 Lines, 17 in a page. Telugu Good.

Transcribed from a MS. of K. R. V. Kṛṣna Rao Bahadur of Cocanada in 1911-12.

(*a*) హరికారికావళిః (సవృత్తిః).

HARIKĀRIKĀVALIḤ WITH EXPLANATIONS.

Foll. 1*a*—44*b*.

This is a Sanskrit metrical treatise dealing with Telugu grammar. Explanations and illustrations are said to have been

added by Śiṣṭu Kṛṣṇamūrti Śāstri. The Sanskrit text and the printed Telugu grammar of Cinnayasūri of Madras closely follow each other, so much so that either of them may be a rendering of the other. As the authors were contemporaries, it cannot be determined who was the borrower. Some are of opinion that Kṛṣṇamūrti Śāstri himself is the author of the Harikārikāvali also.

Complete.

Beginning:

శ్లో. శ్రియా హనూమతా సౌమిత్రి
శత్రుఘ్న భరతాంగదైః ।
విభీషణాంగద శ్రేష్ఠై
స్సేవితం రామ మాశ్రయే.

శ్లో. శివకులకలశజలనిధి
శీతకరః కృష్ణమూర్తిసంఖ్యావాన్ ।
షడ్భాషీస్వతంత్ర
స్తనోతి హరికారికావళీవృత్తిమ్.

సంజ్ఞాపరిచ్ఛేదము.

శ్లో. తాలవ్యదంత్యభేదేన చ జౌ తు వికృతౌ ద్విధా ।
ఇదీ దెదే ద్వయయుతౌ తాలవ్యౌ తౌ న చాన్యతః ॥

ఉ. చిలుము, చీటు, చెలి, చేట, జిల, జీను, జెట్టి, జేగురు.

End:

శ్లో. యవలా లఘవోఽలఘవ
స్స్యుర్వ్యాంతి నరౌ తథా లరౌ రేఫః ।
అన్యే విశేషవిషయా
శ్చార్యవ్యవహారసరణితో జ్ఞేయాః ॥

ఇతి ప్రకీర్ణకపరిచ్ఛేదః.

శ్లో. శ్రీకృష్ణమూర్తిరచితా
వృత్తిర్హరికారికావళేశ్శేషా ।

నికటే నివస త్త్వవనా
వాచం వ్యాకరణం కవీంద్రచింతామణేః ॥

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతతప్పులు లేకపోలేదు. గ్రంథపాతములు లేవు.

ఇది సంస్కృతశ్లోకరూపమున నున్న యాంధ్రవ్యాకరణము చిన్నయ్యసూరిగారిచే రచియింపఁబడిన బాలవ్యాకరణమును నియ్య దియును ప్రాయికముగా సమానవిషయములై కన్పట్టుచున్నవి. ఒకదానిని బట్టి మఱియొకటి రచింపఁబడినట్లు తెలియఁదగును. ఏది ముందటిదో! ఈకారికలరచియించినవా రెవరో యందుఁ దెలుపఁబడి యుండలేదు. కాని, తెలుఁగున నున్న యీకారికలవృత్తిమాత్రము శిష్ట్లుకృష్ణమూర్తిశాస్త్రిగారిచే రచియింపఁబడినట్లు గ్రంథాద్యంతము లందలి శ్లోకములు తెలుపుచున్నవి. కారికలను గూడఁ గృష్ణమూర్తి శాస్త్రిగారే రచియించిరని వాడుక కలదు. ఎంత నిజమో!

(*b*) ఆంధ్రకౌముది.

ANDHRAKAUMUDI.

Foll. 45*a*—88*a*.

This is a treatise on Telugu grammar resembling the Sanskrit Siddhāntakaumudī of Bhaṭṭōjidīkṣita in plan and arrangement. The Sanskrit Sūtras are explained in Sanskrit and illustrated in Telugu. The author refers to Ātharvana, Kāṇva and Bārhaspatya as older Telugu grammars. He states that Puṣpadanta and Kaṇva were great expounders of Telugu grammar. He also quotes from many works unknown to previous authors. The name of the author is Lakṣmīnṛsiṃhakavi, and he was the son of Varadayajvan and Nāñcāramāmba. From the quotations contained in the work it may be inferred that he lived in recent times.

Incomplete; stops with the 52nd Sūtra in the Kriyāprakaraṇa.

Beginning:

శ్లో. వాచే భద్రం భవతు వినతానూనవేఽస్తు ప్రణామో
ధ్యాత్వా లక్ష్మీం నృహరి మధునా మానసే సోమచంద్రౌ।
కణ్వం సోమం భృగుముని మహం పుష్పదంతం కవీంద్రం
విష్ణుం చంద్రం సురమునిగురుం నాగరాజం నమామి॥

శ్లో. అథర్వణాని కాణ్వాని బార్హస్పత్యాని సంవిదన్ ।
కౌముదీ మాంధ్రశబ్దానాం సూత్రాణి చ కరోమ్యహమ్ ॥

శ్లో. నాంచారమాంబాతనయ స్సూనుర్వరదయజ్వనః ।
లక్ష్మీనృసింహసుకవీ రాజతే మండ? ధ్వవంశజః ॥

శ్లో. అష్టభాషాసు విరతో భాండీరప్రాకృతాదిషు ।
వాచా చాతుర్యవిజితత్రిదశాచార్యవాక్పతిః ॥

పూర్వమే వాంధ్రభాషోత్పత్తి ర్భగవతా వాల్మీకినాప్రోక్తాప్రాకృతాదిషు.

End:

౫౨ వర్ణలోపాగమాః పురుషార్థవచనేషు.

ప్రథమాదపురుషేషు షడ్ధర్మాద్యర్థేషు వచనేషు చ దేశ్యక్రియాణాం వర్ణలోపాగమాస్స్యుః వర్ణానాం లోపశ్చ ఆగమశ్చ వర్ణలోపాగమాశ్చ

ఉ. వచ్చును, వచ్చుచున్నాఁడు, రాఁగలఁడు, రప్పించెన్, రాఁడు, తినెను, తినుచున్నాఁడు, తినును, తినఁగలఁడు, ఇత్యాది.

(వి-వి.)—

అసమగ్రము. ఆదినుండి క్రియాప్రకరణమున నేఁబదిరెండవ సూత్రమువఱకుఁ గలదు. తప్పు లల్పము గ్రంథపాతములు లేవు.

సంస్కృతభాషకు సిద్ధాంతకౌముదియను పేర నున్నవ్యాకరణ గ్రంథమువలెఁ దెల్గునకును సంస్కృతభాషలోనే సూత్రరూపముగా వరదయజ్వకును నాంచారమాంబకును కుమారుఁడగు లక్ష్మీనృసింహ

కవిచే నాంధ్రకౌముదియను నీగ్రంథము రచియింపఁబడినది. అథర్వణ కాణ్వ బార్హస్పత్య సూత్రములఁ బరిశీలించి యీగ్రంథము రచియింపఁబడినట్లు గ్రంథకర్త చెప్పికొన్నాఁడు. పుష్పదంత కణ్వాదులు తొల్లి యాంధ్రభాషాలక్షణప్రవర్తకులయిన ట్లందుఁ జెప్పఁబడెను. సూత్రములకు సంస్కృతమునందే వృత్తియును దెల్పిన నుదాహరణములును జేర్పఁబడినవి. అసాధువులుగాఁ దలఁపఁబడుపదములు పెక్కు లీగ్రంథమున సాధువులుగా రూపనిష్పత్తి కల్పింపఁబడినది. ఈవ్యాకరణమున నుదాహరింపఁబడిన లక్ష్యములను బట్టి యిది కొలఁదికాలముక్రిందటి గ్రంథమే గాని ప్రాచీనమైనది గాదని గుర్తింపనగును. ఈ గ్రంథమును బఠించిన నిందు దసత్యకల్పనములు కొన్ని కావింప బడినట్లు స్పష్టపడును.

R. No. 125.

Paper. 11 × 8¼ inches. Foll 63. Lines, 18 in a page. Telugu. Good.

Restored from a palm-leaf MS. of the Library in 1911–12.

(*a*) చంద్రాభ్యుదయము.

CANDRĀBHYUDAYAMU

Foll 1*a*—31*b*

This Prabandha narrates the story of Suśīla and describes her chastity and faithfulness as a wife. The author of the work is Pōcana, son of Nrsiṁhasōmayāji; and it is dedicated to Cinnayāmātya, son of Ammanamantri and Sūrama.

Incomplete; contains to the end of the second Āśvāsa; the introduction is wanting

Beginning:

సీ. మందారమంజరీమధుకరాయితసౌధ
వలభివాసనశిలావలయు(యి?)తంబు
కల్పపాదపకోరకచ్ఛటాయితరాజ
మార్గతోరణలతానువర్తికాళి

సంతానశాఖాకినేఁయాయితత్స్థార
హర్మ్యరమ్యాబ్జరాగాంశులవారి
హరిచందనద్రుమనూనా వాయితగోత్రు
రాగ్రగోత్రైధికో గ్రపరిధ

గీ. పారిజాతపికవ్రాతపంచమాయి
తాక్షనవచంద్రశైలావిహారసౌర
యువతిగీతాద్భుతస్వాంతఃఖిధగగన
చరముసై యొప్పు ధరిం ప్రతిష్ఠానపురము.

End:

చా. ధరాధరానివార్యధైర్యధాముభీమధీ
ఘరాశు(?)గానుభావభావబంధుసింధువారిధీ
నరాంగరాహి(?)వాసనస్వకీర్తిచందనా

Colophon:

ఇది శ్రీధేనువాగీశ్వరప్రసాదలబ్ధకవితావైభవ నృసింహాసోమయాజితనూభవ బుధవిధేయ పోచననామధేయప్రణీతంబైన చంద్రాభ్యుదయంబునందు ద్వితీయాశ్వాసము.

(వి-వి.)—

అసమగ్రము. రెండాశ్వాసములుమాత్రమే కలవు. కృత్యవతరణము లేదు. వ్రాఁతతిన్ననిది. తప్పులు గలవు. గ్రంథపాతములు గలవు.

చంద్రాభ్యుదయమను పేరుగల యీ ప్రబంధము పోచనయను కవిచే రచియింపఁబడినది. ఈతని తండ్రిపేరు నృసింహాసోమయాజి. ఈకృతి యన్నమంత్రికిని నారమకును గుమారుఁడగు చిన్నయామాత్యున కంకితము సేయఁబడినది. సుశీలయనుపతివ్రతామణి చరిత్ర మిందు వర్ణింపఁబడెను. ఈ ప్రతియందు గ్రంథ మసమగ్రమై యుండుటచే, కూతకంటెఁ దెలుపఁదగిన విషయము కన్పట్టినది కాదు.

(*b*) సస్యానందము.

SASYĀNANDAMU.

Foll. 33*a*—60*b*.

This is a short treatise in verse on agriculture, dealing chiefly with the value of rain in the various seasons of the year and the character of the crops to be raised in various kinds of localities in relation to the seasonal rains By Addaṅki Liṅgakavi, son of Drōṇayāmātya

Complete

Beginning:

క. శ్రీనగమందిరు గౌరీ
మానసపంకరుహమత్తమధుపేంద్రుని ని
త్యానందమూర్తి శంకరు
నానతవాగీశు మల్లికార్జునుఁ గొలుతున్.

క. సదమలవాక్యస్ఫురణము
పదలాలిత్యంబు దాచి ప్రాజ్ఞులు మెచ్చన్
ముదమున సస్యానందము
వదలక రచియింతు విబుధవర్గం బలరన్.

End:

క. ఈసస్యానందమునకు
భాసురముగఁ గాలగతులు పరమార్థముగా
నీసరి నెందుఁగుం డని కృతి
వాసన నద్దంకి లింగవర్యుఁడు చెప్పెన్.

Colophon:

ఇది సకలజనస్తుత్య (ద్రోణయామాత్యపుత్ర) సజ్జనవిధేయ అద్దంకిలింగననామధేయ ప్రణీతంబైన సస్యానందము సమాప్తము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తప్పులుగలవు. గ్రంథపాతములును గలవు.

సస్యానందమను పేర నద్దంకి లింగకవిచే రచియింపఁబడిన యీ గ్రంథమున దేశ కాలాదిభేదములనుబట్టి కల్గు వృష్ట్యాదియోగములును, తత్తత్సస్యలాభాలాభములును దెలుపఁబడినవి.

(c) ప్రభవాదివత్సరఫలము.

PRABHAVÂDIVATSARAPHALAMU

Foll. 61*a*—62*b*.

A treatise predicting the rainfall and other allied meteorological conditions in each of the sixty cyclic years named Prabhava, Vibhava, etc.

Incomplete.

Beginning:

క. భూనాథుల కరిశయమగు
వానలుపాడకట్టుఁ గురియు వసుమతియందుఁ
ధేనువులు పిదుకు నధికము
శ్రీనిధి ప్రభవాబ్దమందు సింహాద్రివరా ।

End:

క. ధరమన్నథదుర్ముఖులును
నరయంగా మధ్యవృష్టి నారంభంబుల్
నెటి నల్పఫలితమందును
పరమభయము దక్షిణాదిపథముల నొందుఁ

(వి-పి.)—

అసమగ్రము. వ్రాఁత తప్పులుగలవు.

ప్రభవమొదలగు వత్సరములందు వర్షయోగము లెట్లుండునో యిందుఁ దెలుపఁబడినది. గ్రంథకర్తయెవరో తెలియదు.

R. No 126.

Paper. 11 × 8½ inches. Foll. 20. Lines, 18 in a page. Telugu. Good.

Restored from a palm-leaf MS. of the Library in 1911-12.

(*a*) పెడల్గరివిజయము.

PEDALGARIVIJAYAMU.

Foll. 1*a*—13*b*.

This narrates in stanzas in the Peddayutpalamālika metre the victory won on the four ramparts of the Tanjore fort by Pedalgari, a ruling chief of Tanjore, over the son of Sāhaji, who attacked it to regain it as one of his father's possessions.

Complete.

Beginning:

ఉ. పోటరి నంట తా సహాజిపుత్త్రుఁడొకానొకనాఁడు తూరుపుం
బేఁటకుఁ జేరి తంజపుటభేదనఁ గదలి విష్ణుచక్రపుం
గోటకు లగ్గ లెక్కుమదిఁ గోరి కరోరవజీరకోటికిన్
హాటకటంకముల్ బిరుదులైనసగాలు సరాలు మాడ లే
ర్పాటుగఁ గ్రీడెముల్ మెఱుఁగుఁబట్టెసముల్ దగళ్ళాల్ నెరాజి
[రాల్

End:

. . . . పెడ్గరితమా
పాలునితోడుతన్ దెలుపఁ బల్కుల వారికి వస్తువాహనాల్
చేలములున్ ధనంబులు విశేషమణుల్ దయచేసి కోపపా
పాలయులైన వారిసకలార్థములున్ సదనాది ఖాసదా
గీలకు వెచ్చపెట్టి విగిరించిన చిత్తముతోడ వేడుకల్
చాలుకొనన్ బసి డిమొగసాలఁ గిరీటపతుల్ నుతింపఁ బే
రోలగమై తదీయవిజయోచితవార్త నెఱంగ సంగతిన్
సా(?)లుమలోన జాగటలు చాటఁగఁ బంచి భజించి రాజగో
పాలునకున్ రథోత్సవము లిట్ల తిరునాళ్ల ఘటించి నిత్యల
క్ష్మీలనాబివారుఁ డయి చెన్నగహించుచు ముద్దుపిరభూ
పాలపెదల్గరిప్రభుఁ డపారశుభోన్నతి ధాత్రివర్ధిలున్.

(వి-వి)—

సమగ్రము. వ్రాఁతతప్పులు గలవు. మాత్రాకలోపయల్ప
పుగ్రంథపాతము లిందును జేసినవి.

పెదక్కరివిజయ మను పేరుగల యీ గ్రంథమునఁ బూర్వమాలిక, దక్షిణపుమాలిక, పడమటిమాలిక, ఉత్తరపుమాలిక యని నాల్గు పెద్దయుత్సాహమాలికలు గలవు. పెదక్కరి ప్రభుఁడు తంజావూరుపాలకుఁడై యుండు కాలమున, శాహాజీపుత్త్రుఁడు(?) తంజావూరుజయింపఁబోవు యుక్రిడికోట నలుప్రక్కలను బెదక్కరితోఁ బోరాడి యోడిపోయిన విధము నాలుగు మాలికలలోను వర్ణింపఁబడినది.

(*b*) వనవిహారవచనము (?)

VANAVIHĀRAVACANAMU

Foll. 13*b*—16*a*

This is a description of lovers' sports in a forest; and as the name of Rāghava occurs in it, it seems to be a portion of a work probably based on the story of Rāma. The portion contained in the MS. is grouped in nine sections each of which is characterised by particular syllables in alliteration.

Wants beginning and end.

Beginning:

ఇత్తైలంగున నత్తైఆవ లత్తలసి వత్తగిలని బిత్తగితనంబున నడలు హత్తిన బిత్తరపుఁ బుత్తడిపతిమలన నుత్తరిగలుమఱియ నెత్తరపుల పొలపు రిత్తగా రయూయత్తంబులగు తత్తద్గతుల నుత్తరంగితకుతుకంబు చిత్తంబున నత్తమిల్ల రుచిమత్తల్లికలు మత్తిల్లిన తత్తరంబున నెలదీఁగయలె నెత్తిన యలరుగొత్తుల సొబగు గుత్తగొనుచు.—

End:

చూపుఁ గోపు లుద్దీపనంబుగాఁ జూపుం గుసుమాపచయంబు సేయుచు, నయ్యుఁడజయానను దండ(?)గతులఁ జెలంగ నారాఘవుఁడుం దుపవనంబుద డకుఁ జని యొండొరులం గనుంగొని (?)౯॥

(వి-వి.)—

మొదలు లేదు, తుద లేదు. వ్రాఁతతప్పులు గలవు. గ్రంథపాతములు గలవు.

ఈవచనమున రాఘవునిపేరు వచు టచే నిది యొక రామా యణరచనములోనిదై యుండునని యూహింప నగును. తొమ్మిది తెలుంగులయనుప్రాసములతో నీవచనము తొమ్మిది తుంపులుగా విభ జింపఁబడినది. ఇందు వర్ణింపఁబడినవిషయము వనవిహారమే.

(c) శేషార్యోదాహరణము.

SEṢĀRYŌDĀHARAṆAMU.

Foll. 16a—20b.

This consists of eight stanzas, each of them being followed by passages in the Kalika and Utkalika metre which are intended to be sung The work is in praise of Śēsārya of Nallandigal family, and a minister of a king of Madura. Each of the stanzas describe him, using his name in one of the eight declensional cases. The author of the work is Anantaya.

Complete.

Beginning:

ఉ. శ్రీనల్లందిగళన్వవాయ మవనిఁ జెన్నొందు నేవంశమం
దానారాయణజీయ్యలం చనఁగఁ దా నారాయణుం డుద్భవం
బైనాఁ డండుఁ జెలంగు తిర్మలసుధీపాథోధిచంద్రుండు దా
నానూనస్థిరకీర్తి శేషఘనుఁ డుద్యద్ధర్మశర్మార్థ్యుఁడై.

కలిక.

మఱియు పారసగర్భసారసమగ్రసారసమాన్యచరితుఁడు
వరసభారసభావభారసవర్ణ్యభారసమాన(?) రితుఁడు.

End:

ఉత్కలిక.

శ్రీరామపదభజన
సారస్యతిద్యజన
సారశ్యసంప్రాప్త

వైరశ్యరహితాప్త
రక్షణవినిస్తంద్ర
వీక్షలక్ష్మీసాంద్ర
నవ్యనిజమణిసౌధ
భవ్యగుణగణబోధ

సు. కులరత్నాంబవు నీవు, నిన్నేనయు శ్రీ, కాల్యావ్ము నీచేతఁ, గీ
ర్తులు నీకై హరియిచ్చు, నీవలన మీఁగుఁ వన్నెయుఁ వాసి, స
కలరుఁ సౌమ్యులు విద్య, హృద్యమగు నీయం దార్జవం బౌరనం
చలదక్న్యంచశరాంక ! తిర్మలయ శేషా పోషితార్యోత్తమా !

క. చెలఁగు నుదాహరణం బిది
నలసన్నిభ బాలకవియనంతయ నీకై
వెలయించెఁ దీనిఁ గైకొను
మంఘుసమున్నేష ! తిరుమలార్యుని శేషా !

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతతప్పులు గలవు. గ్రంథపాతములు లేవు.

నల్లందిఘల్లి వంశజనితుఁడయిన శేషార్యుని ప్రశస్తిని వర్ణించుచు బాలకవియనంతయ్య యీ యుదాహరణమును రచియించెను. ఉదాహరణ మనఁగా—సంబుద్ధితో నెనిమిది యగు విభక్తులతో నెనిమిదిపద్యములును, కళికలును, నుత్కళికలును గలుగునట్లు చెప్పఁబడినప్రబంధభేదము. విశేషముల నుదాహరింపఁబడిన పద్యములఁ జూచునది.

R. No. 127.

Paper. 11 × 8¾ inches. Foll. 411. Lines, 18 in a page. **Telugu.** Good.

Restored from a palm-leaf MS. of the Library in 1911-12.

సకలవర్ణనాపూర్ణరామాయణము.

SAKALAVARṆANĀPŪRṆARĀMĀYAṆAMU.

This is a Prabandha in six Kāṇḍas dealing with the story of the Rāmāyaṇa: by Vēṅkaṭaramaṇa, who is the same as the author of Sāmbavilāsa described under R. No. 123(*b*) *ante*. For further particulars about him, see under that number. The work is dedicated to one Subbarāya.

Complete.

Beginning:

సీ. శ్రీలక్ష్మి నురమునఁ జేర్చి సంతోషంబు
గాంచువాఁ డసురులఁ ద్రుంచువాఁడు
జాళువాఖంగారు మేలిదుప్పటి గట్టి
మలయువాఁ ?
? బులుపహించి
తనరువాఁ డచలమూ నెనరువాఁడు

గీ. భూరి ? గారకారి
వారిశుభకరానంతకళ్యాణగుణుఁడు
శక్రముఖ్యాఖిలామరచక్రవర్తి
కీర్తిసద్వృత్తి శ్రీవిష్ణుమూర్తి యొప్పు.

End:

మ. అనఘప్రాభవదర్పణాభరణదీవ్యన్మందిరా యిందిరా
వనజాక్షీవరధాతృశంకరసుఖాపారోప సందారితా
రినికాయా గయసంభృతార్తజనసద్భీచీనచర్యాతిపా
వన దీనావన దానభాజనజనప్రస్తూయమానోదయా!

క. ప్రతిపర్వదివససేవా
గతభూజననేత్రమోదకరసూర్యవిభా
తతదివ్యమంగళాకృతి
భృతసేవక సుబ్బరాయ బుధ (?) జనగేయా!

భు ప్ర. ధరాభాగభక్తప్రతానావనాఢ్యా
స్ఫురత్తేరగంధర్వసూగ్రవజేడ్యా
శరప్రోద్భవాకార ! సాధుప్రచారా
స్థిరానందసంయుక్త ! దివ్యద్విహారా !

Colophon:

ఇది శ్రీహనుమద్వరప్రసాదలబ్ధసారస్వతపాత్ర భారద్వాజగోత్రపవిత్ర, లక్షణసారసంగ్రహరచనావిశారద చిత్రకవి పెద్దనార్యపౌత్త్ర, హరిశ్చంద్రనలోపాఖ్యానవ్యాఖ్యానవిహారశ్లేషోదాహరణసృజనధురంధరానంతసత్కవీంద్రపుత్త్ర, దయాదాక్షిణ్యాదికసమస్తసద్గుణకదంబాంబాసమానాభళాంబికాగర్భశుక్తిరత్నాగాశ్రితకుముదబాంధవచరిత్ర, శ్రీసుబ్రహ్మణ్యేశ్వరాంజనేయాంకనమంజులత్రిలోకసంజీవన్యభిమన్యువిలాసాదికదివ్యకావ్యకరణాతిధురీణశేముషీపారీణ, రాఘవపాండవీయముఖ్యకఠినకావ్యార్థబోధనసమర్థవ్యాత్తకమల, సకలవిద్వత్కవీంద్రవిధేయ, వేంకటరమణనామధేయకవీశ్వరవిరచితంబైన విద్వత్కవికర్ణరసాయనోత్ప్రేక్షదక్షా సకలవర్ణనాపూర్ణరామాయణం బను మహాకావ్యంబునందు యుద్ధకాండంబు సంపూర్ణము.

(వి-వి.)—

సమగ్రము. కృత్యవతరణ మిందు లేదు. వ్రాంతతప్పులు హెచ్చు. గ్రంథపాతములును మెండుగాఁ గలవు.

'సకలవర్ణనాపూర్ణరామాయణ' మను నీప్రబంధమున శ్రీరాముఁచరిత్రము వర్ణింపఁబడినది ఏతద్గ్రంథకర్త చిత్రకవివేంకటరమణకవి. నం. 123b రునవర్ణింపఁబడిన సాంబవిలాస మీకవిచేనేతద్గ్రంథరచనానంతరము రచింపఁబడెను. కవిని గూర్చి తెలిసికొనవలసినదాని కచ్చోఁ జూచునది. ఈగ్రంథము, ఎవ్వరో 'సుబ్బరాయఁ' డనునాతనికిఁ గృతిగా నొసఁగఁబడినది. కృత్యవతార మిందు లేమిచే నావిషయము లిందు విస్పష్టముగాఁ దెలుపఁబడుదరదయ్యె.

R. No. 128.

Paper 11 × 8¾ inches. Foll 75. Lines, 18 in a page. Telugu. Good.

Restored from a palm-leaf MS. of the Library in 1911–12.

This MS. contains mainly a number of hymns of praise addressed to deities worshipped in some of the shrines in Southern India.

(*a*) సింహాద్రినాథశతకము.

SIṀHĀDRINĀTHAŚATAKAMU.

Foll. 1*a*—8*a*.

A hymn of a hundred stanzas in praise of God Nṛsiṁha worshipped in the shrine on the hill at Siṁhācala in the Vizagapatam district. All the stanzas end with the same refrain. The name of the author is not known.

Contains only stanzas 1 to 13.

Beginning:

సీ. శ్రీదేవి నలివిరాజిత భుజాంతరమునఁ
దాల్చిన దేవ! నీదాసులకును
పుణ్యతీర్థముప దాంభోజాతతలమునఁ
జేసిన దేవ! నీసేవకులకు
చక్రముఖాయుధచయము కరంబునఁ
బట్టిన దేవ నీభక్తులకును
కారుణ్యరసము శృంగారలోచనముపైఁ
జేర్చిన దేవ నీభృత్యులకును

గీ. కలఁగరాదు దారిద్ర్యంబు కల్గవంబు
వ రలరాదు భయంబును దుర్గతియును
నీవె గతి నాకు నన్ను మన్నించి ప్రోవు
మాశ్రితామరయూథ! సింహాద్రినాథ!

End

సీ. పన్నైన నేకకార్య మెంచి గ్రక్కునఁ జేసి
వెనుకఁ జింతించుట వెఱ్ఱితనము

ఎంతటిసామ్మైన నెడలి చేతప్పిన
పిదపఁ జింతించుట మదటతనము
ఎప్పు డాడినమాట కప్పు డుత్తరమీక
పిమ్మటఁ దలపోఁత బేలుఁదనము
పరిమి నెవ్వైన నిక్కపాటునఁ జిక్కి (?)
యిలుదూరి యెన్నుట యెన్నదనము (?)
గీ. . . . .
ఎంతగలిగినబోనేర దంత యెఱిఁగి
చంచరింపనువాఁడు సుజ్ఞానవంతుఁ
డాశ్రితామరయూథ! సింహాద్రినాథ!

(వి-వి.)—

అసమగ్రము. ౧౩ పద్యములు మాత్రమే కలవు. వ్రాఁత తిన్ననైనది కాదు. తప్పులు మెండు.

"ఆశ్రితామరయూథ! సింహాద్రినాథ" అను మకుటముగల యీసీసపద్యశతక మెవరిచే రచింపఁబడెనో తెలియదు. విశాఖ పట్టణమండలమందలి సింహాచలపున్నసింహస్వామిపేర నిందలిపద్యములు, లోకనీతిస్తుత్యాత్మకములై యున్నవి.

(*b*) విహంగవాహనశతకము.

VIHAṄGAVĀHANAŚATAKAMU

Foll. 8*a*—16*b*.

A hymn of one hundred stanzas in the Campakōtpalamālika metre and in praise of Raṅganātha worshipped in the Viṣṇu shrine at Rangapaṭṭaṇa. Whether Srirangam or Seringapatam is meant by Rangapaṭṭana cannot be ascertained.

Complete.

Beginning:

ఉ. శ్రీరమణీమనం బలరఁ జిత్తజుఁ గన్నకృపాపయోనిధీ
నీరజనేత్ర! నీవె గతి నిర్మలగాత్ర మునీంద్రవంద్య నేఁ

గోరినకోర్కు లన్నియును: గూరిమి నీకృపచేత యిమ్ముగాఁ
జేరునె రంగపట్టణము శ్రీపతి రంగ విహంగవాహనా!

End:

చ. సిరిగలదేవ దేవనుత చిన్మయమూర్తి యనంతశాయి యో
నిరుపమసత్కృపామహిమ! నీకును వృత్తశతంబు భక్తితో
నరయఁగ విన్నవించితిపు డౌననఁ గైకొని నన్ను నేలుమీ
స్థిరముగ రంగపట్టణము శ్రీపతి రంగ విహంగవాహనా!

(వి-వి.)—

సమగ్రము. ౧౦౦ పద్యములు గలవు. వ్రాఁత తప్పులు మెండు.

“రంగపట్టణము శ్రీపతి రంగ విహంగవాహనా” యను మకుటముగల యీచంపకోత్పలమాలికల శతకము రచియించిన దెవరో తెలియదు. రంగపట్టణమున వెలసిన రంగనాయకస్వామిమీఁద శృంగారస్తోత్రాత్మకములుగా నీపద్యములు రచియింపఁబడినవి. ఈరంగపట్టణము తిరుచనాపల్లిదగ్గిరిదో మైసూరుప్రాంతమందలిదో గుర్తింపరాదు. గ్రంథాంతమున మూషకమార్జాలములపైఁ జెప్పఁబడిన సీసపద్యములు రెండుగలవు.

(*c*) సరస్వతీతారావళి.

SARASVATĪTĀRĀVALI

Foll. 16*b*—20*a*.

A hymn of twenty-seven stanzas in praise of Sarasvatī, the goddess of learning.

Complete

Beginning:

ఉ. శ్రీనిధివై సమస్తజనసేవితపాదసరోజయుగ్మవై
భూనుతకీర్తివై విపులపుణ్యసమేతవుగాఁగ నీపద
ధ్యానము చేసి వే . . . కటాక్షముగ మదిమెచ్చ నీయవే
మానుగ సంస్తుతింతు మది మానవతీ యువతీ సరస్వతీ!

End:

చ. పరిణతవాగ్విలాసముల భక్తిని మీకు పచేత వృత్తముల్
స్థిరమగుతారహారముగఁ జేసియు నీకును విన్నవించి త
ట్లరయఁగ ధాత్రిపై సుకవు లౌననఁ జేకొని వేడ్కఁ నేలు నఁ
మఱునక భారతీ సుదతి మానవతీ యువతీ సరస్వతీ!

(వి-వి.)—

సమగ్రము. ౨౭ పద్యములు గలవు. వ్రాఁత సిర్దుష్టము కాదు.

"మానవతీయువతీసరస్వతీ" యను మకుటముగల యీ యిరువదియేడుపద్యములు నెవ్వరిచే రచియింపఁబడెనో గుర్తింపరాదు. ఇందు సరస్వతీస్తుతి ప్రతిపాదింపఁబడినది.

(*d*) చెన్నకేశవశతకము.

CENNAKĒŚAVAŚATAKAMU.

Foll 20*a*—26*b*.

A centum of stanzas in Śārdūlavikrīdita metre in praise of Visnu worshipped as Cennakēśava at Gundālapura.

Incomplete: contains stanzas 1 to 55.

Beginning:

శా. దండం బంబుధికన్యకాధవునకుఁ దైత్యారికిఁ శరణు (?)
దండం బభ్రగరాజవాహునకుఁ దాక్షాయణీశస్తుతా
ఖండప్రాభవశాలికిఁ సకలలోకస్వామికిఁ నీ క హో
గుండాలాధిప! చెన్నకేశవ హరీ గోవర్ధనోద్ధారకా!

End:

శా. కండల్ రక్తము మూత్రముఁ మలము త్వక్చల్యాదిగల్పించిన
ట్టిండుల్ మేనులు ప్రాణవాయుచయ మీ హేయంబులోనుండి కే
దొండింబోవునా నిర్దయుల్ జమునిభృత్యుల్ నన్ను రక్షింపవే
గుండాలాధిప! చెన్నకేశవ! హరీ! గోవర్ధనోద్ధారకా!

(వి-వి.)—

అసమగ్రము. 55 పద్యములే కలవు. వ్రాఁత తప్పులు మెండు గ్రంథపాఠములు లేవు.

"గుండాలాధిప చెన్న కేశవహరీ గోవర్ధనోద్ధారకా" అనుమకుటపు శార్దూలవృత్తములు గల యీశతక మెవనిచే రచింపఁబడెనో తెలియదు. గుండాలపురమున వెలసిన చెన్నకేశవుని పేరఁ జెప్పఁబడిన యీశతకపుఁ బద్యములు లోకనీతిస్తుత్యాత్మకములై యున్నవి.

(e) మాధవాష్టకము.

MĀDHAVĀṢṬAKAMU.

Foll 26b—27a.

Eight stanzas in praise of Visnu worshipped as Mādhava in the shrine at Gōrantlapura

Complete

Beginning:

మామకును సవు కోడ లైతివి మాగ లోనే వుంటివి
మానకూతురు మగనితమ్ముని మాడుపై పవళి స్తివి
మామలో జనియించి పెంచిన మంచికోడలి దెస్తివి
మామతమ్ముడవైన గోరంట్ల మాధవేశ దయానిధీ!

End:

మాధవాష్టక మెవరు చదివిన మనుజు లెవ్వరు వ్రాసినా
ఆదరమ్మున విన్నవారికి నష్టభోగము లిత్తువూ
బోధగలిగిన మంచిపుత్రుల పుణ్య మధికం బిస్తివూ
రాధికావిభుడైన గోరంట్లమాధవేశ దయానిధీ!

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తప్పులు గలవు. గ్రంథపాతములు లేవు.

గోరంట్లపురమున వెలసిన మాధవునిపై వ్యావహారికభాషలో స్తుత్యాత్మకముగా నీయష్టక మెవనిచేతనో రచింపఁబడినది.

(f) వేంకటేశ్వరాష్టకము.

VĒṄKAṬĒŚVARĀṢṬAKAMU.

Foll. 27*b*—28*b*.

Eight stanzas in praise of Viṣṇu worshipped as Vēṅkaṭēśvara on the Tirupati hills.

Complete

Beginning:

శ్రీరమారమణీమనోహర శీతభానుకళాననా
వారిజాసనవంద్య దానవవంశసంహారకారణా
వారిజాక్షిని జూడరా శుకవాణిరా పువుబోణిరా
వీరసామజసింహ తిరుపతి వేంకటాచలవల్లభా!

End:

పొందు లక్ష్యముసేయ నేటికి పొన్నపూవులపాన్పుపై
అంద మలరంగ జాజిశయ్యను అతివ నేలుకొ వేడ్కతో
ముందు నీ వని నమ్మియుంటిని మోసపోతిని దానికి
ఇందుపై దయసేయు తిరుపతి వేంకటాచలవల్లభా!

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తప్పులు గలవు. గ్రంథపాతములు లేవు.

తిరుపతివేంకటేశ్వరస్వామి మీఁద శృంగారరసాత్మక మగు నీపద్యాష్టక మెవ్వరిచే రచింపఁబడెనో తెలియదు.

(*g*) రఘురామాష్టకము.

RAGHURĀMĀṢṬAKAMU

Foll. 28*b*—29*a* and 30*a*

Eight stanzas in praise of Rāma, worshipped at Oṇṭimiṭṭa in the Cuddapah district

Complete.

Beginning:

మానవతి వినవమ్మ చంద్రుఁడు మంచివెన్నెల గాసెనే
సూనశరముల వింట మదనుఁడు నాటిదప్పక (యేసెనే!)

భానుతేజుఁడు తెలిసి యంతటఁ బంతమున నను డాసెనే
మేన గంధము పూసెనే ఒంటిమిట్ట శ్రీరఘురాముఁడు

End:

మంచిగుణముల జనుల . మహిమతో రక్షించునే
పంచబాణునిబాహుబలముల . . పారఁగఁ దోలునే
మించి కృప నన్నేలునే ఒంటిమిట్ట శ్రీరఘురాముఁడు.

(వి-శే.)—

సమగ్రము. వ్రాఁత నిర్దుష్టముకాదు. పాతములు గలవు.

ఈ యష్టకము ఒంటిమిట్ట పురమున వెలసిన శ్రీరాముని మీఁదఁ జెప్పఁబడినది. రచించినదెవరో. శృంగారరసాత్మకము.

(*h*) రాఘవాష్టకము.

RĀGHAVĀṢṬAKAMU

Foll. 29—30*a* and 31.

A hymn of eight stanzas in praise of Rāghava or Rāma, the hero of the Rāmāyana

Complete.

Beginning:

కలికిరా పూములికిరా ముద్దుచిలుకరా అల కేలరా
కులుకుగుబ్బలనొఖుకు చెలఁగెడి కొమ్మరా ముద్దుగుమ్మరా !
ఉభులు మోయఁగ నంతకంతకు నలరి వెన్నెలగాయఁగా
జలజలోచన యోర్వలే దిఁక జానకీపతిరాఘవా !

End:

పొంచి మదనుఁడు శరము వేయుచు నంచగమనపై నించఁగా
మించె విరహము మీనలోచన యెంచఁగా దయయుంచరా
అంచితంబుగ దైవరాయ మే లెంచియును లాలించియుఁ
చంచలాక్షిని నేలు వేడుక జానకీపతి రాఘవా !

వసుమతీసుత వాసవార్చిత వారిజానన మికిలీ
కుసుమకోమలి కిసలయాధర బిసరుహాయతనేత్ర రా

పసిమిగలిగిన భామరత్నము నేఱుకో రహింపుంచరా
. భరమునకు నోర్వదు రామచంద్రదయానిధీ!

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తప్పులు గలవు. పాఠములు గలవు.

'రాఘవా' యను మకుటముగల యీశృంగారపద్యాష్టక మె
వరిచే రచింపఁబడెనో తెలియదు.

(i) కడపాధినాయకాష్టకము.

KADAPÂDHINÂYAKÂSṬAKAMU.

Foll. 30*a*—31*a* and 32.

Eight stanzas of praise and prayer addressed to God Vēṅkatēśvara, worshipped at Kaḍapapura now known as Cuddapah

Complete.

Beginning:

కలకంఠీ కలహంసచారుగమనా కాంచీకలాపోజ్జ్వలా
అలివేణీ కుసుమాంగి చంద్రవదనా హంస్యతిమధ్యా శుభా
. . . దయతో నాపై కటాక్షించవే
చెలియా నే కడపాధినాయకుడనే శ్రీవేంకటాధీశు నే:

End:

వడదేరన్ విడెమిచ్చి మచ్చికలరన్ వామాక్షి నీ చెంతలో
కడువేడ్కన్ మరుకేళిగూడితివిగా సౌఖ్యంబు నా కబ్బెనే
పుడమిన్ యిద్దర మొక్కటై జగములన్ బోషించుచున్ యెప్పుడున్
కడపందున్ వసియించి యుండుము సదా కాంతాశిరోరత్నమా!

(వి-వి.)—

సమగ్రము. వ్రాంతతప్పులు గలవు. పాఠములు గలవు.

కడపపురమున వెలసిన వేంకటేశ్వరస్వామిపేర నున్నయీ
శృంగారపద్యాష్టక మెవ్వరిచే రచింపఁబడెనో యెఱుఁగరాదు.

(*j*) కోనేటిరాయాష్టకము.

KŌNĒṬIRĀYĀṢṬAKAMU.

Fol. 33.

Eight stanzas in praise of God Kōnētirāya worshipped in the village of Kīlupatla.

Incomplete ; contains only 5 stanzas

Beginning :

శ్రీలు మించినపేడమీద వసించి వ్రయ్యాలశయ్యను
బాల నిన్నటినుండి వుండె నీపాదమాన నిజంబురా
పలరా చెలి గోలరా దయ నేలరా కడువేడ్కతో
ఈలతాంగిని కీలుపట్లకోనేటిరాయ దయానిధీ !

End :

జారుకొప్పును దువ్వి కస్తురి నీరుబొట్టును దిద్దియుఁ
జీరపయ్యెద చక్కనొత్తి యొయారిగుబ్బలకొత్తినీ
గోరచెక్కిలి గీరి ముద్దిడి కోమలాంగికి గూడరా
వేరుసేయక కీలుపట్లకోనేటిరాయ దయానిధీ !

(ఐ-ఐ.)—

అసమగ్రము. ఐదు పద్యములే కలవు వ్రాంతతప్పులుగలవు.

"కీలుపట్లకోనేటిరాయ దయానిధీ" అను మకుటముగల యీ శృంగార పద్యాష్టకము గూడ నెవరిచే రచియింపఁబడెనో తెలియదు.

(*k*) జనార్దనాష్టకము

JANĀRDANĀṢṬAKAMU.

Foll. 33*b*—34*a*

Eight stanzas in praise of God Visnu as Janārdana worshipped at Kandukur.

Complete.

Beginning :

సిరులు మించిన పసిమిబంగరు జిలుగుపచ్చటి జారఁగా
చరణపద్మముమీఁద దేహము చంద్రకాంతులు దేరగా

ముగవునూపగ వచ్చినావో మోహనాకృతిఁ మీరగా
గరుడవాహన దనుజమర్దన కందుకూరి జనార్దనా !

End:

కొదవ లన్నియు దీర్చుకొంటివి కుణము తెలిసి శయ్యను
అదను నెఱిఁగి నన్నేలితివి విరవాదిపూవులశయ్యను
మదనకేళికి నీవె జాణవు మారుతాపము మాన్పరా
కదిసి రా దనుజమర్దన కందుకూరిజనార్దనా !

(వి-వి.)--

సమగ్రము. తప్పులు గలవు.

కందుకూరిలో వెలసిన జనార్దనస్వామిమీఁదఁ జెప్పఁబడిన యీ శృంగార పద్యాష్టకము యతకర్తృకమో తెలియదు

ఆవల రెండుపుటలందుఁ గేళీకృహావర్ణన సీసములు రెండు (విజయవిలాస రుక్మాంగదచరిత్రములలోనివి) కలవు.

(*l*) నవనీతచోరకాష్టకము.

NAVANĪTACŌRAKĀṢṬAKAMU.

Foll. 35*a* –36*a*.

Eight stanzas in the Campakōtpalamālika metre in praise of Kṛṣṇa, here addressed as Navanītacōra, *i.e.*, as one who steals butter

Complete.

Beginning:

ఉ. ప్రస్ఫుటము (?) బ్రాణభీతి మెయి సారె భయంపడు దేహధారి గుం
పుడాళ్లను రువ్వినన్ శితశరంబులునాటిన రోఁకమొం(మం?)
[టిన (న?)
(నీళ్ల?) మునింగినన్ రిపులు నిర్దయులై గరళంబువెట్టినన్
డ్రెళ్లునె బ్రహ్మవ్రాలు కడతేరక యోనవనీతచోరకా !

End:

చ. కసరెడికాఁపు ధూర్తయగు కామిని దుష్టగు బంటు వట్టిగా
జనమున నుబ్బు సుంకరి నిజం బొకయింతయు లేనిదాసి న
ప్పనమును రమ్మహాస్మరియుఁ బ్రార్థనచేసిన లెక్క సేతురే
మసలక చేతికొల్లి బడిమారక యోనవనీతచోరకా!

(ఖి-ఖి.) —

సమగ్రము. వ్రాఁతతప్పులు గలవు. గ్రంథపాతములును గొండొక కలవు

'నవనీతచోరకా' యను మకుటముతో ముగియు నీ చంపకోత్పలమాలికల యష్టక మెవ్వరిచే రచింపఁబడెనో తెలియదు. ఈ పద్యములు నీతిబోధకములు.

(*m*) శ్రీశైలమాహాత్మ్యము. (?)

ŚRĪŚAILAMĀHĀTMYAMU.

Foll 36*a*—38*b*.

Contains only fourteen stanzas belonging to a work which gives obviously a legendary account of the greatness and sanctity of Śrīśaila in the Kurnool district, where Śiva is worshipped The author of the work is not known. The stanzas given here are not found in Śēsanārādhya's work of this same name.

Beginning.

శా. కారుణ్యంబున నమ్మహీసురుఁ డొకఁడు ధర్మార్థకామక్రియా
సారంబుల్ సరిగాఁ జరించి తుద మోక్షశ్రీ నపేక్షించి సం
సారాంభోనిధియానపాత్రమగు శ్రీశైలంబుమీఁదం దపం
బారంభింపఁ దలంచి నందనుల డాయం బిల్చి తా నిట్లనెఁ.

గీ. దేవ శ్రీమన్మహాదేవ దేవదేవ
నాగమణిహార కృష్ణవేణ్ణావిహార

సతతప్రాపాంగ శాంభవీసంగతాంగ
పాలితాఖిలజగదీశ పార్వతీశ !

End:

సీ. పాలు పొంద నేలనేలఁ బూఁ వెన్నెలఁ జల్లు
చిన్నిపూఁ దలఁదాల్చు వన్నెకాని
మెఱవడిఁ గప్పుదెమ్మెర లాని మెఱుఁ గెకుర
పడిగెలతోడవులు తొడుగువాని
మఱియుఁ జుంగులుదీర్చు మువ్వన్నెపులితోలు
గట్టిపుట్టము మెలఁ గట్టువాని
వడకు గుబ్బలిరాచవారి ముద్దులపట్టి
సామేన నిడికొన్న బూమెకాఁడు

గీ. నేచితెల్లని గిబ్బపై నెక్కువానిఁ
బోసఁగమును మ్రొక్కకైదువుఁ బూనువాని
మించియగ్నియుఁ గన్నయై మెఱయువాని
వేల్పులకు నెల్ల పెద్దయై వెలయువాని ౧౮.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత తప్పులు గలవు. ౧౮ పద్యము లున్నవి.

శ్రీశైలమాహాత్మ్యమును దెలుపు నీపద్యము లేగ్రంథములోనివో గుర్తింపఁ గుదుర లేదు. శేషనారాధ్యరచిత శ్రీశైలమాహాత్మ్యమునఁ గన్పట్ట లేదు.

(*n*) రుక్మాంగదచరిత్రము.

RUKMĀṄGADACARITRAMU

Foll. 38*b* – 44*b*.

Certain portions of this work, which illustrates by means of a story the importance of fasting on the Ēkādaśī day *i.e.*, the 11th lunar day in every fortnight, are selected and given here. The author of the work is Mallana

(వి-వి.)—

వ్రాంతతప్పులును గ్రంథపాతములును మెండు.

మల్లన రుక్మాంగదచరిత్రమునుండి యన్నదానఫలము, కాశీ మహిమ, ఇష్టకామేశ్వర స్తోత్రము, మఱికొన్ని హరిహరస్తుతి పద్యములును, ఎత్తి వ్రాయఁబడినవి. తుదిపద్యములు కొన్ని రుక్మాంగద చరిత్రమున గన్పట్టవు ఎందుకో!

(*o*) ధనాభిరామము

DHANĀBHIRĀMAMU

Foll. 44*b*—49*a*

A few stanzas from the Prabandha called Dhanābhirāma which is a discourse on the relative merits of wealth and beauty by Sūranakavi are here given

(వి-వి.)—

వ్రాంతతప్పులును గ్రంథపాతములును మెండు.

నూతనకవి సూరనకవిచే రచియింపఁబడిన ధనాభిరామ మను ప్రబంధమందలి పద్యములు కొన్ని వ్రాయఁబడినవి.

(*p*) రత్నశాస్త్రము.

RATNAŚĀSTRAMU.

Foll 49*a*—53*b*.

Same work as the one described under R. No. 29 *ante*.

Incomplete

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంతతప్పులును గ్రంథపాతములును మెండు.

భైరవకవిరచిత మగు రత్నశాస్త్ర మసగ్రముగా వ్రాయఁబడినది. అది పై 29 రున వర్ణింపఁబడెను.

(*q*) పొగాకుపద్యములు.

POGÂKUPADYAMULU.

Foll. 58*b*—60*b*.

A number of stanzas in appreciation of tobacco

Beginning:

సీ. ఆఁకొన్నమనుజుల కమృతంపుసేవనై
యుండుగా నీరాక యోపొగాక
మతిహీనులకు సరస్వతిప్రసన్నతయునై
యుండుగా నీరాక యోపొగాక

End:

క. చేతులఁ గాసులు పోయెను
నేతీరున నగ్గి దెక్కు నెవరి నడుగుదుఁ
రోఁతలఁ బెట్టకమును పే
పొలివిగా నోఁ నెట్టి పొ (?) గాకుచిట్టీ !

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతతప్పులు గలవు. గ్రంథపాతములును గలవు.

పొగాకుమీఁదఁ జెప్పఁబడిన చాటుపద్యములు. యతకర్తృకములో !

(*r*) రుక్మాంగదచరిత్రపద్యములు.

RUKMÂṄGADACARITRAPADYAMULU.

Foll. 60*b*—63*a*.

Another portion of the work described in sub-division (*n*) above.

(వి-వి.)—

వ్రాంతతప్పులు గలవు. చల్లన రుక్మాంగదచరిత్రమందలి సత్య వాక్ప్రశంస, పుత్త్రలాభప్రశంసల పద్యములు వ్రాయఁబడినవి.

(౪) పాండవవయోవ్యాపారనిర్ధారణము.

PĀNḌAVAVAYŌVYĀPĀRANIRDHĀRAṆAMU

Fol. 63.

A memorial stanza indicating the place of occurrence of the various incidents in the life of the Pāndavas and their age at the time.

Complete.

Beginning:

సీ. ఇభపట్టణంబున కెలమిఁ బాండవు లేఁగ
(?) ధర్మరాజుకు షోడశాబ్దములు సుమ్ము

End:

పరీక్షిత్తురాజుకు పట్టంబు తగఁగట్టి
సోదరుల్ సతిగూడి సొరిది దివికి
చని . . . ర్గానసౌఖ్యంబు నొందిన
ధర్మరాజు కీర్తి ధరణి వెలసె.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంతతప్పులు మెండు. గ్రంథపాతములును గలవు.

ఈ సీసమాలిక యందుఁ బాండవు లేవయస్సున నెక్కడ నేమి చేసిరో తెలుపఁబడినది. ఆవల నొకటిరెం డాంధ్రభారతపద్యములు వ్రాయఁబడినవి.

(*t*) అఱవలపద్యములు.

ARAVALAPADYAMULU

Foll. 63*b*—64*b*.

A number of humorous stanzas satirising the manners and customs of the Tamil people

Beginning:

సీ. కూడు తలఁపఁ జోళ్లు కూర కారాముళ్లు
చెన్నలంత వ్రేలాళ్లు కేలు మళ్లు

End:

వేపాకు నెండించి వేసినచాళ్లను
గంజానఁ గాంచినఁ గ్రక్కురావచ్చు
నఱవవారంటివిం దెల్ల నాగడంబు
చెప్పవత్తురు తమతీరు సిగ్గులేక

(వి-వి.)—

వ్రాఁతతప్పులు గలవు. పాఁతములు గలవు.

అఱవవారిపై వెక్కిరింపుగా నున్న యీపద్యములు రచించినవా రెవరో।

(*u*) శృంగారచాటుపద్యములు.

ŚṚṄGÂRACÂṬUPADYAMULU

Foll. 64*b*—70*a*.

Twenty-three stanzas of love poetry

Beginning:

సీ. పరిణామ మే మయ్యెఁ బ్రాణనాథునివార్త
విందునో యని యుందుఁ జందమామ
విరహాగ్నిచల్లఁగా విభునియాకారంబు
కందునో యని యుందుఁ జందమామ,

End:

ఉ. వారిజనేత్ర నీకు దయవాఁడ నటంచును నీతనప్రభా
పూరతరంగిణిఁ మునిఁగి ముట్టెద నీకుచలింగపాళి నీ
బాహుఁడుకొప్పుకీలుజడ పామును బట్టెద వాటమైసనీ
యారుకటారిపైఁ బడెద నవ్వెల నవ్వెలరాజుసాక్షిగన్.

(వి-వి.)—

వ్రాఁతతప్పులు గలవు పాతములును గలవు.

ఇరువదిమూఁడు శృంగారచాటుపద్యములు. యతిభ్రాంత
ములో.

(v) విప్పుకథలపద్యములు.

VIPPUKATHALAPADYAMULU.

Foll. 70a—74b.

A number of riddles in verse.

* * * *

Beginning:

చ. కమలజకృష్ణశంకరులు కాంచననీలపటీరవర్ణు లా
గమనగచంద్రధారు లఘుకంసపురారులు హంసతార్క్ష్యగో
. . . .
. . కరుణావిభూతి గుణశక్తులఁ బ్రోతురు మిమ్ము నెప్పుడున్.

End:

శ్లో. లతామండపసంయుక్తం
పత్రపుష్పపు (?) లంకృతమ్।
సర్వాంగంభూత . .

(వి-వి.)—

ప్రాచీనతప్పులును గ్రంథపాతములును మెండు.

'పాదుషకథ' అనఁబరఁగు కథలు కొన్ని పద్యరూపమున రచింపఁబడినవి.

R. No. 129.

Paper. 11 × 8¾ inches Foll 78. Lines. 16 in a page Telugu Good.

Restored from a palm-leaf MS. of the Library in 1911-12

పారిజాతప్రబంధము, యక్షగానము.

PĀRIJĀTAPRABHANDHAMU YAKSA ·ANAMU.

This is a Yaksagana composition relating the story of the fetching from heaven of the divine Pārijāta tree by Krsna to appease the anger of his jealous consort Satyabhāma. The author of the work is Nārāyanakavi, son of Muttaya and Kalanāmba of the goldsmith caste. The author's patron was Kumārēca, son of Veligōti Bangaru Yācamanāyaka of Venkatagiri.

Complete.

Beginning:

కీర్తన. అంబుజాసనురాణి హరిరాణి కొలువ అంబావో
భ్రమరాంబావో,
తుంబురు నారదాదులు హెచ్చిపాడెరు అంబావో
చెలఁగుచు నవకోటి సిద్ధులుకొలువఁగా అంబావో !

* * * *

గీ. సరస నరుకూరి ముత్తకవీశ్వరుని కాళ
మాంబతనయుండ విశ్వకర్మాన్వయుండ

సమితయశుండును నారాయణాఖ్యకలిని
నేరచించుకథాక్రమం బెట్టి దనిన.

వ. ఇట్టి పారిజాత ప్రబంధం బను శృంగారయక్షగానకావ్యంబు నకుం గథాక్రమం బెట్టి దనిన.

End:

అని యిట్టు లీకథ నాద్యంతముగను
జనమేజయునకు వైశంపాయనుండు
వినిపించె నయ్య కోవిదజనాధార
ఘన వెలిగోటిబంగరుయాచనృపతి
తనయ కుమారేచక్ష్మాణీతలేంద్ర
వినవయ్య యిది జగద్వినుతప్రభావ
మిది పుణ్యచారిత్ర మిది బుధస్తోత్ర
మిది జన్మసాఫల్య మెవ్వరువిన్నఁ
జదివిన వ్రాసిన జనులకు నెల్ల
ముదముగా నాయువ(?)భీష్టమును సమకూడి
ధరణిలో నాచంద్రతారార్కముగను
బరమకళ్యాణులై ప్రబలియుండుదురు.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంతతప్పులు గలవు. గ్రంథపాతములు లేవు.

పారిజాతప్రబంధమను పేరుగల యీ యక్షగానమునందు శ్రీకృష్ణుఁడు కుపితయగు సత్యభామను దేర్చుటకై స్వర్గమునుండి పారిజాతమును గొనివచ్చినకథ వర్ణింపఁబడినది. గ్రంథకర్త విశ్వకర్మవంశ్యుఁడు. ముత్తయ్యకును గాళమాంబకును కుమారుఁడు. పేరు నారాయణకవి. పారిజాతాపహరణ మను పేరుగల యక్షగానము వేఱొకటి కలదు. ఈ కృతి వెలిగోటిబంగరు యాచనృపతి కుమారుఁడగు కుమారేచభూపాలుని పేర రచింపఁబడినది.

R No 130.

Paper. 11 × 8¾ inches. Foll. 98. Lines, 20 in a page. Telugu Good.

Restored from a palm-leaf MS of the Library in 1911–12.

చంద్రతారావిలాసము.

CANDRATĀRĀVILĀSAMU

This is a Yaksagāna based on the story of the love between Candra and Tārā: by Ellayakavi, son of Mallanārya of Ātrēya-gōtra, an inhabitant of the village Mallasamudra, situated near Salem.

Complete

Beginning:

క. శ్రీకరు నగజముఖాబ్జప్ర
భాకరు విఘ్నౌఘహరు శుభాకరు సద్వి
ద్యాకరు మునిజనహృదయప
శీకరు గణనాథు గొల్చి సేవించెదనూ (?).

* * * *

సీ. శ్రీరహింమించిన చెరదేశంబులో
జెలువంది వెలయును సేలపురము
దానిచేరువను నుద్దండమల్లసముద్ర
మను గ్రామమున నుండు నాంధ్ర విప్రుఁ
డాత్రేయగోత్రజుం డమలతేజస్కుఁడౌ
రామభక్తుండైన రామభద్రుఁ
డాతని తనయులు ననఘులు నిద్దఱు
నందగ్రజుఁడు మల్లనార్యుఁడనఁగ
గీ. నతని కనుజుండు విశ్వనాథాఖ్యుఁ డనయ (?)
వన్నె కెక్కినకులసతి వేంకటాంబ

గర్భకలశాబ్ధిచంద్రుండు కవిరేణ్కు
లకును శిష్యుండు యెల్లయసుకవిహితుండు.

* * * *

సీ. గీ. రాజిల్లంబుగఁ గళ్యాణరాముకృపను
చంద్రతారావిలాసంబు సరసయుక్త
గానముగ నేను జెప్పెద గారవమున
వినుఁడు జనులార! పిరులవిందుగాను.

End:

ఘనులు మునులు కవిగాయకులు
వినుతిసేయ భటపిరులతో
జనకజనక గురుజనులుముద మలర
దనరిన సీతారామ సకును॥ శోభానే॥

(వి-వి.)—

సమగ్రము. వ్రాతతప్పు లంతగా లేవు. గ్రంథపాతములు గలవు.

చంద్రతారావిలాస మను పేరఁగల యీయక్షగానమునఁ దారాచంద్రుల చెల్మి వర్ణింపబడినది. సెలపురము చేరువ నుండు మల్లసముద్ర మను గ్రామమున వసించు నెల్లయకవిచే నీ గ్రంథము రచింపఁబడెను. గ్రంథకర్త బ్రాహ్మణుఁడు. ఆత్రేయగోత్రుఁడు. మల్లనార్యుని కుమారుఁడు.

R. No. **131.**

Paper. 11 × 8¾ inches. Foll. 233. Lines, 20 in a page. Telugu. Good.

Restored from a palm-leaf MS. of the Library in 1911–12.

యథావాల్మీకిరామాయణము.

YATHĀVĀLMĪKIRĀMĀYANAMU

This is a rendering into Telugu of Vālmiki's Rāmāyaṇa in Sanskrit. By Khanagiri (Kanigiri) Rāmakavi, son of Ahōbilasūri and grandson of Vēṅkaṭagiribhaṭṭa of Āpastambasūtra and Bharadvājagōtra, a disciple of Lakṣmīnṛsiṁha Śāstri.

Breaks off in the 12th Āśvāsa which corresponds to the 76th Sarga of the Bālakāṇḍa.

Beginning :

శా. శ్రీకల్యాణమునందు వేంకటనగాగ్రశ్రీన్ మించు నేఘంబు నీ
లాకారద్యుతి నింపుచున్ నవరసాలంకారమై యొప్పఁగా
లోకింపన్ సవర్ణుల్ గదా యనుచు నాలోకింతురన్ మాన్యునా
లోకాధీశుని వాసచంద్రికలఁ గొల్తున్ స్వార్థసంపత్తికిన్.

ఉ. వ్యాసకృతిన్ దెనుంగుఁదగ వర్తిలఁజేసిన నన్నయార్యులన్
వాసిగలక్ష్మి తికరాన నవాన్య . . సతతంఘల్
భాసిలఁజేయు సోమనను భాస్కరుసిన్ నుతిసేసి మోక్షి యు
ల్లాసముతోడఁ దక్కు కవులన్ వినుతించెద బ్రీతియుక్తుఁడై.

వ. అని యిష్టదేవతాప్రార్థనంబును, సుకవిజనకీర్తనంబునుం
గావించి

చ. అనవరతప్రబోధమగు నాదికథామృతవార్ధిఁ గ్రోలి శే
ద్ఘనతరమాధురీమహితధారల దోఁగి తదంతికోర్వరా
కలితరసార్ద్రిమంజుతిరగమ్యము లైనమదీయచిత్తసం
జనితసదుక్తులన్ దెనుఁగుసల్పఁగనెంచి దలపోసి యాత్మలోన్.

వ. కావున నిర్విఘ్నంబున రామాయణంబు దెనిఁగింప నెంచి
యథావాల్మీకం బను రామాయణంబు రచియింపం బూనిన మావాశ

క్రమం బెట్టిదనిన.

శా. సారాచారవిచారవాక్పటిమనాఘ్రాదబ్జసంభూతి దు
ర్వార స్థైర్యమతిక్రియాకలన నవ్వాచస్పతిన్ బోలియున్
బేరై యొప్పును యెల్లయార్యుఁ డనఁ గాఁ . . . యా
భారద్వాజపవిత్రగోత్రభవశోభారూఢి భాసిల్లఁగన్.

శా. ఆవిప్రోత్తము డార్యుఁ డధ్వరసమగ్రామ్నాయనిష్ణాతుఁ డై
ప్రావీణ్యస్థితి నొప్పువానికిఁక నొప్పన్ నాట్యరంగప్రథన్
గా వేరిన్ జతురాననుం డనుచుఁ బల్కన్ గల్గునే ధాత్రి భూ
దేవవ్రాతసమస్తపూజ్యత ననువర్తిష్ణుండు నై శీలతన్.

సీ. గీ. లసదిజప్రఖ్యవాణీవిలాసియయ్యు
లసదజప్రఖ్యవాణివిలాసియగుచు
నెన్నికకు నెక్కు పెన్గొండయెల్లయార్యుఁ
డుర్వియం దతిసత్కళాయుక్తిఁ దనరి.

క. ఆయెల్లయార్యసుతుఁడై
కాయజనిభుఁ డప్పమాంబగర్భమునను సు
శ్రీయుతుఁడై పుట్టెను నా
రాయణసుసమాఖ్యఁ గూడి ప్రకటవిభూతిన్.

వ. అతనికి భార్య యక్కమ దయాసియమార్జవశీలసంతత
వ్రతపరిశీలయై తదనువర్తన తద్హృదయానుకూలయై
ప్రతిదినమున్ బుధాళికిఁ గరంబును నాదరవృత్తి నిచ్చు న
చ్యుతమతితోడ సద్వశీకరూపరసాదులతోడ నన్నమున్.

క. అలవేంకటగిరివర్యుని
లలి శేషాహ్వయునిఁ గాంచి లావణ్యవతీ
తిలకం బగునయ్యక్కమ
తెలఁగన్ బ్రఖ్యాతగుణవిశేషవిభూతిన్.

వ. అం దగ్రజుండు

సీ. గీ. కలిఁ గృపాంబుధి యనఁగఁ జాలఁగను నిక్క
. . . . . భూరియశుఁడు
ఘనుఁడు వేంకటగిరి సూరివినయసుగుణ
భాసురాకారుఁడై యొప్పు భద్రమూర్తి.

వ. తదీయభార్య

సీ. గీ. నిరుపమాత్మీయసుప్రభానికరములను
నలరువిను చాయల మెలంగుజలజపాణి
సతి రమాకాంత వాగ్వధూఛాయలను గ
ణింప వెంకమ యొప్పును నిస్తులముగ.

వ. ఆవేంకటగిరిసూరి కనుజుఁడు

సీ. గీ అతికులాచార సంక్యచే నలరి వసుధ
వసుధనవ్రాత ధాన్యసంవర్ధమాన
మానసుండగు శేషయామాత్యమంత్రి
మంత్రిజపశీలనియమసామర్థ్యవిభృతి.

చ. అతనికి భార్య సీతమ మహాగుణశీల వయోభిరామ వి
శ్రుతమతిరూపవిభ్రమవచోవిభవంబుల శ్రీ సుమర్ణ శచీ
రతి నుమ . . . దమయంతు లహల్య తారయుఁ
రతిని నరుంధతీసతి దరంబని సల్పఁ దరంబె! యేరికిన్.

ఉ. వారలచేతఁ బూజ్యుఁడయి వారుణినామక యైనగౌరి య
వ్వారిగఁ బుత్రపౌత్రధనవస్తుసమగ్రత లీనుచుండు నా
గారమునందు లక్ష్మి యనుకంపజనింప పటీరతారకా
హీరయశుండు వేంకటగిరీంద్రుఁడుమంత్రులమిన్న యొప్పుగన్.

క. అలవేంకమాంబకును సిరి
గలవేంకటగిరివరేణ్యు కతులితధృతికిన్
గలిగిరి సుతు లేవురు పాల్
జలధికి సురతరువు లట్లు సాంద్రవిభూతిన్.

క. ఘను వేంకటేశుఁ, డిప్ప
ప్పను, నారణమంత్రివర్యు ననుపమసుగుణా
భినుతు నహోబలక్షీరుని
ననఘుని శేషాచలాఖ్యు నప్రతిరూపున్.

* * * *

క. ఆభాసురసంతానక
శోభనపంచకము వెలయు సుఖసమితిమహో
ప్రాభవమున నందలి శ్రీ
శాభుఁ డహోబలసమాఖ్య రంజిలు ధృతిమై.

ఉ. ఆమహనీయశీలవినయాప్రతికల్పధరాసురేంద్రుకన్
గామినియైన మంగమ జగన్నుత తన్మహిళావతంసరా
మామణిగర్భశుక్తితలమౌక్తికయుగ్మము . . . దుతో
రాముఁడనంగ నగ్రజుఁడు రామునిఁ గొల్చినవాఁడు నాటచేన్.

* * * *

శా. రామకృపాకటాక్షసువిరాజితవాక్పటిమావిభూతి శ్రీ
రాముకథన్ ప్రచేతసచిరంతనసత్కృత మాదికావ్యమా
రామసుతానుగీతము ధరాస్థలిలోఁ దెలిఁగించినాఁడ నే
రామకవిన్ సుధీమణులు రంజిలఁగా నొనరింతు నీకృతిన్.

ఉ. శ్రీలక్ష్మీనరసింహశాస్త్రులకు నే శిష్యుండఁ దద్బోధనా
మూలస్ఫారకశేషశబ్దయతనాభూయిష్ఠసంసేవనా
శీలుండౌటఁ దదీయసత్కృపను రక్షింతుండ సద్భక్తి స
ర్వాలంకారకృతిన్ రచించితి యథావాల్మీకమన్ కావ్యమున్.

Colophon :

ఇది శ్రీమద్రామచంద్రచరణారవిందద్వంద్వకందళితస్వాంతమానసాంద్రతరధారాసారమకరందరసాపూరస్పందనతుందిలాయమానమానసేందిందిర నిరుపమకవితాధురంధర భారద్వాజగోత్రపవిత్ర విమలాపస్తంబసూత్ర ఘనగిరివేంకటగిరిభట్ట పౌత్త్ర, అహోబలసూరిపుత్త్ర సకలబుధసుకవిజనారాధనకరణవిలసచ్ఛ్రీ రామకవి ప్రణీతంబైన యథావాల్మీకంబగు నాంధ్రరామాయణమున బాలకాండమందలి యేకాదశాశ్వాసము.

End :

శా. విన్నందోడొకని తేరఁదండ్రిపని చేఁ నీమేనమామైన సం
పన్నుం డీతఁడు మైథిలాహ్వయపురప్రాంతంబు(?)వచ్చెనో
యన్నా నీ విపుడేఁగి తాతఁ గన నర్హుం (?)డౌట మాతామ [హుఁ
. . . . శత్రుఘ్నుఁడుం బోడుగఁ.

మ. మిథిలాపట్టమునందు మహాసభ మేల్మిఁ బలికెఁ దొల్లి యో.

(వి-వి.)—

అసమగ్రము. బాలకాండముకూడఁ దుదముట్టలేదు. మొదటినుండి పండ్రెండవయాశ్వాసముకొంతవఱకుఁ గలదు. సంస్కృతరామాయణమున బాలకాండము డెబ్బదియేడవసర్గవఱకే తెలుఁగుభాగము సరిపోవును. వ్రాతతప్పులు తండోపతండములు. గ్రంథపాతములు మితిమీఱియున్నవి. గ్రంథము మిక్కిలి యన్యథాభావమును బొరసినది.

వాల్మీకిమహర్షి సంస్కృతమున రచించిన రామాయణకావ్యమునకియ్యది సరియయిన తెనిఁగింపు. ఆపస్తంబసూత్రుఁడును భారద్వాజగోత్రుఁడును వేంకటగిరిభట్టపౌత్త్రుఁడును అహోబలసూరిపుత్త్రుఁడును లక్ష్మీనృసింహశాస్త్రుల శిష్యుఁడును నగు ఘనగిరిరామ

కవిచే రచియింపఁబడినది. ఈకృతి ప్రత్యాశ్వాసముతుదను మిశ్రి-
తగా బంధకవిత్వము గలదు.

R. No. 132.

Paper. 11 × 8½ inches Foll 128 Lines, 20 in a page. **Telugu.** Good.

Restored from a palm-leaf MS of the Library in 1911-12.

మార్కండేయపురాణము (ద్విపదము).

MĀRKAṆḌĒYAPURĀṆAMU (DVIPADAMU)

This is a Telugu rendering of the Sanskrit Mārkaṇḍēyapurāṇa, and is said to have been composed at the instance of certain weavers: By Narasiṁhakavi, son of Kr̥ṣṇa of Yallakara family and a disciple of Tirumala Lakṣmaṇācārya The work is dedicated to God Rājagōpāla worshipped at Komaravōlu. In the introduction the origin and the greatness of the weaver caste are described.

Complete.

Beginning.

ద్విపదము. శ్రీకమలాధీశుఁ జిచ్చిత్ప్రకాశు
ప్రాకటసచరాచరాత్మనివేశు
సుకరకుండలకర్ణు మహితాభ్రవర్ణు
సకలాత్మసంపూర్ణు సద్భావదీర్ణు

* * * *

కొమరవోలు ఘనరాజగోపాలరాయు
నుల్లంబులోపల నొగిభక్తియుక్తి
నెల్లప్పుడును నిల్పి యొఱిఁగి సేవించి

* * * *

ఘను నన్నపార్యుఁ దిక్కనసోమయాజి
ననఘు శ్రీనాథు నయ్యంబరాజు రామ
కవిని బెద్దనఁ దిమ్మకవియాదిశ్రేష్ఠ

నొగిఁ బ్రబంధము సేయ నూహించు నెడను
శ్రీమల్లికార్జున శీలంబువారు
తామరసాక్షుని దయగలవారు
పట్టైనసిరులచేఁ బరఁగు మోఁకాలి
పట్టవర్ధనులనఁ బరఁగెడువారు
బహుతరగుణగణంబుల్ బంగారువాడ

* * * *

కంటకులనువంచి ఘనతవహించి
యొంటికంబపుమేడ యొనర సాధించి
ఖానఋషివంశభవులగువారు
వాసిని ముల్లోకవాసుల కెల్ల
నెనరొప్పఁ బంచవన్నెలవస్త్రసమితి
దినచంద్రసాక్షిగా నిచ్చినవారు
కాలువసేనునిఁ
నేలఁ గూల్చిన రణసుభుజు లన్వారు

*

నలరాజసంస్థాపనాచార్యబిరుదు
లలరు శేఖరులు సద్యత్ప్రతాపకులు
పురివావాసంబు సొంపునఁ గాంచిమించి
బలియుండై కంచిలోఁ బ్రబలి వారు

* * * *

పద్మతంతువులచేఁ బ్రబలి లోకములఁ
బద్మసాలాఖ్యలఁ బరగెడి ఘనులు
మమతతో నొకనాఁడు మమ్ము రాఁబిలిచి
కొమరుపీఠంబునఁ గూరుచుండ నునిచి

వినయంబులొలయఁ సద్విభు లిట్టు లనిరి
అనఘాత్మ యెల్లకరాన్వయాంభోధి

పరిపూర్ణచంద్ర శోభనగుణసాంద్ర
నరసింహాకవివర్య నగసమధైర్య
లరిమీఱ దిరుమలలక్ష్మణాచార్య
చెలఁగుపాదాంభోజసేవాధురీణ
ప్రచురవాక్యములచే భరతసావిత్రి
రచియించితివి కవిరాజులౌ ననఁగ
విను మనఘాత్మ మావిష్ణుపం బొకటి
మనవి చేసెదను భూమండలంబునను
ననుపమశబ్దశబ్దార్థసంగతుల
ఘనులెన్నఁదగిన మార్కండేయమౌని
వరపురాణంబు గీర్వాణంబు వ్వారికి
తరముగా దిది యర్థతాత్పర్య మరయ
విను మదగావున విహితశబ్దముల
పసిఁబూసి యద యాంధ్రభాషను ద్విపద

End :

అన యఖిలాండనాయకుఁడు శ్రీధరుఁడు
దనుజసూదనుఁడు బృందారకనుతుఁడు
నిరుపమకోమలశ్రీ నిలయుం డనంగఁ
బరఁగెడు మదనగోపాలుని పేర.

కాలువసేనుఁ గడి నరంగమున
నేలఁ గూల్చిన రణనిపుణుల పేర

పద్మతంతువులచేఁ బ్రబలిలోకముల
ఘనవస్త్రనిర్మాణకలితచాతుర్యు
లనఁబొప్పుపద్మసాలాఖ్యుల పేర

కొమరవోల్ ఘనగోరాజపాలదేవు
ప్రమదదయారసపరిపూరలబ్ధ
కవితాచమత్కారగాంభీర్యధుర్యు
డవిరళయల్లకరాన్వయాంభోధి
పరిపూర్ణచంద్రుండు భద్రయశుండు
ధరఁ గృష్ణయాహ్వయ తనయనృసింహ
కవిప్రణీతంబునై కలియుగంబునను
గవిజననుత యలంకారసంగతుల

అందారఁ నీకథ యఖిలభూప్రజల
కందమై సుగుణవిహారానురాగ
కందళితానందకరమునై పరఁగు.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతతప్పు లల్పముగాఁ గలవు గ్రంథపా తములు నత్యల్పముగాఁ గలవు.

సంస్కృత భాషనున్న మార్కండేయపురాణమునకిది తెలిఁగింపు. పద్మసాలెకులుల ప్రేరణమున ఎల్లకరవంశ్యుఁడును, కృష్ణయాహ్వయుని పుత్రుఁడును, తిరుమల లక్ష్మణాచార్యుల శిష్యుఁడును, నగునరసింహకవిచేఁ గొమరవోలు రాజగోపాలదేవునికిఁ గృతిగా రచియింపఁబడినది. కవి యేకులపువాఁడో తెలియదు.

ఒంటికంబపు మేడను సాధించిరనియుఁ గాలువసేనుని యుద్ధరంగమునఁ జంపిరనియుఁ బక్ష్మతంతులచే జయించిరనియు భావనఋషి వంశ్యులనియుఁ బద్మసాలెలనుగూర్చి మఱియుఁగొన్ని విశేషములు తెలుపఁబడినవి. ఉదాహరింపఁబడిన గ్రంథభాగములను జూచునది. గ్రంథాంతమున నాల్గుపుటలలో భావనఋషిమీఁది మంగళారతి వ్రాయఁబడినది.

R. No. 133.

Paper, 11 × 8¾ inches. Foll. 109 Lines, 20 in a page. Telugu Good

(*a*) యోగీంద్రవర్యశతకము.

YŌGĪNDRAVARYAŚATAKAMU.

Foll. 1*a*—24*b*.

Restored from the palm-leaf MS described under R. No. 28 *ante* in 1911-12.

Complete

(వి-కి.)—

సమగ్రము. ప్రాంతతప్పులు కలవు. గ్రంథపాతములు కలవు.

ఇది నెం 27 రున వర్ణింపబడిన గ్రంథమేగాని వేఱుగాదు.

(*b*) వేంకటేశ్వరవిలాసము.

VEṄKAṬĒŚVARAVILĀSAMU.

Foll. 26*a*—108*a*.

Restored from the MS described under R. No. 37 *ante* in 1911-12

Incomplete

(వి-వి.)—

అసమగ్రము. ప్రాంతతప్పులు కలవు. గ్రంథపాతములును కలవు.

ఇది నెం 37 రున వర్ణింపబడిన గ్రంథమే. ఆప్రతినిబట్టియే యిది వ్రాయబడినది.

R. No. 134.

Paper 11 × 8¾ inches Foll 25. Lines, 20 in a page. Telugu Good.

Restored from a palm-leaf MS. of the Library in 1912-13.

సర్వలక్షణశిరోమణి (దశమోల్లాసము).

SARVALAKSANAŠIRÔMANI (TENTH ULLÂSA)

This MS. contains the tenth Ullāsa of Sarvalakṣaṇaśirōmaṇi, which is a comprehensive treatise on Telugu grammar, prosody, poetics, etc. The author of the work is Ganapavara Vēṅkaṭakavi, who is stated to be a disciple of Perumbūdūr Yatirāja and to have composed also Prabandharāja-Vēnkātēśvaravilāsa. The work is dedicated to God Vēṅkatēśvara worshipped on the Tirupati hill. The chapter contained in this MS. deals with Dvirūpa, i.e., words like those contained in Harṣa's Dvirūpakōśa which deal with words having two or more than two different forms.

Beginning:

క. శ్రీభామానస్తోక్తిక
గాభవనజమందహాసధాగధగ్రే
శోభితశుభతనురుచకు
భాభోగవిలాస! వేంకటాచలవాస!

సీ. సరసాశుమధురవిస్తరము లేకదినప్ర
బంధనిర్మాణప్రభావశక్తి
గత లేఖినీపద్యసంధానపటిమ చి
త్రసమస్యాపూరణము త్రిపాద
సంఘటనయు నిరోష్ఠ్యమ్ము సచ్ఛాఖ వాక్య
ములును వ్యస్తాక్షరములు (?)
నల్లంట్లు(?) వాగ్గోపనమచలజిహ్వక (?)
(?) లుకమ్మచదువవర్ణ

గీ. సమితియింతని తెలుపు ప్రజ్ఞ యురువవ
ధానములు నాదిగా దగు చిత్రవిధ మార్గ్య
లక్షణ మెఱింగి సరిలేని లక్షణకవి
యన్నకవి వేంకటపతినా నలరుకవిస.

క. సమకాలమువారలు తమ
తమమచ్చలకు మిగుల సమ్మతం బని మత్కా
వ్యములందలినుడులు ప్రయో
గము కు ండుకొనుచుఁ బొగడఁగాఁ దగు సుకవీ.

గీ. సంధులను దత్సమముల నా శబ్దములను
నుపపదప్రత్యయమ్ముల నొనరుశబ్ద
ములు విభక్తులఁ గ్రియలను గలుగుశబ్ద
ములు ద్విరూపాదులగు శబ్దములను గూర్చి.

సీ. గ్రాంథికగీర్వాణద్విరూపకోశమునకుఁ
  బ్రతిగఁ గవుల కుపకృతిగఁ బూర్వ
సత్ప్రయోగంబులు సర్వంబుఁ గాంచి ప్ర
  పంచము బ్రహ్మ నిర్మించినగతి
నతులితాంధ్రోక్తిమయప్రపంచమ్మున
  కొకత్రోప సేయ నుద్యుక్తుఁడ నయి
వృత్తముల్ వచనంబు వెడలించి సీసకం
  దములు గీతులును బద్యములు నూట

గీ. యిరువదిగ జిగిబిగినను (పె?)నయఁ జల్లి
పూదె లెందేని రానీక యైమనాళ్ల
సరసతాంధ్రద్విరూపకోశమ్ము నీదు
పేరఁ జేసితి వినుఁడు శ్రీవేంకటేశ!

క. తెనుఁగు ఋషిప్రోక్తముగా
దని, యాకర మెందు లేనిదని, పలెక్రిడిమం
దుని వెట్టి మాన్పమం దగు
ననువొందుద్విరూపకోశ మహీశైలేశా!

క. ఇది గలదో లేదో యను
మదిలోపలిసంశయంబు మాత్సర్యంబుఁ
వదలిచి కవు లిందును గల
విధమున రచియింప దారి వేంకటశౌరీ!

సీ. కలిమి కల్మి యనంగ బలిమి బల్మియన జూ
టులు జూట్లు నాఁగ వేడుకలు వేడ్క

* * * *

End:

సీ. మహిలోపల నిది శ్రీమత్పెరుంబూదూరి
యతిరాజగురు కరుణాతిలబ్ధ
మహితాంధ్రకవనసామ్రాజ్య . .
. . . . . న్వయార్ణవశశాంక
వాసిష్ఠగోత్రభవ్యాశ్వలాయనసూత్ర
మాసద్వ్రుక్ష్మంగమాంబాసమేత
గణపవరాన్వయఖ్యాతిమజ్జనకరా
పాలమేల్మంగాదయాంతరంగ
గీ వేంకటేశాంకితంబుగ వేంకటపతి
రచితసర్వలక్షణశిరోరత్నకృతికి
రూఢిగఁ దనర్చునాంధ్రద్విరూపకోశ
మన వెలయు నశోమోల్లాస మసమలీల.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతతప్పులు లేకపోలేదు. గ్రంథపాతము లొండురెండు గలవు.

ఇది గణపవరపువేంకటకవీశ్వరునిచే రచియింపఁబడిన సర్వలక్షణశిరోమణి యను విపులాంధ్రలక్షణగ్రంథమందలి పదియవ యుల్లాసమగు ద్విరూపకోశము. శ్రీహర్షుని సంస్కృతద్విరూపకోశమును బోలు నీగ్రంథమున ద్విరూపపదములు మొదలు నశోరూపపదములవఱకు నిరూపింపఁబడినవి. గ్రంథకర్త పెరుంబుదూరియతిరాజగురుశిష్యుఁడు. ప్రబంధరాజవేంకటేశ్వరవిలాస మీవేంకటకవికృతియే. ఈసర్వలక్షణశిరోమణి తిరుమలవేంకటేశ్వరునకు సమర్పింపఁబడినది. సర్వలక్షణశిరోమణి యెన్నియుల్లాసములు గలదో, ఏయే యుల్లాసముల నేయేవిషయములు ప్రతిపాదింపఁబడి

నవో తెలిసినది కాదు. ఈ గ్రంథమున ద్వితీయోల్లాసము గుణిఘంటు నీ పుస్తకశాలలోఁ గలదు. దానినే వెంకటేశాంధ్రమందురు ఉదాహృతపద్యములఁ బట్టి గ్రంథకర్త బ్రహ్మల వెలుంగ నగును.

R. No. 135.

Paper 11 × 8¾ inches Foll. 33. Lines, 20 in a page Telugu Good

Restored from a palm-leaf MS. of the Library in 1912–13.

లీలావతి.

LĪLĀVATI.

This is a Telugu rendering of Bhaskarācārya's Sanskrit mathematical work of this name : by Vallabhārya *alias* Kavidēvēndra, son of Rāghavasūri and grandson of Kōdūri Yarrayāmātya of Hāritagōtra The author was a disciple of Prabōdhānandaguru, and the work was composed at the instance of Bommalāṭa Kaḷayārya, who was an officer in the courts of Kṛṣṇadēvarāya and Acyutadēvarāya and a disciple of Kumāratātayārya. Here and there one can glean historical information from the work, It contains also illustrative problems and a statement in figures of the data involved in the problems.

Incomplete, contains Āśvāsas 1 to 3 complete.

Beginning:

క. హరిహరహిరణ్యగర్భుల
వరదుల జల(?)గభగభవాని(?) వాణీకాంతే
[illegible]
. కరుణకును సుకవిజనులకును వినతుఁడనై.

సీ. . . . . తుఁడ
సుజనహితుఁడ నాపస్తంబసూత్రకలిత
హారితగోత్రపయోధినీహారకరుఁడ
నలఘుచరితుఁడ వల్లభామాత్యుఁడ నేను.

ఉ. శ్రీనరసింహానందను నరిందమవిక్రముఁ గృష్ణరాయభూ
జానిని వెండియుం దదనుజన్ముని నచ్యుతదేవరాయనిన్
దా నధికార్హుఁడై కొలిచి తద్దయు మన్నన గాంచి మించువి
ద్యానిధిబొమ్మలాటవిరుపాధిపు కాళనపార్థనంబునన్.

* * * *

క. అని పొగడ గణకు లౌ నా
నన సంస్కృతభాష భాస్కరాచార్యులు చె
ప్పినపాటిగ లీలావతి
యొనర్తుఁ దెనుఁగున . . .

సీ. నరసనరేంద్రనందనుఁడైన యచ్యుత
దేవరాయక్ష్మాపదృష్టిఁ జేసి
ఆందోళికారూఢుఁ డగుచు (?) బొమ్మ
లాటకాళఁడు వేడ్క నర్థరాశి
లో నాత్మగురునాథుఁడైన కుమారతా
తాచార్యవర్యున కర్థమిచ్చె
ద్విజులకు (శే ?)షత్సశీయముల్ రెండిడి
శేషపాదము కవిశ్రేణి కొసఁగె

గీ. స్నేహమునఁ దనచెలులకు శేషనవమ
భాగపంచకమంతయుఁ బంచిపెట్టెఁ
గవిమహేంద్రున కర్పించె మిగిలినట్టి
వేయునూఱు పదాఱెంత విత్తరాశి.

End:

షట్ప్రత్యయకరణసూత్రము. పద్యములు ఆ౫౫.

* * * *

ఉద్దేశ్యము. క క్రమమున మధ్యకుఁ జెప్పుము
సమార్ధసమవిషమవృత్తసంఖ్యలుఁ బ్రస్తా

రము నష్టవిధానోద్ది
ష్టము లెవ్వి లగక్రియలును షట్ప్రత్యయముల్.

* * * *

మధ్యమములోన, లగలయెన్నో వృత్తం అంటేను—అపరవృత్తము అన్న గాి ల గక్రియ, ఏకగురువ్యస్తులు. 3, ద్విగురువ్యస్తులు, 3, త్రిగురువ్యస్తులు(?) ఇట్లేకలఘువ్యస్తులు 3, ద్విలఘువ్యస్తులు 3, త్రిలఘువ్యక్తి ౧, సమవృత్తసంఖ్య ౮, ఈ ప్రకారాననే యిరువదియారూ ఛందాలకున్నూ షట్ప్రత్యయాలు.

Colophon:

ఇది శ్రీపరమహంసపరివ్రాజకాచార్య ప్రబోధానందశ్రీచరణసద్గురుచ్ఛాత్ర హరితగోత్ర కోడూరు యెల్లంగామాత్యపౌత్ర రాఘవసూరిపుత్ర కవిదేవేంద్రాపరనామధేయ సుజనవిధేయ సహజధైర్య వల్లభార్యవిరచితంబైన లీలావతియను పాటీగణితంబునందు శ్రేఢ (శ్రేఢీ?) వ్యవహారము సమాప్తము.

(వి-వి.)—

అసమగ్రము. శ్రేఢ (శ్రేఢీ?) వ్యవహారాంతమువఱకుఁ గలదు. అల్పముగా వ్రాఁతతప్పులును గ్రంథపాతములును గలవు.

సంస్కృతభాషను భాస్కరాచార్యునిచే రచియింపఁబడిన లీలావతి యను గణితశాస్త్రమున కిది తెలిఁగు. కవిదేవేంద్రాపరనామధేయుఁడును, ప్రబోధానందగురుశిష్యుఁడును, హరితగోత్రుఁడును, కోడూరి యెల్లనామాత్యపౌత్రుఁడును, రాఘవసూరిపుత్రుఁడును నగు వల్లభార్యునిచే రచియింపఁబడినది. శ్రీ కృష్ణదేవరాయలవారియు, నచ్యుతదేవరాయలవారియు నాస్థానమున నుద్యోగియై పేరొందిన బొల్లాటరాజయార్యుఁ డేతత్కృతిరచనమునకుఁ బ్రేరకుఁడు. ఆతఁడు కుమారతాతార్యుని శిష్యుఁడు. గ్రంథమున మఱియుఁ గొన్ని చరిత్రాంశములు దొరకఁగలవు. ఈ గ్రంథమున నంకవిన్యాసముతో నుదాహరణములుగూడఁ జూపఁబడినవి.

R. No. 136.

Palm-leaf. 14 × 1¼ inches. Foll. 75. Lines, 6 in a page. Telugu. Injured.

Presented by M. Subba Rao of Rajahmundry in 1912-13.

వసుచరిత్రము—సవ్యాఖ్యానము.

VASUCARITRAMU WITH COMMENTARY.

The text here is the same as the one described under R. No. 34 *ante*. The name of the commentator is not given in the portion contained in this manuscript.

Contains only a portion of the fourth Āśvāsa.

Beginning :

క. శ్రీరంగరాయకలశాం
భోరాశిసుధాసహాయు భూభువనధురా
ధౌరేయ సీరగోష్ఠీ
ధీరాద్భుతసాంపరాయ తిరుమలరాయా.

శ్రీరంగరాయ+సహాయ. శ్రీరంగరాయ, శ్రీరంగరాయఁడ
నెడు, కలశాంభోరాశి=క్షీరసముద్రమునకు, సుధాసహాయ=చం
ద్రుఁడైనవాఁడా! భూభువనధురాధౌరేయ, భూభువన=భూలోక
మునకు, ధురా-భారమునకు, ధౌరేయ=ధురంధరుఁడైనవాఁ
డా!

End :

సీ. అనుఁగుఁదమ్ములఁబాసి కనుసన్నల మెలంగు
నిందిరఁద్రుణముగా నెంచునట్టి

* * * *

అనుఁగుఁదమ్ములఁబాసి=ప్రియానుజుల నెడఁబాసి, కనుసన్నల
మెలంగు=ఆజ్ఞావశవర్తియై ప్రవర్తించుచున్నట్టివంటి, ఇందిర=లక్ష్మీ
కాంతను.

(ఓ-ఓ.)—

మొదలు లేదు. చివర లేదు. నాల్గవ యాశ్వాసము కొంత భాగమువఱకే కలదు. వ్రాఁత ముద్దులు గూర్చుచున్నది. తప్పులు లేవు. శైథిల్యము గ్రంథపాతములును గలవు.

రామరాజభూషణకవిరచిత మగు వసుచరిత్రమున కిది వ్యాఖ్యానము. ఎవరిచే రచియింపఁబడినదో పై రేమో యీ గ్రంథభాగమును బట్టి గుర్తింపరాదు.

R. No. **137**.

Palm-leaf. 17¾ × 1¼ inches. Foll. 374. Lines, 5 in a page. Telugu. Injured.

Presented by M. Subba Rao of Rajahmundry in 1912–13.

ఉత్తరరామాయణము.

UTTARARĀMĀYAṆAMU.

This Prabandha in eight Āśvāsas is a Telugu rendering of the Uttarakāṇḍa of Vālmīki's Rāmāyaṇa. The author of the Telugu work is Pāparāju, son of Kankanti Appayāmātya, a Niyōgi Brahmin of the Ārvēla community. The author states that he composed this work with the assistance of Puspagiri Timmakavi and that he also composed a Yaksagāna named Visṇumāyāvilasa. A work of this same name in the Dvipada metre is also known to have been composed by a younger brother of Pāparāju.

Complete.

Beginning:

శా. శ్రీగాధానగరీవిలాసము దొరయుర సిరుల్ కేజోరమ్యశ్రీ
రారాజన్యకాంతి రాఁజెలిచి తద్రాజేంద్రబింబాననా
[గనా
స్త్రైరాం (?) నూరము చేఁ గృతార్థుఁడగుచుం జెల్వొందు గోపాం
జారగ్రామణి కృష్ణు గీవృత మహైశ్వర్యంబు మా కెప్పుడున్.

గీ. శ్రీ వెలయ నున్న విష్ణుమాయావిలాస
యక్షగానంబు మాకై సమగ్రముగఁ
జేసి తది యాదిగా మేము నీసుధాను
వాకురాలఁ జొక్కి యున్నార మనఘ.

మ. హనుమద్వ్యపదారవిందమకరందానందసేవందరా
త్మ ననేకాంధ్రకృతిప్రకల్పనసమర్థా బంధుకల్పా
ర్యానిసత్పుత్రుఁడ వాగ్వాక్యకవిత ప్రౌఢిన్ మత్ప్రహృష్టశ్రోత్రబ్రో
ద్ధున నేఁ బిల్చి బ నన్నకిఁ సంతోషంబునన్ దెల్పినన్.

ను. అతఁ డానందముఁ జెంది నన్ను గని యానంద్జుఁడు వాపైడికిన్
గృతావర్ణాంచితరత్నమబ్బినగతిన్ సీవు వాగ్ర్వైభవమున్
సేయఁగ నోడఁ గురాముకథకున్ స్వామిందు రా జౌటఁ బ్ర
స్తుతిగావింపఁగ మాకుశక్యమె భవత్పుణ్యప్రభావోన్నతుల్.

గీ. అని కిరీటికి శౌరి తో నాటుట్లు
లక్ష్మిహరికవి సాహాయ్య మాచరింప
గృతి నొసర్పంగ బూనగ నయుగ మొదట
నెంతు మద్వంశవిస్తర మొప్పఁ గరన.

గీ. విమతగర్వాపహారు లాత్రేయలవాక
లక్ష్మియుఁ ద్రేయవారిలో నలఘుకీర్తి
వెలయు శ్రీవత్సగోత్రాగవింద హరి
మహితగుణశాలి వల్లభామాత్యహాలి.

గీ. లక్ష్మీమాంబయు
వల్లభ నామ ప్రధానవర్యుఁడు కనియెన్
బల్లవబాణాకారున్
హల్లకహితకీర్తిధారు నయ్యనభైరున్.

క. అయ్యనవద్యగుణావని
యయ్యనమంత్రిమణి నరసమాంబ వివాహం
బయ్యె నహోర్యకుమారిని
నెయ్యంబునఁ బెండ్లియైన నెలతాల్పురహిన్.

* * * *

క. ఆనరసమాంబగర్భాం
భోనిధి నమృతాంశుచందమున దానయశో
నూనవిభావిభవైకని
ధానం బగు నప్పయప్రధానుఁడు పొడమెన్.

* * * *

క. జననుతుఁ డయ్యప్పఘనుం
డనఘుఁడు చిదురూరినరసయకుఁ దిమ్మమకుం
దనుజామణియై గుణములఁ
బెనుపొందెడు నరసమాంబఁ బెండిలియయ్యెన్.

* * * *

క. అన్నరసమాంబయందు స
మున్నతగుణుఁ డప్పనార్యముఖ్యుఁడు గనియెన్
సన్నుతుని బాపరాజా
ఖ్యు న్నరసింహాభిధానుఁ గులము వెలయఁగన్.

గీ. వారిలోఁ బాపరాజాఖ్యవనెగన్న
వాఁడ నేఁ బూర్వకృతపుణ్యవాసనావి
శేషమునఁ గృష్ణదేవునిఁ జెలఁగి కొలిచి
తత్కృప మహాకృతి యొనర్పఁ దలఁచినాఁడ.

End:

క. ఎందాఁకఁ జెలఁగు వేదము
లెందాఁకం దివిఁ జరించు రిందుఁడు సూర్యుం
డెందాఁకఁ గులగిరులు దగ
నందాఁకం బొసఁగు కిమ్మహాకావ్య మిలన్.

మాలిని. సరసిజదళనేత్రా చారుసౌవర్ణగాత్రా
గరుడజవన పత్రా కాలభిత్పంకపత్రా
చరణవినతమిత్రా శాత్రవధ్వాంతమిత్రా
కరధృతఘనగోత్రా కంజవిద్వేషిగోత్రా.

Colophon:

ఇది శ్రీమదనగోపాలకృపాలలితకటాక్షవీక్షాసమాసాదిత చతుర్విధానవద్యకవితావిద్యావధానాధునాతనభోజరాజ సకలవిద్వజ్జనాభివర్ణితోదీర్ణవితీర్ణివైభవాధఃకృతరాజరాజ రాజయోగసామ్రాజ్యలక్ష్మీవిలాసధురంధర గంధవసభాంతర స్తవనీయనయకళాయుగంధర బంధురవనీషావిశేషసంధానవసుంధరాధర శోధితాగణిత గణితశాస్త్రరత్నాకర వినయాదికగుణరత్నాకర కంకంటివంశపయఃపారావారపరిపూర్ణరాకాసుధాకరాప్పయామాత్య సంక్రందననందన విజ్ఞానవిభవవిజితసనందన విష్ణుమాయావిలాసాభిధాన యక్షగాననిర్మాణప్రవీణతానిధాన పాపరాజప్రధానప్రణీతంబయిన శ్రీమదుత్తరరామాయణంబను మహాకావ్యంబునందు సర్వంబును సప్తమాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత చక్కనిది. తప్పులు లేవు. శైథిల్యము గ్రంథపాతములును గలవు.

వాల్మీకిరామాయణపు టుత్తరకాండమున కిది తెలిఁగింపు. గ్రంథకర్త కంకంటి పాపరాజు. ఆర్వేలనియోగి బ్రాహ్మణుఁడు. అప్పయామాత్యునికుమారుఁడు. విష్ణుమాయావిలాస మను యక్షగానమును రచియించినవాఁడు. సమీరకుమారవిజయమను రచియించిన పుష్పగిరితిమ్మకవి కీకవి మిత్రము. ఆకవి తోడ్పాటుననే యీ గ్రంథము రచియించినట్టు పాపరాజు చెప్పుకొన్నాఁడు. తిమ్మకవియే యేతద్గ్రంథమును రచించెననియు, ధనలోభముచే బాపరాజు పేరఁ బ్రకటించెననియుఁ గింవదంతి కలదు. నిజ మెంతో!

విష్ణుమాయావిలాస మనుద్విపదకృతి యొకటి యీ పాపరాజుతమ్ము నిచే రచింపబడినదికలదు.

R. No. **133** (of the Sanskrit part)

Śrītāla. 10¼ × 2 inches Foll. 50. Lines, 11 in a page Telugu
Injured.

Purchased in 1910-11 from K Rāmasāmi Ayyaṅgār of Magadi, Mysore province

(*d*) రత్నపరీక్ష.

RATNAPARĪKṢA

Foll. 40*a*—50*b*

Same as the work described under R No. 29 *ante*

Incomplete.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత యొకరీతి నున్నది. తప్పులు గలవు. శైథిల్యము కలదు. గ్రంథపాతములును గలవు.

ఇది నెం ౨౯ రున వర్ణిత మగు గ్రంథమే కాని వేఱుకాదు.

R. No. **194** (of the Sanskrit part)

Palm-leaf 15¾ × 1¼ inches Foll 33 Lines, 5 in a page. Telugu.
Much injured.

Purchased in 1910–11 by Prayaga Sītārama Śastri of Guntur

(*c*) ఆంధ్రనామసంగ్రహము.

ĀNDHRANĀMASAṄGRAHAMU

Foll. 17*a*—19*b*.

Same as the work described under R No 1(*a*) *ante*

Incomplete.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత తిన్ననిదికాదు. తప్పులు, శైథిల్యము, గ్రంథపాతములు, కలవు.

ఇది నెం ౧ (*a*) రున వర్ణిత మగు గ్రంథమే కాని వేఱుకాదు.

R. No 324 (of the Sanskrit part)

Paper. 6×4¼ inches Foll 42 Lines, 20 in a page Telugu. Good.

Purchased in 1910-11 of Potturi Laksmayya of Guntur

(*a*) భక్తిబోధకమగుసువ్విపాట.

BHAKTIBODHAKAMAGUSUVVIPATA

Fol. 1

This song explains in metaphorical language the chief tenets of the Śrīvaisnava religion, the soul being here compared to husked rice; and it is intended to be sung especially by the grain-huskers while they are engaged in removing the husk from the grain

Complete

Beginning:

ఘనమైన శరీర మనె కుందెనా లోనా. అద్దనైన బద్ధజీవు లను కొలుచూ నించి కదలని గురుసేవ రోకలిచేత బూని పాద లేటి దురహాంకారము పొట్టూడదంచి సువ్వి సువ్వన్న లాలీ సువ్వి న్నలాలీ సువ్వన్ని పాడరె మా శ్రీరామానుజుల తిరుమంత్ర మనె మంచి మొరమునా నించి దురితంపు కామక్రోధము పొల్లుగా జెరిగి సరగూన ద్వయమనె జల్లెడబట్టి, మఱి అన్యశేషమనె మెఱికలటు దీసి—

End:

అపుడాళ్వందారులు నాథమునూలు, ఇపుడు మాతిరువెంగళ ప్పాడై యొసగె సేనాసేనాదు లాగగించిన శేషాయూ ఆనమ్మ యాళ్వారులారగించిరి శేషాభృత్యుడనైన నేను సేవించగంటి శేషా ప్రసాదములు సేవించగంటి సువ్వి సువ్వన్నలాలీ.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంతతిన్నది. తప్పులు కలవు.

ఈ సువ్విపాట శ్రీవైష్ణవమతప్రకారను భక్తిని దెలుపుచున్నది.

(*d*) జీవైక్యబోధము:

JĪVAIKYABŌDHAMU.

Foll 4*b*—7*b*.

This is a lecture in verse addressed to the individual soul informing it of its identity with the Supreme Soul

Complete

Beginning:

ద్వి. ఆలకింపుమి జీవ! ఆత్మైక్యరీతి
మూలము నీకు నే ముచ్చట వలెను
దేటగాఁ జెప్పెదఁ దెలియంగ వినుము

End:

వివరించి నామాట విశ్వసించినను
నీవె బ్రహ్మంబవై నెగడెదు జీవ
ఇతరమతంబుల నితరమార్గముల
నిట్టిమైక్యపుమార్గ మిది గల్గఁబోదు
వట్టిమాటలు గావు వైభవములు (?) గావు
నామాట నమ్ముము నయముతో జీవ
జిహ్వాగ్రిముయనకు జడంటనీరీతి (!)
భవపాశనిర్ముక్తభవ్యుండ వగుదు
విది నిశ్చయంబుగా నెఱుఁగుమి జీవ

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది, విగ్దష్టము గాదు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఈ ద్విపదమునందు, అద్వైతవేదాంత విషయము ప్రతిపాదింపఁ బడినది. రచించినవారి పేరిందు లేదు.

(e) పంచీకరణము.

PAÑCĪKARAṆAMU

Foll. 7b—17b

A Vedantic tract in colloquial Telugu explaining how the ninety-six principles may be evolved out of the five elements, viz., earth, water, light, air and ether

Complete.

Beginning:

పరాత్పరమందు పరం ; పరమందు శివం ; శివమందు శక్తి ; శక్తియందు నాదం ; నాదమందు బిందువు ; బిందువందు సదాశివం ; సదాశివమందు మహేశ్వరుం.

End:

ఇంక, శరీరాలు రెండు : స్థూలం సూక్ష్మం. స్థూల మనగా అవయవాలు కలిగిన ప్రతిమాకారం. సూక్ష్మ మనంగాను జ్ఞానేంద్రియాలు ౫ న్ను కర్మేంద్రియాలు ౫ న్ను అంతఃకరణాలు ౪ న్ను ప్రాణవాయువులు ఇవి కూడినది. సూక్ష్మశరీరము ఈ రెంటి తోటింటి విడిచినదిక్కన్నను భోగసిద్ధి. అంతు తత్త్వాలు ౯౬ శ్రీగురు బ్రహ్మణే నమః.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్ననిది, తప్పులు కలవు. శైథిల్యగ్రంథపాతములు లేవు.

తొంబదియారూ తత్త్వముల పంచీకరణక్రమ మిందు వ్యావహారిక వచనమునం దెలుపంబడినది.

R. No 393 (of the Sanskrit part)

Palm-leaf. 14⅜ × 1¼ inches. Foll 14. Lines, 5 in a page. Telugu. Good

Purchased in 1911-12 from C Viśvanātha Śāstrigāru of Vizianagaram

(*b*) గణితము.

GAṆITAMU

Foll. 13*a*—41*a*

This manuscript contains the sixth and the seventh chapters of a mathematical treatise The sixth chapter deals with geometry and the seventh with excavation (*i. e*, cubical measurements). This may perhaps form part of Pāvulūri Mallana's treatise and may thus be indebted to the Sanskrit Gaṇitasārasaṅgraha, seeing that in this latter work the subjects dealt with in the sixth and the seventh chapters are the same as those of the work under notice

Incomplete.

Beginning:

క. ధాత్రిం బుంగతనరచిత
క్షేత్రంబులు సూచి వానిఁ జెప్పెదు నోజా
సూత్రము లేర్పడ నంబుజ
నేత్ర సరస్వతికి మ్రొక్కి నిరుపమభక్తిన్.

వ. అందుఁ బూర్వపంచకమందు మిశ్రగణితంబుఁ జెప్పెదఁ దదనంతరంబు సప్తక్షేత్రగణితవ్యవహారంబు చెప్పెదు నది యెట్టి దనిన.

*   *   *   *

క. ధారుణిఁ బూర్వపుగణితము
లారంగాఁ జూచి వెలయ నందు ససారం
బారయ నభివర్ణించెద
నేరుపుతో హరుని దలఁచి నిరుపమభక్తిన్.

End:

*   *   *   *

క. పరమాణు రేణుకణమును
బరువడితో దోఁచుతలయుఁ బదపడి వ్రీహిన్
అరయఁగ నెనిమిదిగుణములఁ
బరఁగఁగ నంగుళ మనంగఁ బర్వతనాథా.

ప్రతులుకూడే లక్షణము.

సీ. ప్రతులు లెక్కలు పరస్పరహతమైనచో
నరనరపాతిక పరఁగనిలుపు
అరకుఁ బాతికకును బరక యాపరకకు
నరకు వీసము వీస మందుసగము
పరగును మువ్వీస మరఁజెంప నరకును
వీసంబునకు నర వీస మయ్యె
నరవీస మగఁ జెంప నగుఁగాని కానికి
నరకు నానర కాని వరుస నయ్యె
పాతికకు బాతికవీసమేర్పరచు ?

గీ. వీసమునకు బాతికయుఁ జెంచ తెలియు...
కానికిని బాతికకు చిరకానియయ్యె
నరకు ముక్కాలికిఁ గాని నగయు నయ్యె
గణితపండిత వినుమిది గణితమతము.

(వి-వి.)—

గ్రసమగ్రము. మొదలు లేదు. చివర లేదు. వ్రాఁత తిన్ననిది. తప్పులు గలవు. గ్రంథపాతములు లేవు.

ఈ గణితగ్రంథ మెవరిచే రచింపబడినదో పేరేమో తెలియ వచ్చుట లేదు. షట్త్రింశత్క్షేత్రగణితమనియు, ...గణితమనియుఁ గొంతభాగములు, అంకవిన్యాసముతోను, స్వరూపవిన్యాసముతోను గలవు. పావులూరి మల్లనార్యుని గణితములోని భాగము లన్నో? ఇందలి పద్యములు కొన్ని శివసంబోధనములుగా నున్నవి. మఱి కొన్నింట సంబోధనములు "గణితజ్ఞా" ఇత్యాదివిధముల నున్నవి. వేఱు వేఱు గణితగ్రంథములనందలి పద్యములు గొన్ని యిందున్నట్లు తోఁచుచున్నది.

R. No. 490 (of the Sanskrit part).

Palm-leaf $10\frac{3}{4} \times 1\frac{5}{8}$ inches. Foll. 32. Lines, 5 in a page. Telugu.
The right ends of the leaves have been bitten apparently by rats.

Presented in 1911–12 by C Viśvanātha Śāstrigāru of Vizianagaram

(*a*) మంత్రసారార్థదీపిక.

MANTRASĀRĀRTHADĪPIKA.

Foll. 1*a*—11*b*.

A Śrī-Vaiṣṇava religious tract written in colloquial Telugu explaining the meaning of the eight-syllabled Mantra addressed to Viṣṇu as Nārāyaṇa.

Complete.

Beginning:

శ్లో. అర్థపంచకతత్త్వజ్ఞాః పంచసంస్కారసంయుతాః ।
ఆకారత్రయసంపన్నా మహాభాగవతాస్స్మృతాః ॥

అనేస్మృతిప్రకారంచేతను వేదాంతతాత్పర్యము నిశ్చయించేది యెట్లన్నను పంచసంస్కారము ను సదాచార్యులు సచ్ఛిష్యులకు ప్రసాదించినను యెరిగివుండినవారు శ్రీమహాభాగవతులు అట్టి సదాచార్యులు యొసంగపటించినక్రమం బెట్లన్నను—

End:

శ్రీమహాభాగవతాభిమానమే పరమప్రాప్యమని నమ్మియుండుట. ఇట్లి పరంపరారహస్యముగాను పలుకబడిన మంత్రసారార్థదీపిక సంపూర్ణ మాయెను ఎంబెరుమానారు తిరువడిగళే శరణము.

(వి-టి.)—

సముగ్రము. వ్రాత చిన్ననిది. తప్పులు శైథిల్యము గ్రంథపాతములు గలవు.

మంత్రసారార్థదీపిక యను నీగ్రంథమున శ్రీవైష్ణవమతప్రతిపాద్యమగు ప్రపత్తిని వెల్లడించు నష్టాక్షరీమంత్రమునకు వ్యావహారికపు దెలుగున విపులముగా నర్థము వివరింపబడినది.

AUTHOR INDEX

OF THE

TELUGU PART OF THE TRIENNIAL CATALOGUE OF MANUSCRIPTS

	R. NUMBER
Anantabhūpāla, Tupākula—	
Bhagavadgīta (Prose)	19
Bhārata (Prose)	115
Anantāmātya—	
Bhōjarājīya .	50 (d)
Anantanārya—	
Gādhēyōpākhyāna ...	18
Anantaya—	
Śēsāryōdāharana	126 (c)
Appakavi—	
Appakavīya	2
Ayyalabhaṭṭu and Bhāskarakavi—	
Bhāskara-Rāmāyana (Yuddhakānda)	93
Bāparāju, Dantulūri—	
Mūrtitrayōpākhyāna	50 (a)
Bāpirāju, Nanḍūri—	
Vighnēśvaracaritra	65
Bhadrabhupāla—	
Sumatiśataka	15
Bhairavakavi—	
Ratnaśāstra	29, 128 (p), 133 (d) (Skt. pt.)
Bhāskarācārya—	
Vāsavīmāhātmya	91
Bhāskarakavi and Ayyalabhaṭṭu—	
Bhāskara-Rāmāyana,	23, 921, 93

	R. NUMBER
Bhavānīśankara, Idulapalli—	
Dharmakhanḍa	42
Bhīmakavi, Vemulavāda—	
Jyantisphalagrantha	14
Dhūrjaṭikavi—	
Krsnarāyavijaya .	7
Ellayakavi—	
Candratārāvilāsa	130
Errana—	
Kokkōka	6
Ganapaya—	
Vāstusārasaṅgrahalaksana	118
Garngulāl—	
Rasajñānisimhapañcavimśati .	
Gaṭṭuprabhu—	
Śarabhāndēśvara	10
Haridāsa—	
Kubjākrsnavilāsa .	110
Jaggakavi, Kūcimañci—	
Subhadrāparinaya	57
Kāmarāju—	
Gōvyāghracaritra ...	44
Khadiripati—	
Śukasaptati .	89
Kōdanḍarāmakavi, Cintaguṇṭa—	
Sunandāparinaya	76 (b)

	R. NUMBER
Kondaya—	
Yōgīndravaryaśataka	27, 28, and 133 (a)
Kondaya, Yellaganti—	
Bhinnapiakīrnādigamtamulu	114
Kṛṣnakavi—	
Śakuntalāpariṇaya	76 (a)
Kṛṣnakavi Cerukumūdi—	
Śṛngārarāghava	121
Kṛṣnamūrtiśāstri, Śistu—	
Harikārikāvalivṛtti	124 (a)
Kumāradhūrjaṭi—	
Kṛṣnarājavijaya	7
Laccayakavi, Krottapalli—	
Dāśarathivilāsa	99
Lakṣmaṇakavi, Paidipāti—	
Āndhranāmasangraha	4 (a), 104 (c) (Skt pt.)
Lakṣmaṇakavi, Pindiprolu—	
Lankāvijaya	79 (a)
Lakṣmaṇakavi, Yēnugu—	
Rāmēśvaramāhātmya	66
Lakṣmīnṛsimhakavi	
Āndhrakaumudi	124 (b)
Lakṣmīpati—	
Mahābhāratakūlankaṣa	112
Lingakavi, Addanki—	
Sasyānanda	125 (b)
Mallana, Praudhakavi—	
Rukmāṅgadacarita	128 (n), (r)
Mallanārya—	
Śrīrāmastavarāja	6, (a), 32, and 60
Mallāreddi—	
Saṭcakravarticaritra	51, 52, 71, and 72
Mallaya and Siṅgaya—	
Prabōdhacandrōdaya	50 (c)
Mallikārjuna, Mikkili—	
Rāmacandrōpākhyāna	63
Mallikārjunabhaṭṭa—	
Bhāskararāmāyaṇa	23
Kiskindhā and Sundara Kāndas	92
Mañcanakavi—	
Kēyūrabāhucaritra	45 (b)
Manumañcibhaṭṭa—	
Hayalakṣaṇavilāsa	105 (a)
Māraṇakavi—	
Mārkaṇḍēyapurāṇa	15 (c)
Mṛtyuñjaya Kavi, Krottalanka—	
Dharātmajāpariṇaya	50 (b), 73, and 74
Mūrti—	
Kāvyālankārasangraha	101
Bṛhannāradīya	86
Nāgalingakavi	
Paṭṭābhirāmavilāsa	16 and 106
Nāgarājakavi, Peddāda—	
Śakuntalāpariṇaya	67
Nannayabhaṭṭa	
Āndhraśabdacintāmaṇi	85
Narasakavi, Cellapilla—	
Vēnkaṭēśvaravilāsa	37 and 133 (b)
Yāminīpūrṇatilakāvilāsa	58
Narasana—	
Karmavipāka	48
Narasimhācārya Mādabhūsi—	
Vallavīpallavollāsa	33 and 61
Nārāyaṇakavi—	
Pañcatantra	53, 84 (a)
Nārāyaṇakavi, Narukurti—	
Pārijātaprabandha	129
Nṛsimhakavi, Yellakara—	
Mārkaṇḍēyapurāṇa	132
Pantayamantri, Vakkalanka—	
Daśaratharāmacandraśataka	105 (b)

	R NUMBER
Pāpanāmātya—	
Sētukhanda	11 (b)
Pāparāja	
Uttararāmāyana	137
Pāpavārādhya, Vemanārādhya—	
Sarasahrdayānurañjana	38
Paramānandayati	
Paramānandaśataka	51 (a)
Dattātreyaśataka	54 (b)
Sampangimannaśataka	51 (c)
Peddana, Eluganti—	
Bhinnaprakīrnādigamta	114
Peddana, Kānāda	
Mukundavilāsa	16 (a)
Periyalingakavi, Ajvula	
Odayanambivilāsa	
Phanibhatta—	
Paratattvarasāyana	111
Pinavirabhadrakavi, Pillalamarri—	
Jaiminibhārata	12
Pocana—	
Candrābhyudaya	125 (a)
Pōtana	
Bhāgavata,	20, 75, 84, (b) 94, 95 and 103
Purusottamakavi, Kāsula—	
Srīkākulāndhranāyakaśataka	3
Rāmakavi, Bhāgavatula—	
Śrīrangamāhātmya	40
Rāmakavi, Khanagiri—	
Yathāvālmīkirāmāyana	131
Rāmakavi, Koccarlakota—	
Prabhulingalīla	17, and 87
Rāmarājabhūsana—	
Vasucaritra	34, and 136
Ranganamantri—	
Śivabhaktidīpika	123 (a)
Rāyaraghunāthatondamān mahīpāla—	
Pārvatīparinaya	55
Rudrayya—	
Nirankuśōpākhyāna	45 (a)
Sesanārādhya—	
Śrīparvatapurāna	39
Singana, Madiki—	
Vāsistha Rāmāyana	35 60 (b) and 82
Singarācārya, Mairingan-ti—	
Daśarathirājanandanacaritra	16 (b)
Singaiya and Mallaya—	
Prabōdhacandrodaya	50 (c)
Soma, Nācana—	
Uttaraharivamsa	122
Srīnāthakavi sārvabhauma—	
Srngāranaisadha	69 (a)
Kāśīkhanda	17
Haravilāsa	104
Subrahmanyakavi	
Adhyātma-Rāmāyana-Kirtanamulu	1
Sūrakavi, Adidamu—	
Rāmalingēśvaraśataka	64
Āndhranāmaśesa	4 (b)
Suranakavi, Nūtanakavi—	
Dhanābhirāma	128 (a)
Tikkana	
Bhārata	21, 22 and 97
Timmakavi, Kūcimañci—	
Nīlāsundarīparinaya	62 (b)
Accateluguramāyana	62 (a)
Rājaśēkharacaritra	59 (a)
Kukkutēśvaraśataka	108
Timmakavi, Lingamagunta—	
Sulaksanasāra	11
Tirumalarājakavi—	
Nalarājacaritra	56
Tiruvēngalappa—	
Śrngārāmaruśataka	107
Umāpati, Nādindla—	
Māyācidānandamañjari	96

	R. NUMBER.
Vallabhārya, Kōdūru—	
Līlāvatī ..	135
Vēdaya—	
Āyurvēdārthasaṅgraha	113
Veṅgalanāyaka, Dāmara-la—	
Bahuḷāśvacaritra	83
Vengana, Velgapūdi—	
Kṛṣṇakarṇāmṛta	49
Venganakavi, Nudurupāṭi—	
Āndhrabhāṣārṇava ..	100
Venkamāmba, Tarikonda—	
Rājayōgāmṛtasāra	31 (a)
Veṅkanamantri, Godlavala-ti—	
Vikacōtpalamāla	43
Vēṅkaṭācalakavi Kōdū-ri—	
Śivarahasyakhaṇḍa	80
Vēnkaṭācāryakavi—	
Acalātmajāpariṇaya .	41 (a)
Vēṅkaṭakavi, Cēmakūra—	
Vijayāvilāsa ..	68 and 81
Vēṅkaṭakavi, Gaṇapa-vara—	
Sarvalakṣaṇaśirōmaṇi .	134
Vēṅkaṭakavi, Yadavalli—	
Patitapāvanacaritra	116
Vēṅkaṭakṛṣṇakavi, Cāga-nṭi—	
Haimavatīpariṇaya	77
Vēṅkataramaṇakavi—	
Sāmbavilāsa	123 (b)
Sakalavarṇanāpūrṇa-Rāmāyaṇa ...	127
Vīrarāghavakavi, Cintala-palli—	
Madhuravāṇīvilāsa	41 (d)
Virarāja, Kaḷuve—	
Bhārata (*Prose*) ..	115
Viśvanāthakavi, Vennu-ruballi—	
Śēṣadharma	78, 79 (b)
Yellaya—	
Candratārāvilāsa ...	130
Yōgānandāvadhūta	
Guruśiṣyasaṃvāda .	98
Ātmaikyabōdha	5 (b)

GENERAL INDEX.

[షరా.—అడుగున గీఁత గీయఁబడిన పేళ్లుగల గ్రంథము లీ క్యాటలాగు నందు వర్ణింపఁబడినవి.]

	పుట
అంతర్వేది ...	182, 183
అంబనార్య ...	197
అంబికావాద ..	10
అక్కనమంత్రి ...	246, 250, 252
అక్కప ...	56, 164
అక్కమాంబ ..	65, 114, 160, 231, 232, 236, 284, 369, 412
అక్కయ, చింతగుంట.	250
అక్కరాజు ..	164, 165
అగ్గితిరుమలనృపతి .	65
అఘోరశివ ..	168
అచలాత్మజాపరిణయ.	105, 106
అచ్చతెలుగు రామాయణ.	194, 202
అచ్చమాంబ ...	65, 113, 121, 251, 412
అచ్చయ ...	126, 222
అచ్యుత ...	114, 115
అచ్యుతరాజు ...	65, 158, 159, 160, 161
అచ్యుతరాయ ..	226, 227, 228, 424, 425, 426
అజ్జర ...	283
అథర్వణ ..	139
అథర్వణ ఛందస్సు	13, 39
అధోక్షజ ఫక్కి ...	12
అధ్యాత్మ రామాయణ.	1, 139, 147
అధ్యాత్మ రామాయణ కీర్తనములు	1
అణ్ణామలినాథ .	43
అనంత ...	39, 150, 139, 166, 169, 170, 199, 218, 386, 387, 389
అనంత కవి ...	374, 375
అనంతచ్ఛందస్సు ..	13, 39
అనంతన ...	61, 62, 64, 201
అనంతభూపాల, తుపాకుల ...	66, 68, 119, 351, 353
అనంతరాజ, మట్ల ...	113
అనంత వ్రతకథా కావ్య ...	10
అనంతామాత్య ..	345
అనంతాళ్వారు ...	149
అనపోతభూపతి, తొయ్యేటి ...	198, 201
అనవేమ ...	231, 251
అన్నమ ...	237, 314, 316
అన్నయ ...	187
అన్నయాచార్య ..	105, 106

	పుట
అన్నయామాత్య ...	104
అన్నయార్య ...	96
అప్పకవి, కాకునూరి.	2, 10, 11, 13
అప్పకవీయ ...	2, 12, 39, 350, 353
అప్పనార్య, పుష్పగిరి ..	429
అప్పన్న ...	223
అప్పయ, కస్తూరి ...	321, 322
అప్పయామాత్య, కంకంటి ..	428, 430, 431
అప్పరాజు, ఆలూరి ...	160, 162, 163, 164, 165
అప్పల ...	286
అప్పలగురు ...	150
అప్పలాంబ ...	160
అప్పలాచార్య, కురుచూరు ...	22
అప్పలాచార్య, మరింగంటి ...	148
అప్పశాస్త్రి, కస్తూరి ...	253, 255
అప్పాజి, కొండవీడు ...	55, 56, 57, 58
అబ్బమదేవి ...	164
అబ్బయ ...	199, 201
అబ్బరాజు ..	164, 268
అభిజ్ఞానశాకుంతల ..	245
అభినవతీర్థ ...	123, 124
అభిమన్యువిలాస ..	375, 376, 389
అమరసింహ ...	302
అమరుకవి ...	359
అమరుకావ్య ...	357
అమరేశ ...	184

	పుట
అమ్మనమంత్రి ...	380, 381
అమ్మస ...	258
అమ్మమాంబ ...	144
అయ్యన ...	222, 369, 249, 430
అయ్యపకొండయ్య ...	114
అయ్యప్ప ...	115, 222
అయ్యమాంబిక ...	269
అయ్యలామాత్య ...	195, 198, 199, 200, 201
అయ్యలార్య ...	71, 294
అయ్యలు .	139
అరుణాచల ...	226
అలవలపద్యములు ...	405
అలంకారరత్నావళి ...	13
అలంకారసంగ్రహ ...	13
అల్లాడనాథ ...	311
అల్లాడమంత్రి ...	198
అల్లాడవిభు ...	197, 201, 232, 237
అవచితిప్ప ..	309, 310, 311, 313
అవచిసెట్టి ...	312, 315
అహోబల ..	195, 278, 410, 414
అళగరాజు ..	65, 66
ఆంధ్రకవితాపితామహ.	3
ఆంధ్రకౌముది ...	378, 380
ఆంధ్రచంద్రాలోక	18
ఆంధ్రనామశేష ...	17, 18
ఆంధ్రనామసంగ్రహ ...	15, 16, 17, 18, 432
ఆంధ్రభారత ...	404
ఆంధ్రభాషాభూషణము.	13, 39

	పుట
ఆంధ్రభాషార్ణవ ...	302, 177, 181, 304, 305
ఆంధ్రశబ్దచింతామణి.	2, 5, 11, 12
ఆంధ్రశబ్దచింతామణి ప్రవృత్తి ...	273
అంక ...	313, 316
ఆత్మైక్యబోధ	22, 23
ఆదినారాయణ ..	161
ఆదినారాయణ చరిత్ర.	39
ఆదిభూప ...	64
ఆయుర్వేదార్థ సంగ్రహ.	344, 345
ఆరాధ్యచరిత ...	229
ఆర్యాశతక ...	114, 119
ఇందుమతీ వివాహ ...	26, 28, 31
ఇందువదనమ్మ ...	65
ఈశ్వరభట్ట ...	335, 339, 342
ఉత్తమగండచ్ఛందస్సు.	39
ఉత్తరరామాయణ ...	428, 431
ఉత్తరహరివంశ ...	371
ఉదయాద్రి ...	142
ఉభయసత్కవిమిత్ర ...	3
ఉమన్న ...	258

	పుట
ఉమాపతి, నాదిండ్ల ...	295
ఉమ్మయామాత్య ...	296, 297
ఉల్లక్కిశాస్త్రి, అవ్వారి ...	70
ఎఱనారాధ్య ...	168
ఎఱ్ఱన ...	25, 40, 61, 139, 157, 216
ఎఱ్ఱమ ..	65, 66, 159, 161
ఎలమంచిలి ..	133, 137
ఎల్లకవి ...	112
ఎల్లమాంబ ...	113, 167, 259, 260, 286, 288
ఎల్లయ ...	117
ఎల్లయకవి ...	409, 410
ఎల్లయార్య, పెన్గొండ.	412
ఏకామ్రకవి ...	61, 62, 64
ఏకామ్రమంత్రి, పైడిపాటి ...	15, 16, 17
ఏచనృప ..	269
ఐరావతచరిత్ర ...	363, 364
ఒంటిమిట్ట ..	395, 396
ఒడయనంబి విలాస ...	282, 287
ఓబనకవి, మంచికంటి...	2, 3
ఓబళమ ..	65

A-1

		పుట
ఓబల	...	43, 317, 319
ఓబళాంబిక	..	375, 389
కంకణగ్రామ		97, 189
కంచన	...	222
కంచి	...	45, 310, 316, 417
కందనవోలు	...	142, 143
కందనామాత్య	...	197
కందరాడ	..	185
కందుకూరు	.	128, 398, 399
కంపభూపాల	...	317, 318, 319
కటకసామంత	...	134, 137
కడప		397
కడపాధినాయకాష్టక.		397
కడియ	...	187, 190
కణ్వ	..	378, 380
కదళీపుర	...	2
కనకరాజ, కోడూరు	...	75
కన్నయార్య	...	125, 126, 127
కన్న రాజు	...	164
కన్యకాపురాణ	..	288
కమలనాభ	...	228, 236, 308, 309, 315
కర్మవిపాక	...	153, 155
కర్నూలు	...	103
కర్పూరమంజరి	...	138
కలగూరగంప	...	359
కవికంఠపాశ	...	13
కవికంఠాభరణ	...	13

		పుట
కవికల్పక	...	10
కవిగజాంకుశ	...	13, 39, 81, 83
కవిజనరంజన	...	18
కవిజనాశ్రయ	...	13
కవిదేవేంద్ర	.	424, 426
కవివేరయ	...	286
కవిభల్లటుఫక్కి	...	12
కవిమూషికమార్జాల	...	13
కవిరాక్షస, దాక్షవాటి.		5
కవిరాక్షసీయ	...	12
కవిలోకసంజీవని	...	13
కవిసంశయవిచ్ఛేద	...	18
కవిసర్వగారుడ	...	13, 39
కస్తూరిరంగనాయక, వెలిగోటి	..	267, 269, 271
కస్తూరిరంగరాజ	..	65, 259
కళింగరాష్ట్ర	.	133, 137
కళ్యాణపుర	...	298, 344
కాంతాలావాగిండిర	...	109
కాకినాడ	..	124, 152, 153, 155, 172, 182, 184, 201, 207, 215, 218, 220, 225, 228, 237, 239, 240, 253, 255, 264, 266, 267, 271, 274, 277, 280, 293, 294, 295, 300, 306, 308, 329, 376
కాకునూరు	...	8
కాకుళ	...	135
కాచభూపాల	...	170, 171
కాటయవేమ	...	308

పుట

కాన్యకుబ్జ ... 234
కామకవి ... 190
కామన్న, పాలంకి ... 276
కామమ . 62, 65,
కామమంత్రి, నండూరి... 218, 126, 208
కామయ ... 96, 187, 295
కామరాజు ... 125, 126, 127, 213, 270
కామలాపుర ... 360
కామాక్షమ ... 355
కామెపల్లి ... 2, 3, 4, 7, 13
కాలభాలార్ణవ ... 10
కాలువసేన ... 417, 418
కావ్యచింతామణి ... 13, 39
కావ్యాలంకారచూడామణి ... 13, 39
కావ్యాలంకారసంగ్రహ 305, 306
కావేరి ... 310, 316
కాశి ... 8, 351
కాశీఖండ ... 35, 152
కాశీపతిరాజయోగి, ఓరుగంటి ... 26, 27, 30, 31
కాశ్మీర ... 230
కాళమాంబ . 407, 408
కాళయార్య, బొమ్మలాట 424, 425, 426
కాళయామాత్య ... 28, 30
కాళహస్తి ... 1, 28, 45
కాళహస్తికవి, రేపూరి 61, 62
కాళిదాస ... 40, 229, 242, 308

పుట

కిచ్చన ... 355, 357
కిచ్చమ్మ ... 65, 66, 369
కిచ్చయవేంగమ ... 356
కీలుపట్లు 398
కుక్కుటేశ్వరశతక ... 327
కుబ్జాకృష్ణవిలాస ... 332, 334, 335
కుమారగిరిరాజ ... 313, 308, 315
కుమారగిరివిలాస 375, 376
కుమారతాతయార్య ... 424, 425, 426
కుమారధూర్జటి .. 28, 30, 31
కుమారరుద్రదేవ 71
కుమారేచ . 407, 408
కుయ్యేరు ... 263
కులోత్తుంగరాజేంద్రచోడ ... 133
కువలయానంద ... 12
కుశలవరామ ... 99, 100
కుసుమసెట్టి ... 288, 292
కూచన్న ... 192
కూననామాత్య .. 354
కూననృపాల ... 182, 183
కూరపాడు ... 107
కూరేశదేశిక ... 148
కూర్చ (ర్మ?) గ్రామ. . 133, 137
కృష్ణ ... 9, 13, 37, 58, 142, 269

పుట

కృష్ణకథ .. 268
కృష్ణకర్ణామృత ... 155, 156
కృష్ణకవి ... 241, 244
కృష్ణకవి, చెఱకుమూడి 368, 370
కృష్ణనరపతి ... 62, 65, 66, 160, 162, 164
కృష్ణరప, హారిసీమ 159
కృష్ణభట్టు ... 10
కృష్ణభూపాల, చంద్రగిరి 351, 353
కృష్ణమంత్రి .. 222
కృష్ణమంత్రి, అన్నాప్రెగడ . 333
కృష్ణమాంబ ... 91, 96, 258
కృష్ణమాచారి, ఆర్. ... 298
కృష్ణమాచార్య, ఇ. ఆర్ 344
కృష్ణమూర్తిశాస్త్రి, శిష్టు 253, 255, 377, 378
కృష్ణమిశ్ర .. 165, 169
కృష్ణయ ... 19, 20, 21, 22, 419
కృష్ణ, రొల్లకిర ... 416
కృష్ణయామాత్య ... 370, 371
కృష్ణరాజ, బాలాంత్రపు 219
కృష్ణరాజ, సేలం . 61, 62, 64
కృష్ణరాయ ... 26, 28, 30, 31, 165, 169, 424, 425, 426
కృష్ణరాయచరితము . 28
కృష్ణరాయవిజయ ... 26, 30
కృష్ణరావు, కే. ఆర్. వి. 128, 156, 172, 201, 207, 220, 225, 228, 240, 253, 255, 266, 267, 274, 280, 329, 376

పుట

కృష్ణలీలావిలాస ... 329, 330
కృష్ణవిభు ... 56, 66
కృష్ణాంబ ... 90
కృష్ణానది ... 20, 198, 201
కృష్ణార్య ... 356

కేతన ... 134, 135, 137, 232, 237
కేయూరబాహుచరిత 130, 131, 136
కేశవశతక ... 31
కేసమాంబిక ... 269
కేసశౌరి ... 269
కేసనకవి ... 286
కేళాదిరాయ ... 233

కొంగు .. 44
కొండకవి . . 80
కొండన . 282, 283, 284, 285, 287, 288
కొండనృపతి ... 65
కొండపల్లి ... 251
కొండమాంబ ... 159, 160, 339, 342
కొండయ ... 69, 115, 285, 286, 340, 342, 346, 347, 349
కొండయజ్వ ... 112
కొండరాజు ... 159, 161
కొండలరాయ ... 55, 56, 57
కొండవీడు ... 4, 53, 55, 60, 309, 315

	పుట
కొండాంబ ...	285
కొండుభట్టు ...	284
కొండుశ్రౌతి, గంగాపుర	117
కొక్కోక	25
కొట్టియదొన ...	133, 137
కొప్పరాపూరు ...	20
కొమరగిరిపుర ...	274, 275, 276
కొమరగిరిరాజ	309, 314
కొమరవోలు	416, 418, 419
కొమ్మన ...	69, 133, 134, 137, 372
కొమ్మవిభు, గుంటూరు	198, 201
కోటభూమి ...	198
కోదండరామనృపాల ..	242
కోదండరామ	217, 246, 250, 252
కోనమ ..	9, 55, 158, 242
కోనయ ...	96, 187, 268
కోనరాజు ..	161
కోనేటిరాయ	150
కోనేటిరాయాష్టక ...	398
కోమాంబ ...	161
కోర్కొండనృపతి ...	258, 259
కౌశిక ...	274
క్రొత్తచర్ల ...	133, 134, 137
ఖండనగ్రంథ ..	230, 234

	పుట
ఖడ్గతిక్కన ...	360
ఖదిర ...	280, 281
ఖదిరపుర, పాలవేకరి ...	280, 281
గంగన ...	9, 20, 165, 184, 185, 186, 191, 192, 193, 197, 201, 202, 204, 223, 286, 327
గంగమ ...	284
గంగయామాత్య, పెసలరాయ ..	165, 169
గంగయ్య, కొత్తపల్లి .	304
గంగరాజు, పులిగడ్డ ...	241, 262, 270, 293
గంగాంబిక ...	8, 9, 161
గంగాధరమంత్రి ..	286
గంటలరాయ ...	224
గజపతి ...	26, 31, 315
గట్టుప్రభు	35, 36
గణపయ .	361, 362, 363
గణిత ...	436
గణితశాస్త్ర ...	32, 33
గణితసారసంగ్రహ ...	436
గన్నరాజు ...	159
గన్నుభట్టు ...	9
గద్వాల ...	139, 143, 147
గరుగులాన్ ...	278, 279, 280
గరుడాంక ...	139
గరుడాద్రిభట్టు ..	339, 342
గాదయామాత్య ...	40, 46

పుట

గాథేయోపాఖ్యాన ...61, 63, 64

గిరి (అంబ) .. 115
గిరిదేశిక, కాండూరి... 2, 3
గిరివాసనృప ... 65

గుంటూరు ... 1, 2, 15, 24, 25, 35, 36. 40, 51, 52, 60, 66, 68, 69, 70, 73, 75, 78, 81, 87, 92, 93, 99, 100, 103, 241, 332, 432
గుంటూరు డిస్ట్రిక్టు .. 37
గుండన ... 130, 131, 132, 135, 136, 137, 197, 200
గుండకృష్ణ 43
గుండరాజ, సాళ్వ ...40, 42, 43, 44, 46
గుండవిభు ... 132
గుండాల . 393, 394
గుండ్లకమ్మ ... 37
గుడధాత్రిపుర ... 133, 137
గుత్తి .. 360
గురుజానపల్లి ... 216
గురువకవి .61, 62, 64
గురువప్రధాన, ఏనుఁగు 256, 261
గురువమ ... 30, 65, 165, 267, 269, 270
గురువరాచార్య ... 129
గురుశిష్యసంవాద . . 298, 299, 300

గొంకరాజు ... 133, 137

గోకర్ణచ్ఛంద ... 13, 39

పుట

గోదావరి ... 6, 187, 225
గోదావరి డిస్ట్రిక్టు ... 170, 171
గోపన ... 355
గోపమాంబ ... 260
గోపరాజు ... 161
గోపాల ... 113, 114, 115
గోపాలామాత్య ... 262, 263
గోపాలకవి ... 119
గోపీనాథరాజు ... 259
గోరంట్ల ... 394
గోవ ... 313, 314, 316
గోవిందన ... 132, 133, 137
గోవిందమ్మ ... 356
గోవిందవిభు ... 65, 66
గోవ్యాఘ్రచరిత్ర . . 124, 127 194

గౌడవిజయ . . 234
గౌతమి ... 97, 187, 190, 283
గౌతరాజు ... 43
గౌరన ... 43, 81, 82, 83
గౌరీవివాహ ... 255, 257, 262

ఘంటామాఘ ... 40

చంద్రతారావిలాస ... 409, 410
చంద్రరేఖావిలాస ... 187
చంద్రాంగదోపాఖ్యాన 115, 119

	పుట
చంద్రాభ్యుదయ ...	380, 381
చంద్రికాపరిణయవ్యాఖ్య	110
చమడమంత్రి, రెంటాల	251
చమత్కారచంద్రిక ...	12
చరిగొండసీమ ...	8
చాణక్య ..	130
చామర్లకోట ...	322
చామసెట్టి ...	308, 313, 314, 315
చిక్కదేవ ...	349, 351, 366. 368
చిక్కదేవరాయ. మైసూరు ..	47, 48
చిక్కదేవరాయవిలాస	47
చిక్కమాంబ ...	142
చిక్కయభట్టు ...	37, 39
చిటిపెద్దప్రభు ...	231, 236
చిట్టాంబ ...	198, 201
చిట్టివిభు ...	159, 160
చిదానందఘనయోగి...	296, 297
చినకేతన ...	137
చినకృష్ణరాజు ...	160, 161
చిన నరసరాజు ...	161
చిన నృసింహుండు	162
చినన్న ..	139
చినప్పన్న ...	355
చినప్పలన్న ...	260
చినమల్లు ...	314, 316
చినయజ్ఞేశ, సూరి ...	295
చినరాజ ..	29
చిన రామరాజ ...	160
చినవెంకయ్య, చాగంటి.	183
చిన వేంకటపతి ...	259, 260
చిన వేంకటరాయ, ఆర్వీటి ...	26, 27, 31
చిన శరభ ...	222
చిన సోమ .	9, 145
చిన్న భూపాల ...	62, 64, 65, 66
చిన్నమ	65
చిన్నయసూరి ...	377, 378
చిన్నయాచార్య ...	149
చిన్నరాయ ...	179
చిల్కమ .	57, 58
చిరుతొండనంబి ...	308, 311
చీని ..	313, 316
చీలమ	64, 65, 66
చెంజీ ...	44
చెన్నకేశవశతక ...	393
చెన్నదేశిక ...	150
చెన్నభూపాల ...	267, 269, 270
చెన్నమంత్రి ...	286
చెన్నమల్లమంత్రి ...	217
చెన్నమల్లసీస .	177
చెన్నమాంబ .	129
చెన్నయామాత్య ...	380, 381
చెన్నయార్య ..	116
చెల్లకమ్మ .	64
చెవ్వనృపతి ...	226, 228
చేరదేశ ..	409
చోడండు ..	310
చోర ...	40
చోరపంచాశత్తు ...	187, 190

	పుట
ఛందోదర్పణ	13
ఛాయాపతి	114, 115, 119
జగన్నాథ	184, 185, 186, 187, 260
జగన్నాథ, అనుమంచి.	171
జగన్నాథ గారు, వి.	211, 297
జగన్నాథరాజు	162
జగన్నాథసూరి	151
జగ్గకవి	254
జగ్గన్న	192, 203
జగ్గమ	159
జగ్గరాజ	158, 160, 250, 258, 259, 260, 261
జనార్దనాష్టక	398
జలసోగి	313, 316
జలన్న	242
జస్వంతరాయ	349, 351, 353
జానకమ్మ	65
జానకిరాయడు	57
జియ్యగారు	149
జీవైక్యబోధ	434
జువ్వాంబ	20
జోగన్న, పేనుకొండ.	153, 154, 155
జోగయ	112
జైమినిభారత	40, 41, 46, 317, 319
జ్ఞానవాసిష్ఠరామాయణ.	195, 200
జ్యోతిషఫలగ్రంథ	48
ఢిల్లి	314
తంగెడవిషయము	4
తంజావూరు	226, 228, 295, 384, 385
తంజావూరుజిల్లా	298
తాండవనదీమాహాత్మ్య.	322
తత్త్వచంద్రోదయ.	19, 20
తమ్మనార్య	355
తరుణా	314
తెల్లమాంబ	232, 234, 236, 237
తవాయి	314
తాడిగోళ్ల కరియమాణిక్యనృప	280, 281
తాతన	7, 39
తారాశశాంకవిజయ.	2
తిక్కన	6, 40, 53, 61, 69, 70, 139, 157, 198, 201, 216, 229, 335, 336, 342, 371, 372, 416
తిక్కయ	130, 184
తిట్టుదండకము	321
తిప్పరాజ	258
తిప్ప, సాళువ	44

పుట

తిమ్మ ... 9, 284, 313
తిమ్మకవి, కూచిమంచి 37, 38, 181, 185, 186, 202, 203, 204, 205, 270, 271, 327, 328, 416
తిమ్మకవి, పుష్పగిరి . 428, 429, 431
తిమ్మన ... 138, 139, 116, 192, 193, 194, 216, 218, 219, 247, 250, 292
తిమ్మన, కాకునూరు 9
తిమ్మన, లింగముగుంట. 39
తిమ్మప్ప .. 414
తిమ్మయ ... 268
తిమ్మయప్రభు, వెలిగోట. 268
తిమ్మయార్య, ధేనువుకొండ ... 19
తిమ్మమ ... 65
తిమ్మరాజ .. 44, 159, 160, 161, 132, 164, 256, 257, 260, 261
తిమ్మరాజ, వత్సవాయ. 255
తిమ్మసచివ, అజ్జర ... 284
తిమ్మాంబ .. 37, 39, 65, 197, 200, 248, 355
తిరుకంచినంబి ... 312
తిరుచనాపల్లి ... 392
తిరుచనాపల్లి డిస్ట్రిక్టు. 103
తిరునాథ, మట్ల ... 355
తిరుపతి ... 395, 421
తిరుపతి వేంకటేశ్వరకవులు 138
తిరుమలదేశిక ... 147, 151

పుట

తిరుమలనాథసెట్టి ... 308, 313, 315
తిరుమలభట్టు .. 9, 339, 349
తిరుమలమ్మ .. 65, 66, 160, 226
తిరుమలయ్యభట్టరు ... 150
తిరుమలరాజ ... 64, 65, 139, 140, 179, 182, 183, 258, 269, 427
తిరుమలరాయ . 144, 145
తిరుమలసెట్టి .. 314
తిరుమలామాత్య ... 246
తిరుమలార్య ... 387
తిరువళూరు ... 310, 316
తిరువేంగళప్ప ... 326
తిరువేంగళార్య, మరింగంటి 156
తిర్మలార్య, అద్దంకితిర్మల ... 243
తీర్థపాదయ్య ... 149
తుంగభద్ర .. 142, 143
తూపురిపిల్ల ... 148
తూర్కనరాజ ... 235
తెలగవిభు ... 199, 201
తివ్వానమ్మ ... 65
త్రిపురాంతక ... 133, 137, 314
త్రిపురారి ... 313, 315, 316

పుట

త్రిలోకసంజీవని ... 389
త్రివిక్రమవృత్తి ... 12

దండకాటవి ... 4
దక్షిణసురస్థాన ... 43
దక్షిణామూర్తిదేశిక ... 168
దత్తాత్రేయగురు ... 79, 80
దత్తాత్రేయయోగి ... 354, 357
దత్తాత్రేయశతక . 173, 174, 175
దమ్మాయ ... 262
దవర్మాయయజ్వ . 108
దశరథరాజనందనచరిత్ర ... 147, 151
దశరథరామచంద్రశతక 319

దాదమ ... 65, 66
దాదోజి .. 350, 351, 353
దాశరథీవిలాస ... 300

దిట్టకవి . 256

దూరయ ... 117

దేవన్న ... 161
దేవయతిప్ప, అవచి... 308
దేవరాజు ... 161

దొడ్డరాజ ... 349, 351, 353
ద్రోణయామాత్య ... 382

ద్విరూపకోశ .. 421, 422, 423

పుట

ధనదుపురి ... 132, 137
ధనసింగ్ ... 278
ధనాభిరామ ... 402
ధనుర్విద్యావిలాస ... 242, 245
ధరాత్మజాపరిణయ 162, 163, 240
ధర్మఖండ ... 220, 122
ధర్మనృపతి ... 268, 269
ధర్మమంత్రిహంవీర ... 123, 124
ధర్మారాయ, రావు ... 264

ధాన్యవ్రతవిధాన .. 194
ధారాపురి ... 44

ధూర్జటి ... 26, 27, 28, 30, 31, 368, 369, 370, 371

నన్నయఫక్కి ... 5
నన్నయభట్ట ... 2, 5, 7, 10, 12, 40, 53, 61, 107, 130, 139, 157, 184, 216, 229, 273, 274, 335, 336, 342, 349, 352, 369, 416
నమనస్మరమణ ... 179
నయనరగడ ... 372, 374
నరస ... 55, 189
నరసగురు ... 150
నరసన ... 187, 203
నరసన్న, చెల్లిపిళ్ల ... 95, 98, 187, 227
నరసభూపాలీయ ... 13
నరసమాంబ ... 113, 114, 161, 221, 258, 430

	పుట
నరసయ ..	153, 154, 155, 222, 223
నరసయ్య, చిరుదూరి ...	430
నరసరాజు .	160, 161, 162, 164, 165, 169, 350
నరసరాజు, ఏకా ...	69
నరసామాత్య, ఈమలపల్లి ..	120, 121
నరసింగరప్ప .	151
నరసింహ ...	116, 159. 161, 199, 285, 425, 430
నరసింహకవి ...	416, 418, 419
నరసింహమూర్తి ..	57
నరసింహ, సాళువ ...	40, 41, 45, 16, 47, 317, 319
నరసింహసోమయాజి ...	380, 381
నరసింహాచార్య ..	92
నరసింహాచార్య, జన్నాడ .	201, 206
నలరాజ చరిత ..	182
నవదళపురి	8
నవనీతకృష్ణ ...	65
నవనీతచోరకాంక ..	399
నాగమాంబ .	259
నాగయ, ఘంట ..	165, 167, 169
నాగయప్రధాన, బండ్లపల్లె ..	79, 80
నాగరాజ ...	159, 162, 222, 223, 224, 225, 258, 355
నాగరాజ, పెద్దాడ ...	220
నాగేశ్వర, వాసిరెడ్డి ...	242
నాగలింగసూరి	53, 54, 59, 60
నాగలింగ ...	129
నాగార్య, గూర్వసి ...	139
నాగుయారు ...	101
నాంచారమాంబ ...	27, 65, 378, 379
నాచికేతూపాఖ్యాన ...	168
నాదెండ్ల	290
నాథముని ...	148
నామలింగానుశాసన ...	237, 302, 305
నామరాజ ...	231, 232, 236
నాయడమ్మ ...	242
నారణమంత్రి ..	414
నారమాంబ .	260
నారయ ...	199, 201
నారసింహగురు .	244
నారసింహదేశిక ...	91
నారసింహవిభు ..	65
నారాయణ ...	161, 162, 340, 342, 412
నారాయణకవి ...	407, 408
నారాయణ, కాశేపల్లి ...	368, 369, 370, 371
నారాయణ, దూబగుంట ...	172, 173
నారాయణమంత్రి ...	369

పుట

నారాయణరాజు ... 160
నారాయణస్వామి, నల్లందిఘల్ ... 149
నారాయణి ... 114

నిడుదవెల్లి .. 8
నిష్కాజి .. 350, 351, 353
నిరంకుశోపాఖ్యాన ... 128, 129
నీతిశాస్త్రముక్తావళి 51, 52
నీలాసుందరీపరిణయ .. 202, 205

నూజివీడు . 88, 92
నూత్నదండి .. 7

నృసింహ ... 44, 97
నృసింహగురు . 241, 244
నృసింహమంత్రి, మాచిరాజ ... 218
నృసింహాచార్య, మాడభూషి . 87

నెల్లూరు . 235, 360
నెల్లూరు డిస్ట్రిక్టు ... 128

నైషధ ... 228, 230, 239

పంచతంత్రి ... 171, 172
పంచీకరణ ... 435
పంజార(బు?) . 313, 316
పండితారాధ్యచరిత ... 237
పండువా .. 314
పంతయ, వక్కలంక 319, 320
పంప ... 26
పకీరమ ... 242

పుట

పచ్చనహంవీర . 179
పట్టసప్రభు .. 221
పట్టాభిరామవిలాస 53, 59, 322
పతితపావనచరిత ... 354, 356, 357
పద్మనాభ ... 161, 249
పద్మనాభ, జబురు ... 56
పద్మపురాణ ... 22
పద్మపురాణోత్తరఖండ 196
పద్మరాజు, పొన్నలూరు 22
పద్మరాజమంత్రి ... 422
పద్మసాల ... 417, 419
పద్మాక్షి .. 222
పరతత్వరసాయన ... 335, 340
పరమానందయతి ... 173, 174, 175, 176, 177
పరమానందశతక . 173
పర్వతరాజు ... 161
పర్వతాలు ... 102
పల్లెనాడు ... 9

ఫణిభట్టు .. 335, 340, 341, 342
ఫణీశ్వరతిభట్టు ... 339, 342

ప్రక్రియాకౌముది . 12
ప్రతాపరుద్రీయ .. 12
ప్రబంధరాజ వేంకటేశ్వర విలాస ... 421, 423
ప్రబోధచంద్రోదయ 165, 166, 167, 168, 169
ప్రబోధానందగురు ... 424, 426
ప్రభవాదివత్సరఫల ... 383
ప్రభులింగలీలలు ... 60, 277

	పుట
ప్రశ్నశాస్త్రి ...	306
పాంచాలదేశ ...	110, 119
పాండవ వయోవ్యాపార నిర్ధారణ ...	404
పాకనాడు .	26, 134, 137, 142
పాణిని ...	248
పాపనామాత్య ...	107, 110
పాపమాంబ ...	282, 287, 288
పాపయ .	109, 207, 243
పాపయ, ఉడుతల .	207, 208
పాపయప్రభు, చిరుమామిళ్ల ...	242, 245
పాపయారాధ్య	99, 100
పాపరాజ, కొంకంటి ...	428, 430, 431
పారిజాతప్రబంధ (యక్షగాన) ...	407, 408
పారిజాతాపహరణ .	255, 257, 262
పార్వతమ్మ ...	242
పార్వతి ..	125
పార్వతీపరిణయ .	177, 302, 305
పాలనృపతి	64, 65
పావాణిశెట్టి ..	308, 312, 315
పిచ్చయామాత్య .	333
పిఠాపుర ..	187, 190, 322, 329

	పుట
పినగోపమాంబ ...	160
పినతిమ్మశౌరి	164
పినబాపిరాజ ...	164, 260
పినయప్పలభూప ...	260
పినవీరభద్రకవి, పిల్లలమఱ్ఱి ...	40, 41, 42, 46
పిన్నమరాజు ...	161
పిన్నవీర ...	139
పినాకిని .	112
పిల్లగారు ...	149
పీఠికాపుర ...	327
పుట్టకొండ ...	260
పుదుకోట .	177, 302, 305
పురుషోత్తమకవి, కాసుల	13, 14, 15
పురుషోత్తమక్షేత్ర ..	184
పుష్పగిరి ..	112
పుష్పదంత ...	73, 74, 75, 378, 380
పూలరంగపతిరాజు ..	113
పూర్ణప్రజ్ఞాచార్య ...	55
పృథివీశరాజు ...	130, 134, 137
పెదకృష్ణరాజు .	158, 161
పెదకొండ ..	260
పెదగోపమాంబ ...	160
పెదజగన్నాథాచార్య, అద్దంకి ..	204, 206
పెదపూర్ణ్యనమూర్తి ...	230, 236
పెదనరసరాజు ...	161

	పుట
పెదప్పన్న ...	355
పెదబాపిరాజు ...	164
పెదమల్కి ...	198, 201
పెదయప్పభూప .	260
పెదయమరప్ప, ఏలూరు	107
పెదరంగయసోమ, కాకునూరి ...	9
పెదరామనాథ, ఇవటూరి ...	282, 283, 287, 288
పెధరామరాజు ...	160
పెదలింగన్న .	128, 129
పెదవెంకటరాజ ...	260
పెదవేదగిరినాయునింగారు ..	294
పెదసోమ ...	9, 143, 144
పెదగ్గర ...	384, 385
పెదగ్గరివిజయ ...	385
పెద్దకోమటివేమ ...	228, 233, 235, 236
పెద్దన ..	20, 37, 39, 231, 374, 375, 416
పెద్దన, అలసాని ...	107
పెద్దన, ఎలుగంటి ...	346, 347, 348, 349
పెద్దన, కణాద ..	141, 147
పెద్దన, చింతగుంట ..	246
పెద్దనసోమయాజి ..	138
పెద్దనామాత్య, మామిడి	228, 235
పెద్దనార్య ...	146, 389
పెద్దనార్య, వట్టెము .	11
పెద్దన్న ...	139, 140
పెద్దనృప ...	142
పెద్దప ...	161

	పుట
పెద్దరాజు ...	164
పెద్దరాయ ...	179
పెద్దవిభు ...	64, 161, 229, 231, 236, 237
పెద్దసోమ ...	142
పెద్దకనృప ...	65, 66
పెద్దాంబ ...	160
పెద్దభట్టు ...	9
పెనుగొండ ...	44, 288, 290 292
పెరియజియ్యరు ...	148
పెరియపిళ్ల ...	149
పెరుమాళ్లు, సాగి ...	250
ప్రెగ్గడదండనాథ ...	229, 232, 237
పేరకవి .	287
పేరదండనాథ ...	285
పేరన ...	135
పేరప్రధాన ...	284
పేరమ	161, 218, 224
పేరమంత్రి ...	285
పేరమవిభు ...	179
పేరయ ...	222, 285
పేరయమంత్రి ...	198, 201
పేరయలింగ, అవ్వర	282, 286
పేరరాజు ..	159, 160, 161, 162, 164, 165, 256, 260, 261
పేరాంబ ...	285
పేరుధీర ...	284
పేరుసోమలనగర ...	361
పొగాకుపద్యములు ...	403

పుట

పోచన ... 380, 381
పోచమ్మ ... 167
పోతన . 53, 68, 107, 139, 157, 184, 272, 307
పోతనార్య, వట్టెము . 9
పోతాపంతులు, క్రొత్త లంక .. 275
పోలపమంత్రి 30
పోలయవేమన్న ... 360
పోలవర ... 156, 172

ప్రోలన ... 135
ప్రోలప్రెగ్గడ ... 261
ప్రోలమాంబ ... 135, 137, 373

ప్రౌఢసరస్వతి .. 286
ప్రౌఢానుభూతి .. 78
ప్రౌఢానుభూతివ్యాఖ్య 76

ఫరోజిషాహ ... 313, 315

బంగారు, జల్లిడిమూడి 263
బంగారుయాచమనాయక ... 267, 271, 407, 408
బద్దెవోల్ . 360
బయ్యన ... 191
బసవపురాణ 191, 192, 193
బసవరాజ ... 164, 165
బహుళాశ్వచరిత్ర .. 267, 268, 270, 271

బాణ 40

బాపప్రధాని .. 213, 223
బాపమంత్రి, నందూరి 214, 215
బాపమ .. 222, 223, 285, 286
బాపయ . 222
బాపరాజు, దంతులూరి. 156, 158, 159, 160, 161, 164, 165
బాపిరాజ ... 260
బాపిరాజు, నందూరి . 212
బాలవేంకటపతి ... 356
బాలసరస్వతి ... 6, 264
బాలసరస్వతి, ఎలకూచి 11, 12
బాలసుకవి, మల్లవర 256
బాలాంబ . 66
బాహటు ... 138, 140, 147

బిక్కవమాంబ .. 170, 171
బిలహ ... 49
బిల్హణ ... 187, 190

బుచ్చన .. 103, 104, 222
బుచ్చన్న, తాడేపల్లి ... 102
బుచ్చమ ... 203, 213
బుచ్చయ్య ... 295
బుచ్చయామాత్య .. 223
బుచ్చి వెంగన .. 355
బుస్సరాజు ... 159, 161

బృహన్నారదీయ ... 274, 275, 276

బెంగుళూరు ... 48

	పుట
బెజవాడ ...	95
బెల్లముకొండ ...	55
బొద్దినేపల్లి ..	8
బొప్పరాజ ...	44
బొమ్మమ ..	65, 66
బోనగిరి ...	44
బ్రహ్మకర్త, ఆకెళ్ల ...	75
బ్రహ్మమంత్రి ...	197, 200
బ్రహ్మాండపురాణ ...	103, 105
బ్రహ్మానందరావు ...	124, 152, 153, 155, 172, 182, 184, 215, 237, 239, 240, 264, 271, 277, 293, 294, 295, 308
బ్రహ్మేంద్ర .	8
భక్తిబోధకమగు సువ్విపాట-	433
భగవంత ...	275
భగవద్గీత వచనము ...	66
భట్టుమూర్తి	230, 235
భట్టోజదీక్షిత ...	378
భద్రభూపాల .	51, 52
భద్రాపరిణయ	146
భరతశాస్త్రి ..	418
భల్లాణరాయ ..	191
భల్లాణచరిత్ర ...	193
భవభూతి ...	40
భవానీశంకర, ఈదుల పల్లి.	120, 121, 122
భాగవత ...	68, 84, 96, 196, 241, 272, 294, 295, 307

	పుట
భాగాంబ ...	187
భారత ...	69, 70, 216, 225, 298
భారతి ...	57
భారతీతీర్థ ...	40, 46
భారవి ...	40
భాస్కర ...	53, 70, 71, 72, 73; 107, 139, 216, 246, 293, 294, 369
భాస్కర, గుంటుపల్లి.	248
భాస్కరమంత్రి ..	247
భాస్కరరామాయణ.	70, 293, 294
భాస్కరాచార్య ...	34, 35, 288, 291, 424, 425, 426
భిన్నప్రకీర్ణాది గణితములు.	346
భీమ ...	319
భీమకవి ..	5, 6, 39, 48, 50, 157, 184, 216
భీమచ్ఛందస్సు	39
భీమన ...	139
భీమనమాత్య ..	134, 135, 137
భీమపుర ...	48
భీమమంత్రి ...	217
భీమరాజు ...	159, 270
భీమలింగ, రావి ...	236
భీమాంబ ...	229, 236, 310

	పుట
భుజంగాహ్వయ ...	333
భోగరాజు, కామరాజు.	155
భోజచంపు ...	139, 140, 147
భోజరాజచరిత్ర ...	54
భోజరాజీయ ...	169
భోట ...	313, 316
భైరవ .	81, 82, 83
భైరవకవి ...	402
భైరవాచార్య ...	317, 318
మంగ, సావిత్రి .	43
మంగమ, సాత్వి	43
మంగమ ...	140, 145, 250, 414, 423
మంగయమంత్రి, పుల్లె.	254
మంగళాద్రి, తిప్పరాజు.	200
మంచన ...	130, 131, 136
మంత్రసారార్థదీపిక	438
మకరనసింగ్ ..	278
మగడి	305, 432
మదరాసు ..	377
మణవాళయతి ..	149
మత గరిక ...	6
మత్స్యపురాణ	37, 39
మథుర ..	8, 386
మధురాసురత్రాణ ...	43
మధురవాణీవిలాస ...	110, 119
మనుచరిత్ర ...	99, 100
మనుమంచిభట్టారక ...	316, 318
మయూర ...	40
మరుత్తరాట్చరిత్ర ..	236
మలయమారుత ...	165, 167, 169
మల్లధీర ...	117, 120
మల్లన ...	19, 20, 21, 22, 223, 401, 402, 404, 409, 410
మల్లన, పాపులూరు . .	346, 349, 436, 437
మల్లనమంత్రి, భద్రిరాజు.	216, 217, 219
మల్లన, శాకల్య ...	151, 152
మల్లనృపాల, అల్లూరి ..	164
మల్లమంత్రి ..	284
మల్లమ ...	44, 45, 65, 66, 199, 248, 249, 286, 362, 363
మల్లయ ...	165, 167, 168, 169, 193, 254
మల్లయ్య, మారుజోల్ల.	193
మల్లసముద్ర ...	409, 410
మల్లసూరి	134, 137
మల్లారెడ్డి ...	170, 171
మల్లికార్జున, మక్కిలి.	207, 209, 211, 253, 255
మల్లికార్జున ...	71, 72, 73, 293
మల్లేశలింగ, చాగంటి.	193
మల్లేశ్వరదీక్షిత ...	139
మల్హాణ .	40

	పుట
మహాభారత ...	67, 68, 220, 241, 335, 363
మహాభారతకుటుంబకష ..	344
మహిమస్తవటీక ...	73, 75
మహిమస్తోత్ర ..	73, 75
మహోద్దండకవి ..	177, 181, 302, 304
మాచన ..	37, 314, 316
మాచప్రధాన ...	285
మాచాంబ .	315
మాచిరాజు ..	125
మాడయ్య ..	43
మాతృశతక	78
మాదిపదేవి .	161
మాదమాంబ ..	164, 247, 258
మాధవగురు ...	149
మాధవనృప, రావు	422
మాధవరాజు ...	165
మాధవవర్మ ...	164
మాధవాష్టక .	394
మామల్లదేవి ..	230, 234
మామిడి ...	231, 236
మామిళ్లపుర ...	360
మాయాచిదానందమం- జరి.	295, 296, 297
మార ...	231, 236
మార, సాహిణి ...	71, 72, 73
మారన	135, 137 138

	పుట
మారనామాత్య ...	310
మారయామాత్య ...	228, 229, 236, 308, 315
మారశౌరి ...	236
మార్కండేయపురాణ.	137, 138 416, 418
మార్కండేయపురాణ (ద్విపద) ...	416
మీనాంబ ..	243
ముకుందవిలాస ...	138, 141 146
ముత్తయార్య, గుంటుపల్లి.	247
ముత్తయ, నరుకూరి ...	407, 408
ముద్దునమన ...	179
ముద్దువిజయ ...	179
ముప్పనృప, కూనయ.	196, 199, 201
ముప్పిడిభూనాథ ...	199, 201
ముష్టిపల్లి ...	142
ముమ్మడిరాజుమంత్రి ...	20
ముమ్మడిముత్త, గుంటుపల్లి	249
ముమ్మయాంబ	260
మూర్తి ..	113, 139, 305, 306
మూర్తిత్రయోపాఖ్యాన	156, 159
మూర్తమాంబ ...	226
మృత్యుంజయ, క్రొత్తలంక	162, 163, 164, 274, 275, 276

	పుట
మైసూరు ...	47, 288, 353, 366, 368, 392
యజ్ఞన	223
యతిరాజ, పెరుంబూరు	421, 423
యథావాల్మీకిరామాయణ	410, 411, 415
యల్లమాంబ ..	248, 282
యల్లయామాత్య, కోదూరి ...	264, 265, 424, 426
యామినీపూర్ణతిలకావిలాస ..	97, 187, 189, 190
యామునాచార్య ..	148, 149
యుగంధర ..	130
యోగానంద ...	114, 116
యోగానందావధూత.	22, 23, 24, 298, 299, 300
యోగీంద్ర వర్యశతక.	79, 81, 420
రంగ, కాకునూరి ...	9
రంగసమంత్రి ...	372, 374
రంగనాథ ...	184
రంగనాథదేశిక ...	88, 149
రంగనాథార్య ...	157
రంగడు ...	151, 162
రంగపట్టణ ...	391, 392
రంగమాంబ ...	259
రంగయ్య ...	237, 238

	పుట
రంగయ్య, కేతరాజు.	202
రంగరాజు ...	161
రంగాజమ్మ ...	64
రఘునాధ .	65, 303
రఘునాథరాజ .	226
రఘునాథరాయ	170, 228
రఘుపతమ్మ ...	20
రఘుపతి	207, 208
రఘుపతివిభు ...	65
రఘురామాష్టక ...	395
రణఝాపిఝాఖ్య ...	179
రతిరహస్య ..	25
రత్నపరీక్ష ...	432
రత్నశాస్త్రి ...	81, 182, 402
రమణప్రధాన, నల్లపాటి.	103, 104, 105
రమణప్రభు ..	57
రమణాంబ ...	208
రసమంజరి ...	12
రసికజనమనోభిరామ .	184
రసజ్ఞ నృసింహ పంచవింశతి ...	278
రాగమ ...	115
రాఘవ ...	116
రాఘవపాండవీయ ...	5, 375, 376, 389
రాఘవసూరి ...	424, 426
రాఘవాభ్యుదయ .	115, 119
రాఘవాష్టక	396
రాజగోపాల ...	178, 208
రాజన .	223
రాజమంత్రి ..	222
రాజమహేంద్రదుర్గ ...	218

	పుట
రాజమహేంద్రపుర ...	198, 201, 427, 428
రాజయోగప్రకాశిక .	83
రాజయోగామృతసార.	84, 85
రాజయోగి ...	2, 3
రాజరాజనరేంద్ర .	6
రాజశేఖర ...	130. 136, 138, 229
రాజశేఖరచరిత ...	202
రాజశేఖరవిలాస ...	191, 193, 205
రాజేంద్రచోడ ...	130, 133, 137
రాష ...	314
రామ ...	58, 208, 333
రామక ...	285
రామకవి ...	37, 39
రామకవి, అయ్యలురాజు ...	414, 415, 416
రామకవి, కొచ్చెర్లకోట.	60
రామకవి, సునగిరి ..	410
రామకవి, భాగవతుల	103, 104, 105
రామగిరిపట్టణ ...	196
రామచంద్ర ..	99, 100, 108
రామచంద్రకవి, గొంగాళ ...	326
రామచంద్రపుర ..	17, 19, 212
రామచంద్రరాజ ...	322
రామచంద్రవిభు ...	65
రామచంద్రోపాఖ్యాన.	207, 210

	పుట
రామన్న ...	114, 115
రామనృపతి ...	66, 243
రామనాథయోగీశ్వర...	312, 315
రామనార్య	300, 301, 302
రామప ...	118
రామప్రభు ..	27, 65
రామభద్ర .	139, 216, 409
రామభద్రరాజు ...	160
రామమంత్రి, వెనుతురుపల్లి ...	254, 256
రామమ ...	113, 124, 144, 145, 160, 164, 249, 251, 252, 339, 342
రామమిశ్ర	148
రామయ .	96, 187, 222, 223
రామయ, నందూర ..	224
రామయామాత్య	253, 254
రామరాజ ...	65, 159, 161, 243
రామరాజభూషణ	3, 92, 93, 428
రామరాయ ...	144
రామరాయ, సబ్బినివీసు ...	58
రామలింగేశశతక ...	18, 212
రామవిలాస ...	216, 220
రామశేషయ్య, అడ్డేపల్లి ...	94, 335
రామస్వామి అయ్యంగారు, కె ...	305, 432
రామాచారి, టి ...	48

పుట

రామాద్రిసీమ ... 199
రామాయణ .. 72, 73, 123, 147, 151, 152, 204, 264, 386, 410, 428
రామార్య 187, 190
రామేశ్వర 107, 116
రామేశ్వరపురాణ ... 218
రామేశ్వరమాహాత్మ్య. 215, 219
రాయదుర్గ 117, 120
రాయనభాస్కర . 251
రాయనమంత్రి, అక్కన్నప్రెగడ ... 332, 333, 334, 335
రాయపరాజ .. 260
రాయరఘునాథ ... 302, 304, 305
రాయరఘునాథ, కోటి. 180, 181
రాయరఘునాథ తొండమాన్ 177
రాయరాజు .. 164
రావణదమ్మీయ ... 263
రావు వేంకటనీలాద్రిరాయన్నృపతి ... 189, 190
రావెల ... 198, 201

రుక్మమ 57
రుక్మిణి ... 58
రుక్మాంగదచరిత పద్యములు .. 403
రుక్మాంగదచరిత్ర ... 401, 402, 404
రుక్మిణీపరిణయ .. 202, 205
రుద్రయ, కందుకూరి.. 128, 129
రుద్రరాజ ... 182, 183

పుట

రెడ్డివేమ ... 233, 308, 312, 315
రేపల్లె .. 13, 94, 335
రేఫఱకారనిర్ణయ ... 13

లంకావిజయ .. 262, 263
లక, పదేవి .. 159, 161
లక్కమాంబ .. 108
లక్షణదీపిక ... 13
లక్షణవిలాస ... 13
లక్షణసారసంగ్రహ... 389
లక్ష్మణ ... 10
లక్ష్మణకవి, ఏనుగు 216, 218, 219
లక్ష్మణకవి, పింపిప్రోలు. 262, 263, 264
లక్ష్మణకవి, [illegible]డిపాటి. 15, 16, 17, 18
లక్ష్మణప్రభు . 65, 66
లక్ష్మణముని ... 148
లక్ష్మణ, యడవల్లి ... 213
లక్ష్మణయ్య .. 37, 39
లక్ష్మణశాస్త్రి, గొల్లపూడి ... 95
లక్ష్మణసింగ్ ... 278, 279
లక్ష్మణాచార్య, తిరుమల ... 416, 418, 419
లక్ష్మణామాత్య, చేమకూర ... 226, 227
లక్ష్మమ ... 30, 56, 57, 65, 109, 117, 145, 161, 164, 169, 339, 342, 429

	పుట
లక్ష్మయ్యగారు ...	66, 73, 81, 87, 99, 100
లక్ష్మయ్య, పి ...	25
లక్ష్మీరాజ, వాన్ రెడ్డి ..	242
లక్ష్మి ...	57, 159, 161, 192, 222, 260, 264, 265
లక్ష్మీదేవి	286
లక్ష్మీపుర	210
లక్ష్మీకాంతముగారు,పి	35, 103
లక్ష్మీనరసింహ ..	254, 343
లక్ష్మీనారాయణ,మడపా	171
లక్ష్మీనృసింహకవి ..	378, 379
లక్ష్మీనృసింహ, చెఱుకుమిల్లి ...	200
లక్ష్మీనృసింహశాస్త్రి ..	410, 414
లక్ష్మీపతి ...	224, 343
లక్ష్మీపతి పండిత ..	138, 140, 147
లక్ష్మభూపతి .	159
లక్ష్మమ ...	109, 162, 18 , 203
లక్ష్మయామాత్య ...	216, 217, 218
లక్ష్మయ్య, క్రొత్తపల్లి.	300, 301, 302
లింగ ...	9
లింగకవి ...	61, 62, 64
లింగకవి, అద్దంకి ...	3×2, 383
లింగగురు ..	22, 23, 24, 298, 299, 300
లింగన, దెందులూరు.	185, 205, 328
లింగము ...	250, 356
లింగముగుంట ...	37, 39
లింగమశాస్త్రి ...	207, 209
లింగరాజు ...	159, 162, 164
లింగాంబ ...	144, 221
లీలావతి ...	33, 34, 424, 425
లీలాశుక ...	155, 156
వంశావళి ...	375, 376
వచనభారత ...	349
వజ్రగిరి ...	114
వనవిహారవచన ...	385
వమ్మన్న, కసిరెడ్డి ...	276
వరదప్రభు .	269
వరదయ ...	268
వరదయజ్వ ...	378, 379
వరదాంబ ...	65, 148, 150
వర్ధమానపుర	110, 119
వర్తులోపలనగరి ...	108
వల్లభామాత్య . .	429
వల్లభార్య ...	424, 426
వల్లరాజు ...	164
వల్లభీపల్లవోల్లాస ...	87, 91, 92, 201
వసుచరిత్రము ...	92, 93, 99, 100, 375, 376, 428
వసుచరిత్ర, సవ్యాఖ్యాన.	427
వాగీ(దీ?)ంద్రచూడామణి.	19
వామనపురాణ ...	37, 33

పుట

వామదేవచరిత 368, 370, 371
వారాహపురాణ .. 165, 169
వాల్మీకి .. 73, 410, 415, 428
వాసవీమాహాత్మ్య ... 288, 291, 292
వాసిష్ఠరామాయణ ... 93, 94, 266
వాసిష్ఠసంగ్రహ ... 197
వాస్తుశాస్త్ర ... 94, 95
వాస్తుసారసంగ్రహలక్షణ ... 361, 362, 363
వికచోత్పలమాల .. 123, 124
విక్రమపురి ... 236
విక్రమశాలి ... 110, 119
విఘ్నేశ్వరచరిత్ర . 212, 214
విజయనగర ... 29, 195, 211, 241, 262, 277, 293, 297, 307, 319, 321, 322, 327, 342, 361
విజయరఘునాథ .. 177, 179, 180, 181
విజయవిలాస ... 226, 227, 228, 266, 329, 330
విఠలపాతేరాయ . 351
విద్యానగర 26, 30
విద్ధసాలభంజిక .. 130, 136
వినుకొండ . 55, 251
విప్రకథలపద్యములు. 406
వియ్యన్న 186

పుట

వియ్యమ 222, 223
విశాఖపట్టణము, డిస్ట్రిక్టు. 390
విశ్వనాథ . 162, 163, 256, 261, 262, 272, 274, 275, 276, 314, 316, 409
విశ్వనాథకవి . 257, 262
విశ్వనాథ, వెనుతురుబల్లి. 255
విశ్వనాథశాస్త్రి 195, 307
విశ్వపతి .. 116, 221
విష్ణుచిత్తీయ .. 141, 375, 376
విష్ణుపురాణవచన ... 351, 353
విష్ణుమాయావిలాస .. 428, 429, 431, 432
విష్ణువర్ధన . 159, 288, 292
విస్సరాజు ... 164
విహంగవాహనశతక ... 391

వీర ... 142
వీరన ... 284, 285
వీరనరసమాంబ ... 286
వీరనారాధ్య .. 59, 60
వీరన్న, కొమ్మాళ్లపల్లి... 236
వీరభద్ర ... 275
వీరభద్రమంత్రి ... 231, 236
వీరభద్ర, చక్కలంక. 120, 122
వీరభూపాలీయ ... 350, 353
వీరమంత్రి .. 218, 223
వీరమంత్రి, అజ్జర .. 285
వీరమ ... 222, 284
వీరయ ... 222, 296
వీరరాఘవ, చింతలపల్లి. 110, 111, 113, 117, 119, 120

	పుట
వీరరాజ ...	221, 222
వీరరాజ, కవి ...	349, 350, 352, 353
వీరవాసర ...	225
వీరాచార్య ...	346, 348, 349
వీరాసన ...	220, 225
వీరేశ, ముదిగొండ ...	82
వీరేశలింగ ...	53, 54, 102
వీర్రాజు ...	219
వృత్తరత్నాకర ...	12
వృద్ధకుండిక ..	1, 37, 39
వృద్ధాచల ...	226
వెంకన ...	55
వెంకన, సాలెపు . .	320
వెంకనమంత్రి, గొడ్లవర్తి.	123, 124
వెంకనార్య, నుదురుపాటి .	181
వెంకనార్య ...	304, 305
వెంకన్నారాయ ...	58
వెంకప ...	224
వెంకపృథ్వీశ ...	56
వెంకమంత్రి ...	213
వెంకమాంబ ...	56, 96, 145, 147, 222, 259, 413, 414
వెంకమాంబ, తరిగొండ.	86
వెంకయ ...	126, 187, 222
వెంకయ, అగస్తిరాజు.	224
వెంకార్య, ఉప్మాత్తల ...	56
వెంకుబాయి ...	58
వెంగోజ ...	242
వెంగనకవి, వెల్లపూడి.	155, 156
వెంగన .	246
వెంగన, నుదురుపాటి ..	177, 178, 302, 303
వెంగనార్య, కాకునూరి.	2, 9, 10, 11
వెంగమాంబ ...	66, 243, 297, 356
వెంగమాంబ, తరిగొండ.	84, 85
వెంగళ ...	284
వెంగళగురు ...	150
వెంగళ, దామెర ...	267, 268, 269, 270, 271
వెంగళనాథ ...	150
వెంగళప్ప ...	107, 150
వెంగళభట్టు ..	339, 342,
వెంగళభూప ...	269, 360
వెంగళాంబ ...	114, 116, 268
వెంగళాచార్య ...	147, 148, 151
వెంగళామాత్య ...	362, 363
వెన్నరాజ ...	159
వెలనాటిచోడ ...	133, 134
వేంకట ...	96
వేంకటకవి ..	356, 357
వేంకటకవి, గణపవర.	421
వేంకటకవి, యడపల్లి.	354
వేంకటకృష్ణ .	108
వేంకటకృష్ణ ...	65
వేంకటకృష్ణ, చాగంటి.	253, 254

	పుట
వేంకటకృష్ణనృపతి ...	259
వేంకటకృష్ణేంద్ర ..	65
వేంకటకృష్ణరావు, ఓలేటి	186
వేంకటగిరి ...	267
వేంకటగిరిభట్టు, ఘనగిరి ...	407, 410, 412, 413, 414, 415
వేంకటగోపాల ...	57
వేంకటజోగి ...	113
వేంకటనాయక ...	207, 211
వేంకటనారసింహ ..	251
వేంకటనీలాద్రిభూపాల.	187
వేంకటనృసింహ	123, 124
వేంకటపతి ..	10, 117, 161, 355, 423
వేంకటపతి, అప్పకవి.	421
వేంకటపతిరాజు ...	165, 259
వేంకటపతి, శేషము.	2
వేంకటపతి, సబ్బినివీను ...	55
వేంకటప్ప. కొలిపాక.	334
వేంకటమంత్రి ..	213, 285, 355
వేంకటమ్మ .	90
వేంకటరమణ ...	57, 118, 374, 376, 388, 389
వేంకటరాజ .	65, 118, 156, 158, 159, 160, 161, 164, 226, 227, 228, 259, 270, 285
వేంకటరాజ, కూచిమంచి ...	186, 187
వేంకటరాజ, దామరల	271
వేంకటరామ, బోలపూడి.	242
వేంకటరాయ ...	54, 58, 59, 163, 164, 169, 223
వేంకటరాయనృపాల, చింతపల్లి ...	97
వేంకటరాయ, దిట్టకవి.	120, 121, 122, 255
వేంకటరాయ, మూసూరి .	53, 60
వేంకటలక్ష్మి .	56, 126
వేంకటాంబ .	65, 160, 165, 169, 409,
వేంకటాచల ...	312
వేంకటాచలకవి	264, 265, 266
వేంకటాచార్య .	89, 90, 105, 106, 157
వేంకటాద్రి ...	56, 114, 116, 160, 161, 162, 165, 269, 368, 370, 371
వేంకటాద్రినాయఁడు.	243
వేంకటాద్రి, పాతూరి.	286
వేంకటాధీశ ..	267
వేంకటామాత్య ...	256
వేంకటామాత్య, వెనుతురుబల్లి ..	261, 262
వేంకటార్య ...	28, 111, 112, 117, 119, 150
వేంకటార్య, మండపాక ...	272
వేంకటార్య, వేదుల ...	95, 187
వేంకటేంద్ర ...	269
వేంకటేశ ...	56, 414
వేంకటేశాంధ్ర ...	424

పుట

వేంకటేశ్వరదీక్షిత ... 324, 325
వేంకటేశ్వరవిలాస ... 95, 187, 191, 420
వేంకటేశ్వరాష్టక ... 395
వేంగిదేశ ... 198, 201
వేటమరాజ ... 246
వేటయ, చింతగుంట. 248
వేటూరు ... 212
వేదయకవి 345
వేదయార్య ..368, 369, 370, 371
వేదాంతకీర్తనములు... 86
వేదాంతదేశిక 90
వేదాంతాచార్య ...88, 91, 92
వేమ ... 232
వేమనారాధ్య ... 99, 100
వేమభూప ... 164, 229
వేమాంబ ... 164
వేమాహ్వయ ... 237

శంకరమంత్రి, ఈదులపల్లి . 122
శంకరమౌని ... 234, 237
శంకరసంహిత ... 264
శంకరామాత్య ... 120, 121, 264, 265
శంకరామాత్య, గుంటుపల్లి ... 249
శంభు, చవటూరి ... 121
శంభుదాస 1, 3, 184, 229
శంభులింగ, పండితారాధ్య . 53, 54
శంభులింగార్య ... 59, 60

శకుంతలాపరిణయ ... 220, 225, 241, 245
శబ్దశాసన ... 3, 12
శరభమంత్రి 222, 223
శలపాక .. 218

శాకనగర . 107, 109, 110
శాకుంతల ... 242
శాయమ ... 55, 56, 117
శాయమంత్రి .. 108
శారదాతిలక ... 13
శారదాదీపిక ... 13
శారదాముకుట ... 13
శాలిహోత్ర .. 316, 317
శాహజి ... 384, 385

శివభక్తిదీపిక .. 372, 374
శివభద్ర .. 40
శివరహస్యఖండ 264, 265
శివానందకవి ...61, 62, 64

శుక ... 40
శుకసప్తతి ... 280, 281
శూద్రకరాజచరిత్ర ... 39
శృంగారచాటుపద్యములు ... 405, 406
శృంగారనైషధ ... 228, 236
శృంగారమంజరి ... 120, 121, 122
శృంగారరాఘవ ... 368, 370, 371

పుట

శృంగారసీసపద్యశతక. 366
శృంగారరామరుశతక. 324

శేష ... 101
శేష, గవెల్లి ... 117
శేషగిరిరావు, బుర్రా .. 277
శేషకర్మ .. 255, 257, 261, 264
శేషనారాధ్య ... 100, 102, 103, 400, 401
శేషప్ప .. 332
శేషమ ... 59, 89
శేషమంత్రి, పొనుపాటి 326
శేషయామాత్య ... 297, 413
శేషయ ... 295
శేషయ, నిడసనమెట్ల 208
శేషశాయి ... 114
శేషశైలేశలీల ... 139, 141, 147
శేషాచల .. 414
శేషాచార్య, పంతిన 204, 206
శేషాద్రి ... 117
శేషార్య, నల్లంపిఘుల్ 386, 387
శేషాద్యుదాహరణ ... 386
శేషాహ్వయ 412

శోభనాద్ర్యప్పాయ 88, 92

శ్రీరంగ . 103, 391
శ్రీరంగపట్టన 47. 48, 349, 351, 353, 391
శ్రీరంగమాహాత్మ్య ... 81, 83, 103, 105
శ్రీరంగా .. 65

పుట

శ్రీరంగరాయ .. 427
శ్రీకాకుళ ... 13, 15
శ్రీకాకుళాంధ్రనాయక శతక .. 13
శ్రీకృష్ణమంత్రి ... 222
శ్రీకృష్ణరాజు .. 161
శ్రీగిరి .. 4, 103, 247, 373
శ్రీధరచ్ఛంద ... 13, 39
శ్రీనగాధీశసీసపద్య శతము ... 10
శ్రీనాథ ... 152, 153, 184, 216, 228, 229, 236, 237, 308, 315, 316, 416
శ్రీనివాస ... 90, 157
శ్రీనివాసతాతాచార్య, తిరుమలబుక్కపట్టణ 105, 106
శ్రీనివాసరావు, జి. ... 288
శ్రీనివాసశాస్త్రి, పి. టి. 195
శ్రీనివాసాచార్య .. 105, 106, 107
శ్రీపర్వత ... 312, 315
శ్రీపర్వతపురాణ ... 100, 102
శ్రీపాదమనుజనాథ . 268
శ్రీరామవిజయ .. 255, 256, 262
శ్రీరామస్తవరాజ ... 19 20, 21, 22, 87, 195
శ్రీరామక్ష్మానాథ ... 159
శ్రీశైల ... 308
శ్రీశైలఖండ ... 100
శ్రీశైలమాహాత్మ్య ... 400, 401

	పుట
శ్రీహర్ష ..	228, 236, 423
శ్రీహీర ...	234
షట్కర్మపద్ధతిఖండ నిబంధన ...	10
షట్చక్రవర్తిచరిత్ర ...	170, 171, 172, 239
షడ్భాషాచంద్రిక ..	12
షడ్భాషావివరణ .	12
సంగమ	117
సంజీవికవి .	115, 119
సంపంగిమన్నశతక ...	173, 174, 176
సంబురాయ ...	43
సకలజీవసంజీవనప్రబంధ ...	375, 376
సకలవర్ణనాపూర్ణరామాయణ .	375, 376, 388, 389
సకలవిద్యాసనా; ..	3
సత్యనారాయణ, శ్రీ	319, 327, 342, 331
సత్యభామమ ..	65
సత్యాపరిణయ ...	92, 202
సదానందగురు ...	336, 337, 340, 341
సదానందావధూత ...	335
సన్న్యాసీ, ఆళ్ల ..	295
సరసహృదయానురంజన ...	99
సంస్కృతతారావళి ...	392
సర్వన్న, మాత్రి .	2, 3
సర్వనార్య ...	247

	పుట
సర్వపదేవి ..	162
సర్వప్ప ...	275
సర్వప్రధాన ...	249
సర్వమ ...	162, 256
సర్వమంత్రి ..	249
సర్వలక్షణశిరోమణి ...	39, 421, 423
సర్వలక్షసారసంగ్రహ.	13, 39
సర్వాంబ ...	20
సర్వాపంతులు ...	275
సర్వార్య ...	37, 39
సర్వానంద .	382, 383
సహజపాండిత్య ...	3, 4
సాంబవిలాస ...	371, 376, 388, 390
సాధుభట్టారక	148
సాధ్వీధర్మద్వీపక	10
సారంగధర ...	6
సారంగధరచరిత	226, 228
సావడిక్కితిశ .	43
సావిత్రమాంబ ...	333
సావిత్రి ...	224
సావిత్రీచరిత్ర ...	26, 28, 31
సాహిత్యచంద్రోదయ	12
సాహిత్యరత్నాకర ...	12
సాళ్వరాజు ...	44
సింగన, కూచిమంచి ...	192, 203
సింగనామాత్య, మామిడి	228, 233, 236, 237
సింగనార్య, కొలవెలమల	2, 3
సింగనార్య, మడికి .	93, 94, 195, 199, 200, 201
సింగమ ...	161, 285

పుట

సింగమంత్రి, ఉజ్జ్వర ... 284
సింగయ, నంది .. 165, 167, 168, 169
సింగరప్ప ... 150
సింగరయ్య ... 157
సింగరాచార్య, మరింగంటి ... 147
సింగరాజ ... 160, 161, 203, 217, 258, 259
సింగరార్య ... 151, 152
సింగవిభు గుండ ... 43
సింగాంబ 160, 198, 201
సింగార్య .. 199
సింహవిక్రమపట్టన .. 308, 312, 315
సింహశైలమాహాత్మ్య ... 202, 205
సింహళ ... 313, 316
సింహాచల ... 390, 391
సింహాద్రినాథశతక ... 397
సిద్ధాంతకౌముది .. 378, 379
సిద్ధాధిప ... 142, 144
సిత 217
సీతమ ... 222, 333, 413
సీతారామశాస్త్రి, ప్రయాగ ... 1, 2, 15, 24, 36 40, 51, 52, 60, 68, 69, 70, 75 78, 81, 87, 92, 93, 432
సీతారామార్య 302, 304,
సీతావిజయ . 237
సీనమ .. 10
సీరి ... 314

పుట

సుందరీమణిశతక ... 365, 366
సుగ్రీవవిజయ .. 128, 129
సుజనవిధేయ ... 3
సునందాపరిణయ .. 245, 252
సుబ్బన్న, వడ్డాది ... 163, 169
సుబ్బయ ... 223
సుబ్బరావు, యమ్ ... 427, 428
సుబ్బరాజు ... 224, 388, 389
సుబ్బారాయుడు, ప్రెగళ్లపాటి ... 193
సుబ్రహ్మణ్యకవి ... 1, 2
సుభద్రాపరిణయ 184, 185, 186, 187
సుమతిశతక ... 51, 52
సురథాణి .. 313
సురాంబేశ్వర ... 35
సులక్షణసార ...13, 37, 38
సూరకవి, అడిదము 17, 18, 212
సూరకవి, నూతనకవి 402
సూరన ... 203, 216, 223
సూరప .. 139
సూరప, పింగళి . 107
సూరభట్టు ... 2, 3
సూరమ ... 160, 164, 343, 380, 381
సూరమంత్రి .. 221, 261
సూరయ ... 126, 127, 222, 223, 224
సూరయామాత్య ... 220, 225
సూరరాజ . 160, 162

పుట

సూర్యనారాయణగారు, వల్లూ ... 13
సూర్యరావు, క్రొత్తపల్లి .. 300, 306
సూర్యవంశాగ్రణీశతక. 331
సూర్యశతక ... 300, 301, 302
సూరార్య ... 339, 342
సేతుఖండ ... 107, 219
సేలము ... 409
సోమ ... 40, 139, 157. 184, 216, 369, 371, 372
సోమ, కాకునూరి ... 8, 9
సోమనాథకవి, పాల్కురికి ... 191 193
సోమనామాత్య ... 369
సోమనార్య 10
సోమభూపాల, ముష్టిపల్లి 139, 140, 142
సోమయాజి (తిక్కన) 107
సోమయాజులు ... 241
సౌజన్యగేయ ... 3
స్కాందపురాణ ... 35, 100, 103, 107, 110, 120, 122, 152, 153, 219, 264, 265, 288, 292
హంసలదివిగోపాలశతక 14
హనుమచ్ఛాస్త్రి, శిష్ట్లా 332

పుట

హనుమయ్య ... 125
హన్నుమానవేశ ... 43
హయలక్షణవిలాస ... 316, 318
హరవిలాస . 308, 311, 315
హరికారికావళి (సవృత్తిం) ... 376
హరికారికావళి 377
హరిదాస, అక్కినప్రెగడ ... 332, 333, 334, 335
హరిమంత్రి ... 284
హరియప్ప, అజ్జర ... 284
హరివంశ ... 255, 371
హరిశ్చంద్రచరిత ... 255, 257, 262
హరిశ్చంద్రనలోపాఖ్యాన 375, 376, 389
హరిహరరాయ 313, 315
హరిహరశ్లేషోదాహరణ 375, 376, 389
హర్యప ... 284
హర్ష ... 421
హాలాస్యమాహాత్మ్య ... 350
హురుమంజి ... 313, 316
హేమచంద్రఫక్కి ... 12
హైమావతీపరిణయ ... 253, 254
హౌంబుగనేశుపేట ... 53, 60